బంగారు నాణేలు

మేలిమి తెలుఁగుభాష నేర్చుకోఁదలఁచిన వారికి పనికివచ్చే

నిఘంటువు

వాచస్పతి

FRONT BLURB

బంగారు నాణేలు

వాచస్పతి



2020

baṇgāru nāṅēlu (Golden Coins - బంగారు నాణేలు)

A Dictionary of Pure Telugu

By Vaachaspathy

Published : June 2020.

Price : Rs. 400 (Rupees Four Hundred Only for the years 2020 – 23).

Readers may post their opinions and further queries to :

https://in-detail-and-brief.blogspot.com/

IMPORTANT :

Free downloads are allowed by the author and the copyright-holder from archive.org only. Those who thus download it ***should not re-upload the same*** *on other sites for whatever purposes. However, they are free to share this document with their personal acquaintances by email and on chatting platforms like Whatsapp without paying anything to the author and the copyright-holder either before or after the share. Nor are they required to obtain permission to do so.*

COPYRIGHTS ON THIS BOOK WHOLLY AND SOLELY BELONG TO **Mr. T.V.R. SAI** REPRODUCTION OR MODIFICATION IN FULL OR IN PART BY ANY MEANS OR MEDIUM OR TECHNOLOGY FOR COMMERCIAL PURPOSES IS STRICTLY PROHIBITED. CRITICS, REVIEWERS AND RESEARCHERS ARE FREE TO QUOTE FROM THIS DOCUMENT. HOWEVER, THEY ARE REQUIRED TO GIVE DUE CREDITS TO THE AUTHOR ALONGSIDE EACH QUOTE HEREFROM.

PUBLISHED FROM INDIA

|| మిహి షిరిడీ సాయిబాబాకు, మిహి బెజవాడ బెజ్జమ్మకు, మిహి తిరుపతి వెంకన్నకు, మిహి ఎక్కిరాల భరద్వాజకు దండములు ||

డెందాపే

(హార్దికము)

మిహి యామతికాని మించు ప్రోయాలుగా నెల్ల
గుఱుతోళమైన ప్రెన్నెఱుకానసమ్మునకు
నెదురులేని హెకిమితా ! వాణి ! సాకతింపు మక్కటికన్
గందనకమ్మ యింపుసొంపారు పల్కులన్.

తాత్పర్యము : శ్రీమద్ విధాతకు ఇల్లాలుగా, సర్వసంకేతాత్మకమైన బృహద్ విజ్ఞాన ప్రపంచమున కెదురులేని మహారాణివైన వాణీ ! హృదయమునకు మధురములును మఱియు శ్రావ్యత, సుందరత ఒలికెడి మాటలను దయతో అనుగ్రహింపుము

అచ్చతెలుఁగు అభిమానులకు టేంకణములు.

ఈ తెల్లడి (నిఘంటువు) వారి కోసమే వ్రాయఁబడినది. అందఱి కోసము కాదు. ఈ మున్నుడి కూడ ! ఈ మున్నుడిని గ్రాంథిక శైలిలో వ్రాసినను, ఈ నిఘంటువు మట్టుకు వాడుకభాషలోనే ఉన్నది. అచ్చతెలుఁగు అభిమానులు తమ నానాటి వ్రాతకోతలలో దాదాఁపు 80 - 90 శాతము వఱకు అచ్చ తెలుఁగును వాడుటకు ఇది బాసట ఇచ్చును. ఇవైనము మన వ్రాతలో వాడుకలో ఉన్న సంస్కృత, ఉరుదూ మాటలలో రమారమి 90 శాతమునకు సరియైన అచ్చతెలుఁగు సాటి మాటలను ఈ తెల్లడి అందించును. అంతయే తప్ప, అందఱికి తెలిసిన ఇల్లు, గోడ, బల్ల, గిన్నె, గరిటె వంటి అచ్చ తెలుఁగు మాటలు మఱియు వాటి పర్యాయ పదములు ఇందులో కనిపించవు. అందుచేత ఇది అన్ని అచ్చతెలుఁగు మాటలను అందించదని గమనిక. అందుకోసము చదువరులు వేఱే నిఘంటువులను సంప్రదించవలసి ఉండెదరు. ఎంత

వెదకినను, ఆలోచించినను, కొన్ని మాటలకు అచ్చతెలుఁగు మారుదీటులు (alternatives) దొరుకవాయె. తోఁపవాయె. అటువంటివి రమారమి 200 – 400 దాఁక ఉండును. వేలుపు చల్లగా చూచినచో, ఇప్పుడు కాకపోయినను, మఱుస దీటము (next edition) నాటికి వాటిని ఆయితము చేయఁగల్గెదనని తలఁచెదను.

ఈ చిన్న పుస్తెకమ్మ వెనుక నేనొక్కఁడనే లేను. తొల్తటి కవిపండితులున్నారు. వందలాదిమంది అచ్చతెలుఁగు అభిమాను-లున్నారు. వీరు దీనిని తొందఱగా ముగింప వలసినదని కోరుచు, దీని ముందంజ గుఱించి ఎప్పటికప్పుడు కనుఁగొనుచు నన్ను వెనుదట్టినారు. ముఖ్యముగా **శ్రీమాన్ పారుపల్లి కోదండరామయ్యగారు** (విశ్రాంత ఎంజినీర్) గారి ఆదరాభిమాన-ములు వెలకట్టలేనివి. వారు నాకు కావలసిన కొంత పదజాలమును, పుస్తెకమ్మలను పంపి ప్రెనుమేలు చేసినారు. వారికి మఱియు తక్కుంగల అచ్చతెలుఁగు భాషాభిమానులకు నా అణఁకువ టేంకణములు.

మిగితా విధమైన నిఘంటువుల కూర్పునకు పెద్దగా అక్కఱలేదు గాని ఇటువంటి నిఘంటువులకు మాత్రము హేరాళ-మైన జ్ఞాపకశక్తి కావలె.. ఈ సంగతి నాకు తరువాత తెలిసినది. నాకు భాషాభిమానము పెచ్చు. పాండిత్యము లొచ్చు. కనుక నా ఆకళింపులో లోటుపాటులుండవచ్చును. కనుక చదువరులు నా ఎఱుఁగమిని, పొఱఁబాటులను పెద్దమనసు చేసికొని మన్నింప వేఁడెదను. ఇందులో తమకు పనికివచ్చు పాలు గైకొని పనికిరాని పాలు విడిచిపెట్టవలసినది.

ఇందులో ఇవ్వఁబడిన పెక్కు మాటలు వేఱే తెల్లడులలో కనిపించవు. ఎందుకనఁగా ఇవి నేను కల్పించినవి. అందుచేత వాటి కోసము అక్కడ వెదకుట అను పొఱఁబాటు చేయవలదని పరిమనవి.

మాటల నిజమూలములను దెలియుట కొమ్ములు దిరిగిన శాబ్దికులకైనను దుష్కరమే. తెలుఁగు వలె కానవచ్చు మాటలు తెలుఁగు కాకపోవచ్చును. పరాయి వలె కానవచ్చునవి నిక్కముగా పరాయివి కాకపోవచ్చును. అందు-చేత ఈ తెల్లడిలో సైతము వేఱే భాషల మూలములు గల మాటలు కొన్ని చొఱఁబడి ఉండవచ్చు. అయితే అట్టి మూల-ములు ఉన్నప్పటికిని, ప్రస్తుతము తెలుఁగులో తప్ప ఇంక ఎక్కడను వాడుకలో లేనివి తెలుఁగు క్రిందనే లెక్క. అందుచేత అటువంటి మాటల విషయమై అకక్కఱగా వగవ వలదని అచ్చతెలుఁగాదటులకు నా పరిమనవి.

ప్రస్తుతమునకు ఈ పుస్తెకమ్మ గుండా జరిగినది - మనకు వలసిన దానిలో 10 - 15 శాతము పని మట్టుకే. ఇంకను 85 శాతము పని మిగిలియే ఉన్నది. నేనొక్కఁడనే ఇదంతయు చేయఁగలనన్న దీమసము (self-confidence) లేదు. దీని గుండా తెలియవచ్చు సూత్రాలను బట్టి, మచ్చుతునకలను బట్టియు, త్రోవగారము (guidance) ను బట్టియు అచ్చ తెలుఁగు అభిమానులే మిగితా 85% ను కూర్ప సమకట్టిన లెస్స. ఈ 85 శాతము పని దేనికి సంబంధించినదనఁగా - ఆయా శాస్త్రాలకు చెందిన విశేష పదజాలము (specialized terminology) నకు ! నా దృష్టిలో అట్టి శాస్త్రాలు 20–25 ఉన్నవి. కేవలము దైనందిన వాడుక మాటల కల్పన దగ్గరనే అచ్చతెలుఁగు అభిమానులు ఆఁగిపోరాదను ఉద్దేశముతో ఈ ముక్క చెప్పుచున్నాను.

ఇందులో కొలఁది (అవును, కొలఁది మట్టుకే) ప్రచురమైన ఇంగ్లీషు మాటలకు కూడ అచ్చతెలుఁగు మాటలివ్వఁబడినవి. అయితే వాడుకలో ఉన్న , పనికివచ్చు ఇంగ్లీషు మాటలన్నింటికిని అచ్చతెలుగు ఇవ్వవలెనన్న ఇంకొంత కాలము పట్టఁగల దని మనవి చేయుచున్నాను. అందుకై ఇటువంటిదే మఱియొక పుస్తకము అక్కఱపడును. ఎందుకనఁగా **ఇవైనము మన**

వాడుక తెలుగులో ఎంత సంస్కృతము కలదో దరిదాఁపుగా అంతయే ఇంగ్లీషు కూడ కలదు. చెప్పుకొనుటకు గుండెలో కలుక్కుమనిపించినను, ఇది యొక కటిక నిక్కువము. ఐతే ఇంగ్లీషు మాటలకు మారుగా సంస్కృత మాటలు వాడువారు, అట్లే సంస్కృత మాటలకు మారుగా ఇంగ్లీషు మాటలు వాడువారు అని రెండు తెఱఁగుల మంది మన దగ్గర కలరు. కనుక రెండు తెఱఁగుల పదజాలమును లెక్కలోనికి తీసికొనుట జరిగినది.

అయితే ఈ కైకట్టున ఒక విషయము. మందిలో ప్రచారమైనట్లు - తెలుఁగు వాడుకలో ఉన్న సంస్కృతము 80 శాతమో 90 శాతమో కాదు. 60 శాతము మట్టుకే. నేను నేటి మన వాడుక భాషలో ఎంతెంత తెలుఁగేతర పదజాలము కలదో లెక్కించినాను. కనుకనే దీనిని గుఱించి చెప్పఁగలుగుచున్నాను. ఇంగ్లీషు మాటల ఎడాటమై నేను ఇప్పటికే కొంత పని చేసి ఉన్నాను. కాని ఇంకను మిక్కిలి చేయవలసి ఉన్నది. నా ఎంచికలో - మనవారి వాడుకలో ఉన్న తెలుఁగేతర పదజాలము లో ముప్పాతిక ముప్పీసము పూర్తిగా అనవసరమైనది. అలంకార ప్రాయమైనది. దానినంతటిని తొలఁగించినను తెలుఁగు నుడికి ఏ తెఱఁగైన సేఁగియు వాటిల్లదు.

ఇది ఒక నేర్పుడు పొత్తము (Text book) : మనమందఱము కలివిడి తెలుఁగులో పుట్టినాము, పెఱిగినాము. అందులోనే చదువులను సాఁగించినాము. నానాడును ఆ కలివిడి పత్రికలనే చదువుచున్నాము. కనుక మనమెంత అచ్చతెలుఁగు అభిమానులమైనను కలివిడి తెలుఁగే మన మాతృభాష . కాఁబట్టి జనసామాన్యముతో పాటు మనకు కూడ అచ్చతెలుఁగు క్రొత్తభాషయే. అందులోను ఈ నిఘంటువులో ఇవ్వఁబడిన పదజాలమున మిక్కిలి ఎక్కువ పాలు తెలుఁగేతర పదాలకు కల్పించిన సమార్థకాలు. అందువలన ఇది పూర్తిగా క్రొత్త భాషయే. దీనినొక క్రొత్తభాష మాదిరే నేర్చుకొనవలసి ఉండును. అయితే మూఁడు-నాలుఁగుసారులు చదివిన పిమ్మట చక్కగా ఆకళింపగును. ఈ మాటల తీరుతెన్నులు, కట్టుబడి లెస్స గా ఆకళింపగును. బాగుగా గుఱుతుండును. కనుక "ఏదియో ఒక్కసారి మటుకే చూచి పారవేయుట" అను పొఱఁబాటు చేయఁదగదని మనవి. అదియే సమయములో. ఇది నేర్పుటకై వ్రాసిన పుస్తకమే తప్ప ఆచూకి (రిఫరెన్సు) కోసము వ్రాసినది కాదని గమనింప వేఁడికోలు. ఇది ఆచూకీలకు పనికిరాదు. అందుకు వేఱే పుస్తెకమ్ములున్నవి.

అచ్చతెలుఁగు మాటల ప్రామాణికీకరణము (standardization) : మన భాషయందలి సంస్కృత మాటలు ఒక్కొక్కటియు ఒక్కొక్క నిర్దిష్టమైన అర్థములోను, ధ్వని-వ్యంగ్యములలోను స్థిరపడి వ్యవహార యోగ్యములై ఉన్నవి. కాని అచ్చతెలుఁగు మాటలు మటుకు అట్లు కాక ఒక్కొక్కటి రెండు-మూఁడర్థములలోనో సందర్భములలోనో వాడఁబడుచు స్పష్టత లేకుండ ఉన్నవి. ఉదాహరణకు మన పూర్వకవులు ప్రేమకు, కామమునకు, విరహమునకు, భక్తికి, గౌరవమునకు అన్నిటికి ఒకే పదజాలమును వాడి మనలను గందరగోళములోనికి నెట్టినారు. అట్లే వీరునికి, సైనికునికి ఒకటియే వాడినారు. బుద్ధి హీనునికి, దుష్టునికి ఒకటియే వాడినారు. ఇందుకు సగము కారణము ఛందో నిర్బంధము. అనఁగా – గణ-యతి-ప్రాసల కోసము అక్కడ కుదిరిన ఏదియో ఒక మాట పడవేయుట. మిగితా సగము – "సంస్కృతము విషయములో ప్రాలిమాలిక పనికిరాదు గాని, తెలుఁగు మాటల విషయములో కూడ మఱీ అంత ఆలోచన ఎందుకు?" అన్న చిన్నచూపు. మొదటి కతమున కన్న ఈ రెండవ కతము వలననే మన నుడి మిక్కిలి దెబ్బ దినిపోయినది. దీని మూలాన మనమీనాఁడు అచ్చతెలుఁగును కవితాభాషగా వాడవలెనన్నను ఇబ్బందిగానే ఉన్నది.

అచ్చతెలుఁగాదటులు కూడ ఈ అంశము పట్ల ప్రాలిమాలి యున్నారు. వారు దీని వంచదనమును గుర్తెఱుఁగు చున్నట్లు కనఁబడుట లేదు. నేను గమనించినంతలో వారొక్కొక్కఱును ఒక్కొక్క పరిభావన (concept) కు తలా ఒక మాట వాడుచు మఱింత గందరగోళమునకు నగుబాటునకు దారితీయుచున్నారు. ఏ సంస్కృత/ ఇంగ్లీషు మాటకు ఏ తెలుఁగుమాట దీటగు నన్న విషయములో మన నడుమ ఏకాభిప్రాయము లేదు. ఈ విధముగా స్పష్టత లేని ఈ భాష విద్యా-పరిశోధనలకును, అధికార వ్యవహారములకును అయోగ్యమగుచున్నది. అందువలన ఈ తెల్లడి గుండా పూర్తిగా కాకున్నను, కొంతలో కొంత ప్రామాణికీకరణకై ప్రయత్నించడమైనది. ప్రామాణికీకరణము అనఁగా ఒక సందర్భములో మంది వాడఁదలఁచుకొన్న ఒక మాట యొక్క గుణితములోను, అర్థములోను ఏకరూపత మఱియు ఏకాభిప్రాయము (consensus) ను కలిగి ఉండుట. ఇది ఒకఱితో జరుగు పని కాదన్న ఎడాటమును పారఁజూడ వలసినది.

మన పూనికకుఁ గల ఎల్లలను కూడ చక్కగా గుర్తెఱుఁగవలె. నూటికి నూఱుపాళ్ళ తెలుఁగులో మాటలాడుట, వ్రాయుట అన్ని వేళల వీలుపడక పోవచ్చును. ఎందుకనఁగా - అందఱికిని అన్ని అచ్చతెలుఁగు మాటలు తెలియవు. మఱియొక ఎడాటమేమనఁగా - తెలుఁగువారిలో ఒక పెద్దపాలు హిందువులు. తమ మతమునకు సంబంధించిన పెక్కు పరిభావనల (concepts) ను, వాటిని వెలిబుచ్చు మాటలను వారు సంస్కృత పొత్తాల నుండియే తీసికొని పెద్దగా మార్పు లేకుండ వాటిని తెలుఁగులో వాడెదరు. కనుక ఆ దారిలో తెలుఁగు కొద్దో గొప్పో కలివిడి అగును. అట్లే గణిత, విజ్ఞాన, సాంకేతిక, వైద్యశాస్త్రాలను తెలుఁగులో విడఁబర్చునప్పుడు కూడా కలివిడికి వెడల్పాటి సందున్నది. ఈ రోజులలో తెఱాట (cinema) తరువాత మనవారికి చాల ఇంపైన కాలక్షేపము బైలాటలు (క్రీడలు/ sports). కాని మన ఆటలలో ఒకటియో రెండో తప్ప మిగితా అన్నియు విదేశీయమే. వాటిలో ఎసవాడు పదజాలమంతయు దాదాఁపుగా విదేశీయమే. కనుక ఆ దారిలో కూడ కలివిడికి పెద్దయెత్తున అవకాశమున్నది. మనము చేయఁగల్గినదెల్ల – "అట్లు తీసికొన్నప్పటికిని అవి 30 శాతమునకు మించకుండ చూడుఁ" డని మనవి చేయుటయే. అటుపైన వారి ఇష్టము.

ఎవఱెన్ని నిఘంటు వ్యాకరణాలు వ్రాసినను, ఇప్పటికిప్పుడు బలీయమై వక్కాణిల్లునది లోక వ్యవహారమే. మన వాడుకలో సంస్కృతపు మాటలే కాక ప్రాకృతపు మాటలు కూడ పెక్కులున్నవి. కాని సంస్కృతపు మాటల వలె కాక, అవి చప్పున గుఱుతింపరాని విధముగా తెలుఁగు మాటలతో పడుగుపేకగా కలసిపోయినవి. వాటిలో హెచ్చుపాలు తొలఁగింప వీలు పడనివి. మారుదీటులు (alternatives) లేనివి. కనుక అచ్చతెలుఁగువాదులు వ్రాతలోనైనను, వడారము 70 శాతము తెలుఁగుతోనే తనివి చెందుట నేర్చుకొనవలె, అనఁగా

౧. చెరి వాక్యములోను 70 శాతము

౨. లేదా చెరి గద్య (పేరాగ్రాఫ్) లోను మొత్తము మీఁద 70 శాతము

౩. చెరి పద్యములోను/ కవితలోను 70 శాతము

౪. లేదా చెరి పుటలోను మొత్తము మీఁద 70 శాతము.

౫. లేదా చెరి పుస్తకములోను మొత్తము మీఁద 70 శాతము.

౬. తెల్లడులలో కూడ 70 శాతము

అయితే ఇందులో ఇమిడి ఉన్న చిన్న తిరకాసు ఏమనఁగా – **మన ప్రయత్నము నూటికి నూఱుశాతము అచ్చతెలుఁగు కోసము కానిదే కనీసమీ 70 శాతమునకైన చేరుకొనలేము**. ఈ తెల్లడి బాసట ఇవ్వఁదలఁచునది ఆ విషయములోనే.

నా స్వవిషయమొక్కటి. ఈ నిఘంటువులోని పదజాలమున కొంత ఇదివఱకే ఉన్నట్టిది. మఱికొంత ఏమో, దాని మీఁద ఆనకపడి నేను క్రొత్తగా నిష్పాదించినట్టిది. ఈ పొత్తమును వ్రాయుటకు నాకెక్కువ ఏండ్లు పట్టలేదు గాని, ఇందలి పదజాలమును గుఱించి లోఁతుగా తలపోయుటకును, ఒక సరాడమైన దారి (clear pathway) ఏర్పఱచుకొనుటకును, ఆ తలపోసిన దానిని చివరికిట్లు పుస్తక రూపమున పెట్టు నిబ్బరము కలుగుటకును, దీనిని వెలువఱించను చొఱవ చేయుటకును నాకొక జీవిత కాలము పట్టినది. నా తొలి పరువపు ప్రాయము నుండియు అచ్చతెలుఁగు గుఱించి తల పోయుచుంటిని. కాని ఏమి చేయవలెనో ఒక పట్టాన పాలుపోయినది కాదు. ఒక దశలో – "సంస్కృతమునకు అచ్చ తెలుఁగు కొంతవఱకే తప్ప, నిండా మారుదీటు అగుట వీలుపడదేమో" నన్న బిమ్మిటికి సైతము లోనైతిని. ఇది నేను ఇంకను తెలుఁగుమాటల మీఁద లోఁతైన పరిశోధనకు కడంగక ముందు. కాని కడంగిన పిదప నా సందేహములు కొంతవఱకు పటాపంచలైనవి. నాకు కాసంత నిబ్బరము కలిగినది. కాని అప్పటిలో అట్టి సందేహములకు లోనగుట వలన నేను ఇది వఱకు వ్రాసిన పొత్తములన్ని కలివిడి తెలుఁగులోననే వ్రాసినాను. తప్పలేదు. హుటాహుటిన మందిలోనికి పోవలసి ఉన్న అంశాలకు సంబంధించి ఇఁకముందు కూడ నేను కొన్ని కలివిడి తెలుఁగు పొత్తాలను సంతరింపక తప్పదని ఊహించు చున్నాను.

నేను గ్రాంథికవాదిని కాను. వ్యావహారిక వాదిని కాను. సమగ్రవాదిని మటుకే. నేను తెలుఁగుతల్లి యొక్క నిండు స్వరూప మును మొత్తముగా ఆకళించుకొనలేకపోయినను, నాకు అన్ని రీతులు సమానమే. తెలుఁగునకు సంబంధించి నాకేదియు వర్జనీయము కాదు. అన్నియు పవిత్రమే. నా వ్రాయికలు గ్రాంథిక వ్యావహారికములు రెంటిలోను ఉన్నవి.

నేను చేసినది....

నేను సైపఱచిన క్రొత్త మాటలు వేలలో ఉన్నవి. అట్లే తెలుఁగులో స్వంతదనము గల క్రొత్త మాటల కల్పనకై నేను త్రొక్కిన దారులు కూడ లెక్కలేనన్ని. అవి అన్నియు ఇక్కడ వ్రాతలో పెట్టవలెనన్న నాకు చప్పున తట్టవు. ఇక్కడ వ్రాయనంత మాత్రాన నేనెద్దియో దాఁచినాననియు, చెప్పను వెనుదీసినాననియు తలఁపరాదు. గుర్తున్నంత వఱకు వ్రాసెదను. మొదట నేను పేరుమోఁచిన తెల్లడుల నుండి అచ్చతెలుఁగు మాటలను నోట్ పుస్తకములలో ఓపికగా ఏరి ఎత్తి వ్రాసికొంటిని.

నేను చూచిన తెల్లడులు

1. బహుజనపల్లి వారి శబ్దరత్నాకరము
2. ఉత్పల వారి శబ్దార్థ రత్నాకరము
3. వావిళ్ళ నిఘంటువు
4. జి. నాగయ్యగారి మాండలిక వృత్తిపదకోశము
5. భుజంగరాయశర్మగారి ఆంధ్రకౌముది

6. జి,ఎన్. రెడ్డిగారి తెలుఁగు పర్యాయపద నిఘంటువు
7. కాలువ మల్లయ్యగారి గుమ్మి.
8. శ్యామల కామశాస్త్రి గారి ఆంధ్ర వాచస్పత్యము

నేను చూచిన పద్య నిఘంటువులు :

9. హరిహర పబ్లికేషన్స్ వారి గురుబాల ప్రబోధికా సహిత అమరకోశము
10. ఆంధ్రభాషార్ణవము (పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వ్యాఖ్య)
11. తూము రామదాస కవి వ్రాసిన ఆంధ్ర పద నిధానము
12. పైడిపాటి లక్ష్మణ కవి వ్రాసిన ఆంధ్రనామ సంగ్రహము
13. అడిదము సూరకవి వ్రాసిన ఆంధ్రనామ శేషము
14. సాంబనిఘంటువు

ఇవి కాక బారాది తెలుఁగు కావ్యములు మఱియు వెబ్సైటులు. నేనీ పదజాలమునంతయు మూణ్ణాలుఁగు మారులు చదివి మనసులో ధారణ చేసితిని. ఈ పని చేయుటకైన నాకు కొలఁదేండ్లు పట్టినది. నా లక్ష్యముతో పోల్చినప్పుడు నేనెత్తివ్రాసి-కొన్న పదజాలముతో ఏమి చేయవలెనన్నది నాకు మొదట బొత్తిగా బోధపడినది కాదు. కొన్ని సారులు తెల్లడులు నా చిక్కులను తీర్చుటకు మారుగా కొంగ్రొత్త చిక్కులను దెచ్చిపెట్టినవి. ఉదాహరణకు, తెలుఁగు మాటలను తత్సమములు-గానో, వైకృతములు గానో, అన్యదేశ్యములుగానో చూపుట. దాని వలన అసలుకే ఎసరు వచ్చు ముప్పున్నట్లుగా తోఁచినది. అట్లే, ఒకే మాటకు పరస్పర విరుద్ధములైన అర్థములుండుట. మచ్చునకు- సేఁగి అనఁగా లాభము, నష్టము రెండును.

నేను ఎదుర్కొన్న ఇతర సమస్యలు కూడ ఉన్నవి. పెక్కు తెలుఁగు మాటలు తరతరాల ఎసవాడుకలో ముమ్మరమైన అర్థ సంకోచమునకు లోనై అన్ని ఆధునిక సందర్భములలోను ఎసవాడుకొనను పనికిరాకుండ ఉన్నవి. ఉదాహరణకు- ఏదర పొలము (వ్యక్తిగత వ్యవసాయ క్షేత్రము). ఈ ఏదర అన్న మాట ఈ ఒక్క సందర్భములో తప్ప ఇంకెక్కడను వినిపించదు. 'ఏదర' అనఁగా వ్యక్తిగతమైనచో మఱి వ్యక్తికి ఏమిటై యుండును? తెలియదు. మన భాష నిండా ఉన్నది ఇటువంటి అఱ కొఱ సమాచారమే. దానిలోని మిగితా సగమును మనమే కష్టపడి ఆలోచించి పూరించుకొనవలె.

అదియును గాక, దొరకుచున్న తెలుఁగులో ఎక్కువ భాగము - కసక్కున కత్తితో పొడిచినట్లో, అమ్ము నాటినట్లో సూటిగా వచ్చివేసి గుండెలలో గ్రుచ్చుకపోవు మోటు వ్యక్తీకరణలు. లేదా ఎగతాళి చేయుచున్నట్లు మ్రోయు మాటలు. ఇవియే తప్ప తప్ప తటస్థ, నిర్మమ, నిర్లేప, శాస్త్రీయ వ్యక్తీకరణలకు ఆస్కారము మన నుడిలో మిక్కిలి అరుదు. తెలుఁగువారు సం-స్కృతాంగ్లముల మీఁద ఇనుమిక్కిలి ఆనకపడుటకు ఇదొక కారణము కావచ్చును.

"సరే పోనీ ! దొరికినవాటి బాసటతోనే క్రొత్త మాటగమిని కనుగొందము, పద"మని నేను బయల్దేఱినప్పుడు 'అందుకు వలసిన ఉపసర్గలు, ప్రత్యయాలు (prefixes and suffixes) లేకపోవుట' అన్న వేఱొక మహాకష్టము ఎదురైనది. అంతకు ముందు నేను సంస్కృతములో కూడ పలు క్రొత్తమాటలను కల్పించి వాడియుంటిని. కాని ఇంత కష్టమెన్నడును ఎఱుఁగను. అయితే సంస్కృతము సిద్ధాన్నము వంటిది. అది - చక్కని కాలనీలు కట్టి, వీథిదీపాలు, ఱెక్కమానులు (boards), సిటీ

బస్సులు ఏర్పఱచిన పట్టణము వంటిది. తెలుఁగట్టిది కాదే. ఇది కాకులు దూరని కారడవి, చీమలు దూరని చిట్టడవి. ఎవఱును పట్టించుకొనకుండ ఎక్కడనో ఆఱు నిలువుల లోఁతున పూడ్చిపెట్టిన బంగారు నాణేల పాతర. ఇది మునిగి పోయిన మహానగరము.

నేను నోట్ పుస్తకములలో వ్రాసికొన్న వేలాది పదజాలమును మరల మరల సవిమర్శగా – అనఁగా ఒక మాటతో మఱి యొక మాటను జాగరూకతతో పోల్చి – పరిశీలించితిని. అట్లు చేయుచున్న కొలఁది, నాకు వాటిలో కొంగ్రొత్త మూల పద-ములు మఱియు ప్రత్యయములు (మన సాంప్రదాయిక నిఘంటువులలోఁ గానీ వ్యాకరణములలోఁగానీ ఎక్కడను చెప్పఁబడనివి) కళ్ళఁబడినవి. అంతటితో నాకు "ఇది పూర్తిగా ముళ్ళకంప కాదనియు, పైకి కంపల వలె కనిపించుచున్న ఈ గజిబిజి క్రింద ఒక సొగసైన ప్రాచీన పాలఱాతి రాజమార్గము దాఁగి ఉన్నదనియు, కాఁబట్టి ఇంకాసంత ముందుకు పోవచ్చు" ననియు ధైర్యము చిక్కినది.

అయితే తెలుఁగు పూర్తిగా ఉపసర్గ దరిద్రము, ప్రత్యయ హీనము అయిన బీదభాష కాదని నాకు అంతకుముందే తెలియకపోలేదు. నేటి తెలుఁగులో కూడ కొలఁది (బల్ కొలఁది మటుకే) ఉపసర్గలు, ప్రత్యయాలు ఉన్నవి. కాని వాటిలో ఒక్కొక్క దాని వాడుకకు మహా అయితే అయిదాఱు ఉదాహరణలు తప్ప దొరుకవు. అంతగా అవి మూలన పడవేయఁ-బడినవి, సంస్కృత ప్రాబల్యము చేత !!! ఉపసర్గలు, ప్రత్యయాలు లేకుండ పదజాలమును పెంచుట అసాధ్యము. మన జాతి వందలాది ఏండ్ల పాటు నిరక్షరాస్యతలో కడపుట వలన - చెరిదానిని పొడవైన వాక్యరూపములోనే తప్ప – సంస్కృ-తము, ఫార్సీ మొదలైన భాషల వలె ఉపసర్గలను, ప్రత్యయాలను ఎసవాడి టూకీగా పదరూపములో చెప్పలేని అశక్తతకు అలవాటు పడినది. ఉదాహరణకు మనకు వారసత్వముగా అందివచ్చిన తెలుఁగులో 'అవసరము' అనుటకు 'అక్కఱ' ఉన్నది. కాని 'అనవసరము' అనుటకు మాట లేదు. 'అక్కఱ లేనిది/ లేకుండ' అనుచు క్రియాపదములను జోడించి వాక్యరూపములో చెప్పవలసినదే తప్ప వేఱే దారి లేదు. అటువంటి సౌకర్యములు సంస్కృతములో లెక్కకు మిక్కిలి ఉండుట చేత దానికి తెలుఁగు మీఁద ఇంతింతనరాని పైచేయి కలిగినది.

కాఁబట్టి పిండితార్థ రూపముగా ఏమని సిద్ధించుచున్నదనఁగా తెలుఁగునకు భాషాంతరముల అవసరమును తగ్గింపవలె నన్న వాటిలోని అన్ని తెఱఁగుల ఉపసర్గలను, ప్రత్యయాలను తెలుఁగులో కూడ చొఱఁబెట్టవలె. ముందా పని చేయకుండ "అచ్చతెలుఁగో అచ్చతెలుఁగో" అని ఊరక నెత్తి-నోరు మొత్తుకొన్నందువలన ప్రయోజనము లేదు. నేను గ్రహించినంత వఱకు మనకు సంక్రమించిన తెలుఁగు ఇటువంటిదే కాని, దీని తల్లి అయిన Proto-Telugu ఇటువంటిది కాదు.

సంస్కృతపు బలము - దానిలోని ఉపసర్గలు, ప్రత్యయాలు మటుకే కాదు. దానిలోని సమాస వైవిధ్యము కూడ. వాటి బాసటతో సంస్కృత పండితులు కొలఁది వేలుగా మటుకే ఉన్న సంస్కృత పదజాలమును కొన్ని లక్షల మాటలుగా తామరతంపర చేయఁగల్గినారు. సంస్కృతములో ఉన్నన్ని సమాస విధములు తెలుఁగులో కూడ ఉన్నవి కాని ఉదాహరణలు తక్కువ. తెలుఁగులో మహా అయితే ద్వంద్వాలు, తత్పురుషాల మచ్చుకలు మటుకే మిక్కిలి విఱివి. కనుక సంస్కృతములో మనకు పనికివచ్చు సమాస నిర్మాణములకు తెలుఁగులో కూడ అవకాశమున్నదేమో తేఱిచూడవలె. సంస్కృతముతో పోల్చినప్పుడు తెలుఁగునకు ఉన్న మఱియొక సమస్య - తెలుఁగులో రెండు అవయవములకు మించి

సమసించుట అరిది. మహా అయితే మూఁడు అవయవముల వఱకు కూర్చఁగలమేమో. అంతకు మించినచో తెలుఁగు నుడికారములో ఇమడక వికారముగా నుండును. కాని పొడవాటి సమాసాలకు ఆస్కారము లేకపోవుటలో తెలుఁగు ఒంటరి కాదు, తెలుఁగువంటి భాషలు చాలనే ఉన్నవి ప్రపంచమంతట! అవి బాగుగనే ఉన్నప్పుడు తెలుఁగెందుకు అవి లేకుండ బ్రదుకఁజాలదు? ఇంగ్లీషులోని సమాసాలు కూడ ఒకటిరెండు మాటలవే కావా?

సమాసాలు వెలిబుచ్చులకు టూకీతనమును ప్రసాదించును. కాని ఎక్కడెక్కడ టూకీతనముండునో అక్కడెల్ల అయోమయము, గందరగోళము తప్పవు. టూకీతనము, తేఁటదనము - ఈ రెండును ఒకే ఒఱలో ఇమడని కత్తులు. సంస్కృత సమాసాలలో కనీసమొక మూఁడవ వంతువాటిలో నైనను ఇటువంటి అయోమయమున్నది. కనుక సమాసములు తగ్గుట అనఁగా అయోమయము తగ్గుటయే. కనుక అదొక పెద్ద కుందవలసిన ఎడాటము కాదు.

సమాసములను ఏర్పఱచుట అనఁగా ఏదియో ఒక మాటతో ఏదియో ఒక మాటను ఎడా పెడా తెచ్చి కలుపుట కాదు. భాషలో కొన్ని మాటలుండును. అవి పూర్వావయవములు (సమాసములోని మొదటి మాటలు) గా మిక్కిలి ఉపయోగ పడును. మఱికొన్ని పరావయవములు (సమాసములోని రెండవ మాటలు) గా బాగుగా పనికివచ్చును. అటువంటివాటిని వెదకి పట్టుకొనవలె. లేకపోయినచో కల్పించవలె. ఇవైనము నేనా పని మీఁదనే ఉన్నాను. ఇందుకు కాసంత సమయము పట్టును.

ప్రాచీన సంస్కృత పండితులు తమ కాలమున కన్న ఎన్నియో వేల ఏండ్లు ముందునకు తలపోసిన దంటలు. అందుచేత నే వారు భాషకు టూకీతనము అవసరమని కనిపట్టఁగల్గినారు. టూకీతనము కోసమే ఉపసర్గలు, ప్రత్యయాలు, సంధులు, సమాసములు. సంస్కృతములోని చెరిమాట, చెరి వ్యాకరణసూత్రము ఈ టూకీతనమనెడి పరిభావననే ముందుంచుకొని రూపొందింపఁబడినదని తెలివైనవారందఱు గ్రహింపఁగలరు. కనుక సంస్కృతమును ఊరక ద్వేషింపక దానినుండి మన మేయే పరిభావనల (concepts) ను గైకొనను వీలున్నదో అవి అన్నియు గైకొని వాటిని మన భాషలో చొఱఁబెట్టుకొనుట మంచిది. అందుకొఱకు అచ్చతెలుఁగువాదులందఱును తరతరాల సంస్కృతాధ్యయనమును మానక చేయుచుండవలె.

ఏతావతా నేను మన మేలిమి తెలుఁగు కోసము ప్రాఁత ఉపసర్గలను, ప్రత్యయాలను పునరుద్ధరించుటయే కాక, క్రొత్త వాటిని సైతము ప్రవేశపెట్టినాను. ఈ ప్రక్రియ ఇంకను పూర్తి కాలేదు. కొనసాఁగుచున్నది. ఎటువచ్చి, తెలుఁగు ఉపసర్గ లనెడి పరిభావనను కొందఱు వ్యతిరేకించు సంభావ్యత ఉన్నది. వారి దృష్టిలో తెలుఁగు agglutinative భాష అనఁగా మాట ప్రక్కన ప్రత్యయములు చేరెడి భాష. తెలుఁగులో మాటకు ముందు ప్రత్యయములు రావని వారి సిద్ధాంతము. ఇది చాలవఱకు నిజమే కాని ప్రపంచములో ఏ భాషయు పూర్తిగా agglutinative కాదు. పూర్తిగా inflectional కూడ కాదు. అందులో తప్పేమియు లేదు. అది ఎట్లున్నను, Proto-Telugu లో ఉపసర్గలున్నట్లుగా - బ్రదికి మన దాఁక వచ్చిన మాటలు కొన్ని సాక్ష్యమిచ్చుచున్నవి. కనుక నేటి అచ్చతెలుఁగులో కూడ సంస్కృతాంగ్లముల వలెనె ఉపసర్గలు ఉండుటకు అభ్యంతరము లేదని తలఁచెదను.

నేను పునరుద్ధరించి ఎసవాడిన తుకాట అచ్చతెలుఁగు ఉపసర్గలు :

వ.సం॥	ఉపసర్గ	అర్థము	ఆ ఉపసర్గ ప్రయోగమునకు ఇంతకు ముందే ఉన్న ఉదాహరణలు

1. **అడి** = మిక్కిలి (**ఇ.ము.వు.**) అడిగండ్లు అడిగొట్టు, అడిత్రాఁగుడు, అడియాస.

2. **అలన్** = గతము **ఇ.ము.వు.** అలనాడు.

3. **అలన్** = మరల మరల **ఇ.ము.వు.** అలవాటు, అలవోక.

4. **అసి** = తక్కువ **ఇ.ము.వు.** అసిగాయము, అసికోత, అసిబోవు, అసివాఱు.

5. **ఆ** = (అర్థము తెలియదు) **ఇ.ము.వు.** ఆకొను, ఆకట్టుకొను, ఆపోవు, ఆగుబ్బు, ఆగుబ్బతిలు.

6. **ఇని/ఇను**= కొంచెమెక్కువ **ఇ.ము.వు.** ఇనుమిక్కిలి, ఇని-మనుమలు (మనుమల సంతానము)

7. **ఎగన్** = పైకి **ఇ.ము.వు.** ఎగఁగొట్టు, ఎగనూర్చు, ఎగఁదట్టు, ఎగఁదీయు, ఎగఁదోఁపు, ఎగఁబడు, ఎగలాఁగు, ఎగవేయు.

8. **ఎడ/ఎడన్** = దూరముగా దూరమునుండి, వేఱుగా, విడివిడిగా, నడుమ **ఇ.ము.వు** ఎడఁబాయు, ఎడతెఱపి, ఎడపోక.

9. **ఎదురు** = (తేఁట) **ఇ.ము.వు.** ఎదురాడు, ఎదురేఁగు, ఎదుర్కొను, ఎదురుతిరుగు.

10. **ఎస/ఎసన్/ ఎసల్** = ఎక్కువ, తక్కువ **ఇ.ము.వు.** ఎసకొను, ఎసరేఁగు, ఎసవెట్టు.

11. **ఒడ/ఒడన్/ఒన/ ఒనన్** = అనుకూలముగా, దగ్గరగా, దగ్గరకు. **ఇ.ము.వు.** ఒనఁగూడు ఒడఁగూడు.

12. **క్రీన్/ క్రిన్** = క్రింద **ఇ.ము.వు.** క్రీఁగంట, క్రీనీడ, క్రీగీటు (underline).

13. **దిగన్** = క్రిందకు **ఇ.ము.వు.** దిగఁదీయు, దిగఁబడు, దిగలాఁగు

14. **తోన్** = తోడుగా **ఇ.ము.వు.** తోఁబుట్టువు, తోమాల, తోఁదెంచు.

15. **పెడ/పెడన్** = అవతల అవతలికి, దూరముగా, దూరము నుండి. **ఇ.ము.వు.** పెడమోము, పెడసరము, పెడఁబాయు

16. **పై/ పైన్** = (తేఁట) **ఇ.ము.వు.** పైకూటమి, పైకొను, పైసరము.

17. **మీఁదు** = మీఁద **ఇ.ము.వు.** మీఁదుకట్టు.

18. **మీన్** = మీఁద **ఇ.ము.వు.** మీఁగడ.

19. **మరు/మారు** = మఱియొక, తరువాతి, మరల, ప్రత్యామ్నాయముగా **ఇ.ము.వు.** మరునాడు, మరుమాట, మారాడు, మారుటుంగరము, మారుతల్లి.

20. **మున్/మును** = ముందు-ముందే-ఇదివఱకు **ఇ.ము.వు.** ముంగడ, ముంగాలు, ముంగురులు, ముంగేలు, మునుకొను.

21. **మై/ మైన్** = తోడుగా **ఇ.ము.వు.** మైకొను, మైవడి.

22. **లోన్** = లోపల, మనస్సులో, ఇదివఱకు, లోఁతుగా **ఇ.ము.వు.** లోఁగడ, లోవైనము, లోగుట్టు.

23. **వెన్/వెను/ వెనుక** = వెనుకకు, తరువాత, వెంటనే. **ఇ.ము.వు.** వెనుగొను, వెనుదీయు, వెనుకాడు.

24. **సాన్** = సగము **ఇ.ము.వు.** సాఁబాలు.

25. **మిడి** = పైయెత్తు **ఇ.ము.వు.** మిడిగుడ్లు, మిడిమేలము, మిడిమిడి జ్ఞానము.

26. **వైన్/ వై** = దారి, దారిలో, దారినుండి **ఇ.ము.వు.** వైఁదొలఁగు.

హెచ్చరముగా పారఁజూచినచో- పై ఉపసర్గలలో కొన్ని నిక్కముగానే ఉపసర్గలు కాఁగా, మఱికొన్ని విభక్తి ప్రత్యయములో, వాటి ఆద్యక్షర శేషములో అయి ఉన్నవి. **అలన్**, **ఎగన్**, **బిగన్** వంటివి కొన్ని - క్రియాధాతువుల అసమాపక క్రియలై ఉన్నవి. **వెన్** వంటివేమో నామవాచకముల యొక్క ఆద్యక్షర శేషములై ఉన్నవి. అయినను వీటిని మాటలకు ముందు తప్ప స్వతంత్రముగా ఎసవాడిన తారకాణములు ఎక్కడను లేకపోవుటచే వీటిని ఉపసర్గలుగానే లెక్కింపవలసి యున్నది.

నేను ఎసవాడిన క్రొత్త ఉపసర్గలు :

నేను కల్పించిన ఉపసర్గలు కొన్ని కలవు. వాటికి ఈ క్రింద నేను ఎసవాడిన ఉదాహరణలే ఇవ్వఁబడినవి. ఈ ఉదాహరణలు ఇంతకు ముందు లేవు.

౧. **అయి/ అయిన్/ ఐన్/ ఐ** = అన్ని వైపుల, అన్ని వైపుల నుండి అన్న అర్థములో దీనిని వాడఁదగును.
"ఇది పూర్తిగా నా కల్పన" అని చెప్పలేను. దీనిని నేను 'ఐమూల' అన్న వాడుక నుండి తీసికొన్నాను. ఉదాహరణలు :

ఐకలి = అన్నివైపులా కలది. (ప్రకృతి)

ఐఁదిలకన = అన్నియు చూచుట (సందర్శన).

నిల్క = స్థితి **; ఐనిల్క** = పరిస్థితి.

౨. **తమూ** = తమలో తాము. ఉదాహరణకు-

తమూబాసట = పరస్పర సహకారము.

తమూగీటు = తమలో తాము గీఁచుకొన్న పటము (లాలూచీ, కుమ్మక్కు).

3. **అక** = కానటువంటి.

దీనిని నేను 'చేయక, అనక, ఉండక' మొదలైన అసమాపక క్రియలలో వాడఁబడు వ్యతిరేకార్థక వర్ణకము నుండి తీసికొన్నాను. ఉదాహరణకు-

అక్కఱ = అవసరము ; **అక** + **అక్కఱ** = అకక్కఱ (అనవసరము).

ఇట్లే – అకపాటి (అన్యాయము), అకపాసవు (అధర్మము), అకమున్నము (అపూర్వము), అకపొన్నము (అదృశ్యము), అకతాళీకము (అసమర్థత), అకపేఱిమి (అగౌరవము), అకతెఱకువ (అవివేకము) మొ॥
అయితే [క, ఖ, గ, ఘ] లతోఁ గానీ వాటి సంయుక్తములతోఁ గానీ మొదలగు మాటల ముందు 'అక' కు మారుగా వట్టి 'అ' మటుకే వచ్చును. ఉదాహరణకు-

కాఱియ = హింస ; **అకాఱియ** = అహింస. (అకకాఱియ కాదు)

౪. **ఔన్** = మంచి (positive).

నేను దీనిని 'ఔఁదలఁదాల్చు' అన్న వాడుకలో నుండి తీసికొన్నాను. ఇది 'ఔఁగాఁపు' మొదలైన వేఱే ప్రాంత వాడుకలలో కూడ కనిపించుచున్నది.

ఔన్ + చందము = **ఔజందము** = మంచి పద్ధతి (సంస్కారము)

౫. మన్ = మంచి. దీనిని అందఱికి తెలిసిన మంచి అను మాట నుండియే ఆద్యక్షర శేష పద్ధతిన తీసికొనడమైనది. ఔన్ ను ఎసవాడలేని సందర్భములలో దీనిని ఎసవాడవచ్చును. ఉదాహరణలు-

మన్ + తావి → **మందావి** = మంచి వాసన (సువాసన)

మన్ + తనము → **మందనము** = మంచి గుణము (సద్గుణము)

మన్ + త్రోవ → **మంద్రోవ/ మందోవ** = మంచి త్రోవ (సన్మార్గము)

౬. సి/సీ = చెడు.

నేను దీనిని అచ్చతెలుఁగు ఈసడింపు వాడుక అయిన ఇస్సీ (ఛీ) నుండి తీసికొన్నాను. ఉదాహరణలు-

తావి = వాసన ; **సీతావి** = దుర్వాసన.

తనరము = గుణము ; **సీతనము** = దుర్గుణము.

వాడుక = ఆచారము ; **సీవాడుక** = దురాచారము.

ఔజందము = సంస్కారము ; **సీజందము** = కుసంస్కారము.

కఱద = బుద్ధి ; **సీకఱద** = దుర్బుద్ధి

౭. కై = కి, కు, కొఱకు.

ఇది నేరుగా చతుర్థీ విభక్తి ప్రత్యయము నుండి తీసికొనఁబడినది. దీనితో కలిపి ఎసవాడఁబడు క్రియాధాతువులు కొన్ని కలవు. ఇది వాటితో కలిసినచో క్రొత్త మాటలు ఏర్పడుటకు అవకాశమున్నదను విషయమును గమనమునందు ఉంచు కొని దీనికి ఉపసర్గ ప్రతిపత్తి ఇవ్వడమైనది. అనఁగా ఇక్కడ పదబంధములోని 'కు/కి' మారుగా **కై** వాడెదము. దీని వలన మనకు చాల అక్షరములు తగ్గును. ఉదాహరణకు-

చేయుటకై చూచు = చేయుటకై ప్రయత్నించు.

కైచూచు = ప్రయత్నించు.

కైచూడ్కి = ప్రయత్నము.

పనికి వచ్చు = ఉపయోగపడు.

కైవచ్చు = ఉపయోగపడు.

కైరాక/ కైరాకడ = ఉపయోగము, ప్రయోజనము..

౮. తరు = తరువాత.

ఇది 'తరువాయి' అను మాటలోని మొదటి రెండక్షరముల భాగము నుండి తీసికొనఁబడినది. దీని అర్థము కూడ అదియేనని నా ఎంచిక. రెండవ భాగమైన ' వాయి/ పాయి/పాయ' కి అర్థము 'భాగము' అని ॥ ఉదాహరణలు-

కొట = ఉదంతము ; **తరుకొట** = తరువాతి ఉదంతము (పర్యవసానము)

కుందు = బాధ ; **తరుకుందు** = తరువాత పడు బాధ (పశ్చాత్తాపము)

తెన్ను/ తేను = దారి ; **తరుతేను** = తరువాతి దారి (ఆధ్యాత్మికత).

తరుపదులు/ మలిపదులు = తరువాతి పదుల వయస్సు (teens/ teenage). 11 నుండి 19 వఱకు గల లెక్క పదులలోనే ఉండును గదా ! ఉదాహరణకు : పదునొకండు, పదునాఱు, పందొమ్మిది. తరువాతి పదులనఁగా 13 దాఁటి 20 లోపలి ఈడు. అనఁగా 11-12-13 తొలి పదులగును.

౯. ఓ = అతిగా, ఎక్కువగా.

ఇది నడిమి కరసీమ మాండలికము (Mid-Coastal dialect) నుండి తీసికొనఁబడినది. ఉదాహరణలు-

కొల్పు = పూజ ; **ఓకొల్పు** = ఉపాసన.

చూడ్కి = చూచుట ; **ఓచూడ్కి** = గ్రుచ్చి గ్రుచ్చి చూచుట (staring).

౧౦. మఱి/మఱీ = అతిగా ఎక్కువగా. ఇది నేటి వాడుకభాష నుండి తీసికొనఁబడినది. ఉదాహరణలు-

క్రాలిక = స్పందన ; **మఱీక్రాలిక** = అతిస్పందన.

దీమసము = ఆత్మవిశ్వాసము ; **మఱిదీమసము** = అతిఆత్మవిశ్వాసము.

౧౧. బై = ప్రక్కన, దగ్గర, తోడుగా, సహాయముగా. దీనిని ప్రక్కన అని అర్థమిచ్చు ‘ బగి ’ అను నామవాచకము నుండి నిష్పన్నము చేయడమైనది.

ప్రెగడ = మంత్రి ; **బైప్రెగడ** = ఉపమంత్రి

మెల్గరి = కార్యదర్శి ; **బైమెల్గరి** = ఉపకార్యదర్శి

వీటు = అంగము, భాగము ; **బైవీటు** = ఉపాంగము

బై + దాఁటు → **బైదాఁటు** = ప్రక్కనుండి దాఁటి వెడలు (to overtake)

౧౨. అమా = అకస్మాత్తుగా. దీనిని ‘ అమాంతము ’ అన్న నడిమి కరసీమ మాండలిక (Mid-Coastal dialect) పదము నుండి ఆద్యక్షర శేష పద్ధతిన తీసికొనడమైనది. ఉదాహరణ-

అమామారిక, **అమామార్పు** = ఉత్పరివర్తనము (mutation).

౧౩. ఎల/ ఎలన్/ ఎల్ = అన్నియు, అందఱు. ఇది ఎల్లన్ నుండి తీసికొనఁబడినది. దీనిని అన్ని తెఱఁగుల మాటలకు ముందు చేర్చవచ్చును. దీనితో నేను కల్పించిన మాటలు-

ఎల + వంచి	→ **ఎలవంచి** = అందఱిలో ఒకఁడు, అన్నిఁటిలో ఒకటి	(సామాన్యుఁడు, సామాన్యురాలు, సామాన్యము)
ఎల + మైకోలు	→ **ఎలమైకోలు** = అందఱి ఒప్పుకోలు	(సర్వజనామోదము)
ఎల + సోంకు	→ **ఎలసోంకు** = అందఱికి సోఁకఁగల జబ్బు	(pandemic)

ఎల + కార్తి → **ఎలకార్తి** = అన్ని కాలములకు వర్తించునది (సార్వకాలికము)

ఎల + సీమ → **ఎలసీమటి** = అన్ని దేశములలోను ఉన్నది/ అన్ని దేశములకు వర్తించునది (సార్వదేశీయము)

ఎల + మంది → **ఎలమందిటి** = అందఱు జనులకు అన్వయించునది (సార్వజనీనము)

ఎల + తెలి → **ఎల్తెలి** = అన్నియు తెలిసినవాఁడు (సర్వజ్ఞుఁడు) ; **ఎల్తెలిమి** = సర్వజ్ఞత

ఎలన్ + తారు → **ఎలందారు** = అంతయు తానే (నిరంకుశుఁడు, నిరంకుశురాలు, నిరంకుశము)

౧౪. **వి** = విడి, విడిగా, వేఱుగా, వేఱైన. దీనిని విడి అన్న విశేషణము నుండియే ఆద్యక్షర శేష పద్ధతిన గ్రహించడమైనది. ఉదాహరణ-

కానువు = రూపము ; **వికానువు** = రూపాంతరము **; వికానువించు** = రూపాంతరీకరించు ; **వికానువింపు** = రూపాంతరీకరణ.

౧౫. **లా/లాన్** = వేఱు, వేఱైన, స్వంతము కానట్టి. దీనిని లాఁతి అను Proto-Telugu విశేషణము నుండి ఆద్యక్షర శేష పద్ధతిన గైకొనడమైనది. దాని అర్థము కూడ అదే. ఉదాహరణలు-

సీమ = దేశము ; లాన్ + సీమ → **లాసీమ** = విదేశము (**లాసీమరి** = విదేశీయుఁడు ; **లాసీమటి** = విదేశీయము)

కానసము = లోకము ; లాన్ + కానసము → **లాఁగానసము** = పరలోకము

లాన్ + మేని సోరణ → **లామేని సోరణ** = పరకాయప్రవేశము.

౧౬. **సై** = సిద్ధము, సిద్ధముగా, ముందే. ఇది అవ్యయముగా పల్లెపట్ల వాడుకభాషలో ఉన్నది. కాని పూర్వులెవఱును దీనిని ఉపసర్గగా ఎసవాడలేదు. ఇది ప్రాకృతశబ్దమైన 'సయ్య'కు తెలుఁగు రూపాంతరము కావచ్చును. ప్రాకృతమునందలి 'సయ్య' సంస్కృతమునందలి 'సజ్జః' నుండి వచ్చినది. ఉదా:- **సజ్జో భవ** = సిద్ధముగా నుండుము. ఇది సంస్కృత-ప్రాకృత భవమైనను, ప్రస్తుతము దీని నీ రూపములో ఏ భాషలోను ఎసవాడకపోవుటచే ఇది అచ్చతెలుఁగు క్రిందనే లెక్క. అదియును గాక మేలిమి తెలుఁగులో కూడ ఒక పరిమితికి లోఁబడి తత్సమ తద్భవములు, అన్యదేశ్యములు ఉండుట ఆమోదయోగ్యమే. కనుక దీనిని నామవాచకములకు, క్రియాధాతువులకు ముందు చేర్చవచ్చును. దీనిని వాడి నేను కల్పించిన కొన్ని క్రొత్త మాటలు-

సైపడు = సిద్ధపడు

సైపఱచు = సిద్ధము చేయు

సైవాను = సంసిద్ధుఁడు

సైకాను = సిద్ధము చేయువాఁడు

సైకుట్టు ఉడుపు = ముందే కుట్టిపెట్టిన ఉడుపు (ready-made dress)

సై + **ఉల్లము** → సయ్యుల్లము → సయుల్లము → సైలము = సిద్ధమైన మనస్సు (అవధానము/ సావధానము)

౧౭. ఆయి = అదే. దీనిని 'ఆయా కాలములు, అయ్యై యెడలన్' వంటి వాడుకల నుండి సిద్ధము చేయడమైనది. ఇది సంస్కృతములోని 'సహ' ఉపసర్గలకు సరిసాటి. దీని చేరిక ద్వారా విశేషణములు, బహువ్రీహి సమాసములు సిద్ధమగును. ఇవి గతిశీలములు. ఉదాహరణకు-

మాడ్కి = విధము ; **ఆయిమాడ్కి** = ఒకే మాడ్కి గల (సదృశము)

ఆయి-చదువరులు = ఒకే చదువు చదివినవారు

సీమ = దేశము ; **ఆయిసీమరి** = అదే దేశమువాఁడు

ఆయి + ఊరి + లు → **ఆయూరీలు** = ఒకే ఊరువారు

కొల్వలి = మతము ; **ఆయికొల్వటి** = అదే మతమునకు చెందినవాఁడు ; **ఆయికొల్వటీలు** = ఒకే మతమునకు చెందినవారు.

౧౮. సవి/ సవీ = అని, అట్లని, ఇట్లని !! దీనిని Proto-Telugu కు చెందిన 'సవు (అనుట)' అను అంతరించిపోయిన క్రియాధాతువు నుండి తీసికొనడమైనది. ఉదాహరణకు- **సవితటం/ సవీతటం** = అట్లని తట్టినది, పరిభావన (concept).

౧౯. బా/బాగు = చక్కగా, మెఱుగుగా, అందముగా.

దీనిని ఇదే స్వరూపము మఱియు అర్థము గల వాడుకభాషాపదము నుండి గ్రహించినాను. ఉదాహరణకు-

బా + చేయు → బాసేయు = బాగు చేయు, మరమ్మత్తు చేయు

బాసేత = మరమ్మత్తు (repair)

బాసేత + అరి → బాసేతరి = మరమ్మత్తు చేయువాఁడు (mechanic)

బాగు + ఇల్లు → బాగిలి = బాగుచేయు చోటు (garage)

౨౦. సరి = ఒకే విధముగా, ఎప్పటి వలెనె, సరిగా, మంచిగా, చక్కగా, అందముగా,.

దీనిని కూడ ఇదే స్వరూపము మఱియు అర్థము గల వాడుక మాట నుండి గ్రహించినాను. అయినను ఇది నేను కల్పించినది కాదు. ఇప్పుడు కూడ విఱివిగా మందివాడుకలో ఉన్న ఉపసర్గయే. ఉదాహరణకు-

సరి + చూచు → **సరిచూచు** = తనిఖీ చేయు ; సరిచూడ్కి తనిఖీ (scrutiny, verification)

సరి + పోలు → **సరిపోలు** = ఒకే విధముగా ఉండు

సరి + పోవు → **సరిపోవు** = చాలుట

సరి + పడు → **సరిపడు** = చెలిమి కుదురు

సరి + పెట్టు → **సరిపెట్టు** = చాలునట్లు చేయు, సరిపోలునట్లు చేయు

సరి + చేయు → **సరిచేయు** = బాగుచేయు (To fix something)

సరి + దిద్దు → **సరిదిద్దు** = సవరించు (to amend)

సరి + పుచ్చుకొను → **సరిపుచ్చుకొను**= ఆశించిన దాని కన్న తక్కువతో తృప్తిపడు

వీటిని మాదిరిగా తీసికొని 'సరి' బాసటతో ఇంకను చాల మాటలను కల్పించను ఆస్కారమున్నది. నేనును కొలఁదిగా కల్పించినాను. మచ్చునకు-

సరి + దీటు → **సరిదీటు** = సంస్కరించు.

సరిదీటము/ సరిదీటు = సంస్కరణ

సరిదీటరి = సంస్కర్త.

౨౧. పాలో = సామూహికముగా, గుంపుగా. నేను దీనిని ఇదే స్వరూపము గల కరసీమ మాండలికపు ధ్వన్యనుకరణ నుండి తీసికొన్నాను. ఉదాహరణకు – "అందరూ ఒకేసారి పాలోమని చుట్టుముట్టారు." నేను దీనిని అచ్చతెలుఁగునకై ఎసవాడిన విధము-

క్రమి = హత్య ; పాలో + క్రమి → **పాలోక్రమి** = సామూహిక హత్య (mass murders)
చెఱపము = మానభంగము ; పాలో + చెఱపము → **పాలోచెఱపము** = సామూహిక మానభంగము (gang-rape)
మనువు = పెండ్లి ; పాలో + మనువులు → **పాలోమనువులు** = సామూహిక వివాహాలు (mass weddings)
కేడన = రాజీనామా ; పోలో + కేడనలు → **పాలోకేడనలు** = సామూహిక రాజీనామాలు (mass resignations)

౨౨. అపా = ఎల్లప్పుడు. దీనిని నేను 'నిత్యము' అని అర్థమిచ్చు 'అప్పసము' అను కరసీమ మాట నుండి ఆద్యక్షర శేష పద్ధతిన గ్రహించినాను. ఉదాహరణకు-

బ్రదిమి = ఆయుష్యము ;
అపా + బ్రదిమి → అపాబ్రదిమి = శశ్వదాయుష్యము.

౨౨. మెల = జాగ్రత్తగా, మెల్లగా. దీనిని నేను 'మెలకువ' అను మాట నుండి ఆద్యక్షర శేష పద్ధతిన తీసికొన్నాను. ఉదాహరణకు-

చేత = చేయుట.
మెల + చేత → మెలసేత = సమీక్ష్యకారిత్వము.

౨౩. తిరి = మరల. దీనిని నేను 'తిరిగి' అను క్త్వార్థక అసమాపక క్రియారూపము నుండి ఆద్యక్షరశేష పద్ధతిన తీసికొన్నాను. ఉదాహరణకు-

తిరికల్గం = తిరిగి కలిగించుట (తిరిగి ఉనికిలోనికి తెచ్చుట = పునరుజ్జీవనము = Renaissance).
తిరివల్కు = మరల పలుకుట (పునరుక్తి).

భవిష్యత్తులో ఇంకొన్ని ఉపసర్గలు అక్కఱపడునో ఏమో తెలియదు.

పదాగ్రములు

నేను హెచ్చు సందర్భాలలో చేసినది ఏమనఁగా- ఇప్పటికే భాషలో ఉన్న ఒకటి లేదా రెండు వ్రాయిల (monosyllabic and bisyllabic) మాటలను ఉపసర్గల వలె వాడుకొనుట. ఉదాహరణకు-

దరి = దగ్గర

దరి + **పల్కు** = దరివల్కు.

పైపై అర్థము : దగ్గరికి తీసుకొని చెప్పుట. **ఏకమొత్తపు అర్థము** : ఉపదేశించుట, ఉపదేశము.

దరివల్కరి = ఉపదేశకుఁడు.

దరివల్కిదము = ఉపదిష్టము.

ఇట్లు చెరి చిట్టిమాటను ఉపసర్గగా వాడుకొనవచ్చును. వీటిని 'ఉపసర్గ'లనుట కన్న 'పదాగ్రము' లనుట మేలు. అట్లు నేను వాడుకొన్న పదాగ్రములలో కొన్ని :

1. **లలి** = ప్రేమతో, ఇష్టముతో.
2. **కడ** = చివర
3. **చేన్/చేయన్** = చేయుటకై, చేయునట్లుగా, చేయునని, చేయుమని
4. **కాన్**= అగుటకు, అగునట్లుగా, అగునని, కమ్మని
5. **రాన్** = వచ్చుటకు, వచ్చునట్లుగా, వచ్చునని, రమ్మని
6. **పోన్** = పోవుటకు, పోవునట్లు, పోవునని, పొమ్మని
7. **పేరు** = పెద్ద
8. **బోరు** = పెద్ద
9. **ప్రెన్/ప్రెను/పెన్/ప్రెను** = పెద్ద
10. **ఇల** = ఇంటి యొక్క, కుటుంబపు, వంశపు
11. **తన్/తమ్** = తనను, తన యొక్క
12. **తాన్/ తా** = తనయంతట తాను
13. **కౌన్** = కలిసి, కలిపి
14. **కలన్/కలయన్** = కలియునట్లుగా
15. **వెలి** = బయట (కు)
16. **మై/మే/మేన్** = శరీరపు, శరీరముతో.
17. **మేల్** = మంచి
18. **రో** = డబ్బు, ఆర్థికం
19. **ఎల/ఎల్ల** = అంతయు, అందఱు
20. **పరి** = ప్రజా/ పబ్లిక్

21. **కై** = చేయి

22. **వా** = నోరు, మాట, నోటితో, మాటలలో

23. **కో/కోన్** = దేవునికి లేదా అదృష్టమునకు సంబంధించిన, పవిత్రమైన, దివ్యమైన

24. **కడు** = ఎక్కువగా

25. **మిన్న్** = అంతరిక్షము, రోదసి

26. **విన్న్** = ఆకాశము

27. **మ్రాన్/మ్రా** = చెట్టు, చెట్లకు సంబంధించిన

28. **ఊ** = ఊయి, ఊతికి సంబంధించిన

29. **పారి** = భూమి, నేల లేదా మట్టికి సంబంధించిన

30. **వల** = వలపు

31. **మన్** = మట్టికి సంబంధించిన

32. **రా** = రాజునకు, లేదా ప్రభుత్వమునకు సంబంధించిన, ఆధికారికమైన

33. **రే** = రాత్రికి సంబంధించిన

34. **వే** = వేగము, వేయి, వేఱు

35. **రట్టు/రటు** = బహిరంగము

36. **గుట్టు/గుటు** = రహస్యము

37. **తరము/తర** = వరుస

38. **నెన** = జ్ఞాపకము)

39. **కరి** = (సాక్ష్యము)

40. **బైలు/ బైల్** = బయట, విఱివైన పెద్ద పెఱడు.

41. **తెలి** = తెలుపు, తెల్లము, తెలిసినవాఁడు. మొదలైనవి.

42. **లెస్స/లెస** = మంచి, బాగు, మేలు, శ్రేష్ఠము

43. **మైమై** = మెల్లగా క్రమముగా

44. **కల =** యథార్థమైన. మొదలైనవి.

పదాంచలములు

ఇట్లు మాటల చివర కొన్ని మాటలను కలుపుట ద్వారా క్రొత్త మాటలను కల్పించవచ్చును. ఇది సమాస పద్ధతియే. ఇందుకు ఉదాహరణలు మన ప్రాఁత సాహిత్యములో ఉన్నవి. ఉదాహరణకు-

వాసి అను అర్థములో నట్టు అను పదాంచలము.

జనితం' అను అర్థములో మావి అను పదాంచలము (ఉదాహరణకు పులుమావి)

ధారి అను అర్థములో తాల్పు మొ॥

నేను వాడిన పదాంచలములు :

అంతం/ అంతకం అనుఅర్థములో అఱితి → అర్తి

ఆది అను అర్థములో ఏరు/ ఏరి మొ॥

పదాంచలములను తెలివిగా కల్పించవలె. అవి తఱచుగా రెండు అక్షరములకు మించనివైనచో మంచిది. ఒక్కొక్క అర్థమున రెండు పదాంచలములు ఉన్నచో మేలు. ఒకటి అజాదిగా ఉండఁదగును. రెండవది హలాది కాఁదగును.

ఆద్యక్షర శేషత ననుసరించి క్రొత్త మాటల వానకము

Proto-Telugu లో 'ఆద్యక్షర శేషము' అను పద్ధతి కలదు. వృత్తిని గానీ, సమాసమును గానీ చేయఁదలఁచుకొన్నప్పుడు - ఒక మాట యొక్క తొలి వ్రాయిని, లేదా తొలి రెండు వ్రాలను మిగల్చి - అట్లు మిగిలిన పదభాగముతో మఱి యొక మాటకు లేదా ప్రత్యయమునకు కలిపి సంధిసమాసములు చేయుటయే ఆద్యక్షర శేషము. ఉదాహరణకు : **క్రేవ + కన్ను = క్రేఁగన్ను**. పదాగ్రములుగా వాడుకొనఁదగ్గ ఒకటి-రెండక్షరముల మాటలు దొరుకనప్పుడు, దొరకిన మూణ్ణాలుఁగు అక్షర-ముల మాటలనే ఈ పద్ధతిలో రెండక్షరముల మాటలుగా మార్చి సమాసము చేయవచ్చును. నేనీ పద్ధతి మీఁద ఆనకపడి కొలఁది క్రొత్త మాటలను కల్పించినాను. ఉదాహరణకు-

కరఁగు + కల్లు → **కరకల్లు** (కరఁగెడి ఱాయి - లోహము)

చిచ్చు (నిప్పు) + క్రోవి (గొట్టము) → **చిక్రోవి** (నిప్పుల గొట్టము - తుపాకి) → సిక్రోవి.

ప్రొద్దు + పాఱిక→ **ప్రొవ్వాఱిక/ ప్రొవాఱిక/ ప్రోవాఱిక** (సూర్యునకై నీటిని అర్ఘ్యముగా పాఱించుట - సంధ్యావందనము)

ఉండు + వలతి → ఉన్ వలతి = **ఉన్వలతి** (ఉండెడి చోటు నివాస స్థానము – చిరునామా, address)

మోము + తీరు → **మోదీరు** (వైఖరి)

గంగి + నూలు (పవిత్రమైన దారము) → **గన్నూలు** (యజ్ఞోపవీతము)

గంగి + నోలు (పవిత్ర గ్రంథము) → **గన్నోలు**.

ఆద్యక్షర శేషతా పద్ధతిలోనే మూఁడక్షరముల క్రియాధాతువులలో తొలి రెండక్షరములను మూలపదములుగా గైకొని పదములుగానో పదాగ్రములుగానో పరివర్తించుట జరిగినది, ఉదాహరణకు-

తిరిగి → **తిరి** = మరల (సంస్కృతములోని 'పునః' కు సమానార్థకముగా.

బ్రదిమి → **బ్రది, బ్రదీ** = బ్రదుకునట్టి, బ్రదికి ఉన్న (live/ alive) ; మఱియు బ్రదుకునకు సంబంధించిన.

సమయు → **సమ/సమా** = చావు, చావునకు సంబంధించిన, చనిపోయిన.

ఉండుదేఱు → **ఉందేఱు** = హాజరగు ; **ఉందేఱిక** = హాజరీ ; **ఉందేఱువు** = హాజరైన మనిషి ; **ఉందేఱమి** = గైర్హాజరీ..

ఆమ్రేడితముల గుండా క్రొత్త మాటల వానకము

ఇది మిక్కిలి ఆసక్తికరమును, బల్ విడ్డూరము నైన ప్రాచీన వైయాకరణ ప్రక్రియ. ఇది ప్రస్తుతము దొరకుచున్న వ్యాకరములలో ఎక్కడను కనిపించదు. ఇది ఒకప్పుడు Proto-Telugu లోనే ఉండెనని నా ఎంచిక. కాని దురదృష్టవశమున, అక్కడినుండి అట్టి మాటలు మిక్కిలి కొలఁదియే మన దాఁక వచ్చినవి. ఉదాహరణకు, క్రింది మాటలను తేఱి చూడుఁడి.

చివర చివర → చిట్టచివర → **చిటారు** (పరమోన్నత అగ్రము)

మిడిమిడి → మిట్టమిడి = **మిటారము** (ఎగిరెగిరి పడుట → మిటారి = మానము గల స్త్రీ)

గుడి గుడి (గుండ్రము గుండ్రము) → **గుడారము** (శిబిరము = Tent)

కడ కడ → కట్టకడ (కట్టకడపటి) → కటారు (అంతము) → **కటారి** = అంతము చేయునది (ఖడ్గము)

హెచ్చరముగా పారఁజూచినచో పైన చూపిన పరిణామ రూపములలో ఉకారాంతములు విశేషణములుగాను, మువర్ణకాంతములు నామవాచకములుగాను స్థిరపడినట్లు కనఁబడుచున్నది. ఈ పద్ధతి ననుసరించి నేను మఱికొన్ని మాటలను సైపఱచితిని. ఉదాహరణకు-

మఱు + మఱు = మమ్మఱు (మాటిమాటికి) → మమ్మఱించు → **మామఱించు** = (ఆమ్రేడించు, పునరావృత్తము చేయు – To repeat)

మామఱింపు = ఆమ్రేడన, పునరావృత్తి

మామఱిదం = ఆమ్రేడితము, పునరావృత్తము.

తఱచు + తఱచు = తందఱచు → **తందరుసు** (సామాన్యము)

సైకము + సైకము (కొంచెము కొంచెము) → **ససైకము** (కనీసము)

సలుపు + సలుపు (చేయు చేయు) → **సంసల్పు** (సాధన చేయు) - To practise)

వంచి + వంచి (ఒకటి ఒకటి) → **వావంచి** = ఏకైకము (unique)

వంచ + వంచ (ముఖ్యము ముఖ్యము) → **వావంచ** = కీలకము (వావంచ సపాట = కీలక హోదా, key position)

ధ్వన్యనుకరణ శబ్దముల గుండా క్రొత్త మాటల వానకము

ఇటువంటి ధ్వనులు తెలుఁగులో లెక్కకు మిక్కిలి. అయితే వాటి నుండి నిష్పన్నమైన మాటలు బల్ కొలఁది మటుకే.

లొట లొట (ఖాళీ) → **లొటారము** (ఖాళీ)

నిగ నిగ → **నిగారము** → నిగారింపు (నిగారము – 'నిగ్గు' శబ్దమునకు 'ఆరము' అను ప్రత్యయము చేర్చుట వలన కూడ ఏర్పడి ఉండవచ్చును)

బిల బిల → **బిలారు/ బిడారు** (యాత్రికుల గుంపు)

మిస మిస → **మిసిమి** (తేజస్సు)

కస కసా → **కసి** (పగ)

ఇది లోకోచ్చారణలో మొదట కచ్చి/ కచ్చె అయి అటుపిమ్మట 'కక్ష' అని సంస్కృతీకరింపఁబడినది. ఆ తరువాత పగకు,

శత్రుత్వముతో బొత్తిగా సంబంధము లేని సంస్కృత **కక్ష్య** (పంక్తి కి ' ప్రత్యర్థుల బారు' అని అసందర్భముగా అపార్థము చెప్పి ఆ సంస్కృతీకరణమును సమర్థించుకొనుట కూడ జరిగినది.

పై కైవడి ననుసరించి నేను మఱికొన్ని మాటలను సై-పఱచితిని. ఉదాహరణకు-

విడి విడి → విట్టవిడి → విటారము (విశిష్టత) → **విటారి** (విశిష్టము, విశిష్టుఁడు, విశిష్టురాలు)

గట గట → **గటారము** (పానీయము)

తహ తహ → **తహారము** (enthusiasm)

కహ కహ → **కహారము** (అట్టహాసము)

మిలమిల → **మిలారు**/ **మిలారము** (నక్షత్రము)

ముట ముట → **ముటారము** (నిరసన, బొమముడిపాటు, బొమముడి)

ధగ ధగ → **ధగారము** (ప్రకాశము)

కిల కిల → **కిలారము** (ప్రహసనము = Comedy)

పైవి ధ్వన్యనుకరణ శబ్దముల యొక్క ఆమ్రేడితములే. కాని ఆమ్రేడితము కాని ధ్వన్యనుకరణ శబ్దములు కూడ కలవు. వాటినుండి కూడ నేను కొలఁది మాటలను సై-పఱచినాను. ఉదాహరణకు-

పొలోమని → **పొలోము** = సముదాయము (**వాడుక :** కట్టడముల పొలోము = భవనముల సముదాయము)

తటాలున → **తటాలము** = ఆకస్మికము, ఆకస్మికత, అనూహ్యము, అనూహ్యత

ఢమ్ → **డమారు** = బాంబు.

బుస్ → **బుసము** = ఊష్మవర్ణము (బుస వంటిది).

పోలికల (analogy) గుండా క్రొత్త మాటల వానకము

మాటల నడుమ ఉన్న పోలికల ననుసరించి క్రొత్త వాడుకలు చేయుట. ఇది మొత్తము భాష ఏర్పడుటకే మూలమైన పద్ధతి. చిన్నపిల్లలు పెద్దల ననుకరించి భాషను నేర్చుకొనఁగలుగుటకు సైతమీ పద్ధతియే దగ్గరి దారి. ఇంగ్లీషులో కూడ stagflation, Reaganomics వంటి మాటలు analogy ద్వారా ఏర్పఱచినవే. ఈ పద్ధతిలో నేను ఇంతకు ముందున్న ఉదాహరణలను బట్టి ఏర్పఱచిన మాటలు

ప్రాఁత → ప్రాచి = ప్రాచిపోయినది

అట్లే క్రొత్త → **క్రోచి** = తాజా (fresh/latest).

తిండి పదార్థముల విషయములో తాజాదనమునకు కరసీమ మాండలికములో వాడు మాట 'నేవళము'.

<u>లోవైనము</u> = గతము

అట్లే **అలవైనము** = ఇతిహాసము ('ఆనాడు జరిగినది' అను అర్థములో - Epic)

ఇక్కడ 'అలనాడు' నందలి 'అలన్' మఱియు 'లోవైనము' నందలి 'వైనము'ను కలిపితిని.

మరల వెనుకకు, అనఁగా Proto-Telugu రూపములకు పోవుట ద్వారా క్రొత్త మాటల వానకము

మన భాషలో 'న్దు' అని అంతమగు పెక్కు మాటల నడుమ ఒక రుకారము ఉండెడిది. దానిని పునరుద్ధరించుట ద్వారా క్రొత్త అర్థములలో క్రొత్త మాటలను కల్పించవచ్చును. ఉదాహరణకు – నేను 'విందు' లోని మాటనడిమి రుకారమును పునరుద్ధరించి 'అతిథి' అను అర్థములో 'విరుందు' అన్న మాట కల్పించినాను. అట్లే ప్రోటో-తెలుఁగునాటి సర్వనామ రూపములను పురుషల (persons) కు పేరు పెట్టుటకై వాడుకొంటిని.

ఊహాజనితమైన back-formations ద్వారా క్రొత్త మాటల వానకము

ఉదాహరణకు – 'పిక్కటిల్లు' అను క్రియనుండి 'కఠోరము' అన్న అర్థములో 'పిక్కటము' అన్న క్రొత్త నామవాచకమును కల్పించినాను.

ప్రత్యయముల గుండా క్రొత్త మాటల వానకము

తెలుఁగులో ప్రత్యయములు చాల కలవు. కాని క్రొత్తమాటల కల్పనకై పనికివచ్చునవి తక్కువ. అటువంటివేవో కొన్ని క్రియాధాతువులకున్నవి కాని నామవాచకములకు చేర్చఁదగినవి తక్కువ. నామవాచకములకైనచో ముఖ్యముగా-

అరి/ఆరి : తగవరి, తలవరి, జాలరి, మేదరి, నిజమరి, పోటరి, పూజారి, తలారి.

కాఁడు : వేఁటకాఁడు, ఆటగాఁడు, ననుపుకాఁడు. నీటుకాఁడు, చెలికాఁడు.

కత్తె/కత్తియ : పనికత్తె, చెలికత్తె, వంటగత్తె, ఆటగత్తె.

తి, తె, తుక : పడఁతి, ఒక్కర్తె వెలఁదుక

రాలు : పేదరాలు, ముద్దరాలు.

ఇఁడి : సిగ్గిఁడి, వాలిఁడి, ఉప్పిఁడి.

సరి : నెలసరి, బెట్టుసరి, దినసరి

మారి : తంపుల మారి, తంటాలమారి, ముండలమారి

తనము : మంచితనము, చెడ్డతనము, జాణతనము.

ఱికము : మేనఱికము, రాచఱికము, శిష్యఱికము

ఇవి తప్ప వాడుకలో ఏమియు లేవు. 'ఎడు' వంటివి కూడ కలవు కాని అవి స్వయం సమాప్తములు కావు. .పైవాటితో కూడ ఇక్కట్లు లేకపోలేదు. అవి ఏమనఁగా-

1. ఇవి అన్ని నామవాచకములకును చేర్చుటకు పనికిరావు. ఉదాహరణకు 'అరి' ప్రత్యయమును అకార, ఉకారాంత ములకు తప్ప ఇంక ఏ నామవాచకమునకు గానీ చేర్చలేము. చేర్చినను సరిగా తేలికగా పలుకలేము. 'ఇఁడి' కూడ అంతయే. ఇకార, ఉకారాంతములకు తప్ప ఇంక దేనికిని చేర్చలేము. అజంత భాషలతో వచ్చు తిప్పలివి.
2. 'కాఁడు/గాఁడు, కత్తె/గత్తె' ప్రత్యయములకు సమాజములో గౌరవము లేదు 'డు' ప్రత్యయమును ఎసవాడి సంబోధించినచో చాలు, ప్రజలకు పిచ్చికోపము వచ్చి మీఁదపడి కొట్టు పరిస్థితి. 'కత్తె' సంగతి చెప్పనక్కఱలేదు. కనుక వీటితో సమకాలీనముగా ఆమోదయోగ్యమైన తటస్థ వ్యక్తీకరణలను సాధించుట అసాధ్యము. కనుక ఈ తెల్లడిలో వీలైనంత వఱకు 'డు' ప్రత్యయాంతములన్నింటిని 'ను' ప్రత్యయాంతములుగా మార్చుట జరిగినది.
3. 'రాలు' ఇప్పటికిని ఆమోదయోగ్యమే కాని దానిని నామవాచకములకు చేర్చినప్పుడు అవి మఱింత పొడిగింపఁ బడునన్న భయము కలదు.
4. 'మారి' బల్ చెడ్డవాడుకకు గుఱియైన ప్రత్యయము. ప్రస్తుతమిది వేఱేవారిని నిందించుటకు మాత్రమే వాడఁ బడుచున్నది. అట్లగుటఁ జేసి దీని బాసటతో క్రొత్త విశేషణములను కల్పించుట ఇఱకాటముగా మారినది.
5. ఆధునిక వచన రచనకు ఇవి చాలవు.

కనుక వీటితోఁ బాటు, వీటి అర్థములోనే క్రొత్త ప్రత్యయాలను, మఱియు మఱికొన్ని వేఱే ప్రత్యయాలను కూడ రూపొం దించుకొను అగత్యమేర్పడినది. ఈ క్రింద నే నేర్పఱచిన, మఱియు పునరుద్ధరించిన వాటిని తేఱిచూడుఁడు :

౧. 'అరి, కాఁడు/గాఁడు, కత్తె' లకు మారుగా 'కాను/ కాన్' : చేయునట్టి అని దీనికి ఆపాదించిన అర్థము. ఇది విశేషణ ప్రత్యయము. ఇది ప్రాఁత 'కాఁడు/గాఁడు' నకే రూపాంతరము. కానీ దానిలో అమర్యాదగా ధ్వనించుచున్న డకారమును తొలఁగించి మిగిలిన భాగము నుండి దీనిని నిష్పాదించడమైనది. ప్రాఁత 'కాఁడు' వలె కాక, ఇది గతిశీల విశేషణము (dynamic adjective). అనఁగా ఇంగ్లీషులో వలెనె దీనిని లింగవచన సహితముగాను, రహితముగా కూడ ఎసవాడ వచ్చును. ఉదాహరణకు-

ముప్పుకాను (dangerous) = ప్రమాదకరము, ప్రమాదకరములు, ప్రమాదకారి, ప్రమాదకారులు, ప్రమాదకర స్త్రీ, ప్రమాదకర స్త్రీలు.

వాక్యములలో :- వాఁడు ముప్పుకాను. ఆమె ముప్పుకాను. వారు ముప్పుకాను. అవి ముప్పుకాను. (ముప్పువాను = risky)

కావలె ననుకొన్నచో దీనికి స్త్రీలింగ ప్రత్యయమైన 'ఇత' చేర్చి లింగవిశిష్టముగా మార్చి ఎసవాడవచ్చును. అయితే పుల్లింగ నపుంసక లింగ రూపములలో మటుకు మార్పుండదు. ఉదా :-

వాఁడు ముప్పుకాను. అది ముప్పుకాను. ఆమె ముప్పు కానిత.

కాను/కాన్ యొక్క భావార్థకము 'గారము' లేక 'కానికము' : ఉదాహరణకు - ముప్పుకాను → ముప్పుకానికము, ముప్పు గారము (dangerous-ness).

౧. **'వాను/ వాన్' :** 'కలిగిన, సంబంధించిన' అను అర్థములలో దీనిని నామవాచకములకు చేర్చవలెను. అర్థములోను, వ్రాల కూర్పులోను పోలికలున్నప్పటికి, దీనికిని సంస్కృతములోని తకారాంత పుల్లింగ ప్రత్యయమైన 'వాన్/వత్/మత్' ప్రత్యయమునకును ఏ విధమైన జన్య-జనక సంబంధము గానీ లేదని మనవి. నేను దీనిని 'వాఁడు' అన్న తెలుఁగు సర్వ నామము నుండి తీసికొంటిని. అయితే 'వాఁడు' పుల్లింగ ఏకవచనము. 'వాను/వాన్' మటుకు గతిశీలము. 'కాఁడు' లో వలెనె దీనిలో కూడ అమర్యాదగా ధ్వనించుచున్న డకారమును తొలఁగించి మిగిలిన భాగము నుండి దీనిని నిష్పాదిం చడమైనది. ఉదాహరణలు-

<u>నెనరు</u> = కృతజ్ఞత ; **నెనరువాను/ నెనర్వాను/ నెనర్వాన్** = కృతజ్ఞుఁడు

<u>ప్రాయి</u> = అదృష్టము ; **ప్రాయివాను/ ప్రాయివాన్** = అదృష్టవంతుఁడు

<u>నోలు</u> = గ్రంథము ; **నోలువాను** = గ్రాంథికము

<u>మై</u> = శరీరము ; **మైవాను/ మైవాన్** = భౌతికము (మైవాను ఆకట్టు = భౌతిక ఆకర్షణ)

విశేషణ పదములతో వ్యక్తులను, వస్తువులను ఆపాదించుటకు సైతము 'వాను' ఎసవాడవచ్చును. ఉదాహరణకు-

బ్రాక/ బ్రాకము = బలహీనము ; **బ్రాకవాను =** బలహీనుఁడు, బలహీనురాలు, బలహీన వస్తువు.

ఏ విధమైన లింగసూచక ప్రత్యయములు గానీ లేని నామవాచకములకు కూడ స్వార్థకముగా వాను/వాన్ చేర్చవచ్చును. ఉదాహరణకు-

రెంచ = మనిషి ; **రెంచవాను** (అదే, మనిషి)

మాస్టి = శూరుఁడు ; **మాస్టివాను** (అదే, శూరుఁడు)

క్రియాధాతువులకు కూడ వాను/వాన్ చేర్చవచ్చు. అటువంటి సందర్భములలో ఇది 'అరి' కి ప్రత్యామ్నాయమగును. ఉదాహరణకు-

గెలుచు + వాను → **గెలువాను** = గెలుచువాఁడు, గెలుచునది (విజేత, విజేత్రి)

నిలుచు + వాను → **నిలువాను** = నిలచునది (durable, enduring)

ఏలు + వాను → **ఏలువాను** = ఏలెడివాఁడు, ఏలునది (పరిపాలకుఁడు - Governor)

కావలెననుకొన్నచో 'వాను/వాన్' కు కూడ స్త్రీలింగప్రత్యయములను చేర్చి లింగవిశిష్టముగా మార్చి ఎసవాడవచ్చును. ఐతే పుల్లింగ నపుంసక లింగ రూపములలో మటుకు మార్పుండదు. ఉదా :-

వాఁడు **మోపికవాను/ మోపికరి** (బాధ్యతాయుతుఁడు).

ఈ అమరము మోపికవాను/ మోపికరి (ఈ వ్యవస్థ బాధ్యతాయుతము).

ఆమె మోపికవాను/ మోపికరి/ మోపికవానిత/ మోపికతి/ మోపికరాలు (ఆమె బాధ్యతాయుతురాలు).

వాను/వాన్ యొక్క భావార్థకము 'వానికము'. ఉదాహరణకు-

తారివాను = యజమానుఁడు ; **తారివానికము** = యాజమాన్యము

క్రొత్త మాటల కల్పనకై నాకు ' కాను, వాను' ప్రత్యయములు పనికివచ్చినంతగా ఇంక ఏ ప్రత్యయమును రాలేదని చెప్పఁ గలను.

౨. మంచి/ తటస్థ అర్థములో 'మారి' ప్రత్యయము : ఇది కూడ గతి శీలమే. ఉదాహరణకు –

పనిమారి = కార్యశీలుఁడు, కార్యశీల (active). పనియే శీలముగా గలవాఁడు పనిమారి.

దీని భావార్థకము **'పనిమారము'**. (activity). (చెలికాఁడు → చెలికారము వలె). కార్యశీలము.

కావలెనన్నచో దీనికి కూడ స్త్రీలింగ ప్రత్యయమును చేర్చవచ్చును. ఉదాహరణకు - **పనిమారిత**. ఇట్లే-

బాసటమారి = బాసట ఇచ్చుటయే స్వభావముగా గలవాఁడు. (భావార్థకము : **బాసటమారము** = సహాయ శీలము)

చదువుమారి = చదువుటయే స్వభావముగా గలవాఁడు (భావార్థకము : **చదువుమారము** = అధ్యయన శీలము)

౩. అలవి/ అల్వి : చేయుటకు శక్యము, సాధ్యము, యోగ్యము, అర్హము అని దీని అర్థము. దీనిని ఇదే స్వరూపము, అర్థము గల విశేషణము నుండి తీసికొనఁబడినది. చదువరులు దీనిని క్రియా ధాతు వుల మీఁద నేరుగా చేరుచున్నట్లుగా అర్థము చేసికొనఁగలరు అందుచేత ఇది సంస్కృతములోని -నీయ, -తవ్యత్ ప్రత్యయములకును, ఇంగ్లీషులోని -able ప్రత్యయమునకును సమార్థకము. దీనిని ఈ స్వరూపమే గల నామవాచకము నుండి గైకొనడమైనది. ఇది ప్రత్యయరూపముగా ఇంతకు ముందు లేదు. ఇంగ్లీషులో వలెనె ఇదియు పూర్తిగా గతిశీలముగా ఉండఁదగునని నేను భావించుచున్నాను. అనఁగా దానికదియే పరిపూర్ణము. ఉదాహరణలు-

చదువన్ + అల్వి → **చదువల్వి** = చదువఁదగిన(ది), పఠనీయము (readable)
వినన్ + అల్వి → **వినల్వి** = వినఁదగినది, శ్రోతవ్యము (audible)
తినన్ + అల్వి → **తినల్వి** = తినఁదగినది, భక్షణీయము (edible)
ఉండన్ + అల్వి → **ఉండల్వి** = ఉండఁదగినది, వసితవ్యము (livable).

౪. పాదు ప్రత్యయము : ఇది కూడ అర్థములోను, ప్రయోజనములోను ' అల్వి' ప్రత్యయము వంటిదే. కాని ఒక చిన్న తేడా ఏమనఁగా దీనిని నామవాచకములకు చేర్చవలె. దీనిని ' పాదు' అను మాట నుండియే తీసికొనడమైనది. మొక్కలను పెంచుటకు పాదు ఏ విధముగా తగినదో అట్లు ! దీనికి లింగములు లేవు. వచనము ఉండవచ్చు. లేకపోవచ్చు. ఉదాహరణకు-

ఈవి + పాదు → **ఈవిపాదు** = దానమునకు తగినవాఁడు/ తగినది/ తగినవారు/ తగినవి – దానయోగ్యమైన.
దీవన + పాదు → **దీవనపాదు** = దీవనకు తగినవాఁడు/ తగినది/ తగినవారు/ తగినవి ఆశీర్ యోగ్యమైన.
దండము + పాదు → **దండపాదు** = దండము పెట్టుటకు తగినవాఁడు/తగినది/ తగినవారు/తగినవి – నమస్కారార్హమైన.

౫. పఱ ప్రత్యయము : ఇది 'పాదు' ప్రత్యయమునకు వ్యతిరేకార్థకము. 'తగనిది' అని దీనికి అర్థము. 'చౌటి నేల' అని అర్థ మిచ్చు 'పఱ్ఱ' అను మాట నుండి దీనిని తీసికొనడమైనది. 'పాదు' ను వలెనె దీనిని సైతము నామవాచకములకే చేర్చవలె. దీనికి కూడ లింగములు లేవు. వచనము ఉండవచ్చు. లేకపోవచ్చు ఉదాహరణకు-

ఈవి + పఱ → **ఈవిపఱ** = ఈవికి తగని - దాన అయోగ్యమైన

దీవన + పఱ → **దీవనపఱ** = దీవనకు తగని - ఆశీర్ అయోగ్యమైన

దండ + పఱ → **దండపఱ** = దండము పెట్టుటకు తగని - నమస్కార అనర్హమైన

౬. ద/ఇద ప్రత్యయము : కాఁబడిన, చేయఁబడిన అని దీని అర్థము. ఇది క్రియాధాతువుల మీఁద నేరుగా చేరును. ఇది సంస్కృతములోని **క్త** ప్రత్యయముతోను, ఇంగ్లీషులోని Past participle తోను సమానము. అయితే దీనికి లింగ వచన విభక్తులు తప్పనిసరిగా ఉన్నవి. దీనిని నేను కల్పించలేదు. Proto-Telugu లో ఇదివఱకే ఉన్నది. దీనికి తకారముతో సైతము రూపాంతరములు కలవు. నేను దానిని పునరుద్ధరించినా నంతయే. ఉదాహరణకు--

ఒప్పు	+ ఇదము	→	ఒప్పిదము = ఒప్పారినది
తప్పు	+ ఇదము	→	తప్పిదము = తప్పినది
చెయ్యు	+ ఇదము	→	చెయిదము = చేసినది.
పెల్లు	+ ఇదము	→	పెల్లిదము = పెల్లు అయినది, సమృద్ధము.
బెట్టు	+ ఇదుఁడు	→	బెట్టిదుఁడు = కఠినుఁడు
పోరు	+ ఇతము	→	పోరితము = చేసిన పోరాటము
ఇంచు	+ ఇతము	→	ఇంపితము = ప్రియము, ఇష్టము
క్రొవ్వు	+ ఇదము	→	క్రొవ్విదము = క్రొవ్వెక్కి ఆడిన మాట

ఇటువంటి నిర్మాణములు భాషలో ఇదివఱకే ఉన్నవి 'బల్లిదుఁడు (బలవంతుఁడు), మప్పితము (పరిమితము)' వంటి నిర్మాణములు కూడ ఉన్నవి. కాని వాటి మూలమైన Proto-Telugu క్రియాధాతువులేవియో, వాటి అర్థములేమో కనుఁ-గొన లేకపోవుట వలన ఇక్కడ ఇచ్చుట లేదు. వీటి దృష్టాంతమున నేను కల్పించిన మాటలు కొలఁది-

కోరు + ఇదము → **కోరిదము** = అభీష్టము

తెలియు + ఇదము → **తెలిదము** = విదితము, విశదము

విఱియు + ఇదము → **విఱిదము** = వికసితము

ఇందులో నేను చేసిన చిన్న మార్పు ఏమనఁగా **'ఇద'** ప్రత్యయముతోఁ బాటు **'ద'** ప్రత్యయమును కూడ చొఱఁబెట్టుట. ఇకారాంత నామవాచకముల మీఁద గానీ, లేదా వాటిని క్రియాధాతువులుగా మార్చినప్పుడు వాటి మీఁద చేర్చుటకు '**ద**' ప్రత్యయము పనికివచ్చును. ఉదాహరణకు-

ఎడారి + దం → ఎడారిదం = ఎడారిగా మార్చబడినట్టిది, మారినట్టిది (desertified).

ఇణ - ద/ ఇద కు ప్రత్యామ్నాయము. 'ద/ఇద' ప్రత్యయము సంస్కృతములోని క్త ప్రత్యయాంతములను పోలియుండుట వలన కొందఱు అచ్చతెలుఁగు అభిమానులకు ఇది నచ్చకపోవచ్చును. కాని ఆ పోలిక కాకతాళీయమే తప్ప దాని నుండి ఇది రాలేదని మనవి. కారణము- ఇది తెలుఁగులోనే కాక కన్నడములో కూడ ఉన్నది. అయితే మన 'ఇద' వలె కాక వారి 'ఇద' మిక్కిలి విఱివిగా వాడఁబడుచున్న మఱియు బ్రదికి ఉన్న ప్రత్యయము. మఱొక చిన్న తేడా ఏమనఁగా, వారికి ఇది అసమాపకక్రియ రూపములోనే ఉండఁగా మనకు నామ-విశేషణ రూపములలో ఉన్నది. కన్నడ 'ఇద'కు ఉదాహరణలు-

మాడు = చేయు ; **మాడిద** = చేసిన

నోడు = చూచు ; **నోడిద** = చూచిన

హేళు = చెప్పు ; **హేళిద** = చెప్పిన

'ద/ ఇద' ప్రత్యయమును ఎసవాడుట ఇంపు కానిచో **'ఇణ'** ప్రత్యయమును వాడవచ్చును. ఇది తెలుఁగు అసమాపక క్రియ అయిన 'ఇన' నుండి నేరుగా నేను నిష్పాదించినది. ఐతే 'ఇన' ఉభయవాచి కాఁగా 'ఇణ' మటుకు క్తప్రత్యయము వలె కేవలము కర్మవాచి. అనఁగా చేయఁబడినదానిని మటుకే సూచించును. 'ద/ ఇద' వలె కాక, ఇది గతిశీల విశేషణము. ఉదాహరణలు-

<u>చెప్పు</u> → **చెప్పిణ** = చెప్పఁబడినది ; **చెప్పిణలు** = చెప్పఁబడిన మాటలు

<u>పదరు</u> (శపించు) → **పదరిణ** = శప్తుఁడు, శప్త, శప్తము.

'అ' - Proto-Telugu **లో మన పూర్వికులు వాడిన మఱియొక క్త ప్రత్యయము :** ఈ క్రింది ప్రాఁత ఉదాహరణలను తేఱి చూడుఁడు.

కట్టు + అ → **కట్ట** = కట్టఁబడునది

వ్రచ్చు + అ → **వ్రయ్య** = వ్రచ్చఁబడినది (ముక్క, తునుక)

కోయు + అ → **కొయ్య** = కోయఁబడునది

కడచు (దాఁటు) + అ → **కడప/ గడప** = దాఁటఁబడునది

కూడు + అ → కలియు = **కూడ/కూర** = తిండిలో కలుపఁబడినది

ప్రేలు + అ → **ప్రేల** = ప్రేలినది (pop-corn)

మీటు + అ → **మీట** = వ్రేళ్ళతో నొక్కఁబడునది (switch/ key)

నడచు + అ → **నడవ** = నడవఁబడునది (corridor)

పాయు + అ → **విడు/ వీడు** = పాయ, విడిపోయినది (Tributory of a river or hair-parting)

తెలియు + అ → **తెలియ, తెల్ల**

నలియు (నలుగు) + అ → **నలియ, నల్ల**

వెలియు (తెల్లఁబడు) + అ → **వెలియ, వెల్ల**

ఎఱియు (బాధపడు గాయపడు) + అ → **ఎఱియ, ఎఱ్ఱ**

తెములు (తేలివచ్చు) + అ → **తెమడ** = తేలి పైకి వచ్చునది - శ్లేష్మము లేక లాల. (flegm or saliva).

ఎండు (తడిలేనిదిగా మారు) + అ → **ఎండ** = తడి (humidity) లేకుండపోయిన సూర్యకాంతి

వీటిలోని 'అ'ప్రత్యయము 'చేయఁబడినది' అను అర్థములో క్రియాధాతువులపై నేరుగా చేరును. అయితే ఇక్కడ పారఁజూడఁదగ్గ విషయమేమనఁగా- ఈ దారిలో ఏర్పడిన విశేషణములు చాల తక్కువ. తఱచుగా ఈ నిర్మాణములన్నియు నామవాచకములే అయి ఉన్నవి. కనుక ఈ కైవడిలో కూడ మనము క్రియాధాతువుల నుండి క్రొత్త తెలుఁగు నామవాచకములను ఎసకట్టుట తేలికయే. నేను అటువంటివి కొలఁది సైపఱచినాను.

<u>పనుపు</u> = ఆజ్ఞ , పంపుట

పనుపు + అ → **పనుప** = దూత (emissary, messenger, delegate)

పనుప + గమి → **పనుపగము** = దౌత్య కార్యాలయము (embassy)

మారుపనుప/ **మార్పనుప** = ప్రతినిధి (representative)

రా-మార్పనుప = రాజ ప్రతినిధి (Regent)

పరి-మార్పనుప/ మంది మార్పనుప = ప్రజాప్రతినిధి

మార్పనుప + గమి → **మార్పనుపగము** = ప్రతినిధి బృందము (Delegation)

౭. 'అంగి' ప్రత్యయము : నేను దీనిని కల్పించలేదు. ఉన్నది ఉన్నట్లుగా Proto-Telugu నుండి పునరుద్ధరించినా నంతయే. దీనికి దొరకుచున్న మచ్చుతునుకలను బట్టి దీనికి గల ఖచ్చితమైన తెల్లమేమై ఉండునో ఉజ్జాయింప వీలగుట లేదు. ఇది ఆంధ్రదేశములోని బారాది ఊళ్ళ పేర్లలో కూడ దర్శనమిచ్చుచున్నది. అద్దంకి, పోరంకి, బెజ్జంకి, పండ్రంకి, రేలంగి, కోరంగి, ముంచంగి, ముత్తంగి మొ॥వి. మన తెల్లడులలో దొరకుచున్న ఉదాహరణలను బట్టి 'సంబంధించిన' అను అర్థమేదియో దీనికి ఉండి ఉండవచ్చునని తోఁచుచున్నది. అయితే 'ఇది విశేషణముల కల్పన కోసము కాక, రూఢార్థము గల నామవాచకముల కల్పన కొఱకే వాడఁదగినది' అని ఉదాహరణలను బట్టి తెలియుచున్నది.

బారంగి = ఒక మొక్క

ఓడంగి = ఓడ నడుపువాఁడు

ఆడంగి = ఆడువారి వలె నడుచుకొనువాఁడు

కోనంగి = దేవుని మనిషి

వెచ్చ + అంగి → వెచ్చంగి = వెచ్చని కాలము

(→ వేచంగి → వేసంగి → వేసఁగి → వేసవి)

ఇంకను 'చిల్లంగి, గోసంగి, గిడ్డంగి, ముల్లంగి, వెల్లంకి (వెదంగి?) లైన పెక్కు మాటలున్నవి. వీటి అర్థాలు మనకు తెలియును గాని వీటి వెనుక దాఁగిన మూలపదములు (చిల్ల, గోసు, గిడ్డ మొ॥), వాటి అర్థములు తెలియుట లేదు. ఈ 'అంగి' ప్రత్యయమును వాడుకొని నేను కల్పించిన క్రొత్త మాటలు-

నెఱ్ఱు = తల ; నెఱ్ఱు + అంగి → **నెఱంగి** = కపాలము

వెల + అంగి → **వెలంగి** = ఒక వెలకు ఇవ్వఁబడు వస్తువు (ఉచితము కానిది).

ఇరు + అంగి → **ఇరంగి** = ద్వయము

పది + అంగి → **పదంగి** = దశాబ్దము

నూఱు + అంగి → **నూఱంగి** = శతాబ్దము

వేయి + అంగి → **వేయంగి** = సహస్రాబ్దము (millennium).

౬. **'మాలు' ప్రత్యయము :** రహితము (కలిగి ఉండనిది) అని దీని అర్థము. దీనిని లేకపోవుట అని అర్థమిచ్చు **మాలు** క్రియా ధాతువు నుండి తీసికొనడమైనది. ఇది సామెతలలోను, గ్రాంథిక సాహిత్యమునందును హేరాళముగా వాడఁబడినది. దీనిని నామవాచకములకు చేర్చవలసి ఉండును. అప్పుడా కలయిక గతిశీల విశేషణముగా మారును.

పేరుమాలు = అనామకుఁడు, అనామకురాలు, అనామకము

అక్కఱ = అవసరము ; **అక్కఱమాలు** = అనవసరము

నెరసు = దోషము ; **నెరసుమాలు** = నిర్దోషి, నిర్దోషిణి, నిర్దోషము.

వీనికే, కావలసినచో ఈ క్రింది పద్ధతిలో లింగ వచనములను జతచేర్చవచ్చును. ఉదాహరణకు-

పేరుమాలువు = అనామకుఁడు ; **పేరుమాలువులు** = అనామకులు

పేరుమాలిత = అనామకురాలు ; **పేరుమాలితలు** = అనామకురాండ్రు

పేరుమాలు = అనామకము. ; **పేరుమాలులు** = అనామకములు

దీని భావార్థకము మాలిక. ఉదా : **పేరుమాలిక =** అనామకత్వము.

౭. **స్త్రీలింగ ప్రత్యయములైన 'త, ఇత, తి' :** ఇవి ఇప్పటికే భాషలో ఉన్నవి. నేను చేసినది పునరుద్ధరించుట మటుకే. వీటిని వాడుకొని నేను కల్పించిన కొలఁది క్రొత్త మాటలు-

పోహి = కవి ; పోహి + త → **పోహిత** = కవయిత్రి

మాస్టి = యోధుఁడు ; మాస్టి + త → **మాస్టిత** = యోధురాలు.

ఈలువు = పాతివ్రత్యము ; ఈలువు + ఇత → **ఈలువిత** = పతివ్రత

బ్రాక = బలహీనము ; బ్రాక + తి → **బ్రాకతి** = బలహీనురాలు, అబల.

౮. **'కము/ ఇకము' ప్రత్యయము :** ఇది 'సాచ్చికము, నవకము' వంటి బల్ కొలఁది మాటలలోనే కనిపించుచున్నది. కనుక ఇది నిక్కముగా భావార్థకమవునో కాదో నేను చెప్పలేను. అయితే దీనిని పోలిన ' అకము' అను ప్రత్యయము క్రియాధాతు వుల మీఁద చేరుట తఱచుగా ఉన్నది. సంస్కృతములో 'వైదికము లౌకికము' మొదలైన మాటలలోని 'ఇక' ప్రత్యయము నకు దీనికి ఎటువంటి సంబంధము గానీ లేదు. అర్థపరముగా మొదలే లేదు. కనుక భావార్థకమైన ' తనము'నకు మారు

దీని నొక టూకీ ప్రత్యామ్నాయముగా గైకొన్నాను. దీనిని విశేషణముల మీఁద 'తనము' అను అర్థములోనే వాడవలసి ఉండును దీనిని వాడుకొని నేను కల్పించిన మాటలు లెక్కలేనన్ని. మచ్చునకు-

కవైణి = కన్య, బ్రహ్మచారి (virgin) ; **కవైణికము** = కన్యాత్వము (virginity)

మిహి = గొప్ప ; **మిహికము** = మహిమ

తోఁబుట్టువు = సోదరుఁడు/ సోదరి ; **తోబుట్టుకము** = సౌభ్రాత్రము

తామట్టు = స్వార్థపరుఁడు, స్వార్థపరురాలు ; **తామట్టుకము** = స్వార్థము, స్వార్థపరత.

విచ్చు = స్వతంత్రము ; **విచ్చుకము** = స్వాతంత్ర్యము.

.౯. **'గము' ప్రత్యయము :** దీనిని 'ఒక మొత్తము, గుంపు' అను అర్థములో ఎసవాడవలె. ఆ మొత్తము మనుష్యులైనను, జంతువులైనను, వస్తువులైనను అభ్యంతరము లేదు. దీనిని గమి (గుంపు) అను నామవాచకము నుండి తీసికొనడమైనది. దీనితో కూడ నేను కల్పించిన క్రొత్త మాటలు చాల ఉన్నవి. ఉదాహరణకు-

పరి = మనుష్యులు, ప్రజ; పరి + గమి → **పరిగము =** కమిటీ (committee)

ఎన్నరి = ఎన్నుకొనువాఁడు, వోటర్ ; ఎన్నరి + గమి → **ఎన్నరిగము** = నియోజకవర్గము (constituency)

.౧౦. **'ఓరు' ప్రత్యయము :** దీనిని 'సంస్థ, వ్యవస్థ' అను అర్థములలో నామవాచకాలకు చేర్చవలసి యుండును. ఇది 'వారు' అని అర్థమిచ్చు నడిమి కరసీమ మాండలిక (Mid-Coastal dialect) పదమైన 'ఓరు' నుండి తీసికొనఁబడినది. ఆ మాండలిక పదము బహువచన సర్వనామము కాఁగా ఈ ప్రత్యయము ఏకవచన నామవాచకము. ఉదాహరణలు :

పాటి = న్యాయము ; పాటి + ఓరు → **పాటియోరు** = న్యాయవ్యవస్థ (Judiciary)

మణియము = అధికారము ; మణియ + ఓరు → **మణియోరు** = ప్రాధికార సంస్థ (Authority/Commission)

లెంక = సైనికుఁడు ; లెంక + ఓరు → **లెంకోరు** = సైన్యము

కోలీవి = వాణిజ్యము ; కోలీవి + ఓరు → **కోలీవియోరు** = కార్పొరేషన్

నెఱపు = నిర్వహణ ; నెఱపు + ఓరు → **నెఱపోరు** = నిర్వాహక వ్యవస్థ (Board)

౧౧. **'ఆది' ప్రత్యయము :** దీనిని 'ఒక మొత్తము, సమాహారము, సమూహము' అను అర్థములో వాడవలసి యుండును. దీనిని నేను కల్పించలేదు. ఇది Proto-Telugu లో ఇంతకు ముందే ఉన్నట్లు కనిపించుచున్నది. ఉదాహరణకు

నెరవు = నేర్పు ; నెరవు + ఆది → **నెరవాది** = నేర్పుల పుట్ట, నిపుణుఁడు

బారు = వరుస ; బారు + ఆది → **బారాది =** అనేకము

పంచ = ఆశ్రయము ; పంచ + ఆది → **పంచాది** = ఆశ్రయముల సమూహము, మానవ ఆవాసము (A habitation or township)

మోపు = బరువు కష్టము ; మోపు + ఆది → **మోపాది** = ఉపద్రవము, ప్రమాదము

ఇంటివేలుపాది → **ఇంటిల్లిపాది**

ఇది 'వడ్డాది. అంతాది, కరవది' వంటి పెక్కు ఊళ్ళ పేర్లలో కూడ కనిపించుచున్నది. ప్రస్తుతము కొన్ని మాటల గుండా మంది వాడుకలో సైతము బ్రది (live) గా చెల్లఁబారుచున్నది.

ఏడు = సంవత్సరము ; ఏడు + ఆది = ఏడాది

వంద = నూఱు వందలు + ఆది = వందలాది

వేయి = పదివందలు ; వేలు + ఆది = వేలాది

ఇంటివేలుపు + ఆది = ఇంటిల్లిపాది

నిలుపు/ నిల్పు = నిదానము, నెమ్మది ;

నిల్పు + ఆది → నిల్పాది/ నింపాది = స్థిరముగా ఒకే వేగముతో (steady, consistent)

వీటి దారిలో నేను కల్పించిన మాటలలో కొలఁది :

ఉరువు = వస్తువు ; ఉరువు + ఆది → **ఉరువాది/ ఉరాది** = సామాను సామగ్రి

మాను = చెక్క ; మాను + ఆది → **మానాది** = ఫర్నిచర్

కైదువు = ఆయుధము ; కైదువు + ఆది → **కైదువాది** = ఆయుధ సామగ్రి, ఆయుధాగారము (arsenal)

వ్రాయి = అక్షరము ; వ్రాయి + ఆది → **వ్రాయాది** = అక్షరాల మొత్తము (సాహిత్యము).

౧౨. 'ఓలి' ప్రత్యయము : ఇది 'వరుస' అని అర్థమిచ్చు ప్రాకృత మూలకమైన తెలుఁగుమాట నుండి తీసికొనఁబడినది. దీనిని ప్రత్యయముగా కన్న పదాంచలముగా భావించుటయే సరి కావచ్చును. దీని బాసటతో నేను కొలఁది మాటలు కల్పించినాను. ఉదాహరణకు-

మాట + ఓలి → **మాటోలి** = పదజాలము

కందు = పసిబిడ్డ ; కందు + ఓలి → **కందోలి** = పసిపిల్లల/ సంతానపు వరుస (వంశము) వ్రాయి = అక్షరము వ్రాయి + ఓలి → **వ్రాయోలి** = అక్షరాల వరుస (వర్ణమాల)మొ॥

వ్రాయాది వరుస = వర్ణమాలా క్రమము (alphabetical order) మొ॥

౧౩. 'ఓజ' ప్రత్యయము : దీనిని 'క్రమము విధము. విధానము, పద్ధతి, శైలి' అను అర్థమిచ్చెడి నామవాచకము నుండి గైకొనడమైనది కాని ఇది తెలుఁగు కాకపోవచ్చునని నాకొక మూలన అనుమానము. "దీనిని కూడ ప్రత్యయముగా కన్న పదాంచలముగా భావించుటయే సరి" యని తలఁచెద. దీనిని నామవాచకములకే కాక క్రియాధాతువులకు సైతము చేర్చవచ్చును. దీని బాసటతో నేను కల్పించిన మాటలలో కొన్ని

బ్రదుకు = జీవనము ;	బ్రదుకు + ఓజ	→ **బ్రదుకోజ**	= జీవనశైలి	(life-style)
తలఁపు = ఆలోచన ;	తలఁపు + ఓజ	→ **తలఁపోజ**	= ఆలోచనా విధానము	(Mindset)
ఏలు = పరిపాలించుట ;	ఏలు + ఓజ	→ **ఏలోజ**	= పరిపాలన విధానము, రాజనీతి	(statecraft)
మను = బ్రదుకు ;	మను + ఓజ	→ **మనోజ**	= బ్రదుకుదెరువు, ఉపాధి	(employment)

<u>కట్టు</u>	= నిర్మించు ;	కట్టు	+ ఓజ	→ **కట్టోజ**	= నిర్మాణ శిల్పము	(architecture)
<u>గెఱ</u>	= గీఁత (stroke) ;	గెఱ	+ ఓజ	→ **గెఱోజ**	= గీత గీఁచు విధానము, ఖతి	(font).

౧౪. 'ఇ' ప్రత్యయము : ' కల్గిన, చేయునట్టి ' అను అర్థములలో దీనిని ఉకారాంత నామవాచకములకు చేర్చవచ్చును. ఇది ఇవైనము బల్ కొలఁది ఉదాహరణలలో మటుకే అరుదుగా కనిపించుచున్నది. కాని ఇది ఒకప్పుడు Proto-Telugu లో విఱివిగా వాడుకలో ఉండి ఉండవచ్చును. ఉదాహరణకు-

త్రెంపు = (తాళి) త్రెంచుట ; త్రెంపు + ఇ → **త్రెంపి** = వితంతువు (తాళి త్రెంపుడు ఎవఱికైతే జరిగినదో ఆమె)

తొలుకారు = మొదటి ఋతువు ; తొలుకారు + ఇ → **తొలుకారి/తొలుకరి** = తొలుకార్తికి సంబంధించిన వాన

ఉబ్బు = నీరు ఉబికి వచ్చు ; ఉబ్బు + ఇ → ఉబ్బి → ఊబి = ఉబుకు కలిగినది

పొత్తు పొత్తు/బొత్తు = దట్టము ; బొత్తు + ఇ → **బొత్తి** = దట్టముగా ఉన్నది (కాగితముల సంపుటము)

ఈ టూకీ ప్రత్యయము వలన మనకు మిక్కిలి ఉపయోగమున్నదని భావించి నేను పునరుద్ధరించినాను. ఉదాహరణకు-

దరి = దగ్గర (గా) ; కాఁపు = కాఁపుదల, రక్షణ

దరి + కాఁపు + ఇ → **దరిగాఁపి** = దగ్గరగా ఉండి కాఁచుకొనువాఁడు, అంగరక్షకుఁడు (bodyguard).

౧౫. 'ఇస' ప్రత్యయము : ఇది కూడ Proto-Telugu నకు చెందిన ప్రత్యయమే. ఇది నేరుగా క్రియాధాతువులపై చేరును. కాని దీనిని నిక్కముగా ఏ అర్థములో చేర్చెడివారో తెలియుట లేదు. కొన్ని ఉదాహరణలను బట్టి దీని ఉనికి తెలియవచ్చు చున్నది. మచ్చుకు-

తొణుకు = ఒలుకు ; తొణుకు + ఇస → **తొణికిస** = ఒలికిన నీటి చుక్క?

ఊఁగు + ఇస → **ఊఁగిస** = డోలాయమాన స్థితి?

దోఁకు = నేలను ఎదురుగా చెక్కు ; దోఁకు + ఇస → **దోఁకిస** = దోఁకు పనిముట్టు.

త్రొక్కు + ఇస → **త్రొక్కిస** = అదుపు తప్పిన జన సమ్మర్దము

నేటి వాడుకభాషలో వీటి క్రియారూపములు (తొణికిసలాడు, ఊగిసలాడు, త్రొక్కిసలాట) మటుకే మిగిలినవి. నేనీ ప్రత్యయము నింకను వాడలేదు. ఇటువంటి మాటలు మఱికొన్ని కలవు. ఉదాహరణకు- ఉక్కిస, ముంగిస, కంగిస మొ॥ వీటి మూలములను శోధింపవలసి యున్నది.

౧౬. 'అలి' ప్రత్యయము : దీనిని పనిముట్టు, పద్ధతి అను అర్థములో క్రియాధాతువులకు చేర్చవలెను. ఇది ఒక Proto-Telugu ప్రత్యయము. ఇది గలిగిన మాటలు ఇప్పటికిని వాడుకలో ఉన్నవి. ఉదా:- తిరుగలి, ఓఁకలి, వీవలి, పందలి (పందిలి/పందిరి), మొ॥వి. అలి ప్రత్యయాంతములు కొన్ని కాలక్రమమున మందినోళ్ళలో ఇల్యంతములుగా మారినవి. ఉదా :- గుప్పిలి, కమికిలి, పిడికిలి, పుడిసిలి, దోసిలి మొ॥ కనుక వీటిని గుఱుతు పట్టవలెనన్న కాసంత మెలకువ అవసరము. నేను దీనితో కొలఁది మాటలను కల్పించినాను. ఉదాహరణకు-

విన్చు = ఎగురు ; విన్చు + అలి → **వించలి** = విమానము

కొలుచు = ఆరాధించు ; కొలుచు + అలి → **కొలువలి** = మతము మొ॥

౧౬. 'ఎన/ఎట/ఎడ/ఎల' ప్రత్యయము : ఇది మఱియొక Proto-Telugu ప్రత్యయము. ఇదియు దాదాఁపుగా 'అలి' యొక్క అర్థములోనే వాడఁబడినది. ఉదాహరణకు- వంతెన, దువ్వెన, బచ్చెన, తఱిమెన, డొంకెన, గొల్లెన, బొక్కెన, జల్లెడ, పట్టెడ, సగ్గెడ, బిట్టెడ (బిరడా), కుచ్చెల, కంచెల, తప్పెల, మస్సెల, వడిసెల, తప్పెట, గుమ్మెట, సమ్మెట మొ॥ ఈ మాటల అర్థ ములు చక్కగానే తెలియుచున్నను, వీటి మూల పదాలేమిటో, వాటి అర్థములు ఖచ్చితముగా ఏమై ఉండునో తెలియుట లేదు.

నేనీ-ఈ ప్రత్యయమును 'ఊర్పెన (ventilator), ఆడ్పెన (player)' వంటి బల్ కొలఁది మాటల కల్పన కోసమే వాడి ఉన్నాను ఇది దారము వలె మిక్కిలి సన్నగా ఉండుట ఒక కారణము.

౧౭. 'ఏలు' ప్రత్యయము : ఇది ఇంకొక Proto-Telugu ప్రత్యయము. 'జీవి. ప్రాణి, జంతువు' అని దీని అర్థము. దీనికి పదాంతముగానే తప్ప స్వతంత్రముగా వాడిక ఎక్కడను కనిపించక పోవుటను బట్టి దీనినొక ప్రత్యయముగానే ఆకళిం-చుకొనుచున్నాము. ఇది కొన్ని తెలుఁగు మాటలలో ఇప్పటికిని సజీవముగా వినిపించుచున్నది. ఉదాహరణకు-

తంపు + ఏలు → తంపేలు → తంబేలు → **తాఁబేలు** = తడిలో బ్రదుకు ప్రాణి

తోడు + ఏలు → **తోడేలు** = తోడుతో గుంపులుగా తిరుగు జంతువు

కుందు + ఏలు → **కుందేలు** = దుముకు జంతువు

పోటు + ఏలు → **పొట్టేలు** = పొడుచు జంతువు.

దీనిని వాడుకొని క్రొత్త మాటలకు ఇంకను కల్పింపవలసి యున్నది.

క్రొత్త విశేషణముల వానకము

తెలుఁగులో కేవల విశేషణ ప్రతిపత్తికి పరిమితము చేయఁదగిన మాటలు కొలఁది మటుకే. ఈ భాషలో అన్ని విశేషణము లను నామవాచకములుగా కూడ ఎసవాడవచ్చును. అట్లే అన్ని నామవాచకములను విశేషణములుగా కూడ ఎసవాడ వచ్చును. ఈ ఐనిల్క మొదటి నుండి అనఁగా Proto-Telugu కాలము నుండియే ఉన్నదో, లేక మనవారు ఇదివఱకు రెండువేలేండ్లపాటు కడపిన నిరక్షరాస్య మహాయుగములో మొదలైనదో ఇప్పుడు ఖచ్చితముగా చెప్పుట కడిఁది. మొత్తము మీఁద మనవారు తెలుఁగు విశేషణములకు, తెలుఁగు నామవాచకములకు నడుమ తేడా ఏమిటో చెప్పలేరు. చూచిన ప్పుడు గానీ, విన్నప్పుడు గానీ వాటిని సరిగా గుఱుతు పట్టఁజాలరు కూడ. కానీ వేఱే భాషల విశేషణ నామవాచకములను మటుకు చప్పున గుఱుతు పట్టఁగలరు. దీనికి కారణము మన వాడుక. ఉదాహరణకు-

అందము = సొగసు.

ఆమె అందముగా ఉన్నది. (విశేషణ జన్య అవ్యయముగా ప్రయోగము)

ఆమె చాల అందమైన మనిషి (విశేషణముగా ప్రయోగము)

ఆమె అందము అందఱిని ఆకట్టుకొన్నది. (నామవాచకముగా ప్రయోగము)

ఈ పైన ఇచ్చిన మూఁడు ఉదాహరణలలోను 'అందము' అన్న మాటనే ఏ మార్పు గానీ లేకుండ వాడుటను పారఁజూడ వచ్చును. మార్పేదయిన ఉన్నచో అది ఒక 'గా' ను, లేదా 'ఐన' ను చేర్చుటకు పరిమితము. అట్లే ఈ క్రింది ఉదాహరణ ను కూడ తేఱి చూడుఁడు

ఆతఁడు చాల మంచి మనిషి. (విశేషణముగా ప్రయోగము)

ఆతఁడు మంచిగా మాటలాడును. (విశేషణ జన్య అవ్యయము – adverb గా ప్రయోగము)

ఆతఁడు మంచి చేయును.
కాని అంత మంచి ఎవఱికిని అక్కఱలేదు. } (నామవాచకముగా ప్రయోగము)

కనుక సంస్కృత మాటల విషయములోనే తప్ప తెలుఁగుమాటల విషయములో ఈ తేడాకు పెద్దగా లెక్కింపు లేదని తెలి యుచున్నది. కాని దీని నొక లోటుగా చూడనక్కఱలేదు. ఈ లోటునే నీటుగా మార్చుకొనను వీలున్నది. చెరి విశేషణము నకు 'తనము'ను చేర్చుట వలన మాటలు బారుబారగుటకు ఆస్కారమున్నది. అయితే విశేషణమునే నామవాచకముగా వాడుట గుండా ఆ ఇక్కట్టును ఎగదాఁటుట అలవి అగును. ఇందులో మఱియొక ఎడాటమున్నది. పరిమిత పరిభావనలు, అక్కఱలు (limited concepts and needs) గల తుకాటపు సమాజములలో ఏది విశేషణమో, ఏది నామవాచకమో అన్న పట్టింపు వంచ కాకపోవచ్చుఁ గాని ఆధునిక సమాజము వంటివాటిలో ఆ విచక్షణకు మిక్కిలి ప్రాధాన్యమున్నది. అందుచేత వీటిని విజ్జోడు (jumble) చేసి వాడునట్టి ప్రాఁత మంత్రము ఇప్పుడు అన్ని వేళలా పనిచేయకపోవచ్చును. కనుక క్రొత్త విశేషణముల కల్పనకై అచ్చతెలుఁగు ఇవ్వఁజూపుచున్న వెసులుబాట్లను గుఱించి తెలిసికొనవలెను.

అచ్చతెలుఁగులో విశేషణ కల్పనకై వాడఁబడు ప్రత్యయములు ముఖ్యముగా 14. అవి '**అ, ఇ, తి, టి/అటి, ఇటి, ఇంటి, ఆటి, పాటి, పారు, బారు, ఓక, పు/మ్పు, -సరి, -మారి, గొట్టు**'. వీటిలో 'మారి' ని గూర్చి ఇదివరకే చర్చించడమైనది. దురదృష్ట వశమున, వీటిలో 'అ, ఇ, తి, టి, పు/మ్పు' ప్రత్యయములు తప్ప మిగితావి మన భాషానుశాసనములలో ఎక్కడను చెప్పఁబడలేదు. 'ఇ, తి, టి' లకు గల ఉదాహరణలు కొన్ని వందలు. మచ్చునకు-

ఇ ప్రత్యయాంతములు	తి ప్రత్యయాంతములు	టి ప్రత్యయాంతములు
ఊరు → ఊరి	కారు → కార్తి	త్రాడు → త్రాటి
అందఱు → అందఱి	గోయి → గోతి	కాడు → కాటి
కూఁతురు → కూఁతురి	నేయి → నేతి	ఏఱు → ఏటి
అక్కడ → అక్కడి	చేయి → చేతి	నూఱు → నూటి
	ఱాయి → ఱాతి	నోరు → నోటి
		నోటి → అంబలి
		ఇల్లు → ఇంటి

'ఇటి/ ఇంటి'-అంతములు

పేరు → పేరిటి

నాలుఁగు → నాలుఁగింటి

{ పెను = పెద్ద ; పెనిమి = పెద్దఱికము ;
{ పెనిమి + టి → పెనిమిటి = పెద్దఱికము గలవాఁడు (భర్త)

'పు/మ్పు' లకు ఉదాహరణలు అందఱికి తెలిసినవే.

కట్టడము + సొగసు = కట్టడపు సొగసు, కట్టడంపు సొగసు

పల్లము + చోటు = పల్లపుఁ జోటు, పల్లంపుఁ జోటు

నిక్కము + ఎఱుక = నిక్కపుటెఱుక, నిక్కంపుటెఱుక

మఱియొక విశేషమేమనఁగా, మన పూర్వులు ఇ-తి-టి-అంతములను సైతము విశేషణ రూపములుగా కాక, విభక్తి ప్రత్యయములు చేరుటకు ముందు మాటల చివర కలుగు మార్పులుగా మాత్రమే లెక్కించి యుండిరి. అచ్చతెలుఁగు కావ్యకర్తలు, నిఘంటుకారులు బయలుదేఱుదాఁక వీటికి అటువంటి ప్రయోజనము కూడ ఒకటి కలదన్న ఎఱుకువ మనవారికి కలుగలేదు. అయితే ఈ ప్రయోజనము తొల్తటి అచ్చతెలుఁగువాదులు కనిపట్టినది కాదనియు, అసలు Proto-Telugu లోనే ఈ ఔపవిభక్తికాలను విశేషణ రూపములుగా, బహువ్రీహి సమాసావయవములుగా వాడు సంప్రదాయము ఉండెడిదనియు మన ఊళ్ళ పేర్లు సాక్ష్యమిచ్చుచున్నవి.

'అ' ప్రత్యయమును ఔపవివిభక్తికముగా, విశేషణముగా వాడిన ఊళ్ళ పేర్లు :

అడ్డాకులు → అడ్డాకుల

పెండెముల → పెండేల → పెండ్యాల

కొడిసెలు (కొడిసె చెట్లు) → కొడిసెల → కొలిచాల

మల్లెలు → మల్లెల → మల్యాల

ఇటికెలు → ఇటికెల → ఇటిక్యాల

'ఆటి, పాటి, పారు, బారు –'అంతములు : ఇవి ఇంగ్లీషులోని -ish, -ly, -y వంటివి. వీటిని విశేషణములకు, నామవాచకములకు కూడ చేర్చి క్రొత్త విశేషణములను నిష్పాదింపవచ్చును. నేనట్లనే చేసినాను.

పొడవు	+ ఆటి	→ పొడవాటి.	= సుదీర్ఘము	(longish)
చిన్న	+ పాటి	→ చిన్నపాటి	= తనుమాత్రము	(smallish)
ఱాయి	+ పారు	→ ఱాతిపారు	= శిలామయము	(rocky)
నేల	+ బారు	→ నేలబారు	= హ్రస్వము, నీచము	(short, mean)

ఈ విషయములో నేను చొఱఁబెట్టిన చిన్నపాటి మార్పులు :

(i) 'ఇ' ప్రత్యయమును ద్విత్వము గల ఉకారాంతములకు కూడ అనువర్తించుట. ఉదాహరణకు-

కైకట్టు = సందర్భము (context) ;
కైకట్టు + ఇ → **కైకట్టి** = సాందర్భికము, ప్రాస్తావికము (contextual, relevant)
అక + కైకట్టి → **అకైకట్టి** = అసందర్భము (non-contextual, irrelevant)

(ii) వాటివాటి అంత్య హల్లులతో పనిలేకుండ అన్ని అకార ఇకారాంతములకు కూడ 'టి' ప్రత్యయమును చేర్చి విశేషణ ములను కల్పించినాను. ఉదాహరణకు-

ఎసరేఁక = భావోద్వేగము (Emotion) ; ఎసరేఁక + టి → **ఎసరేకటి** = భావోద్వేగ పరమైన (emotional)
ఎసరేఁకటి బెదిరింపు = Emotional blackmail.

ఎఱిమి = విజ్ఞానము (Science) ; ఎఱిమి + టి → **ఎఱిమిటి** = వైజ్ఞానికము (Scientific)
ఎఱిమిటి కనుగోలులు = వైజ్ఞానిక ఆవిష్కారములు (Scientific discoveries)

(iii) కాని కొన్నిటికి మటుకు 'టి' ప్రత్యయమును కాకుండ 'ఆటి' ప్రత్యయమును వాడినాను. ఇది పద నిష్పాదకుఁడు సందర్భమును బట్టి మఱియు వినసొంపును బట్టి తేల్చుకొనవలసిన ఎడాటము. ఉదాహరణకు-

వెల + ఆటి → **వెలాటి** = ఖరీదైన (costly)
విలువ + ఆటి → **విలువాటి** = అమూల్యమైన (precious)

(iv) 'పు'వర్ణకాంతాలకు 'అటి/ఆటి' వాడినాను. నిక్కమునకీ వాడుక ఇంతకు ముందే ఉన్నది. మాఁపు→ మాఁపటి. నా కల్పనలు :

సేపు = పేర్కొనఁబడని తఱి కొలఁత ; సేపు + ఆటి → సేపాటి = సుదీర్ఘ కాలికము
సేపాటి అగునోజ = సుదీర్ఘ కాలిక ప్రక్రియ (long-term process)

(v) **పు/మ్పుల స్థానములో 'ఆప'**. ఇది 'సంబంధించిన' అను అర్థములో మువర్ణకాంతాల ఉపధాచ్చునకు చేరును. దీనిని నేను 'పు/మ్పు'ల నుండియే తీసికొన్నాను. ఉత్తరాంధ్ర మాండలికములో, ముఖ్యముగా- అక్కడి ప్రజల ఇండ్ల పేర్లలో 'పు' ప్రత్యయము 'ఆపు' అగును. కింజరపు → కింజరాపు మొ॥ నేను దానినే 'ఆప' గా మార్చినాను. 'ఆపు' ను కూడ ఉన్నది ఉన్నట్లుగా తీసికొనకపోవుటకు కతము- అది 'ఆపు' అను క్రియాధాతువు వలె ధ్వనించుట. అర్థపరమైన అయోమయము ను నివారించుటకు ఈ పని చేసినాను.

నేనీ మార్పు చేయుటకు కారణము- 'పు/మ్పు'లు విశేషణ రూపములే, కాదనుట లేదు కాని, అవి స్వయం సమాపకములు కావు. అనఁగా వాటి ప్రక్కన వేఱేదియో నామవాచకమును చేర్చినఁ గాని అవి పూర్తి కావు. మన కొంగ్రొత్త 'ఆప' ప్రత్యయ మట్లు కాదు. ఇది స్వయం సమాపకము. అనఁగా దీనితోనే వాక్యమును ముగింపవచ్చును. దీని ప్రక్కన ఒక నామవాచక మును చేర్చుట చేర్చకపోవుట వాడువారల ఇష్టము. ఇది లింగ వచనములు లేనిది. కాని దీని బాసటతో నామవాచకముల ను, క్రియాధాతువులను కూడ రూపొందింపవచ్చును.

ఉదాహరణలు

డెందము	= హృదయము ;	**డెందాప** = హృదయమునకు సంబంధించినది, హార్దికము (cordial)
ఉల్లము	= మనస్సు ;	**ఉల్లాప** = మనస్సునకు సంబంధించినది, మానసికము (mental/ psych-ological)
వాయరము	= భాష ;	**వాయరాప** = = భాషాసంబంధి (linguistic)
పొన్నము	= దృశ్యము ;	**పొన్నాప** = దృశ్యసంబంధి (visual)
త్రెటియము	= విశ్వము (universe) ;	**త్రెటియాప** = విశ్వవ్యాప్తము (universal)

(vi) ' **ఆత, ఆమి, ప్రత్యయములు :** వీటిని 'సంతానము, జనితము (....నుండి పుట్టినది)' అన్న అర్థములో నామవాచకము-లకు చేర్చఁదగును. సంస్కృతములోని ఇఞాది అపత్య ప్రత్యయములకివి సమానార్థకములు. ఇవి ఇంతకు ముందు లేవు. వీటిని నేను 'ఆతఁడు, ఆమె' అను సర్వనామముల నుండి రూపొందించినాను. వీటిలో 'ఆత' ఉభయలింగమని నిర్ణ-యించినాను. అనఁగా దానిని పున్నపుంసకములకు వాడవచ్చును. ' ఆమి' మటుకు పూర్తిగా స్త్రీలింగమే. ఉదాహరణలు :

మై	= శరీరము ;	మై + ఆత → **మయ్యాత** = శరీరము నుండి పుట్టినది/ పుట్టినవాఁడు (సంతానము)
పారి	= భూమి ;	పారి + ఆత → **పారియాత** = భూమి కొడుకు (అంగారక గ్రహము)
నెసరు	= సూర్యుఁడు ;	నెసరు+ ఆత → **నెసరాత** = సూర్యుని కొడుకు (శని)
నెల	= చంద్రుఁడు ;	నెల + ఆత → **నెలాత** = చంద్రుని కొడుకు (బుధుఁడు)
పారి	= భూమి ;	పారి + ఆమి → **పారియామి** = భూమిపుత్రిక (సీతాదేవి)
రా	= (ఱేఁడు శబ్దమునకు వృత్తిరూపము)	రా + ఆమి → **రాయామి** = రాజకుమార్తె

(vii) **అన్ని/ఆని' :** నేను దీనిని 'అన్ని' అను నామవాచకము నుండి రూపొందించినాను. దీనిని ' ఒకఱి భార్య' అను అర్థము లో నామవాచకములకు చేర్చఁదగును 'అన్ని' అనఁగా స్త్రీ ఉదా :- అన్నుల మిన్న = స్త్రీరత్నము.

రా = (ఱేఁడు శబ్దమునకు వృత్తిరూపము)

రా + అన్ని → **రాయన్ని/ రాయాని** = రాజపత్ని, రాణి

ప్రెగడ = మంత్రి

ప్రెగడ + అన్ని → **ప్రెగడన్ని/ ప్రెగడాని** = మంత్రిగారి భార్య

వేల్పు = దేవుఁడు

వేల్పు + అన్ని → **వేల్పన్ని/ వేల్పాని** = దేవుని భార్య

' **సరి' ప్రత్యయము :** ఇది ఇప్పటికిని విఱివిగా వాడుకలో ఉన్న ప్రత్యయము. దీనిని విశేషణములకు, క్రియావిశేషణము-లకు, నామవాచకములకు కూడ చేర్చవచ్చు. ఇది మనుష్యుల స్వభావమును, ఎడతెగక సక్రమముగా అనునిత్యము జరుగు విషయములను వర్ణించుటకు, ఒక్కొకఱు, ఒక్కొక్కటి అనుటకును, ' +అనుసారము' అనుటకును వాడెదరు.

కడపటి మూడర్థముల విషయములో ఈ స్వయం సమాపక ప్రత్యయము ఉర్దూలోని 'వారీ' (రోజువారీ మొ॥) వలె భవ-ణించును. కొలఁది ఉదాహరణలు ఈ క్రింద :

డాబు	+ సరి → **డాబుసరి**	= డాబులు కొట్టుటయే స్వభావముగాఁ గల
బెట్టు	+ సరి → **బెట్టుసరి**	= బెట్టు చేయుటయే స్వభావముగాఁ గల
దినము	+ సరి → **దినసరి**	= రోజువారీ, చెరి రోజును జరుగు/ జరుగవలసిన
నెల	+ సరి → **నెలసరి**	= చెరి నెలా తప్పనిసరిగా జరుగు/ జరుగవలసిన
ఇల్లు	+ సరి → **ఇంటిసరి**	= ఒక్కొక్క ఇంటికి/లో, ఇంటింటికి చెందిన, ఒక్కొక్క ఇంటిని బట్టి ఉండునది.
దళము	+ సరి → **దళసరి**	= దళము (దట్టపుఁదనము) గల

'గొట్టు' ప్రత్యయము : ఇది కూడ ఇప్పటికిని విఱివిగా వాడుకలో ఉన్న స్వయం సమాపక ప్రత్యయము. దీనిని తఱచుగా నిందార్థమునందే ఎసవాడుట వినిపించును. ఉదాహరణకు- ఏడుపుగొట్టు.

గమనిక : కరసీమ మాండలికము (Coastal dialect) లో విఱివియైన 'కజ్జాకోరు, అబద్ధాల కోరు, పుండాకోరు' మొ॥ మాటలలో వినిపించు 'కోరు'; ప్రత్యయము తెలుఁగు కాదు, ఉరుదూ.

ఉన్న మాటలనే కొంచెము మార్చి క్రొత్త అర్థములలో ఎసవాడుట

అలాక్షణిక పద్ధతి : Proto-Telugu లో ఒక వింత వ్యాకరణ సంప్రదాయము కలదు. అది ఏమనఁగా ఉన్న మాటలనే కొంచెము మార్చినచో అది వేఱే అర్థమును సంతరించుకొని వేఱే మాటగా మారిపోవును. కాని దాని మూలపదము కూడ తన తొల్లిటి అర్థములో సమాంతరముగా వాడుకలో కొనసాఁగుచుండును. దీనికి వ్యాకరణ నియమములు గానీ నిర్దిష్ట ధ్వనిసూత్రములు గానీ లేవు. ఉదాహరణకు-

గది	(room)	→ గడి	(square)
కట్టు	(to build)	→ గట్టు	(bank)
పచ్చిది	(raw)	→ పచ్చడి	(pickle)
ముల్లు	(thorn)	→ ములుకు	(nib)
పొక్కు	(to burn)	→ బొగ్గు	(coal)
పొట్టు	(powder)	→ బొట్టు	(vermilion)
కాపు	(boiling)	→ గాబు	(a cauldron)
కాటు	(bite)	→ గాటు	(scratch)
చిక్కు	(inconvenience)	→ సిగ్గు	(shyness)
గుట్టు	(hidden)	→ గుడ్డు	(egg)
పోడు	(land-scorching)	→ బోడి	(clean-shaven)
మాటు	(hidden)	→ మాడు	(scalp)

పఱత (a stream) → వఱద (a flood)

చివరు (tail-end) → సివారు/ శివారు (a suburb)

క్రొత్త మాటల వానకము కోసమై నేనీ తుకాట సంప్రదాయమును పునరుద్ధరించినాను. ఈ వెసులుబాటును వాడుకొని నేను కల్పించిన మాటలలో కొన్ని :

ఏను (నేను) → హేను (అహము, అహంకారము)

ఎగుబోద (ఱెక్కలు వచ్చిన పక్షి) → ఎగోదరి (వయోజనుఁడు/ వయోజనురాలు)

ఉత్తుత్తి → ఉదూతి (డమ్మీ)

సోఁకు (సంక్రమించు) → సోంకు (ఇన్ఫెక్షన్)

కంకు (గద్దించు) → క్రంకు (శాసించు)

తెన్ను (దారి) → తేను (వాదము)

౧౧. 'అము' ప్రత్యయము: Proto-Telugu లో నామవాచకములకుఁ గానీ క్రియాధాతువులకుఁ గానీ 'అము' అను ప్రత్యయము చేర్చుట వలన క్రొత్త మాటలేర్పడును. ఉదాహరణకు-

మొండి + అము = మొండియము → మొండెము

కొండి + అము = కొండియము → కొండెము

మెండి (వ్రేలు) + అము = మెండియము → మెండెము (ఉంగరము)

తూకు + అము = తూకము

మట్టు + మట్టము = దీమసం

నేయు + అము = నేయము

ప్రాయు + అము = ప్రాయము

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

తట్టు + అము = తటము (idea)

పాఱు + అము = పాఱము (నాడి) మొ॥

విఱివి + అము = విఱివియము (లోకము)

నేనీ ప్రత్యయమును ఔపవిభక్తిక రూపములకు కూడ చేర్చి క్రొత్త మాటలు కల్పించినాను.

ఉదా: వఱువాయి = ప్రాతఃకాలము ;

వఱువాతి + అము = వఱువాతియము → వఱువాత్యము (ప్రాతఃకాల అల్పాహారము - breakfast).

౧౧. 'ఆయి' ప్రత్యయము : Proto-Telugu లో నామవాచకములకు 'ఆయి' అను ప్రత్యయము చేర్చుట వలన క్రొత్త మాటలేర్పడును. ఉదాహరణకు-

దిగువ + ఆయి = దిగువాయి

సార + అయి = సారాయి

పావురం + ఆయి = పావురాయి

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

ఎడ + ఆయి = ఎడాయి (యుగము)

పొఱ + ఆయి = పొఱాయి (షీట్)

లాన్ + ఆయి = లానాయి (పరాయి) మొ॥

౧౧. **'అసము' ప్రత్యయము :** Proto-Telugu లో నామవాచకములకుఁ గానీ క్రియాధాతువులకుఁ గానీ 'అసము' అను ప్రత్యయము చేర్చుట వలన క్రొత్త మాటలేర్పడును. ఉదాహరణకు

ఉబ్బు + అసము = ఉబ్బసము

రాయు + అసము = రాయసం

మట్టు + అసము = మట్టసం

దీము + అసము = దీమసం

తారు + అసము = తారసం

పుఱ్ఱు + అసము = పుఱసం

ఇట్లే బొక్కసము, వెక్కసము మొదలైన నిర్మాణములు కూడ కలవు. వీటి మూల పదములను గూర్చి తెలియవలసి ఉన్నది. ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

ఆనసము, కానసము (లోకము)

దాఁపసము (రహస్యము) మొ॥

౧౨. **'అరము' ప్రత్యయము :** ప్రోటో-తెలుగులో ఈ 'అరము' నాలుఁగు తెఱఁగులుగా మాటలకు చేరును. **ఒకటి** – నామవాచకములకు. **రెండు** – క్రియాధాతువులకు. **మూఁడు** – 'అరి' ప్రత్యయమునకు భావార్థకముగా ॥ **నాలుఁగు**– విశేషణములకు. అట్లు చేరినప్పుడు ఆయా మాటల అర్థములు ఇసుమంత మారును. ఉదా:

(అ) నామవాచకములకు చేరినప్పుడు

కొప్పు = పైభాగము ; కొప్పు + అరము = కొప్పరము (శిఖరము)

ఎత్తు + అరము = ఎత్తరము (మహోన్నతము)

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

విన్ను = ఆకాశము ;	విన్ను + అరము = విన్నరము	(గ్రహము)
తనము = గుణసూచకమైన ఒక ప్రత్యయము ;	తన + అరము = తనరము	(గుణము)
వల్లె = వల్లించుట ;	వల్లె + అరము = వల్లరము	(మంత్రము) మొ॥

(ఆ) క్రియాధాతువులకు చేరినప్పుడు

ఉబ్బు + అరము = ఉబ్బరము

నిలచు + అరము = నిలవరము

కలచు + అరము = కలవరము

మండు + అరము = మండరము → మంద్రము (తాపము/ తపస్సు)

→ మంద్రాటం (మనస్తాపము)

పలుకు + అరము = పలుకరము (మరల దీనికి 'ఇంచు' చేరి 'పలుకరించు' అన్న క్రియాధాతువు ఏర్పడినది).

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

ఎన్ను = లెక్కించు ;	ఎన్ను + అరము = ఎన్నరము	(స్వయంవరము)
మెలఁగు = కలిసి తిరుగు ;	మెలఁగు + అరము = తనరము	(వ్యవహారము)
వెలయు = బయటపడు ;	వెలయు + అరము = వెల్వరము	(ప్రచురణ) మొ॥

(ఇ) ' అరి/ ఆరి' ప్రత్యయమునకు భావార్థకముగా చేరినప్పుడు

కుట్టు + అరి = కుట్టరి ; కుట్టరం → కుత్రం (దర్జీపని)

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

మిడియారి = పురోహితుఁడు ; మిడియారము = పౌరోహిత్యము మొ॥

(ఈ) విశేషణములకు చేరినప్పుడు

పోఁతు = మగ జంతువునకు ఎసవాడు ప్రత్యయము ; పోఁతు + అరము = పోఁతరము (బలము, మదము)

ఒత్తు = దట్టము ; ఒత్తు + అరము = ఒత్తరము.

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

మిడియారి = పురోహితుఁడు ; మిడియారము = పౌరోహిత్యము

పోటరి = శూరుఁడు ; పోటరము = శౌర్యము

కాటియారి = హింసాత్మకుఁడు ; కాటియారము = హింసాత్మకత

అడిగొట్టు = నీచుఁడు ; అడిగొట్టు + అరము = అడిగొట్టరము (నీచత్వము) మొ॥

౧౩. ఆరము' ప్రత్యయము : ఇది మూఁడు అర్థములలో నామవాచకములకుఁ గానీ విశేషణములకుఁ గానీ చేరును. **ఒకటి** - చక్రము లేదా గుంపు (మొత్తము). **రెండు** – స్వార్థకముగా. **మూఁడు** – భావార్థకముగా. ఉదాహరణలు :

గడియ + ఆరము = గడియారము (గడచిన గంటల చక్రము)

చెద + ఆరము = చెదారము (చెదల సమూహము)

వట్టి + ఆరము = వటారము → వడారము (కేవలము)

తద్భవ శబ్దముల మీఁద సైతమిది చేరుట అరుదుగా కలదు.

ఉదా: వెత = వ్యథ ; వెత + ఆరము = వెతారము.

ఈ దారిలో నేను కల్పించిన మాటలు :

మిస = మెఱుపు ; మిస + ఆరము = మిసారము (ప్రకాశము, తేజస్సు) మొ॥

౧౪. 'క/ఇక' ప్రత్యయము : ప్రోటో-తెలుఁగులో నామవాచకములకు 'క' ప్రత్యయము చేరినప్పుడు ఆ మాటల అర్థము కొంచెము మారును. ఉదాహరణకు

చన్ను	= breast ;	చన్ను	+ క = చన్నుక → చంక	(axilla)
గొంతు	= neck ;	గొంతు	+ క = గొంతుక	(voice)
నిప్పు	= fire ;	నిప్పు	+ క = నిప్పుక	(spark)
తోలు	= skin ;	తోలు	+ క = తోల్క → తొక్క	(peel)

ఈ దారిలో నేను కల్పించిన క్రొత్త మాటలలో కొలఁది

మచ్చు	= sample	; మచ్చు + క	= మచ్చుక	(example)
గుర్తు	= symbol	; గుర్తు + క	= గుర్తుక	(memorial/ keepsake)
మారు	= duplicate	; మారు + క	= మారుక	(copy) మొ॥

మన పూర్వ వైయాకరణులు మఱియు నిఘంటుకర్తలు ఈ ప్రత్యయము చేరుటను "స్వార్థమునందు క" అని పేర్కొని యున్నారు. కాని ఆ అభిప్రాయము (స్వ + అర్థము) తప్పు. ఎందుకనఁగా 'క' ప్రత్యయము చేరుచున్నది, ఉన్న మాట యొక్క ప్రాఁత అర్థములో కాదు, పూర్తిగా ఒక క్రొత్త అర్థములో !

౧౫. క్రియాధాతువుల నుండి పరిణమించిన భావార్థక రూపములపై 'ఇల్లు/ ఇంచు' చేర్చి మరల క్రియాధాతువులను కల్పించుట

ఈ క్రింది ప్రాఁత మచ్చుతునుకలను పారఁజూడుఁడు

నిలచు → నిలువరి → నిలువరము → నిబ్బరము → నిబ్బరించు.

పలుకు → పలుకరి → పలుకరించు.

చిలుకు → చిలుకరి → చిలుకరించు.

దులుపు → దులుపరి →దులపరించు

ముచ్చఱు → ముచ్చట → ముచ్చటించు. (వనరు →వనట వలె. ఇక్కడ **చేఱు** కు అర్థము మాటలాడుట).

చేఱచు → చఱపు → **చేఱపు** → **చేప్పుడు** → **చేప్పటించు** (అర్థము = **చేఱచు**).

డాయు (సమీపించు) → డాపు → డాపరము → డాపరించు → దాపరించు.

ఉబ్బు → ఉబ్బరము → ఉబ్బరించు.

కవన్ + కలుగు (జేంటగా ఉండు) → కౌఁగలి → కౌఁగలించు.

ఇదే కైవడిలో ఈ పుస్తెకమ్మలో కూడ భావార్థకములను క్రియాధాతువులుగా మార్చుట జరిగినది.

భావిదృష్టితో మాటల స్వరూపమును మార్చుట (Futuristic changes)

తెలుఁగువారి పలుకుబడి అలవాటులను బట్టి భవిష్యత్తులో కొన్ని మాటలు, సమాసములు ఏ విధముగా మారఁదగునో ఉజ్జాయించి వాటిని అట్లనే మార్చి అందుకు సంబంధించిన క్రొత్త అర్థముల నేర్పఱచుట.

క్రొత్త మాటల కల్పన కోసమై నేను తెలుఁగు వ్యాకరణములో చేసిన కొలఁది మార్పులు మఱియు సవరణలు

౧. [ము] వర్ణకాంతములతో సమాసమేర్పఱచునప్పుడు పుంప్వాదేశము లేకుండ [ము] వర్ణకమును తీసివేసి నేరుగా సమాసము చేయుట (సంస్కృత పద్ధతి). ఉదా : బ్రదిమానము + లెప్పము = బ్రదిమాన లెప్పము.

౨. సమాసములలో కొన్నిచోటుల [ము] వర్ణకమును అనుస్వారముగా మార్చుట. ఉదా: నికము + తటము = నికంతటము.

౩. [ము] వర్ణకాంతముల [ము] వర్ణకమును తొలఁగించి అసలు మాట యొక్క ఉపధాచ్చునకు మతుబర్థమునందు ఇకారాదేశము చేయుట. ఇది సంస్కృతమునందలి 'ణిని' ప్రయోగము వంటిది. కాని దానికి దీనికి సంబంధము లేదు. నేను చొఱఁబెట్టక ముందే ఇటువంటి వాడుకలు ప్రాఁత తెలుగులో కానవచ్చుచున్నవి. ఉదా: గమకము → గమకి.

౪. బహువ్రీహుల సంఖ్యను పెంచుట.

౫. సమాసములలో [వు] వర్ణకాంతముల [వు] వర్ణకమును తొలగించుట. ఉదా: కాంచువు + వరవ = కాంచువరవ.

౬. షష్ఠీ తత్పురుషములలో [వు] వర్ణకాంత పదము పూర్వావయవమైనప్పుడు వువర్ణకమును [వ] వర్ణకముగా మార్చుట. ఉదా: కాంచువు + జాలి = కాంచువ జాలి.

౭ ఉమ్మడి (common) తీయుట. అనఁగా ఒకే అచ్చు గానీ ఒకే హల్లు గానీ అవ్యవహితముగా రెండుసార్లు ప్రక్కప్రక్కనే వచ్చినప్పుడు వాటిలో ఒకదాని అచ్చును తొలఁగించ అంతస్సంధిచేయుట. ఉదా: ఱెప్ప + పాటు = ఱెప్పాటు ; ఎకిమిత → ఎక్మిత.

౮ . మాట నడిమి ఉకారమును కొన్నిసారులు తొలఁగించి అంతస్సంధిచేయుట. ఇది ఇంతకు ముందే ఉన్నది. ఉదా: చిలుక → చిల్క.

౯. భావపు బరువును సూచించుటకు గానీ, మాట హుందాతనమునకై గానీ మాటలో ఒక అక్షరమును మహాప్రాణముగా మార్చుట. ఈ వాడుక తెలుఁగులో ఇంతకు ముందే ఉన్నది. నేను కూడ వాడుకొన్నానంతయే. ఉదా: ఎచ్చు → హెచ్చు ; ఎత్తరము → హెత్తరము.

౧౦. ఒక మంచి అర్థము కలిగి [డు] వర్ణకముతో ముగియు పుల్లింగ శబ్దములన్నింటిలోను ఆ [డు] వర్ణకమును తొలఁగించుట. ఇట్లు చేసినప్పుడు అరసున్న మిగులును. దానిని నేను నకారప్పొల్లుగాను, [ను] వర్ణకముగాను నిలిపినాను. ఉదా: ఎకిమీఁడు → ఎకిమీఁ → ఎకిమీన్/ ఎకిమీను.

౧౧. అర్థమునకు బాధ లేనియెడల, ద్విత్వములను స్వైకములుగా మార్చుట. మాటకు వినసొంపు, హుందాతనము తగ్గి-నట్లు అనిపించినప్పుడే ఇట్లు చేయడమైనది. కాని ఈ సంప్రదాయము ఇదివఱకే ఉన్నది. ఉదా: నల్ల (రక్తము) → నల.

౧౨. కొన్ని యెడల ద్విత్వములను స్వైకములుగా మార్చినప్పుడు వాటి ముందటి అచ్చును దీర్ఘము చేయుట. ఈ సంప్ర-దాయము కూడ ఇంతకు ముందే ఉండినది. ఉదా: దమ్మ → దామ.

౧౩. హలంతములను కూడ ప్రాథమిక శబ్దరూపములుగా ఒప్పుకొనుట.

తెలుఁగు మాటలను బారుబారుగా కాక టూకీగా చేయుట కొఱకు కూడ ఈ మార్పులను చొఱఁబెట్టక తప్పదయ్యె.

క్రొత్త మాటల కనుగోలరులకు సూచనలు

మన దురదృష్టము ఏమనఁగా - అచ్చతెలుఁగాదటులు చాలమందికి ఊరక ఉత్సాహమే తప్ప అచ్చతెలుఁగు అంత బాగుగా రాదు. ఎంతయో కొంత వచ్చినవారికి కూడ ఈ నుడిలో క్రొత్త మాటలను కనుగొనుట ఎట్లనో తెలియదు. అందువలన వాడుకలోనో పాఠ్యపుస్తకములలోనో పరిచయమైన కొన్ని మాటలను ఎడాపెడా కలిపి విడఁదీసి చేర్చి మార్చి వాడుచున్నారు. ఈ క్రింది నిక్కమును నిక్కచ్చిగా చెప్పుచున్నందుకు నన్ను మీరందఱు దయచేసి మన్నింపవలె. **వాటిలో కొన్ని బాగులేవు. వికారముగా నున్నవి.**

"మఱి క్రొత్త తెలుఁగు మాటలను అందముగా సైపఱచుట ఎట్లు?" అని అడిగినచో – ఇక్కడ ఇంతకు ముందు విడఁబఱచిన అన్ని సూత్రములను మెలకువగా చదివి ఆకళించుకొని ఆచరణలో పెట్టవలసినది. అంత కంటె ముందు చిన్నయసూరి గారి బాల వ్యాకరణమును అట్లే ప్రౌఢ వ్యాకరణమును మొదటి నుండి చివరి దాఁక మూణ్ణాలుఁగుసారులు చదివి నెమరు వేసికొనవలసినది ప్రోటో-తెలుఁగు రూపములను శ్రద్ధగా అధ్యయనము చేయవలసినది. ప్రోటో-తెలుఁగు ఒక మఱుగునఁ బడిన నిధి. మొత్తము మీఁద - వ్యాకరణము లేకుండ భాష లేదు. ఉండదు. క్రొత్త మాటలకు ముందటి మచ్చుతునుకలే మేలుబారు. గాలిలో నుండి ఏదియు పుట్టదు.

కనుక నిఘంటువులను తఱచుగా చదువుచుండవలె. మొదలు అక్కడ ఏమున్నదో తెలిసికొనకుండ క్రొత్తదానిని కనిపట్టఁజాలము. అయితే ప్రాఁత తెలుఁగు నిఘంటువులను కూడ గ్రుడ్డిగా యథాతథముగా నమ్ముట పనికిరాదు. ప్రాఁత తెలుఁగు నిఘంటుకర్తలు సంస్కృతములో ఉద్దండ పిండములే గాని తెలుఁగులో అంతగా కాదు. వారు స్వయముగా తెలుఁగువారైనను వారికి తెలుఁగు అభిమాన భాష కూడ కాదు. కాఁబట్టి వారు అచ్చతెలుఁగుమాటలను

సంస్కృతమనియో వైకృతమనియో భ్రమపడి మనను కూడ భ్రమపెట్టుట కద్దు. కనుక ఆ గుంటలు, గోతులు మెల-కువతో చూచికొనుచు ముందుకు సాఁగవలె.

నిఘంటువులలో ఒకటి-రెండక్షరముల మాటలు మనకు మిక్కిలి పనికివచ్చును. అవి అన్నియు వ్రాసికొని ఒకటికి పది-సారులు చదివి ఎదనాటుకొనవలె.

అచ్చతెలుఁగువాదమునకు "పోఁగొట్టుకొన్న తెలుఁగును పునరుద్ధరింపవలె" నన్న ప్రేరణయే తప్ప వాడుకభాషావాదపు పట్టింపులు లేవని గుర్తెఱుఁగునది. ఆ 20 వ శతాబ్దపు చాదస్తములు గానీ మీకున్నచో వాటిని శాశ్వతముగా గంగలో కలిపి అప్పుడు అచ్చతెలుఁగుతల్లి దగ్గరకు రావలె. వాడుకభాషావాదమునకు అచ్చతెలుఁగువాదమునకు సరిపడదు. మనము వాడుకభాషను అచ్చతెలుఁగులో వ్రాయవచ్చును. అంతమాత్రము చేత ఈ రెండింటికిని సిద్ధాంతపరమైన నేస్తము లేదు.

వ్యావహారిక వాదము, అచ్చతెలుఁగువాదము ఒకదానికొకటి ఉత్తర దక్షిణ ధ్రువములు. అవి ఒకే ఒరలో ఇమడలేని కత్తులు. రాజీపడుట ఎంతమాత్రము వీలుపడని ప్రత్యర్థులు. ఎందుకనఁగా అచ్చతెలుఁగు వాడుకలో లేదు. వాడుకలో లేని దానిని వ్యావహారిక వాదము ఒప్పుకొనదు. అచ్చతెలుఁగునకు పరాయి మాటలు సరిపడవు. వ్యావహారిక వాదమునకా అభిమానములు లేవు. సంస్కృత శబ్దములకు మారుగా అచ్చ తెలుఁగునకు క్రొత్త తెలుఁగు మాటలు కావలె. కాని మన వాడుకభాష అసలు తెలుఁగే కాదు గనుక అటువంటివి ఇందులో దొరుకవు. ఇంతటి అగాధమున్నది.

ఏది అచ్చతెలుఁగు ? ఏది కాదు ?

అచ్చతెలుఁగునకు నిఱువల్కు (Definition) : తొలి నీరునాటి (Proto-Dravidian) భాషామూలాలు గానీ, తొల్తటి తెలుఁగు (Proto-Telugu) మూలాలు గానీ కలిగి ఉండి, తెలుఁగులో మొదటి నుండి ఉనికిలో ఉన్న స్వతంత్ర దేశి మాటలన్నియు అచ్చతెలుఁగే. తోఁడి నీరునాటి భాషల (fellow-Dravidian languages) నుండి తెలుఁగులోనికి వచ్చిన దేశి మాటలు మఱియు వాటికేర్పడిన రూపాంతరములన్నియు అచ్చతెలుఁగే. తెలుఁగువారు తమ స్వంత సృజన తో, ఊహతో కల్పించిన దేశిమాటలు మఱియు వాటి సమస్త రూపములు అచ్చతెలుఁగే. తెలుఁగు వ్యాకరణముల ననుస రించి ఏర్పఱచిన మాటలన్నియు అచ్చతెలుఁగే. తెలుఁగేతరములు మఱియు అచ్చతెలుఁగు మాటల కలివిడితో ఏర్పడిన రెండుమూఁడు అవయవముల సంధి-సమాసములన్నియు అచ్చతెలుఁగే. తెలుఁగేతరములను కలిగి ఉన్నప్పటికి తెలుఁగు సామెతలు, నానుళ్ళు, జానపద పాటలు - అన్నియు అచ్చతెలుఁగే.

ఏది అచ్చతెలుఁగు కాదు? మందివాడుకలో విఱివిగా ఉన్నప్పటికిని - సంస్కృత ప్రాకృతాల నుండి పెద్దగా మార్పేమియు లేకుండ నేరుగా దింపుదల అయిన/ చేసిన తత్సమాలు అచ్చతెలుఁగు కాదు. అట్లే మందివాడుకలో విఱివిగా ఉన్నప్ప టికిని - ఇంగ్లీషు, పోర్చుగీసు, ఫార్సీ అరబ్బీ తుర్కి, హిందీ, హిందీస్తానీ, ఉరుదూ, మరాఠీ, ఒడియా, బెంగాలీ భాషల నుండి నేరుగానో కొలఁది మార్పులతోనో దింపుదల అయిన/ చేసిన మాటలు కూడ అచ్చతెలుఁగు కాదు. మంది వాడుకలో లేకుండ కవి-పండిత-రచయితలు వడారము తమ వెసులుబాటు కోసమై తెలుఁగువ్రాతలలోనికి చొప్పించిన (ఈ పైన పేర్కొన్న భాషల) పరాయి మాటలేవియు అచ్చతెలుఁగు కాదు.

మన మౌలిక ప్రేరణములను అప్పసము గుఱుతు పెట్టుకొనవలె :

౧. తెలుఁగులో ఎక్కువగా తెలుఁగే ఉండవలె. ఎక్కువ తెలుఁగనఁగా 70 శాతము మఱియు అంతకు మించి. అంతకు తగ్గినదంతయు తక్కువ తెలుఁగు క్రిందనే లెక్క.

౨. తెలుఁగేతరము కూడ ఉండవచ్చును గాని తక్కువగా ఉండవలె.

౩. తెలుఁగు మాటలున్నప్పుడు వేఱే భాషల నుండి అరువు తేఁగూడదు.

౪. తెలుఁగు మాటలతో క్రొత్త మాటలను కల్పించను వీలున్నప్పుడు వేఱే భాషల నుండి మాటలను అరువు తేఁగూడదు.

౫. తెలుఁగు మాటలను పనిఁగట్టుకొని మఱుఁగున పడవేయఁగూడదు.

౬. తెలుఁగువారి సాహిత్యమంతటిని- అది వ్రాత కావచ్చు, నోటిది కావచ్చు- కాఁపాడుకొనవలె. అచ్చతెలుఁగైనను, కలివిడి తెలుఁగైనను, మాండలికమైనను, గ్రాంథికమైనను, వ్యావహారికమైనను- అదంతయు మనదే. ఒక్క ప్రాఁత పుస్తెకమ్మ అయినను పోవుటకు వీలులేదు.

౭. వారసత్వముగా అందివచ్చిన అన్ని వ్యాకరణాది సంప్రదాయాలను కాఁపాడుకొని అనుసరింపవలె. సంస్కృత పరిభాష-లో ఉన్నంత మాత్రాన ప్రాఁత తెలుఁగు వ్యాకరణములను, వాటి కర్తలను ద్వేషింపరాదు. అట్లే ఏఁబది తెలుఁగు అక్షర-ములను, వాటి ప్రయోగమును కూడ.

౮. సామాజికముగా ప్రస్తుతము తక్కువ హోదాతో నెట్టుకొని వచ్చుచున్న తెలుఁగును అన్ని రంగములలోను హెత్తరమైన హోదాకు ఎగఁబ్రాకింపవలె.

౮. తెలుఁగునకు తెలుఁగే (Proto-Telugu) తల్లి. మఱింక ఏ భాషతోను తెలుఁగునకు నేరుగా సంబంధము లేదు. ఏ భాషయు తెలుఁగునకు తల్లి గానీ, పినతల్లి గానీ పెంపుడుతల్లి గానీ కాదు. తెలుఁగు ఎవఱికిని, దేనికి ఋణపడి లేదు. తెలుఁగునకు ఏదియు లేదు, ఎవఱును లేదు. తెలుఁగునకు తెలుఁగే ఉన్నది.

౯. తెలుఁగునకు తక్కిన నీరునాటి భాషల (Dravidian languages) తో తప్ప ఇంక ఏ భాషతోను ఇచ్చిపుచ్చుకోలులు, చుట్ట ఱికములు, నేయములు లేవు. ఎప్పటికిని వలదు కూడ.

౧౦. ఈ ప్రేరణములకు లోఁబడి ఏమైన చేయవచ్చును. అట్లే ఈ పై ప్రస్తావనలతో నేరుగా లంకె లేని కడు దూరాన్వయ విషయములను తీసికొని వచ్చి అసందర్భముగా మన తెలుఁగు సబ్జెక్టులో చొఱఁబెట్టరాదు.

కలఁగూరగంప

సంస్కృత, ఉరుదూ మాటలకు మారుదీటులను (alternatives) **వాడవలెనని మనము నిర్ణయించుకొన్నామన్నచో దాని అర్థము- "మనము ఆయా భాషలకు ఎదురేఁక" అని కాదు.** మొదలు, మనము ఏ భాషకున్ను ఎదురేఁక కాదు. ఎవఱికి ఇంపైన భాషను వారిని నేర్చుకొననివ్వవలె, ఎవఱికి ఇంపైన రేవ (style) లో వారిని మాటలాడనివ్వవలె. వ్రాయనివ్వవలె. అదియే మానవతావాదము. ఈ విషయములో ఎవఱును వేఱేవారికి శాసకులు కారు. కారాదు. ఎవఱిని గానీ ఏ విషయ ములోనను వారి శక్తికి మించి నిర్బంధించుట మానవతావాదము కాదు. కాని తెలుగుగడ్డ మీఁద నివసించు ఆరోగ్యవం

తులైన బాల-యువతరమంతయు వారును తెలుఁగు నేర్చుకొనవలె. లేనిచో వారు మన పట్లను, మన వారసత్వము పట్ల ను గౌరవముగా, మానవీయముగా మెలఁగుచున్నట్లు కాదు. మిగితా భాషలకు ఎన్నియో భూములుండవచ్చును. కాని తెలుఁగునకున్నది ఇది ఒక్కటియే కదా!

మఱుఁగున పడిన తెలుగు మాటలను, తెలుఁగు వ్యాకరణాంశాలను, తెలుఁగు యొక్క వెలిబుచ్చుడు త్రాణ (express-ive-ness) ను మఱల వెలికిఁ దీయుట మఱియు దాని గుండా తెలుఁగుభాషను బ్రదికించుట - ఇవియే మన తుది లెప్పములు. ఏ భాషను గానీ తెగటార్చుటకో లేక వెడలఁగొట్టుటకో మనమీ పూనిక పూనలేదు. ఈ పూనికకు పురికొల్పు – తల్లినుడి పట్ల కూఱిమియే తప్ప వేఱే నుడుల పట్ల కంటగింపు కాదని గమనింప వేఁడికోలు. ఇది కట్టుబడి కార్య క్రమమే తప్ప వాడుక భాషావాదము వలె కూలఁద్రోపుడు కార్యక్రమము కాదు. మనకెన్నియో స్వంత మాటలుండి కూడ పరాయి మాటలను వాడవలసి వచ్చుచున్నదను దిగులే అచ్చతెలుఁగు పూనికకు మూలము.

అట్లు ఎడా పెడా అరువు దెచ్చుకొనుట, ఆ తరువాత "మా భాషలో సంస్కృతమే ఎక్కువ. ఇంగ్లీషే ఎక్కువ" అని వేఱే వారితో పొంగిపోవుచు చెప్పుకొనుట, పంచకూళ్ళ కషాయమైన ఇంగ్లీషువంటి ప్రపంచాధిపత్య భాషతో పోల్చుకొనుట, అది విన్నవారేమో "అరే ! మీ జాతికసలు స్వంతదనము (originality) ఏమియు లేదే" అని లోలోపల తలఁచుచు పైకి మటుకు నగుట - ఇదంతయు తల కొట్టివేసినట్లు ఉండియే మనమీ పూనికకు దిగినాము. ఏ మాటకామాట - మన మాటలను గుఱించియు, సాహిత్యమును గుఱించియు మనలో భాగమైన పండితులు మనకు చేసిన తలవంపులతో పోల్చినప్పుడు బయటివారి నుండి మనకెదురైన చిన్నబుచ్చులు తద్దయు అరుదు.

మనము అచ్చతెలుఁగువాదులమైనప్పటికిని అదే సమయమున సమగ్ర తెలుఁగువాదులము కూడ. మనకు వారసత్వముగా వచ్చిన సాహిత్యమున 99 శాతము ఉన్నది కలివిడి తెలుఁగే. దానికి వేయేండ్లకు పైఁబడిన చరిత్ర ఉన్నది. మనకు వ్యక్తి గతముగా అభిమాన పాత్రమైన అచ్చతెలుఁగు చూడఁగా, ఎక్కడనో అరుదుగా ఉన్నది. అయినను మనకు మనసులో కుందు లేదు. ఉండరాదు. కలివిడి తెలుఁగు పట్ల బొమముడి (నిరసన) పనికిరాదు. దానిని తొలఁగించినచో మన జాతికి చరిత్రయే లేకుండ పోవును. కలివిడి తెలుఁగు సాహిత్యమును తెలుఁగువారందఱు చదువవలె. కాఁపాడుకొనవలె. అది సంస్కృత మయము కనుక దానిని ఆకళించుకొనుటకై కొద్దో గొప్పో సంస్కృతమును కూడా తెలిసికొనవలె.

మన తెలుఁగుజాతి పూర్వికులు మనకు అన్నివేళలా పూజనీయులే. వారు తమ సంస్కృతాభిమానముతో తెలుఁగును నిర్ల క్ష్యము చేసినప్పటికిని, తెలుఁగును సంస్కృతముతో ముంచి యెత్తినప్పటికిని, అదే సమయములో తెలుఁగునకు కూడ సేవ చేయక పోలేదు. ముఖ్యముగా ఈనాడు మనము అచ్చతెలుఁగు గుఱించి ఆలోచింపఁగలుగుచున్నామన్నచో దానికి కారణము వారు తమ కాలమునాటి తెలుఁగు మాటలను తమ పుస్తకాలలో ప్రయోగించుటయే కదా! వారా పని చేయని పక్షములో మనకు నీరునాటి భాషాశాస్త్రము (Dravidian Linguistics) ఉండెడిది కాదు. .తొల్తటి తెలుగు (Proto-Telugu) ను గుఱించిన ఆలోచనయు ఉండెడిది కాదు. మనము మన కాలపు విలువల వ్యవస్థకు ఏ విధముగా బద్ధు లమో, వారును తమ కాలపు విలువలకు బద్ధులై కొన్ని పొఱఁబాటులు చేసిన మాట నిక్కమే. అవి పొఱఁబాటులని మనమీ నాడు గుఱుతించితిమి కాని ఆ కాలములో వారట్లు తలఁపరైరి. తాము మంచి పనియే చేయుచున్నామని వారు అను

కొనిరి. ఏనాటి తెలుఁగుల విషయమో ఏల? మన వంశాలలోననే ఇటీవలి తరాల పూర్వీకులు పెక్కండ్రు పెక్కు అంశాలలో పొఱఁబాటులు చేసి ఉండరా? ఐనను మనమది మనసులో పెట్టుకొనక వారిని గౌరవించుచునే ఉన్నాము కదా!

మనము భాషా పరిరక్షణ వాదులము (Conservationists) **మటుకే**. ఎవఱు ఏ భాష నేర్చుకొనుచున్నారో, తమ వ్యక్తిగత జీవితాలలో ఏ భాష వాడుచున్నారో మనకక్కఱలేదు. తెలుఁగైన చెరిది మన కనురోకలో పూజనీయము. అది ఏ తెలుఁగైన కానిండు. "అది గ్రాంథికమా? వ్యావహారికమా? పద్యమా? గద్యమా? అచ్చ తెలుఁగా ? కలివిడి తెలుఁగా ? తెలంగాణ తెలుఁగా? రాయలసీమ తెలుఁగా?" మనము సరకు సేయము. ఏది ఎటువంటి తెలుఁగైనను కానిండు. తెలుఁగుతల్లి భక్తులుగా– అన్ని తెఱఁగుల తెలుగులను మఱియు వాటి ప్రాచీన, వర్తమాన సాహిత్యములను మొత్తముగా కాఁపాడవలెననియు, వాటిని రానున్న తరములకు పైలముగా అందింపవలెననియు, వాటికి విద్యావ్యవస్థలో గౌరవప్రదమైన స్థానమివ్వవలె ననియు మనము కోరెదము. ఆ వైపుగా దొరతనమువారు శాసనిక చర్యలు (legislative action) తీసికొనవలె నని కూడ మనము నిలఁదీత (demand) చేసెదము.

వాడుక తెలుఁగు మఱియు దాని మాధ్యమాల (మీడియా) జోలికి పోవఁదగదు. వాటి నిప్పటిలో మనము మార్వఁజాలము. అవి ఎట్లైన ఉండనిండు, పట్టించుకొనఁదగదు. అచ్చతెలుఁగువాదులు తమ పూర్తి ప్రయత్నాలను వ్రాత తెలుఁగు మీఁదనే పెట్టఁగోరెదను. ఎందుకనఁగా వాడుక తాత్కాలికముగానే వ్రాతను శాసింపఁగలదు. కాని వాడుకను సుదీర్ఘ భవిష్యములో శాసించునది మటుకు వ్రాతయే. కలివిడి తెలుఁగు సమాజము వలెనె, మన అచ్చతెలుఁగు వాదులది కూడ ఒక సమాజమే. మన సమాజము వఱకు మన అభిమాన భాష అయిన అచ్చతెలుఁగే మన శాస్త్రభాష, సాహిత్యభాష, సాంకేతిక భాష కూడ ! అయితే ప్రస్తుతమునకు - జనసామాన్యము (అచ్చతెలుఁగువాదులు కానివారి) కోసము ఏదియు అచ్చతెలుఁగులో వ్రాయఁదగదు. ఆ సమయమింకను రాలేదని తలఁచెదను. అప్పటివఱకు మన స్వంత మాధ్యమాల మఱియు వెబ్సైట్లగుండా మనలో మనము మాటలాడుకొనుట మఱియు వెలువఱించుట (publishing) చేయఁదగును.

అచ్చ (మేలిమి) తెలుఁగు కూడ ఒక తెలుఁగు మాండలికము. ఇది మిగితా శైలుల ప్రక్కన మఱియు మిగత మాండలికాల ప్రక్కన, మఱియొక ప్రముఖ శైలిగా, విశిష్ట మాండలికముగా, సాహితీశాఖగా మనుగడ సాఁగించవలె. అది అట్లు కనీసపు మనుగడనైన సాఁగింపవలెనన్న అచ్చతెలుఁగువాదులు బ్రదికినంత కాలము తమ కలసికట్టు మఱియు అగ్గలిక నీరుగారకుండ చూచుకొనవలె. తఱచుగా సమావేశమగుచు ఉండవలె. తఱచుగా విలువైన స్వతంత్ర రచనలు (**గుఱుతు పెట్టుకొనుఁడు - స్వతంత్ర రచనలు**) అచ్చతెలుఁగులో సాఁగించుచుండవలె. వారిలో 35 - 40 ఏండ్లకు పైఁబడ్డవారు తమ కన్న 10 – 15 లేదా 20 ఏండ్లు చిన్నవారైన కోఁడెకాఱు నుండి తరువాతి తరము అచ్చతెలుఁగు అభిమానులను ఆయితము చేసి, వారికి దారిసూపి ఈ దీపము మనతోనే కొడిగట్టకుండ చూడవలె. నిఘంటువులు మఱియు వ్యాకరణములు భాషను, మంది యొక్క మాటతీరును మార్వఁజాలవు. సంతరములు (రచనలు) చేయువారే మార్వఁగలరు.

సంస్కృతమునకు ఆశ ఉన్నప్పుడు అచ్చతెలుఁగునకెందుకు ఉండఁగూడదు? మంది మాటలాడుట లేదని విశ్వవిద్యాలయాలలో సంస్కృతశాఖలు నెలకొల్పకుండ మానలేదే ! ఆ భాషాభిమానులు కూటములు పెట్టుకొని దానిని ప్రచారము చేయుట

ఆఁపలేదే! మఱి అటువంటప్పుడు మనమేల మన కొట్టు మూయవలె? ఏదియో ఒకనాఁడు ప్రత్యేకముగా అచ్చతెలుఁగు లో బి.ఏ., ఎమ్.ఏ. కోర్సులు మొదలుపెట్టు మట్టమునకు మనము దీనిని పెంపుదల చేయఁదగును.

ఇఁకముందు అచ్చతెలుఁగు కాదు, మేలిమి తెలుఁగు : మందికి ఆకళింపగుట కోసమే నేనీ మున్నుడిలో **అచ్చతెలుఁగు** అన్న మాటను విఱివిగా ఎసవాడుచున్నాను. కానీ నాకీ మాట నెసవాడుట బొత్తుగా ఇంపు కాదు. ఎందుకనఁగా 'అచ్చతెలుఁగు' పేరిట ఇదివఱకు వచ్చిన సాహిత్యమునందొక గణనీయ భాగము, తెలుఁగును సంస్కృత ప్రాకృతముల వికృతి (అప భ్రంశము) గా భావించి వ్రాసినది. పైకి "అచ్చ" అని వర్ణించినను వారి చేతుల మీఁదుగా 'అచ్చతెలుఁగు సాహిత్యము' పేరుతో జాలువాఱినదంతయు ఎప్పటి వలెనే కలివిడి భాషనే వాడినది. వడారము సార్థకత కోసమై సంస్కృత తత్సమ ములను కడగా పెట్టినారన్న మాటయే గాని, మఱియొక ప్రక్క అన్ని తెఱఁగుల తద్భవములకును తలుపులు బారలా తెఱిచినారు. ఆ తద్భవములలో ఉర్దూ, ఫార్సీ అరబ్బీ మాటలును దండిగా ఉన్నవి. వాటికిని 'డు, ము, వు, లు' చేర్చి అవి కూడ తెలుఁగే అనిపించినారు. ఈనాటి మేలిమి తెలుఁగు కొలమానములను బట్టి అది ఆమోదనీయ ప్రక్రియ కాదు,

అదియును గాక ఈ **అచ్చ** అన్న మాటయే తెలుఁగు కాదు. ఇది ప్రాకృతమునకు వికృతి. అనఁగా రెండవ కార్బన్ కాపీ వంటిది. దానిని అప్పు దెచ్చుకొని మన భాషకు పేరుపెట్టుకొనుట ఎంత వఱకు పొసఁగును? కీ.శే. ఆదిభట్ల నారాయణ దాసుగారికి కూడ 'అచ్చతెలుఁగు' అన్న మాట నచ్చకయే **'నాటు తెలుఁగు'** అని ఎసవాడినారు. నాకా మాట కొంతవఱకు ఒప్పుదలయే అయినను, దురదృష్ట వశమున '**నాటు**' శబ్దమునకు మన జన సామాన్యములో మంచి అర్థము లేదు. మీఁదు మిక్కిలి పెడర్థములకు సైతము దారిసూపునన్న వెఱపుతో దానిని ఎసవాడ లేకపోవుచున్నాను.

కనుక మన తెలుఁగునకు నేను **మేలిమి తెలుఁగు** అని వేఱే పేరు పెట్టినాను. మేలిమి అనఁగా మెఱుఁగైనది, శ్రేష్ఠమైనది (better & best) అని అర్థము. అయితే ఇది మునుపటి అచ్చతెలుఁగు మీఁద ఏ విధముగా మెఱుఁగైనది?

1. ఇదివఱకు అచ్చతెలుఁగు పేరిట చెల్లఁబాఱిన భాష పూర్తిగా అచ్చతెలుఁగు కాదని ఇందాఁకనే చెప్పడమైనది. అందులో రమారమి 40% నుండి సాఁబాలు వఱకు నానావిధముల తెలుఁగేతరమే ఉన్నది. కాని మేలిమి తెలుఁగులో తెలుఁగు పాలు 75% కన్న ఎక్కువ.
2. అచ్చతెలుఁగులో క్రొత్త మాటల కల్పనకు ఆస్కారము చాల తక్కువ. నిజమునకు - ఇదివఱకటి అచ్చతెలుఁగు వ్రాతరులు దొరకినవి ఎసవాడుటయే తప్ప ఏ విధమైన క్రొత్త మాటలను గానీ అసలు కనుఁగొనలేదనియే చెప్ప వచ్చును. కాని మేలిమి తెలుఁగులో క్రొత్తమాటల కనుగోలు కోసము క్రొత్తవ్యాకరణ సూత్రాలు ఆయితము చేయఁబడినవి. వేటినైతే అచ్చతెలుఁగు హేరాళముగా ఎసవాడినదో ఆ తద్భవములను కూడ కొంతవఱకు వది లించుకొని దేశి పదజాలముతో భాషను నింపడమైనది.
3. అచ్చతెలుఁగు- అది ఉన్న స్థితిలో- ఆధునిక అవసరములకు పనికిరాదు. అది కవితాభాషయే గాని పూర్తిగా ప్రామాణికీకృతమైన భాష (standardized language) కాదు. కలివిడి భాషలో వ్రాసిన పూర్వకవులు ఛందస్సు ను తృప్తిపఱచుటకై అచ్చతెలుఁగు మాటలను ఒక నిర్దిష్ట అర్థములో కాక ఎడాపెడా అసందర్భముగా ఎసవాడి వాటి మూలార్థములను, వాడుకను జీరుకు పట్టించినారు. అది భక్తి-శృంగార కావ్యములను వ్రాయుటకే తప్ప

ఏల్బడికి, పిల్లలకు చదువు చెప్పుటకు, పండితులు శాస్త్రచర్చ చేయుటకు, వ్యాసములు వ్రాయుటకు, వార్తలు చేర వేయుటకు పనికిరాదు. కాని మేలిమి తెలుఁగును మటుకు ఆధునిక అవసరములను దృష్టిలో పెట్టుకొని రూపొం దించడమైనది. ఇందులో మాటల స్వరూపములను, వాటి అర్థములను గందరగోళములకు చోటులేని విధముగా వీలైనంత మేరకు ప్రామాణికీకరించడమైనది.

4. ప్రాఁత అచ్చతెలుఁగు సంస్కృతమునకు మారుదీటు (alternative) గా నిలువఁజాలదు. దానినట్లు తీర్చిదిద్దుట మునుపటి వ్రాతరుల లక్ష్యము కాదు. ప్రాచీనులకు సంస్కృతమే ముఖ్యభాష. తెలుఁగు అముఖ్యభాష. కాని ఆధునిక మేలిమి తెలుఁగు మటుకు ఒక గంభీర వైఖరితోను, దూరదృష్టితోను, సుదూర లక్ష్యములతోను రూపొందించఁబడినది. కనుక మేలిమి తెలుఁగు సంస్కృతమునకు అన్నివిధాలా దీటుగా, పోటీగా నిలఁబడఁ-గలదు. భవిష్యత్తులో దానిని మించిపోఁగలదు కూడ. ఇది ఇట్లుండునట్లుగా దీనికి కాళ్ళు, చేతులు, ఱెక్కలు సమకూర్చి, అన్ని కోణముల నుండి సుసంపన్నముగా చేసి తీర్చి దిద్దడమైనది.
5. ప్రాఁత అచ్చతెలుఁగులో కొన్ని మాటలు వినసొంపుగా లేవు. నాటుగాను, మోటుగాను ఉన్నవి. అందుచేత వాటిని మేలిమి తెలుఁగులో వినసొంపగునట్లుగా ఐరకొల్పడమైనది.

తెలుఁగు పూర్తిగా అజంత భాష కాదు, కానక్కఱలేదు

అచ్చతెలుఁగును గూర్చి మిక్కిలి ప్రచారములో ఉన్న అభిప్రాయములలో ముఖ్యమైనది "అది పూర్తిగా అజంతభాష" అని ! ఒకప్పుడు నేనును ఈ ఎంచికతోనే ఉండెడివాఁడను. కాని ఇది ఎంత పొఱఁబాటు ఎంచిక అనఁగా- దీనికి గతములో గానీ, వర్తమానములో గానీ ఎటువంటి ఆధారమును లేదు. ప్రాఁత తెలుఁగు కావ్యప్రబంధములలో రేఫ, లకార, నకార, మకార పొల్లులు విఱివిగా వాడఁబడినవి. కొన్నివేలసారులు వాడఁబడినవి. మఱి అవి హలంత ప్రయోగములు కావా? ఒక ప్రక్క ఇన్ని హలంతములను ముందుంచుకొని మఱియొక ప్రక్క "తెలుఁగు అజంతభాష" అనుట, "తెలుఁగు మాటలన్నియు అజంతములే అయి ఉండవలె" నని శాసించుట సమంజసమేనా? నిక్కమునకు ఏ తెలుఁగు వ్యాకరణములోను "తెలుఁగు అజంతభాష" అని చెప్పఁబడలేదు. అట్లు చెప్పియున్నచో "ప్రయోగ శరణమ్ వ్యాకరణమ్" అన్న మేల్పలుకును జవదాఁటి ఆ వాగనుశాసనములన్నియు పొల్లులైపోయెడివి. మహాకవుల కావ్యప్రయోగములన్నియు తప్పుల తడకలైపోయెడివి.

ప్రస్తుతము మన నిఘంటువులలో ఎక్కువపాలు తెలుఁగు మాటలు అజంత రూపములోనే ఉన్న మాట నిక్కమే కాని వా టన్నింటిని మనమన్నివేళలా అజంతముగానే పలుకుట లేదు. కొన్నిటిని కొన్ని సందర్భములలో హలంతముగానే పలుకు చున్నాము. ఉదాహరణకు

నువ్వు = నువ్
వాడు నాతో = వాణ్ ణాతో
చూడలేదు = చూళ్ ళేదు
ఏర్పాటు లేక = ఏర్పాట్ లేక

అది అక్కడ = అద్ అక్కడ = అదక్కడ
దానము ఆచరింపుము = దానమ్ ఆచరింపుము = దానమాచరింపుము

ఈ ఉచ్చారణలను ఎవఱికర్థమైనట్లుగా వారు హేతుబద్ధము చేయవచ్చును. పూర్వులు చివరి రెండింటిని ఇకార ఉకార సంధులుగా పరిగణించిరి. కాని నా కనురోకలో - తెలుఁగు మాటలు తమ అంత్యాచ్చుల యొక్క మఱియు త్రివర్ణ శబ్దముల ఉపధాచ్చుల విషయములో గతిశీల స్వరూపములు (dynamic entities). అనఁగా చకచక మారిపోవు తత్త్వము గలవి. పరిసరాలను బట్టి అవి కొన్నిసారులు అజంతములు, కొన్నిసారులు హలంతములగును. కాఁబట్టి పైన చూపించిన ధ్వనిపరిణామ రూపములు సాంప్రదాయిక సంధుల కన్నను సంక్లిష్టతరమైన మార్పులని నా ఎంచిక. కనుక వాటిని వేఱే విధముగా విడఁబఱుప వలసి యుండును. అదంతయు చర్చించుటకిది తగు చోటు కాదాయె.

అందుచేత తెలుఁగులో ఉకారాంతమ్ములైన అన్ని మాటలను హలంతములుగా కూడ పలుకుటకు, అట్లు వ్రాయుటకు అభ్యంతరము లేదు. ముఖ్యముగా ణు, ను, ము, యి, రు, లు, వు, షు, సు, ఱు, ళు అను 11 వర్ణకములతో అంతమగు అన్ని మాటలను హలంతములుగా పలుకవచ్చును. వ్రాయవచ్చును. తప్పు లేదు. "వినసొంపుగానే ఉండు" ననిపించినచో మిగితా అంత్యహల్లుల ఉకారములను కూడ పొల్లులుగా మార్చవచ్చును. తప్పేమియు లేదు. అట్టి హలంతములతో యథేచ్ఛగా సంధి-సమాసములు కూడ చేయవచ్చును. తప్పు లేదు. అందుచేత ఈ తెల్లడిలో కొన్ని మాటలకు అజంత రూపములు హలంత రూపములు రెండును ఇవ్వఁబడినవి.

భాష అజంతమని మురిసిపోవుటకేమియు లేదు. అదొక పెద్ద గర్వకారణము గానీ కీర్తికిరీటము గానీ కాదు. ఒక వైయాకరణి యొక్క లేదా పదనిష్పాదకుని కనురోకలో నుండి చూచినప్పుడు - అజంత భాషలతో ఉన్నన్ని తిప్పలు, ఇఱకాటములు, యాతనలు హలంత భాషలతో ఉండవు. చివర అచ్చు ఉండుట వలన మాటలు అకక్కఱగా పొడిగింపఁబడును. వాటికి చేరు ఉపసర్గలు, ప్రత్యయములు కూడ అజంతములే ఐనచో మాటలు, సంధి-సమాసరూపములు ఇంకను బారు బారైపోవును. ఆ పొడవాటి నిర్మాణములు మిక్కిలి అసహజముగా ధ్వనించి నగుబాటుగా నుండును. తెలుఁగు వేఱే భాషలతో పోటీపడ లేకపోవుటకొక వంచ కారణము దీని బలవంతపు సర్వాంగీణ అజంతత్వము. కనుక భాష భావి-శ్రేయస్సు కాంక్షించు వారందఱును తెలుఁగులో హలంత రూపములను ఊరక నిరసింపక నిండుమనస్సుతో దీవించి ప్రోత్సహింప వలసినదిగా మనవి.

తెలుఁగు మొదటి నుండి అజంత భాష కాదు

అన్ని నీరునాటి భాషల (Dravidian languages) వలెనే ఇది కూడ ఒకప్పుడు హలంత భాషయే. కనుక ఇప్పుడు కూడ హలంతములను కలిగి యుండుటకు అభ్యంతరము లేదు. హలంత శబ్దములు, సంయుక్తాక్షరములు, పదమధ్య పదాంత దీర్ఘములు కూడ భాషలో ఉండవలె. అవి భాషకు అందమును, హుందాతనమును ఇచ్చును. అవి భాష కొక గాంభీర్యమును ప్రసాదించును. చెప్పఁదలచుకొన్న విషయమునకు ఊనికను, బరువును జతచేయును.

నేటి తెలుఁగునకు తల్లియైన ఒకనాటి Proto-Telugu ఆధునిక ఇంగ్లీషు వలెనే హలంతములు, సంయుక్తాక్షరములు విఱివిగా కలిగిన భాష. అది ఈ తెలుఁగు కన్న అన్నిందాలా వినసొంపైన భాష. వ్యాకరణ పరముగా ఇంకను శక్తిమంత-మైన భాష కూడ. తరువాతి కాలములో మన జాతి వందలాది ఏండ్లు (ఇటీవల 20 వ శతాబ్దము దాఁక కూడ) నిరక్షరా-స్యతలో గడుపుట వలన, మఱియు Proto-Telugu కాలములో సాహిత్యసృష్టి ఏదియు జరుగక పోవుట వలన మన ఉచ్చారణ మారిపోయినది.

మన భాషలో ప్రస్తుతము ద్విత్వముల వలె కన్పట్టుచున్న ప్రెక్కు మాటలు వాస్తవముగా ఒకప్పుడు సంయుక్తాక్షరములు. ఉదాహరణకు- చెట్టు కాదు, చెర్టు అనవలె. అట్లే తొక్క కాదు, తోల్క అనవలె. ఆ సంయుక్తములు చాలవఱకు పోయి-నవి. చివరకు అవి లేకుండ మాటలాడుటయు వ్రాయుటయే తెలుఁగుదనమన్న గొప్ప మనోభ్రాంతిలోనికి దించినారు మన వ్యావహారికవాదులు, ఇది సరికాదు. హలంతములు, సంయుక్తాక్షరాలే నిక్కమైన తెలుఁగుతనము. ఒకప్పటి పదాది వకారములను, హలంతాలను, సంయుక్తాక్షరాలను, దీర్ఘములను అన్నిటిని పోఁగొట్టుకొన్న (అన్నియు నఱికివేయఁబడ్డ) నేటి తెలుఁగు - కాల్సేతులు నఱికివేయఁబడ్డ సారంగధరుని వలె ఉన్నది. ఉదాహరణకు– "రాత" అన్నపుడు హుందాగా ఉన్నదా? "వ్రాత" అన్నప్పుడు హుందాగా ఉన్నదా? "ఏదర" అన్నప్పుడు బాగున్నదా? "వేదార" అన్నప్పుడు బాగున్నదా? నిక్కము చెప్పుఁడీ.

హలంతములు, సంయుక్తములు తెలుఁగుతనము కానిచో, అవి లేకపోవుటయే తెలుఁగుతనమైనచో మఱి తెలుఁగువారందఱు హలంతపు పేర్లు పెట్టుకొని ఎందుకు తిరుగుచున్నారు? ఆ పేర్లలో ఒక్క అచ్చతెలుఁగు అజంతపు పేరు కూడ లేకపోవుటకు కారణమేమి? అవి అన్నియు విధిగా సంస్కృత, హిందీ, ఇంగ్లీషు పేరులే అగుటకు కారణమేమి? హలంతములను, సంయుక్త-ములను పలుకుట తెలుఁగులకు చేతఁగాదన్న ముక్కయే నిక్కమైనచో అవి గల పరాయిభాషల వెంట వారెందుకు పడు-చున్నారు?

ఈ ప్రశ్నలకు ఖచ్చితమైన, సరియైన, సురసూటి సమాధానమేమనఁగా- ఈనాటి అచ్చతెలుఁగులో హలంతములు, సంయుక్తములు లేకపోవుటయే మంది దాని పట్ల పెడమోమై ఎడము జరుగుటకు నికాప కతము. అదియే తెలుఁగు మాటలు చౌకబారుగా మ్రోఁగుటకు అసలు కారణము. కనుక మన భాషాపదాలలో ఒకవేళ హలంతములు, సంయుక్త-ములు లేకపోయినచో వాటిని పనిగట్టుకొని కల్పించు అక్కఱ సైతమున్నది. అయితే తెలుఁగుతల్లి దయ వలన, అట్లు క్రొత్తగా కల్పించు అగత్యమేమియు మనకు పట్టలేదు. Proto-Telugu లో అవి ఇప్పటికే ఉన్నవి. అటువంటి వాటన్నిటిని ఈ తెల్లడిలో పునరుద్ధరించి తెలుఁగు మాటల సొబగులను, సోయగములను తిరిగి తెచ్చుట జరిగినది.

మేలిమి తెలుఁగు నచ్చనివారి వింత వాదనలు

మేలిమి తెలుఁగు నచ్చనివారు ఎప్పటికప్పుడు వింత వింత వావాటులతోను, నానాటికి కొంగ్రొత్త మోహరముల (strategies) **తోను దాని అభిమానుల దీమసమును దెబ్బఁదీయఁ జూచుచుందురు.** ఐనను డీలాపడరాదు. ఊఁపును, ఉఱకలను కోల్పడ రాదు. అట్టి వారు ముమ్మొదటగా మనమీఁద చల్లిచూచు మత్తుమందు– "ప్రస్తుతము తెలుఁగు విపత్కర పరిస్థితులలో

ఉన్నది. ఇటువంటప్పుడు ఆ తెలుఁగు, ఈ తెలుఁగు అనుచు భాషాభిమానులమైన మనము విడిపోవుట సరికాదు. అందఱము కలసి తెలుఁగు కోసము పాటుపడవలె".

పైకి ఈ వక్కణ (message) వినుటకు లెస్సగా ఉన్నది. కాని దీని లోపలి మతకమును గుర్తెఱుఁగవలె. మొదలు, తెలుఁగు ఈ పుట్టిమునకలో పడుటకు కతమెవఱు? ఏమిటి? అది అడుగవలసి ఉన్నది. శతాబ్దాల తరబడి పరాయి భాషల వాఁపిరి మనవారి బుఱ్ఱలను పాడు చేసినది. తెలుఁగును పరాయి భాషల మాటలతో నింపివేసి మన భాష యొక్క శక్తిసామర్థ్యముల మీఁద మనమే నమ్మకము కోల్పోవునట్లు చేసినారు. ఈనాడు "మనకు ఆ భాషలే చాలును, తెలుఁగు అక్కఱ లే" దన్న అయినిల్క (situation) తెచ్చినారు ఆ తొలి కతమును కుదుళ్ళతో పాటుగా పెకలించి వేయకుండ తెలుఁగును బయట వేయుట ఎట్లు వీలుపడును?

సరే, మీరేవియో అగచాట్లు పడి ఇప్పటికి బయట వేసినను, ఒకటి-రెండు తరాల తరువాత మరల ఇదియే ఇఱకాటపు అయినిల్క ఆయితమగును. ఇదివఱకు జరిగినది అదియే కదా ! 1947 లో భారత దేశమునకు విచ్చు కము వచ్చిన తరు వాత రమారమి ఒక 45 ఏండ్లపాటు తెలుఁగు రాజపోషణకు నోచుకొని బంగారు ఎడాయి (golden age) ని అనుభవిం చినది. మరల 1990 ల నుండి దానికి గ్రహణము పట్టినది. అది ఇప్పటికిని వీడినది కాదు. కాఁబట్టి తాత్కాలిక పరిష్కా రములు, రాజపోషణలు చాలవనియు, లాభము లేదనియు తేలిపోయినది. శాశ్వత పరిష్కారము కావలె. ఈ జాతిలో తన భాష పట్ల చెక్కుచెదరని నమ్మకమును, ప్రేమాదరములను పెంపొందించుటయే ఆ కలకారు పరిష్కారము. అది, ఈ భాష ఇప్పుడున్న అయినిల్కలో వీలుపడదు. ప్రస్తుతమీ భాష మఱియు జనసంస్కృతి, ఆలోచనా ధోరణి అంతర్జాతీయ గౌరవములను పొందఁగల రూపములో లేవు. కనుక కష్టమో నిష్ఠూరమో, వీటిని కుదుళ్ళ నుండి సరిదిద్దుకొనవలసిన అక్కఱ కలదు.

ప్రస్తుతమునకు మేలిమి తెలుఁగు ఒక రచనాశైలి, ఒక వ్రాత మాండలికము మట్టుకే. అట్లగుటఁ జేసి, తమ సిద్ధాంతము సంగతి ఎట్లున్నను, ఏ విధమైన తెలుఁగు యొక్క పెంపుదలకైనను మేలిమి తెలుఁగువాదులు అడ్డుపడరు. మీఁదుమిక్కిలి గొంతుకలు కలిపి వెన్నుదన్ను నిచ్చెదరు. అందువలన మేలిమి తెలుఁగువాదము వలన భాషాభిమానులలో చీలిక వచ్చు నన్న ఎంచిక అర్థము లేనిది.

ఇంకొందఱున్నారు. వారు మన దారిలోనే వచ్చి మన బుఱ్ఱలను గిఱ్ఱున త్రిప్పుటకు చూచెదరు. వారు ఏమందురనఁగా – "తెలుఁగును ఇప్పుడు కొందఱు తెలుఁగేతరులు కూడా నేర్చుకొనుచున్నారు. ఔత్తరాహులలో తమిళమున కన్న తెలుఁగే ఎక్కువ ప్రచురము. దీనికి కారణము తెలుఁగులో వారికి సుపరిచితమైన సంస్కృత, ఉరుదూ మాటలు ఉండుటయే. తమిళములో అవి మిక్కిలి తక్కువ గనుక మిగతవారికి అది నేర్చుకొనుటలో ఇక్కట్టు తోఁచును. అందుచేత మనము తెలుఁగును సంస్కృత, ఉర్దూ మాటలు లేకుండ వాడుట మొదలుపెట్టినచో తెలుఁగు కూడ తమిళము వలె కష్టమగును. అప్పుడు తెలుఁగునకు ప్రచారము తగ్గును." అని !

ఇది కూడ వినుటకు బాగుగనే ఉన్నది. కాని ఈ వాదన ఒక చిన్న నిక్కువమును మఱీ పెద్దది చేసి చూపుట మీఁద ఆనక పడి ఉన్నది. నాకు తెలిసి ఉత్తరాదిన తెలుఁగుతో పాటు ఏ దక్షిణాది భాషకును విఱివైన ప్రాచుర్యము లేదు. కొలఁది

మంది ఔత్తరాహులు తెలుఁగును నేర్చుకొనుచున్న మాట నిక్కమే కాని అదేమియు లక్షలలో లేదు. చాలమంది ఆంధ్రకు వచ్చిన తరువాతనే నేర్చుకొనుచున్నారు. ఒకసారి తెలుఁగు సమాజములోనికి వచ్చిపడ్డ తర్వాత ఆ భాష ఎట్లున్నను పట్టు బడును. "అందులో సంస్కృతము కలదా? లేదా? ఉర్దూ కలదా ? లేదా ?" అన్న ఒఱపాట (discussion) కు చోటు లేదు.

మఱికొందఱున్నారు. వారు సంస్కృతమును అందమైన భాషగా భావించెదరు. "సంస్కృతము వలన తెలుఁగునకు కూడ అందము వచ్చినదని, అందువలన అది లేకుండ తెలుఁగులో వ్రాయుట, మాటలాడుట బాగుండ"దని వారు వాదించెదరు. దీనికి నేనేమియు చెప్పఁజాలను. ఎందుకనఁగా - ఈ అందము అన్నది ఒక ఆత్మాశ్రయ భావన (subjective feeling). అనఁగా వ్యక్తిగత దృష్టికోణమునకు సంబంధించినది. ఒకఱికి సంస్కృతము అందముగా వినఁబడుచున్నచో కాదనుటకు మనమెవఱము? కాని ఒక్క ముక్క మట్టుకు చెప్పఁగలను. అందములన్నియు అర్థమగుట మీఁదను, అలవాటుపడుట మీఁదను ఆనకపడి ఉన్నవి. అర్థము కానిదెల్ల అందము లేనిదే. అలవాటు కానిదెల్ల ఏవగింపైనదే. సంస్కృతము అనఁగా ఏమో తెలియని దేశస్థులకు ఆ భాషను వినిపింపుఁడు. వారికది ఎట్లనిపించునో చూడుఁడు. అదియే చివరి నిర్ణయము. కాని "మేలిమి తెలుఁగు అర్థమైనచో సంస్కృతమున కన్న అదియే వినసొంపుగా అనిపించు" నన్నది నా అనుభవము.

ఇంకొందఱున్నారు. "సంస్కృతమా? తెలుఁగా? వాటి కలివిడియా? అన్నది ఈ దశలో అప్రస్తుతమని, అది ఏనాడో ముగిసి పోయిన చర్చ అనియు, సంస్కృతాంధ్రములు పడుగుపేకల వలె కలిసిపోయినవనియు, ఇప్పుడు సంస్కృతము మనకు పరాయి భాష కాదనియు, శత్రువు మొదలే కా"దనియు వారు చెప్పెదరు.

మానవతావాదులు ఎవఱిని గానీ శత్రువులుగా చూడరు గనుక, ఇందులో "సంస్కృతము మనకు శత్రువు కాదు" అన్న ఒక్క అంశమునకు మటుకే నేను ఒప్పుకొందును. మిగితా వాదన మొత్తము శుద్ధతప్పు. బ్రదికి ఉన్న భాషల మీఁద ఆనక పడి తన ఉనికిని పదిలము చేసికొనుట వలన సంస్కృతమునకు ప్రస్తుతము ఏ చిక్కులు గానీ లేవు. అన్ని చిక్కులును తెలుఁగువంటి బ్రదికి ఉన్న భాషలకే ఎదురగుచున్నవి. దురదృష్టవశమున ఆ చిక్కులలో ఒక పావు సంస్కృతము నుండి యే ఎదురగుచున్నవి. అవి మనకు సంస్కృతము పరిచయమైనప్పటి నుండియే మొదలై, ఆ తరువాతి కాలములో మిగితా భాషల ప్రవేశముతో ఇబ్బడిముబ్బడియై చివరకిప్పుడు తెలుఁగునకే ఎసరుపెట్టు దాఁక ముదిరిపోయినవి. కనుక ఆ చర్చ ఇంకను ముగియలేదు సుమండీ. మన గడ్డమీఁద భాషాంతరముల ఆధిపత్య సంస్కృతి, తెలుఁగునకు కావలెనని తలవంపులు చేయు కొంతమంది చేతఱుల దుస్సంస్కారము కొనసాఁగినంత కాలము అది ముగియు అవకాశమే లేదు.

సంస్కృతాంధ్రములు నిక్కముగా పడుగుపేకల వలె కలిసిపోయినచో, సంస్కృత మాటలతో తెలుఁగు మాటలను కలిపి సంధి-సమాసములను చేయుట ఏల నిషిద్ధమైనది? వారి కనురోక ఎట్లున్నదనఁగా - సంస్కృతము పరిశుద్ధముగా ఉండ వలె. తెలుఁగు ఎట్లాగూ అపరిశుద్ధ భాషయే. దానిని పరిశుద్ధముగా ఉంచనక్కఱలేదు. సంస్కృతమును పరిశుద్ధముగా ఉంచవలెననుట భాషోన్మాదము కాదు. కాని తెలుఁగు విషయములో అది భాషోన్మాదము. (ఇది ఒకటియే కాదు, తెలుఁగు దగ్గరకు వచ్చు తఱికి మన విద్యావంతులు వల్లించు ఆదర్శములు, మానవతావాదములు అన్నియు గభాలున పూర్తి తల క్రిందులగుట గమనింపవచ్చును). ఒకప్రక్క తెలుఁగు పట్ల ఇంత అంటరానితనమును, అస్పృశ్యతను పాటించుచు, మఱియొక ప్రక్క సంస్కృతాంధ్రములు తల్లికూఁతులనియు, పాలు-నీళ్ళవలె కలిసిపోయినవనియు చెప్పెదరు. తెలుఁగు

సంస్కృతపు బిడ్డ అగుట నిక్కమే అగుచో తెలుఁగునకు అడుగడుగున అవమానములు, సంస్కృతమునకేమో ఎల్లెడల సమ్మానములు ఏల చేయుచున్నారు? కనీసము తల్లిని బట్టియైన బిడ్డను ప్రేమింపవలదా? ఇది మనుష్యుల పనియా? వేల్పుల పనియా?

తెలుఁగులో సంస్కృతమును తగ్గించినచో సంస్కృతపు మనుగడకు ముప్పు ఏర్పడునని వీరి వెఱపు. ఆ యాందోళన ములో, ఆ వెఱపులో కనీసము 10 శాతమైనను తెలుఁగు మనుగడను గుఱించి అయినచో బాగుండునని తలఁచెదను.. వారు పైకి అనరు గాని - తెలుఁగు పూర్తిగా పోయినను వారికది ఒక పెద్ద విషయము కాదు. ఏది ఏమైనను అంతిమముగా సంస్కృతము మటుకు బ్రదుకవలె. తెలుఁగు-సంస్కృత మాటలకు మారు ఇంగ్లీషు మాటలను వాడి సంభాషించువారి పట్ల వీరికి నిరసన లేదు. కాని సంస్కృతమునకు మారు తెలుఁగు వాడువారిని మటుకు వీరు శత్రువులుగా చూచెదరు. ఇది సంస్కృతమునకు ముప్పయినచో- మఱి కడచిన 1300 ఏండ్లలో సంస్కృతము మూలముగా తెలుఁగునకు జరిగిన మర్యాదను ఏమని పిలువవలె?

సంస్కృతము గొప్పభాష స్వతంత్రభాష వేఱే ఏ భాష మీఁద గానీ ఆనకపడు అక్కఱ లేని భాష కాదనుట లేదు. సరియే, మంచిదే. అట్లే కానిండు. సంస్కృతమును సంస్కృతము మీఁదనే ఆధారపడి బ్రదుకనిండు. అట్లే తెలుఁగును కూడ తెలుఁగు మీఁదనే ఆధారపడి బ్రదుకనిండు.

మేలిమి తెలుఁగుభాషలో సంప్రదాయ కవనము : కొలఁది మచ్చుతునుకలు

మనలోని గ్రాంథిక మఱియు పద్య సాహిత్య అభిమానులు సంస్కృత వృత్తములలో వ్రాయుట పూర్తిగా మానఁదగును. మొదలు, మన భాషకు పట్టిన మహా దురదృష్టమే సంస్కృత వృత్తములు. వాటిలో తెలుఁగు ఎప్పటికిని ఇమడదు. ఇఁక అటుపై వాటికి యతిప్రాసలను ఇనుప గొలుసులను కూడ జతచేర్చుఁడు. ఆ అయినిల్క మిక్కిలి భయానకముగా ఉండును. ఆ మొత్తము చౌకట్టులన్నింటిని పాటించుచు అచ్చతెలుఁగు పద్యము వ్రాయుట అనఁగా కత్తిమీఁద సామే. ఫలితార్థముగా - తెలుఁగేతర భాషల మాటలు లేకుండ సంస్కృత వృత్తాలలో ధారగా పద్యాలను వ్రాయఁజాలము. ఈ నా మాటలతో విభే దించు ఒకఱిద్దఱు పంతము పట్టి చచ్చి-చెడి ఐదో పదియో వ్రాయవచ్చుఁ గాని ఒక వేయి పద్యముల కావ్యమంతయు అట్లనే వ్రాయుట వారి తరము కాదని చెప్పఁగలను.

వడారము సంస్కృత వృత్తములను వ్రాయుట కోసమే కడచిన నూఱంగులలో తెలుఁగు గావుపెట్టఁబడినదన్న చేఁదు నిక్కువమును గుఱుతెఱిఁగిన వారెవఱును అవి వ్రాయరు. నేను 2015 నుండి అవి వ్రాయుట పూర్తిగా మానివేసితిని. ప్రస్తుతము ఏ కవిత్వమైనను మాత్రాచ్ఛందస్సులలోనే వ్రాయుచున్నాను. ఇవి కూడా నేను కల్పించిన క్రొత్త ఛందస్సులే తప్ప ఆటవెలఁదులు, తేఁటగీతులు కావు.

ప్రాఁత కాలములో ఆ వృత్తాల గణములను సంతృప్తి పఱచుటకై మనవారు హేరాళముగా సంస్కృత మాటలను, సమా సాలను కూడ మోపారు ఎత్తున దిగుమతి చేయవలసి వచ్చినది. అట్లు తాత్కాలికమైన అక్కఱ కొలఁది మొదలుపెట్టిన పని కాస్త ఒక కలకారు అలవాటుగా మారినది. మొదట పద్యాల కోసము చేసికొన్న అలవాటు - పదపడి గద్యములో కూడ

చొప్పించఁబడినది. అటుపిమ్మట అది ఒక హుందా అయినది. హోదా అయినది. ఈనాడు మన పత్రికాభాష కూడ అయినది. చివరకు మన వాడుకభాషయే సంస్కృత సమాస భూయిష్ఠముగా మారిపోయినది. ఈ మొత్తము క్రమములో నలిగిపోయి తెలుఁగు చచ్చినది.

తెలుఁగు కవిత్వమునకు, తెలుఁగువారి తత్త్వమునకు మాత్రాచ్ఛందస్సు మటుకే తగినది. ఇక్కడ నేను వ్రాసినవే ఇచ్చుట జరిగినది. పారఁజూడుఁడు. ఇవి విబంధ (liberal) మాత్రాచ్ఛందస్సులలో కూర్పఁబడినవి. విబంధ రీతిలో ప్రాసలు, అంత్యప్రాసలు, యతులు, నిర్ణీత పాదసంఖ్య మొ॥ తప్పనిసరి కావు. చెఱి పాదమునకు పడవలసిన మాత్రల విషయములో కూడ ఒకటి-రెండు పెరిగినను తగ్గినను అంకిలి లేదు.

18 **మాత్రలు** : ఆర్చుకపోవుఁ గనలన్ బ్రదిమి ససుముల్ ;
అడుగంటున్ కూటమునఁ బేరు-వరువుల్ ;
తన లెంబినె డిందుఁ దనకు నమ్ముఁబాటు ;
దీవింపరు పెద్దలు తలొగ్గరు పిన్న,
లకక్కఱ గొడవలఁజిక్కి సేఁగిఁజెందు ;
తనచే మేలొందినవార్ తలవరు నెనరు ;
బుగ్గి యగున్ తడకారు గర్గలములున్ ;
త్రసింపు కనల, నది సవిల్లవలదు.

తాత్పర్యము : క్రోధము వలన ఆయురారోగ్యములు హరించుకొని పోవును. సమాజములో పేరుప్రతిష్ఠలు అడుగంటును. తన కుటుంబమునందే తనకు విశ్వసనీయత క్షీణించును. తనను పెద్దలు దీవింపరు. పిన్నలు వినయముఁ జూపరు. క్రోధము వలన మానవుఁడు అనవసరపు గొడవలలో ఇరికికొని నష్టపోవును. తన వలన మేలు పొందినవారు తన పట్ల కృతజ్ఞత పూనరు. చిరకాలార్జిత పుణ్యములు బుగ్గి అయిపోయి పాపమే మిగులును. కనుక కోపమును నటింపుము గాని దానిని నిజముగా అనుభూతి చెందవలదు.

18 **మాత్రలు** :- అకరుఁ దుమురుఁ దాఁకుఁ దోడ్తోడుగాఁ
జలచల్లని కమ్మతెమ్మెఱ వీవఁగా
వేసవి వాన వెంటఁ దీసికొని వచ్చుఁ
జలిమితోఁ బాటు వలిగండ్లను బ్రెచ్చు ;
కావలసిన మంచి మొక్కలకుఁ బ్రక్కనఁ
గలుపు మొక్కలు కలిదము పెరుగును
చేన ; నలువుఱ నోళ్ళలో నానినప్పుడొదవు
నాసియు వాసిపేరు లాయిసారిగాన్.

తాత్పర్యము : .చల్లని కమ్మతెమ్మెఱ వీఁచినప్పుడు పుప్పొడితోఁ బాటు దుమ్ము కూడ రేఁగును. వేసవిలో వాన కురిసిన ప్పుడు అది చల్లదనముతోఁబాటు పంటలకు నష్టము చేకూర్చు వలిగండ్లను కూడ తెచ్చును. మంచి మొక్కలను (పంట చేను) పెంచునప్పుడు వాని ప్రక్కనే కలుపుమొక్కలు కూడ పెరుగును. అట్లే నలుఁగుఱి నోళ్ళలో మన పేరు నాను నప్పుడు ఒకేసారి సత్కీర్తి దుష్కీర్తి రెండును కలుగును.

18 **మాత్రలు :** కడలికిఁ డేంకణించుము కెళవు నుండియె ;
క్రీవానుల సాకతింపు మెడముండియె ;
నెసరుఁ గొల్వుము నేరుగాఁ జూడకయే ;
తారివానును వరవింపుము డాయకయె.

తాత్పర్యము : దూరము నుండియే సముద్రమునకు నమస్కరింపుము. నీ క్రింది ఉద్యోగులకు ఎడముగా ఉండియే వారిని అనుగ్రహింపుము. సూటిగా సూర్యునికేసి చూడకుండ ఆయన నుపాసింపుము. తఱచు యజమానుని దగ్గరకు పోకుండ ఆయనకు సేవ చేయుము.

24 **మాత్రలు ;** వడారము లెప్పమె కాదు, వంచ ఎస్తలి ద్రోవలున్ ;
వడారము గుఱికోల్ కాదు, వలయు వెలిబుచ్చు కైవడియున్
ఒడల్ రుద్దుకొనము రెంచ క్రొవ్వును సర్మఁ గావించి ;
నెత్తుటి బొట్టు వెట్టలే మేదియో యొక యెఱుపు సాలని.

తాత్పర్యము : కేవలము లక్ష్యమే కాదు, సాధనములు, మార్గము కూడ ముఖ్యమే. కేవలము ఉద్దేశమే కాదు, భావములను వెలిబుచ్చు పద్ధతి కూడ ముఖ్యమే. "ఏదియో ఒకటి" అన్న దృష్టి పనికి రాదు. మనిషి క్రొవ్వుతో సబ్బు చేసి ఒడలు రుద్దు కొనము. ఏదియో ఒక ఎఱుపు చాలునని నెత్తుటి చుక్కతో బొట్టు పెట్టుకొనలేము.

22 **మాత్రలు :** చెడ్డవారి నిండు చెడును సూడింప దానసము ;
మంచివారి కొలఁది చెడును మట్టుకు వరకించును ;
కటిక చేఁదు కాకరకాయటంచు మీఁదాడరు ;
కొలఁది చేఁదు తోఁపఁ బారవేసెద రిఁకన్.

తాత్పర్యము : చెడ్డవారుగా నిర్ధారణ అయినవారి పూర్తి చెడును లోకము ద్వేషింపదు . కాని మంచివారిలో కొలఁదిపాటి చెడు ఉన్నను కసిగా పట్టి శిక్షించును. కాకర చేఁదును గుఱించి ఎవఱును ఫిర్యాదు చేయరు. (ఉప్పు, కారము, నూనె కలిపి వేఁపుకొని తిందురు) కాని బీరలో కాసంత చేఁదు ఉన్నట్లు తోఁచినను మొత్తము కాయనే పారవేసెదరు.

16 **మాత్రలు :** కోవెల నింటరింపవలె నుల్లము,
నీవల రా విఱివింపు మిట్టలము ;

ఇంట నుండిన నెఱించు కందనన్ ;
బయట మటుకుఁ దలపోయుము కఱదన్.

తాత్పర్యము : గుడిలో ఉన్నప్పుడు మనస్సును సంకుచితము చేసికొనవలెను. ఇవతలకు రాఁగానే దానిని విశాలము చేసి కొనుము. ఇంటిలో ఉన్నప్పుడు హృదయముతో ఆలోచింపుము. బయట మటుకు మేధాశక్తితో ఆలోచింపుము.

20 **మాత్రలు :** తనతోఁ దా గుఱిగోటవలయు నెమ్మనమున్ ;
ఆర్పోర్ గలుగ మెదల మెదలమునకు నడుమ
న్నయితి గాదది ; తొలుతఁ గైకొనుతఁ దనున్ దా
నైనిండుగఁ దనకుఁ జవించు మెదలములతోన్.

తాత్పర్యము : మానవుఁడు ముందు తనతో తాను శాంతిని సాధింపవలెను. (Be at peace with yourself). బయటి వారితో కాదు. తనలోని భావముల నడుమ సంఘర్షణ చెలరేఁగుచో అది సాధ్యము కాదు. కాబట్టి ముందు తనకు రుచించునట్టి తనలోని భావాలతో సహా తనను తాను సంపూర్ణముగా స్వీకరింపవలెను. అప్పుడీ అంతస్సంఘర్షణ ఉండదు.

20 **మాత్రలు :** మంచి కొడుకైనవాఁడగు మంచి తండ్రియున్ ;
మంచి కూఁతురైనది మంచి తల్లియు నగున్ ;
మంచి చట్ట యగువాఁడగు మంచి కొల్వరియు ;
పెళుసు ఱాయి కాఁగలదె మంచి పంచాణము?

తాత్పర్యము : మంచి కొడుకైనవాఁడు మంచి తండ్రి కూడ అగును. మంచి కూఁతురైనది మంచి తల్లి కూడ అగును. మంచి విద్యార్థి అయినవాఁడు మంచి ఉద్యోగి కూడ అగును. ముందే పెళుసుగా ఉన్న ఱాయి శిల్పము కాఁగలదా?

20 **మాత్రలు :** వంద్రమొండు సాలు మనఁ బొందిన కలిమిలో ;
పది వంద్రము బ్రదుకఁగా నేర్చిన నేర్మిలో ;
నలువుఱు సాలు మొత్తము తెలిసిన వారిలో ;
వీల్ పడదు తాల్మి మటుకు వే రెట్లు వెంపక.

తాత్పర్యము : దైనందిన జీవితము గడుపుటకు మనము సంపాదించిన సంపదలో ఒక్క శాతము చాలును. లోకములో బ్రదుకుటకు మనము నేర్చిన విద్యలో పది శాతము చాలును. సంఘ జీవితము గడుపుటకు మనకు తెలిసినవారిలో నలుఁగుఱు చాలును. (ఎంతమంది పరిచయమున్నను, అవసరమునకు పనికి వచ్చునది నలుఁగుఱే). కాని మనకున్న ఓర్పును వేయిరెట్లు పెంచుకొనకుండ ఈ ప్రపంచములో బ్రదుకలేము.

16 **మాత్రలు :** క్రోచి తిండి కోలుకొల్పు మేనికి ;
ఎప్పటిదో వంట ఎగ్గు దానికి ;
ఏ నాఁటివో వలుసాఁకలు
నేఁడు పాటించినచో వాటిల్లుఁ గీడు.

తాత్పర్యము : తాజా ఆహారము శరీరమును కోలుకొనునట్లు చేయును. ఎప్పుడో వండినది దాని హానికరము. అట్లే ఏనాఁటివో విధి-నిషేధములను ఇప్పుడు పాటించుట ప్రమాదకరము.

14 **మాత్రలు :** హేనికి మించిన వాఁపు లేదు ;
ఎఱుకకు మించిన బలుపు లేదు ;
మణియమున కన్న మత్తు లేదు ;
పైకమున కన్నఁ బిచ్చి లేదు.

తాత్పర్యము : అహమును మించిన వాఁపు లేదు. జ్ఞానమునకు మించిన బలుపు లేదు. అధికారమున కన్న మత్తు లేదు. డబ్బును మించిన పిచ్చి (వ్యసనము) లేదు.

18 **మాత్రలు :** ఎవఱేమిటి? అది వెలార్చు నొక్క కలగుండు ;
ఎగఁదన్నుఁ బట్టి యుంచిన తడ సీజందములు ;
నేల-తలంకపు బ్రల్లుల లోన వెదకెదరు,
దొంగలు లిబ్బికి, దొరలు మనుగడారులకు.

తాత్పర్యము : ఒక సంక్షోభము ఎవఱేమిటో బయట పెట్టును (expose చేయును). అప్పుడు మనుష్యులలో అదిమిపట్టి ఉంచిన చిరకాల దుస్సంస్కారాలు బయటకు ఎగఁదన్నుకొని వచ్చును. భూకంపము వచ్చినప్పుడు, అది కల్పించిన శిథిలములలో దొంగలు సంపదలకై వెదకెదరు. దొరలేమో - చావఁగా మిగిలినవారి కోసము వెదకెదరు.

ఈ రేవ (style) లో కొన్ని వ్రాసితిని. వీటికి ఇంకను కొన్ని జతచేర్చి ఒక పుస్తకముగా వెలువఱించు ఉద్దేశము కలదు. ఆ పైన భగవంతుని దయ.

మేలిమి తెలుఁగు యొక్క గతము మఱియు భవిష్యము

అచ్చతెలుఁగు ఏదియో సరిగ్రొత్త పరిభావన అనియు తెలుఁగువారి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయమునకు విరుద్ధమనియు తలఁచుట సరికాదు. ఇది నచ్చనివారు అట్లు వ్యాఖ్యానము చేయుచున్నారు. సంస్కృతము లేని తెలుఁగును ఊహించుకొనలేని మానసిక దౌర్బల్యమే ఈ వ్యాఖ్యానములకు నేపథ్యము. నిక్కువమేమనఁగా ఇది శివకవుల కాలము (12 వ శతాబ్ది) నుండియే జాను తెనుఁగు అన్న పేరుతో ఉన్నది. మూలఘటిక కేతన 'అచ్చతెలుఁగు' అన్న మాట ఎసవాడినాఁడు. కనుక ఇది 13 వ శతాబ్దము నాటికే బాగుగా తెలిసిన పరిభావన అని సిద్ధించుచున్నది. తరువాత 17 వ శతాబ్దములో యయాతి

చరిత్రము వ్రాసిన పొన్నిగంటి తెలుగన్న దీనిని పునరుద్ధరించినాఁడు. అటుపిమ్మట ఆతని అడుగుజాడలలో కవిసార్వ భౌమ కూచిమంచి తిమ్మయ వంటి పలువుఱు తమ కృతులను అచ్చతెలుఁగులో సంతరించినారు. పేరుమోసిన సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగము పంతులుగారు తన యౌవనకాలమున శుద్ధాంధ్ర రామాయణమును రచించినారు. దురదృష్టవశమున అది ఇప్పుడు దొరుకదాయె. కడచిన శతాబ్దికి చెందిన అచ్చతెలుఁగువాదులలో మారేపల్లి రామచంద్ర శాస్త్రిగారు ప్రముఖులు. దురదృష్టవశమున వారి కృతులు కూడ ఎక్కువ దొరకుట లేదు. పిదప 'హరికథా పితామహ' ఆది భట్ల నారాయణదాసుగారు పలు అచ్చతెలుఁగు కావ్యములను, నాటకములను వ్రాసినారు. అవి అన్నియు దొరుకుచున్నవి. కీ.శే. పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కూడ అచ్చతెలుఁగు కోసము మిక్కిలి తపించినారు.

అచ్చతెలుఁగువాదము ఊరక వచ్చుచు పోవుచు ఉండుటకు కారణమేమి? కలివిడి తెలుఁగుతో అది ఎందుకు పోటీపడలేక పోయినది? వచ్చినప్పుడెల్ల అది ఏల ఎడతెగకుండ కొనసాఁగలేకపోయినది? కారణమేమనఁగా, చరిత్రలో అప్పుడప్పుడు అక్కడక్కడ మన వలెనె కొందఱు పుట్టినారు. "మన భాషకు పట్టిన దుర్గతికి మూలకారణమేమా?" అని మదన పడి, మదన పడి, "తెలుఁగుభాషకు శాబ్దికముగా స్వాతంత్ర్యము లేకపోవుటయే అసలు కారణ"మని మన వలెనె కనుఁగొని లోలోన తీర్మా నించుకొన్నారు. కాని ఆ ముక్కను వేఱేవారికి శక్తిమంతముగా వెలిబుచ్చి చెప్పలేకపోయినారు. ఎన్నియో సమకాలీనపు మొగమోటముల వలన, ఎందఱి ఎదుటనో వినయ విధేయతలు చూపవలసిన నాటి సామాజిక అనివార్యతల మూలాన, **పైపెచ్చు మతవిశ్వాసములతో ముడిపడ్డ సంస్కృతమును బహిరంగముగా ఎదిరించినట్లు కనఁబడి అందఱి చేతను అకక్కఱగా 'పాషం డుఁడు'' అనిపించుకొనుట ఇష్టము లేక** తెలుఁగుతల్లి వైపు గట్టిగా నిలువఁబడి వాదింపలేకపోయినారు. ఎవఱికిని పైకి ఖరా ఖండిగా చెప్పలేక, ఎవఱిని గానీ ఒప్పించలేక, తమ బాధను తమలోనే దాఁచుకొని, వడారము వ్యక్తిగత మట్టములోనే అచ్చతెలుఁగు పుస్తకాలు వ్రాసి ఆబ తీర్చుకొనిపోయినారు. వారు మొదలుపెట్టిన సంప్రదాయమునకు వారసులు లేరు. వారికి శిష్యులు గానీ, అనుచరులు గానీ లేరు. వారు దీని కోసము ఏ విధమైన ప్రత్యేక సంస్థలను గానీ నెలకొల్పరైరి. ముఖ్యముగా దీనికి సంస్కృతమునకున్నట్లు మతపరమైన వెన్నుదన్ను లేదు. అందుచేత అచ్చతెలుఁగు అటువంటివారి బ్రదిమికాలములలో మటుకే కాసంత సందడి చేసి వారికి పిమ్మట నిష్క్రమించుచు వచ్చినది.

వారు కేవలము సరదాగానే అచ్చతెలుఁగు "ప్రక్రియ"ను చేపట్టినారని, వారి మనసులో గైర్వాణీ ఆధిపత్యము నెడ ఏ విధ మైన నిరసనయు లేదని నేటికాలపు విమర్శకులు, పరిశోధకులు చెప్పెడి మాటలలో నిక్కము లేదు. ఇది అచ్చతెలుఁగు రచనను ఆషామాషీ (trivialize) చేసి దాని విలువను తగ్గించు ప్రయత్నము. ఇట్లు మాటలాడు వారికి కావ్యరచన సరదా కోసము చేయు పని కాదన్న విషయము తెలియదు. అది ఎంత గొప్ప యజ్ఞమో, దాని కోసము కవి తన రక్తమాంస-ములెట్లు ధారపోయునో, దానికై ఆతఁడెట్లు నిద్ర కూడ మానుకొని పిచ్చివాఁడగునో, తన ఆత్మను అందులో ఎట్లు ప్రతిష్ఠించునో తెలియని వారు. అట్లు ధారపోయను అయితమైన మనిషి హృదయములో అంతకుముందు చెలరేఁగిన మౌన సంఘర్షణమెంతటిదో కాసంతైన స్ఫురణకు అందనివారు.

భాషలు భౌగోళిక జీవులు (territorial beings). అనఁగా అవి పుట్టవలెనన్నను, పెరుగవలెనన్నను, మనుగడ సాఁగింపవలె నన్నను వాటికొక ప్రత్యేకమైన భూభాగము కావలె. ఆ భాషను నానాఁడును మాటలాడుచు ఒకఱికొకఱు ప్రక్కప్రక్కనే అప్పుసము కాఁపరముండునట్టి మానవుల కూటమొకటి కావలె. మేలిమి తెలుఁగునకు ఒకప్పుడు ఇవి ఉండెడివి కాని

ఇప్పుడు ఇవి ఏవియు లేవు. లేకపోయినంత మాత్రాన "లే"వని నిరాశగా నిరుత్సాహముగా చతికిలఁబడుట పనికిరాదు. లేనివాటిని మెల్లమెల్లగా సమకూర్చుకొనవలె. తెలుఁగునాడంతట మేలిమి తెలుఁగును ప్రచారము చేయుట వీలుపడక-పోవచ్చును. చేసినను, మునుపటి వలెనె కలివిడి తెలుఁగు యొక్క ఉరవడిలో ఇది కొట్టుకపోవును తప్ప దాని ప్రక్కన దీటుగా నిలఁబడుట జరుగకపోవచ్చును. లోగడ చెరిసారియు జరిగినది ఇదియే.

కాఁబట్టి అందఱును మనతో ఏకీభవింపవలెనని మనము కోరము. అది వీలుపడదు కూడ. **తెలుఁగుజాతిలో నూటికి ముగ్గుఱు- నలుగుఱైనను మేలిమి తెలుఁగునకు అండగా నిలిచినచో మనకది చాలును. మన జన్మ ధన్యము. మిగితావారి సంగతి మనకక్కఱలేదు.** మన కింపైన మేలిమి తెలుఁగును కాఁపాడుకొనుటయే గాని, మన వాదముతో దేశమంతటిని ఒప్పించుట, గెలుచుట మన ఉద్దేశములు కావు గనుక, మేలిమితెలుఁగువాదులు ఒకదానికొకటి ప్రక్కపక్కనే ఉన్న మూఁ-ణ్ణాలుఁగు సరిహద్దు జిల్లాలను (అనఁగా ప్రాఁత ఉమ్మడి జిల్లాలను) ఎంచుకొని అక్కడి ప్రజల మీఁదనే తమ మొత్తము శక్తిసామర్థ్యములను కేం ద్రీకరింపఁదగును. అప్పుడు కనీసము అక్కడనైనను ఇది తరతరములుగా నిలఁబడును.

తెలుఁగు యొక్క దురదృష్టము ఏమనఁగా- ఈ భాష మీఁద పరభాషల దాష్టీకము మఱీ మితిమీఱిపోయినది. అదేదియో వాటి జన్మహక్కు వలె మారినది. ఆ హక్కు అన్ని నీతి–నియమములను ఉల్లంఘించుచున్నది. అది మనస్సాక్షిని అతిక్ర-మించినది. చరిత్రకు, తర్కమునకు, హేతువాదమునకు మానవత్వమునకు, విరుద్ధముగా నున్నది. కనుక ఈ కాల-ఖండములో అచ్చ తెలుఁగువాదమొక్కటియే ఈ అన్నింటికిని విడఁద్రెంపు. ఎందుకనఁగా ఈ పరిణామముల నెదు-ర్కొనుటలో తరతరాల కలివిడి తెలుఁగు పూర్తిగా విఫలమైనది. దాని పుట్టుకయే కాల్మొక్కులతో మొదలుకాఁగా, అది ఈ జాతికి ఉత్తేజకరమగుట? బహుశ అగునది కాదు. పైన పేర్కొన్న పరిణామాలను శక్తిమంతముగా అటకాయింపఁగల స్తోమత దానికి లేదు.

మతము, మాధ్యమములు మఱియు విద్యావ్యవస్థ ఈ మూఁడును భాషావ్యాప్తికి కీలకములు. కనుక మేలిమి తెలుఁగు ఏదియో ఒక రోజున, ప్రపంచములో ఏదియో ఒక మూలన, ఏదియో ఒక దేశమునందు అధికార భాష కావలె. ఇది నా రంగుల కల.

వాగీటుపాదయ్యు వర్లలకుఁ బ్రామిన్కు- మినుకర్తులకు నడువ కట్టకముల కెల్లన్,
వాటికిఁ గట్టాతలిగా వరలెడి ప్రెందాన్, దీవించుఁ గాత నీ కావింతఁ గలిదమున్.

తాత్పర్యము : మునులకు మఱియు వేదోపనిషత్పురాణ శాస్త్రములకు వర్ణనీయుఁడయ్యు వాటికి మిక్కిలి అతీతుఁడై అల రారు పరమాత్మ ఈ కృతిని సైతము దీవించుఁ గాక !

శ్రీ శార్వరి నిజాశ్వయుజ బహుళ నవమి సోమవారము
'శ్రీ గురురాజ విహారము'
09-11-2020.

ఇట్లు భవదీయుఁడు
వాచస్పతి
(వాచస్పతి)

బంగారు నాణేలు

ఈ తెల్లడిని ఆకళించుకోవలసిన పద్ధతి

ఇందులో ఆరోపాలుగా ఇచ్చిన మాటలు సర్వసాధారణంగా తెలుఁగేతర పదాలు. అవి బొద్దు అక్షరాలలో ఇవ్వడమైనది. వాటికి గల తెలుఁగు సమానార్థకాలను సన్నపాటి ఖతిలో పెట్టడమైనది. ఇందులో కన్పించే సా.మా. అనే పొడి అక్షరాలకు అర్థం "సాటిమాటలు" (పర్యాయ పదాలు – synonyms) అని !! (సీ) అంటే స్త్రీలింగరూపాలు అని !! పదం/ పదాలు ముగిసిపోతే ఫుల్ స్టాప్ తో సూచించడమైనది. సాటిమాటల నడుమ కామా పెట్టడమైనది.

అకారం అయన్ను.

అంకం (an act - నాటకంలోని అధ్యాయం) అయిక, ఐక. **అంక విభాగం** ఐకల ఏర్పాటు.

అంకగణితం (arithmatic) ఒంట్లరం. **అంకగణిత పరం** ఒంట్లరాప. **అంకగణితవేత్త** ఒంట్లరి.

అంకితం లలీవి, లలీవిదం. **అంకితం చేయు** లలీవించు. **అంకితం తీసుకున్నవారు** లలీవరి(త). **అంకితమిచ్చిన వాఁడు** లలీవికాను. **అంకితమివ్వఁదగినది** లలీవిపాదు.

అంకితభావం. లలీవిమెదలం.

అంకితపద్యం. లలీవి పోహణ.

అంకురం మొలక. సా.మా. ఈరిక, కోర, నన, మొటిక, మొటిక, మొలవ, మోసు, లాక, గులకరాలు.

అంకురార్పణ నాటువేత. సా.మా. నారుపోత.

అంకురించు మొలచు, మొలకెత్తు. సా.మా. రేకెత్తు, ఈరికలెత్తు, ననయు, నారుపోసుకొను, మోసులు-వారు, లాకలొత్తు.

అంకురితం ఈరిదము.

అంకుశం (a goad) బరిగోల. సా.మా. ఆరెగోల, ముద్దీఁటె, వంకియ, సిడి, సిళ్ళు.

అంకె ఒంటు. సామా. ఎన్ను.

అంకోలం(Alangium salvifolium) ఊడుగ చెట్టు.

అంగం[1] చూ. చివరి పుట-

అంగం[1] (ancilliary – ఒక ముఖ్యమైన విషయానికి సహాయకంగా ఉండే మఱొక విషయం) అసిపాయి. (సమాసంలో పూర్వావయవంగా అసిపా-).

అంగరక్ష (talisman) మైరేకు.

అంగరక్షకుడు (bodyguard) దరిగాఁపి. సా.మా. మై-కెవని.

అంగరాగం మైపూత.

అంగాంగం అడా-పొడా.

అంగాంగ ప్రదర్శన అడ-పొడ చూపకం.

అంగాంగీభావం వీటు-వీటరి తౌలం.

అంగారకుడు (Mars) కెంబలి. సా.మా. నేలపట్టి, నేలాత, పారిపట్టి, పారియాత.

అంగార వల్లరి ఎఱ్ఱపూల కానుగు చెట్టు.

అంగారవల్లి చూ. హంజిక.

అంగీకరించు ఒప్పు, ఒప్పుకొను. సా.మా. ఇయ్యకొను, ఈకొను, ఒల్లు, మైకొను.

అంగీకారం (consent, confession) ఒప్పుకోలు, సా. మా. ఇయ్యకోలు, ఈకోలు, ఒల్లకము, మేముడు, మై-కోలు. **అంగీకారం కలిగిన/ అంగీకారంతో కూడిన** (consented/ assented) మేమటి.

అంగుళం (an inch) నెటికం. సా.మా. కణపం. (**నాలుగు అంగుళాల పొడవు** = నల్లె).

అంగుళిత్రాణం (finger–guard – వీణ వాయించేట-ప్పుడు గానీ, వింటికి అంబు ఎక్కుపెట్టేటప్పుడు గానీ వ్రేళ్ళకి దెబ్బ తగలకుండా తొడిగే చిన్న డిప్ప) విరళిక.

అంగుళిపర్వం మెటిక. సా.మా. కణుపు.

అంగుళీయకం (finger–ring) బటువు. సా.మా. ఉరుటు, మెండెం.

అంగుష్ఠమాత్రం/ అంగుష్ఠమాత్రుడు బొటవ్రేలిపాటి. సా.మా. బొటనపాటి, బొట్టనపాటి.

అంఘ్రిపర్ణి/ అంఘ్రిపర్ణిక/ అంఘ్రివల్లి/ అంఘ్రివల్లిక (Cassia fistula) కోలపొన్నచెట్టు. సా.మా. కొండ్రచెట్టు, కోనాయి చెట్టు, రేలచెట్టు.

అంజనం ప్రామం.

అంజలి దోసిలి. సా.మా. చేవిప్పు, దోయిలి.

అండం (పక్ష్యాదులది) గ్రుడ్డు. (క్షీరదాల లోపలిది) మణఁగం.

అండకోశం (scrotum - మగవారిది) సాటెం.

అండర్ వేర్ చల్లాడం.

అండాశయం (ovary - ఆడవారిది) మణఁగారం.

అండాల ఫలదీకరణం (fertilization) మణఁగాల గంజరణ/ గంజరింపు.

అండోత్పత్తి (ovulation) మణఁగాపన.

అంతం (end, finis) చివరు, చివర. సా.మా. అఱి, అఱితి, అర్తి, కటారు, కడ, కొస, కొన, ముగి, విఱుగడ.

అంతకం గొడ్డం. సా.మా. అఱికాను. **అంతకుఁడు** (annihilator/ terminator) అఱికాను. **అంతకురాలు** అరికానిత.

అంతమగు (to end) ముగియు. సా.మా. అయిపోవు, ఇమురుకొను, కడముట్టు, చెల్లు, పంతు, సరికడచు.

అంతఃకరణం లోనిక. **అంతఃకరణ శుద్ధి** వెల్కనెఱం.

అంతఃపురం (harem/ seraglio) ఆండ్రిలి. సా.మా. పక్కెర. **అంతఃపుర జీవితం** ఆండ్రిలి మనిక /బ్రదిమానము. **అంతఃపుర పరిజనం/ అంతఃపుర పరివారం** ఆండ్రిలీనులు. సా.మా. ఆండ్రిలి తోయం. **అంతఃపురపు కావలి కత్తె** పక్కెరాలు. **అంతఃపుర స్త్రీ** ఆండ్రిలామె. సా.మా. ఆండ్రిలిత, ఆండ్రిలి చాన.

అంతఃప్రకృతి లోఁగాకడ. సా.మా. తారియం, లోఁదారియం. .

అంతరం తేడా. సా.మా. ఎడం, వార.

అంతరంగం లోనిక, లోనం.

అంతరాత్మ (conscience) లోఁదాను, లోఁదానుక, లోఁదానుకం.

అంతరాయం (interruption) ఎడఁగల్లు. **అంతరాయ కారణం** ఎడఁగంటి కతం.

అంతరార్థం లోఁదెల్లం. సా.మా. లోనాకళం.

అంతరించు(to go extinct) కడతేఱిపోవు. **అంతరితం** (extinct– అంతరించిపోయినది) కడతేఱిదం.

అంతరింద్రియం లోపీటు.

అంతరిక్షం (space) మిన్ను. **అంతరిక్ష నౌక** (space–ship) మిన్నోడ. **అంతరిక్ష యానం** మిన్నేఁక. **అంతరిక్ష పరిశోధకుఁడు** (space explorer) మిన్నెమకరి. **అంతరిక్ష పరిశోధన** (space expoloration) మిన్నెమకు. **అంతరిక్ష పరిశోధనసంస్థ** (space expoloration organization) మిన్నెమకోరు. **అంతరిక్ష యాత్ర** (space travel) మిన్నేఁక. **అంతరిక్ష యాత్రికుఁడు** (space traveler) మిన్నేఁకరి, మిన్నేఁగరి.

అంతర్గతం (internal) లోపాయి. **అంతర్గత అర్థం** లోపాయి ఆకళం/ తెల్లం **అంతర్గత భావం** లోపాయి మెదలం. **అంతర్గత సంభాషణ** లోపాయి మాటకం. **అంతర్గత సమావేశం** లోపాయి ప్రోఁకం.

అంతర్జాతీయం (international) ఎలసీమ, ఎలసీమ-టి. **అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ** ఎలసీమ రోకట్టు. **అంత-ర్జాతీయ రక్షణ ఒప్పందం** ఎలసీమ కాఁపుదల ఒప్పందం. **అంతర్జాతీయ జలాలు** ఎలసీమ నీరు. **అంతర్జాతీయ వాణిజ్యం** ఎలసీమ కోలీవి. **అంతర్జాతీయ సంబంధాలు** ఎలసీమ తౌలాలు. **అంతర్జాతీయ సంస్థ** ఎలసీమ మైతి. **అంతర్జాతీయ సరిహద్దు** ఎలసీమ ఎల్ల.

అంతర్జాలం (Internet) తమూవల. **అంతర్జాల సౌకర్యం** తమూవల మైమాయి.

అంతర్దశ లోఁదాపిక.

అంతర్దశా నాథుఁడు (జ్యోతిష్యంలో) లోఁదాపిక దొర. **అంతర్దశా ఫలితాలు** లోఁదాపిక పంటకాలు.

అంతర్ధానం మాయం. సా.మా. దిచ్చు, ద్రిచ్చు, ద్రిచ్చు కం, సురువు. **అంతర్ధానమగు** మాయమగు. సా.మా. ద్రిచ్చగు, దిచ్చుమోమగు, సురుగు.

గమనిక :- 'మాయం' తెలుఁగు మాటయే. దీనికి సంస్కృత 'మాయ'తో గల ధ్వనిసామ్యాన్ని బట్టి అందులోంచే ఇది వచ్చిందని మంది భ్రమపడుతున్నారు. అర్ధరీత్యా సంస్కృత 'మాయ' వేఱు. తెలుఁగు 'మాయం' వేఱు. సంస్కృత 'మాయ' కి కనికట్టు అని అర్థం. అంటే లేనిది కనిపించేలా చేయడం. తెలుఁగు 'మాయానికి' అర్థం – ఉన్నది బొత్తిగా లేకుండా చేసేయడం. (లేనట్లు కనిపించేలా చేయడం కాదు). అంటే సంస్కృత 'మాయ' ఓ నమ్మకం కాఁగా, తెలుఁగు 'మాయం' భౌతికం. అందఱూ చేయఁగలది. సంస్కృత 'మాయ' పలు–శక్తుల సమాహారమైన ఒక విద్య. తెలుఁగు 'మాయం' ఒక సంఘటన మాత్రమే. సంస్కృతంలో 'మాయ' మటుకే ఉన్నది. 'మాయం' అనే మాట లేదు. అయితే మంది ఇలా భ్రమలు పడుతూండడానికి కారణం మాటల యొక్క వాస్తవ మూలాలు తెలియకపోవడం. తెలుఁగు 'మాయానికి' మూలం వేఱు. అది 'మాయి'. అంటే 'నలుపు, చీఁకటి' అని అర్థం. ఇది – నలుపునీ, చీఁకటినీ, రహస్యాన్నీ, తన్మూలకమైన అజ్ఞానాన్నీ సూచించే 'మసి, మక్కు, మట్టు, మత్తు, మఱుఁగు, మలుగు, మబ్బు, మాఁపు, మాయు, మసక, మసకం' మొదలైన అనేక ఇతర తెలుఁగు మాటలతో శబ్ద వ్యుత్పత్తిపరమైన సంబంధాన్ని కలిగి ఉంది. దీని చివర ఉన్న 'అమ్' ప్రత్యయం కూడా తెలుఁ–గే తప్ప సంస్కృతం కాదు. **మాయి + అమ్ = మాయం** = చీఁకటికి సంబంధించినది.

అంతర్భాగం (part and parcel) తన్వీటు.

అంతర్ముఖత్వం (introvertism) లోవాటం.

అంతర్ముఖుఁడు (an introvert man) లోవాటి. **అంతర్ముఖురాలు** లోవాటిత.

అంతర్యామి లోఁగాఁపి. **అంతర్యామిత్వం** లోఁగాఁపితనం. సా.మా. లోఁగాపం.

అంతర్యుద్ధం (civil war) లోపోరు. **అంతర్యుద్ధ కార-ణాలు/ప్రోద్బలాలు** లోపోరి కతాలు/మున్నూకులు. **అంత-ర్యుద్ధ కాలం/ అంతర్యుద్ధ సమయం** లోపోరి ఎడరు/ కారు /ఎడరు/ అదను. **అంతర్యుద్ధ పరిస్థితులు** లోపోరి అయి నిల్కలు.

అంతర్వాణి[1] ఎదగొంతుక.

అంతర్వాణి[2] చూ. పండితుఁడు.

అంతర్వారి (ground–water – భూగర్భజలం) క్రీనీరు.

అంతర్వాహిని (subterranean stream – నేల క్రింద పారే ఏఱు) క్రీవాఁక. సా.మా. క్రీవఱత, క్రీవర్త.

అంతర్హితం మాయం. సా.మా. ద్రిచ్చు, సురువు. **అంతర్హితమగు** మాయమగు.

అంతర్హితుడు ద్రిచ్చువాను. సా.మా. మాయమరి, సురుగరి. **అంతర్హితురాలు** ద్రిచ్చువానిత. సా.మా. మాయమిత, సురువిత.

అంతస్తు (storey) మట్టిలి, మట్లి. **అంతస్తుల వారీ** (storeyed, stratified) మట్లిసరి.

అంతఃస్థం (య-ర-ల-వ అనే అక్షరాలలో ఏ ఒక్కటైనా) అడంగం.

అంతస్సరం (underground tank/lake- భూగర్భ చెఱువు) అడువెంచ.

అంతిమం (last, final, ultimate) చివరి. సా.మా. తుది, కడపటి, కొనాకి, కొసాటి. **అంతిమ తీర్పు** చివరి తీర్పు. **అంతిమ దశ** చివరి తాపిక. **అంతిమ నిర్ణయం** చివరి నేటు. **అంతిమ పరిష్కారం** చివరి విడఁద్రెంపు. **అంతిమ వచనం/ అంతిమ వాక్యం** చివరి మాటలు. సా.మా. తుది నొడువు. **అంతిమ సందేశం** కడవేగు. సా.మా. చివరి వేగు. సా.మా. తుదివేఁగు. **అంతిమ-యాత్ర** మలేఁక. **అంతిమ సంస్కారం** చివరి తతం. సా.మా. కడతతం.

అంతు కటారు. చూ. అంతం.

అంత్యం తుది. సా.మా. కడ, చివరి, మలి, కొనాటి, కొసాటి.

అంత్యకాలం కడకారు. సా.మా. చివరి నాళ్ళు. **అంత్యదశ** కడతాపిక. **అంత్యక్రియలు** చివరి తతం, చివరి తతాలు. సా.మా. సమాతతం, సమాతతాలు.

అంత్యానుప్రాస కొనొసి.

అంధకారం చీఁకటి. సా.మా. ఇరులు, మబ్బు. **అంధకార బంధురం** చీఁకటి నింటం.

అంధతమసం (pitch darkenss) కటిక చీఁకటి. సా. మా. చిమ్మ చీఁకటి, చిమ్మన చీఁకటి.

అంధుఁడు/అంధురాలు కను-రికామి, కన్రికామి. సా.మా. గ్రుడ్డివాఁడు, గ్రుడ్డిది, చూపిఁడి.

అంబరమంటు మిన్నంటు. సా.మా. నింగినంటు. నింగిఁ దాఁకు.

అంబష్ఠ చూ. మాగధి.

అంబారీ రంచె, రంచియ. సా.మా. పల్లారి, పల్లన.

అంబుజం చూ. నిచుళం.

అంశం పరియ. సా.మా. ఉరువు, వ్రయ.

అంశ పరియ. **అంశకాలికం** కాసేఁపటి.

అంశావతారం అసి-మేఁదాల్పన. సా.మా. అసి-దివిరాక.

అంశుమతీవృక్షం (Pseudarthria viscida) ము-య్యాఁకు పొన్న.

అంశుమత్ఫల చూ. కదళి.

అంసం మూఁపు. సా.మా. అఱకట, అర్కట, అఱకటం, అర్కటం, అఱకడ, అర్కడ, అఱకడం, అర్కడం, కొప్పరం.

అంసఫలకం మూఁబల్క.

అకర్మక క్రియ (intransitive verb) పడికారిఁడి చేయిక.

అకర్మణ్యం, అకర్మణ్యుడు రికామి. సా.మా. పనిమాలు.

అకల్మషం వెల్కన.

అకస్మాత్తు (sudden) అదాటు. సా.మా. గభాలు, తటాలు.

అకాడమి (academy) గఱువాది, గఱువాది. (వ్యు. గఱువ+ఆది = గఱువల మొత్తము = ప్రౌఢుల సంస్థ).

అకామకర్మ కోర్కిఁడి చైదం.

అకాముఁడు కోర్కిఁడి. సా.మా. కోర్కిమాలు.

అకామ్య/ అకామ్యుఁడు కోర్కెపఱ.

అకారణం (irrational) కతమాలు. సా.మా. కత-మిఁడి, సలిగమాలు. **అకారణ ద్వేషం** కతమాలు కంటు / ఒడ్డారం. **అకారణ ద్వేషి** కతమాలు కంటరి/ ఒడ్డారి. **అకారణ వైరం/ అకారణ శత్రుత్వం** కతమాలు పగ/ పగతం/ మార్తం.

అకార్యం చెడ్డపని. **అకార్యకరణం** చెడ్డ పనులు చేయడం. **అకార్యకర్త** చెడ్డపనులు చేసేవాఁడు. సా.మా. చెడుపని-కాను.

అకాలం (unseason/ untimely) కారు గాని కారు. సా.మా. కాని కారు, అకారు. **అకాలభోజనం** కానికారు మెసవం. **అకాల మరణం** అకారు చావు/సమ/సమా/ సమైక/ సమయిక/.

అకించనుఁడు . (తన దగ్గర ఏమీ లేనివాఁడు) చేబోడి.

అకుంఠితం మొక్కవోని, మొక్కవోణి. **అకుంఠిత దీక్ష** మొక్కవోని పట్టుదల.

అకృత్యం చెడ్డపని, సీపని, దుండగం.

అకౌంట్ (ఖాతా) పద్దు. **అకౌంట్ హోల్డర్** పద్దరి.

అక్రమం (illegal, illegitimate) అడ్డగోలు. సా. మా. తప్పుడు. సా.మా. అకపాటి, చట్టమెదిరి.

అక్రమ ఆక్రమణ (illegal encroachment) అడ్డ-గోలు అరుముడు.

అక్రమ నిర్మాణం (illegal construction) అడ్డగోలు కట్టుబడి.

అక్రమ పద్ధతి/ అక్రమమార్గం అడ్డగోలు దారి.

అక్రమ వ్యాపారం (illegal business) అడ్డగోలు అంకోలు.

అక్రమ లాభాలు పెడదక్కులు. సా.మా. పెడదక్కోళ్ళు. **అక్రమ లాభార్జన** పెడ దక్కుల గడన.

సంతానం (illegitimate child) పెడ మయ్యాత.

అక్రమ సంపాదన/ అక్రమార్జన అడ్డగోలు గడన.

అక్రమ సంబంధం అంకు. **అక్రమ సంబంధం గల స్త్రీ** అంకెత.

అక్రమ సంబంధులు అంకరులు.

అక్రమార్జనపరుఁడు అడ్డగోలు గడనారి.

అక్రమాలు (irregularities) అడ్డగోలు పనులు. సా. మా. పెడకైవడి పనులు, పెడకైవళ్ళు.

అక్రోధనత్వం కినియమి. సా.మా. కినుకమాలిక, కనలు-మాలిక, కనల్మాలిక.

అక్రోధనుడు కినుకమాలు. సా.మా. కనలుమాలు.

అక్షతలు సేసలు.

గమనిక :- 'సేసలు' వైకృతమని మన నిఘంటువుల్లో వ్రాశారు. ఇది 'శీర్షక' శబ్దభవమని కొందఱన్నారు. "శీర్షం (తల) మీఁద చల్లేవి" అని తామే అర్థం కూడా చెప్పారు. కాని ప్రాచీన సంస్కృత నిఘంటువులలో ఈ అర్థంలో 'శీర్షక'మనే మాట ఎక్కడా కనిపించడం లేదు. ఆ విధంగా ఎవఱూ వాడినట్టు కూడా లేదు. 'శీర్షక'మనే మాటకి సంస్కృతంలో ఉన్న అర్థాలు – కపాలము, బొమిడికము, టోపీ, తీర్పు. సంస్కృత విద్వత్ ప్రపంచంలోనే ఎవఱికీ తెలియని మాటలు – అందులోనూ ఎవఱికీ తెలియని అర్థాలలో – నిరక్షరాస్యులైన సామాన్య ప్రాచీన తెలుఁగుజనం నడుమ వాడుకలో ఉండి తరువాత వైకృతాలుగా మారాయని వాదించడం – ఇందులోని సారస్య మేమిటో నాకెప్పుడూ బోధపడలేదు. మన పండితులు చెప్పే ప్రకృతి–వికృతులలో సగం ఇలాంటి కోవకు చెందినవే.

అసలు, సేసల విషయంలో అంతగా తల పట్టుకోవలసినదేమీ లేదు. చేతితో చల్లేవి సేసలు. (చే + చల్లు). ఇది ఏకవచన రూపమే. కాని మాటల చివర 'రు, లు' వర్ణకాలుంటే వాటిని

బహువచనాలుగా భ్రమించడం తెలుఁగులో ఎప్పట్నుంచో ఉంది. ప్రాచీనకాలంలో దీని బహువచన రూపం 'సేసల్లులు' అయి ఉండాలి.

అక్షం ఇరుసు.

అక్షయం (inexhaustible) తఱగణి.

అక్షయ పాత్ర బవనాసి.

అక్షరం (letter) వ్రాయి, వ్రా. **అక్షర క్రీడ** వ్రాలాట, వ్రాలాటం. **అక్షర బద్ధం** వ్రామేని. **అక్షరమాల** (alphabet) వ్రాయోలి. **అక్షరమక్షరం** (literal) వ్రాలసరి, వ్రాసరి. **అక్షర రూపం/ అక్షరాకృతి** వ్రాకానువు. **అక్షర విన్యాసం** (దస్తూరి) వ్రాయోజ.

అక్షరాభ్యాసం వ్రాపట్టింత, వ్రాల పట్టింత.

అక్షరాలా (literally) చెరివ్రాలా.

అక్షరాస్యత (literacy) వ్రాయరికం.

అక్షరాస్యుడు (literate – male) వ్రాయరి. **అక్షరాస్యురాలు** (literate – female) వ్రాయరిత. సా.మా. వ్రాయిత.

అక్షరత్వం (permanence) బ్రూయమి.

అక్షరుడు (The Imperishable = God) బ్రూయణి.

అక్షరోచ్చారణ వ్రాల పలుకుబడి.

అక్షవృక్షం చూ. విభీతక వృక్షం.

అక్షాంశ రేఖ (latitude) అడసాటిక.

అక్షింతలు (చూ. అక్షతలు)

అక్షీబం (Moringa oleifera) మునగచెట్టు.

అక్షోటం (Cochlospermum religiosum) కొండగోఁగు చెట్టు.

అఖండం (unbroken) అచాటం. సా.మా. త్రెంపిఁడి. త్రెంపుమాలు. **అఖండకీర్తన** అచాట(పు) సాయన. **అఖండత/ అఖండత్వం** అచాటం, అచాటదనం. సా.మా. త్రెంపుమాలిక. **అఖండ భజన** అచాట(పు) కేల్తాటు. **అఖండత్వం అఖండ దేశం** అచాటపు సీమ. **అఖండ భూమిభాగం** అచాట(పు) నేలవీటు.

అఖాతం (gulf or bay) దూసేఱు. **అఖాత దేశాలు** (gulf countries) దూసేటి సీమలు.

అఖిలం మొత్తం సా.మా. రెప్పం, ఎల్లారం, ఎల్లరం.

అగత్యం (compulsion) నడ్డ.

అగమ్యం/ అగమ్యగోచరం దారితెన్నిఁడి. సా.మా. పోనర్ది.

అగమ్య/ అగమ్యం/ అగమ్యుఁడు[1] ('అనుభవించరాని' అనే అర్థంలో) వరుసగాణి. సా.మా. పొందుపఱ.

అగమ్య/ అగమ్యం/ అగమ్యుఁడు[2] ('చేరరాని' అనే అర్థంలో) డాయర్ది. సా.మా. పోనరిది, పోనర్ది.

అగరు/ అగరువు చాదు. సా.మా. చిలాయి. **అగరొత్తి** ఊదువత్తి, ఊదొత్తి.

అగురు వృక్షం (Dalbergia latifolia) ఇరుగుడు చెట్టు. సా.మా. చిట్రేగి.

అగాధం (abyss) దిగారం, దిహారం. **అగాధ భావాలు** దిహార మెదలాలు. **అగాధాల లోఁతులు** దిహారాల లోఁతులు.

అగోచరం కనుమఱుగు, కన్మఱుగు.

అగౌరవం (dishonour) ఎల్లిదం. సా.మా. ఒల్లబోక, అకపేరిమి, అకపేర్మి. అకమన్నన.

అగౌరవించు ఎల్లిదం చేయు సా.మా. అకపేర్మించు.

అగ్ని/ అగ్నిహోత్రం మంట. సా.మా. నిప్పు, చిచ్చు, చిరి, కొఱవి, కొఱకచ్చు, డిగ్గి, డిగి, డివి, మండువు, రౌలం. **అగ్నికణం** చిచ్చిలి. సా.మా. అదర్లు. చిచ్చుక, చిరెల్ల, నిప్పుక, సిసుక, సిస్క. **అగ్నికార్యం** చిరితతం. **అగ్నికి ఆజ్యం పోసినట్లు** నిప్పుల్లో నెయ్యి పోసినట్లు. **అగ్నికి ఆహుతి** నిప్పుకు నిప్పచ్చరం. **అగ్నిగుండం** దాలి. సా.మా. నెగడి. **అగ్నిజ్వాల/ అగ్నిశిఖ** తమట. సా.మా. రైలిక. **అగ్నిదీపనం** సిసురేఁపన. **అగ్నిదేవుఁడు** సిసువేల్పు. **అగ్నినిరోధకం** మంటాపరి. **అగ్నిపరీక్ష** సిసుకరి. **అగ్ని-పర్వతం** సిసుమల. సా.మా. రౌల్మోరు, రౌలుమోరు. **అగ్నిప్రమా-దం** సిసుమోపాది. **అగ్నిపునీతం** సిసువెల్కన. **అగ్నిబీజం** సిసువ్రా/ సిసువ్రాయి.

అగ్నిమంథ వృక్షం చూ. శ్రీపర్ణవృక్షం.

అగ్నిమాత చూ. చిత్రకం.

అగ్నిమాపకం మంటార్పరి. **అగ్నిమాపక శాఖ** మంటార్పు లేట.

అగ్నిముఖీ వృక్షం (Semecarpus anacardium) జీడిచెట్టు. సా.మా. మొక్కమామిడి, ముంతమామిడి.

అగ్నిసూక్తం చిరిదబ్బం.

అగ్నౌకరణం (హోమంలో – హవిస్సు సమర్పించడం) సిసువేత.

అగ్న్యాధానం (హోమంలో – నిప్పు రాజవేయడం) సిసు-రేఁపన.

అగ్రగంధ చూ. వచ.

అగ్రగణ్యం అగ్రగణ్యుడు/ అగ్రగామి/ అగ్రేసరుడు అగ్రణి (topper) చిటారి. సా.మా. ముందేఁగరి.

అగ్రహారం (manor) కండ్రిగ. (పక్షాంతరంలో) నల్లింటెం. (సమాసంలో పూర్వావయవంగా కండ్రి-).

అగ్రహారీకుఁడు కండ్రిగాఁపు.

అగ్రాహ్యం (abstruse, incomprehensible) తెలి-యర్ది. సా.మా. ఎఱుఁగర్ది.

అఘోరించు (to languish) అలమటించు.

అచంచలం/ అచలం కట్టెపారు. సా.మా. నిఱునిట్టం.

అచింత్యం తలవర్ది.

అచిరం/ అచిరకాలం దరికారు.

అచేతనం (unconscious) తెప్పఱమాలు.

అచ్చమైన (unalloyed, unadulterated) మేలిమి. **అచ్చతెలుఁగు** మేలిమి తెలుఁగు. **అచ్చమైన బంగారం** మేలిమి బంగారం.

గమనిక : 'అచ్చం' తెలుఁగు కాదు. దీని మూలరూపం సంస్కృతంలోని 'అచ్ఛం'.

అచ్చు (vowel) ఉలివి. సా.మా. సర, చఱ.

అజంతము (అచ్చుతో ముగిసేది) ఉలివర్తి. **అజంత భాష** ఉలివర్తి నుడి. సా.మా. ఉలివర్తి వాయరం. **అజంత శబ్దం** ఉలివర్తి మాట.

అజమాయిషీ (supervision) మీఁదుగాంచిక.

అజాది (అచ్చుతో మొదలయ్యేది) ఉలివేరి.

అజాగ్రత్త ఏమరుపాటు. సా.మా. పరాకు, హెచ్చరలేమి, హెచ్చరమాలిక, అకహెచ్చరం.

అజాత శత్రువు మార్తమాలు.

అజీర్ణం/ అజీర్తి/ అజీర్ణవ్యాధి (indigestion) అట్టియం, అట్టెం. సా.మా. అఱగమి. **అజీర్ణ వ్యాధిగ్రస్తుఁడు** అటి-యాప.

అజెండా కానల్వి.

అజేయం/ అజేయుఁడు/ అజేయురాలు (invincible) గెలువర్ది. సా.మా. నెగ్గరిది. **అజేయుఁడు** గెలువర్దివాను.

అజ్ఞాతం బైజటి. **అజ్ఞాతవాసం** చోటుబైజ. **అజ్ఞాతవాసి** చోటుబైజటి.

అజ్ఞాతుడు (anonymous) బైజటి. సా.మా. పేరు-బైజటి.

అజ్ఞానం బైజ. సా.మా. ఎఱుఁగమి, తెలియమి, మఱ కువ, మబ్బు. **అజ్ఞాన జన్యం/ అజ్ఞాన మూలకం** బైజ మావి, బైజమావియం.

అజ్ఞానాన్ని పొందు ముక్కూరు.

అజ్ఞాని/ అజ్ఞుఁడు బైజరి. సా.మా. దమ్ముఁడు. చూ. అనభిజ్ఞుఁడు.

అజమాయిషీ మీఁదుగాంచిక.

అటక (attic) మస్సెల, మసెల.

గమనిక : 'అటక' తెలుఁగుమాటయే కావచ్చు.

అటకాయించు దారికట్టు.

అటరూషం చూ. వాశిక.

అటవీ న్యాయం (jungle law) కట్టి పెత్తనం.

అటవీ విభాగం కానలేట. **అటవీ అధికారి** కాన మణి-యారి. **అటవీ రేంజర్** కాన కావలాను. **అటవీ సంపద** కానల కలిమి.

అట్టహాసం (guffaw) కహారం.

అడవి కాన, కానలు. సా.మా. కోన, కారు, పోడు, మెడద. **అడవి మనిషి** . (forester) కోనబైతు. **అడవి-పల్లె** కారూరు. సా.మా. గూడెం. **అడవి మృగం** (wild animal) రేచు పసరం.

అడియాస తరితీపు(లు).

అడ్డా ఏలుపట్టు.

అణిమ (అణువంత చిన్నగా అయిపోయే యోగసిద్ధి) నలిమి.

అణువు (atom) నలి. **అణు ఉపకరణం** (nuclear device) నలెస్తలి. సా.మా. నలి ఎస్తలి. **అణు జలాంత-ర్గామి** (nuclear submarine) నలి ఇర్మోడ. సా.మా. నలిర్మోడ. **అణుపరిశోధన** (nuclear research) నలి-నెమకాటం. **అణుపరిశోధకుఁడు** (nuclear scient-ist) నలి నెమకారి. **అణుపరీక్ష** (nuclear test) నలి-డమారు-అరైక. **అణుబాంబు** (nuclear bomb) నలి డమారు. **అణుభౌతికశాస్త్రం** (nuclear physics) నలి-మేనోకెర్మి. **అణుభౌతికశాస్త్రవేత్త** (nuclear physicist) నలిమేనోకరి. **అణుమాత్రం** ఇసుమంత. సా.మా. నలి-పాటి, నలిమట్టు. **అణుచ్ఛేదం** (nuclear fission) నలి వ్రచ్చు. **అణు రియాక్టర్** (nuclear reactor) నలి మారుక్రాలుమూటు. **అణువిద్యుత్తు** (nuclear elect-ricity) నలిమెఱుం. **అణువిద్యుత్కర్మాగారం** (nuclear power-station) నలిమెఱుం వానుప్రాకం. **అణు-వైద్యం** (nuclear medicine) నలిమాన్పం. **అణుశక్తి** (atomic power) నలిబ్రోము. **అణుశక్తిచోదితం** (nu-clear-powered) నలిబ్రోం- చోపిదం. **అణుశక్తి ఆథా-రిటీ/ కమిషన్** (atomic power commission) నలిబ్రోమ్ మణియోరు. **అణుశక్తిదేశం** (nuclear power/ nuclear state) నలిబ్రోమాణియం. **అణు సంలీనం** (nuclear fusion) నలిసాళగం. **అణు-సాంకే-తికత** (nuclear technology) నలిబిసెర్మి. **అణు-సాధనం** (nuclear device) నలెస్తలి. సా.మా. నలి ఎస్తలి. **అణుసామర్థ్యం/ అణుపాటవం** (nuclear capa-bility) నలిబ్రోము చాల్బాటు.

అణ్వాయుధం (nuclear weapon) నలికైదువు. **అణ్వాయుధరాశి** (nuclear arsenal/ stockpile) నలికైదువాది.

అతర్క్యం (తర్కింపరానిది) కతింపరిది, కతింపర్ది.

అతలాకుతలం (ఆందోళనతో తలక్రిందులు కావడం) అదవదలు. సా.మా. అటిముటితనం, కళవళం, తల్లడం, తిక్కట-మక్కట.

అతి (ఎక్కువ/ మటీ ఎక్కువ అని అర్థమిచ్చే ఒక ఉపసర్గ) అడి-

అతిక్రమం/అతిక్రమణ (violation) ఎలదాఁటు. సా.మా. జవదాఁటు.

అతిక్రమించు (to violate) ఎలదాఁటు. సా.మా. జవదాఁటు, ఒత్తరించు, గుంపించు, తప్పు, తటియఁబాఱు, తలకడచు, తలమీఱు, మట్టుమీఱు, మేరమీఱు, సరికడచు.

అతిచారం (జ్యోతిష్యం : ఒక గ్రహం ఉండాల్సిన దానికన్నా ఎక్కువకాలం పాటు ఒక రాశిలో ఉండడం) పెచ్చేఁక.

అతిథి (guest) విరుందు. (సమాసంలో పూర్వావయవంగా విరున్-) **పిలవఁగా వచ్చిన అతిథి** రావింత. **పిలవకుండా వచ్చిన అతిథి** కదీవు. **అతిథిగృహం** (guest-house) విరుందిలి, కదీవిలి. **అతిథినటి** (guest artiste) విరుంద్రసి. **అతిథినటుఁడు** విరుంద్రసీను. **అతిథిపాత్ర** (guestrole) విరుందుసాతం. **అతిథిప్రసంగం** (guest lecture) విరుందు వాకోలు. **అతిథి మర్యాదలు** (hospitality) విరున్మేరికలు. **అతిథివక్త** (guest speaker) విరుందు వాకోలరి. **అతిథిసత్కారం** విరుందు పరిమేటన. **అతిథి సభ్యుఁడు** (ex-officio/ co-opted member) విరుంబాతి/ పాతీ.

అతినీలలోహిత కిరణాలు (ultraviolet rays) అడివంకౌరు హవణాలు.

అతిమాత్రం మిక్కుటం. సా.మా. ఇట్టలం, పెల్లిదం, ప్రెక్కువ.

అతిమానుషం రెమ్మీరు(వు). **అతిమానుషశక్తి** రెమ్మీరు బ్రోము.

అతిముక్తం చూ. మాధవీలత.

అతిరథుడు హేమా. సా.మా. పెందేరివాను, పెందేరువాను.

అతిరహస్యం అడిగుట్టు.

అతిలోకం ఒలమీరువు. **అతిలోక సుందరి** ఒలమీరు మిటారి.

అతివాదం అడివాటు. **అతివాది** అడివాటి.

అతివిష చూ. శృంగి.

అతిశయం పెల్లిదం. సా.మా. మిక్కిలిక.

అతిశయించు (to excel, to surpass) మించు. సా.మా. మిక్కిలు, మీరు, మూరు.

అతిశయోక్తి (exaggeration) అడివల్కు. సా.మా. మటివల్కు, మటీవల్కు.

అతిశాయి మీరువు. సా.మా. మించువు, మీరువు.

అతిసారం (diarrhea) పారుడు.

అతీంద్రియం (extrasensory) అడాతలి. **అతీంద్రియ అనుభవం** అడాతలి ఔపొందు. **అతీంద్రియ శక్తి** అడాతలి బ్రోము.

అతీతం (beyond) ఆతలి. **అతీత శక్తి** ఆతలి బ్రోము. **అతీత స్థితి** ఆతలి నిల్క.

అతీతుడు ఆతలి, ఆతలివాను. **అతీతు రాలు** ఆతలి, ఆతలిత.

అత్తరు (perfume) విజియం. సా.మా. ననాత.

అత్యంతం చాల. సా.మా. ఎంతయు, ఎంతయో, ఎంతో , కడు, కరము, చానా, తద్దయు, బల్, మిక్కిలి, శానా.

అత్యంత దారుణం/ఘోరం బల్ బకురం.

అత్యంత బాధాకరం బల్ కుందుకాను.

అత్యాచారం[1] (వేధింపులతో కూడిన హింస – atrocity అనే అర్థంలో) కాఱడి.

అత్యాచారం[2] (rape - మానభంగం అనే అర్థంలో) చెఱపం. **అత్యాచార ఆరోపణ** చెఱపపు ఎగ్గాటం. **అత్యాచారపు కేసు** చెఱపక తంప్రి. **అత్యాచార ఘటన** చెఱపపు జరుక.

అత్యాశ (greed) అడిక్రచ్చు. సా.మా. పెనుక్రచ్చు, గొంతెమ్మ కోరిక.

అత్యాశా పరుఁడు అడిక్రచ్చరి. సా.మా. పెనుక్రచ్చరి.

అత్యుష్ణం నిక్కాఁక.

అదాహ్యం కాల్పజిది. సా.మా. ఎజియర్ది, దరికొల్పరిది, మండరిది.

అదృశ్యం (invisible) కనుమఱుఁగు. సా.మా. అకపొన్నం, దిచ్చు, దిచ్చుమోము, ద్రిచ్చు, పంచబంగాళం, మఱుఁగు, మాయం, సురువు, గల్లంతు. **అదృశ్యరూపం** అకపొన్న కానువు. **అదృశ్యశక్తి** అకపొన్న బ్రోము.

అదృశ్యాకారం అకపొన్న మైగిరి.

అదృష్టం (luck) ప్రాహి. సా.మా. ప్రాయి, అనుమం, కోదక్కు, సుడి. **అదృష్టవంతుఁడు /అదృష్టశాలి** ప్రాహివాను. సా.మా. ప్రాయివాను, కోదక్కరి, సుడివాను. **అదృష్టవంతురాలు**. ప్రాహిత. సా.మా. ప్రాహివానిత, ప్రాయిత, ప్రాయివానిత, కోదక్కరిత. సుడివానిత. **అదృష్టవశాత్తు** ప్రాహి తోవున/ మున్నాకున. **అదృష్టహీనుఁడు/ అదృష్టహీనురాలు**. ప్రాహిఁడి. సా.మా. ప్రాయిఁడి, కోదక్కిఁడి, కోదక్కు మాలు(వు), సుడిమాలు(వు).

అద్దం (mirror) మాటెం, మాటియం.

అద్భుతం (marvel, excellent) జిచ్చకం.

అద్వయం/ అద్వయుడు ఇరుమాలు.

అద్వితీయం, **అద్వితీయుడు** (unparalleled) సాటిమాలు(వు). **అద్వితీయురాలు** సాటిమాలిత.

అధ్మరుడు (glutton) తిండిపోఁతు. సా.మా. బోరెంపోఁతు, మ్రింగనగొండి, మెక్కులమారి.

అద్వైతం/ అద్వైత వేదాంతం (non–dualism) ఇరుమాలిక.

అద్వైతి/ అద్వైత వేదాంతి (non–dualist) ఇరుమాలరి. **అద్వైతిని/ అద్వైత వేదాంతిని** ఇరుమాలిత.

అధఃపతనం (fall, downfall, decline) కైవాలిక. సా.మా. క్రింబాటు. పెళారం. **అధఃపతితం** కైవాలిదం, కైవాలువు. సా.మా. క్రింబాటి. పెళారిదం.

అధమం (the lowest) క్రించు. సా.మా. కీత, తట్టు, తీసికట్టు, అటారు, పాదలి.

అధమాధముఁడు కింగ్రించు. **అధముడు** క్రించు, క్రించువాను.

అధరామృతం మోవితేనియ.

అధర్మం అకపొసవు. స.మా. పొసమాలిక, పొసలేమి, పొసవిఁడికం. **అధర్మపాలన** పొసమాలు ఏల్బడి. **అధర్మ ప్రవృత్తి** పొసమాలు కాకడ. **అధర్మ వర్తన** పొసమాలు నడత.

అధర్మాత్ముఁడు పొసమాలు(వు). సా.మా. పొసలేమరి.

అధికం (excessive) ఎక్కువ. (సమాసంలో పూర్వావ-యవంగా నెఱ- నెఱా). సా.మా. ఎచ్చు, పెచ్చు, హెచ్చు, చానా, చాల, జాస్తి, ఏరాళం, హేరాళం, కోవరం, ఇట్టలం, నిట్టలం, పిండ్రం, పిచ్చలం, పొలుపు, మిక్కు-టం,మిమ్మటం, మిక్కిలి, మిగుల, ముమ్మరం, మెండు, లాఁతు, శానా, సలవ.

అధిక ధర పెచ్చువెల. **అధిక పీడనం** అడీండ్రం. **ప్రసంగం** అడివాగుడు. సా.మా. పెచ్చాటం. **అధిక మాసం** పెచ్చు-నెల.

అధిక ప్రసంగం (blabbering) వాగుడు. సా.మా. ప్రేలకం, అగడాటం, వదర్లు, రజ్జులు, పూరగింత, బీఱు, బీఱుడు.

అధిక ప్రసంగి (blabber) వాగుడుకాయ. సా.మా. వదరుబోఁతు. సా.మా. వాతరట్టు, పంచాళి, ప్రేలరి, ప్రేలుగొండి.

గమనిక : వాతన్ + రట్టు = వాతరట్టు. తన నోటి చేత బహి-రంగమైనవాఁడు. ఇది ఒక అరుదైన ప్రాచీన తెలుఁగు సమాస ఘటన.

అధిక సంఖ్య/ అధిక సంఖ్యాక వర్గం (majority) అడి-వెరసు.

అధికాదాయం (high income) అడిరాఁబడి. సా.మా. హెచ్చురాఁబడి. **అధికాదాయ వర్గం** (high-income group) హెచ్చురాఁబడి వింగడం.

అధికారం (governmental/ administrative power) మణియం, మణివం. సా.మా. పెత్తనం, చను మానం, చేకలి, రపం, హోరవు. **అధికార కాంక్ష/ అధికార దాహం/ అధికార వాంఛ** మణియ క్రచ్చు (మణేక్రచ్చు). సా.మా. మణియాబ, మణియ వైకం (మణేవైకం). **అధి కార ప్రాబల్యం/ అధికార బలం** మణియ పోతరం. **అధి కార వ్యామోహం** మణియ వాపిరి, మణేవాఁపిరి. **అధి కార దుర్మదాంధత/ అధికార మదం** మణియ కావరం. **అధికార పీఠం** మణియ మిరుందం. **అధికార యంత్రాం గం** మణియ మరాది, మణేమరాది. **అధికార స్థానం** మణియ నెలకువ. అధికారి మణియారి.

అధికుఁడు మలసుఁడు. సా.మా. కోవరుఁడు, మిమ్మ-టుఁడు, హేరాళుఁడు.

అధికృత ఏజంటు/ అధికృత డీలరు మణివిద పనుప.

అధికృతుడు/ అధీకృతుడు (authorized) మణివిదం, మణివిదుఁడు.

అధిక్షేపకుఁడు మిడిదెప్పరి. **అధిక్షేపం/ అధిక్షేపణ** మిడి దెప్పు. **అధిక్షేపించు** మిడిదెప్పు.

అధిగమించు (to surpass) మించు. సా.మా. ఎగ దాఁటు.

అధిగామి మించువు. సా.మా. ఎగదాఁటువు.

అధిదేవత మిడివేల్పు, మిడిజేజి.

అధినాథుడు పైదొర.

అధినేత (chief) పై-పరికాను. సా.మా. మిడిపరికాను.

అధిపతి/ అధిపుడు (head-honcho) ఒడయ.

అధిపురాలు ఒడయురాలు.

అధిరోహకుఁడు ఎగువారువు.

అభిరోహణం ఎగువారకం.

అభిరోహించు ఎగువారు. **అభిరోహితం** ఎగువారిదం.

అభివేత్త మున్మనువరి.

అభివేదనం మున్మనువు.

అభిష్మాత సతివాను.

అభిష్మానం మిడివానికం.

అభిష్మించు సతిల్లు. సా.మా. సతించు. సతివానిల్లు.

అభిష్మితం సతించిదం.

అభిష్మించు

అధీనం లోను. సా.మా. చేవాటు, చేవలతి, లోఁగరం, దరిఁబెట్టుకోలు, దక్కోలు.

అధీరం అరవాయి. **అధీరత** అరవాయితనం.

అధీశుడు/ అధీశ్వరుడు (చూ. అధినాథుఁడు)

అధునాతనం (modern) ఇందీవలి. **అధునాతన ఉపకరణం/ పరికరం/ సాధనం** ఇందీవలి ఎస్తలి. **అధునాతన కట్టడం/ భవనం** ఇందీవలి కట్టడం. **అధునాతన ప్రపంచం** ఇందీవలి ఒలవు. **అధునాతన భావాలు** ఇందీవలి మెదలాలు. **అధునాతన సౌకర్యాలు** ఇందీవలి మైమాయిలు. సా.మా. ఇందీవలి అనువుబాట్లు/ అనువరాలు.

అధైర్యం బేలతనం.

అధోగతి క్రించు ఔకడ, క్రించౌకడ. **అధోజగత్తు/ అధః ప్రపంచం/అధోప్రపంచం** క్రీనొలవు. **అధోముఖం** క్రీవాటం.

అధ్యక్ష అధికారాలు (presidential powers) ఎకిమీని మణియాలు. **అధ్యక్ష తరహా పాలన** ఎకిమీనంటి ఏల్బడి **అధ్యక్షత** ఎకిమీనికం **అధ్యక్ష పదవి** ఎకిమీను ఐమి. **అధ్యక్ష పాలన** ఎకిమీని ఏల్బడి. **అధ్యక్ష ప్రస్వామ్యాలు** (presidential privileges) ఎకిమీని మైమాయికలు. **అధ్యక్ష హయాం** ఎకిమీని ఏల్తజి. **అధ్యక్ష హోదా** ఎకిమీను సపాట. **అధ్యక్ష భవనం** (presidential palace) ఎకిమీని సపారం.

అధ్యక్షుడు (president) ఎకిమీను. సా.మా. హెకిమీను. **అధ్యక్షురాలు** ఎకిమీనిత. సా.మా. హెకిమీనిత.

అధ్యయనం (study) చదువరం, చదువానికం. **అధ్యయన కర్త** . సా.మా. చదువరకాను. **అధ్యయన కేంద్రం** (study centre) చదువరాణం. **అధ్యయన పర్యటన/ యాత్ర** (study tour) చదువరపు మలయిక/ మలైక. **అధ్యయనబృందం** (study team) చదువర(పు) జట్టు. **అధ్యయన మండలి** చదువర(పు) మావటం. **అధ్యయన మందిరం/ శాల** చదువర ప్రాకం. **అధ్యయన శాఖ** చదువర లేట.

అధ్యాత్మం (spiritual) తరుతేను. **అధ్యాత్మపథం/ అధ్యాత్మ మార్గం** తరుతేని క్రేవ. **అధ్యాత్మపీఠం** తరుతేని మిరుందం. **అధ్యాత్మప్రధానం** తరుతేను వంచం. **అధ్యాత్మ బోధ** తరుతేని దరివల్కు. **అధ్యాత్మవిద్య** తరుతేని నేర్మి. **అధ్యాత్మవేత్త** తరుతేనితెలి.

అధ్యాపక ఉద్యోగం (lecturer post) గఱపరి కొలువు సా.మా. గఱపరం. **అధ్యాపక నియామకం** గఱపరి కోల్గారం. **అధ్యాపక పదవి** గఱపరి క్రేణి. **అధ్యాపక పీఠం** గఱపరి మిరుందం. **అధ్యాపక స్థానం** గఱపరి నెలకువ. **అధ్యాపక బృందం** గఱపరుల జట్టు సా.మా. గఱపరిగం. **అధ్యాపక విధులు** గఱపరి వలుసులు. **అధ్యాపక సేవాకాలం** గఱపరి కొలువరం. **అధ్యాపకుడు** గఱపరి. **అధ్యాపకురాలు** గఱపరి, గఱపరిత. **అధ్యాపన/ అధ్యాపనం** గఱపకం.

అధ్యాపనీయం గఱపల్వి.

అధ్యాపించు గఱపించు.

అధ్యాపితం గఱపిదం.

అధ్యాయం (chapter) సంచం. సా.మా. విరపం, వల్లెవీటు. **అధ్యాయకర్త/ అధ్యాయ రచయిత** సంచకాను. **అధ్యాయ ప్రారంభం** సంచపు మొదలు. **అధ్యాయ బోధన** సంచపు దరివల్కు.

అధ్యాయాంతం సంచమర్తి. సా.మా. సంచపు చివరు.

అధ్యాయీకరణం (chapterization) సంచగింపు, సంచగింత.

అధ్యాయీకరించు (to chapterize) సంచగించు.

అధ్యారోపం మీఁదుమోపు.

అధ్యారోపించు (లేని లక్షణాన్ని ఉన్నట్లు అంటఁగట్టడం) మీఁదుమోఁపు. **అధ్యారోపితం** మీఁదుమోఁపిదం.

అధ్యేత (అధ్యయనం చేసేవాఁడు) చదువరకాను.

అనంత చూ. కచ్చుర.

అనంతం/ అనంతుడు (infinite) కడమాలు(వు).

అనంతరం తరువాత. సామా. పదపడి, పిదప, పిమ్మట, పైన, మీఁద. **అనంతర కాలం** తరుకారు. సా.మా. మలి కారు, పిదపకారు.

అనంతరీణం పిమ్మటి. అనంతరీణుఁడు, పిమ్మటుఁడు. సా.మా. తరుకారీను, మలికారీను. **అనంతరీణురాలు** పిమ్మటురాలు. సా.మా. తరుకారిత, మలికారిత.

అనతి అసిపాటి. సా.మా. కొలఁది. అనతికాలం అసి కారు. **అనతిదూరం** అసికెళవు.

అనధ్యాయం ఆటవిడుపు.

అనన్యం ఆమట్టు. **అనన్యసాధ్యం** ఒరుబిందం.

అనపత్యత (issueless-ness) పట్టిలేమి. పటిలేమి. సా.మా. పటిమాలిక.

అనపత్యుఁడు పట్టిమాలు(వు). పటిమాలు(వు). **అనప-త్యురాలు** పట్టిమాలిత, పటిమాలిత.

అనభిజ్ఞుఁడు నేరఁబోఁతు. సా.మా. తెలియమరి, తెలి-యమిటి, తెలీమరి, తెలీమిటి, తెలియణి, ఎఱుఁగణి, ఎర్గణి.

అనర్గళం (fluent) గలారు. **అనర్గళ ఉపన్యాసం/ ప్రసంగం** గలారు వాకోలు. **అనర్గళత్వం** (fluency) గలారుతనం. సా.మా. గలారం. **అనర్గళ భాషణ** గలారు మాటకం. **అనర్గళ వక్త** గలారు వాకోలరి.

అనర్థం చెఱుపు. సా.మా. చేటు, కీడు, ముప్పు. **అనర్థ దాయకం** చెఱుపుకాను. సా.మా. చేటుకాను.

అనవసరం (unnecessary) అకక్కఱ.

అనశ్వరం (ever-lasting) పొకాలిండి, పొకాలిఁడి. సా.మా. పొడమాయణి, బ్రూయణి.

అనహంకారం/అనహంకృతి అకహేను, అకహేన్. సా.మా. అకహేనం, అకహేనుకం, హేనిఁడికం.

అనాకారి (ugly woman/girl) ఎబ్బరాసి, ఎబ్రాసి.

అనాగరికత్వం (barbarity) ద్రాబతనం. **అనాగరిక జాతి** (a barbarian race/ tribe) ద్రాబ త్రేసు. **అనాగరికుఁడు** (barbarian) ద్రాబ, ద్రాబవాను. **అనా-గరికురాలు** ద్రాబతి. సా.మా. ద్రాబెత, ద్రాబరాలు.

అనాచారం గరుసులేమి. సా.మా. గరుసుమాలిక, గరు-సిఁడికం.

అనాచారి గరుసులేమరి. సా.మా. గరుసుమాలు(వు), గరుసిఁడి.

అనాథ (orphan) కైవిడ, కైవీడ సా.మా. గేగోరి. **అనాథ శరణాలయం/ అనాథాశ్రమం** (orphanage) కైవిడిలి, కైవీడిలి.

అనాదరణ/ అనాదరం ఎగ్గం.

అనాదరించు ఎగ్గించు.

అనాది మొదల్ముందు. సా.మా. మొదలుమాలు, మొదల్మాలు.

అనాదినిధనుఁడు మొదలంచుమాలువు.

అనాధికారికం (unofficial) అకమణ్యాప.

అనామకం (anonymous) పేరుమాలు, పేర్మాలు. సా.మా. పేరుబైజటి, పేర్బైజటి. **అనామక ఉత్తరం** పేరుమాలు కమ్మ. **అనామక ప్రదేశం** పేరుమాలు చోటు. **అనామక వ్యక్తి** పేరుమాలువు. **అనామక సంస్థ** పేరుమాలు మైతి.

అనామకుఁడు (anonymous) పేరుమాలువు. సా.మా. పేరూరుమాలు(వు).

అనాయకం (leaderless) పరికానిఁడి. సా.మా. పరికానుమాలు(వు).

అనాయాసం పాటుమాలు.

అనారోగ్యం (ill–health) నలఁత. **అనారోగ్య కారణం** నలఁత కతం.

అనార్యం అకమిహి, మిహిలాతి. **అనార్య వర్తన** అకమిహి నడత.

అనార్యుడు అకమిహివాను. **అనార్యురాలు** అకమిహిత.

అనార్షం దుటిలాఁతి.

అనాలోచితం నెఱమాలు. **అనాలోచితత్వం** నెఱమాలిక.

అనాస (Ananas comosus) మొగలి పనస.

అనావృష్టి (drought) వఱపు. సా.మా. కాటకం, నిట్టు.

అనిత్యం అకలకారు. సా.మా. అకప్పసం.

అనిదంపూర్వం క్రోవైనం.

అనియతం (informal) అలవోక.

అనిర్వచనీయం నిఱువల్కరిది. సా.మా. నిఱువల్కాతలి. **అనిర్వచనీయ అనుభూతి** నిఱువల్కరాని సవింత.

అనివార్యం (inevitable) తప్పింపరిది. **అనివార్య అవసరం** తప్పని అక్కఱ. **అనివార్య కారణం** తప్పింపరాని కతం. **అనివార్య పరిస్థితి** తప్పుకోరాని ఐనిల్క.

అనిశ్చితం (uncertain) ఊగిస. సా.మా. అకనిక్కరం, అకనేటు.

అనిశ్చితి (uncertainty) ఊగిసలాట. సా.మా. గుంజాటన.

అనుకరణ (imitation) ప్రూడన.

అనుకర్త ప్రూడరి.

అనుకరణీయం ప్రూడలవి.

అనుకరించు (to imitate) ప్రూడించు. సా.మా. పురుడించు, పురుణించు, పెరయు.

అనుకృతం ప్రూడిదం.

అనుకృతి (imitation piece) ప్రూడింత. సా.మా. ప్రూడం.

అనుకూలం (favourable) అనువు. సా.మా. అత్తు, ఒద్దిక, పొనరు, నోవిక, వంటు, వాటం. **అనుకూల దశ** అనువైన తాపిక. **అనుకూల పరిస్థితి** అనువైన ఐనిల్క. **అనుకూల వర్గం** అనువైన వింగడం.

అనుకూలత అనువు, అనువుబాటు. సా.మా. పొనుబాటు.

అనుకూలించు అనువుపడు. సా.మా. కూడివచ్చు, కలిసి వచ్చు, అచ్చివచ్చు, ఒడఁగూడు, వలనొప్పు, పొసఁగు, వాటపడు, వాటమగు, వీలుపడు, వీలగు.

అనుకూలుఁడు అనువరి. **అనుకూలురాలు** అనువరి. సా. మా. అనువరిత, అనువురాలు.

అనుక్రమణిక (index or contents) బారిక.

అనుక్రమం సరవి. సా.మా. స్రావి.

అనుక్షణం ఱెప-ఱెప్పాట. సా.మా. ఱెప-ఱెప్పాటన్.

అనుగ్రహం (God's/guru's/boss' grace) సాకతం. సా.మా. కోదోఁటు, పొందుకొల్పు.

అనుగ్రహ భాషణం సాకత వాక్రువ్పు.

అనుగ్రహవంతుఁడు సాకతవాను. సాకతి. **అనుగ్రహవంతురాలు** సాకతురాలు.

అనుగ్రహించు సాకతించు. సా.మా. కోదోఁటు, పొందు కొల్పు.

అనుగృహీతుఁడు సాకతపాదు. సా.మా. కోదోఁటుపాదు.

అనుగ్రాహి సాకతకాను. సా.మా. కోదోఁటరి, పొందు-కొల్పరి.

అనుచరత్వం ఎయ్దరం.

అనుచరుడు ఎయ్దరి సా.మా. తొడరువు, వెన్నంటువు. **అనుచరురాలు** ఎయ్దరిత.

అనుచితం (improper) ఎబ్బెట్టు. సా.మా. పొచ్చెం, రక్కిస. **అనుచిత ప్రవర్తన** ఎబ్బెట్టు నడవడి/నడత. **అనుచిత భాషణ** ఎబ్బెట్టు మాటకం. **అనుచిత పద్ధతి** పొచ్చెపు కైవడి. **అనుచిత విభాగం** పొచ్చెపు విడదీఁత.

అనుదినం నానాడు. **అనుదినపు** నానాటి.

అనునయం బుజ్జగం, బుజ్జవం. సా.మా. ఊరార్పు, ఓదార్పు, కుస్తరం, కుస్తరింపు. బుజ్జగింపు.

అనునయించు (to console) బుజ్జగించు. సా.మా. ఊరార్చు, ఊరడించు, ఓదార్చు, కుస్తరించు.

అనునాసికం (nasal) నంగి.

అనునాసికాక్షరం నంగి-వ్రాయి.

అనునాసికోచ్చారణ నంగి పలుకుబడి.

అనుపానం (ఆయుర్వేదంలో - ఒక మందుతో పాటు కలిపి పుచ్చుకోవలసినది. ఉదా: కొన్ని మందుపొడుల్ని తేనెలోను, మఱికొన్నిటిని పాలలోను లేదా మజ్జిగలోను కలిపి పుచ్చుకోవాలి. ఇక్కడ తేనె, పాలు మొ॥వి అనుపానాలు). కలానిక.

అనుబంధం (affiliation) కొలంకె. **అనుబంధ పత్రిక** (magazine supplement) తోడ్తోడి తరాంకు. **అనుబంధ రంగాలు** (allied sectors) తోడ్తోడి పనిబైళ్ళు.

అనుబంధాలు (human bonds/ ties) కొలంకెలు.

అనుబంధించు కొలంకించు. **అనుబంధితం/ అనుబద్ధం** కొలంకిదం.

అనుభవం (experience) ఔపొందు. సా.మా. ఔపొంతం, దూకోలు. **అనుభవజ్ఞానం** ఔపొందెఱుక. **అనుభవనీయం** ఔపొందలవి. **అనుభవయోగ్యం** ఔపొందుపాదు. **అనుభవశాలి/ అనుభవజ్ఞుఁడు** ఔపొందువాను. **అనుభవజ్ఞురాలు** ఔపొందురాలు.

అనుభవించు (to experience) ఔపొందు. సా.మా. దూకొను, బావుకొను. **అనుభవిత/ అనుభావి** ఔపొందరి.

అనుభూతం ఔపొందిదం.

అనుభావం తరుమెదలం.

అనుభూతి (feeling) సవింత. **అనుభూతిల్లు** (to feel) సవిల్లు. (సమాసంలో పూర్వావయవంగా సవి-).

అనుమతి (permission) సెలవు. సా.మా. చేనీవి, సరాటం. **అనుమతి గలవాఁడు** సెలవరి. **అనుమతిదాత** సెలవుకాను.

అనుమతిపత్రం[1] (license) వల్లెం.

అనుమతిపత్రం[2] (admit card) సరాటిక.

అనుమతించు (to permit) వల్లెమిచ్చు. సా.మా. సెలవిచ్చు, చేనీవి ఇచ్చు, సరాటించు.

అనుమతం సెలవిదం. సా.మా. సరాటిదం.

అనుమానం (inference – ఒక ఆధారాన్ని బట్టి ఇలా అయి ఉండవచ్చుననే ఊహ. ఉదా: పొగ ఉంది కాఁబట్టి నిప్పుకూడా ఉండే ఉండాలి). బిమ్మిటి.

అనుమాన పిశాచి బిమ్మిట్ల బూచి.

అనుమాన ప్రమాణం బిమ్మిటి కొలమానం.

అనుమానించు (to infer, to doubt) బిమ్మిటించు.

అనుమానించేవాఁడు బిమ్మిటికాను.

అనుమానితం బిమ్మిటిదం.

అనుయాయి చూ. అనుచరుఁడు.

అనురక్త హృదయుఁడు కెలవరి. సా.మా. కెలవాను.

అనురక్తి కెలవు.

అనురాధా నక్షత్రం చెలిమి చుక్క. సా.మా. చెల్మి, దోరణం.

ఆత్మనేపదం (self–voice) తాఁజైవు. (ఉదా: చేశాను – **పరస్మైపదం** ; చేసుకున్నాను – **ఆత్మనేపదం**).

ఆత్మన్యూనత (inferiority complex) క్రించుబాటు. **ఆత్మన్యూనతను కలిగించే** క్రించుబాటుకాను.

ఆత్మన్యూనతాభావం (inferiority complex) క్రించుబాటు.

ఆత్మన్యూనతాభావుకుఁడు క్రించుబాటి. **ఆత్మన్యూనతాభావుకురాలు** క్రించుబాటిత.

ఆత్మపరిశీలన (introspection) లోఁదేఱిచూడ్కి.

ఆత్మపురుష (grammar – Fourth person) తామంకం ఉదా: తాను, తాము అనే సర్వనామాలకు వచ్చే క్రియారూపాలు.

ఆత్మవంచన (self–deciet/ self–deception) తనుమ్రుచ్చిలిక. సా.మా. తన్ముచ్చిలిక.

ఆత్మవంచకుఁడు, **ఆత్మవంచకురాలు** (self–deciever) తనుమ్రుచ్చు.

ఆత్మవిమర్శ (self–critique) తనుమెండీట. **ఆత్మవిమర్శకుఁడు**, **ఆత్మవిమర్శకురాలు** (self–critic) తన్మెండీటరి. **ఆత్మవిమర్శనాత్మకం** (self–critical) తన్మెండీడు(వు).

ఆత్మసాక్షి (conscience) లోనిచూపఱ, లోఁజూపఱ. **ఆత్మసాక్షిమంతుఁడు** లోఁజూపఱవాను. **ఆత్మసాక్షిరహితుఁడు** లోఁజూపఱమాలు(వు).

ఆత్మసుఖం/ ఆత్మసౌఖ్యం తానుక మెలపు.

ఆత్మస్తుతి రజ్జు. సా.మా. రజ్జాటం, తనుఁగైవారం, తన్గైవారం. **ఆత్మస్తుతిపరుఁడు** రజ్జులమారి. సా.మా. తన్గైవారి.

ఆత్మస్తుతీ, **పరనింద** తన్గైవారమూ, ఒరుఁదూర్పారమూ.

ఆత్మస్థానం (జ్యోతిష్యంలో - జాతక లగ్నం) తన్నెలవు.

ఆత్మస్వరూపం తన్గానువు.

ఆత్మస్వరూపి తన్గానువరి.

ఆత్మహంత, **ఆత్మహంత్రి** (suicide victim) తాదోరువు.

ఆత్మహత్య (suicide) తాఁజావు. సా.మా. తాదోరు, తాదోరిక. **ఆత్మహత్య ఒప్పందం** (suicide pact – అందఱమూ కలిసి చనిపోదామని మాట్లాడుకోవడం) తాదోరు అనుకోలు. **ఆత్మహత్య చేసుకొను** తాదోరు.

ఆత్మహత్యాపాతకం తాదోరు కావళం.

ఆత్మహత్యా ప్రయత్నం (suicide attempt) తాదోరు కడంక.

ఆత్మహత్యా లేఖ (suicide note) తాదోరాంకు. సా. మా. తాదోరు కమ్మ.

ఆత్మహత్యాసదృశం (suicidal) తాఁజావంటి.

ఆత్మాధిక్య భావన (superiority complex) హెచ్చు-బాటు. **ఆత్మాధిక్య భావనను కలిగించే** హెచ్చుబాటు-కాను.

ఆత్మాధిక్య భావుకుఁడు హెచ్చుబాటి.

ఆత్మానుభవం (self-realization) తానౌపొందు. **ఆత్మానుభవం పొందినవాఁడు** తానౌపొందరి.

ఆత్మానుభూతి తానుక సవింత.

ఆత్మాభిమానం తనుమెచ్చు.

ఆత్మాభిమాని, **ఆత్మాభిమానిని** తనుమెచ్చరి, తనుమెచ్చు-వు. సా.మా. తన్మెచ్చరి.

ఆత్మీయత తారీనికం.

ఆత్మీయం/ ఆత్మీయుడు/ ఆత్మీయురాలు తారీను.

ఆత్మోద్ధరణ తన్దేర్పు. **ఆత్మోద్ధారకుఁడు** తన్దేర్పి.

ఆత్యంతికం (extreme) కోపారు. **ఆత్యంతిక స్థితి** కోపారు నిల్క. ఆత్యంతికత (extremity) కోపారిమి. సా.మా. కోపారిక, కోపారుతనం.

ఆత్యంతిక పార్శ్వాలు (extreme ends) కోపారు ప్రక్కాలు.

ఆత్యంతికవాదం (extremism) కోపారువాటు. **ఆత్యంతికవాద అభిప్రాయాలు** (extremist view-points) కోపారువాటు ఎంచికలు. **ఆత్యంతికవాద కార్య-కలాపాలు** (extremist activities) కోపారు పని-మారాలు. **ఆత్యంతికవాద భావాలు** కోపారు మెదలాలు. **ఆత్యంతికవాద భావజాలం** కోపారు మెదలాది. **ఆత్యంతిక వాద సందేశం** కోపారు వేగు. **ఆత్యంతికవాద సంస్థ** (ex-tremist organization) కోపారువాటు మైతి.

ఆత్యంతికవాది/ తీవ్రవాది (extremist) కోపారువాటి.

ఆత్యయికం (emergent) హుటాహుటి. **ఆత్యయిక స్థితి** (emergency) హుటాహుటి నిల్క.

ఆత్రగొట్టు ఆవురి, ఆవురవాను. సా.మా. తొదలారి, తొదలువాను.

ఆత్రుత ఆవురం. సా.మా తొదలు, పదటు.

ఆదరణ/ ఆదరం నెమ్మి. **ఆదరపాత్రుఁడు** నెమ్మిపాదు. **ఆదర పూర్వకం** నెమ్మికలగం.

ఆదరించు నెమ్మిజూపు.

ఆదరువు/ ఆధరువు (అన్నంలో కలుపుకునే ఏ పదార్థ-మైనా) నంజు.

ఆదర్శం (ideal) మేల్బారు. **ఆదర్శవంతం** మేల్బారిటి.

ఆదర్శవాదం (idealism) మేల్బారువాటు.

ఆదర్శవాది (idealist) మేల్బారువాటి.

ఆదా (saving) పొదుపు. సా.మా. కాపాయం.

ఆదాయం (income) రాఁబడి. **ఆదాయ వ్యయాలు** రాఁబడి వెచ్చాలు. **ఆదాయప్పన్ను** (income tax) రాఁబడిపన్ను. సా.మా. పంగం. **ఆదాయప్పన్నుశాఖ** (income tax department) రాఁబడిపన్ను లేట. **ఆదాయప్పన్ను శాఖ కార్యాలయం** (income tax department office) రాఁబడిపన్ను లేట కెల్సమిలి. **ఆదాయ రహితుఁడు** రాఁబడిమా(లువు).

ఆది (start, beginning) మొదలు. సా.మా. ఏరి, తొలి, తొలుతటి. చూ ఆరంభం, ప్రారంభం. **ఆదికవి**

తొలిపోహి. **ఆదికావ్యం** తొలి కావింత. **ఆదిగురువు** తొలి కాంచువు.

ఆదిమం (primitive) మొటారు.

ఆదిమధ్యాంతాలు మొదల్-నడిమర్తులు.

ఆదిమ యుగం మొటారం. **ఆదిమ మానవుడు** మొటారు రెంచ. **ఆదిమ మానవురాలు** మొటారు రెంచిత.

ఆదిష్టుఁడు (ఆదేశింపఁబడినవాఁడు) ముదలవాను.

ఆదేశం (comand, order, ordinanace) ఉత్తరువు, ఉత్తర్వు.

ఆదేశ-నియంత్రణల వ్యవస్థ (command and control system) ఉత్తర్వు-కట్టళ్ళ అమరం. సా.మా. ఉత్తర్వదుపుల అమరం.

ఆదేశానుసారం ఉత్తరువైనం.

ఆదేశానుసారి ఉత్తరువైని.

ఆదేశించు (to order) ఉత్తర్వులిచ్చు.

ఆద్యం (primeval) మునుముందటి.

ఆద్యుడు (pioneer – ఏదైనా ఒక రంగంలో మొట్ట మొదటిసారిగా తెగించి ఒక పూనిక చేసినవాఁడు) మునుముందరి.

ఆద్యంతం[1] మొత్తం.

ఆద్యంతం[2] (జ్యోతిష్యంలో star–duration) పొడుగూతాం.

ఉదాహరణకి : **ఋక్షాద్యంతం** = మిలార(పు) పొడుగూతాం. (అంటే - ఒక నక్షత్రం మీఁద జాబిలి ఉండడం మొదలుపెట్టినప్పటి నుంచి ఆయన మఱో నక్షత్రానికి తరలిపోయే దాకా గడిచిన సమయం)

ఆధరువు/ ఆదరువు (అన్నంలో కలుపుకు తినే పదార్థం) నంజు. సా.మా. సాదకం.

ఆధారం[1] (ఆశ్రయమనే అర్థంలో) ఆనకం. సా.మా. ఆనిక, నీడిలి, ప్రాపు, పట్టుకొమ్మ, ఊతం, ఊతకోల, ఓరగట్టు.

ఆధారం[2] (evidence - సాక్ష్యంగా పనికొచ్చే వస్తువనే అర్థంలో) కరివందం. సా.మా. పట్టీవి. **ఆధార రహితం** కరివందమాలు. **ఆధార సహితం** కరివందరి.

ఆధారాలు (evidences) కరివందాలు.

ఆధారితం, **ఆధారితుఁడు**, **ఆధారితురాలు** (dependent) ఆనిదం, ఆనరి. సా.మా. ప్రాపరి.

ఆధికారికం (official) మణియాప. **ఆధికారిక నివాసం** మణియాప కొఱలకం. **ఆధికారిక ప్రకటన** మణియాప చాటన. **ఆధికారిక ప్రచురణ** మణియాప వెల్వరణ. **ఆధికారిక ప్రతినిధి** మణియాప ఎడకాను. **ఆధికారిక ముద్ర** మణియాప హత్తు. **ఆధికారిక వాహనం** మణియాప హుమాయి/ హుమాయ్.

ఆధిక్యం (superiority, supremacy) హెచ్చుదనం. సా.మా. మించుదల, మీఱిక.

ఆధిక్యవాదం (supremacism) హెచ్చుదనవాటు. **ఆధిక్యవాది** (supremacist) హెచ్చుదనవాటి. **ఆధిక్యవాద పూరితమైన** హెచ్చుదనాప.

ఆధిదైవికం కోఁజేత.

ఆధిపత్యం (domination, authority) పెత్తనం. **ఆధిపత్యధోరణి** (authoritarianism) పెత్తన వాల్కం. **ఆధిపత్యవాదం** పెత్తనవాటు. **ఆధిపత్యవాది** పెత్తనవాటి. **ఆధిపత్యపూరితం** పెత్తనాప. **ఆధిపత్య భావజాలం** (supremacist ideology) పెత్తన మెదలాది.

ఆధిభౌతికం ఐందాప.

ఆధునికం (modern) ఇందీవలి. **ఆధునిక కాలం** ఇందీవలి కారు. **ఆధునికత** ఇందీవలికం. **ఆధునిక పద్ధతులు** ఇందీవలి కైవళ్ళు. **ఆధునిక పరిభావన** (modern concept) ఇందీవలి సవితటం/ సవీతటం. **ఆధునిక పరిశోధనలు** ఇందీవలి నెమకులు/ నెమకాటాలు. **ఆధునిక ప్రపంచం** ఇందీవలి ఒలవు. **ఆధునిక భావాలు** ఇందీవలి మెదలాలు. **ఆధునిక మానవుఁడు** ఇందీవలి రెంచ. **ఆధునిక యంత్ర నాగరికత** ఇందీవలి క్రాల్మాటు తీరుంటం. **ఆధునిక యంత్రాలు** ఇందీవలి క్రాల్మాటులు. **ఆధునిక యుగం** ఇందీవలి ఎడాయి. **ఆధునిక యువతి** ఇందీవలి పడుచు. **ఆధునిక రంగం** ఇందీవలి చేబైలు. **ఆధునిక విద్య** ఇందీవలి చదువు/ నేర్మి. **ఆధునిక విద్యావిధానం** ఇందీవలి చదువుల కైవడి. **ఆధునిక వైద్యం** ఇందీవలి మాన్పం. **ఆధునిక వ్యవస్థ** ఇందీవలి అమరం. **ఆధునిక సమాజం** ఇందీవలి కూటం. **ఆధునిక సాంకేతికత** ఇందీవలి బిసెటిమి/ బిసెర్మి. **ఆధునిక సాహిత్యం** ఇందీవలి వ్రాయాది. **ఆధునిక సాహిత్యకారులు** ఇందీవలి వ్రాయాదికానులు. **ఆధునిక సిద్ధాంతం** ఇందీవలి కడఁదేల్మి. **ఆధునికీకరణ** (modernization) ఇందీవలింపు. **ఆధునికీకరించు** (to modernize) ఇందీవలించు. **ఆధునికీకర్త** (modernizer) ఇందీవలింపరి. **ఆధునికీకృతం** (modernized) ఇందీవలిదం.

ఆధ్యాత్మికం (spiritual) తరుతేని. **ఆధ్యాత్మిక అనుబంధం** తరుతేని కౌలంకె. **ఆధ్యాత్మిక అన్వేషణ** తరుతేని వెదుకులాట/ వెదుకాటం. **ఆధ్యాత్మిక అన్వేషకుఁడు** తరుతేని వెదుకరి. **ఆధ్యాత్మిక అన్వేషకురాలు** తరుతేని వెదుకరిత. **ఆధ్యాత్మిక అర్థం** తరుతేని తెల్లం. **ఆచరణలు** తరుతేని కాసల్పులు/ కాసల్పనలు. **ఆధ్యాత్మిక ఆసక్తి** తరుతేని హాళి. **ఆధ్యాత్మిక ఉద్గ్రంథం** తరుతేని ప్రెనాంకం. సా.మా. తరుతేని ప్రెన్నోలు. **ఆధ్యాత్మిక ఉత్సవం** తరుతేని సాకం. **ఆధ్యాత్మిక కార్యకలాపం** తరుతేని పనిమారం. **ఆధ్యాత్మిక కార్యక్రమం** తరుతేని కానాటం. **ఆధ్యాత్మిక కార్యశాల** (spiritual workshop) తరుతేని పనిప్రాకం. **ఆధ్యాత్మిక కుటుంబం** తరుతేని లెంబి. **ఆధ్యాత్మిక కృషి** తరుతేని పనిపాటు/ పాటుపడిక. **ఆధ్యాత్మిక గురువు** తరుతేని కాంచువు. **ఆధ్యాత్మిక గ్రంథం** తరుతేని పొత్తం/ ఆంకం/ నోలు. **ఆధ్యాత్మిక చింతన/ ఆధ్యాత్మిక విచారం** తరుతేని తలపోత. **ఆధ్యాత్మిక ఛానల్** తరుతేని వెల్పారిక. **ఆధ్యాత్మిక జీవనం** తరుతేని బ్రదిమానం. **ఆధ్యాత్మికత** తరుతేను. **ఆధ్యాత్మికతా కేంద్రం** తరుతేని నటారం. **ఆధ్యాత్మికతా నిలయం** తరుతేని నెలవు. **ఆధ్యాత్మిక తపన/ ఆధ్యాత్మిక తృష్ణ** తరుతేని ఆబ. **ఆధ్యాత్మిక తరగతులు** తరుతేని తరఁగదులు. **ఆధ్యాత్మిక తేజస్సు** తరుతేని మిసిమి. **ఆధ్యాత్మిక దేశం** తరుతేని సీమ. **ఆధ్యాత్మిక దృక్కోణం/ ఆధ్యాత్మిక దృక్పథం/ ఆధ్యాత్మిక దృష్టి** తరుతేని కనురోక/ కన్రోక. **ఆధ్యాత్మిక పత్రిక** తరుతేని తరాంకు. **ఆధ్యాత్మిక పథం/ ఆధ్యాత్మిక మార్గం** తరుతేని త్రోవ. **ఆధునిక పరిభాష** తరుతేని వివాయరం. **ఆధ్యాత్మిక పరిశోధన** తరుతేని నెమకాటం. **ఆధ్యాత్మిక పర్వదినం** తరుతేని పండుగ. **ఆధ్యాత్మిక పాఠకుఁడు** తరుతేని చదువరి. **ఆధ్యాత్మిక పాఠకురాలు** తరుతేని చదువరిత/ చదువిత. **ఆధ్యాత్మిక పాఠకవర్గం** తరుతేని చదువరికం. **ఆధ్యాత్మిక పురోగతి/ ఆధ్యాత్మిక ప్రగతి** తరుతేని ముందంజ. **ఆధ్యాత్మిక ప్రచురణ** తరుతేని అచ్చువేత/ వెల్వరణ. **ఆధ్యాత్మిక ప్రచురణ కర్త** తరుతేని అచ్చువేతరి. **ఆధ్యాత్మిక ప్రదేశం/ ఆధ్యాత్మిక స్థలం** తరుతేని చోటు. **ఆధ్యాత్మిక ప్రభావం** తరుతేని హత్తరం. **ఆధ్యాత్మిక ప్రవచనం** తరుతేని వాక్రుప్పు. **ఆధ్యాత్మిక ప్రవాచకుఁడు/ ఆధ్యాత్మిక ప్రవాచకురాలు** తరుతేని వాక్రుప్పరి. **ఆధ్యాత్మిక ప్రశాంతి** తరుతేని ఐనెమ్మనం. **ఆధ్యాత్మిక ప్రసంగం** తరుతేని వాకోలు.

ఆధ్యాత్మిక ప్రస్తావనలు తరుతేని మోకలు. **ఆధ్యాత్మిక బోధ/ ఆధ్యాత్మికోపదేశం** తరుతేని దరివల్కు. **ఆధ్యాత్మిక భావజాలం** తరుతేని మెదలాది. **ఆధ్యాత్మిక భావాలు** తరుతేని మెదలాలు. **ఆధ్యాత్మిక భాష్యం** (spiritual interpretation) తరుతేని తాఁబల్కు. **ఆధ్యాత్మిక వ్యాఖ్యానం** (spiritual commentary) తరుతేని మీఁదువల్కరం. **ఆధ్యాత్మిక భూమి** తరుతేని నేల/ పారి. **ఆధ్యాత్మిక మహాపురుషుఁడు** తరుతేని పేరెంచ/ పేరెంచవాను. **ఆధ్యాత్మిక మహామహురాలు** తరుతేని పేరెంచిత. **ఆధ్యాత్మిక యాత్ర** తరుతేని వైదర్లం. **ఆధ్యాత్మిక యుగం** తరుతేని ఎడాయి. **ఆధ్యాత్మిక రంగం** తరుతేని చేబైలు. **ఆధ్యాత్మిక రచన** తరుతేని సంతరం. **ఆధ్యాత్మిక రచయిత** తరుతేని వ్రాతరి. **ఆధ్యాత్మిక లోకం** తరుతేని ఒలవు. **ఆధ్యాత్మిక వంశం** తరుతేని కందోలి/ చాలు. **ఆధ్యాత్మిక విద్య** తరుతేని నేర్మి. **ఆధ్యాత్మిక విషయాలు** తరుతేని ఎడాటాలు. **ఆధ్యాత్మికవేత్త** తరుతేని తెల్సరి. **ఆధ్యాత్మిక వేదాంతం** తరుతేని కాకడ. **ఆధ్యాత్మిక వేదాంతి** తరుతేని కాకడారి. **ఆధ్యాత్మిక వేదిక** తరుతేని జగిల. **ఆధ్యాత్మిక వ్యక్తి** తరుతేని రెంచ. **ఆధ్యాత్మిక వ్యక్తిత్వం** తరుతేని వేదారిమి. **ఆధ్యాత్మిక శకం** తరుతేని ఎనిమి/ ఎన్మి. **ఆధ్యాత్మిక శక్తి** తరుతేని బ్రోము/ ఓపకం. **ఆధ్యాత్మిక శాఖ** తరుతేని లేట. **ఆధ్యాత్మిక శిక్షణ** తరుతేని నేర్పకం. **ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రం** తరుతేని నేర్పిలి. **ఆధ్యాత్మిక శిక్షకుఁడు/ శిక్షకురాలు** తరుతేని నేర్పువు. **ఆధ్యాత్మిక సందేశం** తరుతేని వేగు. **ఆధ్యాత్మిక సందేశ దాత** తరుతేని వేగరి. **ఆధ్యాత్మిక సందేహం** తరుతేని అరగలి. **ఆధ్యాత్మిక సంప్రదాయం** తరుతేని ప్రానోజ. **ఆధ్యాత్మిక సంప్రదాయస్థుఁడు** తరుతేని ప్రానోజరి. **ఆధ్యాత్మిక సంభాషణ** తరుతేని మాటకం. **ఆధ్యాత్మిక సంస్థ** తరుతేని మైతి. **ఆధ్యాత్మిక సభ** తరుతేని ఓల్గం. **ఆధ్యాత్మిక సమస్య** తరుతేని కైపదం. **ఆధ్యాత్మిక సమాజం** తరుతేని కూటం. **ఆధ్యాత్మిక సమావేశం** తరుతేని ప్రోకం/ కలఁజేరం. **ఆధ్యాత్మిక సాధకుఁడు/ సాధకురాలు** తరుతేని సంసల్పువు. **ఆధ్యాత్మిక సాధన** తరుతేని సంసల్పన/ సంసల్పు. **ఆధ్యాత్మిక సాహిత్యం** తరుతేని వ్రాయాది. **ఆధ్యాత్మిక సాహిత్యకారులు** తరుతేని వ్రాయాదికానులు. **ఆధ్యాత్మిక సుఖం** తరుతేని హాయి/ మెలపం. **ఆధ్యాత్మిక సూత్రం** తరుతేని కటిమి. **ఆధ్యాత్మిక సౌందర్యం** తరుతేని సొగసు.

ఆధ్యాత్మికానందం తరుతేని రహారం.

ఆధ్యాత్మికుఁడు తరుతెంటి. **ఆధ్యాత్మికురాలు** తరుతెంటి తరుతెంటిత.

ఆధ్యాత్మికోద్యమం తరుతేని మేహలి.

ఆధ్యాత్మికోన్నతి తరుతేని హెత్తరం.

ఆధ్వర్యవం (aegis) మీఁదుగాంచిక. **ఆధ్వర్యవంలో** (under the aegis of....) ....యొక్క మీఁదుగాంచికన.

ఆనందం రహారం. సా.మా. అలరిక, అలరాటం, ఎలర్పు, పొంగు, మురుపు, రహి. **ఆనందకరం/ ఆనందదాయకం** రహారకాను. సా.మా. రహారమీవు. **ఆనంద డోలిక** రహార రాట్నం. **ఆనంద లోకం** రహార కానసం. **ఆనంద సమయం** రహార ఎడరు. **ఆనంద సాగరం** రహార కడలి. **ఆనంద హేల** రహార మేల.

ఆనందానుభూతి రహార సవింత.

ఆనందించు రహారించు, రహించు. సా.మా. అలరారు, అలరు, అలరొందు,ఉప్పొంగు, ఎలర్చు, తలిర్చు, తులకరించు, పొంగు, పొంపిరివోవు, పొదలు, బులియు, మురియు.

ఆనకం తప్పెట.

ఆనుకూల్యం (convenience) అనువు, అనువుపాటు. సా.మా. పానుబాటు.

ఆనుషంగికం (secondary) తరువందం.

ఆనృశంస్యం (non-cruelty) అకవేసరం, అకవేసరికం.

ఆపత్కరం దెప్పరం.

ఆపత్కాలం ఎడ్డమినాడు.

ఆపత్కాలీనం ఎడ్డమినాటి.

ఆపద ఎడ్డమి. సా.మా. అలుగలం, అల్గలం, ఉప్పలి, బడప, ముప్పు, రావడి, వల్లడి, వేఁకరం, హావళి. **ఆపన్న హస్తం** బారియూత, బారియూతం.

ఆపమిత్యకం (bartering method or barter economy – డబ్బు మార్పిడి లేకుండా వస్తువుకు మారుగా వస్తువునే ఇచ్చి పుచ్చుకునే వాడుక) సాటాబేరం. సా.మా. సాటాకోటి, మాఱుగడ, మార్గడ.

ఆపాదకుఁడు/ ఆపాదకురాలు అంటసకాను. సా.మా. అంటసింపరి.

ఆపాదన (attribution) అంటసింపు.

ఆపాదనీయం అంటసపాదు.

ఆపాదించు (to attri-bute) అంటసించు. సా.మా. అంటఁగట్టు. **ఆపాదితం** అంటసిదం.

ఆపాద మస్తకం తలతోఁకాది.

ఆపోఽశనం వారఁబట్టు. **ఆపోఽశన పట్టు** వారఁబట్టు.

ఆప్తం (intimate) అనుంగు. సా.మా. అనుఁగు. **ఆప్తత** అనుంగుదనం. సా.మా. చేవాటు. **ఆప్తవర్గం** అనుంగాది.

ఆప్తవాక్యం అనుఁగాడకం. **ఆప్తవాక్య ప్రమాణం** అనుఁగాడకపు గుఱి. (తర్కశాస్త్రంలోని నాలుఁగు జ్ఞాన ప్రమాణాల్లో ఒకటి. దీనికే శబ్దప్రమాణమని కూడా పేరు).

ఆప్తుడు అనుంగుఁడు సా.మా. చేవాటి. **ఆప్తురాలు అనుంగిత**. సామా. అనుంగురాలు, చేవాటిత.

ఆప్యాయం, **ఆప్యాయత** (affection) మాలిమి. **ఆప్యాయపూరితం** (affectionate) మాలిమిపారు, మాలింపారు.

ఆబాల గోపాలం పైదపెద్దాది.

ఆబ్కారీ శాఖ (excise department) త్రావిడి లేట.

ఆబ్దికం ఏడుడి, ఏడూడి.

ఆభరణం (ornament) నగ. సా.మా. తొడవు, తొడి, అడసాతు, జానం, తాల్వ, వెలుము. **ఆభరణ భూషితురాలు** కైయిదురాలు.

ఆభిజాత్యం (classism, racism) త్రేమారం. **ఆభిజాత్యవంతులు** త్రేమారులు.

ఆభిముఖ్యం (inclination - ఇష్టం) మొగ్గు.

ఆమలకి (Emblica officinalis) ఉసిరిచెట్టు. సా.మా. ఉసిరిక చెట్టు.

ఆముష్మికం తరుపయం. **ఆముష్మిక చింతన** తరుపయపు తలపోత. **ఆముష్మిక సాధన** తరుపయ సంసల్పు.

ఆమూలాగ్రం పూస గ్రుచ్చినట్లు. సా.మా. పొడుగూతా.

ఆమోదం (approval, approbation) మైకోలు. **ఆమోదకుఁడు/ ఆమోదకురాలు** (approver) మైకోలరి. **ఆమోదనీయం** మైకోలుపాదు. **ఆమోదపత్రం** మైకోలాంకు. **ఆమోదముద్ర** (seal of approval) మైకోలుహత్తు.

ఆమోదించు (to approve) మైకొను.

ఆమోదితం మైకోలిదం. **ఆమోదిత ప్రణాళిక** (approved plan) మైకోలిద మునుగీటు.

ఆమ్రం (Mangifera indica) మామిడిచెట్టు.

ఆమ్రాతకం (Spondias pinnata) అంబాళపు చెట్టు.

ఆమ్రేడన (repetition) మామఱం, మామఱింపు.

ఆమ్రేడించు (to repeat) మామఱించు. **ఆమ్రేడితం** (repeated) మామఱిదం.

ఆమ్లం (acid) ఎఱియం, ఎఱిగీలు. **ఆమ్లతత్త్వం** (acidity) ఎఱియకం. **ఆమ్లతత్త్వంతో కూడిన** ఎఱియాప. **ఆమ్లదాడి** (acid attack) ఎఱిగీలు దాడి. **ఆమ్ల పూరితం** (acidic) ఎఱిగీలిటి.

ఆమ్లీకరణం (acidification) ఎఱిగీలింపు.

ఆమ్లీకరించు (acidify) ఎఱిగీలించు.

ఆమ్లీకృతం (acidified) ఎఱిగీలిదం.

ఆమ్లజని (oxygen) ఉసురీద. సా.మా. మన్నిగాలి.

ఆయకట్టు (ఒక కాల్వ/ చెఱువు/ నది/ ప్రాజెక్టు క్రింద నీటి సరఫరా తీసుకొనే పంటనేల మొత్తం) పాఱకం.

గమనిక: 'ఆయకట్టు' అనే సమాసాన్ని తెలుగు–తమిళ ప్రాంతాలు రెంటిలోనూ వాడతారు. 'ఆదాయం తెచ్చిపెట్టే ఏర్పాటు' అని దీని నిజమైన అర్థం. 'పాఱకం' అనే మాట రాయలసీమ జిల్లాలలో 'పాకం/ బాకం' అన్న విధంగా మారింది.

ఆయవారం (యాయవారం - పేద వైదిక బ్రాహ్మణులు ఇల్లిల్లూ తిరిగి స్వయంపాకం కోసం అడిగే వృత్తి) ఆటువారం.

ఆయాసం (fatigue) అలుపు. సా.మా. అలఁత, అలయిక, అలైక, అలుపు, ఓలాకు, కాకు, రోజుడు. **ఆయాసకరం/ ఆయాసదాయకం** అలుపుకాను.

ఆయుధం (weapon) కైదువు. సా.మా. కైవాలు, పోరుమూటు, పోర్మాటు. **ఆయుధధారి** (armed man) కైదువరి. సా.మా. కైదువఁదాల్పు, కైవాలరి. **ఆయుధప్రయోగం** కైదువేటు. సా,మా. కైవాలేటు. **ఆయుధశాల/ ఆయుధాగారం** (arsenal) కైదువిలి.

ఆయుధాభ్యాసం సాము.

ఆయుధావళి (weaponry) కైదువాది.

ఆయుధీకరణ (weaponization- ఆయుధం కానిదాన్ని ఆయుధంగా మార్చుకోవడం. ఉదా: ఒక వైరస్ యొక్క లక్షణాల్ని కొంచెం మార్చి వేఱే దేశాల మీఁదికి ఆయుధంలా విసరడం) కైదువింపు.

ఆయుధీకరించు (to weaponize) కైదువించు.

ఆయుధీకృతం (weaponized) కైదువిదం.

ఆయుఃప్రశ్న (జ్యోతిష్యంలో) బ్రదిమల్క.

ఆయుఃస్థానం (జ్యోతిష్యంలో– సర్వసాధారణంగా అష్టమ స్థానం) బ్రదిమి-నెలవు.

ఆయుర్దాయం/ ఆయుష్యం/ ఆయుష్షు (life–span) బ్రదిమి. సా.మా. ఉగం.

ఆయుర్వర్ధకం బ్రదిమేఁపి.

ఆయుర్వేదం మన్పెఱిమి, మన్పెర్మి. **ఆయుర్వేదజ్ఞుఁడు** మన్పెఱిమివాను.

ఆయుర్వేదికం మన్పెఱిమిటి.

ఆయువుపట్టు అనర్లు. సా.మా. ఆయం, కొఱసంది, గురుసు, గుఱికొండి, నెఱకు, నెఱను.

ఆయుష్కారక గ్రహం (జ్యోతిష్యంలో) బ్రదిమీవరి విన్నరం.

ఆయుష్కారకుఁడు (జ్యోతిష్యంలో– సర్వసాధారణంగా శని. కాని లగ్నాన్ని బట్టి వేఱేవారు కూడా). బ్రదిమీవరి.

సా.మా. బ్రదిమికాను. **ఆయుష్మంతుఁడు** బ్రదిమరి. సా.మా. బ్రదిమివాను. **ఆయుష్మతి** బ్రదిమిత.

ఆయుష్మాన్ భవ బ్రదిమరి కావుత.

ఆరంభం (beginning) మొదలు. సా.మా. ఎత్తన-గోలు, ఏరి, తొలుతం, మొగ, మొగదేఱిక, మొగదేర్పు, ముందరం, మునుకోలు. **ఆరంభం నుండి** మూలమట్టు-గా.

ఆరంభశూరుడు మున్దూఁకరి.

ఆరంభించు (to start) తొడఁగు, మునుకొను, మొగ-దేర్చు, మొదల్కొను, మొదలుపెట్టు, మొదలేయు. సా.మా. తొలుతించు, మునుకొను.

ఆరగ్వధం (Cassia fistula) రేల చెట్టు.

ఆరతి నివాళి, నివ్వాళి. **ఆరతి ఇచ్చు** నివాళి ఇచ్చు. సా.మా. నివాళి ఇడు, నివాళి ఒసఁగు, నివాళి పట్టు.

గమనిక :- నివాళి తత్సమమో, తద్భవమూ కాదు, పూర్తిగా తెలుఁగే. దీనిని కొన్ని నిఘంటువులలో వైకృతంగా గుర్తు పెట్టడం అజ్ఞానమూలకం. ఇది నిప్పు+వాళి అనే 2 మాటల కలయిక. వాళి అంటే దారి. హారతి త్రిప్పినప్పుడు అది గాలిలో గుండ్రని మంటల దారిలా కనిపిస్తుంది.

ఆరాధకుడు మెయిసల్పరి.

ఆరాధన మెయిసల్పన. సా.మా. మెయిసల్పు.

ఆరాధించు మెయిసల్పు.

ఆరాధ్యుడు మెయిసల్పలవి.

ఆరిందా (వయసుకు మించిన మాటలు మాట్లాడే పిల్ల/ పిల్లవాఁడు) ముత్త. సా.మా. ముంత.

ఆరుద్రా నక్షత్రం కెంజుక్క. సా.మా. కెంప చుక్క, కెంప మిలారం, కెమ్మిలారం.

ఆరేవతం (Cassia fistula) రేల చెట్టు.

ఆరోగ్యం (health) ససిమి. సస్మి. సా.మా. తిమ్మన. **ఆరోగ్యంగా** ససిగా. సా.మా. తిమ్మగా. **ఆరోగ్యకేంద్రం** (health centre) ససిమిలి, సస్మిలి. **ఆరోగ్యవంతుడు** (healthy man) ససిమరి. **ఆరోగ్యకరం** (healthy) ససిమికాను. **ఆరోగ్య కార్యకర్త** (health-worker) ససిమి పనిమారి. **ఆరోగ్యపథకం** (health scheme) ససిమిప్రావ, సస్మిప్రావ. **ఆరోగ్యబీమా** (health insur-ance) **ఆరోగ్యశాఖ** (health department) ససిమి లేట. **ఆరోగ్యశాఖామంత్రి** (health minister) ససిమి ప్రెగడ. **ఆరోగ్యసమస్య** (health issue) ససిమి కైపదం.

ఆరోపకుఁడు (accuser) ఎగ్గాటరి, ఎగ్గాడరి.

ఆరోపణ (accusation, allegation) ఎగ్గాటం, ఎగ్గాట.

ఆరోపించు (to accuse) ఎగ్గాడు. **ఆరోపితుడు** (acc-used) ఎగ్గాడిదుఁడు.

ఆరోహణ క్రమం (ascending order) ఎగువైనం.

ఆర్కెస్ట్రా వాయిదాది.

ఆర్జన (earning) గడన. సా.మా. రజన.

గమనిక : 'రజన' గుఱించి ఇంకా ఆలోచించాల్సి ఉంది.

ఆర్జనాపరుఁడు గడనకాను. **ఆర్జనాపరురాలు** గడనిత.

ఆర్జించు (to earn) గడించు. **ఆర్జితం** గడింత. **ఆర్జిత సెలవు** (paid/earned leave) గడింత సెలవు. **ఆర్జిత సేవ** (దేవాలయాలలో) గడింత వరవ.

ఆర్డినెన్స్ (తాత్కాలిక మఱియు అత్యవసర ఉత్తర్వు) వెసఁబన్పం.

ఆర్తగళం చూ. ఝింటీ వృక్షం.

ఆర్తనాదం కుయ్యాటం. సా.మా. కెవ్వఱపు, కెవ్వార్చిక, మొఱాటం. చూ. ఆక్రందన.

ఆర్తవం (menstrual blood) ముట్నల.

ఆర్తి అంగద.

ఆర్థికం (economic) రో- సా.మా. రోయాటి. **ఆర్థిక ఆంక్షలు** (economic sanctions) రో-ఆంక్షలు. **ఆర్థిక క్రమశిక్షణ** (financial discipline) రోవైనరం. **ఆర్థిక క్రమశిక్షణ గల** రోవైనరి. **ఆర్థిక చట్టాలు** రో-చట్టాలు. **ఆర్థిక పతనం** రో-కైవాలిక. **ఆర్థిక దుబారా** రెటివెచ్చం. **ఆర్థిక దుర్వినియోగం** రో-సీవాడకం. **ఆర్థిక ప్రణాళిక** (economic/financial plan) రో-మునుగీటు. **ఆర్థిక మంత్రి** (finance minister) రో-ప్రెగడ. **ఆర్థిక మంత్రిత్వశాఖ** (ministry of finance) రో-సెసారికం. **ఆర్థిక మాంద్యం** (economic slump/ depression) రో-మసలిక. సా.మా. రో-మందకొడి. **ఆర్థిక రంగం** (economy field) రోపారు చేబైలు. **ఆర్థిక రంగ నిపుణుఁడు** (economy expert) రోపారు చేబైలి నేర్పరి. **ఆర్థిక వ్యవస్థ** (economy) రోయాది. **ఆర్థికశాఖ** రో-లేట. **ఆర్థికశాస్త్రం** (economics) రోయెర్మి. **ఆర్థికశాస్త్ర ఆచార్యుఁడు** (professsor of economics) రోయెర్మి నేర్మికాను. **ఆర్థికశాస్త్ర విభాగం** (department of economics) రోయెర్మి లేట. **ఆర్థికశాస్త్రవేత్త** (economist) రోయెర్మివాను. **ఆర్థికశాస్త్రపరం** రోయెర్మిటి. **ఆర్థిక సంస్కరణలు** (economic reforms) రో-దీట్లు. సామా. రో-సరిదీట్లు, రో-దిద్దకాలు, రో-ఐరకొల్పులు. **ఆర్థిక సమస్య** రో-చిక్కు. సా.మా. రో-కైపదం. **ఆర్థిక స్టేట్ మెంట్** (financial statement) రో-ఎసాటం. **ఆర్థిక స్వాతంత్ర్యం/ ఆర్థిక స్వేచ్ఛ** రో-విచ్చుకం.

గమనిక : "తెలుఁగు 'రోయి/ రో' సంస్కృత 'రై' శబ్దానికి వికృతి" అని ప్రాఁత నిఘంటుకర్తల అభిప్రాయం. అర్థంలో పోలిక ఉన్నా వీటి మూలాలు వేర్వేఱు. సంస్కృత 'రై' ఆ భాషలోనే ఎవఱూ పెద్దగా వాడలేదు. మిక్కిలి అరుదు. అది చాలామంది సంస్కృతం వారికే తెలియదు కూడా. అటువంటి మాట తెలుఁగులోకి వచ్చేసి విఱివైన మందివాడుకలో 'రోయి' అయిందని చెప్పడం హాస్యాస్పదం. తెలుగు 'రోయి' కి మూలం ఉరవు/ ఉరువు (వస్తువు).

ఆర్ద్రం (humid, humidity, wet, wetness) ఈమిరి. **ఆర్ద్రత** అనుకు, ఈకువ, తంపు, పంకెన.

ఆర్ద్రా నక్షత్రం చూ. ఆరుద్రా నక్షత్రం.

ఆర్భాటం (pomp) పటారం.

ఆర్య/ ఆర్యం (శ్రీ) మిహి.

ఆర్యుడు (గౌరవనీయుఁడు, పెద్దమనిషి అనే అర్థంలో) మిహివాను. సా.మా. బాటు. **ఆర్యురాలు** మిహిత.

ఆర్షం (saintly) దుటి. **ఆర్షప్రయోగం** దుటి ఎసవాడుక. **ఆర్ష సంప్రదాయం** దుటి వాడుక. సా.మా. దుటి గరుసు.

ఆలంకారికం (rhetorical) పాటనెర్మిటి.

ఆలంకారికుడు (rhetorician) పాటనెర్మివాను.

ఆలంబన ఊతం, ఊత. సా.మా. కైదండ, చేయూత, దండకోల.

ఆలవాలం కాణాచి. సా.మా. ఆటపట్టు, కాణయాచి, నెలవు, పుట్టినిల్లు.

ఆలస్యం (late, delay) జాగు. సా.మా. జాప్యం, అసర, జంపు, జాపిరం, జాప్యం, తడవు, తచ్చాటం, తత్సాటం, తామసం, నట్టు, నుసలిక, పంటన, మసలిక. **ఆలస్యం చేయు** (to delay) జాగుసేయు. సా.మా. అండ గొట్టు, తడయు, తడవుసేయు, తామసించు, నట్టుకొట్టు, నుసలు, పంటించు, మసలు. **ఆలస్యంగా వచ్చినవాఁడు** (late comer) జాగురాకరి.

సా.మా. జాప్యరాకరి. **ఆలస్య రుసుము**. (late fee) జాప్య సస్కాను. **ఆలస్య జ్ఞానోదయం** (late realization) జాప్య గుర్తెఱుక.

గమనిక :- ప్రస్తుతం dilly-dallying/ procrastination అనే అర్థంలో తెలుఁగులో వాడఁబడుతున్న 'తాత్సారం' అనేది నిజానికి సంస్కృతీకరించఁబడ్డ తెలుఁగుమాట. అది పైన సూచించిన 'తచ్చాటం'. ఇది 'తచ్చాడు' అనే తెలుఁగు క్రియాధాతుజన్యం. సంస్కృతంలో ఈ అర్థంలో 'తాత్సార'మనే మాట ఎక్కడా లేదు. ఎవఱూ వాడలేదు.

ఆలపించు ఆలతి చేయు.

ఆలాపన (రాగం తీయడం) ఆలతి.

ఆలింగనం (hug) కౌఁగిలి. సా.మా. అక్కుజేర్పు, వాటమేత, వాటమేసుకోలు, హత్తుకోలు.

ఆలోకనం కలయఁజూడ్కి.

ఆలోకించు కలయఁజూచు.

ఆలోచన (thought) తలఁపు. సా.మా. తలపోత, నెఱింత, నెఱింపు, లోనింత, తటం.

ఆలోచనాపరుఁడు తలపోతరి. **ఆలోచనా తరంగం** తలఁపు కెఱటం. సా.మా. తలపోత కెఱటం. **ఆలోచనా పూర్వకం** తలఁపు కలగం. **ఆలోచనా ప్రేరకం** తలఁపు గొలుపు. **ఆలోచనామృతం** తలఁపు సమ్మైమి. **ఆలోచనా లోచనాలు** తలఁపుటద్దాలు.

ఆలోచనీయం తలపోతపాదు.

ఆలోచించు (to think) తలఁచు. సా.మా. తలపోయు, తాటించు, నెఱించు, పసరిల్లు పసరించు, లోనారయు, లోనించు.

ఆలోచితం తలపోయిదం. సా.మా. తలిదం, తాటిదం, నెఱిదం, లోనిదం, పసరిదం.

ఆల్టర్నేట్ నడిదాఁటు. సా.మా. మార్చిమార్చి, ఒన్విడుపు. **ఆల్టర్నేట్ డేస్** నాడు విడిచి నాడు.

ఆవరణ (compound of a building) ఇలబైలు. సా.మా. అయిబైలు.

ఆవరించు (to shroud) క్రమ్ము, క్రమ్ముకొను. సా.మా. అలముకొను, అల్లుకొను, క్రందుకొను, గిఱికొను, చుట్టుకొను, పరవంజు, ముసరు, ముసుఱు, మ్రేగికొను, కవియు.

ఆవిగ్నం చూ. కరమర్దక వృక్షం.

ఆవృతం అలమిదం, క్రమ్మిదం, చుట్టిదం.

ఆవశ్యకత (need, requirement) అక్కఱ. సా.మా. తీఱిమి, పోరామి, వలయిక, వలైక, వలత, వలితి.

ఆవశ్యకతానుసారం అక్కఱను బట్టి. సా.మా. అక్కఱవైనం. **ఆవశ్యకతానుసారి** అక్కఱవైని.

ఆవహం (ఇది పర-సమాసావయవం) –కొల్పు(వు). ఉదా: భయావహం = వెఱపుఁగొల్పు(వు), వెఱగొల్పు(వు) ; ఆశావహం = క్రచ్చుఁగొల్పువు మొ||

ఆవర్జా (ledger) కవిలెకట్ట.

ఆవర్తకీ పుష్పం (Cassia auriculata) తంగేడు పువ్వు.

ఆవాసం (residence/residential area) కొఱలం, కొఱలిక. సా.మా. కాపరం, ఇక్క, ఇక్కువ, ఉనికిపట్టు, మనికిపట్టు. **ఆవాస ప్రాంతం** కొఱలుబైలు, కొఱల్బైలు.

ఆవిర్భవించు మావించు. సా.మా. ఆమతిల్లు, ఏరుసూపు, ఏర్పూపు, పుట్టు,

ఆవిర్భావం మావింత, మావింపు. సా.మా. ఆమతిలిక, ఏరుసూపకం, ఏర్పూపకం, పుట్టుక.

ఆవిర్భూతం మావిదం, ఏరుసూపరి, ఏర్పూపరి.

ఆవిష్కరణ[1] / **ఆవిష్కారం** (inauguration – మొదలు పెట్టడం, వెలికి తేవడం అనే అర్థంలో) ఏరుకొల్పన.

ఆవిష్కరణ[2] / **ఆవిష్కారం** (discovery - క్రొత్త విషయాన్ని కనుక్కోవడం అనే అర్థంలో) కనుగోలు.

ఆవిష్కరణీయం[1] (inaugurable) ఏరుకొల్పలవి.

ఆవిష్కరణీయం[2] (discoverable) కనుగోలుపాదు.

ఆవిష్కరించు[1] (to inaugurate) ఏరుకొల్పు.

ఆవిష్కరించు[2] (to discover) కనుగొను.

ఆవిష్కృతం[1] (inaugurated) ఏరుకొల్పిదం.

ఆవిష్కృతం[2] (discovered) కనుగోలిదం.

ఆవిష్కర్త[1] (inaugurator) ఏరుకొల్పరి.

ఆవిష్కర్త[2] (discoverer) కనుగోలరి.

ఆవిష్టం (possessed) పూనిదం.

ఆవిష్టుఁడు పూనిదుఁడు. **ఆవిష్టురాలు** పూనిదురాలు.

ఆవృత్తి (a round or bout) రువ్వం.

ఆవేదన (agony) విలారం. **ఆవేదన** చెందు విలారిల్లు.

ఆవేశం ఒడికారం. సా.మా. సివం. **ఆవేశించు** పూను. **ఆవేశపడు** ఒడికారపడు. **ఒడికారిల్లు**. సా.మా. సివమెత్తు, సివాలెత్తు.

ఆశ (hope) తమి. సా.మా. క్రచ్చు, తివుట. **ఆశపడు** క్రచ్చుపడు. సా.మా. తమించు, తమినొందు, తమిఁజెందు.

ఆశాపాతకుఁడు క్రచ్చుబోఁతు.

ఆశాపాశం క్రచ్చుల ఉచ్చు.

ఆశావంతుఁడు (a hopeful man) క్రచ్చువాను.

ఆశావహం (hopeful) క్రచ్చుగొల్పు. సా.మా. క్రచ్చుకాను.

ఆశావాదం (optimism) క్రచ్చువాటు.

ఆశావాది (optimist) క్రచ్చువాటి.

ఆశించు (to expect) కానెంచు. సా.మా. క్రచ్చుపడు, తివురు.

ఆశంస (expection) అవనెంపు.

ఆశంసించు (to expect, to anticipate) అవనెంచు.

ఆశయం[1] (ambition) అవనీకి. **ఆశయశాలి** అవనీకరి. **ఆశయ సాధన** అవనీకి అందుకోలు.

ఆశయం[2] (శరీరంలోని సంచి - పైత్యాశయం, జీర్ణాశయం మొ॥) నిఱం. సా.మా. అసిమి, అస్మి.

ఆశీర్వచనం (benediction) దీవన, దీవెన.

ఆశీర్వదించు (to bless) దీవించు.

ఆశీర్వాదం/ ఆశీస్సు (blessing) దీవన, దీవెన. **ఆశీర్వాద బలం** దీవెనోపకం.

ఆశుకవిత్వం (ex tempore poetry) అమాపోహణం. **ఆశుకవి** అమాపోహి. **ఆశుప్రసంగం** అమావాకోలు.

ఆశువు (ex tempore) అమాంతి.

ఆశ్చర్యం (wonder, surprise) అక్కజం. సా.మా. కోళెకం, వెరగు, విస్తు. **ఆశ్చర్యకరం** (surprising, amazing) అక్కజకాను, విస్తుకాను. **ఆశ్చర్యపోవు** అక్కజపడు, విస్తుపోవు, వెరగునొందు, వెరగొందు. **ఆశ్చర్యచకితుఁడు / చకితురాలు** కోళె, వెరగరి, అక్కజవాను.

ఆశ్రమం[1] (hermitage - మునులుండే ప్రత్యేకమైన కట్టడం అనే అర్థంలో) ఈఁగరిలి, ఈఁగర్లి. **ఆశ్రమవాసం** ఈఁగరింటి మనికి. **ఆశ్రమవాసి/ ఆశ్రమి** ఈఁగర్లివాను. సా.మా. ఈఁగరిఁటి. **ఆశ్రమ స్థాపన** ఈఁగరింటి నెలకొల్పన.

ఆశ్రమం[2] (stage of life - బ్రహ్మచర్య, గార్హపత్య, వాన ప్రస్థ, సన్న్యాసాలలో ఏదైనా) పావంచం. **ఆశ్రమ విరుద్ధం** పావంచమెదిరి. **ఆశ్రమ స్వీకారం** పావంచ(పు) సోరణ.

ఆశ్రయం (shelter) ప్రాపు. సా.మా. కాయమానం, నీడిలి, నీడ, ఊకువ, ఏలంపట్టు, చేరుగడ, సలిగ, సలిహ.

ఆశ్రయణీయం నీడిలిపాదు. **ఆశ్రయదాత** ప్రాపుకాను.

గమనిక : తెలుఁగు కాయమానానికి అర్థం 'పందిరి' అని. సంస్కృతంలో కూడా ఒక 'కాయమానం' ఉంది. దాని అర్థం కేవలం 'సైజు' అని. అయితే మన పండితులు ఈ సంగతిని గుర్తించకో, మఱి గుర్తించినా, వల్లమాలిన సంస్కృత పక్ష-పాతం వల్లనో తెలుఁగు కాయమానాన్ని కూడా సంస్కృతపు ఖాతాలో వేసేశారు.

ఆశ్రయించు ప్రాపించు. సా.మా. నీడిలించు.

ఆశ్రిత పక్షపాతం (nepotism) తోయప్రక్కం. **ఆశ్రిత పక్షపాతం గల** (nepotist/ nepotistic) తోయ-ప్రక్కవాను.

ఆశ్రితుడు/ ఆశ్రితం ప్రాపరి. **ఆశ్రితురాలు** ప్రాపరి, ప్రాపిత.

గమనిక :- 'ప్రాపు' సంస్కృతంలోని 'ప్రాపణ'కో 'ప్రాప్తి'కో తద్భవమని కొన్ని ప్రాఁత తెల్లడులలో వ్రాసినది కేవలం పొఱఁ బాటు. తెలుఁగులోని 'ప్రాపు'కు మూలం 'పడయు/ పళయు' అనే ధాతువు. వీటి భావార్థక రూపం 'పడపు /పళపు'. అదే 'ప్రాపు' అయింది. ఇలాంటి పరిణామాన్నే 'పళ → ప్రాఁత → ప్రాయ ము' వంటి వాటిల్లో కూడా గమనించవచ్చు.

ఆశ్లేషా నక్షత్రం అసిలేఱు. సా.మా. పాఁపచుక్క.

ఆశ్వయుజ మాసం వెల్కరం. సా.మా. కుందాపి.

ఆశ్వాసన (consolation) ఓదార్పు. సా.మా. ఊఱట, బుజ్జగం.

ఆశ్వాసించు (to consulate) ఓదార్చు. సా.మా. ఊఱడించు, ఊఱార్చు, తీడు, తీడాడు, బుజ్జగించు.

ఆశ్వికత్వం/ ఆశ్విక విద్య/ ఆశ్విక శిక్షణ వారువానికం, వార్వానికం.

ఆశ్వికుడు (horse-rider, equistrian) వారువాను, వార్వాను, వార్వాన్.

ఆషాఢ పూర్ణిమ కాంచువ నిన్నెల.

ఆషాఢభూతి (నమ్మకస్తుడిలా నటిస్తూ దగ్గరుండి చివరికి ద్రోహం చేసి పారిపోయేవాఁడు) గరిడిమ్రుచ్చు. సా.మా. నంగినాచు.

గమనిక : పై మాట ఇప్పుడు 'నంగనాచి' అనే రూపంతో వాడుకలో ఉంది.

ఆషాఢ మాసం పూరియం. సా.మా. కట్లాపి.

ఆసక్తి (interest) హాళి. సా.మా. వెంటం. **ఆసక్తికరం/ ఆసక్తిదాయకం** (interesting) హాళికాను. సా.మా. హాళిగొల్పు. **ఆసక్తి కలిగించు** హాళి కలిగించు. సా.మా. హాళిగొల్పు, వెంటగించు. **ఆసక్తి గొను** హాళి గొను. సా.మా. హాళిల్లు.

ఆసనం[1] (a chair) బాసెన. సా.మా. సతిమాను.

ఆసనం[2] (హఠయోగంలోని శరీర భంగిమ) సతి.

ఆసీనుఁడు సతివాను. **ఆసీనురాలు** సతివానిత.

ఆసన్నం/ ఆసన్నుఁడు (imminent) దరిదాఁపి. **ఆసన్ను-రాలు** దరిదాఁపి, దరిదాఁపిత.

ఆసరా ఊతం. సా.మా. చేయూత.

ఆసామి (కామందు, యజమాని) తారివాను.

అసిధారావ్రతం - వాల్మొన నడనోము.

ఆసుపత్రి/ ఆస్పత్రి (hospital) వాసిలి. **ఆసుపత్రి నిర్మాణం** (hospital construction) వాసిలి కట్టుబడి. **ఆసుపత్రి నిర్వహణ** (hospital managing) వాసిలి నెరపకం. **ఆసుపత్రి నిర్వాహక వర్గం** (hospital management) వాసిలి నెరపోరు. **ఆసుపత్రి పర్యవేక్షకుఁడు** (hospital superintendent) వాసిలి మీఁదుగాంచరి. **ఆసుపత్రి ప్రసవాలు** (hospital) వాసిలి కాన్పులు. **ఆసుపత్రి భవనం** వాసిలి కట్టడం. **ఆసుపత్రిలో చేరడం/ చేర్చడం** (hospitalization) వాసిలి చేరిక. **ఆసుపత్రి వర్గాలు** (hospital sources) వాసిలి వింగడాలు. **ఆసుపత్రి వార్డు** (hospital ward) వాసిలి పానుపాది/ పాన్పాది. **ఆసుపత్రి విభాగం** (hospital department) వాసిలి లోవీటు. **ఆసుపత్రి వ్యర్థాలు** (biological waste) వాసిలి పారవేతలు. **ఆసుపత్రి సౌకర్యాలు** (hospital facilities) వాసిలి మైమాయిలు. **ఆసుపత్రుల సమాహారం** (hospitals' chain) వాసిలిక్రోవ. సా.మా. వాసిలీల క్రోవ, వాసిళ్ళ క్రోవ.

ఆసురం (demonic) ఏల్రెంచం. సా.మా. రంపెలానం. **ఆసుర ప్రకృతి** ఏల్రెంచాలుడి. **ఆసుర ప్రకృతి గలవాఁడు/ గలది** ఏల్రెం చాలుటి.

ఆస్తికుడు (theist) ఉనువాటి, ఉన్వాటి. **ఆస్తికత/ ఆస్తిక వాదం** (theism) ఉనువాటు, ఉన్వాటు. **ఆస్తిక తర్కం** ఉన్వాటి కతన. **ఆస్తిక భావాలు** ఉన్వాటి మెదలాలు. **ఆస్తిక సమాజం** ఉన్వాటి కూటం. **ఆస్తిక సాహిత్యం** ఉన్వాటి వ్రాయాది.

ఆస్తి (property) ఆస్తి. **ఆస్తిపరుఁడు** ఆస్తివాను. **ఆస్తిపరురాలు** ఆస్తివానిత.

గమనిక :- ఆస్తీ పాస్తీ పూర్తిగా తెలుఁగే. సంస్కృతము కాదు. ఇలాంటి మాట సంస్కృతంలో ఎక్కడా లేదు. ఎవఱూ వాడ లేదు. ఇది అచ్చు/ అచ్చుకొను (ఇచ్చుటకై పూచీపడు) అను తెలుఁగుధాతువు నుండి వచ్చినది. దీనిని సంస్కృత క్రియా రూపమైన 'అస్తి' తో ముడిపెట్టడం సరికాదు. దూరాన్వయం అవుతుంది.

ఆస్థ (interest) చూ. ఆసక్తి.

ఆస్థానం (royal court) హజారం. సా.మా. కొలువుకూటం, కొల్వు కూటం. **ఆస్థాన ఉద్యోగం** హజార(పు) కొలువు. **ఆస్థాన ఉద్యోగి** హజార(పు) కొలువరి. **ఆస్థాన కవి** హజార(పు) పోహి. **ఆస్థాన కళాకారుఁడు** హజార(పు) చెకుందరి. **ఆస్థాన చిత్రకారుఁడు** హజార(పు) మేవరి. **ఆస్థాన జ్యోతిష్కుఁడు** హజార(పు) కాఁబల్కరి. **ఆస్థాన నర్తకి** హజార(పు) సిందిత. **ఆస్థాన పండితుడు** హజార(పు) గ్రబి. **ఆస్థాన వందిమాగధుఁడు** హజార(పు) క్రిక్క/ క్రికవాను / క్రిక్కవాను/ క్రిక్కాను. **ఆస్థాన విదూషకుఁడు** హజార(పు) ఇకిలారి. **ఆస్థాన వైద్యుఁడు** హజార(పు) లెసకాను.

ఆస్పదం ('నీయ' ప్రత్యయార్థంలో పర-సమాసావయవంగా) పాదు.

ఆస్ఫోట[1] (Jasminum angustifolium) అడవిమల్లె చెట్టు.

ఆస్ఫోట[2] చూ. గిరికర్ణి.

అస్ఫోటం చూ. అర్కం.

ఆస్వాదకుఁడు/ ఆస్వాదకురాలు లలానరి, లలానువు.

ఆస్వాదన (enjoyment) లలానకం, లలానిక.

ఆస్వాదనీయం/ ఆస్వాద్యం (enjoyable) లలానల్వి.

అస్వాదించు (to enjoy) లలాను. **ఆస్వాదితం** లలానిదం.

ఆహారం (food, diet) తిండి. సా.మా. మెసవరం, కూడు, తిన్ను, పసాక, బువ్వ, మెసవం. **ఆహార నియమాలు** తిండి కట్టుబాట్లు. **ఆహార పదార్థం** తిండి నలిగం. **ఆహార భద్రత** (food security) **మెసవ పైలం**. **ఆహార వేళ/ ఆహార సమయం** తిండి ఎడరు. **ఆహారశాల** తినుప్రాకం. సా.మా. తిండికూటం.

ఆహార్యం (costume, dress, getup) అయిసాతు, ఐసాతు.

ఆహుతి వేలిమి, వేల్మి. **ఆహుతి మంత్రాలు** వేల్మి వల్లరాలు. **ఆహుతి వేళ/ ఆహుతి సమయం** వేల్మిఎడరు.

ఆహూతుడు (invitee) రాఁజీర, రాఁజీరిదుఁడు. **ఆహూతురాలు** రాఁజీరిదురాలు.

ఆహ్నికం (రోజూ చేసే అగ్నిఉపాసన లాంటివి) పొలాప.

ఆహ్వానం (invitation) రాఁజీరిక. **ఆహ్వానపత్రం** (invitation card/ letter) రాఁజీరాంకు.

ఆహ్వాన సంఘం (reception committee) ఎదుర్కోలు రెంచగం

ఆహ్వానితుడు (invitee) రాఁజీరిదుఁడు. **ఆహ్వానితురాలు** రాఁజీరిదురాలు.

ఆహ్లాదం సమ్మదనం, సమ్మకం. **ఆహ్లాదకరం/ ఆహ్లాదమయం** సమ్మ, సమ్మటి, సమ్మన, సమ్మని. **ఆహ్లాదకర ఘట్టం** సమ్మ(ని) కైకట్టు. సా.మా. సమ్మ(ని) పట్టు. **ఆహ్లాద కర పరిసరాలు** సమ్మ(ని) ఇరుగు. సా.మా. సమ్మ పొంతం. **ఆహ్లాదకర వాతావరణం** సమ్మ(ని) కరోలి. **ఆహ్లాద కర సన్నివేశం** సమ్మ(ని) కూడమానం.

ఇ

ఇకారం ఇయన్ను.

ఇంగితం/ ఇంగితజ్ఞానం (commonsense) సోయి. **ఇంగితజ్ఞాన హీనుఁడు** సోయిఁడి. సా.మా. సోయిమాలువు.

ఇంగితజ్ఞుఁడు సోయరి, సోయివాను. **ఇంగితజ్ఞురాలు** సోయిత.

ఇంగితానికి సంబంధించిన (commonsensical) సోయిటి.

ఇంగుదీ వృక్షం (Balanites roxburghii) గారచెట్టు.

ఇంజక్షన్ (వైద్యంలో) సూదిమూటు.

ఇంటర్వ్యూ అడఁబల్కు. సా.మా. అడఁబల్కరం. **ఇంటర్వ్యూ చేసేవాఁడు** అడఁబల్కరి. **ఇంటర్వ్యూ చేయఁబడేవాఁడు** అడఁబల్క.

ఇందీవరి చూ. శతావరి.

ఇంద్రజాలం (magic) కనికట్టు. సా.మా. నెఱగఱిమి, నెఱగర్మి. **ఇంద్రజాల నిపుణుఁడు** (magician) కనికట్టు కాను. సా.మా. కనికట్టరి. **ఇంద్రజాల ప్రదర్శన** (magic show) కనికట్టు చూపకం/ నెఱఁజూపకం/ పరిఁజూపకం.

ఇంద్ర ద్రుమం చూ. అర్జున వృక్షం.

ఇంద్ర ధనుస్సు (rainbow) అఱివిల్లు. సా.మా. వఱదగుడి. చూ. రోహితం.

గమనిక :- 'అఱివిల్లు' అనే మాట 'హరివిల్లు' అనే రూపంలో విఱివిగా ప్రచారంలో ఉంది. అదేమంటే 'హరి' శబ్దానికి ఇంద్రుఁడనే అర్థం కూడా ఉందని సరిపెడుతున్నారు. కానీ సాధారణ ప్రజలకు ఆ అర్థమే తెలియదు. పోనీ, ఆ అర్థం తెలిసిన పండితులే ఈ పేరు కనిపెట్టి ఉంటారేమో ననుకుంటే, వారు కోరి కోరి ఇలాంటి వైరి సమాసాలు కల్పించరు. కనుక ఇది 'హరివిల్లు' కాదనేది తేఁటతెల్లం. ఇది వాస్తవంగా అఱివిల్లే అయి ఉండాలి. 'అఱి' అంటే చివర అని అర్థం. దిక్కుల చివ్వర

కనిపించే విల్లు అఱివిల్లు. లేదా వాన చివరలో కనిపించేది. 'అఱి' అనే ఈ మాట 'అఱిచేయి, అఱికాలు' మొదలైన వాటిల్లో పూర్వావయవంగానూ, 'మనువఱితి' (మనువు + అఱితి = మనువర్తి – alimony = మనువు – అనగా కాఁపరపు చివర లో ఇచ్చేది) లాంటి మాటల్లో పరావయవంగానూ కనిపి స్తోంది. కనుక 'ఇంద్రధనుస్సు' అనే మాట – 'హరివిల్లు' గా తప్పుడు అవగాహనకు లోనైన 'అఱివిల్లు' కే సంస్కృతీకరణ కావచ్చు. ఇది మనవారు 'అఱి' అనే Proto–Telugu శబ్దా న్నీ, దాని అర్థాన్నీ కూడా పూర్తిగా మర్చిపోయిన చారిత్రిక దశ లో జరిగింది.

ఇంద్రనీలం (blue sapphire) పుల్లంటు. సా.మా. పులంటు, పుల్లంటు-మిన్న, పులంటు మిన్న.

ఇంద్రలుప్తకం (bald head) బట్టతల. సా.మా. నూలు గరసు.

ఇంద్రసురసం/ ఇంద్రాణీ వృక్షం చూ. సిందువార వృక్షం.

ఇంద్రియం (sense/ sense organ) అడ. సా.మా. పటివేసు. **ఇంద్రియ గ్రామం** అడాది. **ఇంద్రియ జయం** అడ-గెలువం. **ఇంద్రియ జేత** అడ-గెల్వరి. సా.మా. అడ-గెలువాను. **ఇంద్రియ తత్త్వం** అడకాకడ. **ఇంద్రియ వాంఛలు** అడకోర్కెలు. **ఇంద్రియ నిగ్రహం** అడనిల్పు. సా.మా. పటివేసదుపు.

ఇంద్రనీలం తెఱగంటి, తెఱగంటి ఱాయి. సా.మా. పుల్లంటు ఱాయి.

ఇంద్ర పదవి కోఱేనికం. **ఇంద్రలోకం** కోఱేని ఒలవు/ ఆన సం/ కానసం **ఇంద్ర సింహాసనం** కోఱేని రాసతిమాను.

ఇంద్రుడు కోఱేఁడు. సా.మా. లాహేలు, వేకంటి, వేల్పు-దొర, వేల్పుల దొర.

ఇంధనం (fuel) సిదువు. సా.మా. ముటం, ముటాలు, ముటాలం, పరంట, పరఁట. **ఇంధన కేంద్రం** సిదు(వు) నటారం. **ఇంధన కొఱత** సిదు(వు) కొఱత. **ఇంధన ప్రక్రి-యాపన** (fuel processing) సిదుమేల్మింపు. **ఇంధన లభ్యత** (fuel availability) సిదువు దొరుకుబాటు. **ఇంధన విక్రయం** (fule sales) సిదు వమ్మకం. **ఇంధన విధానం** (fuel policy) సిదు(వు) పోఁగైవడి. **ఇంధన శుద్ధి** సిదువెల్పన. **ఇంధన శుద్ధికేంద్రం** (fuel refin-ery) సిదువెల్పరం. **ఇంధన సరఫరా** (fuel supply) సిదు(వు) పార్నంపు. **ఇంధన సరఫరాదారు** (fuel sup-plier) సిదు(వు) పార్నంపరి.

ఇంధనోత్పత్తి/ ఇంధనోత్పాదన (fuel production) సిదువానకం. **ఇంధనోత్పాదకుఁడు** సిదువానరి.

ఇక్షుగంధ[1] చూ. గోకంటకం.

ఇక్షుగంధ[2] **/ ఇక్షురం** చూ. కాండేక్షువు.

ఇక్షుగంధ[3] చూ. క్రోష్ట్రి.

ఇన్ఫెక్షన్ సోంకు. సా.మా. పురుసోంకు, ప్రూసోంకు.

ఇన్ఫెక్షస్ పురుసోంకుడు.

ఇన్సెస్ట్ (వావీ-వరుసా పట్టించుకోకుండా లైంగిక సం-బంధం పెట్టుకోవడం) వావిఁడికం. సా.మా. వావిఁడి-తనం. **ఇన్సెస్ట్యువస్** వావిఁడి. **ఇన్సెస్ట్యువస్ కపుల్** వావిఁడి జంట. సా.మా. వావిఁడికపు జంట.

ఇంప్రూవ్ అగు మెఱుగుపడు. సా.మా. వాసిల్లు. **ఇంప్రూ-వ్ చేయు** మెఱుగుపఱచు. సా.మా. వాసించు. **ఇంప్రూ-వ్ మెంట్** మెఱుగుదల. సా.మా. వాసింపు, వాసింత, వాసిలిక. **ఇంప్రూవ్ మెంట్ ఎగ్జామ్** మెఱుగుదల అరైక. సా.మా. వాసింపు టరైక.

ఇటిక/ ఇటుక (brick) గడసె, కట్రాయి.

గమనిక :- 'ఇటుక' సంస్కృత పదమైన 'ఇష్టికా' నుండి వచ్చి-నది. తెలుఁగు కాదు.

ఇతరం వేఱేది. సా.మా. లాతి, ఒండు, ఒరు, తక్కొం-డు. **ఇతరుడు** వేఱేవాఁడు, సా.మా. ఒరుఁడు, లాతి-వాను. **ఇతరేతరం** వేఱేవేఱే.

ఇతరుఁడు వేఱేవాఁడు. సా.మా. లాతి, లాతివాఁడు, ఎడ వాఁడు, ఒరుఁడు, తక్కొరుఁడు, తేర్కాఁడు.

ఇతివృత్తం (theme) కలమానం.

ఇతిహాసం (epic) అలవైనం. **ఇతిహాసకర్త/ ఇతిహాస-కారుఁడు** అలవైనకాను. **ఇతిహాస ఘట్టం** అలవైన(పు) పట్టుక. సా.మా. అలవైన(పు) కైకట్టు.

ఇతిహాసీకరణ అలవైనింపు.

ఇతిహాసీకరించు. అలవైనించు.

ఇతిహాసీకృతం అలవైనిదం.

ఇదమిత్థం (ఖచ్చితం) కరికంటి. సా.మా. అంపనాటు, నిరుకు, ప్రెబ్బోతి.

గమనిక :- అచ్చతెలుఁగులో 'కరి' అంటే ప్రత్యక్షసాక్షి. 'కరి కన్ను' అంటే ప్రత్యక్షసాక్షి యొక్క దృష్టి. ఆ దృష్టితో చేసే వాదన కరికంటి వాదన. కాని, 'అరిచేయి' కాస్తా 'అరచేయి' అయినట్లుగా తరువాతి కాలపు మందివాడుకలో ఇది 'కర కంటి... కరకండి' అని మారుతూ వచ్చింది. ఇప్పుడు కడచిన కొంతకాలంగా దీన్ని 'ఖరాఖండి' అని సంస్కృతీకరించారు. ఎటొచ్చీ చిత్రంగా ఈ మాటని తెలుఁగులో మటుకే వాడుతు న్నారు. ఐతే 'ఖరాఖండి' అనే వాడుక సంస్కృతంలో ఎక్కడా లేదు.

ఇనాము (ప్రభువు బహుమతిగా ఇచ్చిన స్థిర/ చరాస్తి) పోరాసి.

ఇన్నోవేషన్ క్రోఁజేత. **ఇన్నోవేటర్** క్రోఁజేతకాను. **ఇన్నోవే టివ్** క్రోఁజేసు.

ఇన్స్ట్రక్టర్ చేఁజెప్పరి. **ఇన్స్ట్రక్టివ్** చేఁజెప్పుడు. **ఇన్స్ ట్ర క్షన్** చేఁజెప్పకం.

ఇలాకా[1] (ప్రాంతమనే అర్థంలో) ఏఱువ.

ఇలాకా[2] (శాఖ అనే అర్థంలో) లేట.

ఇష్టం ఇంపు. సా.మా. నచ్చిక, మక్కువ, మెచ్చు. **ఇష్టదేవత/ ఇష్టదైవం** కూర్చువేల్పు.

ఇష్టమృష్టాన్నాలు ఇంబు లంబోమటులు.

ఇష్టారాజ్యం తట్టుతోపు.

ఇష్టిక (brick) ఇటుక. సా.మా. గడసె, కట్రాయి.

ఇష్టుడు కూర్చువాఁడు

ఇస్త్రీ చలువ. **ఇస్త్రీ చేసిన బట్టలు** చలువ చేసిన బట్టలు. **ఇస్త్రీ పెట్టె** చలువపెట్టె. **ఇస్త్రీ షాపు** చలువకొట్టు.

ఇసుక తుఫాను (sand–storm) దుమారం. సా.మా. గాలిదుమారం. (దుమ్ము + ఆరం = దుమారం).

ఇహం/ ఇహలోకం ఇందానసం సా.మా. ఇందొలవు. **ఇహలోకజీవితం** ఇందటి/ఇందానస బ్రదిమానం. **ఇహ-లోక వాస్తవం** ఇందటి/ ఇందానస నిక్కువం. **ఇహలోక స్పృహ** ఇందటి/ ఇందాసన తెప్పరం.

ఈ

ఈకారం ఈయన్ను.

ఈతిబాధలు చీదఱలు. (ఈతిబాధలంటే – మహమ్మారి, అతివృష్టి, అనావృష్టి, మిడతల బెడద, ఎలుకల బెడద, చిలకల బెడద, యుద్ధం, రాజు కడుదగ్గరలో ఉండడం).

ఈమధ్య (lately, of late) ఈ నడుమ. సా.మా. ఇటీవలి. **ఈ మధ్యకాలపు** (recent) ఇటీవలి.

ఈర్ష్య చూ. అసూయ.

ఈర్ష్యాళువు చూ. అసూయా-పరుఁడు.

ఈశానుడు ముక్కంటి.

ఈశాన్యం (Northeast) కడకడ. సా.మా. నీరాళ్ళ గొంది, ముక్కంటి మూల.

ఈశుడు ముక్కంటి.

ఈశ్వర భక్తి ముక్కంటి నెరిమ. **ఈశ్వర సంకల్పం** ముక్కంటి చేఁదల్పు. **ఈశ్వరాను-గ్రహం** ముక్కంటి సాకతం. **ఈశ్వరాలయం** ముక్కంటి గుడి/కోవెల. **ఈశ్వ-రుడు** ముక్కంటి. **ఈశ్వరోపాసన** ముక్కంటి ఓకొల్పు. **ఈశ్వరి** ఎలదల్లి. సా.మా. ఎలదుండి.

ఈషణత్రయం వైకాది.

ఈషత్తు చూ. అల్పం.

ఉ

ఉకారం ఉయన్ను.

ఉంగరం చూ. అంగుళీయకం.

గమనిక: 'ఉంగరం' తెలుఁగు కాదు.

ఉంగరపు వ్రేలు బటువేలు.

ఉంఛవర్తనుఁడు పరిగేరువు. **ఉంఛ వృత్తి** పరిగేరిక.

ఉక్తి పలుకు. **ఉక్తి చమత్కారం/ ఉక్తి చమత్కృతి** మాట-గారం. **ఉక్తి వైచిత్రి** మాట విందనం.

ఉగాది ఏటేరి.

ఉగ్రం క్రాఁకువ. సా.మా. ఎఱగంటి. **ఉగ్రరూపం** క్రాఁకువ కానువు. **ఉగ్రరూపం ధరించు** క్రాఁకువారు. సా.మా. ఎఱగంటిల్లు.

ఉగ్రవాదం (terrorism) హడల్గారం. **ఉగ్రవాద శక్తులు** హడల్కాను బలగాలు.

ఉగ్రవాది (terrorist) హడల్కాను.

ఉచితం (free) వణికం. సా.మా. తేర, తేరం. **ఉచిత బోధన** వణికపు దరివల్కు. **ఉచిత వైద్యం** వణికపు మాన్పం. **ఉచిత సేవ** వణికపు వరవ. (**ప్రతీదీ ఉచితంగా కొట్టేయాలని చూసేవాఁడు** = తేరగాఁడు ; **అటువంటి స్త్రీ** = తేరగత్తె).

ఉచ్చరణీయం పలుకలవి, పల్కలవి, పలుకల్వి.

ఉచ్చరించు పలుకు. **ఉచ్చరితం** పలికిదం, పల్కిదం.

ఉచ్చారకుఁడు ఉచ్చారకురాలు పలుకరి.

ఉచ్చారణ (pronunciation) పలుకుబడి. సా.మా. అనోజ.

ఉచ్చం హెత్తరం. సా.మా. ఎత్తరం.

ఉచ్చకోటి (ఆధ్యాత్మికతలో అత్యున్నత తలానికి చెందిన వారి బృందం. ఉదాహరణకు, పోతులూరి వీరబ్రహ్మేం ద్రులు, వివేకానందస్వామి మొ॥వారు) హెత్తరాది.

ఉచ్చగ్రహం (జ్యోతిష్యంలో) హెత్తర(పు) విన్నరం.

ఉచ్చరాశి (జ్యోతిష్యంలో) హెత్తర వామి/ లోద.

ఉచ్చరించు (to pronounce) పలుకు.

ఉచ్చస్థితి హెత్తర(పు) నిల్క.

ఉచ్చాటన గెంటన. **ఉచ్చాటన మంత్రం** గెంటన వల్లరం.

ఉచ్చారణ (pronunciation) పలుకుబడి. సా.మా. అనోజ. **ఉచ్చారణ దక్షుఁడు**, **ఉచ్చారణ దక్షురాలు** పలుకు-దంట.

ఉచ్చైఃస్వరం (loud voice) బిగ్గర గొంతుక. సా.మా. పొదక, బిగ్గర ఎలుగు, బిగ్గర ఎల్గు, ఒత్తిలి ఎలుగు, లాసి ఎలుగు, లాసి ఎల్గు, లాసి గొంతుక.

ఉచ్ఛిష్టం (scrans) ఎంగిలి.

ఉచ్ఛ్వసించు (to inhale) ఎగనూర్చు.

ఉచ్ఛ్వాస (inhalation) ఎగనూర్పు. **ఉచ్ఛ్వాసకం** (inhaler) ఊర్పెన.

ఉచ్ఛ్వాస నిఃశ్వాసలు ఎగ-దిగనూర్పులు.

ఉజ్జ్వలం (bright, resplendent) జిగేలు, జిగేల్. సా.మా. కళారు, తళారు, మిరుమిట్టు. **ఉజ్జ్వల కిరణం** జిగేలు రువాణం. **ఉజ్జ్వల గతం** జిగేలు లోవైనం. **ఉజ్జ్వల ఘట్టం** జిగేలు కైకటం. **ఉజ్జ్వల చరిత్ర** జిగేలు జరిమి. **ఉజ్జ్వల తేజస్సు** జిగేలు మిసిమి. **ఉజ్జ్వల దశ** జిగేలు తాపిక. **ఉజ్జ్వల ప్రకాశం** జిగేల్ వెలుఁగు. **ఉజ్జ్వల బింబం** జిగేలు బిల్లిక. **ఉజ్జ్వల భవిష్యత్తు** జిగేలు రాఁగలి. **ఉజ్జ్వల వైభవం** జిగేలు పరిడవం. **ఉజ్జ్వల స్థితి** జిగేలు నిల్క.

ఉటంకన (quote, quotation) ఎత్తీటు.

ఉటంకించు (to quote) ఎత్తీటించు. **ఉటంకించఁబడినది** ఉటంకిదం ఎత్తిడిదం. ఎత్తీటు.

గమనిక :- 'ఉటంకించు ఉటంకన' అనే మాటలను సంస్కృతంగా మనవారు భావిస్తున్నారు. ఉత్ + టంకన అని వీటిని విడఁదీసి చూపుతున్నారు కూడ. కాని తంకన/ టంకన అనే మాటలకు సంస్కృతంలో ఈ అర్థం లేదు. 'ఉటంకించు ఉటంకన' అనే మాటలు తెలుఁగువారికి తప్ప దేశంలో ఎవటికీ తెలియవు. మిగితావారు వీటిని వాడరు. పైపెచ్చు తెలుఁగు వారికి సంస్కృతం పరిచితం కాని కాలంలో – అంటే క్రీ.శ. 7 వ శతాబ్దికి ముందు – వ్రాయఁబడిన సంస్కృత గ్రంథాలలో ఎక్కడా వీటి ప్రయోగం లేదు. కనుక ఇవి తెలుఁగే అయి ఉండాలి. తెలుఁగులోంచే సంస్కృతంలోకి వెళ్ళి ఉండాలి.

ఉడాయించు (to decamp) జారుకొను.

ఉడుపుష్పం చూ. జపాకుసుమం.

ఉడ్డయనం/ ఉడ్డీనం (aviation) ఎగవు. సా.మా. ఎగిరిక, ఎగ్రిక, నెగవు, గోరణ. **ఉడ్డయనం చేయు** (to fly in the air) ఎగురు. సా.మా. ఎగయు, నెగయు, గోరించు, మిడియు, మిట్టు, విన్నేఁగు.

ఉడ్డయన అకాడమి (aviation academy) నెగవోరు.

ఉత్కంఠ (suspense, enthusiasm) తహారం.

ఉత్కంఠాభరితం తహారు. **ఉత్కంఠాళువు** తహారి.

ఉత్కర్ష మిడిమి. సా.మా. ఎగువాయి.

ఉత్కృష్టం బ్రాతి. సా.మా. ఉరవు, ఎగువారి, గొప్ప, దొడ్డ, నిగరం, బటారం, మేటి, తఱుసంటి.

ఉత్కోచం (bribe) లంచం. సా.మా. వాతికాసు.

ఉత్తమం (the best) మేలిమి. సా.మా. నాణ్యం, ప్రేపం, మలచం, మలసం, మీసరం, మేటి, రపణం, లెస్స. **ఉత్తమ ఉపాధ్యాయుఁడు** మేటి ఎఱపరి. **ఉత్తమ గురువు** మేటి కాంచువు.

ఉత్తమ పురుష (grammar – First person) అనమంకం.

ఉత్తమ పుత్రుఁడు మేటి కొడుకు. **ఉత్తమ భర్త** మేటి పెనిమిటి. **ఉత్తమ భార్య** మేటి ఇల్లాలు. **ఉత్తమ రైతు** మేటి అరకాను. **ఉత్తమ విద్యార్థి** మేటి నేరువాను.

ఉత్తముడు మేటి. సా.మా. ప్రేపుఁడు, మలసుఁడు, మీసరుఁడు, రపణుఁడు, లెస్సరి. **ఉత్తమురాలు** మేటి, మేటిత, ప్రేపురాలు, మలసురాలు, రపణురాలు, లెసతి, లెస్సతి, లెసరాలు, లెస్సరాలు, లెస్సిత, లెస్సెత.

ఉత్తమోత్తమం బల్ మేటి. సా.మా. బల్ మీసరం మొ॥

ఉత్తరం (letter) కమ్మ. సా.మా. అంప, అనుప, అనుపాంకు, ఎడాంకు, పురోణి, ప్రోణి, రుక్క, వనిక, కారట. **వ్రాసి పంపిన చిన్న ఉత్తరం లేదా చీటీ** (missive) ఉల్లాఁకు, కిల్లాఁకు, పురోణిక, ప్రోణిక.

ఉత్తర క్రియ(లు) (obsequies) సమామీఁదు(లు). సా.మా. సమాతతం, సమాతతాలు.

ఉత్తర దిక్కు (North) డాకడ. (సమాసంలో పూర్వావయవంగా డా-)

ఉత్తర ధ్రువం (North Pole) డాకోపు.

ఉత్తర ఫల్గుని డాకటి మిలారం. సా.మా. డామిలారం, ప్రొద్దు మిలారం.

ఉత్తర భాగం (latter part) మలివీటు. సా.మా. మలిపాయి, మలిపాలు.

ఉత్తరవాది (responsible person) మోపికారి.

ఉత్తర స్ఫుటితం (cunnilingus) ఈవానిక.

ఉత్తరాధికారి (వారసుఁడు) తరువాను, తరువాన్.

ఉత్తరా నక్షత్రం డాకటి మిలారం.

ఉత్తరాభాద్ర నక్షత్రం ముక్కంటి మిలారం.

ఉత్తరాయణం డాపోవకం. సా.మా. డాపోక. **ఉత్తరాయణ పుణ్యకాలం** డాపోక మేలుకారు.

ఉత్తరాషాఢ నక్షత్రం ఏచ కంకటి, ఏచ కంకటి మిలారం సా.మా. గడమంచి.

ఉత్తరీయం ఒల్లెవాటు. సా.మా. కండువ, కండువా(?)

ఉత్తరోత్తరా మునుముందు, మునుముందటి.

ఉత్తానం (shallow– తక్కువ లోఁతు గలది) అసిలోయి.

ఉత్తీర్ణత (pass in a test) కడఁజేరిక.

ఉత్తీర్ణతా శాతం (pass percentage) కడఁజేరిక వంద్రం.

ఉత్తీర్ణుడు (passed in a test) కడఁజేరువు. ఉత్తీర్ణత కడఁజేరిక.

ఉత్తేజం (excitement) సుమాళం. **ఉత్తేజకరం** (exciting) సుమాళకాను. **ఉత్తేజపఱచు** (to excite) సుమాళించు.

ఉత్తేజితుడు (excited man) సుమాళిదుఁడు.

ఉత్థానం[1] (Rise) లెవయిక, లెవైక. సా.మా. ఎగవు, లెగయిక, లెగైక, లెగువ. **ఉత్థాన పతనాలు** (Rise and fall) ఎగరాలకాలు. సా.మా. లెగువాలికలు.

ఉత్థానం[2] / **ఉత్థాపన** (penile erection – పురుషాంగ స్తంభన అనే అర్థంలో) లేపన, లేపనం. సా.మా. గ్రాటి నిటారం, నిక్కడం, నిటారం, నివిడిక.

ఉత్పరివర్తన (mutation) అమామార్పు.

ఉత్పరివర్తితం (mutated) అమామారిదం.

ఉత్పత్తి (production) వానకం.

ఉత్పత్తిస్థానం[1] (వస్తువులకు) వానిలి.

ఉత్పత్తిస్థానం[2] (జీవులకీ, నాగరికతకీ) ఆమతిలి.

ఉత్పత్తిస్థానం[3] (కళలకీ, విద్యలకీ) కాణాచి. సా.మా. కాణయాచి.

ఉత్పన్నం (manufactured/ product) వానిదం.

ఉత్పల శారిబ చూ. శారిబ.

ఉత్పాతం (natural calamity – వఱద, తుఫాను, భూకంపం లాంటిది) హావళి. సా.మా. పులుగాకు, పుట్టిమునక, రట్టడి, రావడి, వేకరం, సిలుగు, గొహారు, బిందం.

ఉత్పాదన (product) వానిదం. సా. మా. సయారిదం.

ఉత్పాదకుఁడు (producer) వానరి. సయారకాను.

ఉత్పాదించు (to produce) వాను. సా.మా. సయారించు.

ఉత్ప్రేక్ష/ ఉత్ప్రేక్షాలంకారం (imagination metaphor) ఐనటుకం. సా.మా. ఐనటుక పాటన.

ఉత్ప్రేక్షామయం ఐనటుకాప.

ఉత్ప్రేక్షించు ఐనటించు.

ఉత్సన్నం (లుప్తం, శిథిలం, నష్టం) పంచం. సా.మా. బ్రల్లు.

ఉత్సవం సాకం. సా.మా. తిరునాళ్ళు, తేవ, వేఁడుక, వేఁడుక. **ఉత్సవదినాలు** వేఁడుకనాళ్ళు. **ఉత్సవ నిర్వహణ** వేఁడుక జరపకం. **ఉత్సవ నిర్వాహకులు** వేఁడుక జరుపరులు. **ఉత్సవ వాతావరణం** వేఁడుక కరోలి. **ఉత్సవ సంరంభం** వేఁడుకల సందడి.

ఉత్సవాలు నిర్వహించు వేఁడుకలు జరుపు.

ఉత్సహించు అగ్గలించు. సా.మా. కెరలు, కేరిల్లు. **ఉత్సాహం** అగ్గలిక. సా.మా. కెరలిక, కేరింత. **ఉత్సాహ భరితం** అగ్గలిక-నింటం. సా.మా. కేరింత కలగం **ఉత్సాహశీలి** కెరలువాను, కెరల్వాను. సా.మా. కేరింతరి

ఉత్సుకం (enthusiastic) ఉబలాటి. సా.మా. ఉవ్వలిటి, తహారు. **ఉత్సుకత** (enthusiasm) ఉబలాటం. సా.మా. ఉవ్వలి, తహారం.

ఉత్సుకుఁడు ఉబలాటి. సా.మా. ఉవ్వలివాను, తహారి, తహారవాను. **ఉత్సుకురాలు** ఉబలాటిత సా.మా. ఉవ్వలిత, తహారిత.

ఉదంతం కౌట. సా.మా. జరిదం, ఐదం.

ఉదయం (morning, dawn) ప్రొద్దు. సా.మా. తళుకెడ, తళుకెడరు, ప్రేపు, ఱేపకడ, ఱేపాడి, వఱువాయి, వేఁకువ, వేవి. **ఉదయకాంతి** వేఁకువ వెలుఁగు. **ఉదయభానుఁడు** వేఁకువ నెసరు/ నెసరు. సా.మా. వేవీను. **ఉదయసంధ్య** ప్రొద్దటి పురంట/ పురఁట.

ఉదయకాల అల్పాహారం (breakfast) వఱువాయం. **ఉదయ ప్రార్థన** ప్రొవేఁడిక, ప్రొవ్వేఁడిక.

ఉదయాచలం/ ఉదయాద్రి తొలిగట్టు.

ఉదయాన్నే మేల్కొనేవాఁడు (early riser) వేవరి. **ఉదయాన్నే మేల్కొనే ఆమె** వేవరిత.

ఉదయించు (సూర్యుఁడు - to dawn) పొలచు, పొడచు. సా.మా. చెక్కలొత్తు, తోతెంచు, పొడతెంచు.

ఉదాత్తం/ ఉదాత్త ధ్వని (వేద పఠనంలో) నిడుసు. **ఉదాత్త స్వరం** నిడుసు ఊలం. సా.మా. నిడుసుటూలం.

ఉదారం (liberal magnanimous) కైజాలు. సా.మా. వెడఁదం వెడందం. **ఉదారత** (generosity, magnanimity) కైజాలుదనం. సా.మా. వెడఁదం, వెడందం.

ఉదారుఁడు కైజాలువు. సా.మా. కైజాలువాను. **ఉదారురాలు** కైజాలిత. సా.మా. కైజాలురాలు, వెడఁదరాలు, వెడందరాలు.

ఉదాసీనం (indifferent) పాలారు. సా.మా. పట్టణి. **ఉదాసీనత** (indifference) పాలారిక. సా.మా. పట్టమి, తరితీపు, ఒప్పరికం. **ఉదాసీనత వహించు** పాలారిక పూను. సా.మా. పాలారు, ఒప్పరికించు.

ఉదాసీనుడు పాలారువు. **ఉదాసీనురాలు** పాలారిత.

ఉదాహరణ (example) మచ్చుక, మచ్చుకం.

ఉదాహరణీయం మచ్చుకపాదు.

ఉదాహరించు మచ్చుకించు.

ఉదాహృతం మచ్చుకిదం.

ఉదీచీనం/ ఉదీచ్యం (ఉత్తరాన పుట్టిన వస్తువు/ జీవి/ దృగ్విషయం) డాతియం. సా.మా. డాత్యం, డాకడి, డాక్రేవటి.

ఉదుంబరం (Fig – Ficus Racemosa) మేడి. సా. మా. అత్తి. **ఉదుంబర పత్రం** మేడి ఆఁకు. **ఉదుంబర ఫలం** మేడికాయ. (పక్షాంతరంలో) మేడిపండు. .**ఉదుంబర వృక్షం** మేడిచెట్టు. **ఉదుంబర వృక్షమూలం** మేడిచెట్టు మొదలు.

ఉద్గమం (water spring) ఊట. సా.మా. జొంపు, నీటిబుగ్గ, ఎగదట్టిక.

ఉద్గారం (emission) ఓకలం.

ఉద్గ్రంథం (Magnum opus) ప్రెనాంకం, ప్రెన్నాంకం. సా.మా. గోపాంకం, పేరాంకం, పేరునోలు, పేర్నోలు, ప్రెన్నోలు, బోరాంకం, బోరునోలు, బోర్నోలు.

ఉద్ఘాటన (statement) ఎసాటం, ఎసాట. సా.మా.

ఉద్ఘాటించు ఎసాటించు, ఎసాడు. **ఉద్ఘాటితం** ఎసాటి-దం, ఎసాడిదం.

ఉద్ఘోష లాసింపు. **ఉద్ఘోషించు** లాసించు. **ఉద్ఘోషితం** లాసిదం.

ఉద్దండుఁడు మెరియ.

ఉద్దాలం (Cordia dichotoma) విరిగిచెట్టు.

ఉద్దిష్టం (intended) గుఱించిదం.

ఉద్దీపన[2] (aphrodisiac – వాజీకరణౌషధం – అంటే కామాన్నీ, సంభోగశక్తినీ పెంపొందించే మందు అనే అర్థం లో) మూరిమందు. (పక్షాంతరంలో) మూరితిండి.

ఉద్దీపన[1] (stimulation) ఎసరేఁపన.

ఉద్దీపించు (to stimulate) ఎసరేఁపు. **ఉద్దీపితం/ ఉద్దీప్తం** ఎసరేఁప. సా. మా. ఎసరేఁపిదం.

ఉద్దేశం/ ఉద్దేశ్యం (intention) గుఱికోలు. సా.మా. దీవసం, దివ్వసం. **ఉద్దేశ పూర్వకం** (intentional) గుఱికోలిటి. సా.మా. దీవసాప. **ఉద్దేశ పూర్వకంగా కల్పించిన చిక్కుమీఁది చిక్కు** పేటాపన.

[వ్యతిరేకార్థకం : **అనుద్దేశ పూర్వకం** (unintention-al) అగుఱికోలిటి. సా.మా. అకదీవసాప].

ఉద్దేశపూర్వకంగా (intentional) కావాలని. సా.మా. కావాల్ స్కని, చెయ్యాలని, గుఱికోలుగా, దీవసాపగా.

ఉద్దేశించు (to intend) గుఱికోలించు సామా దీవ-సించు.

ఉద్ద్యోతన (high-lighting) మిడిసూపకం. **ఉద్ద్యో-తించు** (to high-light) మిడిసూపు. **ఉద్ద్యోతితం** మిడిసూపిదం.

ఉద్ధతి బెట్టిదం. సా.మా. బెట్టు, మిటారం, ముఱకం. **ఉద్ధతి చూపు** బెట్టించు.

ఉద్ధతుడు బెట్టిదుఁడు. సా.మా. మిటారుఁడు. **ఉద్ధతు-రాలు** (మానిని) బెట్టిదురాలు, మిటారి.

ఉద్ధరణ ఎగఁదేర్పు. సా.మా. ఎగఁదీత, ఎగఁదీయకం. **ఉద్ధర్త/ ఉద్ధారకుఁడు** ఎగఁదేర్పరి. సా.మా. ఎగఁదేర్పువు.

ఉద్ధరించు ఎగఁదేర్చు. సా.మా. ఎగఁదీయు.

ఉద్ధారితం ఎగఁదేర్పిదం.

ఉద్ధృతం/ ఉద్ధృతి (spate) ఉరవడి. సా.మా. ముమ్మరం.

ఉద్బుద్ధం మేల్కోలిదం.

ఉద్బోధ/ ఉద్బోధన నచ్చఁజెప్పకం.

ఉద్బోధకుఁడు నచ్చఁజెప్పరి.

ఉద్బోధితుఁడు నచ్చఁజెప్పిదుఁడు.

ఉద్భవం ఆమతిక, ఆమతిలిక. సా.మా. ఏర్పాపకం మావింపు.

ఉద్భవించు ఆమతిల్లు. సా.మా. ఏర్పాపు, మావించు.

ఉద్భూతం ఆమతిలిదం, ఆమతిల్లిదం. సా.మా. ఏర్పాపిదం, మావిదం.

ఉద్యమం (a public movement) మేహలి. **ఉద్యమకారుఁడు/ ఉద్యమి** మేహలికాను.

ఉద్యమించు మేహలించు.

ఉద్యానం (park) ఎలఁదోఁట. సా.మా. ఊరతోఁట, పరితోఁపు, ఆరెం. **ఉద్యాన గృహం** (farm house) తోఁట విడిఁది. **ఉద్యాన విహారం** ఎలఁదోఁట అసివాఱు.

ఉద్యాన పంట (horticultural crop) తోఁట పంటలు. సా.మా. పెరటి పంటలు.

ఉద్యాపన లలంపు.

ఉద్యుక్తం (మంచి పనులకైతే) సమకట్టువు. (పాప ప్పనులకైతే) ఒడిగట్టువు.

ఉద్యుక్తుఁడు, **ఉద్యుక్తురాలు** సమకట్టరి, సమకట్టువు, ఒడిగట్టరి, ఒడిగట్టువు.

ఉద్యోగం (job, post) కొలువు. సా.మా. కెలసం. **ఉద్యోగం-సద్యోగం** కొలువూ-గెలువూ. **ఉద్యోగ అవకాశాలు** కొలువాస్కారాలు. **ఉద్యోగకాలం** కొలుసేఁపరం, కొలుసేఁపరం. **ఉద్యోగ ఖాళీ** (vacancy) కొలువు కొల్ల. సా.మా. కెలసపు కొల్ల. **ఉద్యోగ నిబంధనలు** కొలుచౌకట్లు. సా.మా. కొలుచౌకట్లు. **ఉద్యోగ నియామకం** కొలుకోల్గారం. **ఉద్యోగప్రయత్నం** కొలుకైచూడ్కి. **ఉద్యోగ బాధ్యతలు** కొలుమోపికలు. **ఉద్యోగ వేళలు** పనిపూఁటలు. **ఉద్యోగ జీవితం** కొలుబ్రదిమానం. **ఉద్యోగ విజయాలు** కొలు-గెల్పులు. **ఉద్యోగ విధులు** కొలువల్సులు.

ఉద్యోగాన్వేషణ కొలువెతుకు, కొల్వెతుకు.

ఉద్యోగార్థి కొలుకోరువు.

ఉద్యోగి (employee) కొలువరి, కొలువుకాను. సా.మా. జీతగాను.

ఉద్యోగుల జీతభత్యాలు కొలువరుల జీతనాతాలు. **ఉద్యోగుల సంఘం** (employees' union) కొలువరి కూటం. **ఉద్యోగుల సౌకర్యాలు** కొలువరుల మైమాయిలు.

ఉద్రిక్తం (tense) ఒడికారి. సా.మా. ఎసరేఁపిదం. **ఉద్రిక్తత** (tense) ఒడికారిమి. సా.మా. ఎసరేఁకువ. **ఉద్రిక్త పరిస్థితులు** ఒడికారపు ఐనిల్కలు. **ఉద్రిక్త వాతావరణం** ఒడికారపు కరోలి.

ఉద్రేకం ఒడికారం. సా.మా. లాఁత. **ఉద్రేక స్వభావం** ఒడికారపు కాకడ/ ఆలుడి. **ఉద్రేక స్వభావి** ఒడికారి.

ఉద్రేకించు ఒడికరిల్లు, ఒడికారిల్లు.

ఉద్వాసన చూ. ఉద్యాపన.

ఉద్విగ్నం (emotionally charged) ఎసరేఁకటి.

ఉద్వేగం (emotion) ఎసరేఁక.

ఉన్నతం (high, lofty, sublime) హెత్తరం. సా.మా. పైమోరు. (ఉపసర్గగా- మిఱు. మిర్) **ఉన్నత ఆలోచనలు** హెత్తరపు తలఁపులు. **ఉన్నత పదవి** హెత్తరపు ఐమి. **ఉన్నత పరిభావనలు** (higher concepts) హెత్తర సవీతటాలు. **ఉన్నత భావాలు** హెత్తరపు మెదలాలు. **ఉన్నత విద్య** పైచదువు(లు). సా.మా. పైనేర్మి. **ఉన్నత విద్యాకేంద్రం** పైనేర్మి నటారం. **ఉన్నత విద్యాపీఠం** పైనేర్మి మిరుందం. **ఉన్నత విద్యామండలి** పైనేర్మి మావటం.

ఉన్నత విద్యావంతుఁడు పైనేర్మివాను. **ఉన్నత విద్యావంతురాలు** పైనేర్మిత. **ఉన్నత స్థానం** హెత్తర నెలవు. **ఉన్నత స్థితి** హెత్తర నిల్క. **ఉన్నత హోదా** హెత్తర సపాట.

ఉన్నతాశయం హెత్తర అవనీకి.

ఉన్నతి/ ఉన్నతత్వం హెత్తరికం. సా.మా. పైమోరు.

ఉన్నతుఁడు హెత్తరి. సా.మా. పైమోరి. **ఉన్నతురాలు** హెత్తరి, హెత్తరిత. సా.మా. పైమోరి, పైమోరిత.

ఉన్ని (wool) సీను.

ఉన్మత్తం (Datura alba) ఉమ్మెత్త. సా.మా. రిమ్మేరు.

ఉన్మత్తుడు/ ఉన్మాది పిచ్చివాఁడు. సా.మా. తింగరి, తిక్కలాఁడు, రిమ్మఁడు, వెంగలి, వెట్టి, వెట్టివాఁడు, **ఉన్మత్తురాలు** పిచ్చిది. సా.మా. తింగరి బుచ్చి, తిక్కది, తిక్కలది, రిమ్మరాలు, వెంగలిది, వెట్టి, వెట్టిది.

ఉన్మాదం[1] (madness) పిచ్చి. సా.మా. తిక్క, తిట్టి, రిమ్మ, వెంగలికం, వెంగలితనం, వెట్టి, వెట్టితనం.

ఉన్మాదం[2] (fanaticism – దురభిమానం) వేదురు. సా.మా. వేదూరు. ఉన్మాద ప్రేరితం వేదురాత. **ఉన్మాద శక్తులు** (fanatical elements) వేదురి బ్రోములు.

ఉన్మాది (fanatic) వేదురి. సా.మా. వేదూరి.

ఉన్ముఖం చూ. ఉద్యుక్తం.

ఉన్మూలన (uprooting, eradication) పెకలింపు.

ఉన్మూలించు పెకలించు. **ఉన్మూలితం** పెకలిదం.

ఉపకరణం (an implement) పనిముట్టు, పనిమూటు. సా.మా. పనిమటం, ఎస్తలి, కేలం, కొఱముట్టు, కొఱమూటు, మూటు.

ఉపకరించు పనికివచ్చు. సా.మా. అక్కఱకు వచ్చు, కొఱఁదీర్చు.

ఉపకారం మేలు. సా.మా. లగ్గు. **ఉపకార బుద్ధి** మేల్కానికం. **ఉపకారి** మేలుకాను, మేల్కాను. **ఉపకార వేతనం** (scholarship or stipend) చిఱువాణం.

ఉపకార్యదర్శి బై-కెలనారి.

ఉపకులపతి (Vice–Chancellor) బై-మిడివాను.

ఉపకుల్య చూ. పిప్పలి

ఉపక్రమణ పూనిక. సా.మా. మొదలుపేటు/ మొదల్పేటు. కడఁక, కడంక, కొనకోలు/ గొనకోలు, తక్కోలు, తలకోలు, తొడఁకం, నూల్కోలు, మునుకోలు, మొనకోలు, మొనయిక, మునుకోలు, వసిగోలు, సమకట్టు.

ఉపక్రమించు పూను. సా.మా. మొదలుపెట్టు, కడఁగు, కడంగు, కొనకొను/ గొనకొను, తక్కొను, తలకొను, తొడంగు, నూల్కొను, మునుకొను, మొనకొను, మొనయు, వసిగొను, సమకట్టు.

ఉపఖండం (subcontinent) లోఁద్రుంకం. **ఉపఖండ సంబంధి** (subcontinental) లోఁద్రుంకాప.

ఉపగ్రహం[1] (satellite – natural – సహజమైనది) ఉదా: జాబిలి) తోవిన్నరం.

ఉపగ్రహం[2] (satellite – artificial – కృత్రిమం) మైవిన్నరం. **ఉపగ్రహకక్ష్య** (satellite orbit) మైవిన్నర లోవరి. **ఉపగ్రహ కమ్యూనికేషన్** (satellite communication) మైవిన్నర తెల్పుకోలు. **ఉపగ్రహ కేంద్రం** (satellite centre) మైవిన్నర నటారం. **ఉపగ్రహ చిత్రం** మైవిన్నర మేవిక. **ఉపగ్రహ నెట్‌వర్క్** మైవిన్నర వలకట్టు. **ఉపగ్రహ పహరా** (satellite surveyllance) మైవిన్నర కాపలా. **ఉపగ్రహ ప్రసారం** (satellite transmission) మైవిన్నర పఱపం. **ఉపగ్రహ**

ప్రయోగం (satellite launching) మైవిన్నర(పు) ఎసేటు. **ఉపగ్రహ ప్రయోగ స్థావరం** (satellite launching station) మైవిన్నర(పు) ఎసేటాణం.

ఉపచరించు అడియరించు.

ఉపచారం అడియరం.

ఉపజాతి (a strain) సంచు. సా.మా. లోగమి.

ఉపోపజాతి (sub-strain) బైసంచు. సా.మా. బైలోగమి.

ఉపజీవి (dependent) నీడఁగాఁపు. సా.మా. నీడవాను, నీడరి.

ఉపజ్ఞ (intuition) ఆతం. **ఉపజ్ఞావంతుఁడు** ఆతవాను. **ఉపజ్ఞావంతురాలు** ఆతరాలు. **ఉపజ్ఞామూలకం** (intuitive) ఆతాప.

ఉపత్యక – (కొండ క్రింది భూభాగం) కొండ్ర. సా.మా. దడియ.

ఉపదిష్టం దరివల్కిదం.

ఉపదేశం దరివల్కు.

ఉపదేశించు దరివల్కు.

ఉపదేష్ట దరివల్కరి.

ఉపద్రవం పుట్టిమునక. (ఇంకా చూ. ఆపత్కాలం క్రింద ఆపద.)

ఉపధ (penultimate – last but one – చివరి నుంచి రెండోది) అఱిమున్న.

ఉపధా అక్షరం (penultimate letter) అఱిమున్న వ్రాయి. (ఉదాహరణకి : 'కోవెల' అనే మాటలో [వె] అనేది అఱిమున్న వ్రాయి).

ఉపధా అచ్చు (penultimate vowel) అఱిమున్న ఉలివి. (ఉదాహరణకి : 'కోవెల' అనే మాటలో [ఎ] అనేది అఱిమున్న ఉలివి).

ఉపనది (tributary) తోఁడువాగు.

ఉపనయనం వడుగు. సా.మా. ఒడుగు. **ఉపనయనంలో మూఁడో నాటి వేఁడుక** ప్రాకెన.

ఉపనీతుడు వడుగు.

ఉపనేత వడుగు సేతరి.

ఉపనిషత్తు ప్రామినుకర్తి. సా.మా. మినుకర్తి.

ఉపనిషదర్థం మినుకర్తి తెల్లం.

ఉపనిషద్దృష్టి మినుకర్తి దులి.

ఉపనిషద్వాక్యం మినుకర్తి నొడువు.

ఉపన్యసించు (to lecture) వాకొను.

ఉపన్యాసం (lecture) వాకోలు. **ఉపన్యాస ధోరణి** వాకోలు పోకడ. **ఉపన్యాస నిపుణుఁడు**, **ఉపన్యాస నైపుణ్యం** చూ. ప్రసంగ నిపుణుఁడు, ప్రసంగ నైపుణ్యం. **ఉపన్యాస మందిరం** చూ. ప్రసంగ మందిరం. **ఉపన్యాస వేదిక** (dais) వాకోలు జగిల. **ఉపన్యాసకుడు** వాకోలరి.

ఉపన్యాసాల సంకలనం వాకోలాది.

ఉపపతి (paramour – male) మిండఁడు, మిండఁగాఁడు. సా.మా. బై-పెనిమిటి.

ఉపపత్తి (విశ్లేషణాత్మక వివరణ) విరలాది.

ఉపబలకం (suppoting point in an argument) తోడుజాడ.

ఉపమ (simile – అలంకారశాస్త్రంలో) బడికోలు.

ఉపమంత్రి (deputy minister) బై-ప్రెగడ.

ఉపమానం పోలిక. సా.మా. పోల్కి, పోల్కె.

ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం (వ్యాకరణంలో) మునుపోల్కి తోగు.

ఉపమాన రీతి బడికోలు తీరు.

ఉపమా(న) వాచకం బడికోలుఁదెల్పి.

ఉపమానాలంకారం బడికోలు పాటన.

ఉపమించు (to compare) పోల్చు, సరిపోల్చు. సా.మా. పోలించు, బడికొలుపు, మక్కలించు, సవతు సేయు, సరసించు.

ఉపమేయం పోల్పాదు.

ఉపయుక్తం అక్కఱిక. సా.మా. అమసు, కొఱవాను.

ఉపయోక్త (user) వాడరి, వాడుకరి.

ఉపయోగం (use, utility) వాడకం. సామా. వాడుక.

ఉపయోగించు (to use) వాడు, వాడుకొను.

ఉపరిచర్మం (epidermis) బీతోలు.

ఉపరితలం (surface) పయం. ఉపరితల రవాణా (surface transport) పయ మోపోవరం.

ఉపవసించు (to fast) వటించు. సా.మా. పస్తుండు.

ఉపవాచకం (supplementary text/ non-detailed text) మెయినేర్పిక.

ఉపవాసం (a fast) వటింపు. సా.మా. ఇల్లి, ఇల్లిక, నిట్టు, నిట్రు, నుంకు, పస్తు.

ఉపవిష చూ. శృంగి.

ఉపవీతం గన్నూలు. సా.మా. జందెం.

గమనిక :- ఉపవీతానికి 'జందెం' అనే మాట విఱివిగా వాడుకలో ఉంది. కాని అది కూడా తెలుఁగు కాదు.

ఉపశమనం (relief) ఊఱట. సా.మా. తెఱిపి. **ఉపశమించు** తెఱిపిచ్చు. సా.మా. మద్దటిల్లు.

ఉపశాంతి (consolation) ఓదార్పు.

ఉపశాఖ (sub-branch of a tree) రెమ్మ. సా.మా. రేమ, చివ్వ, చువ్వ, చువక, బరుగు, బలుగు, మండ, రివ్వట, రివట, రివ్వ, రీవ, రెంబ, రెబ్బ, సెలగ, సెలగొమ్మ.

ఉపసంహరణ/ ఉపసంహారం[1] (withdrawal) (ఆజ్ఞలు, సైన్యం ఆయుధాలు, ప్రభావం, హాని మొదలైనవాటి విషయంలో) క్రమ్మరణ. సా.మా. క్రమ్మఱింత, క్రమ్మఱింపు.

ఉపసంహరణ/ ఉపసంహారం[2] (withdrawal) (ఆజ్ఞలు, ఖాతాలోని డబ్బు మఱియు మాటల విషయంలో) వెనుదీసుకోలు.

ఉపసంహరణీయం/ ఉపసంహార్యం[1] (ఆజ్ఞలు, సైన్యం ఆయుధాలు, ప్రభావం, హాని మొదలైనవాటి విషయంలో) క్రమ్మఱించలవి.

ఉపసంహరణీయం/ ఉపసంహార్యం[2] (ఆజ్ఞలు, ఖాతాలోని డబ్బు మఱియు మాటల విషయంలో) వెనుదీసుకోలు.

ఉపసంహరించు[1] (to withdraw) (ఆజ్ఞలు, సైన్యం ఆయుధాలు, ప్రభావం, హాని మొదలైనవాటి విషయంలో) క్రమ్మఱించు.

ఉపసంహరించు[2] (to withdraw) (ఆజ్ఞలు, ఖాతాలోని డబ్బు మఱియు మాటల విషయంలో) వెనుదీసుకొను.

ఉపసంహరించు[2] వెనుదీసుకొను.

ఉపసంహర్త/ ఉపసంహారకుడు[1] (ఆజ్ఞలు, సైన్యం ఆయుధాలు, ప్రభావం, హాని మొదలైనవాటి విషయంలో) క్రమ్మఱింపరి.

ఉపసంహర్త/ ఉపసంహారకుడు[2] (ఆజ్ఞలు, ఖాతాలోని డబ్బు మఱియు మాటల విషయంలో) వెనుదీసుకోలరి.

ఉపసంహృతం[1] (ఆజ్ఞలు, సైన్యం ఆయుధాలు, ప్రభావం, హాని మొదలైనవాటి విషయంలో) క్రమ్మఱిదం.

ఉపసంహృతం[2] వెనుదీసుకోలిదం.

ఉపసర్గ (prefix) మునుమాటిక.

ఉపాంగం (sub-ancilliary subject) తోఁడసిపాయి.

ఉపాఖ్యానం (episode) లోవాకువ.

ఉపాధి (employment) బ్రదుకుతెరువు, బ్రతుకుదెరువు. సా.మా. మందోవ, మంద్రోవ, మనోజ. **ఉపాధి కల్పన కేంద్రం** మందోవ కల్పనకూటం. **ఉపాధికల్పన పథకం** మందోవ కల్పన ప్రావ.

ఉపాధ్యక్షుఁడు (vice-president) బై-ఎకిమీను.

ఉపాధ్యాయవృత్తి ఎఱపరం. సా.మా. ఎఱపకం. ఎఱపరి మనోజ. **ఉపాధ్యాయశిక్షణ** ఎఱపరి నేర్పకం. **ఉపాధ్యాయ శిక్షణకేంద్రం** ఎఱపక నేర్పిలి.

ఉపాధ్యాయిని, **ఉపాధ్యాయుఁడు** ఎఱపరి.

ఉపాయం వెరవు. సా.మా. ఇగరం, ఇమ్ము, ఒఱపు. **ఉపాయ రహితుఁడు/ ఉపాయ హీనుఁడు** వెరవిఁడి, వెరవు మాలు(వు). **ఉపాయశాలి/ ఉపాయజ్ఞుడు** వెరవరి. సా. మా. ఇమ్మరి, ఒఱ పరి.

ఉపాలంభం/ ఉపాలంభన తిట్టు. సా.మా. అగడు, ఆడిక, ఆడికోలు, ఆడిపోసుకోలు, ఆడిపోత, ఆరు, ఆరుదూఱు, చిట్టువాటు, చివాటు, చీవాటు, డొగరు, దుమ్మెత్తిపోత, తూర్పారఁబట్టుడు, తూలనాటం, తెగ నాటం, తొచ్చెం, దిసంతు, దూఱు, ప్రయి, ప్రయ్యి, ప్రై, ప్రైయి, బేరజం, ఱవ్వ, విళంగీలు.

ఉపాసకుడు/ ఉపాసని/ ఉపాసి ఓకొల్పరి. **ఉపాసన/ ఉపాస్తి** ఓకొలువు. ఓకొల్వు. **ఉపాసించు** ఓకొల్చు. **ఉపాసితం** ఓకొల్పిదం. **ఉపాసనీయుఁడు/ ఉపాస్యుడు**, **ఉపాస్యురాలు** ఓకొల్పాదు.

ఉపాహారం (tiffin and snacks) అసియారగం. సా.మా. చిట్టారగం. **ఉపాహార వేళ** అసియారగ ఎడరు. **ఉపాహార ప్రియుఁడు** అసియారగ మారి. **ఉపాహార శాల** (restaurant) తిన్నిలి.

ఉపేక్ష (negligence) క్రేణింపు. సా.మా. ఒప్పరికింపు, కన్నడ, క్రేణి, పాలార్పు.

ఉపేక్షణీయం పాలార్పలవి.

ఉపేక్షించు (to ignore) క్రేణి చేయు. సా.మా. కన్నడ చేయు, క్రేణించు, ఒప్పరికించు, పాలార్చు.

ఉపోత్పత్తి (byproduct) మెయివానిక, మైవానిక.

ఉపోద్ఘాతం (introduction) మున్నరిక. సా.మా. ఎత్తికోలు, ననాయి, ననిక. **ఉపోద్ఘాత ప్రాయం** మున్నరికపాటి. సా.మా. ననాయిపాటి, ననికంటి.

ఉపోషం/ ఉపోషణం చూ. ఉపవాసం.

ఉభయం (both) ఇరువం. **ఉభయ కుటుంబాలు** ఇరులెంబులు. **ఉభయచరం** (amphibian) ఇరుమనీకి, ఇర్మనీకి. **ఉభయజాతులు** ఇరు-త్రేసులు. **ఉభయ తారకం** రెంటమేలు. **ఉభయదేశాలు** ఇరు-సీమలు. **ఉభయ పక్షాలు** ఇరు-ఏటాలు. **ఉభయ ప్రాంతాలు** ఇరు-ఏఱువలు. సా.మా. ఇరు-పేర్పైలులు. **ఉభయభాషలు** ఇరునుళ్ళు. సా.మా. ఇరువాయరాలు. **ఉభయభాషాప్రవీణ** ఇరువాయర వలంతి. **ఉభయ భాషా పండితుఁడు** ఇరువాయర గ్రబి. **ఉభయభాషి** ఇరువాయరి. **ఉభయ మతాలు** ఇరుకొల్వళ్ళు/ కొల్వలులు. **ఉభయ రాజ్యాలు** ఇరుమన్నియాలు. **ఉభయ వంశాలు** ఇరు-కందోళ్ళు.

ఉభయవర్గాలు ఇరు-వింగడాలు. **ఉభయ సంప్రదాయాలు** ఇరుప్రానోజలు. సా.మా. ఇరుప్రావాటాలు. **ఉభయ సంస్కృతులు** ఇరు-అలజందాలు. **ఉభయ సభలు** ఇరు-ఓల్గాలు. సా.మా. ఇరోలగాలు. **ఉభయ సమ్మతం** (consensual) ఇరుమైవటి. **ఉభయసమ్మతి** ఇరుమైవడి. **ఉభయులు** ఇరువుఱు.

ఉరఫ్ .... అనఁబడే.

ఉరుబూకం (Ricinus communis) ఆముదపు చెట్టు.

ఉల్క (meteor, a shooting star) సిరిక.

ఉల్కాపాతం సిరికపాటు.

ఉల్టా (inverse, upside down) తలక్రిందు(లు) సా. మా. ఎడమడుగు, తారుమారు, మార్పాఱు.

ఉల్బణం (boom) పొంగు. సా.మా. బూరట.

ఉల్లంఘకుడు, **ఉల్లంఘకురాలు** జవదాఁటరి.

ఉల్లంఘనం (violation) జవదాఁటకం, జవదాఁటు.

ఉల్లంఘనీయం జవదాఁటల్వి.

ఉల్లంఘించు (to violate, to flout rules) జవదాఁటు. చూ. అతిక్రమించు.

ఉల్లంఘితం జవదాఁటిదం.

ఉల్ముక చక్రం (మహాత్ములకు తల వెనుక ఉండే తేజో వలయం) ఏరిగుడుసు.

ఉల్లసిల్లు చూ. ఆనందించు.

ఉల్లాసం చూ. ఆనందం.

ఉషఃకాలం/ ఉషస్సు / ఉషోదయం చూ. ఉదయం.

ఉషారు చూ. ఉత్సాహం.

ఉష్ట్రపక్షి (ostrich) నిప్పుకోడి.

ఉష్ణం (heat) వేఁడి, వేఁడిమి. సా.మా. ఉడుకు, ఉడక, ఉక్క, ఉబ్బ, చుఱుకు, దగడు, బాలం, వెట్ట, బెట్ట, వడ, వెక్క, వెచ్చ, వెచ్చన, వెప్పు, వెమ్ము, వేండ్రం.

ఉష్ణమండలం (tropic) వేఁజోను. **ఉష్ణమండల అడవులు** (tropical forests) వేఁజోని కానలు. **ఉష్ణమండల జీవాలు** (tropical fauna) వేఁజోని మనీకులు. **ఉష్ణమండల దేశాలు** (tropical countries) వేఁజోని సీమలు. **ఉష్ణమండల ప్రాంతాలు** (tropical regions) వేఁజోని ఏఱువలు. సా.మా. వేఁజోని పేర్చెలులు. **ఉష్ణమండల వాతావరణం** (tropical weather) వేఁజోని కరోలి. **ఉష్ణమండల వ్యాధులు** (tropical diseases) వేఁజోని జబ్బులు. సా.మా. వేఁజోని త్యాళ్ళు.

ఉష్ణమానం వేఁడిమి కొలమానం.

ఉష్ణమాపని/ ఉష్ణమాపకం (thermometer) వేఁగ్రైలు.

ఉష్ణీషం (turban) తలపాగ. సా.మా. టెక్కి.

ఉష్ణోగ్రత (temperature) వేమట్టం. సా.మా. క్రాఁక మట్టం, వెంజలి.

ఊ

ఊకారం ఊయన్ను.

ఊరుమూలం (loin) గజ్జ.

ఊర్ధ్వగతులు మీఁదౌకడ. **ఊర్ధ్వలోకం** పైకానసం. **ఊర్ధ్వలోకవాసి** పైకానసి.

ఊషణ చూ. పిప్పలి.

ఊషర క్షేత్రం (barren land) చవిటి పట్టు, చౌటిపట్టు. సా.మా. చౌటి బీడు, చౌటి పొలం, చౌడు, ఉప్పలం, ఉప్పళం.

ఊష్మం/ ఊష్మాక్షరం (sibilant) బిసటి. సా.మా. వారోజు, బుసం.

ఊష్మోచ్చారణ వారోజు పలుకుబడి.

ఊహ (a guess, imagination) ఉజ్జ. **ఊహించు** (to guess, to imagine) ఉజ్జాయించు.

ఊహాకల్పితం ఉజ్జకల్పిదం.

ఊహాజనితం (hypothetical, imaginary) ఉజ్జ-మావి, ఉజ్జమావియం.

ఊహాపోహలు ఉజ్జ-బైజలు.

ఊహాలోకం (fantasy world) ఉజ్జానసం.

ఊహాళువు (an imaginative person) ఉజ్జమారి, ఉజ్జల మారి.

ఋ

ఋక్కు గనిగి. సా.మా. గనిగ మిన్కు. **ఋగ్వేదం** గనిగం. **ఋగ్వేద ఉపాకర్మ** గనిగ బైతతం. **ఋగ్వేద పద్ధతి** గనిగ కైవడి. సా.మా. గనిగత్రోవ. **ఋగ్వేది** గనిగవాను.

ఋక్షం చూ. అరళు వృక్షం.

ఋక్షగంధి/ ఋక్షగంధిక తెల్లనేలగుమ్ముడు చెట్టు.

ఋజుత్వం నిబ్బటికం.

ఋజుమార్గం సూటి త్రోవ. సా.మా. సూటి తెరువు.

ఋజువర్తన ముకుసూటి నడవడి. సా.మా. సూటి నడత.

ఋజువర్తిని సూటిత.

ఋజువర్తనుడు/ ఋజువర్తి సూటి, సూటివాను.

ఋణం (loan) అప్పు. సా.మా. అచ్చుదల, అరువు, ఎరవు, రవడి, వారకం. **ఋణకర్త** (debitor/ borrower) వారకవాను. **ఋణదాత** (creditor) అప్పు-కాఁపు. సా.మా. అప్పీవరి. **ఋణమాఫీ** (loan waiver) పఱచి రూతం.

ఋణస్థానం (జ్యోతిష్యంలో - సాధారణంగా ఆఱో ఇల్లు) వారక నెలవు.

ఋణార్హత (credit–worthiness) వారక తైమి.

ఋణానుబంధం వారక లంకె.

ఋణి (indebted) వారకవాను.

ఋతంభర ప్రజ్ఞ (ఏ ఆధ్యాత్మిక ప్రశ్నకైనా తటాలున సమాధానం స్ఫురించే శక్తి) నికంతటం. సా.మా. నికంతట నేర్పు.

ఋతం (నిజాయితీ) నికమరం సా.మా. నిక్కమరం.

ఋతువు (season) కందువ. సా.మా. కారు, కార్తి.

ఋతుక్రమం (స్త్రీలకు సంబంధించి) నెలార(పు) సరవి. **ఋతుకాలం** నెలార(పు) ఎడరు. **ఋతుమతి** నెలారిత.

ఋత్విక్కు/ ఋత్విజుడు వేలిమరి.

ఋశ్యప్రోక్త[1] చూ. కండూర.

ఋశ్యప్రోక్త[2] చూ. శతావరి.

ఋషి దులి. **ఋషిగోత్రం** దులిచాలు. **ఋషికుమారుఁడు/ ఋషిపుత్త్రుఁడు** దులిపట్టి. **ఋషివంశం** దులిత్రోవ. **ఋషి ప్రోక్తం** దులివాక్రుప్పు. **ఋషివంశం** దులికందోలి. **ఋషి వాక్యం** దులి పలుకు/ నొడువు.

ఋష్యాశ్రమం (hermitage) దులిపంచ.

ఎ

ఎడిట్ చేయు దీటు. **ఎడిటర్** ఐరకాను. **ఎడిషన్** దీటం.

ఎక్స్‌ప్రెస్ విసారు, విసార్. సా.మా. పరిమెయిన్, పరిమైన్. **ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్** విసారు పన్ని. **ఎక్స్‌ప్రెస్ డెలివరీ** విసారు అందఁజేత. సా.మా. విసారు చేరవేత. **ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్** విసారు బోరి వరవ. **ఎక్స్ ప్రెస్ మెయిల్** విసారు వేగు. **ఎక్స్‌ప్రెస్ సర్వీస్** విసారు వరవ.

ఎక్స్ ప్లాయిట్ చేయు దోచుకొను, దోపిడి చేయు. **సా.మా.** నొల్లుకొను. **ఎక్స్‌ప్లాయిటేషన్** దోపిడి. సా.మా. నొల్లుకోలు.

ఎలిజీ (eligy – సంతాప గీతం/ కవిత - ఎవఱైనా చనిపోయినప్పుడు వారి మంచితనాన్ని గుర్తుచేసుకుంటూ పాడేది) ఎన్నువ.

ఎస్టేట్ మాన్యం. **ఎస్టేట్ ఆఫీసర్** మాన్య మణియారి. **ఎస్టేట్ ఆఫీస్** మాన్య కెల్సమిలి. **ఎస్టేట్ యజమానుఁడు** మాన్య తారివాను. **ఎస్టేట్ యజమానురాలు** మాన్య తారి వానిత. **ఎస్టేట్** వ్యవహారాలు మాన్య మెలగరాలు.

ఏ

ఏకారం ఏయన్ను.

ఏంటెన్నా (antenna) పసికమ్మి.

ఏకం చేయు ఒకటి చేయు. సా.మా. ఎనయించు, ఒందనించు, కలుపు, బెరయించు. **ఏకమగు** ఒకటి అగు. సా.మా. ఎనయు, ఒందనిల్లు, కలియు, బెరయు.

ఏకకంఠం/ ఏకగ్రీవం (unanimous) ఎనవల్కు.

ఏకత్వం ఎనయిక, ఎనైక. సా.మా. ఒందనం.

ఏకపది (ఒకే ఒక పంక్తి గల పద్యం మొ॥) సాల్వంచి. సా.మా. సాలువంచి.

ఏకచ్ఛత్రాధిపత్యం ఎనపంచకం. సా.మా. ఎనపంచ పెత్తనం.

ఏకత్రాటిపై ఒకే త్రాటిపై.

ఏకధాటి ఒక్క బిగి. **ఏకధాటిగా** ఒక్క బిగిన.

ఏకపక్షం (unilateral) ఒంగ్రేవ. **ఏకపక్షత** ఒంగ్రేవతనం.

ఏకపత్నీవ్రతం ఈలువానికం. **ఏకపత్నీవ్రతుఁడు** ఈలువరి. సా.మా. ఈలువాను.

ఏకవచనం (singular– వ్యాకరణంలో) ఒంటరం. **ఏకవచన ప్రయోగం** ఒంటరపు ఎసవాడకం.

ఏకసంథాగ్రాహి తోఁబట్టువాను. **ఏకసంథాగ్రాహిత్వం** తోఁబట్టు.

ఏకాంకిక (one–act play) ఐకవంచి.

ఏకాంగం (unit) ఒక్కోను, ఒకోను.

ఏకాండి పాళవంచి.

ఏకాంతం కందువ. సా.మా. తావంచి. **ఏకాంత భాషణ** కందువ మాటకం. **ఏకాంత వేళ** కందువ ఎడరు. **ఏకాంత సేవ** కందువ వరవ. సా.మా. తావంచి వరవ.

ఏకాకారం ఒంటోళం.

ఏకాకి (loner) ఒంటరి.

ఏకాక్షుడు ఒంటికంటి. **ఏకాక్షురాలు/ ఏకాక్షి** ఒంటికంటిత.

ఏకాగ్రం, **ఏకాగ్రత** (concentration of mind) ఆలకం. సా.మా. నెనవంచి.

ఏకాత్మ(తా)భావం ఎనతానుకం.

ఏకాదశి పన్వంచిక.

ఏకాభిప్రాయం (consensus) ఉమ్మడి నేటు. సా.మా. కలనేటు. **ఏకాభిప్రాయం కలిగిన** (consensual) కల

నేటి. **ఏకాభిప్రాయ సాధకుఁడు** కలనేటు రావింపరి. **ఏకాభిప్రాయ సాధన** కలనేటు రావింపు.

ఏకాభిప్రాయాన్ని సాధించు కలనేటు రావించు.

ఏకారతి (హారతి గిన్నె/ పళ్లెం) చిరిమిళ్ళి.

ఏకార్ణవం (the Tethys ocean) పెనువెల్లి, ప్రెనువెల్లి.

ఏకాష్ఠిల[1] చూ. బకపుష్పం.

ఏకాష్ఠిల[2] చూ. వనతిక్త.

ఏకాసనం (ఒక పని అయ్యే దాఁకా ఒక్కచోటనే లేవకుండా కూర్చోవడం) ఒంటిబాసెన. సా.మా. అలసతిక.

ఏకాహం ప్రొదువంచి. సా.మా. పొలవంచి.

ఏకీకరణ (unification) ఒందనింపు. సా.మా. ఎనయింపు, బెరయింపు.

ఏకీకృతం (unified) ఎనయిదం, ఎనైదం. సా.మా. బెరయిదం, బెరైదం.

ఏకీభవించు ఒందనిల్లు. సా.మా. తలకూడ్పు. సా.మా. మైవడు.

ఏకీభావం తలకూడిక సా.మా. మైవాటు.

ఏకీభావి తలకూడరి. సా.మా. మైవాటరి, మైవాటి.

ఏకీభూతం ఎనసు. సా.మా. ఎనయిదం, ఎనైదం.

ఏకోదరత్వం (fraternity) తోఁబుట్టుకం. సా.మా. ఆయిమావికం.

ఏకోదరులు (siblings) తోఁబుట్టువులు. సా.మా. ఆయిమావులు.

ఏకోన్మాదం (monomania) రంది, రంధి.

ఏకోన్మాది (monomaniac/ monimaniacal) రందివాను, రంధివాను.

ఏకోన్ముఖం క్రేవంచి. **ఏకోన్ముఖత** క్రేవంచికం.

ఏకోన్ముఖుఁడు (focused man) క్రేవంచి, క్రేవంచివాను. **ఏకోన్ముఖురాలు** క్రేవంచి, క్రేవంచిత.

ఏజంట్ రో-పనుప. **ఏజన్సీ** రో-పనుపం, రో-పనుపోరు.

ఏడూకం (ఎముకలు మొదలైనవాటితో గట్టిపఱచి కట్టినది) మెత్తుగోడ.

ఏరండం (Ricinus communis) ఆముదపు చెట్టు.

ఏష్యం (ఉదర్కం = భవిష్యఫలం = భవిష్యత్తులో జరగఁబోయే ఘటన) కాఁగలి.

ఏహ్యం చూ. అసహ్యం.

గమనిక :- దీనిని సంస్కృత మాటగా చాలామంది భావిస్తున్నారు. కాని ఇటువంటి మాట ఏది గానీ సంస్కృతంలో లేదు. 'హేయం' అనే సంస్కృత మాటయే తెలుఁగువారి పలుకుబడిలో 'ఏహ్యం' అయి ఉండవచ్చు.

ఐ

ఐకారం ఐయన్ను.

ఐంద్రజాలికుడు (magician) కనికట్టుకాను.

ఐకకంఠ్యం (unanimity) ఎనదీరు.

ఐకమత్యం (unity) కలసికట్టు. సా.మా. ఒరిమ, ఒందనం, ఎలపొత్తు.

ఐక్యం (unity) కలసికట్టుతనం. సా.మా. ఎనయిక, ఎనైక.

ఐక్యరాజ్యసమితి (United Nations Organization or UNO) ఎనసు సీమల మావటం. సా.మా. ఎనయిద సీమల మావటం. (ఎ.సీ.మా.)

ఐచ్ఛికం (optional) వైకాప. **ఐచ్ఛిక సబ్జెక్టు** వైకాప నెఱవందం.

ఐడియా (idea) ఆవపారిక. సా.మా. తోపిక, తటం.

ఐడెంటిటీ అడియాలం. **ఐడెంటిటీ కార్డు** అడియాలపు టేకు.

ఐడెంటిటీ క్రైసిస్ (మనస్తత్త్వశాస్త్రంలో) అడియాలపు కలగుండు.

ఐడెంటిటీ పాలిటిక్స్ (కుల, మత, జాతి, ప్రాంత, లింగ ఇత్యాది గుర్తింపుల ఆధారంగా రాజకీయం చేయడం) అడియాల ప్రేమ్మాటం.

ఐతిహాసికం అలవైనాప. **ఐతిహాసిక పురుషుఁడు** అలవైన మీసి. **ఐతిహాసిక ప్రాధాన్యం** అలవైనాప వంచదనం. **ఐతిహాసిక ప్రదేశం/ స్థలం** అలవైన చోటు. **ఐతిహాసిక వ్యక్తి** అలవైన(పు) వేదారు. **ఐతిహాసిక స్త్రీ** అలవైన(పు) పైదలి.

ఐతిహ్యం (గాథ = tale) వినిమి. సా.మా. అలఁగౌట, అలఁగౌటం.

ఐరావతం[1] వేల్పుటేనుఁగు. సా.మా. తొలిగౌరు.

ఐరావతం[2] (Citrus aurantium) నారింజ చెట్టు.

ఐశ్వర్యం కలిమి, కల్మి. సా.మా. ఏద, గుజాఱం, నంద, ప్రాయి, ప్రాహి, బగిసి, బవిసి, బైసి, లిబి, లిబ్బి. **ఐశ్వర్య కరం/ ఐశ్వర్యదాయకం** కలిమికాను, కల్మికాను. **ఐశ్వర్య మదం/ ఐశ్వర్య మదాంధత** కలిమికావరం. సా.మా. కలిమిహాము, కలిమిహామిక. **ఐశ్వర్య మదాంధుఁడు** కలి మి-కావరి. సా.మా. కలిమిహామరి. **ఐశ్వర్య మదాంధు రాలు** కలిమికావరిత. సా.మా. కలిమిహామిత. **ఐశ్వర్య వంతుఁడు** కలిమరి. సా.మా. కలిమివాను, కల్మివాను, ఏదరి, ఏదవాను, గుజాఱి, నందరి, నందవాను, ప్రాయి వాను, ప్రాహివాను, బైసివాను, లిబివాను, లిబ్బివాను. **ఐశ్వర్యవంతురాలు** కలిమిత, కల్మిత. సా.మా. ఏదిత, గుజాఱిత, నందిత, ప్రాయిత, ప్రాహిత, బైసిత, లిబివా-నిత.

ఐహికం ఇందటి. **ఐహిక దుఃఖం** ఇందటి దావంతం. **ఐహిక బంధాలు** ఇందటి పెనంగాలు. **ఐహిక భోగాలు ఇందటి** హాజూరులు. **ఐహిక వాంఛలు** ఇందటి వైకాలు. **ఐహిక సుఖం** ఇందటి హాయి/ మెలపు. **ఐహిక సుఖ దుఃఖాలు** ఇందటి హా-కడిందులు.

ఐహికుఁడు ఇందటి, ఇందటీను. **ఐహికురాలు** ఇందటి, ఇందటిత (ఈ లోకాన్ని గుఱించి మటుకే తలపోసే-వారు).

ఓ

ఓంకారం ఓమాటం. **ఓంకార జపం** ఓమాట(పు) వల్లె. **ఓంకార నాదం** ఓమాట(పు) మ్రోవు.

ఓజస్వి మాసరి, మాస్మివాను. **ఓజస్విని** మాసిత, మాస్మిత.

ఓజస్సు (vitality/vital energy) మాస, మాసిమి, మాస్మి.

ఓజోవర్ధకం మాసేఁపరి.

ఓషధి (medicinal herb) మ్రాఁకు.

ఓష్ఠ్యం/ ఓష్ఠ్యాక్షరం (labial) మోవికం.

ఔ

ఔకారం ఔ-అన్ను.

ఔచిత్యం (propriety) ఒడికం. సా.మా. తగుదనం. తౌదనం, ఇమ్ము, ఉరవు, , సాటువ. **ఔచిత్యరహితం** ఉరవిఁడి. సా.మా. ఉరవుమాలు. **ఔచిత్యవంతం** ఉరవరి.

ఔదార్యం (magnanimity) కైజాలు. సా.మా. పోని-మ్మరం. **ఔదార్య గుణం** కైజాలుదనం. **ఔదార్య ప్రదర్శన** కైజాలు జూపకం.

ఔట్ డేటెడ్ కారు చెల్లిన. సా.మా. కారు తీఱిన. (పక్షాంతరంలో) కారు చెల్లిదం. సా.మా. కారు తీఱిదం.

ఔత్సాహికం (amateurish) తహారాటి. **ఔత్సాహిక కళాకారుఁడు** (amateur artist) తహారాటి చెకుందరి.

ఔత్సాహికుడు, ఔత్సాహికురాలు (amateur) తహారాటి

ఔన్నత్యం (sublimity) హెత్తరికం.

ఔపచారికం తగల్పటి.

వివరణ :- ఉపచారం = తగల్పు. అనఁగా ఒకదాని ధర్మాన్ని మఱొకదానియందు ఆరోపించడం. ఉదాహరణకు– "గాలి బొబ్బఱించినది" అనే వాక్యం. వాస్తవంగా గాలి బొబ్బఱించదు. ఎందుకంటే అది గాలే కాని సింహం కాదు గదా. అయితే అది చండప్రచండంగా వీస్తూంటే – సింహం బొబ్బఱించినప్పుడు ఎంత భయమేస్తుందో అంతగా భయమేస్తుందని చెప్పడం కోసం 'వీచినది' అనకుండా, 'బొబ్బఱించినది' అనడం జరిగింది. అంటే, ఇక్కడ సింహానికి సంబంధించిన 'బొబ్బ' అనే తత్త్వాన్ని గాలికి ఆరోపించడమైనది. ఇదే 'ఉపచారం' (తగల్పు = సింహపు తత్త్వాన్ని గాలికి తగిలించడం అన్నమాట). అలా తగిలించి చేసే వ్యక్తీకరణ/ వాక్యం ఔపచారికం. (తగల్పటి = తగల్పు కలిగినది/ తగల్పు కలిగిన వాక్యం).

ఔపవిభక్తికం (subnominal) మార్మి, మారిమి. **ఔపవిభక్తిక రూపం** (subnominal form) మార్మివాను. (ఉదా: 'ఇల్లు' అనే మాటకి 'ఇంటి' అనేది ఔపవిభక్తిక రూపం. అలాగే 'ఱాయి' కి 'ఱాతి' ఔపవిభక్తిక రూపం).

ఔపాసనాగ్ని మసి (హోమంలో) మెదావి, మేదావి.

ఔరసుడు, ఔరసురాలు (తన భార్యయందు తనకే పుట్టిన సంతానం) తారిపట్టి. **ఔరస పుత్త్రుఁడు** తారి కొడుకు.

ఔర్ధ్వదేహికం (చనిపోయిన జీవుఁడు సద్గతికి వెళ్ళాలని చేసే కర్మకాండ) సమామీఁదు(లు). సమమీఁదు(లు). **ఔర్ధ్వదేహిక కర్మ** సమామీఁదు తతం.

ఔషధం (medicine) మందు. సా.మా. నోమందు. **ఔషధ కంపెనీ** మందుల పదువం. **ఔషధ కర్మాగారం** మందుల వానిలి. సా.మా. మందుల వానుప్రాకం. **ఔషధ గుణం** (medicininal property) మందు తనారం. **ఔషధ తయారీ** మందుల వానకం. సా.మా. మందుల సయారం. **ఔషధ తయారీ యంత్రం** కలువం, కల్వం. **ఔషధ తయారీదారు** మందుల వానరి. సా.మా. మందుల సయారకాను. **ఔషధ తయారీ ప్రక్రియ** మందు వానకపు ఔనోజ. **ఔషధ నాణ్యత** మందు నాణ్యం. **ఔషధ పరిశోధన** మందుల నెమకు. **ఔషధ పరిశోధకుఁడు** మందుల నెమకారి. **ఔషధ పరిశ్రమ** మందుల హొంతం. **ఔషధ పారిశ్రమికవేత్త** మందుల హొంతరి. **ఔషధ ప్రతినిధి** (medical representative) మందుల పనుప. **ఔషధ ప్రభావం** మందుహత్తరం. **ఔషధ ప్రయోగం** మందుల ఎసేటు. సా.మా. మందుల ఎసవాడకం. **ఔషధ ప్రయోగశాల** (pharma lab) మందుల ఎసేటిలి. **ఔషధ భండారం** మందుల గిడ్డంగి. **ఔషధ మోతాదు** (medicine dose) మందు పడికట్టు. **ఔషధ రంగం** (pharma sector) మందుల చేబైలు. **ఔషధ లభ్యత** మందుల దొరుకుబాటు. **ఔషధ వినియోక్త/ వినియోగదారు** మందుల కైవాడరి. **ఔషధ విక్రేత** మందులమ్మరి. **ఔషధశాల/ ఔషధాలయం** (pharmacy) మందుల కొట్టు. సా.మా. మందుల పసారం. **ఔషధశాస్త్రం** (pharma science) మందెర్మి. **ఔషధశాస్త్రవేత్త** మందెర్మికాను. **ఔషధ సంబంధి** (pharmaceutical) మందుతౌలం. **ఔషధ సమర్థత** (efficacy) మందు పనితనం. **ఔషధ సర్వస్వం** (pharmacopia = **వస్తుగుణదీపిక**) మందోలి. **ఔషధ సామర్థ్యం** మందు పటుకలి.

ఔషధాల మార్కెటింగ్ మందుల అమ్మఁజూపకం.

క

కకారం కయన్ను.

కంకం (vulture) రాబందు. సా.మా. ఆతాయి, చీపర పిట్ట.

కంకణం మురాము (?). **కంకణం కట్టుకొను** నడుం-కట్టు. **కంకణ బద్ధుఁడు** మురామరి.

కంకణాకార సూర్య-గ్రహణం మురామంటి నెసమాటుక.

కంచం సానిక.

కంచుకి హెగ్గడి.

కన్జర్వేటివ్ (conservative) ప్రాహెచ్చరి. **కన్జర్వేటివ్ ధోరణి** (conservatism) ప్రాహెచ్చరం. సా.మా. ప్రా-హెచ్చర పోకడ/ వాల్కం.

కంటక ప్రాయం ముళ్ళపారు. సా.మా. ముల్పారు.

కంటకారిక చూ. బృహతి.

కంటకిఫలం చూ. పనస.

కంటకుడు పగదాయ. సా.మా. ముకుముల్లు.

కంటైనర్ పట్టలి.

కంటోన్ మెంట్ (సైనిక కుటుంబాలు కాఁపరముండే కాలనీ) పాళ్యం. సా.మా. లెన్వీడు.

కంఠపాఠం/ కంఠోపాఠం నాలుకర్తి.

కంఠం (neck) గొంతు. సా.మా. కుతి, కుత్తుక, మెడ, పీక, అఱ్ఱు. (nape of the neck - మెడ వెనుకభాగం = పెడఱు, పెడాఱు).

కంఠనాళం చూ. అన్నవాహిక.

కంఠశోష (hoarse voice) గొంతుఱాఁపు, గొంతు ఱాఁపిడి.

కంఠసర్పి కోరింత, కోరింత దగ్గు.

కంఠస్థం బట్టీ.

కంఠస్వరం (voice, tone) గొంతుక. సా.మా. ఎలుగు, ఎల్గు.

కంఠాభరణం కుతికంటు.

కంఠోక్తి (emphasis) వక్కాణ.

కండూతి (itching) దురద. సా.మా. తీఁట, నవ, నసిమిరి.

గమనిక : 'దూల, జిల' అనే మాటలు కూడా ఉన్నాయి గాని, వాటి సందర్భం వేఱు గనక ఇక్కడ ఇవ్వడం లేదు.

కండూర(Mucuna pruriens) దురదగొండి మొక్క. సా.మా. దూలగొండి, దూలగోవెల, తీఁటగోవెల, అడవి ఉలవ, పిల్లి అడుగు.

కందకం (moat) అగడిత, అగడ్త. సా.మా. దవంత్రి. ('కందకం' కూడా తెలుఁగుమాటయే).

కందమూలాలు (roots and tubers) దుంపగడ్డలు.

కందరాళం[1] (Cochlospermum religiosum) కొండగోఁగు చెట్టు.

కందరాళం[2] చూ. గర్దభాండ వృక్షం.

కంపం/ కంపన (a vibration, quake or tremor) తలంకం, తలఁకం.

కంపించు (to vibrate) తలంకు, తలఁకు. సా.మా. పెలరు.

కంపిత స్వరం ఉరుటు, ఉరుటు గొంతుక.

కంపితాక్షరం, **కంపితోచ్చారణ** (trill) ఉరుటు, ఉరుటు వ్రాయి.

కంపెనీ (ఒకే పేరుతో వ్యాపారం చేసేవారి గుంపు) పదువు, పదువం.

కంపెనీ అకౌంట్ పదువ(పు) పద్దు. **కంపెనీ అధిపతి** పదువ(పు) మీఁదుకాను. **కంపెనీ అప్పులు** పదువ(పు) వారకాలు. **కంపెనీ ఆస్తులు** పదువ(పు) ఆస్తులు. **కంపెనీ ఉద్యోగులు** పదువ(పు) కొల్వరులు. **కంపెనీ కార్యాలయం** పదువ(పు) కెల్సమిలి. **కంపెనీ కేసులు** పదువ(పు) తంప్రీలు. **కంపెనీక్వార్టర్సు** పదువ(పు) లోంపాది. **కంపెనీ ఖర్చు** పదువ(పు) వెచ్చం. **కంపెనీ గణాంకాలు** పదువ-(పు) గుమిలెక్కలు. **కంపెనీ గెస్ట్ హౌస్** పదువ(పు) విరుందిలి. **కంపెనీ ఛైర్మన్** పదువ(పు) ఎకిమీను. **కంపెనీ డాక్యుమెంట్స్** పదువ(పు) వ్రాయాంకులు. **కంపెనీ డాటా** పదువ(పు) తెలివందాది. **కంపెనీ డైరెక్టర్** పదువ(పు) క్రేఁగాను. **కంపెనీ దివాలా** పదువ(పు) ఎత్తిపోక. **కంపెనీ నష్టాలు** పదువ(పు) సేఁగులు. **కంపెనీ నిర్వహణ** పదువ-(పు) నెరపం. **కంపెనీ పాలసీ** పదువ(పు) పోఁగైవడి. **కంపెనీ ప్రతిష్ఠ** పదువ(పు) నెగడ్త/ పరువు. **కంపెనీ బ్యా-లెన్స్ షీట్** పదువ(పు) నిలకాంకు. **కంపెనీ బోర్డ్ మీటింగ్** పదువ(పు) మావట ప్రోకం. **కంపెనీ బోర్డ్ మెంబర్** పదు-వ(పు) మావటపాతి. **కంపెనీ మేనేజ్ మెంట్** పదువ(పు) నెఱపోరు **కంపెనీ మేనేజర్** పదువ(పు) నెఱపరి. **కంపెనీ యాజమాన్యం** పదువ(పు) తారివానికం. **కంపెనీ రహ-స్యాలు** పదువ(పు) గుట్లు. **కంపెనీల రిజిస్ట్రార్** పదుపాల లావణకాను. **కంపెనీ లాకౌట్** పదువ(పు) తాళంపాటు. **కంపెనీ లాభనష్టాలు** పదువ(పు) సేఁగి-దక్కోలులు. **కంపెనీ లాభాలు** పదువ(పు) దక్కోలులు. **కంపెనీ లాయర్** పదువ(పు) బైవాటి. **కంపెనీ లిక్విడేషన్** పదువ-(పు) కడమూత. **కంపెనీ లేయాఫ్స్** పదువపు సలీతాలు. **కంపెనీ విషయం** పదువ(పు) ఎడాటం. **కంపెనీ వెబ్సైట్** పదువ(పు) వలగూడు. **కంపెనీ వ్యవహారాలు** పదువ-(పు) మెలఁగరాలు. **కంపెనీ షేర్లు** పదువ(పు) వాటాలు. **కంపెనీ సమాచారం** పదువ(పు) తెలిమానం. **కంపెనీ సిబ్బంది** పదువ(పు) ప్రోటెం. **కంపెనీ స్థాపన** పదువ(పు) నెలకొల్పన. **కంపెనీ హెడ్ క్వార్టర్స్** పదువ(పు) పైకెల్స-మిలి.

కంపోస్ట్ ఎరువు రొట్ట ఎరువు.

కంప్యూటర్ ఎంచుమర. **కంప్యూటర్ విద్య** ఎంచుమర చదువు.

కంబళి గొంగళి.

కకుభం[1] చూ. అర్జున వృక్షం.

కకుభం[2] (వీణ భాగం) కరివె.

కక్ష పగ.

గమనిక :- 'కక్ష' తెలుఁగే. సంస్కృతీకరించఁబడ్డ తెలుఁగు మాట. సంస్కృతంలోని 'కక్ష్య'కీ దీనికీ ఏ విధమైన సంబంధ-మూ లేదు. దాని అర్థం వేఱు. దీని అర్థం వేఱు. దాని మూలం వేఱు. దీని మూలం వేఱు.

కక్షిదారు (litigant) తంప్రివాను, తంప్రీవాను, తంప్రీ-ను.

కక్ష్య (orbit) లోవరి.

కచేరి/ కచ్చేరి[1] (కార్యాలయం అనే అర్థంలో) కెలసమిలి, కెల్సమిలి.

కచేరి/ కచ్చేరి[2] (సంగీత కచేరి అనే అర్థంలో) ఇసాటం.

కచ్చా/ కచ్చా-పచ్చా (rough) బరక. సా.మా. గరుకు.

కచ్చుర (Cassia occidentalis) తీఁట కసింద. సా. మా. కసింద, కసివింద, ఎద్దుకొమ్మాఁకు.

కజిన్ (cousin - అన్నదమ్ముల పిల్లలు గానీ, అన్నా-చెల్లెళ్ళ పిల్లలు గానీ) మేనపుట్టువు.

కజ్జా (brawl) గొడవ. సా.మా. ఆర్వేరం, కందళం, కాట్లాట, కొట్లాట, గ్రుద్దులాట, తంటా, తగవు, తన్ను-లాట, దెబ్బలాట, పెనకువ, పెనవు, పేచి, పోట్లాట, రచ్చ, ఉట్టడి, వళుకు, వాకాటు.

కటాక్షం కడఁగన్ను. సా.మా. క్రేఁగన్ను. **కటాక్ష వీక్షణం** కడఁగంటి చూపు. సా.మా. క్రేఁగంటి చూపు.

కటాక్షించు కడఁగంటించు. సా.మా. క్రేఁగంటించు.

కటి మొల. సా.మా. క్రీఁగౌను.

కటిబంధని ఒడ్డాణం, వడ్డాణం. సా.మా. ఒడికట్టు.

గమనిక: ఒడి + ఆణం = ఒడియాణం → ఒడ్డాణం. ఇక్కడ ఉన్న 'ఆణం' అనే మాటకి 'చోటు' అని అర్థం. 'మాఁగాణం, తెలంగాణం' వంటి మాటల్లో కనిపించే పరావయవమే ఇది. ఒడి వద్ద కట్టేది ఒడ్డాణం. మన పండితులకి ఈ వ్యుత్పత్తి తెలియక ఈ తెలుఁగు మాటని 'ఓడ్యాణమ్' అనే రూపంతో సంస్కృతీకరించి సంస్కృత నిఘంటువులలో కలిపేశారు.

కటివలయం (pelvis) లోఁగౌనం.

కటిసూత్రం మొలత్రాడు. సా.మా. పానికం.

కటింగ్ ప్లయర్ త్రిప్పటకారు.

కటుత్వం కఱకుదనం. **కటువచనం/కటూక్తి** కట్టెవిఱుపు మాట. సా.మా. ఒఱగొడ్డం, సడుగు. **కటువు** కఱకు. సా.మా. గండ్ర, నిగ్గడి, బిఱుసు.

కటువు[1]/కటుంభర/కటురోహిణి. (Helleborus niger) కటుక రోహిణి. సా.మా. అశోక రోహిణి, కరికసరు.

కట్టర్ కోసుమర.

కట్ఫల వృక్షం (Tectona grandis) టేఁకు చెట్టు.

కట్వంగం చూ. అరళు వృక్షం.

కలింజరం చూ. పర్ణాసం.

కఠినం తుటారం. సా.మా. గడ్డు, గొట్టు, నిగ్గడి. **కఠినత్వం** తుటారం, తుటారకం. సా.మా. నిగ్గడి. **కఠిన వైఖరి** తుటార వాల్కం. **కఠిన హృదయుడు** తుటార డెందరి. సా.మా. తుటారి. **కఠిన పరీక్ష** తుటార అరైక. **కఠిన శ్రమ/ కఠిన పరిశ్రమ** తుటార హొంత. సా.మా. తుటార పాటుక. **కఠిన శిక్ష** తుటార వరకం. **కఠిన కారాగార శిక్ష** తుటారపు చెఱ వరకం.

కఠినోక్తి గెంటసం. సా.మా. తుటార పలుకు, తుటార నొడువు, కాఱొడ్డెం, ముదుగు.

కఠోరం చూ. కఠినం.

కఠోర కృషి చూ. కఠిన శ్రమ.

కఠోర తపస్సు తుటార మండ్రం.

కఠోర దీక్ష తుటార మేగలి.

కడియం మురుగు. సా.మా. సూడిగం.

గమనిక : దొరుకుతున్న ఆధారాల్ని బట్టి 'కడియం' తెలుఁగు కాదు, ప్రాకృతం. కానీ ఆ ప్రాకృత శబ్దానికి మూలమైన సంస్కృత శబ్దానికి మళ్ళీ ఏదో తెలుఁగుమాటయే మూలం కావచ్చునని నా అనుమానం. (కట్టకం → కటకం = కట్టుకోవడం?).

కణం (cell) నలుసు. **కణకేంద్రకం** (nucleus) నట్టకం. **కణ నాశనం/ కణధ్వంసం** (cell damage) నలుసుల పాకాలు/ పాకాల్/ రుత్తు. **కణ విభజన** (cell division) నలుసుల విడివాటు. **కణశక్తి** నలుసుబ్రోము.

కణ చూ. పిప్పలి.

కణిక[1] రెల్లిక.

కణిక[2] చూ. శ్రీపర్ణవృక్షం.

కణోత్పత్తి నలుసుల సయారం.

కత్తిరించు కడించు.

కత్తెర (scissors) కడిదెన.

కథ (story) వాకువ. **కథకుడు** (narrator) వాకువరి, వాకువారి. **కథనం** (narration) వాజెప్పకం.

కథాకారుడు (story-wiriter) వాకువకాను. సా.మా. వాకువారి. **కథా కాలక్షేపం** వాకువల(తో) ప్రొద్దుపుచ్చు.

కథానాయకత్వం (heroism) దావరం. **కథానాయకుఁడు** (hero) దావరి, దావరీను.

కథానాయిక (heroine) దావరిత.

కదంబం/ కదంబకం (వంటకి సంబంధించి) కలగూర. (పక్షాంతరంలో) కలగూరగంప.

కదంబ వృక్షం (Barringtonia acutangula) నీరుకనికి చెట్టు. సా.మా. కడిమిచెట్టు, కడప చెట్టు.

కదరం (Acacia ferruginea) వెలిచండ్ర చెట్టు. సా.మా. తెల్లతుమ్మ.

కదళి (Musa sapientum) అరటిచెట్టు. సా.మా. అనఁటి, నటాబం.

కదుష్ణం (lukewarm) నులివెచ్చ(ని).

కనకం చూ. ఉన్మత్తం.

కనక పుష్యరాగం (yellow sapphire) పొంటిపూఱాయి. సా.మా. పొంటిపూ-మిన్న.

కనకాంబరాలు (Crossandra infundobuliformis) గొబ్బిపూలు. సా.మా. అవిగింగ పూలు.

కనీసం (at the least, minimum) ససైకం. సా.మా. లోలొచ్చు. **కనీస గౌరవం** ససైక (పు) పేరిమి/ పేర్మి. **కనీస మర్యాద** ససైక(పు) మేరిక. **కనీస ధర్మం** ససైక(పు) వలుసు. **కనీస సానుభూతి** ససైక(పు) అనుకందన. **కనీస సౌకర్యాలు** ససైక(పు) మైమా యిలు.

గమనిక :- 'కనీసం' తెలుఁగు కాదు. ఇది సంస్కృత శబ్దమైన 'కనిష్ఠం' నుండి పరిణమించింది.

కన్య/ కన్యుఁడు (virgin) కవైణి. **కన్య** కవైణిత.

కన్యాత్వం (virginity) కవైణికం. **కన్యాత్వ పరీక్ష** కవైణిక(పు) అరైక.

కన్యాదాత కవైణీవరి. **కన్యాదానం** కవైణీవి.

కన్యాశుల్కం ఓలి. సా.మా. ఉంకువ, ఉంకువం, ఎదురు కట్నం, ప్రండి.

కపటం (guile) అటమటం, కికురింత, కికురు, కుదుకనగోలు, కుదుప, కువాడం/ కువాళం, కువ్వాళం / కువ్వాడం, గబుసు, గాయకం, జజ్జర, జాజర, జిడుగు, టకటొంకు, టక్కరి తనం, టక్కు, టాటోటు, ఠవళి, తక్కిడి, తక్కిడితనం, తచ్చ, తచ్చన, తటమట, తాలుకతనం, తెక్కలి, నాలి, మోసం, బవంతం, బూటకం, బెల్లింపు, బేడిజం, బేలు, లూలామాలం, వలుము, వెడ్డు, సట, సటపట, సటం. **కపట నాటకం** కైలాట, కైలాటం, కైలాటకం.

కపట సన్న్యాసి తాటదమ్ముఁడు.

కపటి కైలాటగాఁడు. సా.మా. దొంగ, మ్రుచ్చు.

కపాలం (skull) పందలం. సా.మా. తలపాలం, నెఱంగి, నెఱ్ఱంగి, పునుక, పుచ్చె, బొంకి, బోఁకి, బోలె. **కపాల నిర్మాణం** పందలపు ఎసకట్టు. సా.మా. నెఱంగి కట్టుబడి. **కపాల మోక్షం** నెఱంగి విడుమర.

కపాలాస్థి నెఱంగి ఎముక.

కపికచ్ఛువు చూ. కండూర.

కపిత్థ ఫలం (Limonia acidissima) వెలగకాయ, వెలక్కాయ, వెలగపండు.

కపిల వర్ణం[1] (dark brown) పుల్లసం, పులసం.

కపిల వర్ణం[2] (light brown) మాదళం, మాదవళం, మాదావళం, మాదవళి, మాదావళి,

కపిలగోవు పుల్లసావు, పులసావు.

కపిలావృక్షం చూ. అగురు వృక్షం.

కపివల్లి చూ. కరిపిప్పలి.

కపీతనం[1] (Spondias pinnata) అంబాళపు చెట్టు.

కపీతనం[2] చూ. గర్దభాండ వృక్షం.

కపీతనం[3] చూ. శిరీష వృక్షం.

కఫము (phlegm - ఆయుర్వేదం చెప్పే త్రివిధ దోషాలలో ఒకటి) కళ్ళె. సా.మా. కేటం, తెమడ. **కఫతత్త్వం** (phlegmatic constitution) కేట కాకడ. సా.మా. కేటవానికం. **కఫతత్త్వం గలవాఁడు** కేటవాను.

కబరి/ కబరీభరం/ కబరీబంధం కొప్పు. సా.మా. కీల్గంటు, వేనలి, తుఱుము, క్రొమ్ముడి, క్రొవ్వెద, తొళ్ళెం, తొళ్ళియం.

గమనిక: సంస్కృత 'వేణి' తో కాస్త పోలికగా ధ్వనించడంతో 'వేనలి' ని కూడా వైకృతాల పట్టికలో పడవేశారు పూర్వ నిఘంటుకర్తలు. కాని ప్రస్తుతం తెలుఁగులో వకారాదులుగా కనఁబడుతున్న పలుమాటలు ఒకప్పుడు పకారాదులై ఉండేవన్న సంగతిని దృష్టిలో ఉంచుకుంటే 'వేనలి' యొక్క అసలు వ్యుత్పత్తి ఆకళంపవుతుంది. ఇది మొదట్లో 'పేనుట' అనే ధాతువు నుండి వచ్చిన 'పేనలి' అయి ఉండాలి. అల్లఁబడేది పేనలి. అదే తరువాతి కాలంలో వేనలి. అల్లఁబడేది కనుక ఈ మాట 'జడ' అనే అర్థంలో కూడా ప్రయోగించఁబడింది.

కబళం (a morsel) ముద్ద. సా.మా. అడ, అడపర, కడి, కరుడు, తెరల, తెర్ల. (చిన్నముద్ద అయితే) పిడుచ.

కబళించు (to swallow) మింగు, మ్రింగు. సా.మా. కడిగొను, కవ్వు, గుటుక్కుమనిపించు, గ్రుక్కగొను, జబురుకొను, త్రెక్కొను.

కబురు (వర్తమానం/ సమాచారం అనే అర్థంలో) తెలిమానం. సా.మా. వేగు. **కబుర్లు చెప్పు** (to gossip) ఉబుసులాడు. సా.మా. ఊసులాడు. **కబురు చేయు/ కబురు పెట్టు** (to summon) పిలిపించు. సా.మా. కేకేయు.

కబేళా (slaughter-house) త్రెక్కలి. సా.మా. రెబ్బిలి, సూనరిలి, సూనర్లి.

కమండలం/ కమండలువు కోమి. సా.మా. కొమ్మంగి, గిండి, బుడ్డిగ.

గమనిక :- 'కమండలం' తెలుఁగే కావడానికి అవకాశం లేక పోలేదు. ఇందులోని కకారం వాస్తవంగా కొకారమై ఉండవచ్చు.

కమలం తమ్మిపువ్వు.

కమలాఫలం కిచ్చిలిపండు/ కిత్తలి పండు.

కమాను పరిసోరణ.

గమనిక :- 'కమాను' తెలుఁగే. ఇది 'కమ్మి + మాను' నుంచి వచ్చింది. ఈ మాట వేఱే భాషలలో ఎక్కడా లేదు.

కమిటీ రెంచగం.

కమ్యూనికేషన్ తెల్పుకోలు. **కమ్యూనికేషన్ అవసరాలు** తెల్పుకోలు అక్కఱలు. **కమ్యూనికేషన్ సాధనం** తెల్పుకోలు ఎస్తలి. **కమ్యూనికేషన్** సౌకర్యాలు తెల్పుకోలు మైమాయిలు.

కయిఫీయత్ (వాఙ్మూలం) వాతియం, వాత్యం.

కరంజం/ కరంజక వృక్షం (Pongamia pinnata) కానుగుచెట్టు.

కరక వృక్షం చూ. దాడిమం.

కరణం సంప్రతి.

కరణీకం సంప్రతికం.

గమనిక : 'సంప్రతి' తెలుఁగే. ఇలాంటి మాట సంస్కృతంలో లేదు.

కరతలం అఱిచేయి. సా.మా. లోఁజేయి.

కరతలామలకం అఱిచేతి ఉసిరి.

కరతాళం (claps, applause) చప్పట్లు. సా.మా. కేకి-సలు. **కరతాళ ధ్వని** చప్పట్ల మ్రోత.

కరదీపిక కైపంజు. సా.మా. పెనుపంజు.

కరమర్దక వృక్షం (Carissa carandas) కలివెచెట్టు.

కరవీర వృక్షం (Nerium oleander) గన్నేరుచెట్టు.

కరపత్రం (pamphlet) కేలాంకు.

కరహాటకం చూ. మదన వృక్షం.

కరావలంబం చేయూత. సా.మా. కేలూత, కైదండ.

కరాళం (fearsome) ఒగ్గాళం.

కరిపిప్పలి (Scindapsus officinalis) గజపిప్పలి. సా.మా. ఏనుఁగు మోడి.

కరిశాబం (elephant calf) గున్నయేనుఁగు. సా.మా. మొక్కడి.

కరీర వృక్షం (Dichrostachys cinerea) వెణుతురు చెట్టు. సా.మా. నేలజమ్మి, సారతుమ్మ.

కరీషం పిడక, పిడుక. సా.మా. ముద్దట.

కరుణ (mercy, kindness) జాలి. సా.మా. కనికరం, అక్కటిక, నిబ్బఱికం, ప్రామి.

కరుణ రసం ప్రామి నెఱిహ.

కరుణాకటాక్షం కనికరపు క్రేఁగన్ను. **కరుణాకటాక్ష వీక్షణం** కనికరపు క్రేఁగంటి చూపు.

కరుణామయుఁడు కని కారి, ప్రామివాను.

కరుణించఁబడ్డవాఁడు ప్రామిదుఁడు.

కరుణించు కనికరించు. సా.మా. జాలిచూపు, నిబ్బరి-కించు, ప్రామించు

కరోటకం (బట్టలు పెట్టుకునే పెట్టే) బొక్కిస.

కర్కంధువు (Zizyphus mauritiana) రేఁగుచెట్టు.

కర్కశం కటికి. సా.మా. కఱుకఱి, కరుకు, దప్పఱ, బెడసు, మ్రుక్కడి.

కర్కోటకుడు కూళ. సా.మా. ఆలర్కి, మ్రుక్కడి.

కర్బూజా పండు గుందోస.

కర్ణం[1] చూ. రంధ్రం.

కర్ణం[2] చూ. శ్రోత్రం.

కర్ణకఠోరం చెవి-పిక్కటం. సా.మా. పిక్కటం, వీను-పిక్కటం.

కర్ణధారుడు (captain) తండేలు. సా.మా. పీలికాను.

కర్ణ రసాయనం వీనుల విందు.

కర్ణాకర్ణి చూచాయ.

కర్ణాభరణాలు గెంటీలు. సా.మా. బావిలీలు.

గమనిక : బావిలీల గుఱించి ఆలోచించాల్సి ఉంది.

కర్ణామృతం వీనులవిందు.

కర్ణికారం చూ. పరివ్యాధం.

కర్త (doer, agent) చేతవాను.

గమనిక : 'చేత' కి 'అరి' ప్రత్యయాన్ని చేర్చి 'చేతరి' అని వాడ కూడదు. అలా ధ్వనించే 'చేతఱి' కి ద్రోహి అని అర్థం.

కర్తరి (active voice) చేతరం. **కర్తరి వాక్యం** చేతరపు నొడువు.

కర్తవ్యం (duty, obligation) వలుసు. సా.మా. చేకలి, చేవలుసు. **కర్తవ్య దీక్ష/ కర్తవ్య నిష్ఠ** వలుసుపట్టు.

సా.మా. వలుసుమేగలి. **కర్తవ్య దీక్షితుఁడు /కర్తవ్యనిష్ఠుఁడు** వలుసుపట్టువు. **కర్తవ్యపాలన** వలుసు నెఱవేఱిక/ నెఱవేర్పు. సా.మా. చేకలి నెఱవేరిక/ నెఱవేర్పు.

కర్తృత్వం చేతరం.

కర్తృత్వాభిమానం చేతవాననుకోలు.

కర్పూరం (camphor) వలిస్క. **కర్పూర నీరాజనం** వలిస్క నివాళి.

కర్ఫ్యూ (curfew) ఇలవంచి. సా.మా. పరిమూత. **కర్ఫ్యూ విధించు** ఇలవంచి మీఁదుపేటు. సా.మా. ఇలవంచి మిడిపేటు, పరిమూత పెట్టు.

కర్మ (మతంలో) చైవు. **కర్మక్షయం** చైవుల మ్రందిక. **కర్మ పరిపక్వం/ పరిపాకం** చైవుల మ్రాఁకువ. **కర్మఫలం** చైవుల పంటకం. **కర్మఫల త్యాగం** చైవు-పంటకాల మాల్కోలు. **కర్మఫల త్యాగి** చైవుపంటక మాల్కోలి. **కర్మభూమి** చైవుల బైలు. **కర్మసన్న్యాసం** చైహఱవం. చూ. కర్మఫల త్యాగం. **కర్మసన్న్యాసి** చైహఱవ, చూ. కర్మఫల త్యాగి. **కర్మసాక్షి** చైవుల కరివాను. **కర్మసిద్ధాంతం** చైవుల కడఁదేల్మి.

కర్మానుగుణం చైవనువు, చైవుసరి.

కర్మ (వ్యాకరణంలో) చైదివాను. **కర్మణి వాక్యం** (a sentence in passive voice) చైదివాని నొడువు. **కర్మణి ప్రయోగం** (passive voice) చైదివానోజ.

కర్మకారక గ్రహం (జ్యోతిష్యంలో - సాధారణంగా బృహస్పతి. కాని లగ్నాన్ని బట్టి మారతాడు) చైదీవరి విన్నరం. **కర్మకారకుఁడు** చైదీవరి.

కర్మాగారం (factory/ foundry) వానిలి, వానుప్రాకం, సయారిలి.

కర్మిష్ఠుడు తతమారి.

కర్మేంద్రియం చేవీటు.

కర్షకవర్గం అరకాను(ల) వింగడం. **కర్షకలోకం** అరకానుల ఒలవు.

కర్షకుడు (farmer) అరకాను. సా.మా. చేనరి, చేనారి, సాఁకాను.

గమనిక : ఈ అర్థంలో ప్రస్తుతం వాడుకలో ఉన్న 'రైతు, సేద్యగాఁడు, కృషీవలుఁడు, సైరికుఁడు' మొ॥ మాటలేవీ తెలుఁగు కావు.

కర్షఫలం చూ. విభీతక వృక్షం.

కలం (writing pen) రెల్క, రెలుక. **కలం పేరు** రెల్క పేరు. **కలం పోటు** రెల్కపోటు. **కలం నేస్తం** (pen-pal) రెల్కనేస్తం. **కలమూ, కాయితం** రెల్కా-ఏలాంకు.

కలంకారి (dyeing) అద్దకం. **కలంకారి కళ** అద్దకం, అద్దక(పు) చెకుందం. **కలంకారి పరిశ్రమ** అద్దక(పు) హొంతం. **కలంకార్** అద్దకవాను.

కలకలం (commotion) అలబలం. సా.మా. అంపు, అట్టడి

గమనిక : సాధారణ రేఫతో కూడిన 'రంపు, రట్టడి' కూడా ఉన్నాయి. వాటికి వరుసగా 'యాతన, గ్రామాధికారి' అని అర్థాలు.

కలిద్రుమం చూ. విభీతక వృక్షం.

కలధ్వని జిలిబిలి.

కలశం సగ్గెడ.

కలశి చూ. క్రోష్టువిన్న.

కలహం చూ. కజ్జా. **కలహ కారణం** గొడవ కతం. **కలహశీలుడు** (quarrelsome man) కయ్యాల క్రచ్చ సా.మా. అగడుకాకి, గొడవల మారి, చివ్వలాఁడు, బీజుగొట్టు, రెచ్చెల, వాట్లీఁడు. **కలహశీలురాలు** గయ్యాళి. సా.మా. చివ్వలాడి, రెచ్చెల, అంపులాడి.

కలహించు (to quarrel, to squabble) గొడవ-పడు, గొడవలుపడు. సా.మా. గొడవ పెట్టుకొను, ఏటు లాడు, కాటులాడు, కీచులాడు, కొట్టులాడు, కొట్లాడు, కుమ్ములాడు, గ్రుద్దులాడు, చలపోరు, తగవాడు, దెబ్బ లాడు, పోట్లాడు, మోదులాడు, ఉంపటిల్లు, వాట్లాడు, వేట్లాడు, వ్రేటులాడు.

కలిమారకవృక్షం (Vitex altissima) నెమలి అడుగు చెట్టు. సా.మా. కంపుకానుగు చెట్టు.

కలుషం/కలుషత్వం (pollution) మకిల. సా.మా. కస-టు, మసటు, మస్టు. **కలుషితం** (polluted) మకిలం, కసటి, మసటి, మస్టి. **కలుషించు** మకిలపడు, మకిల-పఱచు.

కల్పన (fiction) కల్పన. సా.మా. పుండలం.

కల్పించు (to fictionalize) కల్పించు సా.మా. పుండ లించు. **కల్పితం** కల్పిదం. సా.మా. పుండలిదం. **కల్పిత కథ** కల్పిద వాకువ. సా.మా. పుండలపు వాకువ, పుం-డల వాకువ, పుండలించిన వాకువ, పుండలిద వాకువ.

కల్పించేవాఁడు కల్పనారి. సా.మా. పుండలింపరి.

గమనిక :- Fiction అనే అర్థంలో వాడఁబడే ఈ 'కల్పన' తెలుఁగు మాటయే. సంస్కృతంలో కూడా ఒక 'కల్పన' ఉంది కానీ దాని అర్థం వేఱు. అక్కడ దానికి 'ఊహ, తయారీ' అని అర్థం. అది 'క్ఱప్' ధాతువు నుంచి వచ్చింది. అర్థాల నడుమ కాస్త పోలిక ఉన్న మాట నిజమే కాని, అంత మాత్రాన అదే ఇదీ, ఇదే అదీ అయిపోవు. తెలుగు 'కల్పన' యొక్క వాస్తవ రూపం 'కలపన'. ఇదే పలుకుతొందఱలో 'కల్పన' అయ్యి సంస్కృత మాటలా కనిపిస్తోంది. ఇది నిజానికి 'కలుగు' (పుట్టుట) అను ధాతువు యొక్క ణిజంత రూపం. కలుగు → కలుపు = కలుగఁజేయు (పుట్టించు). కలుపు + అన = కలపన. ఇటువంటి ణిజంత రూపాలు తెలుఁగు నిండా ఉన్నాయి. ఉదా :- దిగు → దింపు ; వంగు → వంపు ; జరుగు → జరుపు మొ॥.

కల్పం (eon) సావి. సా.మా. కారాది. **కల్పాది** సావేరి. **కల్పాంతం** సావర్తి.

కల్పవృక్షం ఈవిమ్రాను. సా.మా. ఈవుల మ్రాను, ఇందమాను, తాయమ్రాను.

కల్మషం చూ. కలుషం.

కల్యాణం పెళ్ళి. సా,మా. పెండ్లి, మనువు, ఒండైమి. **కల్యాణ ఘడియ/ కల్యాణ శుభ ఘడియ** పెండ్లి ఘడియ.

గమనిక :- 'ఘడియ' తెలుఁగు మాటయే. 'గడియ – కడ-చినది' అని దీని అర్థం. ఇది వ్రచ్చు = వ్రయ్య లాంటి నిర్మాణం. కాని 'ఘటిక'గా సంస్కృతీకరింపఁబడింది.

కవచం (armour) మఱువు. సా.మా. కత్తళం, తొడు-పు, పేరణం, బొందళం, మైకప్పు, మైకాఁపు, మైమఱు-వు, మైమర్వు. **కవచ కుండలాలు** మఱుగమ్ములు. సా. మా. మఱుదమ్మంట్లు. **కవచధారణ** మఱువుఁదాల్పన. **కవచధారి** మఱువుఁదాల్పు. సా.మా. మైకాఁపి.

కవచితం (covered/armoured) మఱువిదం, మర్విదం. సా. మా. మైకాఁపిదం.

కవనం (poetry) పోహణం. **కవన వినోదం** పోహణ వేఁడుక. **కవన వనం** పోహణ తోఁట. **కవన కదంబం** పోహణ పాతం. సా.మా. పోహణ కలగూర.

కవనించు/ కవనీకరించు (to poeticize – కవితాశైలి-లోకి మార్చు, కవితాశైలిలో చెప్పు) పోహించు.

కవయిత్రి పోహణి.

కవాటం (volve) పలుగాడి. సా.మా. పల్గాడి.

కవాతు (parade) కలంగం. సా.మా. కలంజం. **కవాతులో పాల్గొనే వాఁడు** కలంగరి. సా.మా. కలంజరి.

కవి (poet) పోహి. **కవిత** (poem) పోహణ. సా.మా. పోహణిక. **కవిత్వం** (poetry) పోహణం. **కవిపుంగ-**

వుఁడు/ కవివృషభుఁడు/ కవిశ్రేష్ఠుఁడు పోహిమేటి. సా.మా. పోహిమిన్న, పోహిమీసరుఁడు, పోహిరపణుఁడు, పోహి-రవాయి, పోహివేఁగి. **కవిసమయం** పోహిగరుసు. **కవి-హృదయం** పోహి ఆవపారిక.

కవితాగానం పోహణ పాడిక. **కవితాగోష్ఠి** పోహణ కలాటం. **కవితాత్మకం** పోహణోక, పోహణోకం. **కవితా-ధ్యయనం** పోహణ చదువం. **కవితాపఠనం** పోహణ చది-విక. **కవితారచన** పోహణ సంతరం.

కవోష్ణం చూ. కదుష్ణం.

కశేరుక (spine) కోలెం. సా.మా. కోలెమ్ము.

కశేరు శల్యం (vertebra) నిట్టెం. సా.మా. నిట్టియం, నిటియం.

కశ్మలం చూ. కలుషం. **కశ్మల భూయిష్ఠం/ కశ్మలమయం** మస్టుకలగం.

కష చూ. గోకంటకం.

కషాయం (a potion) క్రాఁప. **కషాయపు రుచి** క్రాఁప చవి.

కషాయితం క్రాఁపిదం.

కష్టం కడిఁది. సా.మా. గాసి. (మిగితా సాటిమాటలకై చూ. ఆపద). **కష్టజీవనం/ కష్టజీవితం** కడిఁది బ్రతుకు. **కష్టజీవి** పాటుకాను. సా.మా. పాటుకారి. **కష్టజీవిని** పాటుకానిత. సా.మా. పాటుకారిత. **కష్టపడు** కడిఁది పడు. సా.మా. గాసిఁజెందు. **కష్టనష్టాలు** పస్తుపాట్లు.

కష్టార్జితం పాటుపంటకం, పాటుక పంటకం.

కసరత్తు/ కషరత్తు (a workout) గరిడి, గరిడీ.

కసాయి (butcher) కటికవాఁడు. **కసాయి కత్తి** కటిక కత్తి. **కసాయి గుండె** కటిక గుండె. **కసాయి దుకాణం** కటిక కొట్టు.

కస్తూరి (musk) ఇఱియం.

కళంకం (blot) మచ్చ. సా.మా. మఱక, కఱ. (పక్షాం-తరంలో) గాటు, చార, చారిక. **కళంక పూరితం/ కళం-కితం** ముఱుమచ్చం. **కళంక రహితం** మచ్చమాలు.

కళ[1] (art) చెకుందం.

గమనిక : 'Art' అనే అర్థంలో ఉన్న 'కళ' దక్షిణాది మాటయే కావచ్చు. దక్షిణాది భాషల్లో 'కలి' అనే ధాతువుకు నేర్చుకో-వడం (నేర్పు) అని అర్థం. ఇదే ప్రాఁత తెలుఁగులో 'కఱచు' అనే రూపంతో వాడుకలో ఉండేది. ఇటువంటి ధ్వనులతో ఇటువంటి అర్థం గల ధాతువేదీ సంస్కృతంలో లేదు. 'కల' అనే సంస్కృత ధాతువుంది. కానీ దాని అర్థం సంఖ్యానే (లెక్క-పెట్టడం). దాని భావార్థక రూపాలైన కలనమ్, కలా మొదలైన వేటికీ కూడా నేర్పు అనే అర్థం లేదు.

కళ[2] (a shade of light or color ; a phase of the Moon) విస్సం, వీసం.

కళ[3] (శోభ అనే అర్థంలో) హొరంగు. సా.మా. సొరు.

కళత్రం ఇల్లాలు. సా.మా. ఇంతి. **కళత్రయోగం** ఇంతి రావిదం. **కళత్రకారకుఁడు** (జ్యోతిష్యంలో - సాధారణంగా ఆడవారికి గురుఁడు, మగవారికి శుక్రుఁడు. కాని లగ్నా-న్ని బట్టి మారతాడు) ఆలీవరి. **కళత్ర వియోగం** ఇంతిఁ బాయకం. **కళత్ర స్థానం** (జ్యోతిష్యంలో - సాధారణంగా ఏఁడో ఇల్లు). ఆలినెలవు, ఆల్నెలవు.

కళాకారిణి (artist–female) చెకుందరిత. **కళాకా-రుడు** (artist–male) చెకుందరి. **కళాకేంద్రం** (art centre) చెకుంద నటారం. **కళాకుశలత** చెకుంద వలంతికం. **కళాకుశలుడు** చెకుంద వలంతి. **కళాకృతి** (a piece of art) చెకుందిక. **కళాఖండం** చెకుందరం.

కళాగురువు/ కళాచార్యుఁడు చెకుంద కాంచువు. **కళా-తపస్వి** చెకుంద వర్ల. **కళానిధి** చెకుంద వామి. **కళా-నిలయం** చెకుందనెలవు. **కళాభినివేశం** చెకుంద పట్టింత. **కళాభ్యాసం** చెకుంద సంసల్పు/ సంసల్పన. **కళారూపం** (art–form) చెకుంద కానువు. **కళావిదుడు** చెకుం-దెలి, చెకుందెలివరి.

కళాశాల (college) చదువాణం. **కళాశాల అధ్యాప-కుఁడు** చదువాణ(పు) గఱపరి. **కళాశాల అనుబద్ధత** చదువాణ(పు) కొలంకె. **కళాశాల ఉద్యోగి** చదువాణ(పు) కొలువరి. **కళాశాల ఉప-ప్రిన్సిపాల్** చదువాణ(పు) బై-మిడియేలు. **కళాశాల కరిక్యులమ్** చదువాణ(పు) నేరి-కాది. **కళాశాల జట్టు** చదువాణ(పు) జట్టు. **కళాశాల గుర్తింపు** చదువాణ(పు) గుర్తింపు. **కళాశాల పత్రిక** చదు-వాణ(పు) తరాంకు. **కళాశాల ప్రాంగణం** చదువాణ(పు) వలబైలు. **కళాశాల ప్రిన్సిపాల్** చదువాణ(పు) మిడియే-లు. **కళాశాల భవనం** చదువాణ(పు) కట్టడం. **కళాశాల వార్షికోత్సవాలు** చదువాణ(పు) ఏటేటి వేఁడుకలు. **కళా-శాల విద్య** చదువాణ(పు) నేర్మి. **కళాశాల విద్యార్థి** చదు-వాణ(పు) నేరువాను. **కళాశాల స్థాయి** చదువాణ(పు) మట్టం. **కళాశాల హోదా** చదువాణ(పు) సపాట.

కళాసి కలమరి.

కళేబరం (dead body, corpse) బొంద. సా.మా. పీ-నుఁగు. **కళేబర ఖననం** బొందపూడ్పు. **కళేబర దహనం** బొందగాల్పన. **కళేబర వాహకుఁడు** బొందమోఁపరి.

కా

కాకారం కాయన్ను.

కాంటాక్ట్ చేయు దనికించు. సా.మా. సంప్రదించు. **కాంటాక్ట్** దనుకం.

గమనిక :- 'సంప్రదించు' అనే మాట సంస్కృతం కాదు, తెలుఁగే. సంస్కృతంలో అలాంటి నామవాచకం గానీ, క్రియ గానీ ఎక్కడా లేదు.

కాంక్ష వైక, వైకం. సా.మా. బాళి. **కాంక్షణీయం** వైక పాదు.

కాంక్షాళువు వైకరి, వైకారి.

కాంక్షించు వైకించు.

కాంక్షితం వైకిదం.

కాంచన వృక్షం చూ. నాగకేసరం.

కాంట్రాక్ట్ ఒప్పందం. సా.మా. ముచ్చిలిక.

కాంట్రాక్టర్ గుత్తకాను.

కాండం బోదె. **కాండమూలం** బోదె మొదలు/ కుదురు.

కాండ (గ్రంథ విభాగం) చూ. అధ్యాయం.

కాండేక్షువు (Saccharum spontaneum) కాకి-చెఱకు. సా.మా. వెట్టిచెఱకు, కాకివెదురు, బిళ్ళగడ్డి, గొలిమిడి.

కాంతి (light) వెలుఁగు (సమాసంలో పూర్వావయ-వంగా వెలు-). సా.మా. అడరిక, ఉరళం, ఎలమిక, ఒలయిక, గ్రచ్చు, చెంగలి, జిగి, తళుకు, తుఱఁగలి, తుఱంగలి, తులకరం, తొంగలి, దొరయిక, నిగరం నిగారం, నిగ్గు, పిసాళం, మెఱయిక, మెఱైక, మెఱుపు, వఱలం. **కాంతికిరణం** హవణం. సా.మా. రువాణం. **కాంతిపుంజం** వెలుజొంపం. **కాంతిప్రసరణ/ కాంతిప్రసారం** వెలుపఱపం. **కాంతి తీక్ష్ణత** వెలువేండ్రం.

కాంతిహీనమగు (to be dimmed down) కగ్గు. సా. మా. అడలు, గాజుపడు, గాజువాఱు, తెలతెలబోవు, తెల్లబాఱు, పల్లటిల్లు, పుల్లసిల్లు, పొన్పడు, మక్కు, మసకబాఱు, మ్రక్కబడు, మ్రక్కు, విన్నబడు, విన్న-

బాఱు, విన్నబోవు, విరవిరబోవు, వెలనగు, వెలవెలబోవు, వెలుకబాఱు, వెల్లబాఱు, సామరు.

కాందిశీకత/ కాందిశీకత్వం పరతేరకం. సా.మా. పారతేరకం, పార్తేరకం. **కాందిశీక జనాభా** పరతేరు పరియం. **కాందిశీక జాతి** పరతేరు త్రేసు. **కాందిశీక హోదా** (refugee status) పరతేరు సపాట.

కాందిశీకుఁడు, కాందిశీకురాలు (refugee) పరతేరువు. సా.మా. పారుతేరువు, పార్తేరువు.

కాందిశీకుల బృందం/ సమూహం చౌకళీల గుంపు. **కాందిశీకుల ఆశ్రయం** చౌకళిప్రాకం. **కాందిశీక శిబిరం** చౌకళి గుడారం.

కాంస్యం (bronze) కంచు. **కాంస్య పతకం** (bronze medal) కంచు విస్తం. **కాంస్య పతక విజేత** (bronze medalist) కంచు విస్తవాను.

కాకచించి చూ. గుంజ.

కాకముద్గ (Phaseolus trilobus/ Vigna trilobata) పిల్లపెసర. సా.మా. పిల్లిపెసర.

కాకతిందుకం/ కాకపీలుకం (Diospyros melanoxylon) నల్లతుమికి చెట్టు.

కాకుధ్వని జిలిబిలి మెడిదం. **కాకువు** జిలిబిలి. **కాకు స్వరం** జిలిబిలి గొంతుక/ ఎలుగు.

కాకేందు వృక్షం చూ. కాకతిందుకం.

కాకోదుంబరిక చూ. ఫల్గు వృక్షం.

కాకోలం బొంతకాకి. సా.మా. మాలకాకి.

కాగితం/ కాయితం (a piece/ sheet of paper) ఏలాంకు.

కాటేజి ఇలారం.

కాఠిన్యం చూ. కఠినం.

కాదంబిని మందారం. సా.మా. మోడం.

కాపాలికుడు వల్లారి. సా.మా. వల్లారకాను.

కాపీరైట్ (copyright) మారుక తార్మి. **కాపీరైట్ హోల్డర్** (copyright-holder) మారుక తార్మివాను. **కాపీరైట్ ప్రొటెక్షన్** (copyright-protection) మారుక తార్మి కాపుదల.

కామందు (owner) తారివాను.

కామం/ కామవాంఛ (libido, lust) మసకం. సా.మా. కనుబేటం, నసగూడు, మరులు, మూరి, వలవైకం. **కామకలాపాలు** మరుమారాలు. **కామకళ** వల-చెకుందం **కామకేళి/ కామక్రీడ** మసకాటం. సా.మా. వల-విరంచి. **కామతత్త్వం** మరుల కాకడ. సా.మా. మరులాలుడి. **కామదేవుడు** (cupid) వలవేల్పు. **కామపురుషార్థం** కోర్కి దెప్పం. **కామప్రదం, కామప్రదుఁడు, కామప్రదురాలు** కోర్కి-వరి. **కామప్రవృత్తి** మసకమారం. **కామబాధ** మరుల మల్లడి. సా.మా. మరుల వంత. **కామరూపి** కోరు కానువ.

కామా (comma) కొఱాటిక.

కామాంధుఁడు మర్లసలుగు.

కామి వైకరి, వైకారి.

కామించు మసగొను.

కాముకుఁడు మసకవాను. **కాముకురాలు/ కాముకి** నసగూటి. సా. మా. మాఁటినంగ, జిలకత్తె, దూలకత్తె,

కామోద్రేకం నసగూడు. సా.మా. పిసవెట్టి, మరుల రేఁగుడు, వలరేఁగుడు.

కామ్య వలపాదు. సా.మా. కోరల్వీత. **కామ్యం** కోరల్వి. **కామ్యుఁడు** వలపాదు. సా.మా. కోరల్వివాను.

కాయం ఒళ్ళు. సా.మా. ఒడలు, ఓళం, బొంది, కట్టె, మయి, మెయి, మేను, మే, మై. **కాయకష్టం** చేపాటుక.

కాయస్థ చూ. హరీతకి.

కారంభ (Anthocephalus chinensis) ప్రేంకణపు చెట్టు.

కారకం (వ్యాకరణంలో - case) ఎఱపం.

కారకం/ కారకుఁడు కతకాను.

కారణం కతం. **కారణ జన్ముఁడు** వలసిపుట్టువు. **కారణాంకం** (factor – గణితంలో) హెచ్చిదం.

కారవి (Carum copticum) ఓమం.

కారాగారం/ కారాగృహం (jail/ prison) చెఱ, చెఱసాల. సా.మా. చెఱప్రాకం, కటకటాలు, గండారం **కారాగారవాసం/ కారాగృహవాసం/ కారా-వాసం** చెఱమనిక. సా.మా. చెఱసాల బ్రదిమానం, గండార బ్రదిమానం. **కారాగార శిక్ష** చెఱవరకం, చెఱసాల వరకం. సా.మా. గండార వరకం. **కారాగృహ పాలకవర్గం** (prison administration) గండారికం. **కారాగృహ పాలకుడు** (jailer) గండారి.

కారిక (short notes/ commentary) వివ్రాది.

కారిడార్ (corridor) నడవ, నడవా.

కారు (car) తేరు. సా.మా. మరతేరు.

కారుణికం/ కారుణికుడు (merciful) జాలివాను. సా.మా. కనికరి, కనికారి. **కారుణికురాలు** జాలిత/ జాలివానిత.

కారుణ్యం కనికరం. (సాటిమాటలకై చూ. కరుణ.) **కారుణ్య అర్జీ** (mercy petition) కనికర(పు) మనవాంకు. **కారుణ్య నియామకం** (mercy appointment) కనికర(పు) కోల్గారం.

కార్కశ్యం (stony–heart) కరుకు, కరుకుదనం. సా.మా. ఝుక్కడికం, ఝుక్కడితనం.

కార్గో (cargo - బండిలో వేసి రవాణా చేయవలసిన సామాను) కంట్లం. **కార్గో విమానం** (cargo plane) కంట్లపు వించలి.

కార్ఖానా (industrial/workshed) పట్టడ. సా.మా. పట్టజే.

కార్తీకం తెమ్మెఱం. సా.మా. జీరాపి.

కార్తికేయుడు ఆఱుమోమరి, ఆఱుమోమి, ఆర్మోమి, ఆర్మోమివాను. సా.మా. ఱెల్లుమావి, ఱెల్మావి, వేల్వాలరి, వేల్పడాలు, వేల్పడాల్, సిరిమోవ.

కార్పణ్యం కావేషం.

కార్పాసి (Gossypium arboreum) ప్రత్తిచెట్టు.

కార్మిక చట్టాలు పనివాను చట్టాలు.

కార్మిక సంఘం (labour union) పనివాను కూటం.

కార్మికుఁడు (labourer) పనివాను. **కార్మికులు** పనివారలు.

కార్యం పని. సా.మా. అగవు, ఒంజలి, కెలసం, కెల్సం. **కార్యకర్త** (worker/activist) కెలసమరి, కెలసరి, కెలసారి. **కార్యకలాపం** (activity) పనిమారం.

కార్య-కారణ సంబంధం కెలస-కతాల తౌలం.

కార్యక్రమం (programme) కానాటం. **కార్యక్రమ నిర్వహణ** (event–management) కానాటగారం. **కార్యక్రమ నిర్వాహకుఁడు** (event–manager) కానాటకాను. **కార్యక్రమించు** (to program) కానాటించు. **కార్యక్రమించేవాఁడు** (programmer) కానాటరి.

కార్యక్రమితం (programed) కానాటిదం.

కార్యదక్షుఁడు పనిమంతుఁడు.

గమనిక :- ఇక్కడ ఉన్న 'మంతుఁడు' సంస్కృ తానికి చెందిన 'మతుప్' ప్రత్యయం కాదు. అచ్చతెలుఁగులో 'మంతు' అంటే ప్రసిద్ధి. పనిచేయుటకు ప్రసిద్ధి చెందినవాఁడు పనిమంతుఁడు అన్నమాట.

కార్యదీక్ష పనిమేగలి.

కార్యదీక్షాపరుఁడు/ కార్యదీక్షాళువు/ కార్యదీక్షితుఁడు, కార్యదీక్షాపరురాలు పనిమేగటి. సా.మా. పనిమేగలివాను.

కార్యనిర్వహణ (managing) నెఱపకం.

కార్యనిర్వాహకత (executive power) కెలసగారం. **కార్యనిర్వాహకుఁడు** (executive) కెలసకాను, కెల్సకాను. **కార్యనిర్వాహక అధికారి** (executive officer) కెలసకాను మణియారి. **కార్యనిర్వాహక అధ్యక్షుఁడు** (executive president) కెలసకాను ఎకిమీను. **కార్యనిర్వాహక కమిటీ** (executive committee) కెలసకాను రెంచగం. **కార్యనిర్వాహక మండలి** (executive council) కెలసకాను మావటం. **కార్యనిర్వాహక రాజు** (executive monarch) కెలసకాను ఱేఁడు. **కార్యనిర్వాహక రాజఱికం** (executive monarchy) కెలసకాను ఱేనికం.

కార్యదర్శి (secretary) కెలనరి, కెలనారి.

కార్య వ్యగ్రత పనిజడి. సా.మా. పనిమారికం, పనిసందడి. **కార్యవ్యగ్రుఁడు** పనిమారి. సా.మా. పనిజడివాను, పని-జడీఁడు, పనిసందడివాను, పనిసందడీఁడు.

కార్యశాల (work-shop) పనిప్రాకం.

కార్యశీలుఁడు/ కార్యశీలురాలు (active) పనిమారి. సా.మా. చురుకు, చెల్లాకి, చెలాకి.

గమనిక :- ఇక్కడ ఉన్న 'చెల్' కీ ఉర్దూలోని 'చల్' కీ సంబంధం లేదు. ఇది 'చెల్లుట = కదలుట/ వెడలుట' అను Proto-Telugu ధాతువు నుండి వచ్చింది. ఈ పోలిక కాకతాళీయకం మటుకే.

కార్యశేషం పని-కొసర్లు.

కార్యసమాప్తి పని-ముగింపు. సా.మా. పని-రెప్పం.

కార్యసాధకత/ కార్యసాధక లక్షణం పనితీర్పరితనం.

కార్యసాధకుఁడు పనితీర్పరి.

కార్యస్తంభన పని దిగఁబాటు. సా.మా. పనిడెక్కు, పనినిట్టకం.

కార్యాంతరం వేఱే పని. సా.మా. వికెలసం, వికెల్సం.

కార్యాచరణ (action) వైది. **కార్యాచరణ నివేదిక** (action-taken report) వైదికాఁదెల్పిక. **కార్యాచరణబృందం** (action team) వైదిజట్టు. **కార్యాచరణ సమితి** (action committee) వైదిరెంచగం.

కార్యాలయం (office) కెలసమిలి, కెల్సమిలి. **కార్యాలయ వ్యవహారాలు** (office matters) కెలసమిలి ఎడాటాలు/ మెలఁగరాలు. **కార్యాలయ సిబ్బంది** (office staff) కెలసమిలి ప్రోటియం, కెల్సమిలి ప్రోటెం. **కార్యాలయ సిబ్బందిలో సభ్యుఁడు** (office staffer) కెల్సమిలి ప్రోటెమరి/ ప్రోటియారి.

కార్యోత్పత్తి (kaaryam out of kaaranam) చేత పుట్టుక.

కార్శ్య వృక్షం (Morinda pubescens) మద్దిచెట్టు.

కాల[1] చూ. నీలి.

కాల[2] సా.మా. పాళింది.

కాలం కారు. సా.మా. సావి.

కాలం చెల్లడం (outdatedness) ప్రాఁబాటు. సా.మా. ప్రాసంగం. **కాలం చెల్లినది** (outdated) ప్రాఁబాటి. సా. మా. ప్రాసంగి.

కాలకాలికం (periodical – క్రమం తప్పకుండా ఒక నిర్దిష్ట అంతరంతో జరిగేది) కార్వీటి.

కాలకృత్యాలు ప్రేఁపలు.

కాలక్రమం (పౌర్వాపర్యక్రమం– Timeline or chronological order) పరువడి.

కాలక్రమేణ పోనుపోను. సా.మా. రానురాను, రాన్రాను.

కాలకూటం చిచ్చేదు.

కాలఖండం (period) కారువీటు, కార్వీటు.

కాలగతి కారుపోకడ.

కాలక్షేపం (pastime) ప్రొద్దుపుచ్చు. సా.మా. పోచికోలు. **కాలక్షేపం చేయు** (to pass time) ప్రొద్దుపుచ్చు. **కాలక్షేపపు కబుర్లు** (pastime gossip) పోచికోలు ఉబుసులు.

కాలధర్మం కారుచెల్లు.

కాలపురుషుఁడు కారంకుఁడు.

కాలమానం కారుకొలారం.

కాలమేషి[1] **/ కాలమేషిక** చూ. మంజిష్ఠ.

కాలమేషి[2] చూ. వాకూచి.

కాలమేషి[3] సా.మా. పాళింది.

కాలమ్ (newspaper column) బారోలి. **కాలమ్ స్పేస్** (column space) బారోలి చోటు.

కాలర్ బోన్ (collar bone OR clavicle) కుతికర్తి.

కాలయాపన జాగు. సా.మా. జాపిరం, జాప్యం, ప్రొద్దుగడపకం.

కాలసర్పం కటి-సీదరం, కటి-సీద్రం.

కాలస్కంధం[1] (Diospyros malabarica) తుమికి చెట్టు.

కాలస్కంధం[2] చూ. తమాలవృక్షం.

కాలహరణం జాగు. సా.మా. తాత్సారం, ప్రొద్దవ్వఁజేత.

కాలాంతకుడు టక్కులమారి.

కాలానుసారం కారువైనం. సా.మా. కారుసరి.

కాలానుసారి కారు వైని. సా.మా. కారుసరి.

కాలాగ్ని సావర్తి చిచ్చు.

కాలార్థకం (tense – వ్యాకరణంలో భూతార్థకం మొ॥) గడితి.

కాలుష్యం (pollution) మసటు, మస్టు. సా.మా. మలుకువ. **కాలుష్యకారకం** (pollutant) మసటుకాను, మస్టుకాను. **కాలుష్యకారక పరిశ్రమలు** మస్టుకాను హొంతాలు. **కాలుష్య కాసారం** మసటు మడుగు. సా. మా. మస్టువెంచ.

కాలేయం (liver) ఈరిగ. సా.మా. కండచుక్క, కారిజం, దొబ్బ. **కాలేయ మార్పిడి శస్త్రచికిత్స** (liver transplantation surgery) కాలేయ మార్పిడి చేవాలరం.

గమనిక :- కాలేయం పూర్తిగా తెలుఁగు మాటయే. ఇది సంస్కృతం మొ॥ వేఱే భాషలలో లేదు. ఇది ఆధునిక రూపం. దీని ముందటి రూపం కారిజం.

కాలేయకం చూ. దారుహరిద్ర.

కాల్పనికం (fictional/fictitious) కల్పనోక. సా. మా. కల్పనోక, కలిగింపటి, పుండలాప. **కాల్పనిక ఇతి-వృత్తం** కల్పన కలమానం. **కాల్పనిక కథ** కల్పన వాకువ. **కాల్పనిక జగత్తు** కల్పనానసం. సా.మా. కల్పనకానసం. **కాల్పనిక పాఠం/ కాల్పనిక పాఠాంతరం** (fictional version) కల్పన విపానలి. **కాల్పనిక రచయిత** కల్పన వ్రాతరి. **కాల్పనిక సాహిత్యం** (fictional literature) కల్పన వ్రాయాది.

కాళరాత్రి డగర రేయి.

కావ్యం కావింత. **కావ్యకర్త** కావింతకాను. **కావ్యకళ** కావింత చెకుందం. **కావ్యగానం** కావింత పాడిక. **కావ్యనాయకుఁడు** కావింత దావరి. **కావ్యనాయి** కావింత దావరిత. **కావ్యజ్ఞుఁడు** కావింతెలి. **కావ్యపఠనం** కావింత వల్లింపు. **కావ్యనిర్మాణం / కావ్యరచన** కావింత సంతరణ. **కావ్యపరిశోధన** కావింత(ల) నెమకాటం. **కావ్యపరిశోధకుఁడు** కావింత(ల) నెమకరి. **కావ్యపాఠకుఁడు** కావింత(ల) చదువరి. **కావ్యపాఠకవర్గం** కావింతల చదువరికం. **కావ్యప్రయోజనం** కావింత మేల్తనం. సా.మా. కావింత పొంటియం/పొంటెం, కావింత కొఱ. **కావ్యబోధన** కావింతల గఱపకం. **కావ్యభర్త** కావింతవాను. **కావ్యమధ్యం** కావింత నడిమి. **కావ్యరసం** కావింత నెఱిహ/ నెఱిహా. **కావ్యరసజ్ఞత** కావింత నెఱిహాతికం. **కావ్యరసికుఁడు/ రసికురాలు** కావింత నెఱిహాతి. **కావ్యలక్షణం** కావింత తీర్తేను. **కావ్యవర్ణన** కావింత వాగీటు. **కావ్యవిమర్శ** కావింత మెండీట. **కావ్యవిమర్శకుఁడు** కావింత మెండీటరి. **కావ్యశిల్పం** కావింత పంచాణం. **కావ్యశిల్పి** కావింత పంచాణి. **కావ్యశ్రవణం** కావింతాలకింపు, కావింతాలింపు. **కావ్యసౌందర్యం** కావింత సోయగం/ సొగసు. **కావ్యసందేశం** కావింత వేగు. **కావ్యసంప్రదాయం** కావింత ప్రానోజ.

కావ్యాంకితం కావింత లలీవి.

కావ్యాంతం కావింతర్తి. సా.మా. కావింత ముగింపు. సా. మా. కావింత కానీవి.

కావ్యాది/ కావ్యారంభం కావింతేరి. సా.మా. కావింత పూనిక.

కావ్యాధ్యయనం కావింత చదువరం.

కావ్యావతారిక కావింత తలిరం/ తలీరం.

కావ్యేతివృత్తం కావింత కలమానం.

కావ్యోద్దేశం కావింత గుఱికోలు.

కాశ్మరి (Gmelina arborea) గుమ్ముడు చెట్టు. చూ. గంభారి.

కాషాయం (orange colour) జేగురు, జేవురు. **కాషాయ వస్త్రం** జేగురు వలువ/ ఉడుపు/ బట్ట/ మడుగు.

కాష్ఠం ('పేర్చిన చితి' అన్న అర్థంలో) సాద.

కాష్ఠీల చూ. కదళి.

కాసన వృక్షం చూ. పీతసాలం.

కాహళ/ కాహళి (trumpet) బాక, బాకా. సా.మా. దార.

కాళావృక్షం (Oroxylum indicum) కలిగొట్టు చెట్టు.

కాళి/ కాళిక ఎలదుండి. సా.మా. ఎలదల్లి.

కాళికాలయం ఎలదుండి కోవెల/ గుడి. **కాళికా ఉపాసన** ఎలదుండి ఓకొల్పు.

కాళీభక్తుఁడు ఎలదుండి నెరిమరి. సా.మా. ఎలదుండి డింగరి.

కి

కింకరుడు అడయరి. సా.మా. అడేరి, ఆళెకాఁడు, పారిగాఁడు, పాలేరు, పారుపత్యగాఁడు, బంటు, లెంగి, వరవుఁడు, సాలకరి.

కించిత్తు కాసంత, కాస్త. సా.మా. కొంచెం, అలఁతి, ఆవంత, ఇంచుక, ఇసుమంత, కొలఁది, కొదుక, కొద్ది, గోరంత, పిసరంత, రవంత, సుంత.

కించిద్ జ్ఞత అసితెలివి.

కించిద్ జ్ఞుఁడు అసితెలి.

కింజల్కం (pollen) పుప్పొడి. సా.మా. అకరు, అకరువు.

కింవదంతి (rumour) వినికిడి. సా.మా. పొక్కిడి.

కింశుకం (Butea monosperma) మోదుగుచెట్టు.

కిణిహి చూ. అపామార్గం.

కితాబు (title, credit) బిరుదు. సా.మా. తఱుసంటియం, తఱుసంటెం.

గమనిక :- 'కితాబు' తెలుఁగు కాదు. 'బిరుదు' తెలుఁగే. కాని 'బిరుదం'గా సంస్కృతీకరించఁబడింది. అయితే ఈ మాటకు ఆ భాషలో వ్యుత్పత్తి లేదు. 'బిరుదు' వాస్తవంగా 'పిరుదు'కు రూపాంతరమే. ఇక్కడ 'పిరుదు' అంటే వెనక (పిఱుందన్) తోఁకలా నిజమైన పేరుకు అదనంగా ఉండేదని అర్థం.

కితవం చూ. ఉన్మత్తం.

కిమన్నాస్తిగా ఉండు నిమ్మకు నీరెత్తినట్లుండు. సా.మా. ఊరకుండు, మిన్నకుండు.

కిమ్మీర వర్ణం (చిత్రమైన రంగు) కస్తరి కౌరు.

కిరణం (ray) హవణం, హవణిక. సా.మా. మించు, మించుక, మిసిక, మిసీక, రువాణం, రువాణిక. **కిరణ ప్రసారం** హవణ పఱపం. సా.మా. మించు పఱపం.

కిరణస్పర్శ హవణతాఁకు. సా.మా. మించుతాఁకు, మించు సోఁకిడి, మించుసోఁకు.

కిరాతకం/ కిరాతక కృత్యం ఆగడం. సా.మా. జఱభం, దుండగం, ప్రల్లదం, విసపరం, విస్పరం, వెంబరం.

కిరాతుఁడు (వేఁటపై ఆధారపడి బ్రతికే అడవి మనిషి) ఎఱుకు, ఎర్కు. సా.మా. బోయ, చొఱిగాఁడు, పినుఁగు, పిలుఁగు.

కిరాయి (rent) అద్దె. సా.మా. బాడుగ.

కిరీటం (crown) తపారం, తపారు. **కిరీటధారణ** తపార దాల్పన, తపారుదాల్పన. **కిరీటధారి** తపారదాల్పు, తపారవాను, తపారుదాల్పు, తపారువాను. సా.మా. తపారి.

గమనిక :- 'బొమిడికం' మొ॥వి కూడా కిరీటానికి సాటిమాట లేనని చెబుతున్నారు. కాని అవి శిరస్త్రాణానికే (helmet) తప్ప కిరీటానికి కాదని నా ఎంచిక.

కిలాడీ కేతిగాఁడు.

కిలిమం చూ. దేవదారు వృక్షం.

కిస్తీ (వాయిదా చెల్లింపు - instalment) కంతు.

క్ష

కీకారణ్యం కారుకోన, కార్కోన. సా.మా. చీమలు దూరని చిరుకోన, కాకులు దూరని కార్కోన.

కీటకం (insect) పురుగు, పురువు, పుర్వు. సా.మా. ప్రూవు. (సమాసంలో పూర్వావయవంగా పురు-/ప్రూ-). **కీటక నాశిని** (insecticide) పురుగుల మందు.

కీటకాల సమూహం (a swarm of insects) గుమురు.

కీర్తన సాయన. **కీర్తనకారుడు** సాయనకాను. సా.మా. సాయనరి, సాయనారి.

కీర్తనీయం సాయనపాదు.

కీర్తి (fame) నెగడిత, నెగడ్త. సా.మా. పేరు, మంతు, వహి, వినుక. **కీర్తి కిరీటం** పేరుటెక్కెం. **కీర్తిప్రతిష్ఠలు** పేరు-పెరిమలు.

కీర్తిశేషుఁడు వహిమేని, వహీమేని. సా.మా. వహిమేనరి. **కీర్తిశేషులు** కడసన్న పెద్దలు.

కీర్తించు (to extol) సాయించు. సా.మా. వహించు. **కీర్తితం** సాయిదం.

కీర్తితుఁడు సాయిదుఁడు.

కీలకం (key, important) వావంచ. **కీలక ఆధారాలు** వావంచ కరివందాలు. **కీలకపదవి** వావంచ ఐమి. **కీలక ప్రస్తావన** వావంచ మోక. **కీలక బాధ్యత** వావంచ మోపిక. **కీలకవ్యక్తి** వావంచ వేదారు. **కీలక సమాచారం** వావంచ తెలిమానం/ వేగు. **కీలక స్థానం** వావంచ నెలకువ.

కీశవల్లి చూ. అపామార్గం.

కు

కుంకుమ చెందిరం. సా.మా. కెన్నూచం, కెన్నుసి. **కుంకుమ తిలకం** చెందిర(పు) సూకం. సా.మా. చెందిర(పు) చుక్క. చెందిర(పు) బొట్టు. **కుంకుమపూజ** చెందిర(పు) కైసల్పు. **కుంకుమ భరిణె** చెందిర(పు) పూనియ.

కుండం (హోమం మొదలైనవాటిది) పడువ. సా.మా. దాలి.

గమనిక :- 'కుండం' తెలుఁగుమాట అయిన 'కుంట'కే సంస్కృతీకరణ కావచ్చు. తెలుఁగులో 'కుంట'కు సంబంధించి 'క్రుంగు, కుందు' మొదలైన విస్తారమైన పదకుటుంబముంది. కానీ సంస్కృతంలో 'కుండానికి' అటువంటిదేమీ లేదు.

కుండలీకరణం (brackets) నెలవంకలు.

కుంతం (spear) ఈఁటె, ఈఁటియ. సా.మా. అత్తళం, చిల్లకోల, బరిసె.

కుందం (Jasminum auriculatum) మొల్లచెట్టు.

కుంభం (pot) కుండ. సా.మా. కడవ, లోవి, ప్రవ, వెసల, దుత్త, మఱువ, బాన, బుంగ. (సన్నమూతి గల కుండ = బోడిగ).

కుంభకం (ప్రాణాయామంలో) బూరటం. సా.మా. బూరటింపు, ముక్కటింపు.

కుంభవృష్టి (downpour) కుండపోత. సా.మా. దెబ్బాటు.

కుంభాకార కటకం (convex lens) సదాటం.

కుంభాభిషేకం ప్రవ్వాఱకం, ప్రవాఱకం. (**వ్యుత్పత్తి :** ప్రవ్వ = కుండ ; పాఱకం/వాఱకం = పాఱించడం. కుండతో నీళ్ళు గానీ, పాలు గానీ దేవీ-దేవతల మీఁద పాఱించడం/ పోయడం).

కుంభి (Tectona grandis) టేఁకు చెట్టు.

కుకవి సీపోహి. **కుకవి నింద** సీపోహి దూఱు/ తెగడిక.

కుకుందరం ముంబె, ముంబియ. సా.మా. ముబ్బె, ముబ్బియ.

కుక్షింభరత్వం (pot-boiling) పొట్టపోసుకోలు.

కుక్షింభరుడు (pot-boiler) పొట్ట పోసుకోలరి.

కుగ్రామం (hamlet) కుఱుపల్లె. **కుగ్రామవాసం** కుఱుపల్లె కాపరం. **కుగ్రామవాసి** కుఱుపల్లె కాపరస్తుఁడు. సా.మా. కుఱుపల్లె బైతు.

కుజగ్రహం/ కుజుడు (Mars) చూ. అంగారకుఁడు.

కుజ అంతర్దశ కెంబలి లోఁదాపిక. **కుజ అధిష్ఠాన దేవత** కెంబలి పైవేల్పు. **కుజచారం** కెంబలి తారాట/ తారాటం.

కుజ జపం కెంబలి వల్లెం/ వల్లియం/ వలియం. **కుజ దానం** కెంబలి ఇందం. **కుజ ప్రార్థనాశ్లోకాలు** కెంబలి వేఁడికోలు అల్లులు. **కుజ మహాదశ** కెంబలి ప్రెందాపిక. **కుజ యుతి** కెంబలి కూటమి. **కుజ వక్రం** కెంబలి మళ్ళిక. **కుజ విదశ** కెంబలి బైతాపిక. **కుజ ప్రాణదశ** కెంబలి బైలోఁదాపిక. **కుజ స్తంభన** కెంబలి నిటారం. **కుజ శాంతి** కెంబలి ఊర్కొలుపు. **కుజ సూక్ష్మదశ** కెంబలి నులితాపిక.

కుజాంతం కెంబలి తుది.

కుజానుగ్రహం కెంబలి సాకతం.

కుజారిష్టం కెంబలి గొహారు.

కుజావాహన కెంబలి రావింపు.

కుజోద్వాసన కెంబలి లలంపు.

కుటజవృక్షం (Cleistanthus collinus) కొడిసెచెట్టు.

కుటన్నటం చూ. అరళు వృక్షం.

కుటిల చింతన/ కుటిలాలోచన మాకిలి తలఁపు. **కుటిలత్వం** మాకిలితనం. **కుటిల బుద్ధి** మాకిలి కఱద. **కుటిల యత్నం** మాకిలి కడంక/ కైచూడ్కి.

కుటిలుఁడు బేరజం. సా.మా. నాలిమ్రుచ్చు.

కుటీచకుఁడు పాకరి.

కుటీరం గుడిసె. సా.మా. పాక. **కుటీర పరిశ్రమ** ఇలార హొంతం. **కుటీర పారిశ్రామికుఁడు** ఇలార హొంతరి.

కుటుంబం (family) లెంబి. సా.మా. లంబి, కూటువ, తండ, తొయ్యం, తోయం నిడిమట్టు. **కుటుంబ కలహం** (domestic strife) ఇంటి గొడవ. **కుటుంబ నియంత్రణ** (family planning) లెంబి పన్నకం. **కుటుంబ పోషణ** (family maintenance) ఇంటి జరుగుబాటు. **కుటుంబ విషయం/ కుటుంబ వ్యవహారం** (family affair) ఇంటి ఎడాటం/ మెలఁగరం. **కుటుంబ సభ్యుడు** ఇంటి రెంచ. **కుటుంబ సంప్రదాయం** ఇంటి వాడుక.

కుటుంబస్థానం (జ్యోతిష్యంలో- లగ్నం నుంచి రెండో ఇల్లు) లెంబినెలవు.

కుటుంబాచారం లెంబివాడుక. సా.మా. లెంబి గరుసు.

కుటుంబాధిపతి (head of the family) ఇంటాయన, ఇంటి పెద్ద. సా.మా. అరియుఁడు.

గమనిక :- 'కుటుంబం' వాస్తవంగా తెలుఁగే కావచ్చు. 'కూటువ' అనే మాటనే 'అమ్-అహా' పద్ధతిలో సంస్కృతీకరించి ఉంటారు.

కుట్టని (pimp – female – వేశ్యను విటులకు తార్చే స్త్రీ) తాపికత్తె. **కుట్టనుఁడు** (pimp –male – వేశ్యను విటులకు తార్చేవాఁడు) తాపికాఁడు.

కుఠేరకం చూ. పర్ణాసం.

కుడ్యచిత్రం (mural painting) కోరటి.

గమనిక :- 'కుడ్యం' – తెలుఁగు మాట అయిన గోడకే సంస్కృతీకరణ కావచ్చు. గోడకు పూర్వరూపం కోరడ/ కోరడి. అయితే ప్రోటో-తెలుఁగులో స్వతహాగా మూఁడక్షరాలున్న మాటలు అరుదు గనుక ఇది ఏవో రెండు మాటల కలయిక అని ఊహించడానికి అవకాశముంది. వాటిల్లో పరావయవం 'అడ్డం' లేదా 'అడ్డి' అని అర్థమవుతున్నది. కానీ 'కోర/ కోరి/ కోరు' అనే అవయవానికే సాందర్భికార్థం ఏమిటనేది ఇంకా తెలియాల్సి ఉంది.

కుతర్కం (warped logic) పెడ-కతన. **కుతర్కపూరితం** పెడ-కతనాటి. **కుతర్కవాది** పెడ-కతనారి.

కుతూహలం (enthusiasm) ఉబలాటం. సా.మా. ఉవ్వలి, ముసపు, తహారం (curiosity), వళావళి (suspense).

కుత్సితం/ కుత్సితుఁడు (crook) బేరజం. సా.మా. నాలి, పెరగాయ.

కుద్దాలం (crowbar) పలుగు. సా.మా. గడ్డపార, త్రవు-గోల.

గమనిక : దీనికే 'గుద్దలి' అనే మాట కూడా ఉంది. కాని అది వేఱే మాటని గుర్తుకు తెస్తూండడం చేత దాన్ని ఇక్కడి సాటి-మాటల నడుమ సూచించడం లేదు.

కునాశకం చూ. కచ్చుర.

కుపితుడు బైడాలి. సా.మా. డిగ్గి మీఁద గుగ్గిలం, మంట-మారి.

కుబేర మీడియా (tycoons' media) కాయకంటి క్రోవి యాలు.

కుబేరాక్షి చూ. కాళావృక్షం.

కుబేరుడు (యక్షజాతికి చెందిన పురుష దేవత. ఉత్తర దిక్కుకు అధిపతి) కాయకంటి.

కుబ్జుఁడు (hunchback) గూనివాఁడు. సా.మా. పొఱడు.

కుమతి కఱటి. సా.మా ఓగు, చెనటి, తులువ, పలువ.

కుమారస్వామి సిసాత. సా.మా. ఱెలాత, ఱెల్లాత, ఆర్మో-మరి, ఆర్మోమి, ఆర్మోరవాను, ఆఱుదల్లివాను, ఆఱుద-ల్లీను, ఆర్దలివాను, ఆర్దలీను.

కుమారి/ కుమారిత (daughter) కూఁతురు.

కుమారీ వృక్షం చూ. సహావృక్షం.

కుమారుడు (son) కొడుకు.

గమనిక :- 'చిన్న' అనే అర్థమిస్తూ 'కు' అనే అక్షరంతో మొద-లయ్యే అన్ని సంస్కృత పదాలూ (కుమారుఁడు మొదలైనవి) తెలుఁగు నుంచి తీసుకున్నవే కావచ్చు. ఎందుకంటే తెలుఁగు-లోని 'కుఱు' (పొట్టి, చిన్న) అనే మాటనుంచి చాలా సమా-సాలూ, సంధిరూపాలూ, మాటలూ పుట్టాయి. ఉదా: కూన, గున్న, గుజ్జు (మరుగుజ్జు), కొండిక మొ॥

కుమ్మక్కు (collusion, truck) గుట్టంటు.

కుయుక్తి పన్నాగం. సా.మా. జిత్తు.

గమనిక :- 'జిత్తు' గుఱించి ఇంకా ఆలోచించాల్సి ఉంది.

కురంటకం (Lawsonia alba) పచ్చపూల గోరింట. చూ. సహావృక్షం & మహాసహ & శోణకం[2].

కురవక వృక్షం చూ. శోణకం[2].

కురూపం (ugliness, odium) ఎబ్రం.

కురూపి (ugly, odious person) ఎబ్రాసి. సా.మా. దొడవ.

కుర్చీ (chair) సతిమాను. సా.మా. చతిమాను.

గమనిక :- 'కుర్చీ' వాస్తవంగా తెలుఁగే కావచ్చు. ఇది వాస్త-వంగా కూర్చుండడానికి సంబంధించినదేనని నాకు మొద-ట్నుంచీ ఒక అనుమానం. కనుక ఇది ఇక్కడి నుండే వేఱే భాషలకు వెళ్ళి ఉండవచ్చు.

కులకం[1] (ఒకే ప్రస్తావన మఱియు/ లేదా ఒకే క్రియాపదం గల పలుపద్యాల సమాహారం) అలుమోద, అల్మోద,

కులకం[2] (Diospyros melanoxylon) నల్లతుమికి చెట్టు.

కులం (caste) త్రెవ. **కులకక్షలు** త్రెవ కక్షలు/ పగలు. **కుల కలహం/ కుల ఘర్షణ/ కులపోరు** త్రెవపోరు.

కులకాంత/ కులసతి/ కులస్త్రీ ఇల్లాలు. సా,మా. మగ నాలు, ప్రోయాలు.

కులకీర్తి/ కులప్రతిష్ఠ త్రెవపేరు. సా.మా. త్రెవపరువు. **కుల-గజ్జి/ కులగుల/ కులతత్త్వం** త్రెవగజ్జి. సా.మా. త్రెవగుల.

కులట (a woman of easy virtue) చెడిప.

కులదృష్టి త్రెవసరిచూడ్కి.

కులదేవత (tutelary deity) ఇలవేల్పు.

కులద్వేషం త్రెవకంటు. **కుల పక్షపాతం** త్రెవపక్కం.

కులపతి (chancellor) మిడివాను.

కులపర్వతం చాలుకొండ, చాల్కొండ.

కులపాంసనుఁడు చెడఁబుట్టువు.

కుల పార్టీ త్రెవ ఏటం, త్రెవేటం. **కులభేదం** త్రెవతేడా. **కుల రిజర్వేషను** త్రెవసరి ఎడాపన. **కుల విభేదాలు** త్రెవ పొఱ-పొచ్చాలు. **కులవృత్తి** త్రెవ మనోజ. **కులసంఘం** త్రెవ-కూటం. **కులసమస్య** త్రెవ కైపదం. **కులహింస** త్రెవకా-టియ.

కులాంతర వివాహం విత్రెవ మనువు.

కులాచారం త్రెవ గరుసు. సా.మా. త్రెవాడుక.

కులాతీతం త్రెవాతలి. **కులాతీతుఁడు** త్రెవాతలి.

కులాభిమానం త్రెవాదట. **కులాభిమాని** త్రెవాదటి.

కులాసా (wellness) తిమ్మన.

కులి చూ. బృహతి.

కులీనత్వం (aristocratic status) పైవలికం.

కులీన వర్గం (aristocracy) పైవలిగం.

కులీనుడు (aristocrat) పైవలివాను. **కులీనురాలు** పైవలిత.

కులోన్మాదం త్రెవపిచ్చి.

కులోన్మాది త్రెవపిచ్చోఁడు.

కుశలం బాగుంట, బాగుంటం. సా.మా. బాగున్కి, మేలున్కి, మేలుంట. **కుశల సమాచారం** బాగోగుల ఊసు/ తెలిమానం.

కుశలుఁడు (skillful - నేర్పుగలవాఁడు అనే అర్థంలో) నేర్పరి. సా.మా. కందువరి, గబ్బి, జాణ, దంట, నెఱ-వరి, నెఱవాది, వఠర, వలంతి, విడంగి. (సీ) నేర్పరిత, కందువతి, జాణ, వఠర, వఠరిత, నెఱవాదిత, వలంతి, విడంగిత.

కుశాగ్రబుద్ధి (sharp-witted) పదునుబుఱ్ఱ. సా.మా. వాలారువు, వాఁడి కఱద. (సీ) వాలారిత.

కుషీ ఉవాయి. సా.మా. హువాయి.

కుష్ఠు (leprosy) ఉలుము. సా.మా. తెన్ను, పొడ-దామర. **కుష్ఠురోగి** (leper) ఉలుప.

కుసంస్కారం (ill-breeding) సీఁజందం. **కుసంస్కారి** (an ill-bred one) సీఁజందరి, సీఁజం దవాను.

కుస్తీ (wrestling) కలఁబాటు, కలయఁబాటు.

కుహకం (fraud) చూ. కపటం.

కుహనా (pseudo-) వెడ. సా.మా. కల్ల, తచ్చ, తత్స, నాలి, బేలు, తాలు. **కుహనా అభ్యుదయవాదం** కల్ల పైరాకవాటు. సా.మా. కల్ల ముందుపోకవాటు. **కుహనా లౌకికవాదం** కల్ల ఒలవాటు.

గమనిక :- తేఁటదనం కోసం 'కల్ల' చాలు గాని తెలుఁగులోని పలు వేఱే వాడుకల/ మాటలలో లాగానే 'కల్ల' లో కూడా తటస్థత్వం లోపించిందని భావించి ఇక్కడ ముఖ్యపదంగా 'వెడ' ను సూచించడమైనది.

కుహువు (నెలవంక కొంచెమైనా కానరాక నిండా చిమ్మ-చీకటిగా ఉన్న అమావాస్య రేయి) ఇనిర్లేయి.

కుళ్ళాయి (cap - టోపీ) నెఱోము, నెఱ్ఱోము.

కూ

కూజా కొందాక. సా.మా. తంబుగం.

కూటశాల్మలీ వృక్షం (Bombax ceiba) కొండబూరుగు చెట్టు.

కూటసాక్షి దొంగ కరివాను. **కూటసాక్ష్యం** దొంగకరి.

కూటస్థం (వేదాంతంలో**)** కొప్పరాప.

కూలంకషం కడముట్టు.

కూలి డబ్బులు కైకిలి.

కూలీవాఁడు పనీను.

కె

కెప్టెన్ (ఓడకి**)** తండేలు. సా.మా. ఆరకాటి.

కెమేరా మాఱటందెన. సా.మా. మార్టందెన.

కృ

కృతకం (artificial) ఏలి. సా.మా. నెఱసేత, పెట్టుడు, తెచ్చుకోలు, తచ్చన.

కృతకాద్రి (ఎలదోఁటల్లో కృత్రిమంగా ఏర్పఱచిన గుట్ట**)** ఆటతిప్ప. సా.మా. చేతగట్టు.

కృతకృత్యుడు మేల్తనవాను. కృతకృత్యురాలు మేల్తనవానిత.

కృతఘ్నత నెనరిఁడికం, నెనరిఁడికం, నెనరిఁడితనం, నెనరిండితనం, నెనరుమాలిక, నెనర్మాలిక. **కృతఘ్నుడు/ కృతఘ్నురాలు** (thankless) నెనరిఁడి, నెనరిండి. సా.మా. నెనరుమాలు**(**వు**)**. నెనర్మాలు**(**వు**)**, నెనరుమాలిత, నెనర్మాలిత.

కృతజ్ఞత (gratitude) నెనరు. **కృతజ్ఞతలు** (thanks) నెనరులు, నెనర్లు. సా.మా. మెప్పిదాలు. **కృతజ్ఞతలు** (thanks) **చెప్పు** నెనర్లుచెప్పు. సా.మా. నెనరాడు నెనరించు, నెనరువల్కు, నెనర్చు, మెప్పిదాలు చెప్పు.

కృతజ్ఞుడు (a grateful man) నెనటి, సా.మా. నెనర్వాను, నెనరువాను. **కృతజ్ఞురాలు** నెనటి నెనటిత, నెనర్వానిత, నెనరువానిత.

కృతమాలం (Cassia fistula) రేల చెట్టు.

కృతార్థుడు, **కృతార్థురాలు** చూ. కృతకృత్యుఁడు.

కృతి (A literary work OR a classical lyric OR a piece of art) కావిదం. **కృతికర్త** (author of a classic in verse) కావింతకాను. **కృతిభర్త** (patron of an author) కావింతవాను.

కృతి సమర్పణ కావిద(పు) కయింపు.

కృతికారుఁడు కావిదకాను.

కృతిపతి/ కృతిభర్త కావింతవాను. చూ. కావ్యభర్త.

కృత్తిక కత్తి మిలారం.

కృత్య (ఒకటిని చంపడం కోసం అభిచార హోమం చేసి రప్పించిన దుష్టశక్తి**)** ఏయ.

కృత్యం చైదం.

కృత్యవతారిక (preamble) కావింత తలిరం/ తలీరం.

కృత్యాది కావిదమేరి. **కృత్యాద్యవస్థ** కావిదమేరి అంచె.

కృత్రిమం (artificial) చూ. కృతకం. **కృత్రిమ నవ్వు** ఏలి నవ్వు. సా. మా. అతుకుడు నవ్వు, అతికించుకోలు నవ్వు. **కృత్రిమత్వం** (artificiality) ఏలితనం. సా. మా. పెట్టుడుతనం.

కృత్రిమ గర్భాధానం (artificial insemination) ఏలి చూల్గారం.

కృత్రిమ చేయి (prosthetic hand) పెట్టుడు చేయి. సా.మా. మరచేయి.

కృత్రిమ మరకతం (artificial emerald) ఏలిపచ్చ. సా.మా. మాందాళి.

కృత్రిమ వాతావరణం ఏలి కరోలి. సా.మా. ఏలితనపు కరోలి, పెట్టుడు కరోలి.

కృత్రిమ పాదం (prosthetic leg) పెట్టుడు కాలు. సా. మా. మరకాలు, అతుకు కాలు, అతుకుడు కాలు,

కృత్రిమ శైలి (stilted style) ఏలి రేవ.

కృత్రిమశ్వాస ఏలూర్పు. **కృత్రిమశ్వాస యంత్రం** (ventilator) ఊర్పెన.

కృదంతం (infinite verb-form) కొఱచైవు.

కృప, **కృపాళువు** చూ. కరుణ.

కృమి చూ. కీటకం.

కృశం, **కృశుఁడు**, **కృశురాలు** నవసు. సా.మా. నలికం, క్రుయ్య, దీలు, వడియ, వలియ, సొరపు. **కృశురాలు** నవతి.

కృశత నవత. సా.మా. సన్నబాటు, క్రుయ్యదనం, చిక్కిడి, దీలిమి, వక్కుదనం, వడితి.

కృశించు చిక్కు, చిక్కిపోవు. సా.మా. ఈచబోవు, ఒగుడుగఱచు, క్రుయ్యు, గువ్వకుత్తుకపడు, త్రాడ్వడు, దీలుపడు, దీల్పడు, నవయు, పీకెవాఱు, పేఁదగిల్లు, పొనుపడఁగు, వక్కు, వడియు, వరుటు, వలియు, సగమగు, సన్నబడు, సన్నవాఱు.

కృషి (endeavour, effort) పాటు. **కృషికారుఁడు** పాటుకాను. సా.మా. పాట్లమారి. **కృషికారిణి** పాటుకానిత. **కృషిఫలితం** పాటు పంటకం.

గమనిక : ఇటీవల కృషికారుఁడికి మారుగా కృషీవలుఁడు అని వాడడం తఱచైంది. కాని ఆ వాడుక తప్పు. కృషీవలుఁడంటే రైతు అని అర్థం. అది పాటుపడేవాఁడనే అర్థాన్ని ఇవ్వదు.

కృష్ణ[1] చూ. పిప్పలి.

కృష్ణ[2] / **కృష్ణానది** నల్లవాగు, నలవాగు. సా.మా. కట్టివాగు, కటివాగు.

కృష్ణపక్షం ఇర్ల పన్నె, ఇర్ల పన్నియ.

కృష్ణపాకఫలం చూ. కరమర్దక వృక్షం.

కృష్ణ పాడ్యమి చూ. బహుళ పాడ్యమి.

కృష్ణఫల చూ. వాకూచి.

కృష్ణబిలం (black hole) నల్లబెజ్జం.

కృష్ణభేది చూ. కటురోహిణి.

కృష్ణల చూ. గుంజ.

కృష్ణవృంత చూ. కాళావృక్షం.

కృష్ణశిల (black stone) నల్లఱాయి.

కృష్ణాజినం ఇఱి కడవసం, ఇఱి కడాసం.

కృష్ణాతీరం నలవాగు ఒడ్డు. **కృష్ణా పుష్కరాలు** నలవాగు పదీర్లు.

క్ష

క్షిప్తం (brief, abridged) టూకి, టూకీ.

క్షిప్తీకరణ (abridgement) టూకింత, టూకింపు.

క్షిప్తీకరణీయం టూకిపాదు, టూకీపాదు.

క్షిప్తీకరించు (to abridge) టూకించు.

క్షిప్తీకర్త టూకీకాను.

క్షిప్తీకృతం (abridged) టూకిదం.

కె

కెపాసిటర్ (capacitor) చాల్పాటరి.

కెపాసిటీ (capacity) చాలుబాటు, చాల్బాటు. సా.మా. పటుకలి.

కెప్టెన్ (ఓడకి) అరకోటి. సా.మా. ఆరకోటి, తండేలు, మార్కారి, రేవుబోయ.

కే

కేంద్రకం (nucleus) నడియం.

కేంద్రం (centre, central government) నటారం. **కేంద్ర అధికారాలు** నటార మణియాలు. **కేంద్ర అధికారి** నటార మణియారి. **కేంద్ర అనుమతి** నటార వల్లెం/ వలియం. **కేంద్ర ఉత్తర్వు** నటార ఉత్తర్వు. **కేంద్ర ఉద్యోగం** నటార కొలువు. **కేంద్ర ఉద్యోగి** నటార కొలువరి/ కొలువుకాను. **కేంద్ర కార్యదర్శి** నటార మెలగరి. **కేంద్ర చర్య** నటార చైది. **కేంద్ర చట్టం** నటార చట్టం. **కేంద్ర నాడీమండలం** నరాల నటార బవిరియం/ బవీరియం. **కేంద్ర నిధులు** నటార రోవాములు. **కేంద్ర నిబంధనలు** నటార చౌకట్లు. **కేంద్ర పథకం** నటార ప్రావ/పన్నకం. **కేంద్ర ప్రభుత్వం** నటార దొరతనం. **కేంద్ర బడ్జెట్** నటార రోపన్నకం. **కేంద్ర బలగం** నటార దండు. **కేంద్రమంత్రి** నటార ప్రెగడ. సా.మా. నటార సెసారి. **కేంద్ర మంత్రిత్వశాఖ** నటార సెసారికం. **కేంద్ర మంత్రివర్గం** నటార ప్రెగ్గడగం/ ప్రెగడగం. సా.మా. నటార సెసారాది. **కేంద్ర విద్యాసంస్థ** నటార నేర్మిమైతి. **కేంద్ర సంస్థ** నటార మైతి. **కేంద్రప్రభుత్వ శాఖ/ కేంద్రశాఖ** నటార దొరతనపు లేట, నటార లేట. **కేంద్ర సచివాలయం** నటార వరవాణం. **కేంద్ర సిబ్బంది** నటార ప్రోటెం/ ప్రోటియం.

కేతువు/ కేతుగ్రహం సీదరుఁడు, సీద్రుఁడు. సా.మా. పరుగొడ్డం.

కేన్సర్ (cancer) పుట్టకురుపు. సా.మా. ప్రాకురుపు, హెండ్రం, హెండ్రియం. **కేన్సర్ ఆసుపత్రి** (cancer hospital) ప్రాకురుపు వాసిలి. **కేన్సర్ చికిత్స** (cancer treatment) ప్రాకురుపు మాన్పం. **కేన్సర్ నిరోధకం** (anti-cancer) ప్రాకురుపడం. **కేన్సర్ నిదానం** (cancer diagnosis) ప్రాకురుపు నోవెర్మి. సా.మా. ఎండ్రియ(పు) నోవెటిమి. **కేన్సర్ లాంటి** (cancerous) ఎండ్రాప. **కేన్సర్ లాంటి పెరుగుదల** (cancerous growth) ఎండ్రాపం. **కేన్సర్ పరీక్షలు** (cancer tests) ప్రాకురుపు అరైకలు. **కేన్సర్ రోగి** ప్రాకురుపు నోవరి. **కేన్సర్ లక్షణాలు** (cancer symptoms) ప్రాకురుపు పొటమరాలు. **కేన్సర్ వైద్యుఁడు** (oncologist) హెండ్రియారి. **కేన్సర్ శాస్త్రం** (oncology) హెండ్రియారం. **కేర్సినోజెన్** (carcinogen- కేన్సర్ కారకం) హెండ్రకాను.

కేదారం (మిక్కిలి పస గలిగినదై ఏటా రెండుమూఁడు పంటలు పండే నేల) మాఁగాణం, మాఁగాణి, మ్రాఁగాణం, మ్రాఁగాణి, మ్రాఁగాణెం, మ్రాఁగాణియం, మ్రాఁగాణ్యం. సా. మా. నంజ, వండలి, వండలి నేల, వండలి పొలం.

కేయూరం దండపురి.

కేర్ సెంటర్ ఆలన కూటం.

కేవలం వడారం. సా.మా. ఉత్త, ఉత్తి, ఉట్టి, ఒట్టి, వట్టి.

కేవలత్వం (జైనమతంలో అత్యున్నత ఆధ్యాత్మిక స్థితి) వడారకం.

కేవలుడు(ముక్తుఁడు) వడారుఁడు. **కేవలురాలు** (ముక్తురాలు) వడారురాలు.

కేశతైలం తలనూనె.

కేశనాళిక (capillary) మైరిక.

కేశనాళికా చర్య (capillary action) మైరిక చైది.

కేశాలు పెన్నెఱులు, ప్రెన్నెఱులు. సా.మా. తలవెంట్రుకలు.

కేసరం అకరు.

కేసర వృక్షం చూ. నాగకేసరం.

కేసు[1] (case – ఉదంతం, ఉదాహరణ అనే అర్థంలో) వివైనం. **కేస్-టు-కేస్ అప్రోచ్** (case-to-case approach) వివైనసరి/ వివైనాప కాంచోజ. **కేస్ షీట్** (వైద్యశాలలో) వివైనాంకు.

కేసు[2] (కోర్టుకేసు అనే అర్థంలో) తంప్రీ. సా.మా. తంప్రి, తంపిరి.

కేళి విరంచి.

కేళికామందిరం విరంచిలి.

కేళికావనం/ కేళీవనం ఎలఁదోఁట.

కై

కైంకర్యం కోవరవ, కోవర్వ.

కైడర్యం (Tectona grandis) టేఁకు చెట్టు.

కైలాసం తెలికానసం. సా.మా. ముక్కంటి కూటం.

కైవల్యం వడారకం. **కైవల్యపదం** వడారమిలి. **కైవల్య ప్రాప్తి / కైవల్య సిద్ధి** వడారక పొందు.

కొ

కొత్వాల్ (ఒక నగరపు పోలీస్ కమీషనర్) ఊరి ప్రోపరేలు.

కొటేషన్ మార్క్ ఉటంకం.

కొరడా మునికోల. సా.మా. చెర్నాకోల, మిళిగె.

గమనిక : 'కొరడా' కూడా తెలుఁగే.

కో

కోకిల కుహువ, కుహువా, కుహువాయి, కుహువాయ్, కుహూవ, కుహూవా, కుహూవాయి, కుహూవాయ్.

గమనిక:- 'కోకిల' సంస్కృతీకరించబడ్డ తెలుఁగు మాటయే కావచ్చు. 'కోవో' అని ఈల వేసేది. కో + ఈల = కోయీల → కోయిల.

కోకిలాక్షం చూ. కాండేక్షువు.

కోచ్ సైపేటరి. **కోచింగ్** సైపేటు.

కోచింగ్ ఇచ్చు సైపేటు. **కోచింగ్ క్లాసెస్** సైపేటు తరఁగదులు. **కోచింగ్ తీసుకున్న/ తీసుకుంటున్నవాఁడు** సైపేటి. **కోచింగ్ ఫీజు** సైపేటు సస్కాను. **కోచింగ్ మాడ్యూల్** సైపేటు చదువీటు. **కోచింగ్ మెథడ్** సైపేటు కైవడి. సా.మా. సైపేటోజ. **కోచింగ్ షెడ్యూల్** సైపేటు కానాటం. **కోచింగ్ సెంటర్** సైపేటిలి.

కోటి (one crore) రేపం. **కోటి కోట్లు** అటియం.

కోటి సూర్య సమప్రభుఁడు రేప నెసర్ల వెలుఁగువాఁడు.

కోటీశ్వరుఁడు (millionaire) రేపవాను. **కోటీశ్వరురాలు** రేపవానిత.

కోపం (anger) కనలు. సా.మా. కనలిక, కినుక, చిఱ్ఱు, చిడిముడి, అలక, అలుక, కనారం, కనారిక, **కోపకారణం** కనలు కతం.

కోపావేశం (a fit of rage) కనల్పానకం.

కోపించు కనలు. సా.మా. అలుగు, కినియు, కనారిల్లు.

కోపిష్ఠి మంటమారి. సా.మా. వల్లువిట్ట.

కోపోద్రిక్తుఁడు కనల్పాన.

కోమలం మవ్వం. సా.మా. సా.మా. నవకం, నౌరు

కోయిల చూ. కోకిల.

కోర్సు (course) (మందులు, డిగ్రీకోర్సు మొదలైన-వాటి విషయంలో) సరోలి.

కోల చూ. పిప్పలి.

కోలవల్లి చూ. కరిపిప్పలి.

కోలన్ (colon – a punctuation mark) అటకా. సా.మా. బారటకా.

కోలాహలం అలబలం.

కోలి (Zizyphus mauritiana) రేఁగుచెట్టు.

కోవిదత్వం విడంగం. సా.మా. నేర్పు, నేఱుపు. సా.మా. గబ్బితనం, జాణతనం, దంటతనం, నెఱతనం, నెఱవు, నేర్పు, నేర్పరితనం, మెణకు, వఠరతనం, వఠరిమి, వలంతికం, వలంతిమి, విడంగం.

కోవిదారం (Bauhinia purpurea Linn.) ఎఱ్ఱపైడి చెట్టు.

కోవిదుఁడు విడంగవాను. సా.మా. విడంగి. (మిగితా సాటిమాటలకై చూ కుశలుఁడు.)

కోశం[1]/కోశాగారం (treasury - ఖజానా) బొక్కసం. సా.మా. బ్రచ్చం, బ్రత్సం, ములుగు.

కోశం[2] (dictionary, lexicon - నిఘంటువు) తెల్లడి. **కోశకారుఁడు** (lexicographer - నిఘంటువు వ్రాసినవాఁడు) తెల్లడికాను. **కోశజ్ఞుఁడు** (కోశాన్ని బట్టీ పట్టినవాఁడు) తెల్లడివాను. **కోశ రచన** తెల్లడి వ్రాత.

కోశాధికారం (treasurership) బ్రచ్చుకం.

కోశాధికారి (treasurer) బ్రచ్చు, బ్రత్సు.

కోష్ణం చూ. కదుష్ణం.

కోస్తా (Coasta, sea-coast) కరసీమ. **కోస్తా ఆచారం** కరసీమ వాడుక/ గరుసు. **కోస్తా చరిత్ర** కరసీమ జరిమి/ జర్మి. **కోస్తా జిల్లాలు** కరసీమ వంటి యాలు. **కోస్తాదేశం** కరాణియం, కరాణెం, కరాణ్యం. **కోస్తా ప్రజలు** కరసీమ మంది. **కోస్తా ప్రాంతం** కరసీమ ఏఱువ. **కోస్తా మాండలికం** కరసీమ లోనుడి. **కోస్తా రాష్ట్రం** కరసీమ లోనాడు. **కోస్తా వాతావరణం** కరసీమ కరోలి. **కోస్తా సంస్కృతి** కరసీమ అలజందం.

కౌ

కౌంటర్ (సేవాకర్తకీ, గ్రాహకుఁడికీ నడుమ ఉండే ఎత్తయిన బల్ల/ కట్టడం) సలప/ సల్ప.

కౌటిల్యం (crookedness) జిత్తులమారం, జిత్తులమారికం, జిత్తులమారితనం. సా.మా. టక్కరం, టక్కరికం, టక్క- రితనం, ఠవళికం, ఠవళితనం

కౌతుకం చూ. కుతూహలం.

కౌపీనం గోచి, గోచీ. సా.మా. క్రచ్చడం, క్రచ్చరం, తడుపు, పోటముంజి, బోటం.

గమనిక : ఈ 'క్రచ్చడం' అన్న తెలుఁగు మాటని 'కచ్ఛా, కచ్ఛటికా' అనే రూపాలతో సంస్కృతీకరించి సంస్కృత నిఘంటువులలో కలిపేశారు పండితులు. నిజానికి 'క్రచ్చ' అంటే ప్రోటో–తెలుఁగులో మర్మభాగం. దానికి అడ్డంగా కట్టుకునేది క్రచ్చ + అడ్డం = క్రచ్చడం.

కౌమారం (teens or teenage) మలిపదులు. సా.మా. మలిపదుల ప్రాయం.

కౌలటినేయుఁడు/ కౌలటేరుడు మిండాత. సా.మా. పలువిత్తు.

కౌలాచారం (white witchcraft, as opposed to black magic – తామసికమైన వామాచార సంపదాయం కంటే భిన్నమైన సాత్త్విక తంత్రమార్గం) మిడిచిల్లం. **కౌలాచారి** మిడిచిల్లంగి.

కౌలు (land tenancy) పాయకారం. సా.మా. సేసు. **కౌలు ఒప్పందం** (tenancy agreement) పాయకారపు ఒప్పందం. **కౌలుకాలం/ కౌలుగడువు** పాయకారపు సేఁపరం/గడువు. **కౌలుభూమి** పాయకారపు పొలం. సా.మా. సేసుపొలం. **కౌలుమొత్తం** పాయకారికం. సా.మా. సేసు. **కౌలురైతు** (tenant farmer) అదువకాఁపు. సా.మా. పాయకారి, సేసుకాను, సేసు అరకాను.

కౌశలం/ కౌశల్యం చూ కోవిదత్వం.

క్ర

క్రకరం చూ. కరీర వృక్షం.

క్రతువు (ritual) వేల్పన.

క్రమం (series, order) వరుస. సా.మా. ఒగి, ఓలి, పరువడి, మొగి, వావిరి, సరవి, సొఱిది, స్రావి.

క్రమబద్ధం (regular) నిఱుసటి. **క్రమబద్ధ (అనునిత్య) ఉద్యోగి** (regular employee) నిఱుసటి కొలువరి. **క్రమబద్ధత** (regularity) నిఱుసటికం, నిర్సటికం.

క్రమబద్ధీకరించు (to regularize) నిఱుసటించు.

క్రమబద్ధీకృతం (regularized) నిఱుసటిదం.

క్రమశిక్షణ (disicipline) వైనరం. **క్రమశిక్షణాయుతం, క్రమశిక్షణాయుతుఁడు** వైనరి, వైనరవాను. **క్రమశిక్షణాయుతురాలు** (disciplined) వైనరిత . **క్రమశిక్షించు** (to discipline) వైనరించు. **క్రమశిక్షణవాది** (disciplinarian) వైనరవాటి.

క్రమానుగతం (gradual) నెమనెమ్మది. సా.మా. ఓలిసరి, స్రావిటి.

క్రముకం[1] (Symplocos racemosa) ఎఱ్ఱలొద్దుగు చెట్టు.

క్రముకం[2] (Areca catechu) పోఁకచెట్టు.

క్రముకం[3] (Thespesia populnea) గంగరావిచెట్టు.

క్రయం (purchase) కొనుగోలు. సా.మా. విలుపు, విల్పు, దారణ.

క్రా

క్రానికల్ (chronicle/ journal) జరిదాది.

క్రి

క్రిమి చూ. కీటకం. **క్రిమిఘ్నం**[1] **/క్రిమిసంహారకం** పురుగుల మందు.

క్రిమిఘ్నం[2] చూ. విడంగం.

క్రియ (deed, verb) చేయిక.

క్రియాపదం (verb form) చేయిక మాట.

క్రియాధాతువు (verb–root) చైవీరిక.

క్రియారహితం (inactive/ disabled) చైవిఁడి, చైవిండి, చైవుమాలు (వు)

క్రియారూపం (verb form) చేకానువు.

క్రియాశక్తి చైవోపకం.

క్రియాశూన్యత చైవుమాలిక. సా.మా. చైవు(ల) లేమి.

క్రియాశూన్యుడు చైవుమాలు (వు).

క్రీ

క్రీడ (sport) విరంచి. సా.మా. ఆట, రంతు. **క్రీడల కోటా** (sports' quota) విరంచి పరిపాయి. **క్రీడల ప్రాధికార సంస్థ** (sports' authority) విరంచి మణియోరు. విరంచి.

క్రీడాగ్రామం (sports' village) విరంచిపేట. **క్రీడామైదానం** ఆటబైలు. **క్రీడాకారుఁడు** విరంచికాను. సా.మా. ఆటగాఁడు. **క్రీడాకారుల వసతిగృహం/ క్రీడా వసతిగృహం**

(sports' hostel) విరంచి ఉంగడ. **క్రీడారంగం** విరంచి చేబైలు. సా.మా. ఆటల చేబైలు. **క్రీడాశిక్షకుఁడు** (sports' coach) ఆట నేర్పువు. **క్రీడాశిక్షణ** (sports' coaching). ఆటల నేర్పకం.

క్రీడించు విరంచించు. సా.మా. ఆడు.

క్రీతక/ క్రీతకి/ క్రీతకిక చూ. నీలి.

క్రీతుడు (ఒక తెఱగు కొడుకు) కొనుపట్టి. సా.మా. రోయాత.

క్రు

క్రుద్ధం, **క్రుద్ధుడు** బైడాలి. సా.మా. కాతాళి. **క్రుద్ధురాలు** బైడాలిత. సా.మా. కాతాళిత.

క్రూ

క్రూరం (cruel) పెలుచ, పెల్చ. సా.మా. కట్టిఁడి, బెరసు, ప్రామిఁడి, మ్రుక్కడి. **క్రూరకృత్యం** పెల్చచేత/ చెయ్వు. **క్రూరజంతువు** పెల్చ పసరం. **క్రూరజాతి** పెలుచ త్రేసు. **క్రూరజీవి** పెల్చ మనీకి. (వ్యతిరేకార్థకం : **సాత్త్వికజీవి** – మెదాక మనీకి). **క్రూరదృష్టి** పెల్చచూడ్కి/ చూపు. **క్రూర బుద్ధి** పెల్చ కఱద. **క్రూర వచనం/ క్రూరోక్తి** చూ. కఠినోక్తి.

క్రూరాలోచన పెల్చ తలఁపు. సా.మా. పెల్చ ఆవపారిక.

క్రూరుడు పెల్చ, పెల్చవాను. సా.మా. కట్టిఁడి, చెడుగరం, సారిదోకి, బెరసు, ప్రామిఁడి, మ్రుక్కడి. **క్రూరురాలు** పెల్చ, పెల్చిత.

క్రై

క్రైస్తవ కుటుంబం కిరస్తాన లెంబి. **క్రైస్తవ గృహం** కిరస్తానుల ఇల్లు. **క్రైస్తవ గురువు** కిరస్తాన కాంచువు. **క్రైస్తవ గ్రంథం** కిరస్తాన పొత్తం/నోలు/ఆంకం. **క్రైస్తవ జీవన విధానం** కిరస్తాన బ్రతుకోజ. **క్రైస్తవత్వం** కిరస్తానికం. **క్రైస్తవ దేశం** కిరస్తాన సీమ. **క్రైస్తవ ప్రభుత్వం** కిరస్తానపు దొరతనం. **క్రైస్తవ పూజారి/ పురోహితుఁడు** కిరస్తాన మిడియారి. **క్రైస్తవ ప్రాంతం** కిరస్తాన పేరుబైలు/ పేర్బైలు. **క్రైస్తవ ప్రార్థనాలయం** కిరస్తాన కోవెల/ వేఁడిలి/ వేఁడుప్రాకం. **క్రైస్తవ భక్తిశ్రద్ధలు** కిరస్తాన నెరిమ ప్రాళ్ళు. **క్రైస్తవ భయభక్తులు** కిరస్తాన వెఱ-నెరిమలు. **క్రైస్తవ భావజాలం** కిరస్తాన మెదలాది. **క్రైస్తవ మతం** కిరస్తాన కొల్వలి. **క్రైస్తవ రాష్ట్రం** కిరస్తాన లోనాడు. **క్రైస్తవ లొకాలిటీ** కిరస్తాన అసిబైలు. **క్రైస్తవ వర్గం** కిరస్తాన వింగడం. **క్రైస్తవ విశ్వాసాలు** కిరస్తాన నమ్మకాలు. **క్రైస్తవ వాసనలు** కిరస్తాన(పు) లోఁజందాలు. సా.మా. కిరస్తాన(పు) పారువలు. **క్రైస్తవశాఖ** కిరస్తాన లేట. **క్రైస్తవ సంప్రదాయం** కిరస్తాన ప్రానోజ/ ప్రావాటం. క్రైస్తవ సంబంధి కిరస్తానాప. **క్రైస్తవ సంస్కారం** కిరస్తాన ఔజందం. **క్రైస్తవ సంస్కృతి** కిరస్తానపు అలఁజందం. **క్రైస్తవ సమాజం** కిరస్తానకూటం. **క్రైస్తవ సాహిత్యం** కిరస్తాన వ్రాయాది. **క్రైస్తవ సిద్ధాంతాలు** కిరస్తాన కడఁదేల్ముల్లు.

క్రైస్తవాచారం కిరస్తాన వాడుక/ గరుసు.

క్రైస్తవుఁడు కిరస్తానుఁడు. **క్రైస్తవురాలు** కిరస్తానురాలు.

క్రో

క్రోడీకరణం కలఁబోత. **క్రోడీకరించు** కలఁబోయు. **క్రోడీకర్త** కలబోయరి. **క్రోడీకృతం** కలఁబోత, కలఁబోయిదం.

క్రోశం (a distance of 4½ kilometres) కూతనేల. సా.మా. పరువునేల.

గమనిక : దీనికి 'క్రోసు' అనే వైకృతం కూడా ఉంది. కాని ఇక్కడ ఇమడదు.

క్రోధం, **క్రోధ పరవశుఁడు**, **క్రోధించు** చూ. ఆగ్రహం.

క్రోష్టువిన్న (Ecbolium viride) నక్కతోఁక కసవు.

క్రోష్టి (Gmelina asiatica) నల్లనేలగుమ్ముడు చెట్టు. సా.మా. అడవిగుమ్ముడు, కోనగుమ్ముడు, చల్లగుమ్ముడు, చిఱునెల్లి.

క్రౌ

క్రౌర్యం చూ. క్రూరత్వం.

క్లయంట్ వరవందువు.

క్లి

క్లినిక్ (clinic) ససిమిలి, సస్మిలి.

క్లిప్పు గంచు.

క్లిష్టం చిక్కు. సా.మా. మారాముడి. **క్లిష్ట పరిస్థితి** చిక్కు అయినిల్క.

క్లీ

క్లీతకి చూ. మధుయష్టి.

క్లె

క్లెయిమ్ (claim) తారివల్కు. **క్లెయిమ్ చేయఁబడినది** తారివల్కిదం. **క్లెయిమ్ చేయు** తారివల్కు. **క్లెయిమెంట్** (claimant) తారివల్కరి.

క్లైమ్

క్లైమాక్స్ కొసాకి.

క్లో

క్లోమం (pancreas) మాదడం. **క్లోమ కేన్సర్** మాదడ ప్రాకురుపు/ ఎండ్రం. **క్లోమగ్రంథి** మాదడపు కుది. **క్లోమరసం** (insulin) తీపఱం. **క్లోమ సంబంధి** (pancreatic) మాదడాప.

క్వా

క్వాచిత్కం అల్లరుదు.

క్వార్టర్స్ (quarters) రాగాఁపం. సా.మా. లోంప, లోంపా.

క్వారంటైన్ (quarantine) కడపేటు. **క్వారంటైన్ జోన్** కడపేటు అసిబైలు. **క్వారంటైన్ అమలు** కడపేటు జరిపిడి. **క్వారంటైన్ అమలు జరుపు** కడపేటు జరిపిడి చేయు/ జరిపిడించు. **క్వారంటైన్ లో ఉన్నవాఁడు** కడపేటి.

ఖ

ఖండం[1] (a piece) మోదర. సా.మా. మోదరం.

ఖండం[2] (continent) త్రుంకం. **ఖండకావ్యం** వైకాది. **ఖండగమనం** త్రుంక తరలిక. **ఖండగమన సిద్ధాంతం/ ఖండచలన సిద్ధాంతం** త్రుంక తరలిక కడఁదేల్మి. **ఖండ-ఖండాలు** ముక్కలు చెక్కలు.

ఖండన ఉత్తరణ, ఉత్తరింపు. సా.మా. గండ్రింపు, నరుకుడు, వ్రచ్చు.

ఖండాంతర క్షిపణి (inter-continental ballistic missile) ఎడ-త్రుంకాప నేలపాటు ఎగవాలు.

ఖండాంతరాలు లా-త్రుంకాలు.

ఖండాన్వయం (శ్లోకాలను గానీ, సూత్రాలను గానీ వ్యాఖ్యానించడంలో అవలంబించే ఒక పద్ధతి) చేయికేరి.

ఖండించు నరుకు. సా.మా. ఉత్తరించు, గండ్రించు, ప్రచ్చు, వ్రచ్చు, వ్రక్కలించు.

ఖండిక (పలు కవితల కలఁగూర్పులో భాగమైన ఒక విడి కవితాభాగము) వైక.

ఖండితం ఉత్తరిదం. సా.మా. గండ్రిదం.

ఖండితంగా నిరుకుగా. సా.మా. నిబద్ధిగా, ప్రెబ్బోతిగా.

ఖగోళం (space) మినారం, మిన్నారం. **ఖగోళ దుర్బిణి** (space telescope) మిన్-ఎడప్రెన్ని. **ఖగోళ పరిశోధన** (space exploration) మిన్నెమకు. **ఖగోళ పరిశోధ**

కుఁడు (space explorer) మిన్నెమకరి. **ఖగోళ వీక్షణ** శాల (observatory) మింగానిలి. **ఖగోళ శాస్త్రం** (astronomy) మిన్నెరిమి, మిన్నెర్మి. **ఖగోళ శాస్త్రానుసారం** మిన్నెర్మివైనం **ఖగోళ శాస్త్రవేత్త** (space scientist) మిన్నెర్మివాను.

ఖగోళీయం (space-related, astronomical) మినారాప.

ఖచించు (to stud) తాపు, తాపడం చేయు. సా.మా. పొదుగు. **ఖచితం** (studded) తాపిదం.

ఖచ్చితం చూ. ఖండితం.

ఖజానా చూ. కోశం.

ఖడ్గం (sword) కత్తి. సా.మా. కటారి, అలుగు, కగ్గం, పట్టెం, పట్టియం, బాగుదార, పేరంగి.

ఖడ్గధారణ కత్తిఁదాల్పన.

ఖడ్గధారి కత్తిఁదాల్పు. సా.మా. కత్తిఁదాల్పరి.

ఖడ్గయుద్ధం కత్తిసాము. సా.మా. కత్తిపోరు, కటారిపోరు.

ఖతి (font) గెఱోజ. **ఖతికర్త** (font designer) గెఱోజకాను. **ఖతిని పోలిన ఖతి** (font look-alike) పోలుగెఱోజ. **ఖతినిర్మాణం** (font structure) గెఱోజ కట్టుబడి. సా.మా. గెఱోజ ఎసకట్టు. **ఖతి రూపకల్పన** font-designing) గెఱోజ కానువింపు. **ఖతిపరిమాణం** (font size) గెఱోజ మైబారు. **ఖతిభారం** (font weight) గెఱోజ వ్రేకం. **ఒకే ఖతిలో రకం** (font variation) బైగెఱోజ. **ఖతుల పేటిక** (font package) గెఱోజల పొట్లం. **ఖతుల వైవిధ్యం** (font variety) గెఱోజల పరిపరికం.

ఖదిరం (Lunar tree) చంద్రచెట్టు.

ఖనిజం (mineral) పారియం. **ఖనిజ నాణ్యత** పారియ నాణ్యం. **ఖనిజ నిధి** పారియ పాతర. **ఖనిజ పరిశ్రమ** పారియ హొంతం. **ఖనిజ వాణిజ్యం** పారియాల అంపుదేరం. **ఖనిజ విజ్ఞానం** పారియ నేర్మి. **ఖనిజ వ్యాపారి** పారియాల అంకోలరి. **ఖనిజ శాఖ** పారియ లేట. **ఖనిజ సంపద** పారియ కలిమి. **ఖనిజ సంస్థ** (mineral corporation) పారియాల మైతి. **ఖనిజ సాంకేతికత** (mineral technology) పారియ బిసెర్మి.

ఖనిజాల త్రవ్వకపు లైసెన్సు పారియాల త్రవ్వకపు వలియాంకు. **ఖనిజాల లభ్యత** పారియాల దొరుకుబాటు. **ఖనిజాల వ్యాపారం** పారియాల అంకోలు.

ఖరమంజరి చూ. అపామార్గం.

ఖరాఖండి నిక్కచ్చి సా.మా. కరికంటి, అంపనాటు, నిరుకు, ప్రెబ్బోతి.

గమనిక : 'నిక్కచ్చి' అనేది కొంతమంది తలపోస్తున్నట్లుగా 'నిష్కర్ష' నుంచి వచ్చినది కాదు. ఇది 'నిక్కపు కచ్చు' అనే సమాసపు సంక్షిప్తరూపం. ఇది నివ్వెర, నిక్కల, నిక్కాఁక వంటి నిర్మాణం. ఇక్కడ 'కచ్చు' అంటే అహంకారం, గర్వం. నిజమైన అహంకారంతో కూడుకున్న స్థితియే 'నిక్కచ్చి'.

ఖరారు (finalization) మల్నేటు. సా.మా. మలినేటు, నిక్కరం, (ఇంకా చూ. ఖరాఖండి.)

ఖరాశ్వ చూ. కారవి.

ఖరీదు /ఖరీదైన (costly) గాయకం. సా.మా. వెలాటి, వెచ్చాప.

ఖర్చు (expense) వెచ్చం. సా.మా. అగుబడి, చిందువందు.

ఖర్జూరం (dates) పేరీదు.

ఖర్వాటుఁడు/ ఖల్వాటుఁడు బట్టతలవాఁడు. సా.మా. నూల్గరసి. చూ. ఇంద్రలుప్తకం.

ఖా

ఖాతరు/ ఖాతరీ లెక్క. సా.మా. పట్టింపు. **ఖాతరు చేయు** లెక్క చేయు. సా.మా. సరకు సేయు. **ఖాతరు లేదు** లెక్క లేదు.

ఖాతా (account) పద్దు. సా.మా. వేదీవహి. **ఖాతా-దారు** (account–holder) పద్దరి.

ఖాద్యతైలం (edible oil) వంటనూనె.

ఖాయం (sure, certain, definite, final) నిరుకు, నిర్కు.

ఖాళీ (empty, blank, hollow, vacant, vaca–ncy) కొల్ల. సా.మా. వట్టి, డొల్ల, కాకు, లొటారం, బోసి.

ఖి

ఖిన్నుఁడు (depressed man) కుదేలు. **ఖిన్నురాలు** కుదేలు, కుదేలిత.

ఖిలం పంచం.

ఖూ

ఖూనీ (lynching) త్రెక్కోలు. **ఖూనీకోరు** త్రెక్కోలు మారి.

ఖే

ఖేచరత్వం/ ఖేచరీవిద్య విన్నేఁక.

ఖేచరి విన్నేఁగరి, విన్నేఁగరిత.

ఖేచరుఁడు విన్నేఁగరి.

ఖేదం కుదిలం. సా.మా. దిగాలు.

ఖై

ఖైదు చెఱ. **ఖైదీ** చెఱారి. సా.మా. గండారి.

ఖ్యా

ఖ్యాతి చూ. కీర్తి.

గ

గంట (bell – మ్రోగే కంచు వస్తువు) ఠంగణం.

గంట (an hour - 60 నిమిషాల సమయ పరిమితి) లుడువు.

గమనిక :- తెలుఁగు వ్యవహారంలో నిమిషానికి ఉద్దేశిస్తున్న minute అనే అర్థం తప్పు. అయినా వ్యవహార ప్రాబల్యం చేత ఇక్కడ ఆ అర్థంలోనే వాడడం జరిగింది.

గండం క్రందు.

వివరణ: జ్యోతిశ్శాస్త్రంలో– మఱీ ఎక్కువ బలంగా లేని మారక యోగం. కాని ఖర్మ చాలకపోతే అదే మారక యోగమైపో–తుంది.

గండస్థలం చెంప. సా.మా. చెంక, చెరప, చెక్కు, లెంప, బుగ్గ, గరువు.

గంధకం (sulphur) దరియం.

గంధం (sandal paste) అలందం. సా.మా. కమిదం.

గమనిక :- 'చందనం' అనే అర్థంలో వాడఁబడే గంధం తెలుఁగుమాటయే కావచ్చు. ఈ రూపంలో సంస్కృతీకరించఁ బడి ఉండవచ్చు. గంధపు చెట్లు ఆంధ్రదేశ పరిసరాల్లో తప్ప ఇంకెక్కడా పెరగవు.

గంధనాకులి చూ. భుజంగాక్షి.

గంధఫలి చూ. కారంభ.

గంధర్వహస్తకం చూ. ఏరండం.

గంభారి (Gmelina arborea) గుమ్ముడు చెట్టు. సా. మా. అడవి ద్రాక్ష, బంకబద్దు, చినమందుల మారి.

గంభీరం (reserved) గుంబన, గుంబనం. సా.మా. రేగుంబన, రేగుంబనం. **గంభీరుఁడు** గుంబనస్తుఁడు.

గంభీరురాలు. గుంబనస్తురాలు. **గంభీరత** (reserved-ness) గుంబన, గుంబనం.

గంభీరం (serious అనే అర్థంలో) రేఁకం. **గంభీరత** (serious-ness) రేఁకం. సా.మా. రేఁకపుఁదనం. **గంభీర వాతావరణం** రేఁకపు కరోలి. **గంభీరవాక్కు** రేఁకపు పల్కు. **గంభీర వైఖరి** రేఁకపు వాల్కం.

గగన కుసుమం వినుపూవు, విన్పూవు. సా.మా. వినువిరి, విన్విరి, విన్నలరు.

గడియారం (clock) పుట్టనిమ్మ.

గమనిక : 'గడియారం' పూర్తిగా తెలుఁగే. ఇది గడియ + ఆరం అనే రెండు తెలుఁగు మాటల కలయిక. 'గడియ' అంటే గడిచిన సమయం. 'ఆరం' అంటే చక్రం. గడిచిన సమయాన్ని తెలిపే చక్రమే గడియారం. ఇక్కడ 'గడియ' అన్నది ప్రయ్య, కొయ్య వంటి క్తాంత రూపం. ఇది పండితుల చేత 'ఘటికార' మనే రూపాంతరంతో సంస్కృతీకరించఁబడింది.

గణనీయం చెప్పుకోఁదగు. సా.మా. చెప్పుకోనలవి. **గణనీయ సంఖ్య** చెప్పుకోఁదగు వెరసు.

గణరూపం చూ. అర్కం.

గణిక చూ. మాగధి.

గణికారిక చూ. శ్రీపర్ణవృక్షం.

గణాంకశాస్త్రం (statistics) గుమిలెక్కరం. **గణాంకశాస్త్రపరం** (statistical) గుమిలెక్కరాప. **గణాంకశాస్త్రవేత్త** (statistician) గుమిలెక్కరి .

గణాంకాలు (stats) గుమిలెక్కలు.

గణాచారి/ గణం (oracle - దేవత పూనఁగా ప్రశ్నలకు మారుపలికేవాఁడు) పటువాతి.

గణించు (to count) లెక్కపెట్టు, లెక్కించు, సా.మా. ఎంచు, ఎన్ను, కొలిదవెట్టు.

గణితం (math) లెక్కరం. సా.మా. లెక్క, లెక్కలు, ఎంచుడు. **గణితశాస్త్రం** (mathematics) లెక్కరం, లెక్కెర్మి. **గణిత విద్యార్థి** లెక్కల నేఱువాను. **గణితవేత్త/ గణిత శాస్త్రవేత్త** (mathematician) లెక్కరి. సా.మా. లెక్కెర్మివాను. **గణితశాస్త్ర సంబంధి** (mathematical) లెక్కరాప. సా.మా. లెక్కెర్మిటి.

గతం (past) లోవైనం. సా.మా. ఇదివఱ, లోఁగడ, కడిదం, పోఁదేరం. **గతకాలం** లోవైన(పు) కారు. **గతకాల వైభవం** లోవైన(పు) పరిడవం. **గతజన్మ** ఇదివరకటి పుట్టువు. సా. మా. తొంటి పుట్టువు, తొల్లిటి పుట్టువు.

గత సంవత్సరం నిఱుడు. (**నిఱుటికి ముందటేడాది** = దొరసెం. సా.మా. మోయేడు).

గతానుగతికం తోఁదోఁకరి.

గతి (destiny) ఔకడ. సా.మా. కడజనికి/ కడజన్కి

గతించు కడసను. సా.మా.కడదెంచు, రాలిపోవు, లోఁగడిల్లు. **గతించిన తరాలు** కడసన్న తరాలు.

గద్గదం/ గద్గదత డగ్గుత్తిక. సా.మా. పూడెల్గు, రాల్పాటు.

గద్యం (prose) చఱం. సా.మా. అనికాది. **గద్యకవిత్వం** చఱ పోహణం. **గద్యకవి** చఱపోహి. **గద్యకవయిత్రి** చఱ పోహణి. **గద్యకావ్యం** చఱ కావింత. **గద్యపద్యాలు** చఱల్లులు. **గద్యరూపం** చఱ కానువు.

గద/ గదాదండం గుండుకోల.

గదాధారి గుండుకోలరి. సా.మా. గుండుకోలఁదాల్పు.

గదాయుద్ధం గుండుకోల దొమ్మి.

గని (mine) పాతర. **గని కార్మికుఁడు** (mining worker) పాతర పనీను. **గని త్రవ్వకం** (mining) పాతర త్రవ్వకం. **గని త్రవ్వకాల ప్రాధికారం** (mining authority) పాతర త్రవ్వకాల మణియోరు. **గని త్రవ్వ-**

కాల కంపెనీ (mining company) పాతర త్రవ్వకాల మైతి / పదువం.

గని యజమాని (mine owner) పాతర తారివాను.

గనుల పరిశ్రమ (mining industry) పాతరల హొంతం.

గప్ చిప్ మాటుమణఁక.

గమనిక (notice) పారఁజూడ్కి.

గమ్మత్తు (thrilling) విసవింత.

గమ్యం/ గమ్యస్థానం (destination) పోఁబాటు. **గమ్య-రహితం** పోఁబాటుమాలు.

గమ్య వరుసెత. సా.మా. పొందుపాదు.

గమ్యుఁడు వరు-సీఁడు. సా.మా. పొందుపాదు.

గరళం (snake venom) చిలుము.

గరళకంఠుఁడు చిచ్చేదర్తి.

గరళౌషధం చిలుప మందు.

గరాగరి చూ. దేవతాళ వృక్షం.

గరిష్ఠం (at the most, maximum) పేరం. **గరిష్ఠం-గా** పేరంగా. సా.మా. హొమ్మున. **గరిష్ఠ స్థాయి** పేర(పు) మట్టం.

గరుడ పచ్చ చిందపచ్చ.

గర్జన (roar) బొబ్బ, బొబ్బరం. సా.మా. బొబ్బరింత, బొబ్బరింపు.

గర్జారవం బొబ్బాటం. సా.మా. బొబ్బార్చిక.

గర్జించు బొబ్బపెట్టు, బొబ్బఱించు, బొబ్బార్చు.

గర్దభాండ వృక్షం (Ficus tomentosa) కలజువ్వి-చెట్టు.

గర్భం (pregnancy) కడుపు. సా.మా. చూలు. **గర్భ-జలం** ఉమ్మనీరు. **గర్భనిదానం** చూలి అరైక. **గర్భవతి** (pregnant woman) చూలాలు. **గర్భకారకుఁడు** చూలుకాను, చూల్కాను. **గర్భవాసం** మావిఁగాఁపం. **గర్భ స్రావం** (miscarriage) కటుక, కట్టుక.

గర్భాధానం చూలుగారం, చూల్గారం. (కడుపు చేయడ-మని శబ్దార్థం. 'దంపతుల తొలి కలయిక' అని ఆచార-పరమైన అర్థం). **గర్భాధాన ముహూర్తం** చూల్గార(పు) హద/ హదా.

గర్భాశయం చూలసిమి, చూలస్మి.

గర్భితం ఇమిడిక, ఇమిడిదం.

గర్వం (pride) గీర. సా.మా. అదటు, ఆమి, ఉబ్బు, ఎగపు, ఏతు, కచ్చు, గజ్జు, గీర్వాణం, టెక్కు, తెగటు, త్రుళ్ళు, నెగపు, పగటు, పిలుకు, పొంగు, మందెమేలం, మసరు, మిట్టిక, మిట్టిపాటు, మిటారం, మిడిసిపాటు, మిడిమేలం, మురి, మురుపు, ముఱకం, మొక్కలం, విక్కు, విఱ్ఱవీఁక, విఱ్ఱవీఁగుడు. **గర్వకారణం** మురుపు-గొల్పు. **గర్వపోఁతు** గీరపోఁతు. సా.మా. గీర్వాణి, ఏతరి, కావలుఁడు, టెక్కులాఁడు, త్రుళ్ళుపోఁతు, నిక్కుఁ-బోఁతు, పులసరి, మురికాఁడు. **గర్వహరణం** గీరదింపు.

గర్వాహంకారాలు గీరహేనులు.

గర్వించు ఉబ్బు, ఎగపారు, ఏతుగొను, కచ్చుగొను, గజ్జుగొను, గీరపట్టు, గీరెక్కు, గీర్వాణమెక్కు, నెగ-పొందు, పగటుచెందు, పొంగు, పొంగిపోవు, మసరు పట్టు, మిట్టు, మిట్టిపడు, మిటారిల్లు, మిడిసిపడు, విఱ్ఱ వీఁగు.

గర్వితుఁడు మిటారిదుఁడు. **గర్వి/ గర్విష్ఠి** చూ. గర్వపోఁతు.

గల్లా పెట్టె (coffer) గలారం.

గల్లీ (lane) సందు.

గవ్యం (ఆవు నుండి వచ్చే పాలు మొదలైన అయిదు పదార్థాలలో ప్రతి ఒక్కటి) మొదవం.

గస్తీ (police beat) బలకరం. సా.మా అద్దికం.

గస్తీ తిరుగు పారి తిరుగు.

గస్తీ తిరిగేవాఁడు బలకరి.

గహనం (abstruse - అర్థం చేసుకోను కష్టమైనది అనే అర్థంలో) ముప్పిరి. సా..మా. ముప్పిరి-ముప్పేఁట.

గహ్వరం (cavern – చీఁకటిగా పొడవుగా గుహలా ఉండేది. కాని సొరంగం కాదు) బొయ్యారం.

గళగర్తం నామగుంట.

గా

గాంగేయుడు (భీష్ముఁడు) గంగాత.

గాంగేరుకం (Canthium parviflorum) బలుసు చెట్టు. సా.మా. నక్కిరి చెట్టు.

గాంధర్వ విధి (love marriage ceremony) వల-తతం, వలపు-తతం. సా.మా. వల-పెండ్లి తతం, వల-మనుతతం. **గాంధర్వ వివాహం** (love marriage) వలపెండ్లి. సా.మా. వలమనువు.

గాంభీర్యం (seriousness) పేరిమ. సా.మా. రేగుం-బన, రేగుంబనం.

గాజు (glass) ఇసుప, ఇసుప, ఇస్ప. **గాజుకళ్ళు** ఇసప కళ్ళు. **గాజుగ్లాసు** ఇసప కోర. **గాజుబొమ్మ** ఇసప బొమ్మ.

గమనిక :- 'గాజు'కు మూలమని చెప్పఁబడుతున్న సంస్కృత 'కాచమ్' కి ఆ భాషలో సంతృప్తికరమైన వ్యుత్పత్తి లేదు. దానికీ తెలుఁగు 'గాజు'కీ ఒకే తెలుఁగుమాట మూలం కావచ్చు. ఆ మూలశబ్దం 'క్రాచు' అని నా ఊహ. ఎందుకంటే మట్టిరేణువు ల్ని విపరీతమైన వేఁడిమికి లోను జేస్తే (క్రాచితే) గాజు ఏర్పడు తుంది.

గాఢం, గాఢత దట్టం. సా.మా. చిక్కన, ఒత్తరం, తంపం, **గాఢనిద్ర** మొద్దుకూర్కు. సా.మా. ప్రన్నకూర్కు. బిట్టు కూర్కు.

గాఢమైన అజ్ఞానం దట్టపు బైజ.

గాఢాంధకారం (pitch darkness) కారుచీఁకటి.

గాఢానురాగం పట్టరాని బేటం. సా.మా. వల్లమాలిన కూఱిమి.

గాఢాలింగనం/ గాఢాశ్లేషం బిగికౌఁగిలి. సా.మా. బిగి హత్తుకోలు, గట్టి వాటవేసికోలు.

గాణిక్యం రో-జానగం.

గాథ (legend) అనవింటం. సా.మా. నావింటం.

గానం పాటకం. సా.మా. సీకారం, బయకారం. **గాన కచేరి** (musical concert) ఇసాటం.

గాభరా (tense, anxious) కంగారు. **గాభరాపడు** కంగారుపడు.

గార్దభం (donkey) గాడిద. సా.మా. రేవుగుఱ్ఱం, ఓండ్రకాను.

గార్హపత్యం/గార్హస్థ్యం ఇలుగాఁపం. సా.మా. ఇల్గాఁపం, ఇలుఁగాఁపికం, ఇల్గాఁపికం.

గాయం (wound) ఇందె. సా.మా. గంటి, రయ్య, రై, కుమ్మె. **గాయపడు** రైపడు. **గాయపఱచు** (to wound) రైపఱచు. **గాయపడ్డది/ గాయపడ్డవాఁడు** (wounded woman/ man) రైవాను. **గాయపఱిచేది/ గాయపఱి-చేవాఁడు** రైకాను.

గమనిక : 'గాయం' తెలుఁగు కాదు.

గాయకుఁడు (singer – male) పాటకాను. సా.మా. బయకాఁడు, బయకాను, సీకారి.

గాయత్రీ వృక్షం చూ. ఖదిరం.

గాయని (singer – female) పాటెత. సా.మా. బయకానిత, సీకారిత.

గారడి చూ. ఇంద్రజాలం.

గమనిక: 'గారడి' తెలుఁగు కాదు.

గార్డ్ కెవని, కెవనిబంటు.

గాలవం (Symplocos cochinchinensis) తెల్ల లొద్దుగు చెట్టు.

గి

గిరాకీ (commercial demand) ఎగఁబాటు.

గిరికర్ణి (Clitoria ternatea) గంటెన చెట్టు. సా.మా. అడవిచిక్కుడు, కోనచిక్కుడు, దింటెన.

గిరిమల్లికా వృక్షం చూ. కుటజవృక్షం.

గీ

గీతం పాట. **గీత రచన** పాటరం. **గీత రచయిత** పాటకాను. **గీత సాహిత్యం** పాటాది.

గీతి/ గీతిక పాటిక.

గు

గుంజ (Abrus precatorius) గురివింద చెట్టు. సా. మా. పూసల గురివింద, గురిగింజ, ముక్కుటం.

గుంద్ర చూ. కారంభ.

గుడ చూ. సింహుండం.

గుడం (jaggery) బెల్లం. సా.మా. చెఱకడం.

గుడూచి చూ. సోమవల్లి.

గుణకం (multiple) రెటికం. సా.మా. రెటి, రెట్టి, రెట్టికం. **గుణకారం** (multiplication) హెచ్చవేత.

గుణం (quality or attribute) తనరం, తనారం. **గుణవంతుఁడు** తనరవాను, తనారవాను. సా.మా. తనారి. **గుణనిధి** తనరవామి, తనారవామి. **గుణవతి** తనమరిత, తనారిత.

గుణోత్తరం/ గుణోత్తరత చూ. శ్రేష్ఠం.

గుణింతం/ గుణితం (spelling) మ్రోవంటు.

గుత్తేదారు (contractor) గుత్తకాను.

గమనిక :- 'గుత్తేదారు' అన్నది ఇటీవల పత్రికల వారు వాడుకలోకి తెచ్చిన ఓ అకటావికటపు మాట. అందులో 'గుత్త' తెలుఁగు కాఁగా, 'గుత్తే' అన్నది – 'దార్' అనే ఫారసీ ప్రత్య–యాన్ని ప్రక్కన చేర్చడం కోసం హిందీ వ్యాకరణాన్ని అను–సరించి మార్చఁబడ్డ వికట–వికృతరూపం. తెలుఁగు మాటలకి హిందీ వ్యాకరణాన్ని అనువర్తించడం, అలా అనువర్తించిన దాన్ని హిందీలో కాకుండా తెలుఁగులో వాడడం – దీన్ని ఏమనవలె?

గుదం (anus) సీలియం. సా.మా. గుద్ద, ముడ్డి, పూడ. **గుదద్వారం** సీలియ సరబడి. సా.మా. ముడ్డి. **గుదనాళం** (rectum) అఱిసీలియం.

గమనిక :- 'గుదం' అనే మాట మఱొక రూపంలో మొదట్లో తెలుఁగే కావచ్చు.

గుప్తం గుట్టు. సా.మా. నెఱఁకు, నెఱంకు, దాఁపుడు, దాపఱికపు. **గుప్త విజ్ఞానం** గుట్టెఱిమి, గుట్టెఱుక.

గమనిక :- 'గుట్టు' అనే మాట 'గుప్త' శబ్దభవం కాదు. 'గు' అనే అక్షరంతో మొదలయ్యే తెలుఁగుమాటలు చాలా ఉన్నాయి. వాటన్నిటికీ రహస్యమనే అర్థం. కనుక 'గు' అనేది ఆ అర్థంలో ఒకప్పుడున్న తెలుఁగు ధాతువు అని తెలుస్తున్నది.

గుమాస్తా (clerk) ఎనువాను. **గుమాస్తాగిరి** ఎనువా-నికం.

గురుత్వం (gravity) చేవకం. సా.మా. ఆకట్టరం, ఆకట్రం. **గురుత్వాకర్షణ** (gravitation/ gravitational pull) చేవక(పు) ఆకట్రం.

గురువారం (Thursday) కాంచువేడం. సా.మా. కాంచువ హేడం, కాంచుహేడం.

గురువు[1] (ఛందస్సులో - పలకడానికి రెండు గానీ అంతకన్నా ఎక్కువ గానీ మాత్రల సమయం తీసుకునే అక్షరం) రుటం.

గురువు[2] కాంచువు. **గురుకథ** కాంచువాకువ. **గురుకల్పుఁడు/ గురునిర్విశేషుఁడు/ గురుసన్నిభుఁడు** (గురువులాంటి వాఁడు) కాంచువంటి. **గురుకథాశ్రవణం** కాంచువాకువ వినికి. **గురుకులం** కాంచువిలి. **గురుకులవాసం** కాంచువిలఁగాఁపం. **గురుకులవాసి** కాంచువిలఁగాఁపి. **గురుచరిత్ర** కాంచువ జరిమి/జర్మి. **గురుకృప** కాంచువ కనికరం. **గురుకుల క్లిష్టుఁడు** (చదువుకై గురుకులంలో చాలా ఏళ్ళపాటుండి బారాది ఇక్కట్టులకోర్చినవాఁడు). కాంచువిలి-మిసిమింతుఁడు.

గురుతరం చూ. బృహత్. సా.మా. గనప, జగజంపు, నాగ. హొమ్ము.

గురుతర బాధ్యత హొమ్మోడిక.

గురుతల్పగమనం మిడి-కవైక.

వివరణ : గురువంటే ఇక్కడ పెద్దలని అర్థం. పెద్దల భార్యలతో సంబంధం పెట్టుకోవడమని భావం. ఇది పంచమహాపాతకాలలో ఒకటని చెబుతారు.

గురుదక్షిణ కాంచు తనీవిక. **గురుదేవుఁడు** కాంచువేల్పు. సా.మా. కాంచువంకుఁడు. **గురుదేవాలయం** కాంచువ కోవెల/గుడి. **గురుద్రోహం** కాంచు చేఁతఱికం. **గురుద్రోహి** కాంచు చేఁతఱి. **గురునామం** కాంచువ పేరు. **గురు నామస్మరణ** కాంచువ పేరి నెనయిక/ నెనైక. **గురునింద** కాంచుదూఱు. **గురు నిరపేక్షం** (గురువుతో పని లేని విద్య) కాంచువక్కఱమాలు. సా.మా. కాంచు-వలయణి. **గురుపాద పద్మాలు** కాంచువ కాల్దమ్ములు. **గురుపాదుకలు** కాంచుమల్కడములు. **గురుపత్ని** కాంచువాలు. సా.మా. కాంచువిల్లాలు. **గురుపారాయణ** కాంచు నోపవల్లె. **గురుపుత్త్రుఁడు** కాంచువ కొడుకు. సా.మా. కాంచువపట్టి. **గురుపుత్త్రిక** కాంచువ కూఁతురు. సా.మా. కాంచువ పట్టి. **గురుపూజ** కాంచు-కాసల్పు. **గురుప్రణామం** కాంచుటేంకణం. **గురుప్రసాదం** కాంచువ కోవందం. **గురుబంధువు** (గురువుగారికి మఱో చోట ఉన్న మఱో శిష్యుఁడు. లేదా గురువుగారి సహాధ్యాయి యొక్క శిష్యుఁడు) కాంచువ చుట్టం. **గురుబోధ** కాంచువ దరివల్కు. **గురుభక్తి** కాంచునెరిమ. **గురుభక్తుఁడు** కాంచునెరిమరి. **గురుమూర్తి** కాంచువేరం. **గురుసేవ** కాంచువరవ, కాంచువర్వ. **గురువచనం/ గురువాక్యం/ గురూక్తి** కాంచువ పల్కు. **గురువందనం** కాంచు టేంకణం. **గురు విధేయత** కాంచునౌఁదాల్పన. **గురువిధే-యుఁడు** కాంచువౌఁదాల్పు, కాంచువౌఁదాల్పరి. **గురులీల** కాంచువ మేల. **గురుశాపం** కాంచువ పదరు/ పదరం. **గురుశిక్షణ** కాంచువ గఱపకం/ నేర్పింపు. **గురుశిష్యులు** కాంచుడింగరులు. సా.మా. కాంచునేరువులు. **గురుశుశ్రూష** కాంచు చేవాటిక. **గురుశుశ్రూషువు** కాంచు చేవాటి. **గురుసన్నిధి** కాంచువ మ్రోలు/పజ్జ. **గురుసాపేక్షం** (గురువు తప్పకుండా అవసరమైన విద్య) కాంచువక్కఱి. **గురుసాష్టాంగం** కాంచు సాఁగుబడిక. సా.మా. కాంచుసాఁగిలపాటు. **గురుసాపేక్షం** (తప్పనిసరిగా గురువు అవసరమైన విద్య) కాంచువక్కఱి. **గురుహీనుఁడు** కాంచువిఁడి, కాంచువిండి.

గురూచ్ఛిష్టం కాంచువెంగిలి.

గురూపదేశం కాంచువ దరివల్కు.

గుర్వనుగ్రహం కాంచువసాకతం. **గుర్వనుగ్రహపాత్రుఁడు** కాంచువ సాకతపాదు.

గుర్వనుమతి కాంచువల్లెం, కాంచువలియం. సా.మా. కాంచువ చేనీవి.

గుర్వభిమతం కాంచువింపు.

గుర్వాగ్రహం కాంచువ మండిపాటు. **గుర్వాగ్రహ పాత్రుఁడు** కాంచువ కనల్పాదు. **గుర్వాజ్ఞ/ గుర్వాదేశం** కాంచువ ముదల. సా.మా. కాంచువ సెలవు. **గుర్వారాధకుఁడు** కాంచు మెయిసల్పరి. **గుర్వారాధన** కాంచు మెయిసల్పన, కాంచు మెయిసల్పు. **గుర్వాశీర్వాదం/ గుర్వాశీస్సు** కాంచువ దీవన.

గులాబి/ గులాబీ (rose flower) పస్సెపూవు. **గులాబీ రంగు** (rose color/ pink) పస్సె కౌరు. సా.మా. పయ్యకౌరు.

గులామ్ (slave) బానిస. **గులాంగిరి** (slavery) బానిసతనం, బానిసీకం, బానిసీతనం, ఊడిగం.

గులాల్ (ఉత్సవాలప్పుడు గాలిలో చల్లే రంగుపొడి) బగ్గుండి.

గుల్మం తుప్ప. సా.మా. గుబురు. సా.మా. జొంపం, పుట్టెం, ఈఱం.

గుల్మరోగం బల్ల, బల్లలు.

గుహ[1] (den, cave) పడఁకు, పడంకు. సా.మా. తొఱట, లాఁగ.

గుహ[2] చూ. క్రోష్టువిన్న.

గుహాచిత్రం (cave-painting) పడంకు మేవిక. **గుహాద్వారం** పడంకు సరబడి. సా.మా. పడంకు సోరణ. **గుహాలయం** పడంకు గుడి. సా.మా. తొఱట కోవెల. **గుహాశిల్పం** (cave-sculpture) పడంకు చెక్కడం.

గుహ్యం/ గుహ్యాంగం/ గుహ్యావయవం (private part) కవైలి. సా.మా. పుఱసం, గుట్టజ.

గుళిక (pill, globule) గుండ్రిక.

గూ

గూఢచర్యం (espionage) నెఱఁకం, నెఱంకం, నెఱంకరం. సా.మా. గుట్టువేఁగరం, గుటువేఁగరం. **గూఢచర్యం చేయు** నెఱఁకమాడు, నెఱఁకాడు. **గూఢచర్యపు కార్యకలాపం** నెఱంక పనిమారం. సా.మా. గుట్టువేఁగు/ గుటువేఁగు పనిమారం.

గూఢచారి నెఱఁకరి, నెఱంకరి. సా.మా. గుట్టువేఁగరి, గుటువేఁగరి, కొట్టికాఁడు. **గూఢచారి సంస్థ** (intelligence agency) నెఱఁకోరు, నెఱంకోరు. సా.మా. గుట్టువేఁగోరు, గుటువేఁగోరు.

గూఢం (secret) గుట్టు. సా.మా. గుబుసు, చాటు, జాణువు, డాఁకువ, దాఁకువ. మఱుఁగు.

గృ

గృహం (house, home) ఇల్లు. సా.మా. ఇక్క, ఇక్కువ, ఇరవు, కొంప, మనికిపట్టు, ముంగిలి, లోగిలి. **గృహ కారకుఁడు** (జ్యోతిష్యంలో) ఇల్లీవరి. **గృహకార్య నిర్వహణ** ఇంటి పనులు చక్కఁబెట్టడం. **గృహచ్ఛిద్రం** ఇంటిపోరు. సా.మా. ఇలపోరు. **గృహనిర్మాణం** ఇల్లు కట్టడం సా.మా. ఇంటి కట్టుబడి. **గృహమేధి/ గృహస్థు/ గృహస్థుడు** ఇలుగాఁపి, ఇల్గాఁపి. **గృహ యజమానుఁడు** ఇంటిపెద్ద. సా.మా. ఇంటి తారివాను, అరియుఁడు. **గృహ యజమానురాలు** ఇంటి తారివాను. **గృహయాజమాన్యం** ఇంటి తారివానికం. **గృహసముదాయం** (housing complex) ఇళ్ళ పాలోము. సా.మా. ఇళ్ళ కలబారు.

గృహిణి (housewife) ఇల్లాలు. సా.మా. ఇలుగాఁపిత, ఇల్గాఁపిత.

గృహ్యసూత్రం (షోడశ సంస్కారాలు ఎలా చెయ్యాలో చెప్పే ధర్మశాస్త్రం) ఇల-కటిమి. సా.మా. ఇల్కటిమి.

గృహ్యసూత్రాలు ఇల-కటుములు. సా.మా. ఇల-కటిమీ-లు.

గె

గెజెట్ (Gazette) రాయాంకు. **గెజెటెడ్ ఆఫీసర్** (Gazetted officer) రాయాంకు మణియారి. **(వ్యతిరేకార్థకం :-** రాయాంకిఁడి మణియారి - Non-Gazetted Officer). **గెజెట్ నోటిఫికేషన్** రాయాంకు వ్రాఁజాటన. **గెజెట్ పబ్లికేషన్** (Gazette publication) రాయాంకు వెల్వరణ. **గెజెటీర్** (Gazetteer) రాయాంకరి.

గెరిల్లా దళం కోవురపు దండు. సా.మా. పొంచుదండు. **గెరిల్లా దాడి** కోవురం. కోవుర(పు) దాడి. సా.మా. పొంచుదాడి. **గెరిల్లా యుద్ధం** కోవురపు పోరు. సా.మా. పొంచుపోరు. **గెరిల్లా వీరులు** కోవురీనులు. సా.మా. పొంచుపోటరులు, పొంచుమాస్టీలు. **గెరిల్లా వ్యూహం** కోవుర మోహరం. పొంచు మోహరం.

గే

గేయం (song/ lyric) పాట. **గేయ రచయిత** (lyricist) పాటల వ్రాతరి. సా.మా. పాట(ల) పోహి. **గేయ సాహిత్యం** పాటల వ్రాయాది.

గేటు పనుగడ. సా.మా. పలుగాఁడి, తూరుమాను.

గేట్ కీపర్ హెగ్గడి.

గై

గైరిక ధాతువు కలుమావి, కల్మావి.

గైరేయం జేగుఱు ఱాయి.

గైర్హాజరి (absence) ఉందేరమి. **గైర్హాజరు** (absent) ఉందేరణి.

గో

గోకంటకం (Tribulus terrestris) పల్లేరు.

గోకర్ణి చూ. మూర్వ.

గోకులం కిళారం.

గోచరం (tangible - కంటికి కనిపించేది) పొన్న. (వ్యతిరేకార్థకం : **అగోచరం** = అకపొన్న). **గోచరం చేయు** పొన్నగించు.

గోచరించు పొన్నగిల్లు. సా.మా. అగపడు, అగుపించు, కనఁబడు, కనిపించు, కానవచ్చు, కాపడు, మొగపడు.

గోక్షురకం చూ. గోకంటకం.

గోచారం (planetary transit - జ్యోతిష్యంలో - గ్రహాల కదలిక) తారాట, తారాటం. **గోచార ప్రభావం** తారాట హత్తరం.

గోత్రం చాలు. **గోత్ర ఋషి** చాలి దులి, చాల్దులి. సా.మా. చాలి వర్ల.

గోత్ర స్ఖలనం (అలంకారశాస్త్రంలో - నాయకుఁడు పొఱఁ బాటున నాయిక దగ్గర తన యొక్క మఱో ప్రియురాలి పేరు పలకడం) పేరుజాఱకం. సా.మా. పేరనిక, పేర్పలికిడి.

గోత్ర ప్రవరలు చాలేటికోలులు. **గోత్ర సామ్యం** చాళ్ళ పోలకం.

గోత్రికుఁడు చాలు వాను, చాల్వాను. **గోత్రికురాలు** చాలిత, చాలురాలు చాలువానిత, చాల్వానిత.

గోదా (arena, fray) బరి.

గోదానం ఆవిందం. **గోదాన ఫలం** ఆవింద(పు) పంట-కం. **గోదాత** ఆవిందకాను.

గోదాము గిడ్డంగి.

గమనిక :- ఈ అర్థంలో మన ప్రాంత పుస్తకాలలో కనిపించే 'కొటారు, కొట్టరువు' అనే మాటలు తెలుఁగు కావు.

గోదావరి తెలివాహ. సా.మా. తెలివాగు, తెల్లవాగు.

గోధుమ (wheat) సైఁదం. **గోధుమ అన్నం** సైఁదపు ఓమటి, సైదపు సాదం, సైఁదమోమటి.

గోధనం ఆవుల కలిమి. సా.మా. ఆఁగలిమి, ఆఁగల్మి.

గోధ (glove) అఱితం. సా.మా. కేలం.

గోధూళి వేళ ఆమళ్ళిక.

గోపనం/ గోపన దాఁపుడు. సా.మా. దాఁపరం, దాఁప-రికం. **గోపనశీలుడు** దాఁపరి.

గోపకుడు/ గోపాలుడు (cowherd) గొల్ల, గొల్లఁడు. సా.మా. కాటిపాఁపఁడు, వ్రేవాను. **గోపి** వ్రేఁత. సా.మా. మందప్రోయాలు.

గోపి చూ. శారిబ.

గోపీచందనం పారి-కమిదం.

గోపుడు చూ. గోపకుఁడు.

గోపురం కోపరం. సా.మా. గుడిమోరు.

గమనిక :- 'గోపురం' సంస్కృత మాట కాదు. సంస్కృతీ కరించఁబడిన తెలుఁగుమాట. Proto-Telugu లో 'పు' వర్ణకాంత శబ్దాల మీఁద 'అరం' ప్రత్యయం చేరి వాటి అర్థం కాస్త మారుతుంది. అలా మూఁపు → మూఁపరం, కాఁపు → కాఁపరం, దాఁపు → దాఁపరం → దాఁపరికం వంటి మాటలు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో వచ్చినదే 'కోపరం'. ఇది వాస్తవంగా 'కోపు'. అంటే 'పైభాగం' అని అర్థం. దీనికి 'అరం' చేర్చఁగా 'కోపరం'. దీన్నే 'గోపురం'గా మార్చఁగా సంస్కృతం లాగా ధ్వనిస్తున్నది. తెలుఁగులో దీనికొక పద కుటుంబం ఉంది. ఉదా: కొప్పు, గొప్ప, కొఱ్ఱు, కొమ్మ, కొమ్ము మొ|| సంస్కృతంలో గోపురానికి ఇలాంటి పద కుటుంబమేదీ లేదు.

గోప్యం (confidential) దాఁపరం. **గోప్యత** (confi-dentility) దాఁపరికం.

గోమయం రేణం. సా.మా. పేడ.

గోమారి పిడుఁజు/ పిణుఁజు.

గోముఖ వ్యాఘ్రం మేఁకవన్నె పులి.

గోమేధికం (garnet, Hessonite garnet, Hesso-nite) తేనియం. సా.మా. మాతిమిన్న.

గోరోచనం (bezoar) ఆవందటి.

గోలీఢం (Schrebera swietenioides) మొక్కపు చెట్టు.

గోలోమి చూ. వచ.

గోవందిని చూ. కారంభ.

గోవత్సం చూ. వత్సం.

గోవు (cow) ఆవు. సా.మా. మాడుగు, తొడుకు, తొఱ్ఱు.

గోషా వైస. **గోషామహల్** వైసోవరి. సా.మా. వైస హోవరి. **గోషా స్త్రీ** వైసతి. సా.మా. వైసెత. సా.మా. వైస పైదలి.

గోష్ఠం కొడారి. సా.మా. మందపట్టు.

గోష్ఠి (seminar or symposium) కలాట, కలాటం. **గోష్ఠికారుఁడు** కలాటరి. **గోష్ఠిస్థలి** కలాట చోను.

గోష్పదం/ గోష్పాదం గొరిసియం, గొర్సియం.

గోసమూహం ఆలమంద. సా.మా. కదుపు, కిలారం, కిలారు, తొఱ్ఱుపట్టు, పసిమోదలు.

గోస్తని చూ. ద్రాక్ష.

గౌ

గౌణం (secondary) తరువందం.

గౌరవర్ణం (off-white) వల్పం, వల్పపు కౌరు.

గౌరవం (honour, respect) పేరిమి, పేర్మి. సా.మా. పెరిమ. పెరిమె, మన్నన. **గౌరవనీయం**, **గౌరవనీయుఁడు**, **గౌరవనీయురాలు** (respectable) పేర్మిపాదు. **గౌరవ ప్రతిష్ఠలు** పేరు-పెరిమలు. **గౌరవప్రదం** పేర్మికాను. సా. మా. పెరిమకాను. **గౌరవ భంగం** పెరిమ గొడ్డం. **గౌరవ ఆదరాలు** పెరిమాదటలు (పెరిమ + ఆదటలు). **గౌరవ హీనత** పేర్మిమాలిక, పేర్మిలేమి. సా.మా. మన్ననమాలిక, మన్ననలేమి. **గౌరవహీనం**, **గౌరవ హీనుఁడు** పేర్మిమా-లు(వు). సా.మా. మన్ననమాలు(వు). మన్నం గొఱడు, బాడుగోలు, బైసిగాఁడు.

గమనిక :- వ్యుత్పత్తిని బట్టి 'మన్నన' తెలుఁగు కాదు గాని అది అచ్చతెలుఁగు భాషలో కూడా స్థిరపడిపోవడం వల్ల ఇక్కడ ఇవ్వడమైనది.

గౌరవర్ణం (off-white) పులకౌరు.

గౌరవార్హం/ గౌరవాస్పదం చూ. గౌరవనీయం.

గౌరవించు (to respect) పేర్మించు. **గౌరవించఁబడి-(డు)నది** పేర్మిదం. **గౌరవించఁబడిన వాఁడు** పేర్మిదుఁడు.

గౌరి వల్పెత.

గ్యా

గ్యాంగ్రీన్ (మనిషి బ్రతికుండఁగానే ఒంట్లో ఒక భాగం-లోని జీవకణాలు చనిపోవడం చేత, లేదా అక్కడికి నెత్తురు పారకపోవడం చేత ఆ భాగం కుళ్ళిపోవడం) ఓవు. సా.మా. ఓవకం. **గ్యాంగ్రీన్ వచ్చి కుళ్ళడం** ఓవడం. **గ్యాంగ్రీన్ వచ్చిన శరీరభాగం** ఓవిక.

గ్ర

గ్రంథం (book) నోలు. సా.మా. ఆంకం, పుస్తెకమ్మ, పొత్తం. **గ్రంథకర్త/ గ్రంథ రచయిత** (book author) నోలుకాను. సా.మా. నోలి వ్రాతరి, సంతరణకాను. **గ్రంథ గతం/ గ్రంథస్థం** నోలఁబైలం. **గ్రంథచోరుఁడు** (plagia-rist) నోలిమ్రుచ్చు. **గ్రంథచౌర్యం** (plagiarism) నోల్తెరువాటు. **గ్రంథ రచన** నోలి సంతరణ. **గ్రంథవిస్తరం/ విస్తారం** నోల ప్రెంపు.

గ్రంథాలయం (library) ఆంకాణం. **గ్రంథాలయ పాల-కుఁడు** (librarian) ఆంకాణవాను. **గ్రంథాలయ సంస్థ** (library) ఆంకాణోరు.

గ్రంథావళి (bibliography) నోలాది.

గ్రంథి (gland) గుది.

గ్రంథిలం[1] (Feronia elephantum) పుల్లవెలగ చెట్టు.

గ్రంథిలం[2] చూ. కరీర వృక్షం.

గ్రంథి స్రావం (glandular secretion) గుది గీలకం.

గ్రథించు (to compile) కూర్చు. సా.మా. సంత-రించు, దులుము.

గ్రద్ద చింద. సా.మా. చిల్ల, చిల్లం, చీపరపిట్ట, బందు, బోరువ, వరుగు. **గ్రద్ద చూపు** చిందచూపు.

గ్రహం (planet) విన్నరం. **గ్రహకూటమి** పలికూటమి. సా.మా. విన్నర కూటమి, **గ్రహగతి/ గ్రహగమనం** విన్న-రాల కదలిక. **గ్రహచారం** (planetary transit) తారాట, తారాటం. **గ్రహజ్యోతిషం** విన్నర కాఁబల్కం. **గ్రహప్రభావం** విన్నర హత్తరం. **గ్రహయుతి/ గ్రహ సం-యోగం/ గ్రహసమ్మేళనం** విన్నర కూటమి. సా.మా. విన్న-రాల కలయిక.

గ్రహణ శక్తి (comprehension ability) పసింపు కఱుదులు.

గ్రహణం (eclipse) మాటుక. **గ్రహణ జపం** మాటుక అలవల్లె. **గ్రహణ దానం** మాటుక ఈవి. **గ్రహణదినం** మాటుక నాడు. సా.మా. మాటుక ప్రొదు. **గ్రహణ నియమాలు** మాటుక కట్టుబాట్లు. **గ్రహణవేళ** మాటుక పూట. **గ్రహణ స్నానం** మాటుక జలకం.

గ్రహించు (to grasp, to comprehend) పసించు.

గ్రహింపు శక్తి (comprehension ability) పట్టుగడ. సా.మా. పసింత.

గ్రహీత (తీసుకునేవాఁడు-taker, receiver) గైకోలరి. సా.మా. కైకోలరి.

గ్రా

గ్రాంథికం (**adj**. classical or bookish. **n.** bookish language) నోలాటి. సా.మా. నోలి. **గ్రాంథికద్వేషం** నోలాటి కంటు. **గ్రాంథికద్వేషి** నోలాటి కంటరి. **గ్రాంథిక భాష** నోలాటి నుడి. నోలాటి వాయరం. **గ్రాంథికఫక్కి/ గ్రాంథిక శైలి** నోలి రేవ. **గ్రాంథికమయం** నోలాటినింటం. **గ్రాంథికవాదం** నోలాటివాటు. **గ్రాంథిక వాది** నోలాటివాటి.

గ్రాంథికాభిమానం నోలాటి మక్కువ.

గ్రాంథికాభిమాని నోలాటి మక్కువు.

గ్రాఫ్ గడియాంకు.

గ్రామణి (mayor) ఊరిపెద్ద. సా.మా. వీడేలు.

గ్రామం పల్లె, పల్లెటూరు. **గ్రామకంఠం** పల్లెబయలు. **గ్రామ దేవత** ఊరి జేజి. **గ్రామ పంచాయితీ** ఊరేలకం. **గ్రామవాసి/ గ్రామ వాస్తవ్యుఁడు** పల్లెకాఁపు. **గ్రామ సేవకుఁడు** ఊరి వెట్టి.

గ్రామాధికారం రట్టడికం. **గ్రామాధికారి** రట్టడి.

గ్రామాభివృద్ధి పల్లెపెంపు.

గ్రామీణ చూ. నీలి.

గ్రామీణం పల్లెపట్టు. సా.మా. పల్లెపారు. **గ్రామీణ ప్రాంతాలు** పల్లెపట్లు.

గ్రామ్యభాష/ గ్రామ్యం (rustic language) ఏచ. సా.మా. (సందర్భాన్ని బట్టి) యాస, పల్లెనుడి, పల్లె పలుకుబడి, పల్లెవాడుక, నాటు వాడుక.

గ్రాసం మేఁత. (పక్షాంతరంలో) జరుగుబడి.

గ్రాహకం (sensor) పసింత.

గ్రాహకుడు (customer) పనిబాటి.

గ్రాహ్యం (comprehensible) పసింపాదు. సా.మా. (acceptable) గైకోలుపాదు, గైకోల్పాదు.

గ్రి

గ్రిల్డ్ మాంసపు ముక్కలు కఱుకుట్లు, కఱకుట్లు.

గ్రీ

గ్రీష్మం/ గ్రీష్మఋతువు వేసవి, వేసవికార్తి. సా.మా. వెచ్చంగి, వేసంగి, వేసఁగి. **గ్రీష్మతాపం** వేసవి ఉడుకు. **గ్రీష్మతీవ్రత** వేసవి వేండ్రం.

గ్లా

గ్లాని నవత. సా.మా. డయ్యిక, డస్సిపోక, బడలిక

గ్లాస్ కోర. సా.మా. క్రోలం.

గ్లై

గ్లైడర్ మిట్టలి.

ఘ

ఘంట[1] (bell) ఠంగణం.

ఘంట[2] (Schrebera swietenioides) మొక్కపు చెట్టు.

ఘంటాపథం (thoroughfare) రాదారి.

ఘంటారవ (Crotalaria juncea) జనుము. సా. మా. గిలకచెట్టు.

ఘంటిక (చిఱుగంట) రంగణి.

ఘటన (incident) జరుక. సా.మా. కౌట, కౌటం.

ఘటం చూ. కడవ. సా.మా. కుండ, ప్రవ, ప్రవ్వ.

ఘట్టం (ఒక కథల పుస్తకంలో భాగమైన చిన్న ఘటన) పట్టు, పట్టుక. సా.మా. కైకటం, పావటి.

గమనిక :- 'ఘట్' అనే సంస్కృత ధాతువూ, దాన్నుండి వచ్చినట్లు చెప్పఁబడుతున్న 'ఘటన, ఘట్టం' వంటి మాటలు వాస్తవంగా తెలుఁగే. వీటికి మూలం 'కడచు, కట్టు' అనే తెలుఁగు ధాతువులు. 'కట్టు' నుంచి వచ్చిన 'గట్టు' అనే మాటని 'అమ్-అహా' పద్ధతిలో 'ఘట్టమ్, ఘట్టః' అని సంస్కృతీకరించడం జరిగిందని నా ఎంచిక.

ఘనం[1] (solid) అనే అర్థంలో) కరుడు. సా.మా. కరుటి, కరూటి.

ఘనం[2] (cube అనే అర్థంలో) ఆర్గెఱ.

ఘనత్వం కరుడుదనం. సా,మా. కరూటికం.

ఘనాభం (cuboid) ఆర్గెఱంటి.

ఘనీభవించు (to solidify) కరుడుగట్టు. సా.మా. కరూటిల్లు, అడకట్టు, గరకట్టు, గరకొను, ముద్దకట్టు.

ఘనీభవింపఁజేయు (solidize) కరుడుగట్టించు. సా. మా. కరూటించు.

ఘనీభావం (solidification) కరుడు గట్టకం. సా. మా. కరుడుదనం, కరుడుబాటు, కరూటిలిక.

ఘనీభూతం కరూటిదం.

ఘనత[1] (glory) గొప్పతనం. సా.మా. మిహిదనం, మిహివానికం.

ఘనత[2] (credit) గండఱికం.

ఘనుఁడు మిహివాను. **ఘనురాలు** మిహిత, మిహిరాలు. సా.మా. మిహివానిత.

ఘరానా చూ. ఘనత.

ఘర్షణ (conflict, clash) ఆర్పోరు.

ఘాటు (pungent, pungency) ఒఱ్ఱి, ఒఱ్ఱిం.

గమనిక :- 'ఘాటు' సంస్కృతానికి చెందిన 'గాఢ' శబ్దభవం.

ఘా

ఘాతుకం కీడ్పాటు. **ఘాతుకుడు** కీడ్పాటి.

ఘీ

ఘీంకరించు (ఏనుఁగు) గీఁకపెట్టు. **ఘీంకారం** గీఁక.

ఘె

ఘెరావ్ దిగఁబర్పు. **ఘెరావ్ చేయు** దిగఁబర్చు.

ఘో

ఘోంట (Zizyphus mauritiana) రేఁగుచెట్టు.

ఘోరం (terrible, horrible) బకురం.

ఘోరాతిఘోరం బల్ బకురం.

ఘోష హోరు.

ఘోషించు హోరుపెట్టు. సా.మా. హోరిం-చు, హోరుసేయు, హోరెత్తు.

ఘోషం (గోపాలుర పల్లె) తొఱ్ఱుపట్టు.

చ

చంక్రమణం (hitch-hiking) కొమ్మదాఁటు.

చంచలం[1] (fickle, flickering) పల్లటం. సా.మా. మిఱాలం, మిఱాళం, రెపారు. **చంచలత్వం** పల్లటం. సా. మా. రెపారం.

చంచలం[2] (fluctuating - కాసేపు ఒకలా, కాసేపు మఱోలా ఉండేది) అస్తుబిస్తు. ఉదా: అస్తుబిస్తు ఆరోగ్యం, అస్తుబిస్తు కరెంట్ మొ॥

చంచలుఁడు (fickle–minded man) పల్లటుఁడు. సా.మా. రెపారి. **చంచలురాలు** పల్లటురాలు. సా. మా. రెపారి, రెపారిత.

చంచా (spoon) మిళ్ళి. **చెంచా** (చిన్నది - scoop) మిళ్ళిక.

చంచు వృక్షం చూ. ఏరండం.

చండ ప్రచండం తీండ్రవేండ్రం.

చండాతం/ చండాతకం చూ. కరవీర వృక్షం.

చందన చూ. శారిబ.

చందనం (sandal paste) కమిదం. సా.మా. కలపం.

చందా (contribution, subscription) విరాళం. **చందాదారు** (contributor, subscriber) విరాళ-కాను.

గమనిక :- 'విరాళం' తెలుఁగే. సంస్కృతం కాదు.

చంద్రకళ (Moon's phase) నెలపాయి, నెలపా. సా. మా. నెలవీసం.

చంద్రకాంతం (Mirabilis jalapa) పల్లపూవు.

చంద్రకాంత మణి నెలమిన్న.

చంద్రకాంత శిల నెలకల్లు. సా.మా. నెలచట్టు.

చంద్రవంక (crescent) నెలవంక.

చంద్రశాల (penthouse) పైమేడ. సా.మా. మిడి-ప్రాకం.

చంద్రిక (moonlight) వెన్నెల. సా.మా. రేయెండ, నెల వెల్గు.

చంద్రుడు (the Moon) జాఁబిలి. సా.మా. తొగమైలు, తొగఱేఁడు, నెల, నెలవేల్పు, మందురా.

చంద్రోదయం నెలపొడపు.

చంపక వృక్షం (Michelia champaca) సంపంగి చెట్టు. సా.మా. సంపెంగ చెట్టు.

చకోరం (pheasant) నెలపులుగు.

చక్కర్లు గిరికీలు. **చక్కర్లు కొట్టు** గిరికీలు కొట్టు.

గమనిక : 'చక్కర్' తెలుఁగు కాదు, హిందీ. సంస్కృత 'చక్రా–నికి' హిందీ వికృతి..

చక్రం (circle or wheel) గాను. సా.మా. కలు, గిఱ్ఱ, గిల్ల, గిల్లి, తిరుక, తిరుకం.

చక్రకాండం (axle – బండి యొక్క రెండు చక్రాల్ని కలిపే రాట) ఆరె.

చక్రబంధం (పద్మవ్యూహం) సుడిమోహరం.

చక్రవడ్డీ (compound interest) తెందేమానం.

చక్రవర్తి (emperor) రాఱేఁడు. సా.మా. పరిపారి-వాను(న్), పేరుమన్నీను(న్), పేర్మన్నీను, పేరుమన్య-వాను, పేరెకిమీను(న్), పేర్మన్యవాను, బోరుమన్నీను(న్), బోర్మన్నీను, బోరుమన్యవాను, బోరెకిమీను, బోర్మన్య-వాను.

చక్రవర్తిత్వం (emperorhood) రాఱేనికం. సా.మా. పరిపారివానికం, పేరుమన్నీండ్రం,

చక్రవాకం (ruddy goose or Brahmany duck) అరిపులుగు, అరిపుల్గు. సా.మా. బటుగువ్వ.

చక్రవాతం (tornado) సుడిగాలి. సా.మా. పవాక, మమ్ము, సురగాడ్పు.

చక్రవాళ పర్వతం మేరగట్టు.

చక్రవ్యూహం చూ. చక్రబంధం.

చక్రాంగి చూ. కటువు[1].

చక్రాకారం (wheel-shape) గిఱకానువు. **చక్రాకారం గల** (wheel-shaped) గిఱకానువ.

చక్రాకారపు దివిటీ దుందుము.

చక్రాయుధం గానువాలు, గాన్వాలు. సా.మా. సుడి-వాలు, బిల్లవాలు, బిలవాలు.

చతురంగ బలాలు (four columns of an army) నల్బలగాలు.

చతురత్వం (shrewdness) చూ. కోవిదత్వం.

చతురశ్రం (square) నలంగి.

చతురశ్రాకారం (square sahpe) నలంగి మైగిరి.

చతురుఁడు (a shrewd man) చూ. కుశలుఁడు.

చతుర్థి (చవితి) పుంజిక.

చతుర్దశి ఇరేఁడుక. సా.మా. బూదె, బూదియ.

చతుర్విధ పురుషార్థాలు నలు-పొంటియాలు.

చతుశ్శాల చేటకొల్లారు. సా.మా. నలుప్రాకం.

చతుష్కం/ చతుష్టయం నాలంగి.

చతుష్పథం (crossroads - చౌరస్తా) కూడలి.

చతుష్పదం/ చతుష్పాత్తు/ చతుష్పాద జంతువు (మానవే-తర జీవి) కేలిండి. సా.మా. కేలిఁడి, పఱపి.

చత్వారం కెడగన్ను.

చపల చూ. పిప్పలి.

చపలత చూ. చంచలత్వం.

చపలుఁడు చూ. చంచ లుఁడు.

చమత్కారం (wit) నెరవణి. సా.మా. బెళుకం.

చమత్కారి నెరవణివాను.

చరఖా రాట్నం.

చరమ దశ (last stage) చివరంచె. సా.మా. కడంచె, కడపావటి తుది అంచె. **చరమ సంధ్య** కడమాఁపు.

చరమ శ్లోకం (భగవద్గీతలోని చివరి శ్లోకం) చివరల్లు, సా.మా. కడల్లు, తుది అల్లు.

చరాచరం ఆడుమోడాది. **చరాచర జగత్తు** ఆడుమోడు కానసం. **చరాచర భూతజాలం** ఆడుమోడు ఉంటు వలు.

చరిత పురుషుఁడు (చరిత్రలో నిజంగా ఉన్నవాఁడు) జరి మిటీఁడు, జర్మిటీఁడు. సామా. జరిమిటీను, జర్మిటీను. **చరితస్త్రీ** (చరిత్రలో నిజంగానే ఉన్న స్త్రీ) జరిమిత.

చరితార్థం నెఱవేఱిదం.

చరితార్థుఁడు నెఱవేఱిదుఁడు. **చరితార్థురాలు** నెఱవేఱి-దురాలు.

చరించు (to wander) తిరుగు, తిరుగాడు. సా.మా. క్రుమ్మరు, తారు, మలయు, మలగు. (ఈ అర్థం గల 'మలగు' లో అరసున్న ఉండదు).

చరిత్ర (history) జరిమి, జర్మి. **చరిత్రకారిణి** (female historian చరిత్ర వ్రాసిన స్త్రీ) జరిమికానిత, జర్మికానిత. **చరిత్రకారుఁడు** (చరిత్ర వ్రాసినవాఁడు) జరిమికాను, జర్మి కాను. **చరిత్రరచ**న జరిమి సంతరణ, జర్మి సంతరణ.

చరిత్రవిరుద్ధం జరిమెదిరి, జర్మెదిరి. **చరిత్రశాఖ** జరిమి-లేట, జర్మిలేట. **చరిత్ర సంబంధి** జరిమిటి, జర్మిటి. **చరిత్ర సబ్జెక్టు** జరిమి నెఱవందం, జర్మి నెఱవందం.

చరిత్రాత్మకం జరిమివాను, జర్మివాను.

చరిత్రాత్మకుఁడు (గొప్పచరిత్ర గలవాఁడు) జరిమివాను జర్మివాను.

చరిత్రానుగుణం జరిమిసరి, జర్మిసరి.

చర్చ (debate, discussion) ఒఱపాట, ఒఱపాటం. సా.మా. కలసఱం. **చర్చకు తగని అంశం** ఒఱపాట-పఱ. **చర్చకు పెట్టఁబడిన అంశం** ఒఱపాట వందం. సా.మా. కలసఱ వందం.

చర్చనీయాంశం (moot point– Br.Eng) ఒఱపాడఁ-దగ్గ పరియ. సా.మా. ఒఱపాటపాదు పరియ. ఒఱపాడల్వి పరియ. కలసఱపాదు పరియ. ఒఱపాడల్వి.

చర్చాకారుడు ఒఱపాటరి.

చర్చావేదిక (discussion forum) ఒఱపాట జగిల.

చర్చించు (to debate, to discuss) ఒఱపాడు, ఒఱ-పాటించు. సా.మా. కలసఱించు. **చర్చించే స్వభావం గల** ఒఱపాటమారి. సా.మా. కలసఱమారి. **చర్చితం** ఒఱపా-డిదం. సా.మా. కలసఱిదం.

చర్మం (skin) తోలు, తొక్క. సా.మా. గరుసు, తాట, తోలుక, కడవసం, కడాసం.

చర్మ డాలు. సా.మా. దడిగ.

గమనిక : తెలుఁగు డాలు 'ఢాలమ్' అనే రూపంతో సంస్కృతీ కరించఁబడింది. తెలుఁగు 'డాలు' కు మూలం 'దాఁగు' అనే ధాతువు. దాఁగులు → డాఁగులు → డావులు –→ డాలు.

చర్మకారుఁడు (cobbler) గొడారి. సా.మా. గోసంగి, సంబళి.

చర్మచక్షువులు కడాస కన్నులు.

చర్మవ్యాధి కడాసత్యాలు. **చర్మవ్యాధి నిపుణుఁడు** (skin specialist) కడాస వలంతి. **చర్మవ్యాధి చికిత్స** కడాసత్యాలి మాన్పం. **చర్మ సంరక్షణ** (skin–care) కడాస(పు) ఆలన.

చర్మి వృక్షం చూ. భూర్జం.

చర్య (action) చైది. **చర్య జరుపునది** (agent OR active ingredient) చైదికాను. **చర్యల నివేదిక** (తీసుకున్న చర్యలను గుఱించిన నివేదిక – ATR = Action–taken Report) చైదుల కాఁదెల్పిక.

చర్యారహితం (actionless) చైదిమాలు.

చర్యాస్పదం (actionable – చర్య తీసుకోవడానికి అవకాశమున్న విషయం/ సమాచారం) చైదిపాదు.

చర్విత చర్వణం నూఱినదే నూఱడం.

చలం (స్థిరానికి వ్యతిరేకం. ఒకచోట ఉండకుండా కదిలి పోతూండేది) చంగలం.

చలరాశి (variable – గణితశాస్త్రంలో) చంగల వామి.

చలనం (movement) కదలిక. **చలనశీలం** (dyna–mic) కదలిక

చలించు (to move) కదిలిపోవు, కదులు. సా.మా అటమటించు, చంగలించు, తలఁకు, తలంకు, బెలఁకు. బెలంకు. **చలింపఁజేయు** కదిలించు. సా.మా. తలఁకిం-చు, తలంకించు. **చలితం** చంగలం, తలఁకిదం.

చలాకీ (active, brisk) చురుకు.

చలానా రోయాంకు.

చలామణి (circulation, currency) చేమారకం. సా.మా. చెల్లుబాటు, చెల్లబారకం, చెల్లబారిక.

చలాయించు సాఁగించుకొను.

చా

చాంచల్యం పల్లటం. సా.మా. తుంపెస. రెపారం.

చాందిని మేలుకట్టు.

చాంద్రమానం (Lunar calendar) జాఁబిలి కొలారం.

చాంద్రాయణ వ్రతం నెలవీసాల నోము.

చాంపేయం[1] చూ. చంపక వృక్షం.

చాంపేయం[2] చూ. నాగకేసరం.

చాకిరి (drudgery) ఊడిగం. సా.మా. వెనకంచు.

చాకు (knife) వంకిణి. సా.మా. లేవంకి, పిడెం, పిడియం, చిల్లాణం, జమ్ము, ముప్పిడి, మొలకత్తి.

చాడీకోరు (back-biter) కొండెకాఁడు. సా.మా. అంగుడు-దుడిపి, ఇల్లామల్లి, ఒరుదలకాఁడు, కొండియుఁడు, కొండీఁడు, కొండేలమారి.

చాతకం వానకోయిల.

చాతురి చూ. కోవిదత్వం.

చాతుర్మాస్యం నన్నెల నోము.

చాతుర్యం చూ. కోవిదత్వం.

చాతుర్వర్ణ్యం నలురొక్కం. **చాతుర్వర్ణ్య వ్యవస్థ** నలురొక్కాల అమరం.

చాదస్తం (orthodoxy) ముదిగారం. సా.మా. గంగివెట్టి, బిగితం.

చాదస్తుఁడు (orthodox man) ముదిగారి. సా.మా. గంగివీటిడి, బిగితవాను (rigid).

చాపల్యం చూ. చపలత్వం.

చామరం వీవెన. సా.మా. విస్సెన, విసెన, విసిని, సురఁటి.

చారణుడు వాకువాను.

చించా వృక్షం చింతచెట్టు. చూ. తింత్రిణి.

గమనిక : 'చించ' కి సంస్కృతంలో సరైన వ్యుత్పత్తి లేదు. తెలుఁగు 'చింత' కే ఇది సంస్కృతీకరణలా ఉంది.

చింత వంత. సా.మా. వనట.

చింతన (contemplation) నెఱింత.

చింతనుడు నెఱింపరి.

చింతించు నెఱించు.

చింత్యం నెఱించలవి, నెఱించల్వి.

చింతాక్రాంతుఁడు/ చింతాపరాయణుఁడు వంతపాలు, వంతల పాలు. సా.మా. వనటపాలు.

చింతామణి (తలఁచిన కోర్కెలు తీర్చే ఱాయి అని పురాణ ప్రసిద్ధి) తలఁపుఱాయి.

చికిత్స (treatment) మాన్పం. **చికిత్సకుడు** మాన్పరి. **చికిత్స చేయు** (to treat) మాన్పం చేయు.

చిత/ చితి (funeral pyre) ఒలికి. సా.మా. సాద.

చిత్తం చూ. మనస్సు. **చిత్తచాంచల్యం** లోపల్లటం. **చిత్తవిక్షేపం** (abstraction) లోఁజిందఱ.

చిత్తరువు (portrait – నిలువెత్తు పటం) నిలంగి.

చిత్ ఆదిక.

చిత్రం[1] ('విచిత్రం' అనే అర్థంలో) కస్తురి, చోద్యం, వింత, విడ్డూరం.

చిత్రం[2] ('బొమ్మ' అనే అర్థంలో) బొమ్మ. సా.మా. సకిన, సకినా. సకీన, సకీనా, మేవిక.

చిత్రక వృక్షం చూ. ఏరండం.

చిత్రకం (Plumbago zeylanica) చిత్రమూలం. సా. మా. సిరివేరు.

చిత్రకారిణి (painter – female) మేవరిత. సా.మా. ముచ్చిత.

చిత్రకారుఁడు (painter – male) మేవరి. సా.మా. ముచ్చి.

చిత్రణ మేవరణ.

చిత్రకవి వింబోహి. **చిత్రకవిత/ చిత్రకవిత్వం** వింబోహణ.

చిత్రకవితా ప్రక్రియ వింబోహణ చేనోజ. **చిత్రకవితా ప్రభేదం** వింబోహణ తెఱఁగు.

చిత్రతండుల చూ. విడంగం.

చిత్రపర్ణి చూ. అంఘ్రిపర్ణి.

చిత్రలేఖిని (artitst's brush) కుంచె. సా.మా. వాగఱ.

చిత్రహింస (torture) వింగాఱియ. **చిత్రహింసలకు గుఱైనవాఁడు** (tortured man) వింగాఱిదుఁడు. **చిత్ర హింసలపాలు చేసినవాఁడు** (torturer) వింగాఱి-యారి. **చిత్రహింసల మందిరం** (torture chamber) వింగాఱియ ప్రాకం. **చిత్రహింసల సాధనం** (torture device) వింగాఱియ మూటు.

చిత్రహింసలు పెట్టు (to torture) వింగాఱించు.

చిత్రాన్నం కలసాదం. సా.మా. కలవంటకం.

చిత్రా నక్షత్రం ముత్యపు సవతు.

చిత్రించు (to portray, to depict) మేవరించు. **చిత్రితం** మేవరిదం.

చిత్రీకరించఁబడినది నిలంగిదం.

చిత్రీకరించు (to shoot a movie) నిలంగించు.

చిత్రోపచిత్ర చూ. శంబరీవృక్షం.

చిదాత్మ ఆదాను, ఆదానుక, ఆదానుకం.

చిన్మయం ఆదకలగం. **చిన్మయ ప్రతిమ/ చిన్మయ మూర్తి** ఆదవేరం, ఆదవేరి.

చిమ్మీ పొగగూడు, పొగ్గూడు. సా.మా. కుమ. కుమా, కుమాయి.

చిబుకం (ఆడవారి పెదవుల క్రింది భాగం) గవదం. (మగ వారిదైతే, 'గడ్డం').

చిరం తడవు. (సమాసంలో పూర్వావయవంగా తడ-).

చిరం జీవ (ఒక దీవన) కలకారు బాగుండాలి. సా.మా. ఎప్పుడూ సల్లంగుండాలె.

చిరంజీవి[1] (ఎక్కువకాలం బ్రతికేవాఁడు అనే అర్థంలో) తడమనీకి. **చిరంజీవిత్వం/ చిరజీవనం** (ఎక్కువకాలం బ్రతకడం అనే అర్థంలో) తడమనిక.

చిరంజీవి[2] (వయసులో చిన్నవాఁడు అనే అర్థంలో) ఉగ-మరి, ఉగ్మరి.

చిరంజీవిని (వయసులో చిన్నది అనే అర్థంలో) ఉగమ-రిత, ఉగ్మరిత.

చిరంతనం తడవుంటం.

చిరకాలం తడకారు. **చిరకాల నిరీక్షణ** తడకారు వేచి-చూపు. సా.మా. తడవేచిక. **చిరకాలవాసి/ చిరకాల వాస్త-వ్యుఁడు** ప్రాఁతకాఁపు.

చిరకారి (ప్రతి పనీ ఆలస్యంగా చేసేవాఁడు) తడవరి. సా.మా. తడవు కాను.

చిరకాల వాంఛ తడకారు కోరిక. సా.మా. తడ-కోరిక, తడకారు తమి, తడతమి, తడవైకం.

చిరస్థాయి (enduring, long-lasting) తడ-పాటువు.

చిరాయువు నిడుబ్రదిమి.

చిరాయు వృక్షం చూ. శాల్మలి.

చిరాయుష్కుఁడు/ చిరాయుష్కురాలు తడమనీకి. సా.మా. తడకలి.

చిరిబిల్వం చూ. కరంజం.

చిరునామా (address) అయిపు, ఐపు. సా.మా. ఉన్వ-లతి.

గమనిక : 'చిరునామా' తెలుఁగు కాదు.

చిలుం గొట్టం పొగ పిడత.

చిహ్నం (symbol, mark) గుర్తు, గుర్తుక. సా.మా. గుఱి, గుఱుతు, గుఱుతుక, అణిపు, ఆనవాలు, చిఱు-వాలు, తాపి, పొక్కి, పొడ, పోడిమి, మచ్చం, నెంత, మారుకలి, మార్కలి.

చీ

చీటీ (a paper slip) ఉల్లాఁకు. సా.మా. కిల్లాఁకు, రుక్క.

గమనిక :- 'చీటీ' తెలుఁగే కావచ్చు. ఇది 'చీరు' అనే క్రియా ధాతువు నుంచి వచ్చిందని నా అభిప్రాయం. చించి వ్రాయఁ బడినది చీటీ. తెలుఁగులో [రు/డు] వర్ణకాంత క్రియా ధాతువులు భావార్థంలో 'ట' వర్ణాకాంతాలవుతాయి. అవే స్వీయార్థకంలో 'టికాంతా'లవుతాయి. ఉదాహరణకు వసరు → వసట. అలాగే బీట → బీటిక. పోరు → పోటి. చీటీ వేఱే భాషలలోకి కూడా వెళ్ళఁగా, మనవారు దీనిని దిగుమతి మాటగా చూడడం విచారకరం. పక్షాంతరంలో – చీటీకి, దీని రూపాంతరమైన చిట్టీకీ 'చిఱు/చిట్టి' అనే మాటలతో సంబంధం ఉండే ఆస్కారాన్ని కూడా కొట్టిపారవేయలేము. చిన్నముక్క అని దీని అర్థం కావచ్చు.

చీరవసనం (flaxen clothes) నారబట్ట. సా.మా. ముక్కుటం.

చు

చుంబన/చుంబనం (kiss) ముద్దు. సా.మా. మోవిక.

చుంబించు (to kiss) ముద్దుపెట్టు, ముద్దుపెట్టు-కొను, సా.మా. ముద్దిడు, ముద్దిడుకొను, మోవించు. **చుంబితం** మోవిదం.

చుంబించునది, చుంబించువాఁడు మోవింపరి.

చుక్కాని/ చుక్కాను పీలి. సా.మా. త్రెడ్డు, తెడ్డు, కడ-కేలు.

గమనిక: 'చుక్కాని' తెలుఁగు కాదు.

చూ

చూచుకం (nipple) చనుమొన, చన్మొన.

చూడామణి తలమిన్న. సా.మా. నెఱుమిన్న.

చూతం (Mangifera indica) మామిడిచెట్టు.

చూర్ణం (powder) పొడి, పొడుము, పొడుం. సా. మా. అరిపి, అర్పి, ఉసి, నుసి, కళుకు, తుమురు, దుగ్గు, నఱుము, నలి, నుగ్గు, నూచ, నూచం, పరు-ము, పరుం.

చె

చెమ్మీ తళికి, తళ్కి.

చెమ్చా[1] (spoon - పెద్దది) మిళ్ళి.

చెమ్చా[2] (spoon - చిన్నది) మిళ్ళిక.

చే

చేతన (consciousness) తెప్పఱం. సా.మా. ఆద, తమకు, తెలివి.

గమనిక :- 'తమకు' విషయం ఆలోచించాల్సి ఉంది.

చేష్ట చేత. సా.మా. పని, చైదం, చెయ్యు.

చేబదులు (hand–loan) సచ్చం. సా.మా. సేపాయి.

గమనిక :- 'చేబదులు' అనే మాటలో 'చే' ఒక్కటే తెలుఁగు. 'బదులు' కాదు.

చై

చైతన్యం (consciousness) ఆద. **చైతన్యపఱచు** ఆదపఱచు. **చైతన్యవంతం** ఆదవాను. **చైతన్యవంతమగు** ఆదరిల్లు. **చైతన్యపఱిచేవాఁడు** ఆదకాను.

చైత్యం (లోపల మృతావశేషాలను భద్రపఱచి కట్టిన కట్టడం) సమానవాలు.

చైత్రమాసం అలరం. సా.మా. ముందాపి, ముత్తాపి.

చో

చోదన (driving) నడపకం. **చోదకుఁడు** నడపరి.

చోపుదారు చోపుకాను.

గమనిక :- 'చోపు' తెలుఁగుమాటయే.

చోరుఁడు (thief) దొంగ. సా.మా. ఎల్లాపి, తక్కిడికాఁడు, తెక్కలి, తెక్కలికాఁడు, ముడియవిడుపు.

చౌ

చౌరస్తా (crossroads) కూడలి.

చౌర్యం (theft) దొంగతనం. సా.మా. దొంగఱికం, దోఁపిడి, ఒలి, తెక్కలి, దొద్ద, దోగురు, పఱి. **చౌర్యపు సొత్తు** (loot, swag, haul) కాఁజైది, దోపిదం, తెక్కలిదం.

చౌర్యారోపణ దొంగతనం మోపడం. సా.మా. దొంగతనపు ఎగ్గాటం.

ఛ

ఛందస్సు (metre) అమట. **ఛందఃకల్పన** అమట కల్పన/ పుండలం. **ఛందఃకవిత్వం/ ఛందోబద్ధ కవిత్వం** అమటరి పోహణం. సా.మా. అమటవైని పోహణం. **ఛందఃకవయిత్రి** అమట పోహణి. **ఛందఃకవి** అమట పోహి. **ఛందఃకేళి** అమట విరంచి. **ఛందఃప్రయోగం** అమట ఎసవాడిక. **ఛందఃప్రేమ/ ఛందోఽభిమానం**. అమట-మక్కువ **ఛందఃప్రేమికుఁడు/ ఛందోఽభిమాని** అమట-మక్కువు. **ఛందశ్శాస్త్రం** అమటకట్టకం. సా.మా. అమటెర్మి. **ఛందశ్శాస్త్రకారుఁడు** అమటకాను. **ఛందశ్శిక్షణ** అమట నేర్పకం. **ఛందశ్శిల్పం** అమట పనితనం. **ఛందఃశృంఖల** అమటల గొలుసు. **ఛందస్సంప్రదాయం** అమట ప్రానోజ. అమట ప్రావాటం. **ఛందస్సమర్థకుఁడు** అమట-దన్నరి. **ఛందస్సాహిత్యం** అమట వ్రాయాది. **ఛందస్సు ఏమిటో తెలియని పోహణ** అమట-బైజటి. **ఛందస్సూత్రం** అమట కటిమి. **ఛంద స్సౌందర్యం** అమట సొగసు. **ఛందో అజ్ఞాని** అమట-బైజరి. **ఛందో అభ్యాసం** అమట సంసల్పు. **ఛందోగతం** అమటందటి. **ఛందోగ్రంథం** అమటనోలు. సా.మా. అమటాంకం. **ఛందోజ్ఞానం** అమటెఱుక. **ఛందోదోషం** అమట నెరసు. **ఛందోనియమం** అమటచౌకట్టు. **ఛందోనిర్బంధం** అమట కడ్డాయం. **ఛందోనిర్లక్ష్యం** అమటక్రేణి. **ఛందోనైపుణ్యం** అమటనేర్పు. **ఛందోబంధనం** అమట మస్తరం. **ఛందోబద్ధం** అమటవైని. సా.మా. అమటసరి, అమటరి. **ఛందోబద్ధ సాహిత్యం** అమటరి వ్రాయాది. **ఛందోబద్ధ సాహిత్యకారులు** అమటరి వ్రాయాదికానులు. **ఛందోభంగం** అమటఁదప్పకం. **ఛందోమయం** అమటకలగం. సా.మా. అమటనింటం. **ఛందోమర్యాద** అమట మేరిక. **ఛందోమూలం** అమట వెలంకి. **ఛందో రహితం** అమట-

మాలు. **ఛందోరీతి** అమటోజ. **ఛందో లక్షణం** అమట తీర్తేను. **ఛందోలక్ష్యం** అమట మచ్చుక. సా.మా. అమట తార్కాణం. **ఛందోవాసన** అమట పారువ. **ఛందోవిచారణ/ ఛందఃపరిశీలన** అమట తేఱిచూపు, అమట తేఱిచూడ్కి. **ఛందోవిద్వాంసుఁడు** అమట-గర్మి-వాను, అమటగ్రబి. **ఛందోవిదుఁడు/ ఛందో విశారదుఁడు/ ఛందోవేత్త** అమట తెలుసరి. సా.మా. అమట-తెలి, అమట తెల్సరి. **ఛందో విముఖత** అమట-లేటకం. సా. మా. అమట-నచ్చమి. **ఛందోవిముఖం/ ఛందోవిము-ఖుఁడు/ ఛందోవిముఖురాలు** అమట-లేటి. **ఛందో-విరుద్ధం** అమటెదిరి. **ఛందోవిశేషం** అమట తెఱఁగు. **ఛందోవిశేషాలు** అమట వైమాలాలు. **ఛందో వైచిత్రి** అమట-విందనం. **ఛందోవైవిధ్యం** అమటల పరిపరికం. **ఛందోవైశిష్ట్యం** అమట వేవేర్మి. **ఛందోవ్యతిరేకి** అమటెదు రేఁకరి. **ఛందోవ్యాకరణాలు** అమటజక్కాలు. **ఛందో-వ్యాసంగం** (an activity or career or hobby of metres) అమట-లోలాయం. **ఒక విధమైన ఛందో-నిర్మితి (**తేఁటగీతి, ఆటవెలఁది మొ॥వి ఒక్కొక్కటిగా**)** వావు.

ఛత్త చూ. మిసి.

ఛత్త్రం గొడుగు. సా.మా. ఎల్లి, ఎలి, హెల్లి, హెలి, కావారి, తొంగలి, వానమాటు, ఆలవట్టం. **[కామ (పట్టుగఱ్ఱ) లేని గొడుగు** = గిడుగు. సా.మా. జిడుగు**]**.

ఛత్త్రచ్ఛాయ గొడుగునీడ.

ఛత్త్రపతి (రాజు/ చక్రవర్తి) ఎల్లివాను. సా.మా. ఎలివాను, కావారివాను.

ఛత్త్రాకి చూ. భుజంగాక్షి.

ఛలోక్తి చెణుకు.

ఛా

ఛాందసం/ ఛాందసత్వం (orthodoxy) ముదిగారం. సా.మా. గంగివెఱ్ఱి, బిగితం. **ఛాందస ధోరణి** ముదిగార-(పు) వాల్కం. **ఛాందసభావాలు** ముదిగార(పు) మెద-లాలు.

ఛాందసుఁడు (an orthodox man) ముదిగాఁడు. సా.మా. ముదిగారి. గంగివీఱిడి, బిగితవాను.

ఛాయ (shadow) నీడ. సా.మా. పొడ.

ఛాయకం (Photostat – Xerox) నీడచ్చు. **ఛాయక యంత్రం** (Photostat machine) నీడచ్చు మర.

ఛాయాచిత్రం (photo) నీడరం.

ఛాయామాత్రం నీడపాటి. సా.మా. పొడపాటి.

ఛిద్రం చీలిక వాలిక(లు).

ఛిన్నరుహ చూ. సోమవల్లి.

ఛిన్నాభిన్నం (fragmented) కకావికలు, కడికండలు, కండతుండాలు, తుత్తునియలు, వకావకలు, వకావకం.

గమనిక :- ఇటీవల ఈ తెలుఁగు 'కకావికలు' నే 'కకావికలం' అని సంస్కృతీకరించి దినపత్రికలలో వాడుతున్నారు. కాని సంస్కృతంలో అటువంటి మాట ఎక్కడా లేదు. వట్టి 'వికలమే' ఉంది.

ఛే

ఛేదించు నరుకు. సా.మా. పేటాడు. చూ. ఖండించు.

జ

జంజాటం తగులాటం. సా.మా. పెటకం.

గమనిక :- 'జంజాటం' తెలుఁగు కాదు. ఇది 'ఝంఝుట్' అనే హిందీ మాట నుంచి వచ్చింది.

జంగమం (కదిలేది) వెలరు.

జంతువు (animal) పసరం. సా.మా. పచ్చరం, ఏలు. **జంతుజాలం** (animalia) పసరాది. **జంతుప్రవృత్తి** (animal instinct) పసర(పు) పోకడ. **జంతు మాంసం** పసర(పు) నీసు. సా.మా. పసరాల నీసు. **జంతులోకం** పసరానసం.

గమనిక :- 'పసరం' అనే మాటకి 'పాడిపశువు' అనే పరిమితార్థం చెప్పి, అర్థసంకోచం చేసి, "కాబట్టి అది సంస్కృత 'పశువు' నుంచే వచ్చిం"దని ఇదివరకటి నిఘంటువులలో వ్రాశారు. కాని సంస్కృత 'పశువు' కీ, తెలుఁగు 'పసరానికీ' వ్యుత్పత్తిపరంగా ఏ విధమైన సంబంధమూ లేదు. పైపెచ్చు 'పశువు' కాస్తా మందివాడుకలో 'పసరం' ఎలా అవుతుందో ధ్వనిశాస్త్రపరంగా స్పష్టత లేదు. నిజానికి తెలుఁగు 'పసరం' 'పచ్చ' అనే మాట నుంచి వచ్చింది. పచ్చదనాల్లో (అడవుల్లో) తిరిగేది 'పచ్చరం'. అదే తరువాత 'పసరం' అయింది. 'అరమ్' అనేది Proto-Telugu కు చెందిన ఒక ప్రత్యయం. ద్విత్వ చకారం సకారంగా మారడాన్ని మనం వెచ్చంగి → వేసంగి, పిచ్చ → పిస మొదలైన పలు వేఱే మాటలలో కూడా గమనించవచ్చు.

జంబీరం[1] (Citrus aurantifolia) నిమ్మచెట్టు.

జంబీరం[2] చూ. మరువకం[1].

జంబుకానా/ జంబుఖాణం/ జంపకాణ (quilt) బొంత.

జంబూఫలం నేరేడుపండు.

జంబూవృక్షం (Eugenia jambolana) నేరేడు చెట్టు.

జగత్తు (the world) ఒలవు. సా.మా. ఆనసం. కానసం, విర్వియం.

గమనిక :- తెలుఁగు 'ఒలవు'కీ, తమిళ 'ఉలగు'కీ ఏ విధమైన సంబంధమూ లేదు. తెలుఁగు 'ఒలవు' ఒలయు అనే తెలుఁగు ధాతువు నుండి వచ్చింది. 'ఒలయు' అంటే పుట్టు, వ్యాపించు, చుట్టుకొను. ఈ అన్ని లక్షణాలూ కలది ప్రపంచం.

జఘనం మొల.

జఘనేఫల చూ. ఫల్గువృక్షం.

జటాజూటం కోరకొండె.

జటిలం చూ. గహనం.

జడ (braid) కవత. **జడపిన్నులు** కవత గుచ్చులు.

గమనిక :- 'జడ' తెలుఁగు కాదు.

జడం/జడుడు/జడురాలు (inert) మొరడు. జడజీవాలు మొరడు-మనీకులు. **జడత/జడత్వం** (inertia) మొరడుతనం.

జనం (folks, people) మంది. సా.మా. పరి.

జన-గణన (census) పరిలెక్క. **జన-గణకుఁడు** (enumerator) పరిలెక్కరి.

జనజీవనం మంది మనుగడ. సా.మా. పరిమనిక.

జనతంత్రం (democracy) మందిమన్నియం. సా.మా. మందిమన్యం, పరిమన్నియం, పరిమన్యం.

జనన-మరణ-చక్రం చావుపుట్టుకల గాను.

జనన మరణాలు చావుపుట్టుకలు.

జనవాక్యం/ జనవాణి (vox populi) పరివల్కు.

జనశ్రుతి (hearsay) పరివిన్కి.సా.మా. పొక్కిడి.

జనసందోహం మంది-పొలోము, పరి-పొలోము.

జనసమ్మర్దం (rush of crowds) మంది కిటకిట. సా.మా. మంది కిటారం.

జనోక్తి (adage) నానుడి.

జనాంతికం (చెవిలో చెప్పేది) దరియాటం.

జనానా (harem) ఆండ్రిలి.

జనాభా (population) పరియం. **జనాభా అధ్యయనం** (population studies) పరియ చదువరం. **జనాభా**

గణాంకాలు (population stats) పరియపు గుమి-లెక్కలు. **జనాభాశాస్త్రం** (population science) పరి-యమెర్మి. **జనాభా శాస్త్రవేత్త** (population scien-tist) పరియమెర్మివాను.

జనాభిప్రాయం (public opinion) మందిమాట. సా. మా. పరివల్కు.

జనించు (to be born) పుట్టు. సా.మా. అడరు, ఆమతిల్లు, ఏర్పూపు, ఒట్టు, కలుగు, ఒడము, దాయు, దూకొను, పాటిల్లు, పొడము, పొరయు, రక్కొను, వెలయు, వేగు.

జనితం మావియం.

జనుఁడు పరివాను. **జనులు** పరివానులు.

జనుషాంధుఁడు పుట్టుగ్రుడ్డి. చూ.. అంధుఁడు.

జన్మ పుట్టువు.

జన్మకథ పుట్టువాకువ.

జన్మకర్మలు పుట్టు పాదలాలు.

జన్మజన్మలకీ పుట్టుపుట్టువుకీ.

జన్మజాతకం (birth-chart) పుట్టుపలియం. సా.మా. పుట్టువిన్నరాది. **జన్మజాతక చక్రం** పుట్టుపలియగాను. **జన్మజాతక ఫలం** పుట్టు-పలియపంటకం. **జన్మజాతక వివరాలు** పుట్టుపలియ లోరువులు.

జన్మవాసన పుట్టుపారువ.

జన్మసార్థక్యం పుట్టుకొఱ.

జన్మసిద్ధం పుట్టురాకడి.

జన్మించు చూ. జనించు.

జన్యం (born) ఓడం. (ప్రత్యయంగా అయితే -ఆత).

జన్యువు (gene) ఒదవు. సా.మా. ఒదవం. **జన్యుతంత్రం** (genetical engineering) ఒదవుల బిసగారం. **జన్యుపరిణామం** (genetic evolution) ఒదవుల ఎస మార్పు/ ఎసమారిక. **జన్యుమార్పు** (genetic muta-tion) ఒదవుల అమామార్పు/ అమామారిక. **జన్యు లోపం** (genetic defect) ఒదవీసరం. సా.మా. ఒద-నెరసు. **జన్యుచికిత్స** (genetic treatment) ఒద-వుల మాన్పం.

జన్యుశాస్త్రం (genetics) ఒదవెర్మి. **జన్యుశాస్త్రవేత్త** (ge-neticist) ఒదవెర్మివాను.

జన్యుశాస్త్రానుసారం ఒదవెర్మి వైని.

జన్యుశాస్త్రీయం (genetic/ genetical) ఒదవెర్మిటి.

జన్యుసాంకేతికత (genetic technology) ఒదవుల బిసెర్మి.

జపం అలవల్లె, అలవల్లి. **జప నియమాలు** అలవల్లె కట్టు బాట్లు. **జపమాల** తావళం. **జపవేళ** అలవల్లెడరు. **జప సంఖ్య** అలవల్లె వెరసు. **జపసిద్ధి** అలవల్లె సమకోలు. **జప సిద్ధుఁడు** అలవల్లెవాను.

జపాకుసుమం/ జపాపుష్పం (Hibiscus rosa-sine-nsis) దాసానిపువ్వు. సా.మా. ఒంటిరేక వాణిద (ఒంటి రేక మందారం).

గమనిక : తెలుఁగు 'మందారం' వేఱు. సంస్కృత 'మందారం' వేఱు. అమరకోశానుసారం – సంస్కృత మందారానికి పారి-జాత పుష్పమనీ, జిల్లేడు పువ్వనీ అర్థాలు. మనం తెలుఁగులో 'మందార'మని పిలుస్తున్న పువ్వుకి సంస్కృతంలో ఆ పేరు లేదు.

జపించు అలవల్లించు.

జప్యం (జపించఁదగ్గ మంత్రం) అలవల్లెపాదు.

జమ ప్రోఁగు. **జమకట్టు** ప్రోఁగట్టు. **జమాఖర్చులు** ప్రో-వెచ్చాలు.

జమీందారు నేలదొర. **జమీం-దారు బంగళా** (a baron's mansion/ palace) నేలదొర ఓవరి/ హోవరి. సా.మా. **నేలదొర** గడీ.

జమీందారి నేలదొరతనం.

జయం (win, triumph) గెలుపు. సా.మా. గెలువం నెగ్గు. **జయకేతనం** (banner of triumph) గెలుపు టెక్కెం/ టెక్కియం సా.మా. గెలుపు మడికోల. **జయ-జయ ధ్వానాలు** వరల వాదేరణలు. ("వరలా ! వరలా !! = వర్ధిల్లుఁగాక ! వర్ధిల్లుఁగాక !! " అని అఱవడం). **జయ ప్రదం** (successful) గెలువకాను. సా.మా. పండరం, సారలా, సార్లా. **జయభేరి** గెలుపు డవిణ. సా.మా. గెలుపు తమటం/ తమ్మటం. **జయశాలి/ జయ సమే-తుఁడు** (victor) గెలువాను. సా.మా. నెగ్గరి. **జయశీలి/ జయశీలుఁడు** (triumphant) గెలువమారి.

జయ[1]/ జయంతి[1] చూ. తర్కారీ వృక్షం.

జయ[2] చూ. శ్రీపర్ణవృక్షం.

జయంతి[2] (birth anniversary) వేంచైది.

జయంత్యుత్సవం వేంచైది వేఁడుక (లు).

జయించఁదగినది గెలువల్వి. **జయించఁబడినది** గెలిదం. **జయించరానిది** (invincible - అజేయం) గెలువర్ది. **జయించరానివాఁడు** (అజేయుఁడు) గెలువర్ది, గెలువర్ది-వాను.

జయించు (to win over) గెలుచు. సా.మా. నెగ్గు, నెట్టించు, ఓడించు, మక్కించు. **జయించినవాఁడు** (victor) గెలువాను.

జరిమానా (fine, penalty) వడుసుడి. సా.మా. దండుగ, కట్టుకోలు, **జరిమానా చెల్లించు** వడుసుడి కట్టు. సా.మా. తప్పుకట్టు, దండుగ కట్టు. **జరిమానా విధించు** వడుసుడి మీఁదుపేటు.

గమనిక : 'జరిమానా' తెలుఁగు కాదు.

జరీ సరిగ. సా.మా. తగటు, తగటి. **జరీ చీర** సరిగంచు చీర.

జలకేంద్రం (water station – ఒక ఊరికి నీరు సర-ఫరా చేసే సాధనాలూ, ఉద్యోగులూ గల కార్యాలయం) నీరుకూటం.

జలక్రీడ చల్లులు, చల్లులాట.

జలచరం (aquatic animal) నీరేలు.

జలతారు/ జల్తారు తగటు.

గమనిక : 'జలతారు' తెలుఁగు కాదు.

జలపాతం (waterfall) సెలయేఱు.

జలమండలి (water supply board) నీరుమావటం.

జలమయం నీరునింటం.

జలయంత్రం (fountain) నీరిమ్మనం.

జలాంతర్గామి (submarine) ఇఱుమోడ.

జలాశయం (lake) చెఱువు. సా.మా. కొలను, తల్లం, నీరుకందువ, నీర్కందువ, నీరుటెంకి, మడుగు, లొండు, వెంచ.

జలోదరం (ఒక జబ్బు) నీరుబ్బరం.

జవాబు (answer) మారుపలుకు. సా.మా. మారు-మాట, మారువల్కు.

జవాబ్దారీ (answerable) మోపికారి.

జస్టిఫికేషన్ సాకరం. సా.మా. సాకరింత, సాకరింపు. **జస్టిఫికేషన్ గల అంశం** సాకరవాను. **జస్టిఫికేషన్ కలిగి ఉండడం** సాకరవానికం. **జస్టిఫికేషన్ లేని అంశం** సాకరమాలు. **జస్టిఫికేషన్ లేకపోవడం** సాకరమాలిక. సా.మా. సాకరలేమి.

జస్టిఫై చేసేవాఁడు సాకరి. సా.మా. సాకరకాను. **జస్టిఫై చేయు** సాకరించు. **జస్టిఫై చేయఁదగినది** సాకరపఱు. సా.మా. సాకరింపరిది. **జస్టిఫై చేయఁదగినది** సాకరపాదు. సా.మా. సాకరింపలవి. **జస్టిఫైడ్** సాకరిదం.

జహ చూ. కండూర.

జా

జాగరూకత (alertness) హెచ్చరం. **జాగరూకత వహించు** హెచ్చరం పూను. సా.మా. హెచ్చరమూను.

జాగరూకుఁడు హెచ్చరి, హెచ్చరవాను. **జాగరూకురాలు** హెచ్చరి, హెచ్చరాలు.

జాగా (place) చోటు. సా.మా. ఇక్క, ఇక్కువ, ఇరవు, ఎడ, చేరుగడ, పట్టు.

జాగారం ఉపవటం.

జాగీరు రాకండ్రిగ.

జాగృతి (awareness) తేర్కోలు. సా.మా. తేఱుకోలు. **జాగృతి కలిగించు** (to create awareness) తేర్కొలుపు. **జాగృతిమంతుఁడు** (aware) తేర్కోలి.

జాగ్రత్త (care, caution) హెచ్చరం. సా.మా. పైకాఁపు. చూ. అప్రమత్తత.

జాగ్రత్త తీసుకొను హెచ్చరం తీసుకొను. **జాగ్రత్తపడు** హెచ్చరపడు. **జాగ్రత్తపరుఁడు** హెచ్చరి. సా.మా. హెచ్చరవాను. **జాగ్రత్తపరురాలు** హెచ్చరి. సా.మా. హెచ్చరాలు. **జాగ్రత్త, జాగ్రత్త** (beware) హెచ్చరా ! హెచ్చరా !!

జాగ్రత్తలు మెలకువలు.

జాజ్వల్యమానం జిగిజిగేలు, జిగిజిగేల్. సా.మా. జిగేల్.

జాడ్యం (infection) అంటు-జబ్బు. సా.మా. అంటు-నలఁత, అంటు-త్యాలు

జాతకం (birth–chart) పలియం. సా.మా. విన్న-రాది. **జాతకచక్రం** పలియగాను. **జాతక ఫలం** పలియ పంటకం. **జాతక వివరాలు** పలియ లోరువులు. **జాతకుడు** పలియవాను. **జాతకురాలు** పలియరాలు.

జాతకర్మ పుట్టుతతం.

జాతాశౌచం పురిటి మైల.

జాతి[1] (మానవులకు సంబంధించి - race) త్రేసు. సా.మా. సంచు. **జాతి** (మానవులతో పాటు రకరకాల జీవజాతులకు సంబంధించి - species) త్రేయ. **జాతిప్రేమ/ జాత్యభిమానం** త్రేసుకూర్మి. **జాతిలక్షణం** త్రేయ తీర్తేను. (**పక్షాంతరంలో**) త్రేసుతీర్తేను. **జాతివివక్ష** (aprtheid – racial discrimination జాతిపరమైన దుర్విచక్షణ) **జాతిసహజం** త్రేసాలుడి. సా.మా. త్రేసు-తనికం.

జాతి[2] (Nation అనే అర్థంలో) తెరలి. **జాతి ఆత్మ** తెరలి తానుక. **జాతిగౌరవం** తెరలి పేర్మి. **జాతిద్రోహం** తెరలి చేతఱికం. **జాతిద్రోహి** తెరలి చేతఱి. **జాతినిర్మాణం** తెరలి కట్టుబడి. **జాతి పునర్నిర్మాణం** తెరలి తిరి-కట్టుబడి. **జాతి విరుద్ధం** (anti–national) తెర్లెదిరి. **జాతివ్యతిరేకం** తెరలి కెదురేఁక. **జాతి వ్యతిరేక కార్యకలాపాలు** (anti–national activeties) తెరలి కెదురేఁక పనిమారాలు. **జాతివ్యతిరేకి** తెరలి కెదురేఁగరి. **జాతివ్యాప్తం** తెరలంతటం, తెర్లంతటం. **జాతిసేవ** తెరలి వరవ/ వర్వ.

జాతి[3] (Jasminum grandiflorum) జాజిపూల చెట్టు.

జాతీయం (National) తెరలిటి. **జాతీయ అధ్యక్షుఁడు/ ఛైర్మన్** (national president/ chairman) తెర లిటి హెకిమీను. జాతీయ అవమానం (national affront) తెరలి(టి) తలవంపు. **జాతీయ ఆదాయం** తెర లి(టి) (national income) రాఁబడి. **జాతీయ ఇతి హాసం** (national epic) తెరలి(టి) అలవైనం. **జాతీ య ఉత్పత్తి** (national product) తెరలిటి సయారం. **జాతీయ ఉద్యమం** (national movement) తెరలిటి మేహలి. **జాతీయకరణ** (nationalization) తెరలి టింపు, తెర్లిటింపు. **జాతీయ కమిటీ** (national committe) తెరలిటి రెంచగం. **జాతీయ కవయిత్రి** (national poetess) తెరలి(టి) పోహాణి. **జాతీయ కవి** (national poet) తెరలి(టి) పోహి. **జాతీయ కార్య క్రమం** (national programme) తెరలిటి కానాటం. **జాతీయ కార్యదర్శి** (national secretary) తెరలిటి కెలనారి. **జాతీయ కేంద్రం** (national cen-tre) తెరలిటి నటారం. **జాతీయకృతం** (nation-alized) తెర్లిటిదం. **జాతీయ కోణం** (nationalist angle) తెరలి(టి) రోక. **జాతీయ క్రీడ** (national sport) తెరలి(టి) విరంచి. **జాతీయ క్రీడామండలి** (na-tional sports' council) తెరలిటి విరంచి మావటం. **జాతీయ గీతం** తెరలి(టి) ఆలతిక. (national anthem) **జాతీయ గేయం** (national song) తెరలి(టి) పాట. **జాతీయ చర్చ** తెరలిటి ఒఱపాటం. **జాతీయ చర్చా వేదిక** (national discussion forum) తెరలి(టి) ఒఱపాట జగిల. **జాతీయచిహ్నం** (national symbol) తెరలిటి మార్కలి. **జాతీయ ఛాంపియన్** (national champion) తెరలిటి అడినెగ్గరి. **జాతీయ ఛాంపియన్ షిప్** (national championship) తెర లిటి అడినెగ్గరం/ అడినెగ్గరికం. **జాతీయదృష్టి** (national view point) తెరలిటి చూపు/ చూడ్కి. **జాతీయ నాయకత్వం** (national leadership) తెరలి(టి) పరికానికం. **జాతీయ నాయకుఁడు/నేత** (national leader) తెరలి(టి) పరికాను. **జాతీయ నాయకురాలు** (national leader - woman) తెరలిటి పరికానిత. **జాతీయత** (nationality) తెరలిటికం, తెర్లిటికం. **జాతీయ పండుగ** (national festival) తెరలిటి పండుగ. **జాతీయ పథకం** (national scheme) తెర లిటి ప్రావ/ పన్నకం. **జాతీయ పరిషత్తు** (national council) తెరలిటి మావటం. **జాతీయ ప్రతినిధి** (national delegate/ deputy/ representative) తెరలి(టి) పనుప. **జాతీయ పార్టీ** (national party) తెరలిటి ఏటం. **జాతీయ పొదుపు పథకం** (national savings' scheme) తెరలిటి పొదుపు ప్రావ. **జాతీయ పోటీలు** (national competition) తెరలిటి పోటీ లు. **జాతీయ ప్రాజెక్టు** (national project) తెరలిటి చేపట్టు. **జాతీయ ప్రాధికార సంస్థ** (national authority) తెరలిటి మణియోరు. **జాతీయ భద్రత** (national security) తెరలిటి పైలం. **జాతీయ భద్రతా సల హాదారు** (national security advisor) తెరలిటి పైలపు చేఁబల్కరి. **జాతీయ భావాలు** (nationalist sentiment) తెరలిటి మెదలాలు. **జాతీయ భాష** (national language) తెరలి(టి) నుడి/ వాయరం. **జాతీయవాద భావాలు** (nationalist sentiment) తెరలివాటు మెదలాలు. **జాతీయ మతం** (national religion) తెరలి(టి) కొల్వలి. **జాతీయవాదం** (nationalism) తెరలివాటు. **జాతీయవాద ఉద్యమం** (nationalist movement) తెరలివాటు మేహలి. **జాతీ యవాద కోణం** (nationalist angle/ perspective) తెరలివాటు రోక. **జాతీయవాద సంస్థ** (nationalist outfit/ organization) తెరలివాటు మైతి. **జాతీయవాద సందేశం** (nationalistic message)

తెరలివాటు వేగు. **జాతీయవాది** (nationalist) తెర లివాటి. **జాతీయ వార్తాపత్రిక** (national newspa-per) తెరలి(టి) కోటి-తరాంకు. **జాతీయ విద్య** (na-tional education) తెరలిటి నేర్మి. **జాతీయ విద్యా విధానం** (national policy on education) తెర లిటి నేర్మి పోఁగైవడి. **జాతీయ విధానం** (national policy) తెరలిటి పోఁగైవడి. **జాతీయ విపత్తు** (na-tional calamity) తెరలి(టి) ఎడ్డమి/ వేకరం. **జాతీయ విశ్వవిద్యాలయం** (national university) తెరలిటి ఎలనేర్మిలి. **జాతీయ విప్లవం** (national rev-olution) తెరలిటి వక్కళం. **జాతీయ వీరుఁడు** (na-tional hero) తెరలి(టి) దావరి. **జాతీయ వీరురాలు** (national hero - woman) తెరలి(టి) దావరిత. **జాతీయ వ్యవస్థ** (national system/ establish-ment) తెరలిటి అమరం. **జాతీయ** (national aff-airs) **వ్యవహారాలు** తెరలి(టి) మెలఁగరాలు. **జాతీయ సంస్థ** (national institution/ organization) తెరలిటి మైతి. **జాతీయ సమన్వయం** (national co-ordination) తెరలిటి సరిపొంతన/ఆవటం. **జాతీయ సమన్వయకర్త** (national coordinatoe) తెరలిటి సరిపొంతనకాను/ ఆవటకాను. **జాతీయ సమాఖ్య** (national federation) తెరలిటి దరికూటం. **జాతీయ సమావేశం** (national conference) తెర లిటి ప్రోకం. **జాతీయ సెలవు** (national holiday) తెరలిటి సెలవు. **జాతీయస్థాయి** (national level) తెరలి(టి) మట్టం. **జాతీయస్మారకం** (national mo-nument) తెరలిటి నెనవం. **జాతీయుఁడు** (a na-tional) తెరలివాను.

జాత్యభిమానం త్రేసుమక్కువ, త్రేసుకూర్మి. **జాత్యభిమాన రహితం** త్రేసుమక్కువమాలు.

జాత్యభిమాని త్రేసుమక్కువు.

జాత్యహంకారం/ జాత్యహంకారవాదం (racism) త్రేసు వాటు. **జాత్యహంకార విధానాలు** (racist policies) త్రేసువాటు పోఁగైవళ్ళు. **జాత్యహంకార ప్రవర్తన** (racist behaviour) త్రేసువాటు నడత/ నడవడి. **జాత్యహం కార ఉద్ఘాటన** (racist statement) త్రేసువాటు ఎసాట/ ఎసాటం.

జాత్యహంకారి (racist) త్రేసువాటి.

జానపదం (folk) బైతం. **జానపద కథ** (folk tale) బైత వాకువ. **జానపద కళలు** (folk arts) బైత చెకుం-దాలు. **జానపదగాథ** బైత వినిమి. **జానపద గేయం** (folk song) బైత పాట. **జానపద జీవితం** బైత బ్రదిమానం. **జానపద విద్యలు** (folklore) బైత నేర్మలు. **జానపద సంస్కృతి** (folk culture) బైత అలజందం. **జానపద సాహిత్యం** (folk literature) బైత వ్రాయాది.

జానపదుఁడు (peasant) బైతు. **జానపదురాలు** బైతు-రాలు.

జానుదఘ్నం (knee-deep) మోఁకాలిబంటి.

జాపకుఁడు/ జాపి (జపించేవాఁడు) అలవల్లెకాను.

జాబితా (list) బారుక.

గమనిక :- 'జాబితా' తెలుఁగు కాదు, అరబ్బీ మాట.

జాబు (letter) అంప. సా.మా. అనుప, అనుపాంకు. ('జాబు' ఉర్దూ).

జాము ముల్లుడు.

జారత్వం (adultery) మిండతనం. సా.మా. మిండ-ఱికం, మిండగం, చీఁకటి తప్పు, నల్లమేఁక తప్పు, ఱంకాట, ఱంకాటం, ఱంకు, వెలిచవి.

జారిణి చెడిప. సా.మా. దాట్లమారి, దిచ్చరి, పరచు, మిండెత, మిండలకోరి, అంకులాఁడి, అంకెత వెల్లాట-కత్తె.

జారుఁడు మిండ, మిండగాఁడు, మిండగీఁడు, మిండఁ-డు.

జాలీ వీడ్వాటు.

జాలీ వలంగి.

జాస్తి/ జాస్తీ పెచ్చు. సా.మా. ప్రెచ్చు, అవఘళం, ఆలం. (మిగితా సాటిమాటలకై చూ. అధికం).

గమనిక : 'జాస్తి' దక్షిణాది భాషల్లో తప్ప ఇంకెక్కడా కని-పించడం లేదు కనుక దీన్ని దేశ్యంగానే భావించి వాడుకో-వచ్చు.

జి

జింగి చూ. మంజిష్ఠ.

జిజ్ఞాస తెలఁగోర్కి. **జిజ్ఞాసువు** తెలఁగోరువు.

జిల్లా (district) వంటియం, వంటెం. **జిల్లా కార్యాల-యం** వంటియ కెల్సమిలి. **జిల్లా పరిషత్** వంటియ మావటం. **జిల్లా శాఖ** వంటియ లేట. **జిల్లా స్థాయి** వంటియ మట్టం.

జిహ్వాచాపల్యం నాలుక పీకుడు.

జీ

జీను (saddle) టంగు. సా.మా. టంగువారు.

జీమూత వృక్షం చూ. దేవతాళవృక్షం.

జీర్ణం, జీర్ణశక్తి (digestion) అఱుకువ.

జీర్ణ దేవాలయం బ్రల్లుగుడి. సా.మా. బ్రల్లుకోవెల.

జీర్ణరసాలు (gastric juices) అఱుగు-వెల్లాలు.

జీర్ణవ్యవస్థ అఱుకట్టు.

జీర్ణాశయం (digestion tract) అఱుగు నిఱం. సా. మా. అఱుగసిమి, అఱుగస్మి.

జీర్ణోద్ధరణ (renovation) మేల్కటం. **జీర్ణోద్ధరణ చేయు** (to renovate) మేల్కటించు. **జీర్ణోద్ధరణ కార్యక్రమం** (renovation programme) మేల్కటపు కానాటం.

జీవకం చూ. పీతసాలం.

జీవచ్ఛవం నడపీనుఁగు.

జీవజాలం మన్నాది.

జీవనం (life) బ్రదిమానం. **జీవన ప్రమాణాలు** (stan-dards of living) బ్రది-కొలమానాలు.

జీవన మాధుర్యం బ్రదిమాన(పు) తీయం.

జీవనశైలి/ జీవన సరళి బ్రతుకోజ.

జీవం మన్ని.

జీవనాధారం (livelihood) బ్రదుకానకం. సా.మా. మనికప్రాపు.

జీవనోపాధి (livelihood) బ్రతుకుతెరువు. సా.మా. మనోజ, మనుకలి.

జీవనోపాయం (livelihood) బ్రతుకు వెరవు.

జీవన్తిక[1] (Dendrophthoe falcata) బదనిక. సా. మా. ఎలింగ.

జీవన్తిక[2] చూ. సోమవల్లి.

జీవన్మృతి (brain death) నడసావు. **జీవన్మృతుడు** (brain-dead) నడకట్టె. సా.మా. నడపీనుఁగు, బ్రది-పీనుఁగు.

జీవశాస్త్రం (biology) మనికెఱిమి, మనికెర్మి. **జీవశాస్త్ర-వేత్త** (biologist) మనికెర్మివాను. **జీవశాస్త్రీయం** (bio-logical) మనికెర్మిటి.

జీవ సమాధి (బ్రతికి ఉండఁగానే సమాధి చేయడం) బ్రదిమూత.

జీవాత్మ మన్నితానుక(ము), సా.మా. మనుతానుక (ము).

జీవి (creature, livng being) మేఁదాల్పు. సా.మా. మనీకి.

జీవించు బ్రదిమానించు. సా.మా. బ్రదుకు, మను, మిడుకు.

జీవితం (life) బ్రదిమానం. సా.మా. బ్రదుకు, బ్రతుకు, మనిక, మనిమి, మన్మి.

జీవిత చరిత్ర (biography) బ్రదిమరం. **జీవిత చరిత్రకారుఁడు** (biographer) బ్రదిమరకాను. **జీవిత చరిత్ర సంబంధమైన** (biographical) బ్రదిమరాప.

జీవిత సహచరి (life companion) బ్రదింతోడు. సా.మా. బ్రదిమాన తోడు.

జీవిత సాఫల్యం (life achievement) బ్రదిమాన నిలుపేరికం.

జీవిత లక్ష్యం బ్రదిమాన లెప్పం.

జీవితాంతం బ్రదిమిబారు, బ్రదింబారు.

జీవితేశ్వరి బ్రదిమేలిత.

జీవితేశ్వరుఁడు బ్రదిమేలిక.

జు

జుగుప్స (అసహ్యం) **ఓత.** సా.మా. ఎఱబఱికం. ఎఱబరం, ఏవ, ఏవగింపు, చీదఱ, వాజ, సెగ్గు, సెగ్గం, సెగ్గింపు. ఓత.

జుగుప్సనీయం (abhorable) ఓయల్వి. సా.మా. ఎఱబఱపాదు, ఏవపాదు, చీదఱపాదు, వాజపాదు, సెగ్గపాదు,

జుగుప్సాకరం/ జుగుప్సావహం ఓతగొల్పు(వు). సా.మా. ఎఱబఱాప. ఏవగొల్పు, చీదఱగొల్పు.

జుగుప్సితం ఓయిదం. సా.మా. ఎఱబఱిదం, చీదఱిదం, సెగ్గిదం.

జూ

జూదం (dice – పాచికలాట) నెత్తం. సా.మా. అడ్డసాళులాట, కవఱలు. **జూదగాఁడు** నెత్తకాఁడు. **జూదపు పలక** పాళియ.

గమనిక: 'పాచికలు' తెలుఁగు కాదు.

జూనియర్ పిన్నారి. **జూనియర్ హోదా** పిన్నారం. సా.మా. పిన్నారి సపాట.

జె

జెండా (flag) టెక్కియం, టెక్యం, టెక్కెం. సా.మా. సిడెం, సిడి, మడికోల. (సమాసంలో పూర్వావయవంగా టెక్కి- టెకి- సిడి-) **జెండా వందనం** (flag–hoisting) టెకి-దండం **జెండా వందన కార్యక్రమం** (flag–hoisting ceremony) టెకిదండపు కానాటం.

జెల్ త్రేఁగుడు.

జే జై

జేగీయమానం సాయనవందం. సా.మా. సాయనపాదు.

జేబు (pocket) పొదెం, పొదియం.

జైజై హైహై.

జో

జోక్యం (interference/ intervention) చొఱకం. **జోక్యం చేసుకునే** (nosy/ meddlesome) చొఱక మారి. **జోక్యం చేసుకొనని** (non-nosy) చొఱకమాలు. **జోక్యదారు** (nosy/meddlesome) పూసుగొండి. సా. మా. చొఱకవాను. (వ్యతిరేకార్థకం :- **అజోక్యదారు** non-nosy - చొఱక-మాలువు). **జోక్యదారీ విధానాలు** (nosy/ meddle-some policies) చొఱకవాను పోఁగైవళ్ళు. (వ్యతిరేకార్థకం :- **అజోక్యదారీ విధానాలు** - non-nosy policies - చొఱకమాలు పోఁగైవళ్ళు).

జోడించు (to attach, to couple) జంటరించు. సా. మా. కవగించు, కవాయించు. **జోడించఁబడినది** జంటరిదం. సా.మా. కవగిదం, కవాయిదం.

జోడీ (couple) జంట. సా.మా. జంటతనం, జంటరం. **జోడీ కుదురు** జంట కుదురు.

గమనిక :- 'జోడు/ జోడించు/ జోడీ' తెలుఁగు కావు.

జోడు (pair) జంట. సా.మా. కవ, కవాది. **జోడుగుఱ్ఱాలు** జంట గుఱ్ఱాలు.

జోడెద్దులు జంటెద్దులు.

జోరు దూఁకుడు.

గమనిక :- 'జోరు' తెలుఁగు కాదు.

జోస్యం (prediction, forecast) కాఁబల్కు.

జోస్యాస్పదం (predictable) కాఁబల్కలవి. సా.మా. కాఁబల్కుపాదు. (వ్యతిరేకార్థకం - unpredictable - కాఁబల్కరిది. సా.మా. కాఁబల్కుపఱ).

జోస్యుఁడు కాఁబల్కరి.

జకార సంయుక్తారాదులు

జ్ఞప్తి (memory) గుఱుతు, గుర్తు. సా.మా. నెనపు.

జ్ఞాత (knower) ఎఱుఁగరి. సా.మా. తెలియరి.

జ్ఞాతం (known) ఎఱిఁగిదం, ఎఱింగిదం. సా.మా. తెలిదం.

జ్ఞాతి పాలికాఁపు.

జ్ఞానం (knowledge) ఎఱుక. సా.మా. తెలివిడి, తెలఁబాటు. **జ్ఞానరహితం** ఎఱుకమాలు. **జ్ఞానవైరాగ్యాలు** ఎఱుక-లేటములు. **జ్ఞానస్వరూపి/ జ్ఞానస్వరూపి** ఎఱుకానువరి.

జ్ఞాని ఎఱుకరి.

జ్ఞానేంద్రియం (sense organ) పసెన. **జ్ఞానేంద్రియ ప్రతిభ** పసెన-వలంతికం. **జ్ఞానేంద్రియ శక్తి** పసెనబ్రోము.

జ్ఞాపకం (reminiscence) గుఱుతు, గుర్తు. సా.మా. నెనపు, ఊల. **జ్ఞాపకం చేయు** (to remind) గుర్తు చేయు. సా.మా. నెనయించు, ఊల చేయు. **జ్ఞాపకానికి వచ్చు** (to remind) గుర్తుకు వచ్చు, గుర్తువచ్చు. సా.మా. తలఁపువాఱు.

జ్ఞాపిక (memento) నెనవందం.

జ్ఞేయం ఎఱుకపాదు. సా.మా. ఎఱుగల్వి.

జ్యేష్ఠపుత్త్రిక పెద్దకూఁతురు. సా.మా. తొలిచూలు బిడ్డ/పట్టి/పాఁప. **జ్యేష్ఠపుత్త్రుఁడు** పెద్దకొడుకు. సా.మా. తొలిచూలు. బిడ్డఁడు/పట్టి/పాఁపఁడు/కొడుకు. **జ్యేష్ఠత్వం** తొలువానికం. **జ్యేష్ఠసోదరుఁడు/ జ్యేష్ఠుఁడు** పెద్దన్న. సా. మా. తొలువాను.

జ్యేష్ఠాధికారం (Rule of Primogeniture – తల్లిదండ్రుల ఆస్తికీ, రాజ్యానికీ పెద్దకొడుకొక్కఁడే వారసుఁడనే ఆచారం) తొలువానఱికం.

జ్యేష్ఠా నక్షత్రం తాడి చుక్క.

జ్యేష్ఠపూర్ణిమ ఏరువాక నిన్నెల.

జ్యోతి వెలుఁగు. సా.మా. జిగిమి, జిగ్మి. (మిగితా సాటి మాటలకై చూ. కాంతి). **జ్యోతిఃస్వరూపం** జిగిమేను. **జ్యోతిఃస్వరూపుడు** జిగిమేని.

జ్యోతిశ్శాస్త్రం/ జ్యోతిష్యం (astrology) కాఁబల్కం, కాఁబల్కరం. **జ్యోతిశ్శాస్త్రవేత్త/ జ్యోతిష్కుడు** (astrologist) కాఁబల్కరి.

జ్యోతిష్మతి తీఁగె (Celastrus paniculatus) మానేరు. సా.మా. బావంజి.

జ్యోతిష్యం చెప్పు కాఁబల్కు.

జ్వరం (fever) వేఁకి. **జ్వరతీవ్రత** వేఁకి వేండ్రం. **జ్వర-పీడితుఁడు** వేఁకివేఁగువు.

జ్వరోన్మాదం (జ్వరం తీవ్రమయ్యాక తెలివి తప్పి పిచ్చి వాగుడు వాగడం) వేఁకి వెఱ్ఱి.

జ్వలించు రగులు, రవులు, రౌలు. సా.మా. ఎఱియు, కాలు, దరికొను, పొనలు, మెలఁకు, మండు, రాజు-కొను, వేగు. **జ్వలితం** రైలిదం. **జ్వలితుఁడు** రైలిదుఁడు.

జ్వాల (flame) రైలిక. సా.మా. మంట, ఎఱిత.

జ్వాలాముఖి (volcano) రౌలుమోరు, రౌల్మోరు.

ఝ

ఝంకారం జుముహోరు, ఝుముహోరు.

ఝంఝు (cyclone) కల్మెఱ. సా.మా. కల్మెఱా, కల్మె-ఱాయ్, కసరు.

ఝంఝూవాతం (hurricane) ఈదురుగాలి. సా.మా. దుమారం, ఓరుగాలి, హోరుగాలి.

ఝంటీ వృక్షం (Barleria prionitis) ములుగోరింట చెట్టు. చూ. ఝింటీ వృక్షం.

ఝూటలం (Schrebera swietenioides) మొక్కపు చెట్టు.

ఝూబకం (Tamarix indica) పక్కెచెట్టు.

ఝూము (a duration of 3 hours) ముల్లుడు.

ఝింటీ వృక్షం నల్లపూల గోరింట. చూ. సహావృక్షం & మహాసహ & శోణకం[2] & కురంటకం.

ట

టంకం (coin) నాణెం. సా.మా. తేగడ.

టంకశాల (mint – నాణేలు తయారుచేసే చోటు) నాణెకూటం, నాణ్యకూటం.

టన్నెల్ సొరంగం.

గమనిక : ప్రాఁత నిఘంటువులు సొరంగాన్ని వైకృతంగా పేర్కొంటూ 'సురంగం' అనే మాటని మూలంగా చూపుతు-న్నాయి. సొరంగపు వ్యుత్పత్తిని మఱచిపోవడమే అందుకు కారణం. సురంగమే సొరంగానికి సంస్కృతీకరణ. సొరంగం అనేది తెలుఁగు ధాతువైన 'చొఱు' (ప్రవేశించు) నుంచి వచ్చింది. దాని భావార్థకమైన 'చొఱక'మే కాలక్రమంలో సొరంగమైంది.

టి

టిప్పణం/ టిప్పణి (notes) విన్రాసు.

టీ

టీక (verbatim translation OR word–to–word meanings) మమ్మాట, మమ్మాటిక.

టీనేజ్ మలిపదులు. సా.మా. తరుపదులు, పదులు. **టీనేజర్** పదులారి.

టె

టెన్షన్ కంగారు.

టెర్రర్ హడలు, హడల్. **టెర్రరిస్ట్** (terrorist) హడ-ల్కాను.

టెలికాస్ట్ ఎడపఱపు. **టెలికాస్టర్** ఎడపఱపరి. **టెలికాస్ట్/ టెలికాస్టింగ్** ఎడపఱపం. **టెలికాస్టింగ్ కార్పొరేషన్** ఎడ-పఱపోరు.

టెలిఫోన్ కెడవల్కెన. **టెలిఫోన్ ఆపరేటర్** (కెడ)వల్కె-నారి. **టెలిఫోన్** (కెడ) పల్కెన కొఁగల్పం.

టెలివిజన్ ఎడపాన్ని.

టెలిస్కోప్ కెడసూపెన.

టెస్టర్ అరయలి.

టే

టేబిల్[1] (గళ్ళుగళ్లుగా గీచి సమాచారం ప్రదర్శించే పటం/ పట్టిక) గడిమాను.

టేబిల్[2] **/టేబుల్** (వ్రాయనూ చదవనూ పనికొచ్చే నాలు క్కాళ్ల చెక్కపలక) బల్ల.

టై

టైట్ బిగుతు. సా.మా. బిఱ్ఱు. **టైట్ నెస్** బిగి, బిగువు. సా.మా. లవణి, పిక్కటం.

టో

టోకరా ఇచ్చు (మోసం చేయు) సొడ్డుకొట్టు.

టోపీ నెఱడం.

టకార సంయుక్తాదులు

ట్యాక్స్-ఫ్రీ (tax-free) ఉంబళి. సా.మా. దుంబాల, పన్నస.

ట్రస్ట్ (ఒక తెఱఁగు సంస్థ) పరినమ్మిక. సా.మా. పరి-నమిక.

ట్రాన్స్ (ఒక రకమైన, స్పృహ తప్పిన అతీంద్రియ జ్ఞాన స్థితి) మ్రాలిక.

ట్రాన్స్ ఫార్మర్ విమార్వలి.

ట్వైన్ దారం మెలిదారం.

డ

డజన్ పరక.

డబాయించు ఓటించు. **డబాయింపు** ఓటింపు.

డమ్మీ (dummy) ఉదూతి.

డహువు చూ. లకుచం.

డా

డాకిని డగరిత, డగర్తె.

డాటా (data) తెలివందం. **డాటాసైన్స్** (data-sci-ence) తెలివందమెర్మి. **డాటాసైంటిస్ట్** (data-scie-ntist) తెలివందకాను.

డాక్యుమెంట్ వ్రాయాంకు. సా.మా. కరియాంకు. **డాక్యు-మెంటరీ ఫిల్మ్** కరియాంకటి తెఱాటం. **డాక్యుమెంటరీ ఎవిడెన్స్** వ్రాయాంకటి కరివందం.

డాల్ఫిన్ గండుమీను.

డి

డిండిమం రాయి-గిడిగిడి. సా.మా. రాగిడి.

డింభకం (larva) కూనిక.

డింభకుఁడు కొండిక. సా.మా. ఠింగణా, బుడత, బుడ తఁడు, బుజ్జాయి. **డింభకురాలు** కూన, చిఱుతుక, బుడత, బుజ్జాయి, ఠింగణి.

డిజైన్ కాగీటు. **డిజైన్ చేయఁదగినది** కాగీటుపాదు. **డిజైన్ చేయు** కాగీటు. **డిజైనర్** కాగీటరి. **డిజైన్డ్** కాగీటిదం. **డిజైన్ మీఁద ఆధారపడి ఉండేది** కాగీటానిదం.

డిగ్రీ[1] (భాగ) విల్క, విలుక.

డిగ్రీ[2] (university degree) మిదిక, మిదియ. సా.మా. మిది, మిదీ. **డిగ్రీ కాలేజి** (degree college) మిది-చదువరం. **డిగ్రీ-హోల్డర్** (degree–holder) మిదికారి. **డిగ్రీ ప్రదానం** (award of degrees) మిదీవి. **డిగ్రీ ప్రదానోత్సవం** (convocation – స్నాతకోత్సవం) మిదీవి వేఁడుక. సా.మా. చదువర్తి, చదువర్తి వేఁడుక.

డిన్నర్ (dinner) ఇర్లాను.

డిపాజిట్ ఇల్లడం.

డిస్క్ (disk) బిల్క.

డు

డుండుకం చూ. అరళు వృక్షం.

డే

డేక్సా/ డేగిసా చెరవం. సా.మా. బందడం, బందలం.

డేట్ లైన్ (dateline) తేదీబారు.

డేబ్రి (debris) రప్పాది, ఱప్పాది.

డై

డైనింగ్ టేబిల్ (dining table) ఎడ్డెన, ఎడెన.

డైరీ (దినచర్యాగ్రంథం) పొలాంకం.

డైరెక్ట్ (direct) సురసూటి. (వ్యతిరేకార్థకం :- అకసూటి = ఇన్‌డైరెక్ట్).

డైరెక్టర్ (director) క్రేఁగాను.

డో

డోల[1] చూ. నీలి.

డోల[2] (cradle) ఊయల, ఉయ్యాల.. సా.మా. తొట్టెల, తొట్లి, లాలి.

గమనిక : తెలుఁగులో పసిపిల్లలను పడుకోఁబెట్టే ఉయ్యాల వేఱు. పెద్దలు ఊఁగే ఉయ్యాల వేఱు. పసిపిల్లలు పడుకునే–దానికి 'తొట్లి' అనాలి. పెద్దలు ఊఁగేదానికి 'ఉయ్యాల' అనాలి. కానీ తెలుఁగువాళ్ళు రెంటినీ 'ఉయ్యాల' అనే అంటారు. ఇది సవరించుకోఁదగ్గ వాడుక.

డోలాయమానం (dilemma) ఊగిసలాట. సా.మా. గుంజాటన, దువ్వాట, దువ్వాటం.

డోలీ కావడిక.

డకార సంయుక్తాదులు

డ్రెయిన్ (drain) తూము. **డ్రెయినేజి** (drainage) తూపరాణ.

డ్రోన్ మిట్టెన.

ఢ

ఢంక/ ఢక్క (drum) డవిణ. సా.మా. వీరణం. **ఢంకా బజాయించు** డవిణ కొట్టు సా.మా. డవిణ మ్రోగించు.

త

తండులం చూ. విడంగం.

తంతి (wire, telegram) తీవేగు.

తంత్రం చిల్లం. **తంత్రశాస్త్రం** చిల్లమెరిమి. **తంత్రవేత్త** చిల్లమరి.

తంత్రిక చూ. సోమవల్లి.

తంత్రీరహితం (wireless) తీవమాలు.

తంత్రీవాద్యం (stringed instrument of music) తీఁగవాయిదం, తీఁగల వాయిదం. సా.మా. తీవాయిదం.

తందూరీ రోటీ (పెనం వాడకుండా నేరుగా నిప్పుల మీఁద కాల్చిన రొట్టె) నిప్పటి. సా.మా. నిప్పట్టు.

తంద్ర ముచ్చిలిపాటు.

తంబురా (lute) దండియ.

తగాదా తగవు. చూ. కలహం.

తటస్థం (neutral) ఊతలి. సా.మా. నడిమింటి, నడివాటం. **తటస్థత** (neutrality) ఊతలికం. సా.మా. ఊతలిమి, ఊతలితనం. **తటస్థ పక్షం** ఊతలి ఏట. **తటస్థరాజ్యం** ఊతలి మన్నియం/ మన్యం. **తటస్థవాదం** ఊతలివాటు. **తటస్థవాది** ఊతలివాటి. **తటస్థ వైఖరి** ఊతలి వాల్కం.

తటస్థించు (to coincide) తారసించు, తారసిల్లు.

తటస్థుఁడు ఊతటి. సా.మా. ఊతలీఁడు, ఊతలీను. ఊతలివాను. **తటస్థురాలు** ఊతటి. సా.మా. ఊతలిత.

తత్త్వం (philosophy) కాకడ. **తత్త్వచింతన** కాకడి నెఱింపు. **తత్త్వజ్ఞానం** కాకడె-ఱుక. **తత్త్వజ్ఞాని/తత్త్వదర్శి/తత్త్వద్రష్ట** (philosopher) కాకడారి. **తత్త్వబోధ/ తత్త్వోపదేశం** కాకడ దరివల్కు. **తత్త్వబోధకుఁడు/ తత్త్వోపదేష్ట** కాకడ దరివల్కరి. **తత్త్వవిచారణ** కాకడ నెఱింపు. **తత్త్వవిద్య** కాకడ నేర్మి. **తత్త్వశాస్త్రం** (philosophy) కాకడెర్మి. **తత్త్వశాస్త్ర పట్టా** కాకడెర్మి మిదిక. **తత్త్వశాస్త్ర పట్టభద్రుఁడు** (philosophy graduate) కాకడెర్మి మిదికారి. **తత్త్వశాస్త్ర విద్యార్థి** కాకడెర్మి నేరువాను. **తత్త్వసంబంధమైన** (philosophical) కాకడి. **తత్త్వసారం** కాకడ చేవం. చూ. తాత్త్వికం.

తత్త్వాన్వేషకుఁడు/ తత్త్వాన్వేషి కాకడ గాలనారి/ గాలింపరి. **తత్త్వాన్వేషణ** కాకడ గాలన.

తత్త్వాలు కాకడ పాటలు.

తదియ ముచ్చక.

తదేకం అదిమట్టు, ఆయితట్టు. **తదేక దృష్టి** (staring) అదిమట్టు చూపు/ చూడ్కి. **తదేక దీక్ష** అదిమట్టు మేగలి.

తదేక దీక్షితుఁడు అదిమట్టు మేగలివాను/ మేగలీను.

తదేక నిష్ఠ అదిమట్టు ప్రాదు. **తదేక లక్ష్యం/ ధ్యేయం/ గమ్యం** అదిమట్టు లెప్పం.

తద్దినం సమాటి. **తద్దినపు తంతు** సమాటి తతం. **తద్దిన పురోహితుఁడు** సమాటి మిడియారి. **తద్దిన భోజనం** సమాకడి.

తనఖా చూ. తాకట్టు.

తనయుఁడు కొడుకు. సా.మా. మావీను.

తనిఖీ (scrutiny) అయిచూడ్కి. **తనిఖీ అధికారి** (scrutinizing officer) అయిచూడ్కి మణియారి. **తనిఖీ చేయఁదగిన** (scrutable) అయిచూడల్వి. **తనిఖీ చేయఁబడిన** (scrutinized) అయిచూడ్కిదం. **తనిఖీ చేయు** (scrutinize) అయిచూడ్కి జరుపు. **తనిఖీ చేసే వాఁడు** (scrutinizer) అయిచూడ్కికాను.

తనువు చూ. కాయం. **తనువు చాలించు** మేను దొరఁగు.

తన్మయం లాహిటి. **తన్మయత్వం** లాహిటికం. **తన్మయ స్థితి/ తన్మయావస్థ** లాహిటి నిల్క. **తన్మయుఁడు** లాహిటి. సా.మా. లాహిటీను. **తన్మయురాలు** లాహిటిత.

తన్మాత్ర పసిదం. **తన్మాత్రలు** పసిదాలు.

వివరణ : శబ్ద, స్పర్శ, రస, రూప, గంధాల్ని తన్మాత్రలంటారు. ఇవి ఒంట్లోని ఇంద్రియాలకి అనుభవించఁదగ్గ విషయాలు. ఇంద్రియాల చేత పసిగట్టఁబడేవి పసిదాలు.

తపన (drive) ఆరాటం. **తపనపడు** ఆరాటపడు.

తపశ్శక్తి/ తపోబలం మండ్రమోపకం. సా.మా. మండ్రపు బ్రోము. **తపస్సు** మండ్రం. **తపస్వి** మండ్రవాను. **తపస్సు చేయు** మండ్రమాడు.

తపించు తహతహలాడు.

తపోధనం మండ్ర(పు) కలిమి. **తపోధనుడు** మండ్రవాను. **తపోభంగం** మండ్రంపాడు. **తపోవనం** మండ్రపు కోన. సా.మా. వరలాణం, వర్లాణం.

తమస్సు/ తమోగుణం చిమారం. సా.మా. చిమ్మారం, చిమారు కాకడ.

తమాలవృక్షం (Garcinia xanthochymus) చీఁకటి మాను. సా.మా. ఇరవుమామిడి.

తమాషా (fun) వేఁడుక. సా.మా. చోద్యం, ఒల్లెక్క.

తమోగుణ సంపన్నుఁడు/ తమోగుణాఢ్యుఁడు/ తమోగుణ పూరితం చిమారి. **తమోగుణ సంపన్నురాలు** చిమారి చిమారిత.

తయారీ (product) సయారి. సా.మా. వానిదం.

తయారు[1] (ready – సిద్ధం, సంసిద్ధం, సన్నద్ధం అనే అర్థంలో) ఆయితం. సా.మా. సైపాటి. **తయారగు** (ముస్తాబగు అనే అర్థంలో) తీరుకొను.

తయారు[2] (manufacturing అనే అర్థంలో) వానకం. సా.మా. సయారం. **తయారు చేయు** వాను. సా.మా. సయారించు. **తయారు చేసేవాఁడు** (manufacturer) సయారకాను. సా.మా. వానరి. **తయారు చేసే చోటు** (factory/ foundry – కర్మాగారం) వానిలి. సా.మా. వానుప్రాకం, సయారిలి, సయార్లి. **తయారు చేసే యంత్రం** వానుమర, వాన్మర.

తరంగం కెఱటం. సా.మా. అక్కలి, అల, కఱుడు, కఱడం, దొరగడ, నెత్తఱి. (**మహాతరంగం** = పోఁతు కెఱటం ; **చిన్న తరంగం** = పెంటి కెఱటం).

తరగతి (class) తరఁగది.

గమనిక :- 'తరగతి' ఎందుకో సంస్కృతీయంగా విద్యావంతులలో ప్రచారమైంది. బహుశా చివరిలో 'గతి' అని ఉండడం వల్ల కావచ్చు. ఈ పొఱపాటు అభిప్రాయాన్ని సరిదిద్దడానికి గానీ, ఈ అర్థంలో ఓ క్రొత్త సంస్కృత మాటని పుట్టించడానికి గానీ మన పండితులెప్పుడూ ప్రయత్నం చేసినట్లు కనపడదు. వారు కూడా అది సంస్కృతీయమనే పొఱపాటు భావనలో ఉండడం వల్ల కావచ్చు. కాని ఇలాంటి మాట సంస్కృతంలో ఎక్కడా ఎప్పుడూ లేదు. ఇది పూర్తిగా తెలుఁగు మాటయే. ఇందులో కనపడే 'గతి' వాస్తవంగా 'గది' (room). 'తరం' అంటే అచ్చతెలుఁగులో వరుస. తరం + గది = తరం గది = వరుస గది. అంటే పిల్లల స్థాయిని బట్టి వరుసగా ఏర్పఱచిన గది. ఇదే తరువాతి కాలంలో తరఁగది → తరఁగది → తరగతి అయింది.

తరణి వృక్షం చూ. సహావృక్షం.

తరహా (type of, kind of) తెఱఁగు.

తరాజు (త్రాసు) తూవలి.

తరించు సేసరిల్లు. **తరింపఁజేయు** సేసరించు.

తరుణం అదను.

గమనిక : 'తరుణం' తెలుఁగు 'తఱి' కే సంస్కృతీకరణ కావచ్చు. తరుణానికి సంస్కృతంలో సరైన వ్యుత్పత్తి కనిపించడం లేదు.

తరుణి ఉవిద.

గమనిక : "యువతి ప్రకృతి, ఉవిద వికృతి" అని మన పుస్తకాల నిండా వ్రాసేశారు. కాని 'ఉవిద' అలా రాలేదు.

'ఉగం' అంటే అచ్చతెలుఁగులో ఆయుష్షు. అది కలిగినది ఉవిద. (←ఉగ + ఇత). ఆయుష్మతి / చిరంజీవిని అని అర్థం. స్త్రీకి మఱో అచ్చతెలుఁగు పర్యాయపదమైన 'ఉగ్మలి' కి కూడా ఇదే మూలం.

తరుణుఁడు (young man) పరువాను. సా.మా. కోడెకాను.

తర్కం (logic) కతన. సా.మా. కతింపు. **తర్కబద్ధం** (logical) కతనసరి, కతనాటి. **తర్కవిద్య** (discipline of logic) కతననేర్మి. **తర్కవిద్యార్థి** కతన నేరువు. **తర్కవిరుద్ధం** కతనెదిరి. **తర్కశాస్త్రం** (science of logic) కతనెరిమి. కతనకట్టకం. **తర్కశాస్త్రవేత్త/ తర్కవేత్త** (logician) కతనెర్మివాను. సా.మా. కతనతెలి. **తర్కశాస్త్రానుసారం** కతనెర్మివైని.

తర్కశాస్త్రీయం కతనెర్మిటి.

తర్కారీ వృక్షం (Premna latifolia) తక్కిలిచెట్టు. సా.మా. కొండమంగ, నవురుచెట్టు, నెల్లిచెట్టు.

తర్కించఁదగనిది (above logic) కతనావలి. సా.మా. కతించరిది. **తర్కించఁదగినది** కతనపాదు. సా.మా. కతించల్వి.

తర్కించు (to reason out) కతించు.

తర్కించేవాఁడు కతనారి. సా.మా. కతింపరి.

తర్జన భర్జనలు మల్లగుల్లాలు.

తర్జించు (to threaten) బెదిరించు. సా.మా. వెఱపించు, జడిపించు, దడిపించు, పంగించు.

తర్జుమా (చూ. అనువదించు)

తర్పణం/ తర్పణ ప్రదానం నీరువిడుపు. సా.మా. నీర్విడుపు. **తర్పణ ప్రదాత** నీరు విడువరి.

తర్పయిత (తృప్తిపఱిచేవాఁడు) తనుకాఁడు.

తలం (plane or surface) పయం.

గమనిక : సంస్కృతంలో తలానికి అఱిచేయి అని అర్థం. ఇక్కడ తెలుఁగు అర్థాన్నే తీసుకోవడం జరిగింది.

తస్కరణ (pilfering) దొంగతనం. సా.మా. అంకింపు, కాఁజేత, నాచిక, మ్రుచ్చిమి, మ్రుచ్చిలి, మ్రుచ్చిలిక, మ్రుచ్చిలితనం, లంకింపు, లంకించుకోలు, వెరజు, సడపు.

తస్కరించు (to pilfer) దొంగిలించు. సా.మా. అంకించు, కాఁజేయు, నాచు, మ్రుచ్చిలించు, లంకించుకొను, వెరజు, సడపు. **తస్కరితం** (pilferage) కాఁజెయ్దం. సా.మా. అంకిదం, నాచిక, మ్రుచ్చిలిదం, లంకిదం వెరజు, సడిపిదం. **తస్కరుఁడు** దొంగ. సా.మా. కాఁజేతరి, నాచి, మ్రుచ్చు, వెరజుకాఁడు

గమనిక :- 'తస్కర' శబ్దం సంస్కృతీకరించఁబడ్డ తెలుఁగు మాటయే కావచ్చు. దీనికి, ఈ అర్థమే గల 'టక్కరి, తక్కిడి' అనే తెలుఁగుమాటలు మూలం కావచ్చు. 'తస్కర' శబ్దానికి సంస్కృతంలో సంతృప్తికరమైన వ్యుత్పత్తి దొరకడం లేదు.

తహసీలు ఏర్విక.

తక్షణం వెనువెంట, వెనువెంటనే. (సమాసంలో). వెనువంటి. సా.మా. అప్పటికప్పుడు. **తక్షణ చర్య** వెనువెంటి చైది. **తక్షణ చికిత్స** వెనువెంటి మాన్పం. **తక్షణ స్పందన** వెనువెంటి క్రాలిక. **తక్షణ ప్రతిస్పందన** వెనువెంటి మారుక్రాలిక. **తక్షణ సమాచారం** వెనువెంటి తెలిమానం. **తక్షణ సహాయం** వెనువెంటి బాసట.

తా

తాంబూలం తములం. సా.మా. వీడియం, వీడ్యం, వీడెం. **తాంబూల పాత్ర** తబుకు.

గమనిక : సంస్కృతంలో వాస్తవంగా 'తాంబూలం' అనే మాట లేదు. అది 'తమలం' అనే తెలుఁగుమాటకే సంస్కృతీకరణ. 'తమల'మనే మాటకి మూలం 'ఉమ్మి' అని అర్థమిచ్చే తెలుఁగు

మాట 'తమ్మ. దీనికి బహువచనంలో 'లు' చేరఁగా ఏర్పడ్డ రూపం 'తమ్మలు'. ఆ 'తమ్మలు' కే 'అమ్' ప్రత్యయం చేర్చఁగా తమ్మలం → తమలం' అయింది. దాన్నుంచి 'తమలపాఁకు' (తములపు + ఆఁకు) అనే మాట కూడా పుట్టింది. 'తమ్మ'కి సంబంధించిన మఱో మాట 'తమ్మపడిగ' (spittoon – ఉమ్మివేసే తొట్టె).

అలాగే 'వీడెం' కూడా తెలుఁగు మాటయే. కానీ దాన్ని కూడా మన కవిపండితులు 'వీటీ/వీటికా' అని సంస్కృతీకరించారు. ఈ సంస్కృతీకరణలు వేటికీ కూడా క్రీ.శ. 6 – 7 శతాబ్దాలకు ముందు వ్రాయఁబడ్డ సంస్కృత పురాణేతిహాసాల్లోనూ, కావ్యాల్లోనూ, నిఘంటువుల్లోనూ ప్రయోగాలు కనిపించవు. వీటికి సంస్కృతంలో సంతృప్తికర వ్యుత్పత్తులు లేవు. వీటన్నిటినీ తెలుఁగు నుంచే (తెలుఁగు పేరు ఎత్తకుండా) తీసుకున్నారనేది తేఁటతెల్లం. మన సాహిత్యమంతా ప్రక్షిప్తాల మయం గనుక ఏ శ్లోకం ఎప్పుడు చేర్చారో చెప్పడం కూడా కష్టమే.

తాకట్టు (mortguage) కుదువ. సా.మా. అగావు.

తాజా[1] (fresh – తిండిపదార్థాల విషయంలో) నేవళం.

తాజా[2] (latest – సంఘటనలూ, పరిణామాలూ, సమాచారమూ) క్రొచి.

తాఖీదు (show–cause notice) గదమాంకు.

తాత్కాలికం (temporary or momentary) తఱి-యం. సా.మా. ఎడరి, ఆపటి, ఆసరి, ఆసరికి, ఆసర్కి. **తాత్కాలిక ఉద్యోగం** తఱియ(పు) కొలువు. **తాత్కాలిక ఉద్రేకం** తఱియ(పు) ఒడికారం. **తాత్కాలిక ఏర్పాటు** తఱియ(పు) ఏర్పాటు. **తాత్కాలిక నియామకం** తఱియ-(పు) కోల్గారం. **తాత్కాలిక భావోద్వేగం** (momentary emotion) తఱియ(పు) ఎసరేఁక. **తాత్కాలిక వైభవం** తఱియ(పు) పరిఢవం.

తాత్త్వికం (philosophical/ metaphysical) కాకడి. **తాత్త్విక అర్థం** కాకడి తెల్లం. **తాత్త్విక అనుభవాలు** కాకడి ఔపొందులు. **తాత్త్విక అన్వేషణ** కాకడి గాలన. **తాత్త్విక గ్రంథం** కాకడాంకం. **తాత్త్విక చర్చ** కాకడి ఒఱ-పాట. **తాత్త్విక ధోరణి** కాకడి వాల్కం. **తాత్త్విక ప్రశ్న** కాకడి మల్క. **తాత్త్విక పునాది/ ప్రాతిపదిక/ భూమిక** కాకడి నిలుమట్టు. **తాత్త్విక భాష్యం** కాకడి తాఁబల్కు. **తాత్త్విక రహస్యం/ నిగూఢం** కాకడి గుట్టు. **తాత్త్విక వాతావరణం** కాకడి కరోలి. **తాత్త్విక వాదోపవాదాలు** కాకడి వావాటులు. **తాత్త్విక వాసనలు** కాకడి పారువలు. సా.మా. కాకడి లోఁజందాలు. **తాత్త్విక సత్యం** కాకడి నిక్కువం. **తాత్త్విక సమాధానం** కాకడి మార్పలుకు/ మారుపల్కు. **సాంగత్యం** కాకడి తోఁగాపం. **తాత్త్విక సాహిత్యం** కాకడి వ్రాయాది. **తాత్త్వికుఁడు** కాకడారి.

తాత్పర్యం లోవారిక.

తాదాత్మ్యం చూ. తన్మయత్వం.

తాపం కాఁక, క్రాఁక. సా.మా. ఉడుకు, తెర్లిక, వెమ్ము, సెగ.

తాపత్రయం వెంపర్లాట. **తాపత్రయపడు** వెంపర్లాడు.

తాపస వృక్షం చూ. ఇంగుదీ వృక్షం.

తాపిచ్ఛం చూ. తమాలవృక్షం.

తామసం (పట్టరాని కోపం) అచ్చలం. **తామసికుఁడు/ తామసుఁడు** చిమారి. **తామసించు** (పట్టరాని కోపంతో చిందులు త్రొక్కు) అచ్చలించు.

తాయత్తు/ తావీదు (talisman) బడిసి.

తారతమ్యం వాసి.

తారకం కడఁజేర్చువు. **తారక నామం** కడఁజేర్చు పేరు. **తారక మంత్రం** కడఁజేర్చు వల్లరం.

తారస్థాయి (చప్పుళ్ళ విషయంలో) లాసిమట్టం.

తారాపథం (galaxy) మిలారగం, మిలార్గం. చూ. ఆకాశం.

తార్కికం (logical) కతనసరి. సా.మా. కతనాటి. **తార్కిక పర్యవసానం** (logical consequence) కతనాటి తరుకౌట/ తరుకౌటం. **తార్కికవాదం** కతనాటి వాటు.

తార్కికుఁడు (logician) కతనారి, సా.మా. కతిం-పరి.

తాలువు (palate) దౌడ, దవడ. సా.మా. కటమర, కట్మర, పడత, పణత.

తాలవ్యం (palatal) కటమరం, కట్మరం.

తాలవ్యాక్షరం (palatal) కట్మర వ్రాయి.

గమనిక : తాలువులంటే దౌడలు. వాటియందు పుట్టే అక్షరాలు తాలవ్యాలు. అంటే – ఇ, చ, ఛ, జ, ఝ, ఇ, య, శ అనే ఎనిమిది అక్షరాలు. కటమరలన్నా దౌడలే.

తాలూకా పాయకట్టు.

తాలూకు (related to, concerning) యొక్క, వైపు, సా.మా. -కి చెందిన, తౌలాప.

తాళం[1] (సంగీతంలో) లట్టువ.

తాళం[2] (padlock) బీగం. సా.మా. దుత్తె, పోల.

తాళపు చెవి (key) తీజు.

తి

తింత్రిణి (Tamarindus indica) చింతచెట్టు.

తిందు వృక్షం (Diospyros malabarica) తుమికి చెట్టు.

తితిక్ష (stoicism) ఓరిమి, ఓర్మి. సా.మా. ఓరుపు, ఓర్పు, తాళిక, తాలిమి, తాల్మి, తాళిమి, తాళ్మి, సైఁపు, సైఁపం, సైరణ.

తితిక్షువు (stoic) ఓర్చువు. సామా. తాళువు, సైపఁరి, సైరణవాను, సైరింపరి.

తిత్తి (తోలుసంచి) తణగం.

గమనిక: తిత్తి 'దృతి' కి తద్భవం.

తిథి ప్రోదు/ ప్రోదం. **తిథి-వార-నక్షత్రాలు** ప్రోదు-హేడ-మిలారాలు.

తినిశం (Ougeinia oojeinensis) నెమ్మిచెట్టు.

తిమింగలం (whale) బ్రమ్మీను. సా.మా. వెడమీను, ప్రామంటియం, ప్రామంటెం.

తిరస్కరణ చూ. తిరస్కారం.

తిరస్కరణీయం త్రోసిపుచ్చలవి. సా.మా. పచారణపాదు, పొల్లపాదు, మురళపాదు.

తిరస్కరించు (to reject) త్రోసిపుచ్చు. సా.మా. త్రోపుసేయు, త్రోసివేయు, మురళించు, అతకడఁచు, ఎగనూఁదు, ఓరగించు, కడకొత్తు, తూలగించు, దిగనాడు, దూటిపుచ్చు, నుసుగు, పగటు, పచారించు, పోనాడు, పొల్లసేయు.

తిరస్కర్త మురళకాను.

తిరస్కారం (rejection) త్రోసిపుచ్చు. సా.మా. మురళం, త్రోపుసేత, ఎగనూదకం, ఎగనూదిక, ఓరగం, ఓరగింత, ఓరగింపు, తూలగం, తూలగింత, తూలగింపు, దిగనాట, దిగనాటం, దూటిపుచ్చు, నుసుగు, పగటు, పచారణ, పోనాట, పోనాటం, పొల్లసేత, రాకొట్టు.

తిరీటం (Symplocos cochinchinensis) తెల్ల లొద్దుగు చెట్టు.

తిరోగమనం/ తిరోగతి (retrogression) వెనుకంజ. సా.మా. తలారం, పెడమర్లిక. **తిరోగమనవాదం** తలార-

వాటు. **తిరోగమనవాది** తలారవాటి. **తిరోగమన శక్తులు** తలార బ్రోములు.

తిరోగామి వెనుకంజరి. సా.మా. తలారకాను.

తిర్యక్కు (horizontal being - అడ్డవాటంగా నిలఁబడి నాలుఁగు కాళ్ళ మీఁద నడిచే జీవి) అడాప. సా.మా. పఱపి.

తిర్యగ్ జన్మ పఱపి పుట్టువు. తిర్యగ్ జీవి పఱపి మనీకి.

తిలకం (vermilion) బొట్టు. సా.మా. చుక్క, ఒసుగు, కావు, సూకం.

తిల తర్పణాలు/ తిలోదకాలు నూవాఱికలు.

తిల్వం (Symplocos cochinchinensis) తెల్లలొద్దుగు చెట్టు.

తివాసి నడపట్ట, నడపట్టా. సా.మా. పచ్చం.

గమనిక :- 'తివాసి/తివాచి' తెలుఁగు కాదు.

తిష్యఫల చూ. ఆమలకి.

తీ

తీక్ష్ణం వేండ్రం. **తీక్ష్ణకాంతి** వేండ్ర(పు) వెలుఁగు. **తీక్ష్ణ దృక్కు** వేండ్రపు చూడ్కి/ చూపు.

తీరం ఒడ్డు. సా.మా. ఉద్దరి, దరి, కర, గట్టు, ఎడగడ్డ, సాగడ్డ.

తీరువా (tax) పలసం, పలచం. సా.మా. బేడిగ.

గమనిక :- 'తీరువా' తెలుఁగు కాదు.

తీర్థం కోవెల్లం. **తీర్థ ప్రసాదాలు** కోవెల్ల-వందాలు. **తీర్థమాడు** కోనోల చేయు. **తీర్థయాత్ర** కోదెర్లం. సా.మా. కోదర్లిక.

తీవ్రం (acute, intensive, serious) తీండ్రం. సా.మా. ముమ్మరం. **తీవ్రత** (acuteness, intensity, seriousness) తీండ్రం. సా.మా. ముమ్మరకం, పెచ్చరం.

తీవ్ర పదజాలం తీండ్ర(పు) మాటోలి.

తీవ్ర పరిస్థితి తీండ్ర(పు) ఐనిల్క.

తీవ్రబాధ తీదీపు.

తీవ్రవాదం (terrorism) హడల్కానికం. **తీవ్రవాది** (terrorist) హడల్కాను.

తీవ్రశైలి తీండ్ర(పు) తీరు.

తీవ్రస్థాయి తీండ్రమట్టం. సా.మా. ముమ్మర మట్టం.

తీవ్ర హెచ్చఱిక తీండ్ర(పు) హెచ్చఱిక.

తు

తుండికేరి చూ. కార్పాసి.

తు.చ. తప్పకుండా పొల్లుపోకుండా. సా.మా. బీరుపోకుండా.

తుచ్ఛం అటారు. **తుచ్ఛత్వం** అటారం. చూ. నీచం.

తుచ్ఛుఁడు పాదలి. సా.మా. తఱ్ఱ, క్రించువాను. **తుచ్ఛురాలు** అటారిత. సా.మా. పాదలిత, తఱ్ఱెత, క్రించురాలు, క్రించిత.

తుత్థ చూ. నీలి.

తుపాకి (gun) సిక్రోవి. సా.మా. గుంటెం, గుంటియం, గుంటిక్రోవి, బుసక్రోవి. **తుపాకి మనిషి** (gunman) సిక్రోవీను.

తుఫాను (cyclone) కల్మెఱ. సా.మా. కల్మెఱా, కల్మెఱాయి, కల్మెఱాయ్.

గమనిక : 'తుఫాను, తుపాను' తెలుఁగు కావు.

తురాయి తలాటం.

తురీయాశ్రమం కడపావంచం. **తురీయాశ్రమ స్వీకారం** కడ-పావంచ సోరణ.

తురీయాశ్రమి కడ-పావంచి.

తులనాత్మకం (comparative) పోల్చుడు. **తులనాత్మక విశ్లేషణ** (comparative analysis) పోల్చుడు విరలింపు. **తులనాత్మక సాహిత్యం** (comparative literature) పోల్చుడు వ్రాయాది. **తులనాత్మక సాహిత్య విభాగం/ శాఖ** (department of comparative literature) పోల్చుడు వ్రాయాది లేట.

తులసి (Ocimum canum) గంగెర. సా.మా. గగ్గెర. చూ. పర్ణాసం.

తుల్యం (equal) సాటి. సా.మా. సరిసాటి, ఎన, ఈడు , ఎన, దీటు.

తువాల/ తువాలు (towel) తుండు, తుండుగుడ్డ. సా.మా. తుంటెం.

తుషం చూ. విభీతక వృక్షం.

తూ

తూణీరం (quiver) అమ్ముల పొది, అంబుల పొది. సా.మా. అంపదొన, అంపొది, పాణివడం, బత్తళిక.

గమనిక: తూణీరానికి దేశిమాటగా పూర్వ నిఘంటువుల్లో ఇవ్వఁబడ్డ 'తరకసం' తెలుఁగు కాదు.

తూద వృక్షం/ తూల వృక్షం చూ. క్రముకం[3].

తూష్ణీంభావం (silence, indifference) పాలారిక.

తూష్ణీంభావి పాలారువు. చూ. ఉదాసీనం.

తృ

తృణధాన్యం గరి దవసం. సా.మా. గరిబూసం.

తృణప్రాయం గరిపాటి. సా.మా. కసవంటి.

తృణశూల్యం చూ. మల్లిక.

తృణీకరించఁదగినది గరించలవి.

తృణీకరించు గరించు. సా.మా. గరిపాటించు, కసవించు, కసపాటించు.

తృణీకరించే వాఁడు గరిపాటికాను.

తృణీకారం గరింపు.

తృణీకృతం గరించిదం.

తృతీయ ప్రకృతి (transgender) ఎడక్రచ్చ, ఎడక్రత్స,

తృష్ణ ఆబ. సా.మా. గొద, దగ, దూప.

తృష్ణాళువు ఆబవాను.

తే

తేజం మిసారం. సా.మా. మిస, మిసిక, మిసిమి, మిస్మి.

తేజని చూ. మూర్వ.

తేజఃపుంజం మిసిమిజొంపం. సా.మా. మిసారజొంపం. మిసిమీరం, మిస్మీరం. **తేజస్వి** మిసారి. సా.మా. మిసి, మిసిమివాను, మిస్మివాను. **తేజస్విని** మిసారిత. సా.మా. మిసిమిత, మిస్మిత. **తేజస్సు** చూ. తేజం.

తేజోమయం మిసారు. సా.మా. మిస్మికలగం, మిస్మినింటం, మిసిమిటి, మిస్మిటి. **తేజోమయుఁడు** మిసిమేని. సా.మా. మిసిమేనరి. **తేజోమయురాలు** మిసిమేనిత. **తేజోరాశి** మిసారప్రోక. సా.మా. మిసారమేట. మిసారవామి.

తై

తైలం (oil) నూనె, నూనియ. సా.మా. చమురు. **తైలాభిషేకం** చమురోల.

తో

తోయపిప్పలి నీరుపిప్పలి.

తోరం మడినూలు.

గమనిక :- 'తోరం' అనేది, తెలుఁగు 'దారానికి' అనుకరణగా పండితులు చేసిన సంస్కృతీకరణ కావచ్చు ఈ మాటకు సంస్కృతంలో సరియైన వ్యుత్పత్తి కనిపించడం లేదు.

తోరణం (gateway) కమ్మిమాను, కమ్మాను. సా.మా బిబ్బి, బిబ్బీ.

గమనిక : చెక్కతో చేసిన ప్రతి వస్తువుకీ 'మాను' అనే మాటని పరావయవంగా చేర్చడం ప్రాచీన తెలుఁగులో కనిపిస్తుంది. ఉదాహరణకి 'ఱెక్కమాను' మొ॥వి.

తకార సంయుక్తాదులు

త్యజించు (to renounce) మాల్కొను. సా.మా. వక్కరించు.

త్యాగం (sacrifice, renunciation) మాల్కోలు. సా.మా. లాడి, వక్కరం. **త్యాగం చేయు** (to sacrifice) లాడించు. **త్యాగధనుఁడు/ త్యాగి** మాల్కోలరి. **త్యాగ ఫలం** మాల్కోలు పంట(కం).

గమనిక :- తెలుఁగు నిఘంటువులలో త్యజించడానికీ, త్యాగానికీ చాలా మాటలిచ్చారు. కాని అవేవీ 'త్యాగం' అనే సంస్కృత పదానికి సరైన సమార్థకాల వలె కనిపించక పోవడం చేత ఇక్కడ ఇవ్వడం లేదు.

త్యాజ్యం మాల్కోలుపాదు. సా.మా. వక్కరపాదు.

త్రయం (trio, triumvirate) మున్నంగి.

త్రయార్షేయం (ముగ్గురు ఋషులు మూలపురుషులుగా గల గోత్రం) ముప్వరలాత.

త్రయోదశి పన్నుఁడుక.

త్రాసు తునికోల. సా.మా. తూనికకోల, కుడుక, దడకోల, వ్రేఁకోల.

గమనిక: 'త్రాసు' తెలుఁగు కాదు.

త్రికం (వెన్నెముక చివరి పూస) ముత్స. సా.మా. ముస,

త్రికోణం (triangle) ప్రంగం.

త్రికోణాకారి (traingular) ప్రంగాప. సా.మా. ప్రంగానువ.

త్రిగుణాలు ముత్తనరాలు.

త్రిపాది ముక్కాలి.

త్రిపుట/ త్రిభండి (Operculina turpethum) తెల్లతెగడ.

త్రిమూర్తి స్వరూపుఁడు ముప్వేరమరి. సా.మా. ముప్వేరమేని, ముప్వేరి.

త్రిమూర్తులు ముప్వేరములు. సా.మా. ముప్వేలుపులు, ముప్వేల్పులు.

త్రివృత్/ త్రివృత చూ. త్రిపుట.

త్రిశంకు స్వర్గం (ఎటూ కాని పరిస్థితి) ఎటమటం.

త్రిశూలం (trident) ముమ్మొన, ముమ్మొనవాలు. సా.మా. మోన. మోనవాలు. **త్రిశూలధారి** మోనరి, మోనారి. సా.మా. మోనఁదాల్పు.

త్రిస్థలీ యాత్ర (కాశీ, రామేశ్వరమూ, గయా వెళ్ళడం) ముచ్చోఁటు తెరలం.

త్వర (quick) తొందఱ. సా.మా. గబగబా, చప్పున, చెచ్చెఱ, నెప్పరం, నెప్రం, పరువడి, బలువిడి, బిఱాన, బిఱీలున, బోరన, వడి, వెస, వైళం,

త్వరణం (acceleration) తొందఱించు. **త్వరణ మీట** (accelerator) వెసమీట.

త్వర-త్వరగా చదవడం నిప్పోటం.

త్వరపడు తొందఱిల్లు. సా.మా. తిమిరించు.

త్వరితం, **త్వరిత గతి** చూ. త్వర.

థి

థియేటర్ ఆటిలి. సా.మా. ఆటప్రాకం.

ద

దండకం దండకం. **దండక రచన** దండక సంతరణ.

గమనిక :- 'దండకం' తెలుఁగే. దండమంటే తెలుఁగులో నమస్కారం. దండకాలు సాధారణంగా 'నమస్తే నమస్తే నమః' అని దండాలు పెడుతూ ముగుస్తాయి కనుక ఆ తీరు వ్రాయిక లకి దండకాలని పేరొచ్చింది.

దండం (stick) కఱ్ఱ. సా.మా. కోల, దుడ్డు, బడితె, బడియ, మడకఱ్ఱ.

దండన (punishment/ penaliazation) వరకం. సా.మా. రాకం, రాకన, ఎఱగోటు.

దండనాధికారి వరకారి. సా.మా. రాకారి, ఎఱగోటరి.

దండనాయకత్వం పడేలకం.

దండనాయకుఁడు పడాలు, పడాల్, పడేల్.

దండనార్హం/ దండనీయం (punishable) వరకపాదు. సా.మా. రాకనపాదు, ఎఱగోటల్వి.

దండయాత్ర దండేఁక. సా.మా. దండుపోక, దండువోక, సూయాణం, లావాణి.

దండాన్వయం (శ్లోకాలను గానీ, సూత్రాలను గానీ వ్యాఖ్యానించడానికి అవలంబించే ఒకానొక పద్ధతి) చేత వానేరి.

దండించు (to punish) వరకించు. రాకించు, ఎఱగోటు.

దండితుఁడు వరకిదుఁడు, రాకిదుఁడు, ఎఱగోటిదుఁడు.

దండోపాయం (రాజనీతిలో) తాఁపు వెరవు.

దండోరా టముకు.

దంతం[1] (ivory - ఏనుఁగుది) ఏఁగోర.

దంతం[2] (teeth) పల్లు. సా.మా. పన్ను.

దంతకథ (cock-and-bull story) పుక్కిటి వాకువ. సా.మా. పుక్కిటి అడువం.

దంతక్షతం పలుకెంపు. సా.మా. పలుగంటి, పలుదాపు, పలునొక్కు, పల్లొత్తు, పెదవిగంటు.

దంతధావన వృక్షం చూ. ఖదిరం.

దంతపు భరిణ ఏఁగోర పూనియ.

దంతమలం పళ్ళ ప్రాఁచి. సా.మా. బంపు.

దంతవైద్యం (dentistry) పలుమాన్పం. **దంతవైద్య కళాశాల** (dental college) పలుమాన్ప చదువాణం. **దంతవైద్యశాల** (dental clinic) పంటి సస్మిలి.

దంత వైద్యుఁడు (dentist) పలుమాన్పరి.

దంతశఠం (Citrus aurantifolia) నిమ్మచెట్టు.

దంత్యం/ దంత్యవర్ణం/ దంత్యాక్షరం (dental letter) పంటెం, పంటియం. సా.మా. పంటివ్రాయి.

దంపతి (పెళ్ళయిన జంట) మైజ, మైజం.

దంపతులు మైజరులు.

దక్షత దంటతనం. సా.మా. తాళీకం.

దక్షుడు దంట. సా.మా. తాళీకుఁడు. **దక్షురాలు** దంట. సా.మా. తాళీకురాలు.

దక్షిణ తనీవిక.

దక్షిణం/ దక్షిణదిక్కు (South) వలకడ. సా.మా. వలక్రేవ. **దక్షిణ ధ్రువం** (South pole) వలకోపు.

దక్షిణపాదం కుడికాలు. సా.మా. మించుగాలు.

దక్షిణాపథం వలసీమ. సా.మా. వలనాడు, వలాణియం, వలాణ్యం.

దక్షిణ నాయకత్వం వేహిమీసికం.

దక్షిణ నాయకుఁడు (అలంకార శాస్త్రంలో) వేహిమీసి.

దగా చూ. కపటం.
గమనిక :- 'దగా' తెలుఁగు కాదు.

దగుల్బాజీ కఱటి. సా.మా. కేడ, తులువ, పలువ, రట్టడి, వెంబరవిత్తు.
గమనిక :- 'దగుల్బాజీ' తెలుఁగు కాదు.

దగ్ధం మంబరం, మంబరిదం. సా.మా. రాజిదం. **దగ్ధం చేయు** (to combust) కాల్చు. సా.మా. అంటఁబెట్టు, అంటించు, తగలఁబెట్టు, రాజఁబెట్టు, రాజవేయు, **దగ్ధ-మగు** మంబరమగు సా.మా. కాలిపోవు, అంటుకొను, రాజుకొను.

గమనిక :- సంస్కృతంలోని 'రాజృ – దీప్తౌ' అనే దాతువుకీ తెలుఁగు 'రాజు' ధాతువుకీ నడుమ అర్థంలో కాస్త పోలిక ఉన్నా వాస్తవంగా ఏ సంబంధమూ లేదు. ఎందుకంటే వీటి మూలాలు వేర్వేఱు. తెలుఁగు 'రాజు' (రాచుకోవడం) నుంచి వచ్చింది. 'ఱా' అంటే శిల. దానికి క్రియాధాతు ప్రత్యయమైన 'చు' చేఱఁగా 'ఱాచు' అయింది. అదే ఆ తరువాత రాచు → రాజు అని మారింది. రెండు ఱాళ్ళ నడుమ రాపిడి జరిగి మంట పుట్టడమే రాజుకోవడం.

దత్తం ఈవిదం. సా.మా. ఒసఁగిదం, ఒసంగిదం, దోఁటిదం.

దత్తస్వామి/ దత్తాత్రేయస్వామి/ దత్తాత్రేయుఁడు/ దత్తుఁడు అత్రీవిదుఁడు. సా.మా. తానీవిదుఁడు, ఈవిదుఁడు.

దత్తానుగ్రహం ఈవిదుని సాకతం.

దత్తత/ దత్తు (adoption) పెంపుడు. **దత్తత క్రతువు** పెంపుడు తతం. **దత్తత-తండ్రి** పెంపుడు తండ్రి. **దత్తత-తీసుకొను** పెంపుడు తీసుకొను. **దత్తత నిబంధనలు** పెంపుడు చౌకట్లు. **దత్తత స్వీకారం** పెంపుడు తెచ్చు-కోలు.

దత్తపది (అష్టావధానంలోని ఒక అంశం) ఆయివల్కు

దత్తపుత్రిక పెంపుడు కూఁతురు. **దత్తపుత్రుఁడు** పెంపుడు కొడుకు.

దఫా సారి. సా.మా. తడవ, తూరి, తేప, పరి, పాలి, మాటు, మారు, విడత.
గమనిక :- 'దఫా' తెలుఁగు కాదు.

దబాయించు ఓటించు.
గమనిక :- 'దబాయించు/ డబాయించు' తెలుఁగు కావు.

దమం (ఆత్మనిగ్రహం) నిలుపు. సా.మా. నిల్పం, నిల్ప-రం.

దమన నీతి (oppressive statecraft or oppre-ssive politics) అణసోయి.

దయ (mercy) చూ. కరుణ. **దయజూచు** కనికరించు. సా.మా. నిబ్బరికించు, సవదరించు.

దయాదాక్షిణ్యాలు జాలి-మొహమాటాలు. **దయాదాక్షిణ్య-మూర్తి/ దయామూర్తి/ దయాపరుఁడు/ దయామయుఁడు/ దయాళువు** చూ. కరుణామయుఁడు.

దయారహితం కనికర మాలు. సా.మా. అక్కటికమాలు, జాలిమాలు. **దయారాహిత్యం** కనికరలేమి. సా.మా. అక్కటికలేమి, జాలిలేమి, జాలిమాలిక.

దరఖాస్తు వాసరం, వాసరాంకు. **దరఖాస్తు చేయు** వాస-రించు. **దరఖాస్తు చేసేవాఁడు/ చేసే ఆమె** వాసరి. సా.మా. వాసరాంకరి. **దరఖాస్తు చేయదగ్గ అంశం** వాసరపాదు. **దరఖాస్తు చేయబడినది** వాసరిదం.

గమనిక :- 'దరఖాస్తు' తెలుఁగు కాదు.

దరహాసం చిఱునగవు. సా.మా. చిఱునవ్వు, చిర్నవ్వు. **దరహాస చంద్రికలు** చిఱునవ్వుల వెన్నెలలు.

దరిద్రం (poor) పేద. సా.మా. బీద. **దరిద్రత్వం** (poverty) పేదఱికం, బరికట్టెతనం, బీదఱికం, నెవ్వ, లేమి, లేమిడి, లేవడి, లొల్ల. **దరిద్ర దేవత** పెద్దమ్మవారు. సా.మా. ఇనుప గజ్జెల తల్లి.

దరిద్రించు (to impoverish) పేదరించు. **దరిద్రితం** (impoverished race/ population/ region etc) పేదరిదం. **దరిద్రితుఁడు** (impoverished man) పేదరిదుఁడు.

దరిద్రుఁడు (poor man/ pauper) పేద, పేదవాఁడు. సా.మా. గుల్లకాఁడు, బరికట్టె, బీద, లేమరి, లొల్లకాఁడు **దరిద్రురాలు** (poor woman) పేదరాలు. సా.మా.గుల్లకత్తె, బరికట్టె, బీదరాలు, లేమిత, లొల్లకత్తె.

దరిమిలా చూ. తరువాత.

గమనిక :- 'దరిమిలా' తెలుఁగు కాదు.

దర్జా ఠీవి.

గమనిక :- 'దర్జా' తెలుఁగు కాదు.

దర్జీ (tailor) కుట్టరి, సా.మా. కుట్రపు వాఁడు. **దర్జీ అంగడి** కుట్రమిలి. **దర్జీ పని** (tailoring) కుట్టరం, కుట్రం.

గమనిక :- 'దర్జీ' తెలుఁగు కాదు.

దర్పణం (mirror) మాటెం. సా.మా. మాటియం.

దర్పం చూ. ఉద్ధతి.

దర్బారు కొల్వుకూటం. సా.మా. నిండుకొలువు.

గమనిక :- 'దర్బారు' తెలుఁగు కాదు.

దర్భ ఱెల్లు.

దర్భాసనం ఱెల్లతిక.

దర్యాప్తు (inquiry/investigation/విచారణ) కనుగోలింపు. **దర్యాప్తు అధికారి** (inquiry officer) కనుగోలింపరి. **దర్యాప్తు చేయు** (విచారణ జరుపు) కనుగోలించు. **దర్యాప్తు చేసేవాఁడు** (investigator) కనుగోలింతరి. **దర్యాప్తు జరిగిన అంశం/ దర్యాప్తులో బయట పడ్డ అంశం** (investigated matter) కనుగోటి. **దర్యాప్తు ప్రగతి** (investigation progress) కనుగోలింపు ముందంజ. **దర్యాప్తు బృందం** (investigation team) కనుగోలింపు జట్టు. **దర్యాప్తు సంస్థ** (investigation bureau) కనుగోలింపు మైతి. సా.మా. కనుగోలింపోరు.

గమనిక :- 'దర్యాప్తు' తెలుఁగు కాదు.

దర్వాజా తూరుమాను.

గమనిక :- 'దర్వాజా' తెలుఁగు కాదు.

దర్శకత్వం (direction) కడకానికం.

దర్శకుఁడు (director) క్రేఁగాను.

దర్శనం తిలకన. సా.మా. తిలకింత, తిలకింపు. **దర్శన భాగ్యం** తిలకన కలిమి/కల్మి, సా.మా. తిలకన ప్రాహి /ప్రాయి.

దర్శనీయం తిలకనపాదు. సా.మా. తిలకించలవి.

దర్శించు తిలకించు. **దర్శితం** తిలకిదం.

దవానలం (wild fire) కార్చిచ్చు. సా.మా. ఎరగలి.

దశ (phase OR stage) అంచె. సా.మా. తాపిక, పావటిక.

దశకం (decade) పదంగి. సా.మా. పదిగం.

దశమి పదిక.

దశాంశం (decimal) పన్మడి. **దశాంశ పద్ధతి/ దశాంశ** విధానం (decimal system) పన్మడి అమరం.

దశాహం (చనిపోయిన తరువాత పది రోజులకు చేసే అపరకర్మ) పన్నాటెం. సా.మా. పన్నాటియం.

దస్తరం (office file) కవిలె. సా.మా. కడితం.

దస్తావేజు (document) కరియాంకు. సా.మా. వ్రాయాంకు.

గమనిక :- 'దస్తావేజు' తెలుఁగు కాదు.

దస్తూరి (handwriting) వ్రాయసం. **(మంచి దస్తూరి) కలిగినవాఁడు** వ్రాయసవాను. **ఒకటు చెప్తూండఁగా వ్రాసే వాఁడు** వ్రాయసకాను. **దస్తూరి కళ** (calligraphy) వ్రాసుకానికం. సా.మా. వ్రాసు చెకుందం. **దస్తూరి కళాకారుఁడు** (calligrapher) వ్రాసుకాను.

గమనిక :- 'దస్తూరి' తెలుఁగు కాదు.

దహనం(combustion) మంబరం.

దహించు మంబరించు.

దహించేవాఁడు మంబరి, మంబరకాను.

దహించుకుపోవు మండి పోవు. సా.మా. రాజుకుపోవు. చూ. దగ్ధం.

దళం (brigade) ఎటప్రోగు. **దళపతి** (brigadier) ఎటప్రోగేలు, ఎటప్రోగేల్.

దళారి (broker) తరుగరి. **దళారి రుసుము** (brokerage fee) తరుగరం.

గమనిక :- 'దళారి' తెలుఁగు కాదు.

దా

దాంపత్యం (conjugal life) కాఁపరం. సా.మా. మైజరం, మైజరికం. **దాంపత్య జీవనం** (married life) కాఁపరం. సా.మా. మైజర(పు) బ్రదిమానం. **దాంపత్య పునరుద్ధరణ** (restoration of conjugal rights) మైజర(పు) మరుదేరణ. **దాంపత్య సంబంధం** (conjugal relation) మైజరపు తొలం. **దాంపత్యసుఖం** (conjugal bliss) మైజరపు మెలపు. సా.మా. మైజర హాయి.

గమనిక :- 'కాఁపురం' తప్పు. 'కాఁపరం' ఒప్పు. 'కాఁపు' నుండి వచ్చినది 'కాఁపరం'. అది కాఁపు + అరం. తెలుఁగులో 'అరం' ప్రత్యయం ఉంది గానీ వట్టి 'రం' ప్రత్యయం గానీ 'ఉరం' ప్రత్యయం గానీ లేవు. మన పూర్వనిఘంటుకర్తలు కూడా సంస్కృతంలాగా ధ్వనించే 'కాపురం' సాధువనీ, 'కాఁపరం' అపభ్రంశమనీ భ్రమించి, తప్పుడు రూపాలైన 'కాఁపురం మూఁపురం' లాంటివాటికి మటుకే తమ సంకలనాల్లో చోటిచ్చి అసలైన రూపాల్ని (వ్యాకరణపరంగా సాధువైన రూపాల్ని) వెళ్ళఁగొట్టారు. తెలుఁగు మాటల నిర్మాణంలోని నిగూఢాలు తెలియకపోవడం చేత ఈ భ్రమకి నిఘంటుకర్తలే కాక కావ్యకర్తలు కూడా లోనయ్యారు.

దాంభికత్వం టంకుదనం.

దాంభికుఁడు టంకు.

దాఖలా (నిదర్శనం) కాఁజూపు, కాఁజూపిక.

దాఖలు (submission) ఒప్పగం. సా.మా. కైంపు. **దాఖలు చేయు** (to submit) ఒప్పగం చేయు, ఒప్పగించు. సా.మా. కైంచు.

దాక్షిణ్యం మొహమాటం. సా.మా. మొగమోటమి, మోమోటమి.

దాడిమం (Punica granatum) దానిమ్మచెట్టు.

దాణా (horse feed) తెరల. సా.మా. కవణం.

గమనిక :- 'కవణం' గుఱించి ఇంకా పరిశీలించాల్సి ఉంది.

దాత (donor) ఈవరి. సా.మా. ఇందరి, దోఁటువు.

దాతృత్వం/ దానగుణం (generosity) ఈవరం, ఈవరికం. సా.మా. ఇందరం, ఇందరికం, దోఁటరం.

దానం ఈవి. సా.మా. ఇందం, దోఁటు. **దానకర్ణుఁడు** ఈవిదావరి. **దానధర్మాలు** ఈవి-వరవలు. **దానపాత్రుఁడు/ దానయోగ్యుఁడు**. ఈవిపాదు. **దానయోగ్యం** దోఁటు-వందం.

దానవత్వం రంపెలానికం.

దానవుఁడు రంపెలాఁడు, రంపెలాను. **దానవురాలు** రంపె-లాడి, రంపెలాని.

దానోపాయం (రాజనీతిలో**)** ఈవి వెరవు. సా.మా. దోఁటు వెరవు.

దామాషా (ratio/ proportion - నిష్పత్తి) పాళం.

దాయం/ దాయభాగం (coparcenary) పాలికాఁపం. **దాయాది** (coparcener) పాలికాఁపు.

దాయకుఁడు/ దాయి (giver) ఈవరి. సా.మా. ఇంద-కాను, ఇందరి, దోఁటువు.

దారిద్ర్యం చూ. దరిద్రం/ దరిద్రత్వం. **దారిద్ర్య పీడితుఁడు** చూ. దరిద్రుఁడు.

దారుణం ఒగ్గాళం. సా.మా. బకురం, బెట్టిదం.

దారుణాతిదారుణం బంబకురం, బ్రంబకురం, బల్ బకురం.

దారువు చూ. దేవదారు వృక్షం.

దారుహరిద్ర (Coscinium fenestratum) మ్రాని పసుపు.

దార్ఢ్యం (fitness, toughness) గట్టితనం. సా.మా. ఉఱిది, సదాటు. **దార్ఢ్యవంతుఁడు** గట్టివాను, ఉఱిది-వాను, సదాటి.

దార్వి చూ. దారుహరిద్ర.

దావా (case, litigation) తంప్రి, తంప్రీ.

గమనిక :- 'దావా' తెలుఁగు కాదు.

దావానలం (wild fire) చూ. దవానలం.

దాసభక్తి అడయ నెరిమ.

దాసపుత్త్రిక చూ. దాసీపుత్త్రిక.

దాసపుత్త్రుఁడు చూ. దాసీపుత్త్రుఁడు.

దాసానుదాసుఁడు అడేర్లడేరి.

దాసి అడేరిత. సా.మా. పనిత, పనిరాలు, పన్నెత, పారిక, తొత్తడి.

దాసీపుత్రిక/ దాసీపుత్రుఁడు కాసా. సా.మా. లంపతా.

దాసీవృక్షం చూ. ఝింటీ వృక్షం.

దాసుఁడు అడేరి/ అడయరి. సా.మా. పన్న, పారికాఁపు, పారేలు, లెంగి.

గమనిక : 'పారేలు' అనే మాటకి మొదట్లో ఉన్న అర్థం – 'పొలానికి కాపలావాఁడు' అని !

దాస్యం (slavery, subservience) ఊడిగం/ అడే-రం. **దాస్యజీవనం** అడేరపు బ్రదిమానం. **దాస్యవిమోచనం** అడేర విడుమర. **దాస్యవృత్తి** అడేరికం. **దాస్యశృంఖల** అడేరపు గొలుసు. సా.మా. అడేరపు బొండ, అడేరపు కట్టువ.

దాహం దప్పి, దప్పిక. సా.మా. దగ, దూప, నీరువట్టు, నీర్వట్టు. **దాహశాంతి/ దాహోపశాంతి** దప్పిదీఱకం.

దాళువా పంట/ దాళ్వా పంట (నవంబర్ - మార్చి నెలల నడుమ వేసే పంట) ప్రిక్కారు పంట.

ది

దిక్కు కడ. సా.మా. క్రేవ, వైపు.

దిగ్దంతి (దిగ్గజం) క్రేగౌరు.

దిగ్దర్శకుఁడు క్రేఁజూపరి. **దిగ్దర్శనం** క్రేఁజూపకం.

దిగ్బంధం అయిమూత, ఐమూత. సా.మా. అయిమస్త-రం, ఐమస్తరం.

దిగ్బంధించు అయిమూయు, ఐమూయు. సా.మా. ఐ-మస్తరించు, అయిమస్తరించు.

దిగ్భ్రమ/ దిగ్భ్రాంతి (consternation, shock) నివ్వెర. సా.మా. మూరి, అయిదిమ్మెర, ఐదిమ్మెర.

దిగంతం మలిమేర

దిఙ్నిర్దేశం/ దిఙ్నిర్దేశనం చూ. దిగ్దర్శనం. **దిఙ్నిర్దేశకుఁడు** చూ. దిగ్దర్శకుఁడు.

దిఙ్మండలం క్రేఁజోను.

దిట్ట (expert) చూ. కుశలుఁడు. **దిట్టతనం** చూ. కోవిదత్వం.

గమనిక :- 'దిట్ట' తెలుఁగు కాదు.

దిటవు (fortitude) నిబ్బరం. సా.మా. దద్దలిక.

గమనిక : దీన్ని తఱచూ 'గుండెదిటవు' అన్న అర్థంలో ఆ సమాసరూపంలోనే వాడుతున్నారు. ఇది ప్రాకృత భవమే. తెలుఁగు కాదు.

దినం నాడు. సా.మా. పుంటగం, ప్రోదం. **దినం పెట్టు** ఉడివెట్టు. **దినదిన గండం** నానాటి ఎడ్డమి. **దినవారాలు** ఉడి-తతాలు. **దినవెచ్చం** నాడుసరి వెచ్చం.

దినదినాభివృద్ధి నానాటి ప్రెంపు.

దివిటీ క్రాఁగడ. సా.మా. ఇలాయి, ఇలాయ్, పంజు, దుందం, దుందురు, జుంజం.

గమనిక :- 'దివిటీ' తెలుఁగు కాదు.

దివాణం గడీ.

గమనిక :- 'దివాణం' తెలుఁగు కాదు.

దివాలా (bankruptcy, insolvency) ఎత్తిపోక. సా.మా. ఎత్తిపోవిక, ఎతిపోవిక. **దివాలా అర్జీ** (insol-vency petition) ఎత్తిపోక వాసరం. **దివాలాకోరు** (bankrupt, insolvent) ఎత్తిపోవరి, ఎతిపోవరి. **దివాలా దరఖాస్తు** (insolvency petition) ఎత్తిపోక వాసరాంకు. **దివాలా ప్రక్రియ** (insolvency procee-dings) ఎత్తిపోక ఔనోజ.

గమనిక :- 'దివాలా' తెలుఁగు కాదు.

దివి (heaven) లాహ.

దివ్యం (divine) కోనోక, కోనోకం. **దివ్యజ్ఞానం** (theo-sophy) కోనెఱుక. **దివ్యత్వం** కోనోకరం. **దివ్యలోకం** (the celestial world) కోగానసం. **దివ్యవాణి** (div-ine voice) కోఁబల్కు.

దివ్యానుభవం కోనవుపొందు.

దివ్యానుభవాన్ని ప్రసాదించు కోనవుపొందును సాక-తించు.

దివ్యానుభూతి కో-సవింత.

దివ్యుఁడు కోనోకవాను. సా.మా. కోనోకుఁడు, కోవాను. **దివ్యురాలు** కోరాలు, కోవానిత.

దిష్టి (evil eye) కనుకీడు. **దిష్టికళ్ళు** కీడుకళ్ళు. **దిష్టి తగులు/ దిష్టి తాఁకు**. కనుకీడు తగులు/ తాఁకు. **దిష్టి చుక్క** కావు. సా.మా. కావిరి బొట్టు. **దిష్టి తీయు** దిగఁ-దుడుచు. సా.మా. బడియు, మురాళించు. **దిష్టిపూస** నులిగాయ. **దిష్టిబొమ్మ** (scare-crow) చంచ. సా. మా. కనుకీడ, కనుకీడు బొమ్మ.

దీ

దీక్ష మేహలి.

దీక్షాగురువు మేహలికాంచువు. **దీక్షాధారణ** మేహలిఁ-దాల్పన. **దీక్షాదక్షుఁడు** మేహలిఁదాల్పరి, సా.మా. మేహ-లిఁబూనువు, నడుంకట్టువు. **దీక్షాదాత** మేహలీవరి. **దీక్షాధారి/దీక్షితుఁడు** మేహలివాను. సా.మా. మేహలీను. **దీక్షానామం** మేహలిపేరు. **దీక్షావస్త్రం** మేహలి-పుట్టం. **దీక్షాస్వీకారం** మేహలి(గ్రె)కోలు.

దీనం బేల. సా.మా. దేవిరి, ప్రాయిడి. **దీన అభ్యర్థన/ దీన ప్రార్థన** బేల వేఁడిక. సా.మా. దేవిరింపు. **దీనస్థితి** బేల తనం. సామా. బేల నిల్క.

దీనాలాపాలు పేఁదఱపులు.

దీనుఁడు దేబె. సా.మా. బేల, బేలవాను. **దీనురాలు బేల**, బేలరాలు సా.మా. దేబియ, దేబెరాలు.

దీపం తిర్లిక. సా.మా. తుగ్గలి, కందిల, వెక్క. **దీపకాంతి** తుగ్గలి వెలుఁగు. **దీపజ్వాల/ దీపశిఖ** తుగ్గలి మంట/ రైలిక) **దీపదర్శనం** తుగ్గలి తిలకన. **దీపపు వత్తి** తుగ్గలి వత్తి. **దీపస్తంభం** సెమ్మె, తుగ్గలి సెమ్మె. సా.మా. తిరువడికోల.

దీపారాధన తుగ్గలి కొలుపు. **దీపిక** తుగ్గలిక.

దీపావళి వెలుఁగోలి.

దీపించు తుఱఁగలించు/ తుఱంగలించు.

గమనిక :- 'వత్తి' తెలుఁగే. 'వర్తి' గా సంస్కృతీకరించఁబడింది. ఇది 'బొత్తు/ ఒత్తు' అనే మాట నుంచి వచ్చింది. 'వర్తి' అనే సంస్కృత మాటకి దరిదాఁపు వ్యుత్పత్తే తప్ప పూర్తిగా సంతృప్తి కరమైన వ్యుత్పత్తి లేదు.

దీప్యం చూ. కారవి.

దీర్ఘం, (long) పొడుగు. సా.మా. నిడుపు, బారు, వాలిక, కోపు, సోగ, సోవ.

దీర్ఘత, **దీర్ఘత్వం** (length) సా.మా. పొడవు.

దీర్ఘకాలం పెద్దకారు. సా.మా. తకారు.

దీర్ఘ చతురస్రం నిట్టంకణం. సా.మా. బారంకణం. **దీర్ఘ చతురస్రాకారం** నిట్టంకణ మైగిరి. సా.మా. బారంకణ మైగిరి.

దీర్ఘదర్శి ఎలిగానరి.

దీర్ఘనిద్ర నిడుకూర్కు. సా.మా. తడకూర్కు.

దీర్ఘవృంతం చూ. అరళు వృక్షం.

దీర్ఘసూత్రత (procrastination – తాత్సారం) తడ-యిక. సా.మా. తచ్చాటం, తాత్సారం, మసలిక, జాగు-మారం.

దీర్ఘసూత్రుఁడు తడకాను. సా.మా. జాగుమారి, తడ-యరి, తడయికరి, తడైకరి, మసలరి.

దీర్ఘాచ్చు (long vowel) నిట్టులివి.

దీర్ఘాయువు/ దీర్ఘాయుష్షు నిడుబ్రదిమి.

దీర్ఘాయుష్కుఁడు/ దీర్ఘాయుష్మంతుఁడు నిడుబ్రది. **దీర్ఘా-యుష్కురాలు/ దీర్ఘాయుష్మంతురాలు** నిడుబ్రది.

దీవి (islet) నడుగడ్డ. సా.మా. నడుదిన్నె.

గమనిక : 'దీవి' తెలుఁగు కాదు.

దు

దుందుభి డమాయి, డమాయ్. **దుందుభిస్వనం** డమా-యి మెడిదం/ మ్రోయం.

గమనిక :- పలు తెలుఁగు మాటలలాగానే డమాయిని కూడా తీసుకెళ్ళి 'డమామి, డమామిక' అనే మారు రూపాలలో సంస్కృత నిఘంటువులలో కలిపేశారు పండితులు.

దుంపనాశనం దుమాలు పొకారు. సా.మా. దుంప పొకాలు, దుంప దుమాలు.

దుఃఖం ఏడుపు, ఏడ్పు. సా.మా. అంగద, ఆరివేరం, ఒందిలి, ఒంజిలి, చూకురు, నెంజిలి, నెగులు, దావంతం, పొక్కు, పొగులు, మనికితం, మెరకు.

దుఃఖదాయకం చూకురుకాను. సా.మా. దావంతకాను మొ॥

దుఃఖ మగ్నుఁడు/ దుఃఖ మగ్నురాలు దావంత వాలువు. **దుఃఖ సముద్రం** దావంత కడలి.

దుఃఖించు ఏడ్చు. సా.మా. అలదురు, అలమరు, ఒఱలు, దురటిల్లు, దురపిల్లు, పనవు, పలవించు, పొక్కు, పొగులు, ప్రందు, ఱోలు, వనరు, వాచారు, వెక్కు **దుఃఖితుఁడు/ దుఃఖితురాలు** దావంతి. సా.మా. ముచ్చిరి.

దుకాణం (shop) కొట్టు. సా.మా. ఆవారి, పసారం. **దుకాణదారు** పసారవాను. **దుకాణ సముదాయం** (arcade) ఆవారిగం.

గమనిక :- 'దుకాణం' తెలుఁగు కాదు.

దుగ్ధిక (Sarcostemma secamone) పాలకూర చెట్టు. సా.మా. సేపచెట్టు, పిన్నపాల చెట్టు, చిఱుపాల చెట్టు.

దుప్పటి (blanket) లేపు.

గమనిక :- 'దుప్పటి' తెలుఁగు కాకపోవచ్చు.

దుబారా (prodigality) అడివెచ్చం. **దుబారాచేయు** అడివెచ్చం చేయు. సా.మా. అడివెచ్చించు. **దుబారా చేసే/ దుబారా వెల కలిగిన** అడివెచ్చపు. **దుబారా చేసేవాఁడు** అడివెచ్చమరి. **దుబారా చేసే ఆమె** అడివెచ్చమిత.

గమనిక :- 'దుబారా' తెలుఁగు కాదు.

దుబాసి (interpreter) తిరివల్కరి. **దుబాసితనం** తిరి వల్కరం. (అనువదించి చెప్పిన మాట, లేక interpretation = తిరివల్కు).

గమనిక :- 'దుబాసి' తెలుఁగు కాదు.

దురంతం సీకౌట.

దురదృష్టం (bad luck, misfortune) కోవేటు. సా.మా. కోవ్రేటు. **దురదృష్టకరం** కోవేటి. సా.మా. కోవ్రేటి. **దురదృష్టవంతుఁడు** కోవేటి. సా.మా. కోవ్రేటి. దురదృష్టవంతురాలు కోవేటిత. సా.మా. కోవ్రేటిత.

దురభిమానం (fanaticism) వేదురు, వేదూరు. సా.మా. రోటెలమి.

దురభిమాని (fanatic) వేదురి, వేదూరి. సా.మా. రోటెలమరి. **దురభిమానించు** వేదురించు. చూ. ఉన్మాదం[2].

దురభ్యాసం చెడలవాటు, చెడ్డలవాటు. సా.మా. తప్పన.

దురభ్యాసి చెడలవాటరి, చెడ్డలవాటరి. సా.మా. తప్పనవాను.

దురాగతం పాల్పాటు. (మిగితా సాటిమాటలకై చూ. కిరాతకం).

దురాచారం చెడువాడుక. సా.మా. చెడుగరుసు, సీగరుసు.

దురాచారి/ దురాచారుఁడు సారిదోఁకి. సా.మా. సీగరిసి, సీగర్సి.

దురాత్ముఁడు చెడుగరి. సా.మా. చెడ్డవాఁడు, అవదగాకి, ఏతరి, ఓగు, ఓగువాను, ఓచ, ఓచవాను, కఱటి, కఱతలాఁడు, కర్తలాఁడు, కఱతలాను, కర్తలాను, కేడ, గొంటు, జఱభుఁడు, డిమ్మరి, డిమ్మఁడు, డీమరి, డీమఁడు, తూఁడరి, దుండగీఁడు, దుండగుఁడు, పొడువ, ప్రల్లదుఁడు, రట్టడి, రోసు.

దురాత్మురాలు (loud and bad woman) ఱాఁగ. సా.మా. అన్నెకారి, గచ్చులాడి, గట్టివా, గట్టివ, గటివ,

గటివా, గొంటి, చెఱపనచేట, పంజె, పంజియ, బిటికి, ఱవ్వలాడి, విసపరి.

దురాలభ చూ. కచ్చుర.

దురాలోచన చెడావపారిక, చెడ్డావపారిక, సా.మా. సీతలఁపు, సీతలంపు.

దురాశ (greed) అడితమి. సా.మా. మఱీతమి, అడి-క్రచ్చు, మఱీ క్రచ్చు. **దురాశాపూరితం/ దురాశాపరుఁడు** అడితమివాను, మఱీతమివాను, అడిక్రచ్చువాను, మఱీ క్రచ్చువాను.

దుర్గాదేవి ఎలదుండి, ఎల్దుండి. సా.మా. ఎలదల్లి, బ్రో-మంకిత, బ్రోమంకురాలు. **దుర్గాలయం** ఎలదుండి కోవెల.

దుర్గంధం (stench, foul smell) సీతావి. సా.మా. కంపు, కలుము, గబ్బు, గౌలు, పుస్తు. **దుర్గంధభూయి-ష్ఠం** కంపాయమానం, గౌలునింటం.

దుర్గతి (fate) చెడు ఔకడ, చెడ్డ ఔకడ.

దుర్గమం పోనరిది, పోనర్ది.

దుర్గమారణ్యం కారుకోన/ కార్కోన.

దుర్గుణం (vice) సీదనం. **దుర్గుణవంతుఁడు** సీదనవాను. **దుర్గుణవంతురాలు** సీదనరాలు.

దుర్జనత్వం (wickedness) ప్రల్లదం.

దుర్జనుఁడు ప్రల్లదుఁడు. **దుర్జనురాలు** ప్రల్లదురాలు.

దుర్ణయం సీ-నడితి. **దుర్ణయ ఫలం/ దుర్ణయ ఫలితం** సీ-నడితి పంట(కం).

దుర్దశ (predicament) సీనిల్క.

దుర్దశాగతుఁడు సీనిల్కరి. **దుర్దశాగతురాలు** సీనిల్కతి, సీనిల్కెత.

దుర్దినం ('చెడ్డరోజు' అనే అర్థంలో) సీనాడు. ('మబ్బు పట్టిన రోజు' అనే అర్థంలో) ముసురుపట్టు.

దుర్నీతి సీనడితి. సా.మా. సీపోకడ.

దుర్బలత్వం బడుగుతనం. సా.మా. బ్రాకం, బ్రాకతనం. సా.మా. డిల్లతనం.

దుర్బలం, **దుర్బలుఁడు** బడుగు. సా.మా. బ్రాక, బ్రాకవాను. సా.మా. డిల్లవాను. **దుర్బలురాలు** బడుగమ్మి, బడుగు-రాలు. సా.మా. బ్రాక, బ్రాకతి బ్రాకెత, డిల్ల, డిల్లతి, డిల్లెత.

దుర్బుద్ధి సీ-కఱద.

దుర్బోధ చెడు దరివల్కు. సా.మా. సీజెప్పకం, సీదరి-వల్కు, సీగఱపం, సీనేరిక, సీనేర్పిక. **దుర్బోధలు చేసే-వాఁడు** సీజెప్పరి.

దుర్భరం (intolerable) వెక్కసం.

దుర్భరుఁడు వెక్కసి, వెక్కసుఁడు. **దుర్భరురాలు** వెక్కసి, వెక్కసురాలు.

దుర్భాషలు (abuses) తిట్లు. సా.మా. తిట్ల దండకం, తూర్పారఁబట్లు, దుమ్మెత్తిపోతలు, బుఱదజల్లుళ్ళు, విళంగీలు, అగళ్ళు (అగడు+లు), ఆడికలు, ఆడికోలు-లు, ఆరుదూఱులు, గోసులు, చిట్టువాట్లు, చీవాట్లు, డొగర్లు, తెగడికలు, తొచ్చెములు, దిసంతులు, ఱవ్వ-లు.

దుర్భిక్షం (famine) కఱవు. సా.మా. ఎద్దడి, కాటకం, వఱపు. **దుర్భిక్ష పరిస్థితులు** కఱవైనిల్కలు. సా.మా. కాటకపు ఐనిల్కలు.

దుర్భిణి (telescope) ఎడవి. సా.మా. ఎడసూపెన.

దుర్మతి చూ. దురాత్ముఁడు.

దుర్మరణం కెడయిక, కెడైక. సా.మా. సీపాటు, కాకిచావు.

దుర్మాంసం బలాయి.

దుర్మార్గం/ దుర్మార్గకృత్యం చూ. దురాగతం.

దుర్ముహూర్తం సీహద. సా.మా. సీహదా.

దుర్యోగం చెడు రావిదం. సా.మా. సీరావిదం.

దుర్రాజకీయం చెడు ప్రేమ్మాటం. సా.మా. సీప్రేమ్మాటం.

దుర్లభం అరిది. **దుర్లభ పదవి** అరిది క్రేణి. సా.మా. అరిది ఐమి. **దుర్లభ భాగ్యం** అరిది ప్రాహి/ప్రాయి. సా.మా. అరిది కోదక్కు. **దుర్లభ వరం** అరిది తాయం. **దుర్లభ వస్తువు** అరిది వందం. **దుర్లభ విషయం** అరిది ఎడాటం. **దుర్లభ సంపద** అరిది కలిమి. **దుర్లభ స్థితి** అరిది నిల్క.

దుర్వార్త సీకోటి.

దుర్వాసన చూ. దుర్గంధం.

దుర్విచక్షణ (discrimination) వికాంచకం. సా.మా. పారిచూపు, పారిచూడ్కి. **దుర్విచక్షణ చూపు** (to discriminate) వికాంచు. సా.మా. పారిచూచు. **దుర్విచక్షణపరుఁడు** వికాంచరి, వికాంచువు. సా.మా. పారిచూపరి. **దుర్విచక్షణపూరితమైన** (discriminatory వికాంచకాప. **దుర్విచక్షణ విధానాలు** (discriminatory policies) వికాంచు పోఁగైవళ్ళు. సా.మా. పారిచూపు పోఁగైవళ్ళు.

దుర్వినియోగం (misuse) సీవాడిక. సా.మా. చెడువాడిక, పెడవాడిక. **దుర్వినియోగం చేయు** (to misuse) సీవాడు. సా.మా. పెడవాడు. **దుర్వినియోగం చేసేవాఁడు/ చేసినవాఁడు** సీవాడరి. సా.మా. సీవాడుకరి, చెడువాడరి, చెడువాడుకరి, పెడవాడరి, పెడవాడుకరి. **దుర్వినియోగం చేయఁబడినట్టిది** సీవాడిదం. సా.మా. పెడవాడిదం

దుర్వ్యాఖ్యానం (strained interpretation) పెడమీఁదువల్కు. సా.మా. చెడుమీఁదువల్కు, సీమీఁదువల్కు. **దుర్వ్యాఖ్యానం చేయు** పెడమీఁదువల్కు. సా.మా. చెడుమీఁదువల్కు, సీమీఁదువల్కు. **దుర్వ్యాఖ్యానకారుఁడు/ దుర్వ్యాఖ్యాత** పెడమీఁదువల్కరి. సా.మా. చెడుమీఁదువల్కరి, సీమీఁదువల్కరి. **దుర్వ్యాఖ్యానం చేయఁబడినట్టిది** పెడమీఁదు-వల్కిదం. సా.మా. సీమీఁదువల్కిదం.

దుశ్చేష్ట చెడుచేత, చెడ్డచేత. సా.మా. సీచేత, చెడు చైదం, సీచైదం.

దుష్కరం చేయరిది, చేయర్ది. **దుష్కర కృత్యం** చేయర్ది పని.

దుష్కృతం కావళం. **దుష్కృత ఫలం** కావళ(పు) పంట కావళ(పు) పంటకం.

దుష్కృతాల ఫలానుభవం కావళ పంటకాల ఔపొందు.

దుష్కృత్యం చూ. దురాగతం.

దుష్టం చెడు. సా.మా. చెట్ట, చెడ్డది. **దుష్ట గురువు** చెడు కాంచువు. సా.మా. సీకాంచువు. **దుష్టచట్టం** చెడుచట్టం. సా.మా. సీచట్టం. దుష్టదాసి చెడ్డ వరవురాలు. సా.మా. సీ-వరవురాలు **దుష్టదేశం** చెడుసీమ. సా.మా. సీనాడు. **దుష్టప్రదేశం** చెడుచోటు. సా.మా. సీచోటు. **దుష్టప్రభుత్వం** చెడ్డ దొరతనం. సా.మా. సీ-దొరతనం. **దుష్టభర్త** చెడ్డ పెనిమిటి. **దుష్టభార్య** చెడ్డాలు. సా.మా. చెడ్డపెళ్ళాం, చెడ్డ ఇల్లాలు. పాడుపెళ్ళాం. **దుష్టమంత్రి** చెడ్డ ప్రెగడ. సా.మా. చెనటి ప్రెగడ. **దుష్టమతం** చెడ్డ కొల్వలి. సా.మా. సీకొల్వలి. **దుష్టమాంత్రికుఁడు** చెనటి చిల్లంగి. **దుష్టమాత** చెడ్డతల్లి. సా.మా. సీతల్లి. **దుష్టయుగం** చెడ్డ ఎడాయి. **దుష్టరాజు** చెడ్డఱేఁడు. సా.మా. చెనటి ఱేఁడు, సీఱేఁడు. **దుష్టరాజ్యం** చెడ్డ మన్నియం. సా.మా. చెడుమన్యం,

సీమన్యం. **దుష్టరాణి** చెడ్డ రాయన్ని. సా.మా. చెడు మన్నీనిత, సీ-రాయన్ని. **దుష్టసంధి** సీ-బెరవు. **దుష్టసంప్రదాయం** చెడు ప్రానోజ. సా.మా. సీ-ప్రానోజ, చెడు-ప్రావాటం. **దుష్టసమాసం** సీతోగు. **దుష్ట సిద్ధాంతం** చెడ్డ కడఁదేల్మి. సా.మా. సీ-కడఁదేల్మి. **దుష్ట సేవకుఁడు** చెడ్డ వరవుఁడు. సా.మా. సీ-వరవుఁడు. **దుష్ట సేవకురాలు** చూ. దుష్టదాసి. **దుష్టస్త్రీ** మర్నాగి. సా.మా. చెడ్డ పైదలి, సీపైదలి.

దుష్టుఁడు చూ. దురాత్ముఁడు. **దుష్టుపని** చెడ్డపని. సా.మా. సీపని. **దుష్టుమాట** చెడుమాట. సా.మా. చెడ్డ-మాట, సీమాట.

దుష్ప్రధర్షణి చూ. భంటాకీ వృక్షం.

దుస్తంత్రం పన్నాగం. సా.మా. జిత్తు.

గమనిక :- 'జిత్తు' తెలుఁగు కాకపోవచ్చు.

దుస్తరం దాఁటరిది. సా.మా. దాటర్ది.

దుస్తులు (dresses) ఉడుపులు. సా.మా. బారిసం.

దుస్త్యజం విడువర్ది.

దుస్పర్శ చూ. బృహతి.

దుస్పర్శం చూ. కచ్చుర.

దుస్సంధి చూ. దుష్టసంధి.

దుస్సలహా చెడు చేఁబల్కు.

దుస్సహం (unbearable) వెక్కసం. సా.మా. వెగ్గలం, ఉల్లఱం.

దుస్సాహసం తెంపు, తెంపరితనం.

దుస్సాహసి తెంపరి.

దుఃస్వప్నం పాడుకల.

దూ

దూత (ambassador, emissary – male) ఎడ-కాను సా. మా. ఎడపోవరి, ఎడపోకవాను, పనుప.

దూతి/ దూతిక (ambassador, emissary – female) ఎడకానిత. సా.మా. ఎడపోవరిత, ఎడపోకతి, పనుప, పనుపరాలు.

దూరం (distance) కెడవు, కెళవు. సా.మా. ఎడవు, పరగడ, పరగడం. (సమాసంలో పూర్వావయవాలుగా అయితే ఎడ- కెడ-)

గమనిక: ఈ అర్థంలో ప్రాఁత పుస్తకాల్లో కనిపించే 'దవ్వ' తెలుఁగు కాదు.

దూరదర్శనం (television) కెడగానకం. సా.మా. ఎడ-గానకం, ఎడగాంచకం, కెడగాంచకం.

దూరదర్శి ఎడగానరి. సా.మా. ఎడగాంచరి. **దూరదర్శి-త్వం** ఎడగానరికం. సా.మా. ఎడగాంచరికం.
దూరదర్శిని ఎడగానలి.

దూరదృష్టి ఎడచూడ్కి. సా.మా. కెడచూడ్కి.

దూరప్రమాణం (measure of distance) కెడకొలత. సా.మా. కెడకొల్త.

దూర(పు) బంధువు అంతపాంతలవాఁడు. **దూర(పు) బంధుత్వం/ దూరబాంధవ్యం** అంతపాంతలం.

దూర భవిష్యత్తు (distant future) ఎడరాగడ. సా. మా. ఎడరాఁగలి.

దూరాన్వయం కెడపాంతన.

దూషణ చూ. దుర్భాషలు.

దూషించు (to abuse) తిట్టు. సా.మా. విళంగించు, గోసడచు, తెగనాడు, దూఱు.

దూష్యం (reprehensible) దూఱల్వి. సా.మా. దూఱుపాదు, విళంగిపాదు.

దృ

దృగ్గోచరం, **దృగ్గోచరుఁడు**, **దృగ్గోచరురాలు** (visible) కనుపొన్న. సా.మా. అగపాటి, కనువందం, పొన్న, పొడఁగట్టువు.

దృగ్విషయం (phenomenon) కొట్రాక, కొట్రాకడ.

దృఢం (strong) గట్టి. సా.మా. ఉఱిది, బింగం, బిరుసు, బిగి, బిగితం, బిగుతు, బిగువు, సదాటు. **దృఢత్వం** గట్టితనం. సా.మా. ఉఱిదికం, ఉఱిదితనం, బింగం, బిరుసు, బిగి, బిగితం, బిగుతు, బిగువు, సదాటు. **దృఢదేహం/ దృఢశరీరం** గట్టిమేను. **దృఢ-నిర్ణయం/ దృఢ నిశ్చయం** గట్టినేటు. **దృఢవిశ్వాసం** గట్టి నమ్మకం. **దృఢస్వరం** గట్టి గొంతుక. సా.మా. గట్టి ఎలుగు/ఎల్గు.

దృశ్యం (scene) పొన్నం. సా.మా. అగపాటి, కనఁ-బాటి. **దృశ్యకావ్యం** (visual classic) పొన్న కావింత. **దృశ్యశ్రవణ పద్ధతి** (audio-visual method) పొన్నవీన కైవడి.

దృశ్యకం (video) పొన్నరం. **దృశ్యక కెమేరా** (video camera) పొన్నరాల మేవరం. **దృశ్యక చిత్రీకరణ** (vid-eo shooting) పొన్నరాల మేవరణ. **దృశ్యక టపా** (video-post) పొన్నర అనుపు. **దృశ్యక నమోదు** (vi-deo-recording) పొన్నర వ్రాపైలన. **దృశ్యక పాఠం** (video-lesson) పొన్నర నేరిక. **దృశ్యక పార్లర్** (video parlour) పొన్నరప్రాకం. **దృశ్యక పిలుపు** (vi-deo-call) పొన్నర పిలుపు. **దృశ్యక ప్రసంగం** (video talk) పొన్నర వాకోలు. **దృశ్యక ప్రసారం** (video-telecast) పొన్నర పఱపం. **దృశ్యక భాగం** (video clip/clipping) పొన్నర తునుక. **దృశ్యక రుజువు** (video evidence) పొన్నర కరివందం. **దృశ్యక విచా-రణ** (video-trial) పొన్నర కన్నీనం. **దృశ్యక విడుదల** (video-release) పొన్నర విడుదల. **దృశ్యక వ్యాఖ్య/ వ్యాఖ్యానం** (video commentary) పొన్నర మీఁదు-వల్కు. **దృశ్యక సందేశం** (video-message) పొన్నర వేగు. **దృశ్యక సన్నివేశాలు** (video-footage) పొన్నర కనఁబాటీలు. **దృశ్యక సమావేశం** (video-confere-nce) పొన్నర ప్రోకం. **దృశ్యకాల అప్ లోడింగ్** (video uploading) పొన్నరాల ఎక్కింపు. **దృశ్యకాల కంపెనీ** (video company) పొన్నరాల పదువం. **దృశ్యకాల డౌన్ లోడింగ్** (video downloading) పొన్నరాల దింపుకోలు. **దృశ్యకాల దుకాణం** (video shop) పొన్న-రాల పసారం. **దృశ్యకాల ప్లేయర్** (video player) పొన్నరాడ్పెన. **దృశ్యకాల బ్లాగ్** (video blog or vlog) పొన్నరాల వలవల్కు. **దృశ్యకాల బ్లాగర్** (video blog-ger) పొన్నరాల వలవల్కరి. **దృశ్యకాల బ్లాగింగ్** (video blogging) పొన్నరాల వలవల్కుడు. **దృశ్యకాల వెబ్సైట్** (video website) పొన్నరాల వలగూడు. **దృశ్యకాల సాఫ్ట్ వేర్** (video software) పొన్నరాల నెంతాది.

దృష్టి (vision) చూపు.

దృష్టిదోషం చూ. దిష్టి.

దృష్టిపరిధి (visual range) కనుమేర. సా.మా. కనుచూపు మేర, చూకనుమ.

దృష్టిపాతం చూపఱపు. సా.మా. కనుపఱపు.

దృష్టి మళ్ళించు (to divert attention) బెల్లించు.

దృష్టాంతం (a live or visible example) తార-కాణం, తార్కాణం. **దృష్టాంత పద్ధతి** తారకాణ కైవడి, తార్కాణ కైవడి. **దృష్టాంత పూర్వకం/ దృష్టాంత సహితం** తార్కాణ కలివిడి.

గమనిక :- 'తారకాణం/ తార్కాణం' పూర్తిగా తెలుఁగే.

దే

దేదీప్యమానం (bright) జిగిజిగేలు. సా.మా. జిగేలు, జిగేల్.

దేవత (goddess) జేజి. సా.మా. నుడువాలు.

దేవతలు వేలుపులు, వేల్పులు. సా.మా. జేజులు, తెఱ-గంటులు.

దేవతామూర్తి జేజివేరం.

దేవతాళవృక్షం దావరదంగి చెట్టు. సా.మా. వేల్పుతాడి చెట్టు.

దేవతావృక్షం వేల్పుమ్రాను, వేల్పుమాను.

దేవదారు వృక్షం (Pinus longifolia) సలిమిరి చెట్టు, సల్మిరి చెట్టు.

దేవదాసి గుడిచేటి.

గమనిక :- 'చేటి' తెలుఁగుమాటయే కావచ్చు. ఇది 'చెలి'కి సంబంధించినదని నా అభిప్రాయం. ఈ మాటకు సంస్కృ-తంలో ప్రయోగాలున్నాయి కాని సంతృప్తికరమైన వ్యుత్పత్తి కని పించడం లేదు.

దేవదేవుఁడు/ దేవాధిదేవుఁడు వేల్పొడయ(డు). సా.మా. వేవేలుపు, వేవేల్పు.

దేవదేయం గుడిమాన్యం.

దేవమాతృక వానవండలి.

దేవాంగులు జేండ్రవారు, దేండ్రవారు.

దేవాలయం (temple) గుడి. సా.మా. కోవెల, పరివేఁ-డిలి, వేఁడిలి, పర్యాళం, పరియాళం, పరియలం, పరి-యాలం, పర్యాలం. **దేవాలయ గర్భం** గుడిమండువ-(వా). **దేవాలయ నిర్మాణం** గుడి కట్టుబడి. **దేవాలయ పాకశాల** మటపల్లి. సా.మా. పటపల్లి. **దేవాలయ ప్రవేశం** గుడిసోరణ. **దేవాలయ ప్రాంగణం** గుడి-వలబైలు. **దేవా-లయ ప్రాకారం** గుడిప్రహరీ. **దేవాలయ వాస్తు** గుడి వలంకం. **దేవాలయ శిల్పం** గుడి పంచాణం. (**చిన్న దేవాలయం** = దద్దం).

గమనిక :- 'ప్రహరీ' తెలుఁగు మాటయే. ఇది రెండు మాటల కలయిక. బరి+అరి. 'బరి' అనఁగా హద్దు. అది కలిగినది బరియరి. బరియరి → బరిహరి → బ్రహరి → ప్రహరి.

దేవి[1] (Goddess) జేజి. సా.మా. వేల్పిత.

దేవి[2] చూ. మూర్వ.

దేవీ ఉపాసకుఁడు జేజి ఓకొల్పరి. **దేవీ ఉపాసన** జేజి ఓకొల్పన, జేజి ఓకొల్పు.

దేవిడి (స్థానిక జమీందారుల కోట) కోణె, కోణియ. సా.మా. గడీ.

దేవుఁడు (God) అంకుఁడు. సా.మా. బడరుఁడు, వేలుపు, వేల్పు ప్రెందాను.

దేశం (country) సీమ. సా.మా. ఆణియం, ఆణ్యం, ఆణెం, నాడు. **దేశకాలవేత్త** చోఁదఱివాను. **దేశకాలాలు** చోఁదఱులు. సా.మా. చోఁగారులు. **దేశకాలీనం** (దేశ-కాలాలకు సంబంధించినది) చోఁదఱియం. **దేశద్రోహం** సీమోట్రం. **దేశద్రోహి** సీమోట్రకాను. **దేశప్రగతి** సీమ ముందంజ. **దేశప్రజలు** సీమరులు. **దేశభక్తి** సీమ-నెరిమ. **దేశ భవిష్యత్తు** సీమ-రాఁగలి. **దేశమాత** సీమతల్లి. **దేశ వాళి** (indigenous) నాటివాళి. **దేశశ్రేయస్సు** సీమ-మేలు. **దేశ సరిహద్దు** సీమయెల్ల. సా.మా. సీమ మేర. **దేశసేవ** సీమ-వరవ.

దేశాటకుఁడు త్రిమ్మరి. **దేశాటన** త్రిమ్మరం. **దేశాధికారం** సీమ-మణియం. **దేశాభివృద్ధి** సీమప్రెంపు. **దేశాభ్యు-దయం** సీమ పైరాక(డ).

దేశోద్ధరణ సీమ ఎగఁదేరిక/ ఎగఁదేర్పు.

దేశోద్ధారకుఁడు సీమ ఎగఁదేర్పరి.

దేశి/ దేశ్యం (indigenous) ఆణి.

దేహం (body) మేను. సా.మా. మెయి, మే, మై, ఒడలు, ఒళ్ళు, ఓళం, బొంది. **దేహత్యాగం** మేని మాల్కోలు **దేహధారణ** మైదాల్పన. **దేహపాతం/ దేహపతనం** మేరాలిక. సా.మా. మైరాలిక, మేఁద్రెళ్ళిక. **దేహపుష్టి** మేని బలుపు. **దేహపోషణ** మేప్రోది, మేప్రోదిక. సా.మా. మైప్రోది, మైప్రోదిక. **దేహయాత్ర** మేసాఁక, మైసాఁక. **దేహస్పృహ** మేనాద. సా.మా. మైతెప్పఱం.

దేహాభిమానం మేమక్కువ. **దేహాభిమాని** మేమక్కువు.

దేహాంతరం మరుమేను. సా.మా. మరుపుట్టువు.

దేహాంతం తెగుదల. సా.మా. మేని పంతు, మైపంతు.

దేహి మేనరి.

దై

దైనికం (daily) నాడుసరి. సా.మా. నానాటి.

దైన్యం దేబెతనం. సా.మా. ప్రాయిడికం, దేవిరి, బేలతనం.

దైర్ఘ్యం (length) పొడవు. సా.మా. నిడుపు, బారుతనం.

దైవజ్ఞుఁడు కాఁబల్కరి.

దైవం ప్రెందాను. **దైవయోగం** కో-దారసం. సా.మా. కోరావిదం. **దైవ సంకల్పం** అంకు చేఁదల్పు.

దైవాధీనం అంకు చేవాటు. సా.మా. వేల్పు చేవాటు.

దైవికం కో-దక్కువు.

దైవోపహతుఁడు ఔకడఁబాటి.

దైహికం (bodily, physical) మేనాటి.

దో

దోషం (defect) నెరసు. **దోష పరిహారం** నెరసువాపకం. **దోషరహితం** నెరసుమాలు. **దోషశాంతి** నెరసుమురాళం.

దోషారోపణ (accusation) నెరసుమోపకం సా.మా. నేఱమోపకం.

దోషి నెరసరి. **దోషిణి/ దోషవతి** నెరసిత,

దోహదం (conducive) ప్రెనపం. **దోహదకారి** ప్రెనపించు.

దోహదించు ప్రెనపించు.

దౌ

దౌడు (run/ sprint) పరుగు. సా.మా. పేరెం, లగ్గ. **దౌడుతీయు** పరుగుదీయు. సా.మా. పేరెమెత్తు, లగ్గెత్తు, లగెత్తు. **దౌడు తీసే ఆటగాఁడు** (runner/ sprinter) పరుగరి.

గమనిక :- 'దౌడు' తెలుఁగు కాదు.

దౌత్యం (diplomacy) ఎడపోక, ఎడపోవిక. **దౌత్య కార్యాలయం** (embassy) ఎడపోవిలి. **దౌత్య నిపుణుఁడు** (diplomacy expert) ఎడపోక వలంతి/ దంట. **దౌత్యనైపుణ్యం** (expertise in diplomacy) ఎడపోక వలంతికం. **దౌత్యమార్గం** (diplomatic channel) ఎడపోక దారి. **దౌత్య విధానం** (policy of diplomacy) ఎడపోక కైవడి. **దౌత్యవిభాగం** (diplomacy wing) ఎడపోక లోవీటు. **దౌత్యసందేశం** (diplomacy mission) ఎడపోక వేగు. **దౌత్య సంప్రదాయాలు** (diplomacy protocols) ఎడపోక ప్రానోజలు.

దౌత్యాధికారుల సామాను (diplomatic lug-gage) ఎడపోవరి ఉరువాది/ ఉరవాది. **దౌత్యాధికారుల శాసనిక రక్షణ** (diplomatic immunity) ఎడపోవరి వసీలిక. **దౌత్యసిబ్బంది** (embassy staff) ఎడపోక ప్రోటెం/ ప్రోటియం. **దౌత్యాధికారి** (diplomat) ఎడపోవరి. సా. మా. ఎడపోకవాను.

దౌత్యోద్యోగం (embassy post) ఎడపోవరం. **దౌత్యోద్యోగి** (embassy staffer) ఎడపోవిటి.

దౌత్యోచితం (diplomatic) ఎడపోకటి.

దౌర్జన్యం (high-handed-ness) దుండగం. సా. మా. ఆగడం, అఱగొడ్డెం, కాకుతనం, తలకొట్లమారితనం, తలకొట్లమారం, తీపురం, దుండటికం, పొరతెరవు, ప్రల్లదం, మొఱకడం, క్రొవ్విదం చేర్గొండికం, చేర్గొండితనం

దౌర్బల్యం (weakness) బడుగుతనం. సా.మా. డిల్లతనం, డీలుపాటు.

దౌర్భాగ్యం లొల్లరం.

దౌష్ట్యం చూ. దౌర్జన్యం.

దౌహృదం వేవిళ్ళు. సా.మా. బయంకలు, బైకలు.

దకార సంయుక్తాదులు

ద్యోతకం వెల్లడి.

ద్రవం (liquid) గీలు. సా.మా. ద్రై, తంపం.

ద్రవంతి చూ. శంబరీవృక్షం.

ద్రవరూపం (adj. liquid-) గీలుకానువు. సా.మా. ద్రైకానువు. **ద్రవరూప లోహం** (liquefied metal) ద్రైకానువ కరకల్లు. **ద్రవరూప వాయువు** (liquefied gas) ద్రైకానువ వీవు. **ద్రవసాంద్రత** (viscosity) ద్రైచిక్కన.

ద్రవాహారం (liquid food) గీలుమెసవం సా.మా. గీల్మెసవం. **ద్రవాహారి** గీలాసరి.

ద్రవీకరణ (liquefication) ద్రైవార్పు. సా.మా. ద్రైవార్పకం, ద్రైవారణ.

ద్రవీకరణీయం (ద్రవంగా మార్చఁదగ్గ పదార్థం) ద్రైవార్చలవి.

ద్రవీకరించు (to liquefy) ద్రైవారించు, ద్రైవార్చు.

ద్రవీకృత పదార్థం (liquefied matter/ gas) ద్రైవార్పిక.

ద్రవీభవనం (liquefication) ద్రైవారిక, ద్రైవారకం.

ద్రవీభవించు (to get liquefied) ద్రైవారు.

ద్రవీభూతం (liquefied) ద్రైవారిదం.

ద్రవ్యం పైకం. **ద్రవ్యనష్టం** పైక(పు) సేఁగి. సా.మా. పైకపంచం.

ద్రవ్యోల్బణం (inflation) అడిపైకరం.

ద్రష్ట చూడరి. **ద్రష్టవ్యం** చూడల్వి.

ద్రాక్ష (Vitis vinifera) తోఁటగుమ్ముడు. **ద్రాక్షతోఁట** తోఁటగుమ్ముడు తోఁపు. **ద్రాక్ష పండ్లు** తోఁట గుమ్ముడు పండ్లు.

ద్రాక్షాసవం గుము-తంపం.

ద్రావకం/ ద్రావణం (ద్రవరూప రసాయనం) ద్రైకలుసు.

ద్రుతం (కొన్ని తెలుఁగు మాటల చివర ఉండే 'ను' వర్ణకం ఉదా: 'నేను' లో 'ను'). జాణువు. **ద్రుతప్రకృతికం** (అటువంటి ద్రుతం కలిగిన మాట) జాణువ, జాణువరి.

ద్రుమోత్పలం చూ. పరివ్యాధం.

ద్రోణపర్వతం మందుమల.

ద్రోణి[1] చూ. నీలి.

ద్రోణి[2] (depression – వాతావరణ శాస్త్రంలో) తీలు.

ద్రోహం (treachery or treason) చేతఱికం. సా. మా. గౌరు, ఓట్రం, ఓట్రకానికం. **ద్రోహచింతన** చేతఱికపు తలఁపు. **ద్రోహబుద్ధి** చేతఱికపు కఱద.

ద్రోహి (traitor) చేతఱి. సా.మా. గౌర, ఓట్రకాను.

ద్వంద్వం (dual/ duality) కవాది. **ద్వంద్వక్రీడి** (రెండువైపులా ఆడేవాఁడు) అంబలితెడ్డు. **ద్వంద్వ చారత** (double spying) ఇరునెఱంకు. **ద్వంద్వ చారుఁడు** (double spy) ఇరునెఱంకరి. **ద్వంద్వ పౌరసత్వం** (dual citizenship) కవాది ఏలుకోటికం/ ఏల్కోటికం. **ద్వంద్వభావాలు** (dual mind) కవాది మెదలాలు. **ద్వంద్వయుద్ధం** (duel) దంటపోరు. **ద్వంద్వసభ్యత్వం** (dual membership) కవాది పాతీఱికం. **ద్వంద్వసభ్యుఁడు** (dual member) కవాది పాతీ. **ద్వంద్వ స్థితి** చూ. డోలాయమానం.

ద్వంద్వాలు (dualities, pairs of opposites - చీఁకటి-వెలుఁగులు, నలుపు-తెలుపులు మొ॥న విడఁదీయరాని జంటలు) కవాదులు.

ద్వయం (duo) ఇరంగి. సా.మా. ఈరంగి.

ద్వాదశాదిత్యులు పన్నిద్దఱు నెసర్లు.

ద్వాదశి కవాఱిక. సా.మా. ఇరాడిక. **ద్వాదశీతిథి** కవాఱు ప్రోదు.

ద్వారం (entrance, door) సరబడి. సా.మా. పలుగాడి, పలుగాణి, పల్గాణి, మొగ.

ద్వారపాలకుఁడు (sentinel) గవనీఁడు, గవనీను.

ద్వారబంధం (door–frame) మండిగం.

ద్విగుణం (double) రెట్టింపు. సా.మా. రెట్టి, ఇనుమడి, ఇమ్మడి.

గమనిక: ఈ అర్థంలో కొందఱు వాడుతున్న 'జమిలి' తెలుఁగు కాదు. అది సంస్కృత శబ్దమైన 'యమళానికి' తద్భవం.

ద్విగుణీకృతం రెట్టిదం. సా.మా. ఇనుమడిదం. **ద్విగుణీకృతం చేయు** రెట్టించు. **ద్విగుణీకృతమగు** రెట్టిల్లు. సా.మా. ఇనుమడించు.

ద్విచక్ర వాహనం (two–wheeler) ఇరుగాను. సా. మా. ఇర్గాను. **ద్విచక్ర వాహనదారు** (two–wheeler–ist/ biker) ఇరుగాని. సా.మా. ఇర్గాని.

ద్విపద (couplet) ఇరుసాలి, ఇర్సాలి. **ద్విపదకవి** ఇరుసాలి పోహి. **ద్విపద కావ్యం** ఇరుసాలి కావింత. **ద్విపద రచన** ఇరుసాలి సంతరం. **ద్విపదరీతి** (genre of couplets) ఇరుసాలి వన్నువ.

ద్విపాద పశువు (biped beast – వివేక హీనుఁడైన మనిషి) రెండుకాళ్ళ మాడుగం. సా.మా. ఇరుకాలు మాడుగం.

ద్విత్వం రెటికం.

ద్విరుక్తం మౌడిదం. **ద్విరుక్తి** మౌడన.

ద్వీపం (island) నెడిమ, నెడిమె. సా.మా. అయినీటి. (సమాసంలో పూర్వావయవంగా నెడి-). (**చిన్నదీవి** - islet - ఐనీటిక. సా.మా. నడుగడ్డ, నడిదిన్నె). **ద్వీపకల్పం** (peninsula) నెడిమంటి. **ద్వీప గణతంత్రం** (island republic) నెడిమ పరియేలకం. **ద్వీపదేశం** (island nation) నెడిమాణియం, నెడిమాణెం, నెడిమాణ్యం. **ద్వీప భౌగోళికత** (island geography/ topography) నెడిమ నేలకట్టు. **ద్వీపరాజ్యం** నెడిమన్నియం. సా.మా. నెడిమన్యం. **ద్వీపసమూహం** (ar–chipelago) నెడిమాది.

ద్వీపాంతర వాస శిక్ష/ దేశాంతర వాస శిక్ష (penalty of exile) బంకోలు.

ద్వేషం (hate, hatred) కంటు, కంటగం. సా.మా. ఒడ్డారం.

ద్వేషాస్పదం, **ద్వేషాస్పదుఁడు**, **ద్వేషాస్పదురాలు** కంటు-పాదు. సా.మా. ఒడ్డారపాదు.

ద్వేషి/ ద్వేష్ట ఒడ్డారి. **ద్వేషించు** (to hate) కంటగించు. సా.మా. ఒడ్డారించు.

ద్వేషితుఁడు కంటగిదుఁడు. సా.మా. ఒడ్డారిదుఁడు.

ద్వేష్యం, **ద్వేష్యుఁడు**, **ద్వేష్యురాలు** చూ. ద్వేషాస్పదం.

ద్వైతం (dualism – "దేవుఁడూ, జీవుఁడూ వేర్వేఱు" అని బోధించే తత్త్వశాస్త్రం) ఇరువందం. **ద్వైతమతం** (dualistic philosophy) ఇరువంద కొల్వలి. **ద్వైత సంబంధి** (dualistic) ఇరువందాప.

ద్వైతి (dualist - "దేవుఁడూ, జీవుఁడూ వేర్వేఱు" అని నమ్మేవాఁడు) ఇరువందరి, ఇరువందవాను.

ద్వైధీభావం (dilemma) ఊగిసలాట. సా.మా. జవ్వా-ట.

ద్వైధీభావి (ఎటూ తేల్చుకోలేక ఊగిసలాడేవాఁడు) ఊగిసారి, ఊగిసలారి. సా.మా. జవ్వాడరి.

ద్వైపాక్షికం (bilateral) ఇరుక్రేవ. **ద్వైపాక్షిక చర్చలు** (bilateral talks) ఇరుక్రేవ ఒఱపాట.

ద్వైమాతురుఁడు ఇరుదల్లివాను. సా.మా. ఇరుద- ల్లీఁడు.

ధ

ధనం (money) మొల్లం. సా.మా. రో, రోయి, ఒడమి, కాసు(లు), తడిపి, దుడ్డు, నెలగ, పురులు, మొల్లమి, లపక, లిబ్బి, విడిముడి.

గమనిక: ఈ అర్థంలో చాలా విఱివిగా వాడుకలో ఉన్న 'డబ్బు' తెలుఁగు కాదు.

ధనరాశులు రోకుప్పలు.

ధనవంతుఁడు/ ధనికుఁడు గుజాఱి. సా.మా. అచ్చుకుప్ప, వేయికాళ్ళ జెట్టి, ఒడమీఁడు, నెలగరి, నెల్గరి, పైకవాను, మొల్లమరి, రోవాను, లిబివాను, లిబ్బివాను.

ధనసంపాదన రో-గడన. సా.మా. రజన.

ధనాశ కాసు(ల) క్రచ్చు.

గమనిక :- 'రజన' గుఱించి ఇంకా పరిశీలించాల్సి ఉంది.

ధనిష్ఠా నక్షత్రం డోలు మిలారం. సా.మా. చీఁకు మిలారం.

ధనుర్వాతం గుఱ్ఱపు చేత.

ధనుర్విద్య విలుగారం.

ధనుర్వేదం విలుగారం. సా.మా. విల్గారం, విలుకానికం, విల్కానికం. **ధనుర్వేద పారంగతుఁడు** విల్గార వలంతి.

ధనుస్సు విల్లు. సా.మా. సింగాణి.

ధనూరాశి విలువామి, విల్వామి.

ధన్యం (blessed) సేసరి. **ధన్యత్వం** సేసరికం, సేసరం. **ధన్యం చేసేది/ చేసేవాఁడు** సేసరికాను.

ధన్యవాదం (gratitude) సేసరం. సా.మా. నెనరు.

ధన్యవాదాలు (thanks) నెనరులు, నెనర్లు.

ధన్యుఁడు (blessed) సేసరి. సా.మా. సేసలాను, సేస-వాను. **ధన్యురాలు** సేసరి, సేసరిత. సేసలాని.

ధన్వయాసం చూ. కచ్చుర.

ధమని (artery) ఎఱంగి.

ధర (price) వెల. **ధరవరలు** వెల-విల్వలు.

గమనిక : 'ధర' ఉర్దూ.

ధరించు (to wear) తొడుగు, తొడుగుకొను. సా.మా. తాల్చు, వేసుకొను, పెట్టుకొను, చాతు, సాతు.

ధర్మం (virtue, characteristic, natural justice, law, morality, duty) పొసవు. (సమాసంలో పూర్వావయవంగా పొస-).

ధర్మకర్త (trustee) పారుపత్యకాను. **ధర్మకర్తత్వం** (a public trust) పారుపత్యం.

ధర్మచారిణి పొసకానిత.

ధర్మదాత కైజాలీవరి.

ధర్మదేవత/ ధర్మదేవి పొసంకిత. సా.మా. పొసంకురాలు, పొసవంకు-రాలు, పొసజేజి, పొసవుజేజి. **ధర్మదేవుఁడు** పొసంకుడు. సా.మా. పొసవంకుఁడు, పొసవువేల్పు, పొసవేల్పు.

ధర్మపతి (మగువ ఇష్టం మీఁద బహిరంగంగానూ, సంప్రదాయ బద్ధంగానూ ఆమె మెడలో తాళి కట్టినవాఁడు) పొస-పెనిమిటి. **ధర్మపత్ని** (అటువంటి మగవాఁడికి ఆలైన స్త్రీ) పొసవింతి.

ధర్మబద్ధం పొసవైని.

ధర్మజ్ఞుఁడు/ ధర్మవేత్త/ ధర్మాధర్మవేత్త పొసవెఱుకరి.

ధర్మరక్షకుఁడు పొసఁగాఁపి. **ధర్మరక్షణ** పొసఁగాఁపు, పొసఁగాఁపుదల.

ధర్మశాల (choultry) రట్టడం.

ధర్మశాస్త్రం/ ధర్మసంహిత పొసకట్టకం. సా.మా. పొసవెఱిమి, పొసవెర్మి.

ధర్మశాస్త్రకర్త/ ధర్మశాస్త్రకారుఁడు పొసవెర్మికాను.

ధర్మశాస్త్ర-వేత్త పొసవెర్మివాను.

ధర్మశాస్త్రానుసారం/ ధర్మశాస్త్రప్రకారం పొసవెర్మివైని.

ధర్మసందేహం కోమల్క సా.మా. పొస-మల్క.

ధర్మసత్రం పరీవిలి.

ధర్మాత్ముఁడు పొసవరి. సా.మా. పొసవాను.

ధర్మాధర్మాలు పొసవుఁగసటులు.

ధర్మాధికారి (judge) పొసనేటరి.

ధర్మాసనం/ ధర్మపీఠం పొసమాను. సా.మా. పొస-మిరుందం.

ధర్మోల్లంఘకుఁడు/ ధర్మోల్లంఘి పొసదాఁటువు. సా.మా. పొసదాఁటరి. **ధర్మోల్లంఘకురాలు** పొసదాఁటువు. సా.మా. పొసదాఁటరి, పొసదాఁటరిత.

ధర్మోల్లంఘన పొసదాఁటు.

ధా

ధాటి దూఁకుడు. సా.మా. ఉదుటు, డాఁక, వీఁక.

ధాతువు[1] (element - 'శరీరంలోని మూలకం' అనే అర్థంలో) పమ్మిక.

ధాతుపుష్టి/ ధాతువృద్ధి పమ్మికరం. **ధాతుపుష్టి** గలవాఁడు పమ్మికరి. సా.మా. పమ్మికవాను. **ధాతువృద్ధికరం** పమ్మికాను.

ధాతువు[2] (వ్యాకరణంలో - మూలరూపం అనే అర్థంలో) ఈరిక. **ధాతురూపం** ఈరికాత.

ధానుష్కత విలుగారం, విల్గారం.

ధానుష్కుఁడు (archer – male) విలుకాఁడు, విలుకాను. సా.మా. విల్కాఁడు, విల్కాను. **ధానుష్కురాలు** (archer – female) విలు-కానిత, విల్కానిత.

ధాన్యం (grain) దవసం. సా.మా. బూసం. **ధాన్యరాశి** దవసపు కుప్ప. సామా దవసప్రోఁక, దవసవామి. **ధాన్యాగారం** (granary) దవసకూటం. సా.మా. దవస(పు) గిడ్డంగి.

ధాన్యోత్పత్తి దవస(పు) పండింపు.

ధామార్గవం చూ. అపామార్గం.

ధార (flow) జాలు. **ధారపోయు** జాలుపోయు, జాలువోయు. సా.మా. ఓడిక విడచు, గీలించు, ధైవారించు, ధైవార్చు.

ధారణ[1] **/ధారణం** తాల్పన. సా.మా. తొడవకం, సాతకం.

ధారణ[2] (memory–power) నెనాయి. **ధారణాయోగ్యం** నెనపాదు.

ధారణాశక్తి గుర్తుంచుకోలు. సా. మా. నెనాయి, నెనకలి. **ధారణాశక్తి గలవాఁడు** నెనాతి, నెనాతివాను.

ధారాదత్తం జాలుపోత. **ధారాపాతం** జాలువాఱు, జాల్వాఱు. సా.మా. ఓడిక-పాఱికలు, ధైవారకం

ధారావాహిక (a serial in media) వీవీటి. సా.మా. వివ్వీటి.

ధారాళం (fluent) గడారు. సా.మా. జాల్వాఱు. **ధారాళ ఉపన్యాసం/ ధారాళ ప్రసంగం** గడారు వాకోలు. **ధారాళత** (fluency) గడారుతనం. సా.మా. గడారం. **ధారాళ భాషణ/ ధారాళ సంభాషణ** గడారు మాటకం.

ధారాసంపాతం దెబ్బాటు, దెబ్బాటు వాన. సా.మా. కుండపోత, దల్లు, నానుడు వాన, ముసురు, చిత్తడి వాన.

ధార్మిక ఆచరణ (మతానికి సంబంధించిన ఆచరణ) పొసవాటి కాసల్పు సా.మా. పొసకాసల్పు. **ధార్మిక జీవనం** (మతానుగుణమైన జీవనం) పొసబ్రదిమానం. **ధార్మికత** పొసవాటికం. **ధార్మిక మతాలు** (ఇతరులను మతం మార్చే పనిని ముఖ్యంగా పెట్టుకోకుండా తమ స్వభావాన్ని వ్యక్తిగతంగా తీర్చిదిద్దుకొమ్మని చెప్పే మతాలు) పొసవాటి కొల్వళ్ళు.

ధార్మికుఁడు (మతాన్ని నిష్ఠగా అనుసరించేవాఁడు) పొసవాటి. **ధార్మికురాలు** పొసవాటిత.

ధావని చూ. క్రోష్టువిన్న.

ధి

ధిక్కరణ/ ధిక్కారం (contempt, defying) ఎదురాట, ఎదురాటం. సా.మా. ఎదురు-తిరుక, ఎదుర్తిరుక. **ధిక్కారి** ఎదురాడరి ఎదురు-తిరుగరి ఎదుర్తిరుగరి. **ధిక్కరించు** ఎదురాడరి. సా.మా. ఎదురు-తిరుగు.

ధీ

ధీమంతుఁడు కఱదరి. సా.మా. కఱదవాను.

ధీమా (self–assurance) దీమసం.

గమనిక :- 'ధీమా' తెలుఁగు మాటయే. 'దీమసం'లోని 'దీమ' యే వాడుకలో 'ధీమా'గా మారింది.

ధీరత/ ధీరత్వం (self–confidence) దీమసం. **ధీరుఁడు** (self–confident man) దీమసి, దీమసుఁడు. **ధీరురాలు** (self–confident woman) దీమసి, దీమసురాలు.

ధీశక్తి (intellectual caliber) కఱదోపకం.

ధీశాలి కఱదరి. సా.మా. కఱదవాను.

ధు

ధుత్తూరం(Datura alba) ఉమ్మెత్త. సా.మా. రిమ్మేరు.

ధురంధరుఁడు పైమోవరి. సా.మా. మీఁదూనరి.

ధూ

ధూపం (smoke of burnt benzoin resin) సాంబ్రాణి.

ధూపారతి సాంబ్రాణి నివాళి.

ధూమకేతువు (comet) తోఁకచుక్క.

ధూర్తం చూ. ఉన్మత్తం.

ధూర్తదేశం (rogue nation) తులువ సీమ. **ధూర్త ప్రభుత్వం** (rogue regime) తులువ దొరతనం.

ధూర్తుఁడు (rogue) నంగనాచి. సా.మా. తులువ, బిగాది, గరిడిమ్రుచ్చు.

ధూళి (dust) దుమ్ము సా.మా. దవ, దువ్వ. **ధూళిధూసరం/ ధూళిధూసరితం** దుమ్ము-పల్కన, దుంపల్కన.

ధృ

ధృష్టుఁడు (బెట్టుగా గడసరిగా ఉండేవాఁడు) మల్లరుఁడు.

ధై

ధైర్యం (courage) తేఁకువ. సా.మా. దీమసం. **ధైర్యంతో కూడిన** తేఁకువాటి.

ధైర్యవంతుఁడు/ ధైర్యశాలి తేఁకువరి. సా.మా. తేఁకువాను, తేఁకువారి. సా.మా. ఉటంకు, గద్దటికాను, తుటారికాను. **ధైర్యవంతురాలు** తేఁకువరాలు. సా.మా. తేఁకువతి, తేఁకువిత, ఉటంకురాలు, గద్దటిత, తుటారిత.

ధైర్యహీనత తేఁకువలేమి. సా.మా. తేఁకువమాలిక. **ధైర్యహీనుఁడు** తేఁకువమాలు(వు).

ధో

ధోరణి (attitude) వాల్కం.

ధకార సంయుక్తాదులు

ధ్యాత (meditator) నెనయరి. సా.మా. నెనయికరి, నెనైకరి. **ధ్యాతం (ధ్యానించఁబడినది)** నెనయిదం, నెనైదం.

ధ్యాత్రి నెనయరిత.

ధ్యానం (meditation) నెనయిక, నెనైక.

ధ్యానించు నెనయు. సా.మా. నెనైకించు.

ధ్యాస (attention) నెనసు. సా.మా. సైలం.

ధ్యేయం నెనయ. సా.మా. నెనపాదు. **ధ్యేయరహితం** నెనయమాలు(వు).

ధ్రువం (pole. e.g. North Pole.) కోపు.

ధ్రువ చూ. అంశుమతీవృక్షం.

ధ్రువ నక్షత్రం (Pole Star) కోపుఁజుక్క. సా.మా. కోపుమిలారం, కోపుఁదళుకు.

ధ్రువపత్రం (certificate) పంజనం. సా.మా. పంజనాంకు.

ధ్రువీకరణ (endorsement, ratification) నిరుకరం, నిక్కరం. **ధ్రువీకరణ పత్రం** నిరుకాంకు. (certificate)

ధ్రువీకరించు (to endorse, to ratify) నిక్కరించు, నికరించు.

ధ్రువీకరించేవాఁడు నిరుకరి. **ధ్రువీకరించే వ్యవస్థ / సంస్థ** (board of certification OR certification agency) నిరుకోరు.

ధ్రువీకృతం (certified) నికరిదం.

ధ్వంసం (vandalism) రుత్తు, రుత్త. సా.మా. పటాపంచలు, కాడ్పాటు, చాగఱ, తొమ్మాడు, నేలమట్టం, పాడు, పడుపాటు, పాలియిక, మచ్చమాయు, వ్రీలు,

వ్రీల్పాటు. **ధ్వంసం చేయు** (to vandalize) రుత్తు-చేయు, రుత్తాడు. సా.మా. పటాపంచలు చేయు, కా-డ్పఱచు, తొమ్మాడు, పాడుచేయు, పాలియించు, మేండ్రించు, వ్రీలించు, వ్రీల్పఱచు. **ధ్వంసకారుఁడు** (vandal or destroyer) రుత్తుకాను. సా.మా. కాడ్పాటి, వ్రీల్పాటి, మేండ్రకాను. **ధ్వంసమగు** రుత్తగు, సా.మా. పటాపంచలగు, కాడ్పడు, తొమ్మారు, పాడగు, పాలియు, రుత్తగు.

ధ్వజం సిడిమాను. సా.మా. సిడెమాను, సిడెమ్మాను. **ధ్వజస్తంభం** సిడిమాని రాడు.

ధ్వని (sound) చప్పుడు. సా.మా. అలికిడి, చడి/ సడి, తిడిమి, నెట్టెం, మొరసం, మొరయిక, మ్రోత, అంతు, సవ్వడి. **ధ్వనిక్రాంతం** (supersonic) సడిమీరు(వు). **ధ్వనితంత్రం** (sound engineering) సడి మరకా-నికం. **ధ్వనితంత్రవేత్త** (sound engineer) సడి మర-కాను. **ధ్వనిముద్ర** (sound record) **ధ్వనిముద్రణ** (sound recording) సడిపైలన. **ధ్వనిముద్రాపకం** (sound recorder) సడిపైలమూటు. **ధ్వనిముద్రితం** (recorded) సడిపైలిదం. **ధ్వనివాదకం** (sound player) సడి-ఆడ్పెన. **ధ్వనివాదనం** (sound play-ing) సడివిన్పు. **ధ్వనివేగం** (speed of sound) సడినెప్రం. సా.మా. సడినెప్పరం. **ధ్వనిశాస్త్రం** (pho-netics) సడెఱిమి, సడెర్మి. **ధ్వనిశాస్త్రవేత్త** (phone-ticist) సడెర్మివాను. **ధ్వనిశాస్త్ర రచయిత** (writer of phonetics) సడెర్మికాను. **ధ్వనిశాస్త్రానుసారి** సడెర్మివైని. **ధ్వనిశాస్త్రీయం/ ధ్వనిశాస్త్రానికి సంబంధించిన** సడెర్మిటి. **ధ్వనిసాంకేతికత** (sound technology) సడి-బిసెర్మి.

ధ్వనించు (to sound) మ్రోగు. సా.మా. మ్రోయు, మొరయు, మూరటిల్లు సవ్వడించు.

ధ్వన్యనుకరణ వినిపల్కు. **ధ్వన్యనుకరణ పదం** (చకచకా, దడదడా మొ॥) క్రాలువల్కు.

న

నందన వనం కోవాఱు.

నకలు (copy) మారుక, మార్క. సా.మా. మరుక, మర్క. **నకలు చేయు** (to copy) మారుక వ్రాయు. **నకలుహక్కులు** (copyrights) మారుక తార్ములు.

నకిలీ (counterfeit/ fake) బవంతం. (వ్యతిరేకా-ర్థకం :- నికాప = అసలైనది = genuine).

నకిషీ/ నగిషీ (ornate carving) మల్కు. సా.మా. పొట్టింపు. **నగిషీలు చెక్కు** మల్కులు చెక్కు.

నకులేష్ట చూ. భుజంగాక్షి.

నక్తంచరం (nocturnal animal/ bird/ insect) రేతియం. సా.మా. రేత్యం.

నక్తమాలం చూ. కరంజం.

నఖరా/ నఖరాలు లయలు. **నఖరాలు చేయు** లయలు పోవు.

నక్షత్రం (star) మిలారం. సా.మా. చుక్క, తళుకు, మిణుకం. **నక్షత్ర జాతకుఁడు** మిలారి. నక్షత్ర మండలం (galaxy) మిలార్గం, మిలారగం.

నఖక్షతం గోటివంక. సా.మా. గోటి చెనకు, గోటి నాటు, గోటి నొక్కు, గోరొత్తు.

నఖోత్పాటని (nail-cutter) గోరుగల్లు. సా.మా. గోర్గొండి.

నగదు (cash) పైకం. **నగదు చెలామణీ** (cash circ-ulation) పైకపు చేమారకం. **నగదు చెల్లింపులు** (cash payments) పైకపు చెల్లింపులు. **నగదు బోషాణం**

(cash chest) పైకపు ప్రెందువ. **నగదు రవాణా** పైకపు మోపోవరం. **నగదు సేకరణ** (cash mobilization) పైకపు సేకరణ. **నగదు లభ్యత** (cash availability) పైకపు దొరుకుబాటు. **నగదు లావాదేవీలు** (cash transactions) పైకపు ఈవికోలులు.

గమనిక :- 'సేకరణ' తెలుఁగు మాటయే. సంస్కృతం కాదు. సంస్కృతంలో ఇటువంటి ధాతువేదీ లేదు. ఇది 'చేకూడు' అను ధాతువుకి ణిజంత రూపమైన 'చేకూఱించు'కు 'అన' ప్రత్యయం చేర్చఁగా ఏర్పడ్డ 'చేకూఱణ' నుండి పరిణమించింది.

నగరం (city) వటారు, వటారం. **నగర చరిత్ర** (city history) వటార జరిమి. **నగర జీవనం** (urban life) వటార బ్రదిమానం. **నగర నిర్మాణం** (city construction) వటారు కట్టుబడి. **నగర నిర్మాత** (city-builder) వటారు కట్టరి. **నగర పంచాయితి** (urban panchayat) వటార దొరగం. **నగర పరిధి** (urban panchayat) వటార మేర. **నగర పాలక సంస్థ/ నగర పాలిక** (municipal corporation) వటారు ఏలకం. **నగర పౌరుఁడు** (citizen) వటార పరీను. **నగర ప్రజలు** (city people) వటార మంది. **నగర రక్షణ** వటారు కాపుదల. **నగర విస్తీర్ణం/ నగర వైశాల్యం** వటార విఱివి. **నగర సివార్లు** (suburbs) వటార సివార్లు/ పాలిమేరలు. **నగర సౌందర్యం** వటార సొగసు.

నగరాధ్యక్షుఁడు (city mayor) వటారేలు. సా.మా. వటార ఎకిమీను.

నగరానికి సంబంధించిన (urban) వటార. సా.మా. వటారి.

నగరాభివృద్ధి (city development) వటార ప్రెంపు.

నగారా చూ. ఢక్క.

నగ్నం (nude) బిస్తలి. సా.మా. బిస్తల, దిస్స, దిస. **నగ్నచిత్రం** బిస్తలి బొమ్మ/ సకీన. **నగ్ననాట్యం** బిస్తలి సిందు. **నగ్న వీడియో** బిస్తలి పొన్నరం. **నగ్నశిల్పం** బిస్తలి చెక్కడం/ పంచాణం. **నగ్నశృంగారం** బిస్తలి పైసరం. **నగ్నస్నానం** బిస్తలి జలకం. **నగ్నస్వరూపం** బిస్తలి కానువు.

నగ్నుఁడు బిస్తలివాను. సా.మా. బిస్తలీను. సా. మా. దిస్సవాను, దిసవాను, **నగ్నురాలు** బిస్తలి, బిస్తలిత. సా.మా. దిస్సతి, దిసతి, దిస్సెత.

నగ్నోపాసన (తంత్రశాస్త్రంలో) దిస్సకొల్పు. సా.మా. బిస్తలి ఓకొల్పు.

నజరానా రాకానుక. **నజరానా సమర్పించు** రాకానుకించు.

నటం చూ. అరళు వృక్షం.

నటన (action in a drama or movie) త్రసన.

నటనా నైపుణ్యం త్రసన నేర్పు.

నటవర్గం త్రసీనిగం.

నటశిక్షణ (acting training) త్రసన నేర్పకం. **నటశిక్షణ సంస్థ** (acting institute) త్రసన నేర్పోరు.

నటించు[1] (to pretend – నిజ జీవితంలో నటించు) పచరించు.

నటించు[2] (to act on the stage or in a movie) త్రసించు. **(నిజజీవితంలో నటించు** – to pretend – కువారించు).

నటి (actress) త్రసి. **నటీమణి** (actress) త్రసిమిన్న.

నటుఁడు (actor) త్రసీను. సా.మా. త్రసన-కాను, త్రసనారి.

నట్ (బిగించేది) వివియం.

నది (river) ఏఱు. సా.మా. వాగు, వంక, వ్రంత, జొల్ల, జక్కర.

నదీగర్భం లోయేఱు. **నదీజలం** ఏటి నీరు. **నదీతీరం** ఏటి ఒడ్డు. సా.మా. ఏటి గట్టు, ఏఱొడ్డు. **నదీప్రదక్షిణం** ఏటి వలగోలు. **నదీప్రవాహం** ఏటి పారకం. **నదీమధ్యం** నట్టేఱు. **నదీమాతృక** (river-fed land) ఏటివండలి. **నదీమూలం** ఏటి మొదలు. **నదీసంగమం** (confluence of rivers) ఏర్ల కవకం.

సదీసర్జం చూ. అర్జున వృక్షం.

నదీస్నానం ఏటి జలకం. సా.మా. ఏఱోల.

నపుంసకత్వం దూబఱికం.

నపుంసకుఁడు (eunuch) దూబ.

గమనిక : ఈ అర్థంలో కొన్ని నిఘంటువులలో ఇవ్వఁబడ్డ 'అన్నగళ' తెలుఁగు కాదు.

నపుంసకీకరించు (to emasculate) దూబరించు. **నపుంసకీకరణ** (emasculation) దూబరణ.

నపుంసకీకృతం (emasculated) దూబరిదం.

నమస్కరించు దండం పెట్టు/ దణ్ణం పెట్టు. సా.మా. టేంకణించు, ఎరంగు. **(ప్రవర చెప్పి నమస్కరించడం =** ఏటికోలు).

నమస్కారం దండం, దణ్ణం సా.మా టేంకణం, ఎరంగు, ఒరిగ, కేలుమోడ్పు, కేల్మోడ్పు, కైమోడ్పు, కౌడీలు, గిడిగిళ్ళు, చేమోడ్పు, జోబిళ్ళు, నేరేడల్లులు, పబ్బతి, బేడిస, వెన్నెలకోలు. **నమస్కార భంగిమ** దండపు ఉనోజ. సా.మా. టేంకణ ఉనోజ. **నమస్కార ముద్ర** దండపు వెరలి. **నమస్కార యోగ్యత** దండపు తైమి. **నమస్కార యోగ్యుఁడు** దండపాదు. సా.మా. టేంకణపాదు.

నమస్కారార్హత చూ. సమస్కార యోగ్యత. **నమస్కారార్హుఁడు** చూ. నమస్కార యోగ్యుఁడు **నమస్కృతి/ నమస్సు.** చూ. నమస్కారం.

నమూనా (model) మాదిరి. **నమూనా కాలనీ** (model colony) మాదిరి పంచాది. **నమూనా గ్రామం** (model village) మాదిరి పల్లె. **నమూనా నగరం** (model city) మాదిరి వటారు. **నమూనా పట్టణం** (model town) మాదిరి ప్రోలు. **నమూనా పాఠశాల** (model school) మాదిరి బడి.

నమోదితం (registered) లావణిదం.

నమోదితులు (registered people) లావణిదులు.

నమోదు[1] (registering) లావణం. సా.మా. లావణింపు. **నమోదు చేయు** (to register) లావణించు. **నమోదుచేసే వ్యక్తి** (registrar) లావణకాను. **నమోదుచేసే పుస్తకం** (register) లావణం. సా.మా. లావణాంకం. **నమోదుచేసే సంస్థ** (registry) లావణోరు.

నమోదు[2] (record/ recordng) వ్రాపైలం. సా.మా. వ్రాపైలన. **నమోదుచేయఁదగినది** (recordable) వ్రాపైల పాదు. **నమోదు చేయఁబడినది** (recorded) వ్రాపైలిదం. **నమోదు చేయు** (to record) వ్రాపైలించు. **నమోదు చేసే సాధనం** వ్రాపైలకాను. **నమోదుచేసే సాధనాలు గల ప్రయోగశాల** (recordng theatre) వ్రాపైల కూటం.

నమోవాకం ఒరిగాటం. సా.మా. టేంకణిక.

నమ్రత (humility) అణఁకువ. సా.మా. మేవడి, వాంచుదనం.

నమ్రం, నమ్రుఁడు, నమ్రురాలు (humble) వాంచువు.

నయనం (eye) కన్ను. **నయనానందకరం** కనుల విందు , కనువిందు. సా.మా. కన్నుల పండుగ(వ).

నయశాలి చూ. నిపుణుఁడు.

నరకం (hell) బిస్త. **నరకం నుండి విముక్తి** బిస్త నుండి విడుమర. **నరకద్వారం** బిస్తగుమ్మం. **నరకప్రవేశం** బిస్త-సోరణ. **నరకప్రాయం** బిస్తంటి. సా.మా. బిస్తపాటి. **నరక-బాధ** బిస్తపాటు. **నరకయాతన** బిస్తకాటియ. **నరకవాసి** బిస్తకాఁపు.

నరజన్మ (human incarnation) రెంచపుట్టువు. సా. మా. రెంబుట్టువు.

నరహంతకుఁడు/ నరాంతకుఁడు రెంగ్రమీను. సా.మా. రెంగ్రమికాను. **నరహత్య** రెంగ్రమి. నరుఁడు రెంచ. సా. మా. రెంచవాను.

నర్తకి (dancer – female) సిందరిత. సా.మా. సిందిత.

నర్తకుఁడు (dancer – female) సిందరి.

నర్తన (dance) సిందాటం, సిందాట, సిందు. సా.మా. గొండిలి, గొండ్లి, మలఁపు, మలంపు. **నర్తనశాల** సిందిలి. సా.మా. సిందుప్రాకం, సిందుకూటం.

నర్తించు సిందాడు. సా.మా. మలఁగాడు, మలఁపాడు, మలంగు.

గమనిక :- 'గొండిలి'ని కొన్ని తెలుఁగు నిఘంటువులు వైకృత మని పేర్కొని, "అది కుండలాకార నృత్య"మని వ్యాఖ్యానిస్తూ, దానికి 'కుండలి' అనే సంస్కృత మాటని మూలంగా చూపాయి. కానీ సంస్కృతంలో నృత్యమనే అర్థంలో ఆ మాట ఎక్కడా లేదు. ఎవఱూ వాడలేదు. కుండలాకార నృత్యానికి సంస్కృతంలో 'హల్లీసక'మని పేరు. 'గొండిలి' అనే మాట – "కునియు/ గునియు' అనే ధాతువు నుండి వచ్చింది. ఈ ధాతువుకు తెలుఁగులో అర్థం కాస్త మారినప్పటికీ, కన్నడభాష లో మటుకూ ఇప్పటికీ నాట్యం చేయడమనే అర్థం. అదీ గాక' అలి/ ఇలి' అనే ప్రత్యయాలలో అంతమయ్యే మాటలు నూటికి 99 శాతం తెలుఁగే అయి ఉంటాయి. పైన చూపిన 'సిందు' అనేది ప్రామాణిక రూపం కాదు. కాని కోపంతో గంతులు వేయడానికీ, ఏదైనా ద్రవం త్రుళ్ళిపడడానికీ కూడా 'చిందు' అనే వాడతారు. కనుక నర్తనకీ, వీటికీ నడుమ తేడా ఉండాలనే దృష్టితో అప్రామాణికమైన 'సిందు'నే ఇక్కడ ప్రామాణికంగా తీసుకోవడం జరిగింది.

నర్మగర్భం (tongue-in-cheek) కొంటె. సా.మా. చిలిపి, తుంటరి.

నవకం తొమ్మంగి.

నవగ్రహ జపాలు విన్నరాల అలవల్లెలు.

నవగ్రహాలయం విన్నరాల గుడి.

నవగ్రహాలు తొమ్మిది విన్నరాలు. సా.మా. తొంబలులు.

నవజాత శిశువు (new-born child) ఎఱఁగందు.

నవనీతం మిసిమిరి. సా.మా. మిస్మిరి, క్రొందఱపు.

నవమి తొమ్మిక.

నవరత్నాలు తొమ్మిది మిన్నలు. సా.మా. తొమ్మిన్నలు.

నవరాత్రులు అసిపది రేలు.

నవరత్నఖచితం తొమ్మిన్నతాపిదం.

నవల (a novel) చఱాంకం.

నవమాలిక (Jasminum multiflorum) విరజాజి.

నవలాకారిణి (novelist- female) చఱాంకరి, చఱాం కరిత.

నవలాకారుఁడు (novelist - male) చఱాంకరి,

నవారు . వాలిక. సా.మా. పట్టెడ.

గమనిక : 'నవారు' తెలుఁగు కాదు.

నవీనం/ నవ్యం (new) క్రొత్త. **(ఉపసర్గరూపాలు)** క్రొ-క్రొం- క్రో-

నశించు (to perish) చూ. ధ్వంసమగు.

నశ్వరం (perishable) పొకాలు(వు), పొకారు(వు).

నష్టం/ నష్టి (loss) సేఁగి.

నస్యం ముక్కుపొడి, ముక్కుపొడుం.

నా

నాంది (prologue) లాంక. సా.మా. లాంకిక.

నాందీకరుఁడు లాంకవాను. **నాందీప్రస్తావనలు** లాంకమోకలు, లాఁకమోకలు. **నాందీవాక్యం** లాంకవల్కు.

నాకులి చూ. భుజంగాక్షి.

నాగకేసర వృక్షం (Mesua ferrea) నట్టేక మాను.

నాగరంగం (Citrus aurantium) నారింజ చెట్టు.

నాగరికత (civilization) తీరుంటం. సా.మా. తీరుంట. **నాగరికం చేయు** (to civilize) తీరుంటించు. **నాగరికం చేయఁబడిన వారు** (civilized people) తీరుంటిదులు. **నాగరికం చేయఁదగ్గ** తీరుంటపాదు. (వ్యతిరేకార్థకం : ద్రాబ = అనాగరికం, అనాగరికుఁడు ; ద్రాబకం/ ద్రాబతనం = అనాగరికత). **నాగరిక పద్ధతులు** తీరుంట(పు) కైవళ్ళు. **నాగరిక భాష** తీరుంట(పు) నుడి. **నాగరిక వేషం** తీరుంట(పు) కోలం. **నాగరిక సమాజం** (civilized society) తీరుంట(పు) కూటం.

నాగరికం, **నాగరికమైన**, **నాగరికుఁడు**, **నాగరికురాలు** (civilized) తీరుంటవాను.

నాగలోకం పామానసం.

నాగ సుగంధ వృక్షం చూ. భుజంగాక్షి.

నాగస్వరం జీనుగ్రోవి. సా.మా. మగిడి, మగిడిక్రోవి.

నాగాస్త్రం పాఁపరమ్ము.

నాజూకు (gentle) సుతారం.

గమనిక :- 'సుతారం' తెలుఁగే. ఇటువంటి మాట ఏదీ సంస్కృతంలో లేదు.

నాటకం (drama) పంజలి. సా.మా. పరియాటం. **నాటకకర్త/ నాటకకారుఁడు / నాటక రచయిత** పంజలికాను. **నాటక దర్శకత్వం** (stage–direction) పంజలి కడకానికం. **నాటక దర్శకుఁడు** (satge–director – సూత్రధారి) పంజలి క్రేఁగాను. **నాటకరంగం** పంజలి చేబైలు.

నాటకాల నటి (stage–actress) పంజలి త్రసి. **నాటకాల నటుఁడు** (stage–actor) పంజలి త్రసీను.

నాటకీయం (dramatic) పంజటి. **నాటకీయ పరిణామం** పంజటి ఎసమారిక.

నాటిక (skit – తక్కువ నిడివిలో ఆడఁదగ్గ నాటకం) పంజలిక. సా.మా. పరియాటిక.

నాట్యం (**నృత్యమనే అర్థంలో**) చూ. నర్తన. **నాట్యగురువు** సిందుకాంచువు. **నాట్యభంగిమ** సిందు-హొయ. సా.మా. సిందుహోయిక. **నాట్యమండలి** సిందుమావటం. **నాట్యవిద్య** సిందునేర్మి. **నాట్యశాస్త్రం** సిందుకట్టకం. సా.మా. సిందెఱిమి, సిందెర్మి. **నాట్యసంప్రదాయం** సిందుప్రానోజ. **నాట్యశాల** సిందుప్రాకం. సా.మా. సిందుకూటం. **నాట్యశాస్త్రకర్త** సిందెర్మికాను. **నాట్యశాస్త్రవేత్త** సిందెర్మివాను.

నాట్యాభినయం సిందుత్రసన.

గమనిక : శాస్త్రరీత్యా నాట్యం వేఱు. నృత్యం వేఱు.

నాడి పాఱం.

నాడీజ్ఞానం పాఱం తెలివిడి. **నాడీపరీక్ష** పాఱం పట్టు.

నాడీజ్యోతిష్యం సుడికాఁబల్కు.

నా

నాణ్యం, **నాణ్యత** (quality) ఇవే. సా.మా. నిగ్గు, నిగ్గరం, నిగరం, మేలిమి.

గమనిక :- 'నాణ్యం' సంస్కృతం కాదు. సంస్కృతంలో ఈ మాట ఎక్కడా ఎప్పుడూ లేదు. ఇది 'నేల, దేశం/ దేశి' అనే అర్థమిచ్చే మఱో తెలుఁగు మాట అయిన 'ఆణ్యం/ ఆణియం' నుంచి వచ్చింది. ఒక కాలంలో దేశి వస్తువులనే మేలిమిగా పరిగణించేవారు. అప్పుడు పుట్టిన మాట ఇది. ('ఆణిముత్యం, తెలఁగాణ్యం, మాఁగాణం, మాఁగాణి' కూడా ఇలా వచ్చిన మాటలే). ఇలా అజాది మాటలకు ఒక అదనపు నకారం చేరడం, లేదా నకారాది మాటలు ఆ నకారాన్ని కోల్పోయి అజాదులుగా మారడం తెలుఁగులో మామూలే. కాని ఇది సంస్కృతమనే భ్రమలో మనవారు 'నాణ్యానికి' ఒక 'త' ప్రత్యయాన్ని కూడా చేర్చి సంస్కృతీకరించి వేశారు.

నాదస్వరం మంగ్రోవి. సా.మా. ఊదువాయిదం.

నాదేయి[1] నీరుప్రబ్బలి.

నాదేయి[2] కాకినేరేడు.

నాదేయి[3] చూ. తర్కారీ వృక్షం.

నాభి (navel) బొడ్డు. సా.మా. పొక్కిలి.

నామం (name) పేరు.

నామకరణం (nomenclature) పేరుపెట్టడం, పేరుపెట్టుడు. సా.మా. పేరుపెట్టకం, పేరీటు, పేర్పేటు.

నామకరణోత్సవం బాలసారె. సా.మా. పాలసారె, బారసాల.

నామధేయం పేరుతీరు. **నామమాత్రం**(nominal) పేరికి. సా.మా. పేరుపాటి.

నామవాచకం (noun) పేరువల్కు.

నామరూపాలు పేరుపొడలు, పేర్పొడలు. సా.మా. పేరుఁగానువులు, పేర్గానువులు.

నామాంతరం (alias) మారుపేరు. సా. మా. మరుపేరు, అడ్డపేరు, లాపేరు, విపేరు.

నాయకత్వం (leadership) పరిగారం. సా.మా. పరికానికం. **నాయకత్వం వహించు** పరిగారం పూను. **నాయక లక్షణాలు** పరికాను తనరాలు. సా.మా. పరికాను తీర్తేనులు.

నాయకుఁడు (leader – male) పరికాను. **నాయకురాలు** (leader– female) పరికానిత.

నాయిక (heroine - కథానాయిక) దావరిత.

నారాయణి చూ. శతావరి.

నావ (ship, vessel) ఓడ. సా.మా. కలం.

నావిక దళం ఓడాది.

నావికుఁడు (sailor) ఓడంగి.

గమనిక :- 'ఓడ'ని మన నిఘంటువులు వైకృతంగా చూపుతున్నాయి. అది పొల్ల. దానికి మూలపదంగా కొందఱు తలపోస్తున్న 'పోత'మనే మాటయే తెలుఁగు ఓడకు సంస్కృతీకరణ. తెలుఁగు 'ఓడ'కి మూలం 'ఓడు' ధాతువు (పాఱుట, పరుగెత్తుట). ప్రస్తుతం ఈ ధాతువుకు తెలుఁగులో అర్థం వేఱుగా ఉన్నప్పటికీ, పై అర్థాలలో ఇది ఇప్పటికీ కన్నడ భాషలో ఉంది సముద్రపు టొడ్డునే బ్రతుకుతున్న తెలుఁగువారికి ఓడ తెలీదని అనుకోవడానికి తగినంత కారణం కనఁబడదు.

నాశం/ నాశనం (destruction) చూ. ధ్వంసం.

నాశకుఁడు (destroyer) చెఱపనచేట. సా.మా. పొకాల్చువు, పొకాల్పువు, వేఱువిత్తు. చూ. ధ్వంసకారుఁడు.

నాశనం చేయు చూ. ధ్వంసం చేయు.

నాశనమగు చూ. ధ్వంసమగు.

నాసాపుటాలు (nostrils) సోణాలు, ముక్కుసోణాలు. సా.మా. చెఱమలు.

గమనిక :- 'సోణా' అనేది 'సోరణ' (ప్రవేశం) కే పొట్టి రూపం.

నాసికాభరణం ముక్కెఱ. సా.మా.ముక్కుపుడక, బేసరి, అడ్డబాస.

గమనిక : ఈ అర్థంలో అక్కడక్కడ వాడుకలో ఉన్న 'నత్తు' తెలుఁగు కాకపోవచ్చు.

నాస్తికత/ నాస్తికత్వం (atheism) లేవాటుతనం. **నాస్తిక కుటుంబం** లేవాటి లెంబి. **నాస్తికధోరణి** లేవాటు వాల్కం. **నాస్తిక పత్రిక** లేవాటి తరాంకు. **నాస్తిక పార్టీ** లేవాటి ఏటం. **నాస్తిక పాలసీలు** లేవాటి పోఁగైవళ్ళు. **నాస్తిక ప్రచారం** లేవాటి వాపఱపం. **నాస్తిక ప్రభుత్వం** లేవాటి దొరతనం. **నాస్తిక భావజాలం** లేవాటు మెదలారం. **నాస్తిక మాధ్యమాలు** లేవాటి క్రోవియాలు. **నాస్తిక వంశం** లేవాటి కందోలి. **నాస్తికవాదం** లేవాటు. **నాస్తిక వాతావరణం** లేవాటి కరోలి. **నాస్తిక సమాజం** లేవాటి కూటం. **నాస్తిక సాహిత్యం** లేవాటి వ్రాయాది. **నాస్తిక సిద్ధాంతాలు** లేవాటి కడఁదేల్ముల్లు. **నాస్తికుఁడు** లేవాటి. సా.మా. లేవాటివాను. **నాస్తికురాలు** లేవాటి, లేవాటిత.

ని

నింద చూ. దుర్భాషలు.

నిందాపరుఁడు దూఱుకాను.

నిందార్హం/ నిందార్హుఁడు/ నిందాస్పదుఁడు/ నిందాస్పదురాలు/ నింద్యం/ నింద్యుఁడు/ నింద్యురాలు దూఱుపాదు. సా.మా. విళంగిపాదు.

నిందాపూర్వకం (reprehensive) దూఱుదోడు.

నిందాభరితం దూఱునింటం.

నిందార్థకం దూఱాకళం.

నిందించు (to blame) చూ. దూషించు.

నింబవృక్షం (Azadirachta indica) వేపచెట్టు.

నింబారు (గోడలో ఏర్పఱచిన గూడు) అరగూడు.

నికష/ నికషోపలం (touchstone) గీటుఱాయి. సా. మా. ఒఱఁగల్లు, టీకం.

నికుంజం (bower-house) పొదరిల్లు.

నికోచకం (Alangium salvifolium) ఊడుగచెట్టు.

నికృష్టం (sordid) చూ అధమం.

నిక్షిప్తం ముల్లిదం.

నిక్షేపం (an ancestral stash) ముల్లె, ముల్లియ.

నిక్షేపించు ముల్లించు.

నిక్షోణి (land-locked territory) ఐనేల, అయినేల. **నిక్షోణి ప్రాంతం** (land-locked region) ఐనేల పేర్చెలు. **నిక్షోణి దేశం** (land-locked country/ nation) ఐనేల సీమ.

నిగూఢం (mystery, mysterious) గుసారు. **నిగూఢ తత్త్వం** (mysticism) గుసారం. సా.మా. గుసారువాటు. **నిగూఢతత్త్వం గల/ నిగూఢ తత్త్వవేత్త** (mysterious, mystic) గుసారి. సా.మా. గుసారువాటి.

నిగ్రహం (restraint) నిలుపు. సా.మా. నిల్పరం. **నిగ్రహవంతుఁడు** నిల్పరవాను. **నిగ్రహ రహితుఁడు** నిల్పరమాలు(వు).

నిగ్రహించు (to restrain) నిల్పరించు. **నిగ్రహించుకొను** నిల్పరించుకొను.

నిఘంటువు (dictionary, lexicon) తెల్లడి. **నిఘంటు కర్త** (lexicographer) తెల్లడికాను. **నిఘంటుగతం** (lexical) తెల్లడియం. **నిఘంటు రచన** (lexicography) తెల్లడింపు. **నిఘంటు నిర్మాణం** తెల్లడికట్టు.

నిఘా (surveillance/ vigilence) డేఁజూడ్కి. సా.మా. డేఁజూపు, డేఁగన్ను. **నిఘా వేయు/ నిఘాపెట్టు** డేఁజూడ్కిపెట్టు. సా.మా. డేఁజూపు పఱపు, డేఁగన్ను వేయు.

నిచుళం (Nerium oleander) ఎఱ్ఱగన్నేరు చెట్టు.

నిజాయితీ (honesty) నికమరితనం. సా.మా. నికమరం, నడసూటికం, నడసూటితనం. **నిజాయితీ గల** (honest) నికమరి. సా.మా. నడసూటి. **నిజాయితీపరుఁడు** నికమరి. సా.మా. నడసూటివాను. **నిజాయితీపరురాలు** నికమరిత. సా.మా. నడసూటిత.

నితంబం పిఱుఁదు. సా.మా. తుంటి, మలుగు. **నితంబ పార్శ్వం** చూ. కుకుందరం.

నిత్యం (ever, always) ఎప్పుడూ, ఎల్లప్పుడూ. సా.మా. ప్రొద్దాక, ప్రొద్దుగూఁకులూ, అప్పసం, ఓరంతప్రొద్దు, నిఱుస, నిఱుసలు, నిఱుసల్, నిచ్చలు, నానాట (టి), వాలాయం, వాలెం. (**ఉపసర్గ రూపం =** అపా-). **నిత్యకార్యక్రమం** అపా-కానాటం. **నిత్యకృత్యం** అపా-వలుసు. సా.మా. అపా-చేకలి. **నిత్యక్రమం** అపా-వరుస. సా.మా. అపా-వావిరి. సా.మా. అపా-సరవి, అపా-స్రావి. **నిత్య దుఃఖితుఁడు** అపా-దావంతి. **నిత్యనైమిత్తికాలు** అప్పస-మారేటులు. **నిత్యపారాయణ** ఎప్పటీ నోపవల్లె. సా.మా. అప్పస నోపవల్లె. **నిత్యవిధి/ నిత్యకర్తవ్యం** చూ. నిత్యకృత్యం.

నిత్యావసరం నానాటి అక్కఱ/ వలయిక. **నిత్యావసర పదార్థాలు** నానాటి అక్కఱ నలిగాలు. **నిత్యావసర వస్తువులు** ఎప్పుడూ అక్కఱపడే సరుకులు/ వందాలు.

నిత్యావసరాలు నానాటి అక్కఱలు.

నిదగ్ధిక చూ. బృహతి.

నిదర్శనం కాఁజూపు. **నిదర్శనం చూపించు** (to demonstrate) కాఁజూపు, కాఁజూపించు. **నిదర్శనంగా నిలిచిన వస్తువు/ సంఘటన** కాఁజూపిక.

నిదానం (slow) నిమ్మళం. సా.మా. నెమ్మది, మెల్లన. ఒయ్యన.

నిదిధ్యాస లో-నెనసు.

నిద్రాణం (dormant) కూర్కువ. సా.మా. మణఁకువ. **నిద్రాణ స్థితి** (dormancy) కూర్కువ నిల్క. సా.మా. మణఁకువ నిల్క.

నిధి (treasure) లిబ్బి. సా.మా. దాఁపిలి. **నిధినిక్షేపాలు** లిబ్బి-ముల్లెలు.

నినదించు (to shout slogans) వాదేఱు, వాదేఱించు. **నినాదం** (slogan) వాదేరణ. సా.మా. వాదేఱిక.

నిపతించు (to fix a word–form) డివించు.

వివరణ : ఒక పదం ఒక రూపంతో చాలా కాలం నుంచి వాడుకలో ఉండడం చేతా, అది ఏర్పడిన వ్యాకరణ ప్రక్రియ సరిగా తెలియకపోవడం మూలానా, సూత్రాలను బట్టి దాన్ని విశ్లేషించకుండా, ఉన్నది ఉన్నట్లుగా నిఘంటువులో గానీ, వ్యాకరణంలో గాని ఉదాహరించడం.

నిపాతం/ నిపాతనం డివింపు. **నిపాతితం/ నిపాతిత శబ్దం** డివింత. సా.మా. డివిదం.

నిపుణ కార్మికులు (skilled workers) నేర్పరి పనివారలు.

నిపుణుఁడు (expert) చూ. కుశలుఁడు. **నిపుణుల బృందం** (a team of experts) నేర్పరుల జట్టు.

నిబంధన (rule) చౌకట్టు. **నిబంధన విధించు** చౌకట్టు పెట్టు. సా.మా. చౌకట్టును మీఁదుపేటు, చౌకట్టును మిడిపేటు.

నిబద్ధత (commitment) కట్టుబడిక.

నిబద్ధుఁడు కట్టుబడువు.

నిబిడం దట్టం. సా.మా. జొంపం, ఈఱమి, ఈఱం.

నిభాయించఁదగ్గది (sustainable) నిలఁబాటు. **నిభాయించఁదగ్గ అభివృద్ధి** (sustainable development) నిలఁబాటు ప్రెంపు. **నిభాయించఁదగ్గ జీవనశైలి** (sustainable lifestyle) నిలఁబాటు బ్రతుకోజ. **నిభాయించఁదగ్గ నాగరికత** (sustainable civilization) నిలఁబాటు తీరుంటం. **నిభాయించఁదగ్గ సాంకేతికత** (sustainable technology) నిలఁబాటు బిసెర్మి.

నిభాయించఁబడినది (sustained) నిలఁబాటరి.

నిభాయించు (to sustain/ to restrain) నిలబాటించు సా.మా. డంబాలించు. **నిభాయించుకొను** నిల్వరించుకొను.

నిమంత్రణం (invitation) జీరణ. సా.మా. రాఁజీరిక. **నిమంత్రితుఁడు** (invitee) జీరిదుఁడు. సా.మా. రాఁజీరిదుఁడు.

నిమజ్జనం (submergence) మునుపం.

నిమిత్తం (immediate causative factor) చేమూటు. **నిమిత్తకారణం** చేమూటు కతం. **నిమిత్తమాత్రుఁడు** చేమూటు-మట్టు.

నిమిషం/ నిమేషం (minute) తవన. **నిమిషమాత్రపు** (minute-long) తవనపాటి.

నిమ్నకులం క్రీఁదెవ. **నిమ్నకులస్థుఁడు** క్రీఁదెవకాను.

నిమ్నజాతి క్రీఁదేసు. **నిమ్నజాతీయుఁడు** క్రీఁదేసరి.

నియంత (dictator/ despot/ autocrat) వాకుట్టరి. **నియంతృత్వం** (despotism/ dectatorship) వాకుట్టరం. సా.మా. వాకుట్టరికం, వాకుట్రం. **నియంతృత్వ ధోరణులు** (dictatorial tendencies) వాకుట్టర వాల్కాలు.

నియంత్రణ (regulation/ control) కట్టడి సా.మా. అదుపు, చెప్పుచేతలు. **నియంత్రకం** అదుపుకాను. **నియంత్రకుఁడు** (controller) అదుపరి. **నియంత్రించు** (to control) అదుపు చేయు.

నియతం (formal) రేవాను.

నియత విద్య (formal education) రేవాను చదువు.

నియత విద్యావిధానం రేవాను (formal education syatem) నేఱిమోజ.

నియతి (consistency) అలపోకడ.

నియమం (rule) చౌకట్టు. **నియమానుగుణం** చౌకట్టువైని. **నియమానుసారం** చౌకట్టును బట్టి. **నియమోల్లంఘన** చౌకట్ల జవదాఁటు.

నియామకం (appointment/ recruitment) కోల్గారం. **నియామక అధికారి** (recruiting officer) కోల్గార(పు) మణియారి. **నియామక నిబంధనలు** కోల్గార(పు) చౌకట్లు. **నియామక పరీక్ష** కోల్గార(పు) అరైక. **నియామక ప్రక్రియ** (recruiting procedure) కోల్గార(పు) ఔనోజ. **నియామక సంస్థ** (recruiting board / panel/ agency) కోల్గార మైతి, కోల్గారాల మైతి.

నియోక్త (employer/ recruiter) కోలుకాను. సా.మా. కోల్కాను.

నియోగం[1] (engaging in a work) పన్నింపు. నియోగించు (to engage) పన్నించు.

నియోగం[2] మఱందికం.

వివరణ : పిల్లలు లేకుండానే అన్న చనిపోతే అతని తమ్ముఁడు వదినెయందు బిడ్డల్ని కలిగించాలనే ప్రాచీనాచారం. కాని అలా కలిగిన బిడ్డలు అన్నగారి పిల్లలుగానే లెక్కించఁబడతారు.

నియోగి బ్రాహ్మణుఁడు (warrior–Brahmin) బాపన దొర. సా.మా. బాపదొర, దొరబాఁపఁడు, దొరబాపన.

నియోజకవర్గం (constituency) ఎన్నరిగం. **నియోజక-వర్గ పరిధి** ఎన్నరిగ(పు) మేర. **నియోజకవర్గ ప్రజలు** ఎన్నరిగ(పు) మంది. **నియోజకవర్గపు వోటర్లు** ఎన్నరిగ (పు) ఈకోలరులు. **నియోజకవర్గ సమస్యలు** ఎన్నరిగపు చిక్కులు. సా.మా. ఎన్నరిగ(పు) కైపదాలు.

నిరంకుశం (autocratic, dictatorial, despotic) ఎలందారు. సా.మా. తనింపాటి, తట్టుతోఁపు, లాఁగ్రేణి. **నిరంకుశ ఆజ్ఞ/ఆదేశం** ఎలందారు ఉత్తర్వు. **నిరంకుశ చట్టం/ నిరంకుశ శాసనం** ఎలందారు చట్టం. **నిరంకుశ త్వం** ఎలందారుతనం. సా.మా. తనింపాటికం, లాఁగ్రే-ణికం. **నిరంకుశత్వపు ఛాయలు** ఎలందారు పోకిళ్ళు. **నిరంకుశ ధోరణి** ఎలందారు వాల్కం. **నిరంకుశ నిబంధన** ఎలందారు చౌకట్టు. **నిరంకుశ నిర్ణయం** ఎలందారు నేటు. **నిరంకుశ పరిపాలన** ఎలందారు ఏల్బడి. **నిరంకుశ పరిపాలకుఁడు** ఎలందారు ఏలిక. **నిరంకుశ ప్రభుత్వం** ఎలందారు దొరతనం. **నిరంకుశ మనస్తత్వం** ఎలందారు నెఱగాకడ. **నిరంకుశ యుగం** ఎలందారు ఎడాయి. **నిరంకుశ వాతావరణం** ఎలందారు కరోలి. **నిరంకుశ వ్యవస్థ** ఎలందారు అమరం. సా.మా. ఎలందారు అచ్చు కట్టు. **నిరంకుశ సంస్కృతి** ఎలందారు అలజందం.

నిరంజనం/ నిరంజనుఁడు (detached - ఏ బాదరబందీ లేనివాఁడు) అచ్చాళు. సా.మా. తగులమాలువు. **నిరం-జనత్వం** అచ్చాళుదనం. సా.మా. తగులమాలిక.

నిరంతరం (incessant/ continuous) అప్పసం. సా.మా. చొఱపోత, ఎడమాలు. **నిరంతర వేధింపు** అప్పస(పు) ఆరడి. **నిరంతర శ్రమ** అప్పస(పు) పాటు. సా.మా. అపా-పాటు, అప్పస(పు) గాసి, అపా-గాసి, అప్పస(పు) హొంత. అపా-హొంత. **నిరంతర శ్రమజీవి** అపా-హొంతవాను.

నిరంతరాయం (honest) అప్పసం. సా.మా. త్రెంపిఁడి, ఎడతెగణి, ఎడమాలు. **నిరంతరాయ సరఫరా** అప్పస పార్నంపు.

నిరపాయం (harmless) ఎగ్గిఁడి. సా.మా. అకదెప్ప-రం, అకమోపాది.

నిరపేక్షం (not requiring – కోరనిది, అవసరం పడ-నిది) అక్కఱమాలు. (ఉదా: **గురు నిరపేక్షం** = గురువు అక్కఱలేని చదువు = కాంచువక్కఱమాలు. చూ. సాపేక్షం).

నిరర్థకం (useless) కొఱమాలు(వు). **నిరర్థక జీవితం** కొఱమాలు బ్రదిమానం/ బ్రతుకు.

నిరశన (fasting) పస్తు. సా.మా. కడిమాలిక. మెసవ-మాలిక, తినమి, మెసవమి, కుడువమి. **నిరశన దీక్ష** పస్తు మేగలి.

నిరసన ఎదిరేవ. **నిరసనకారుఁడు** ఎదిరేవరి. **నిర్సన వ్యక్తం చేయు** ఎదిరేవ వెలిబుచ్చు.

నిరసించు ఏవరించు. సా.మా. ఎదిరేవరించు.

నిరాకరణ (denial) లేవల్కు. **నిరాకరించు** (to deny) లేవల్కు. **నిరాకర్త** లేవల్కరి. **నిరాకరణీయం** లేవల్కలవి. **నిరాకృతం** లేవల్కిదం.

నిరాకారం/ నిరాకారుఁడు (formless/ amorphous) కానుమాలు(వు). సామా. మేనిఁడి, మేనిండి. **నిరాకార స్వరూపం** మేనిఁడి మైకానువు.

నిరాటంకం నిరుకళం. సా.మా. అడ్డులేని, అడ్డులేమరి, అడ్డుమాలు, ఆఁకమాలు.

గమనిక :- 'ఆటంకం' అనే మాట సంస్కృతంలో ఎక్కడా లేదు. దానికి 'నిర్' అనే సంస్కృత ఉపసర్గ చేర్చివాడడం ఇంకా విచిత్రం. అది 'అడ్డంకి' అనే తెలుఁగు మాటకే 'అమ్-అహా పద్ధతి'లో చేసిన సంస్కృతీకరణ.

నిరాడంబరం (simple) అసివందం. **నిరాడంబరత్వం** అసివందకం. సా.మా. అసివందతనం.

నిరామయం (unafflicted - వేదాంతంలో) రైమాలు-(వు). సా.మా. వైమాలు(వు).

నిరాలంబం నడివ్రేలం.

నిరాశ అడుక్రచ్చు.

నిరాశావహం (hopeless) క్రచ్చేటు. సా.మా. క్రచ్చిఁడి. **నిరాశావహ పరిస్థితి** (hopelessness) క్రచ్చేటుదనం. సా.మా. క్రచ్చిఁడి నిల్క.

నిరాశావాదం (pessimism) క్రచ్చుమాలిక. **నిరాశా-వాది** (pessimist – male) క్రచ్చుమాలువు **నిరాశా-వాదిని** (pessimist – female) క్రచ్చుమాలువు సా. మా. క్రచ్చుమాలిత.

నిరీక్షణ (waiting) ఎదురుచూపు. సా.మా. ఎదురు-చూడ్కి, వేచిక వేచిచూడ్కి.

నిరీక్షకుఁడు, **నిరీక్షకురాలు** వేచువు.

నిరీక్షించు (to await) ఎదురుచూచు. సా.మా. వేచి-చూడు, వేచు.

నిరీక్ష్యుఁడు (గౌరవింపఁదగినవాఁడు/ పూజ్యుఁడు) వేచిక పాదు.

నిరుక్తి (etymology) తొలిమి, తొల్మి. **నిరుక్తికారుఁడు** (etymologist) తొలిమికాను. **నిరుక్తివేత్త** తొలిమివాను

నిరుత్తరుఁడు (speechless) మారుమెంగ. సా.మా. వితాకు.

నిరుపద్రవం (harmless) గొహారిఁడి. గొహారిండి. సా.మా. హావళిమాలు.

నిరుపమం/ నిరుపమానం సాటిమాలు. సా.మా. సాటిలే-మరి, ఎనలేమరి, పోల్కిఁడి. **నిరుపమత్వం** సాటిమాలిక. సా.మా. సాటిలేమి, ఎనలేమి, పోల్కిఁడికం.

నిరూపకుఁడు మూదలింపరి. సా.మా. కాఁజూపరి.

నిరూపణ (proof) మూదలి. సా.మా. మూఁదలింపు. సా.మా. కాఁజూపకం.

నిరూపణీయం (verifiable) మూదలిపాదు.

నిరూపించు (to prove) మూదలించు సా.మా. కాఁ-జూపు. **నిరూపితం** (proven) మూదలిదం. సా.మా. కాఁజూపిదం.

నిరోధం అటకా. సా.మా. అడ్డం, అడం, అడ్డంకి, అడ్డ-గింత, అడ్డగింపు, అడ్డి, అడ్డు, ఆఁపకం, కట్టడి, నిలు-వఱింపు, సవర.

నిరోధ కారణం అడంకతం.

నిరోధకం అడంకాను.

నిరోధక శక్తి అడంకానోపకం.

నిరోధకుఁడు, **నిరోధకురాలు** అడకాను. సా.మా. అడ్డగిం-పరి.

నిరోధనీయం అడ్డలవి. సా.మా. ఆఁపల్వి, సవరపాదు.

నిరోధించు (to hinder) అటకాయించు. సా.మా. కట్టడి చేయు, అడ్డు అడ్డుకొను అడ్డగించు, ఆఁకపెట్టు, ఆఁకించు, ఆఁపు, కట్టుపఱచు, తడకట్టు నట్టుపఱచు, నిలువఱించు, సవరపెట్టు.

నిరోధితం అటకాయిదం. సా.మా. అడ్డిదం, ఆఁపిదం, నిల్వఁటిదం.

నిర్గుండి చూ. శేఫాలి.

నిర్గుణం, **నిర్గుణుఁడు** (వేదాంతంలో) అంటుమాలు(వు). **నిర్గుణతత్త్వం/ నిర్గుణత్వం** అంటుమాలిక. **నిర్గుణ పాదుకలు** అంటుమాలు మల్కడాలు. **నిర్గుణస్వరూపం** అంటుమాలు కానువు.

నిర్గుణోపాసన (formless worship) అంటుమాలు కొల్పు.

నిర్ఘాంతపోవు (to be shocked, flabbergasted) నివ్వెరపోవు, నివ్వెరపడు. సా.మా. బిత్తరపోవు, తెల్లఁబోవు.

నిర్జనం (desolate) బరివి, బర్వి. సా.మా. నిలుకొల్ల. **నిర్జన ప్రదేశం** బరివి చోటు. సా.మా. బరివిబైలు, బర్వియం. **నిర్జన భవనం** బరివి బవంతి. సా.మా. నిలుకొల్ల కట్టడం.

నిర్జనారణ్యం బరివి కోన. సా.మా. నిలుకొల్ల కాన(లు).

నిర్జలీకరణ (dehydration) తడారిక. సా.మా. తడారింపు.

నిర్జలీకరించు (to dehydrate) తడార్చు.

నిర్జలీకృతం (dehydrated) తడారిన, తడార్చిన. సా.మా. తడారిదం, తడార్చిదం.

నిర్జలోపవాసం (మంచినీళ్ళు కూడా త్రాఁగకుండా ఉపవాసముండటం) నిప్పస్తు.

నిర్ణయం (decision) నేటు. సా.మా. తేలిమి, తేల్మి. **నిర్ణయ బాధ్యత** (decision-making) నేటుమోపిక.

నిర్ణయాధికారం నేటు మణియం.

నిర్ణయించు (to decide) నేటు. **నిర్ణయించుకొను** నేటుకొను. **నిర్ణయించుకొనే హక్కు** నేటుతార్మి.

నిర్ణాయకం (decisive) నేటుకాను.

నిర్ణీతం (fixed- ఖచ్చితం) ప్రెబ్బోతి. సా.మా. నేటిదం.

నిర్ణేత (determinant) నేటరి. సా.మా. నేటుకాను.

నిర్ణిద్రం (incessant) ఎసల్మాలు(వు).

నిర్దయ (mercilessness) జాలిలేమి. సా.మా. జాలిమాలిక. **నిర్దయుఁడు** జాలిమాలు(వు).

నిర్దాక్షిణ్యం, **నిర్దాక్షిణ్యత** అకక్కటిక.

నిర్దిష్టం (specified) క్రేవాటి. సా.మా. నిరుకాటి.

నిర్దేశకుఁడు/ నిర్దేష్ట (director) క్రేఁగాను. సా.మా. క్రేఁజూపరి.

నిర్దేశం/ నిర్దేశనం (direction/ prescription/ suggestion) క్రేఁజూపకం.

నిర్దేశించు (to direct/to prescribe/to suggest) క్రేఁజూపు. **నిర్దేశితం** (prescribed/ suggested) క్రేఁజూపిదం.

నిర్దోషం/ నిర్దోషి/ నిర్దుష్టం (unblemished, innocent, flawless) నెరసుమాలు(వు).

నిర్ధారకం, **నిర్ధారకుఁడు**, **నిర్ధారకురాలు** నిక్కరి.

నిర్ధారణ (making sure - నిక్కంగా ఉన్నదనో లేదనో ఖాయం చేసుకోవడం) నిక్కరింపు, నికరింపు. సా.మా నిక్కరం, నిక్కరణ, నికరణ.

నిర్ధారణీయం నిక్కరపాదు.

నిర్ధారించు (to make sure) నిక్కరించు, నికరించు. **నిర్ధారితం** నిక్కరిదం, నికరిదం.

గమనిక :- 'నికరం' అనే మాటలో దాఁగి ఉన్న 'నిక్కం' అనే తెలుఁగుమాటనీ, దాని చివర చేరిన 'అరం' అనే తెలుఁగు ప్రత్యయాన్నీ గుర్తుపట్టలేక చాలామంది ఇది సంస్కృతమనే భ్రమలో ఉన్నారు.

నిర్బంధం (detention) నికటం, నికాటం. సా.మా. తరువు, తరువీటు, మల్లట, మల్లటం. **నిర్బంధకుఁడు** నికాటకాను. సా.మా. తరుకాను, తరువరి, తరువీటరి.

నిర్బంధించు (to detain) నికటించు, నికాటించు. సా.మా. తరువిడు, తరువుసేయు. **నిర్బంధితుఁడు** (detenu) నికాటి.

నిర్భయం (fearless) వెఱమాలు. **నిర్భయత్వం** (fearlessness) వెఱమాలిక. సా.మా. వెఱలేమి. **నిర్భయశాలి** వెఱమాలు(వు). సా. మా. వెఱలేమరి.

నిర్భాగ్యుఁడు (wretch) దేబిరి. సా.మా. దేబిరిగొట్టు.

నిర్మలం తేఁట. **నిర్మలత/ నిర్మలత్వం** తేఁటదనం.

నిర్మాణం (construction) కట్టుబడి.

నిర్మాత (కట్టేవాఁడు = builder) కట్టరి.

నిర్మాపకుఁడు (దగ్గరుండి కట్టించుకునేవాఁడు) కట్టుబడికాను.

నిర్మించు కట్టు. సా.మా. ఎసకట్టు.

నిర్మాణం (structure) కట్టుబడి. సా.మా. ఎసకట్టు. (ఉదాహరణకు :- రక్తకణాల నిర్మాణం = నెత్తుటి నలుసుల ఎసకట్టు). **నిర్మాణపరమైన లోపాలు** (structural defects) కట్టుబడి లోటులు/ లోటుపాట్లు. సా.మా. ఎసకట్టు వీసరాలు.

నిర్మూలం పెకలం. **నిర్మూలకుఁడు** పెకల్పరి.

నిర్మూలన (eradication/ annihilation/ elimination) పెకల్పు, పెకిలింపు, పెకిలింత.

నిర్మూలించు (to root out) పెకల్చు, పెకిలించు. **నిర్మూలితం** పెకలిదం, పెకల్పిదం.

నిర్యాణం కడజాను.

నిర్లక్ష్యం చూ. అలక్ష్యం.

నిర్లవణీకరణ (desalination– నీళ్ళలోని ఉప్పుశాతాన్ని బాగా తగ్గించి మంచి త్రాగునీరుగా మార్చడం) ఇమ్మరింపు. **నిర్లవణీకరణ కర్మాగారం** (desalination plant) ఇమ్మరాణం.

నిర్లవణీకరించు (to desalinate) ఇమ్మరించు.

నిర్లవణీకృతం (desalinated water - ఉప్పు బాగా తగ్గించఁబడిన నీరు) ఇమ్మరిదం.

నిర్లిప్తం (nonchalant) మట్టసం. **నిర్లిప్తత** (nonchalance) మట్టసం. **నిర్లిప్త ధోరణి** మట్టస(పు) వాల్కం.

నిర్వంశం చాలుమాయిక, చాల్మాయిక. **నిర్వంశుఁడు** (తన తర్వాత తన వంశము కొనసాఁగనివాఁడు) చాలుమాయువు, చాల్మాయువు.

నిర్వచనం (definition) నిఱువల్కు. **నిర్వచనీయం** (definable) నిఱువల్కలవి. **నిర్వచించు** (to define) నిఱువల్కు. **నిర్వాచకుఁడు** నిఱువల్కరి. నిర్వాచితం (defined) నిఱువల్కిదం.

నిర్వహణ (managing) నెఱపం, నెఱపకం, నెఱపు. **నిర్వహణ పద్ధతి** (managing method) నెఱపోజ. **నిర్వహణలోపాలు** నెఱపులోటులు. **నిర్వహణశైలి** (managing style) నెఱపు రేవ.

నిర్వహణీయం (manageable) నెఱపల్వి.

నిర్వాహకం/ నిర్వాకం నెఱపకం. **నిర్వాహక బృందం/ సంస్థ** (management panel/ board) నెఱపోరు.

నిర్వాహకుఁడు (manager) నెఱపరి. **నిర్వాహకురాలు** నెఱపరి, నెఱపరిత.

నిర్వాహితం (managed) నెఱపిదం.

నిర్వాణం చూ. నిర్యాణం.

నిర్వికల్ప సమాధి మరుమాలు కోలంగం.

నిర్వికారం (nonchalant) ఉల్కరమాలు. **నిర్వికార ధోరణి** ఉల్కరమాలు వాల్కం. **నిర్వికారుఁడు** ఉల్కరమాలు(వు). **నిర్వికారురాలు** ఉల్కరమాలు(వు) ఉల్కరమాలిత.

నిర్విఘ్నం (uninterrupted) ఎడత్రెంపిఁడి. సా.మా. త్రెంపిఁడి. **నిర్విఘ్న పరిసమాప్తి** త్రెంపిఁడి ముగింపు. సా.మా. త్రెంపిఁడి తేఱుగడ, త్రెంపిఁడి అవకం.

నిర్విచారం (unworried) వగమాలు. సా.మా. వగపిఁడి, వగలేమిటి.

నిర్విచారుఁడు వగమాలువు. సా.మా. వగలేమరి.

నిర్విణ్ణుఁడు/ నిర్విణ్ణురాలు ఊపడువు. సా.మా మ్రాన్పడువు, మ్రాన్పాటి.

నిర్వేదం ఊపడిక, మ్రాన్పాటు.

నిర్వ్యాజం కతమాలు.

నిలయం తావలం. సా.మా. నెలవు, ఇరవు.

నివర్తకుఁడు తీరింపరి.

నివర్తించు తీర్చు. సా.మా. తీరించు.

నివసించు (to reside) కాఁపరముండు. సా.మా. కొఱలు, నట్టుకొను, పొదలు, నెక్కొను, టెంకిగొను.

నివారకం (preventive) అరికట్టువు. సా.మా.అడంకాను, అడ్డం, అడ్డు, డెక్కువు.

నివారణ (prevention) అరికట్టడం, అరికట్టు, అరికట్టుడు. సా.మా. అడ్డకం, డెక్కు.

నివారణీయం (preventable/ avoidable) అరికట్టలవి. సా.మా. అడ్డలవి, డెక్కలవి.

నివారించు (to prevent) అరికట్టు. సా.మా. అడ్డు, డెక్కు. **నివారితం** అరికట్టిదం. సా.మా. అడ్డిదం, డెక్కిదం.

నివాసం (residence) ఇల్లు. సా.మా. ఇరవు, ఉడిదలం, ఉనికి, ఉనికిపట్టు, కట్టుముట్టు, కాఁపరం, కొఱలం, నట్టు, నెలవు, మనికిపట్టు, విడిముట్టు. **నివాస ప్రాంతం** (residential zone – కాలనీ, బస్తీ, టౌన్షిప్ మొ॥) పంచాది. సా.మా. ఉనికిబైలు, ఉనికిసీమ. కొఱలకం, కొఱలుబైలు. **నివాసయోగ్యం** (habitable) ఉనికిపాదు. సా.మా. కొఱలుపాదు. **నివాసస్థలం** ఉనికిచోటు,

నివాసి (resident) కాఁపరస్తుఁడు. (సీ) కాఁపరస్తురాలు. సా.మా. నెలవరి.

నివృత్తప్రయోజనం (అక్కఱ తీఱిపోయిన వస్తువు) కొఱదీఱిదం.

నివృత్తి తీఱకం. (పక్షాంతరంలో) క్రమ్మఱం. సా.మా. తీరింపు, తీరణ.

నివేదకుఁడు (reporter) కాఁదెల్పరి.

నివేదకురాలు కాఁదెల్పరి, కాఁదెల్పరిత.

నివేదన (reporting) కాఁదెల్పన. సా.మా. కాఁదెల్పు.

నివేదనీయం (reportable) కాఁదెల్పలవి.

నివేదిక (report) కాఁదెల్పిక.

నివేదితం కాఁదెల్పిదం. (reported thing) **నివేదిత అంశాలు** కాఁదెల్పు పరియలు. **నివేదిత వార్తలు** కాఁదెల్పు కోటీలు. **నివేదిత సమాచారం** కాఁదెల్పు తెలిమానం.

నిశాచరం, **నిశాచరుఁడు**, **నిశాచరురాలు** (nocturnal) రేదారువు. **నిశాచర-** (సమాసంలో పూర్వావయవంగా రేదారు-).

నిశితం (sharp, incisive) పదును, పదునైన. సా.మా. వాడి, చికిలి, కోసు, వాలారు, మొఱక. **నిశితత్వం** పదును. సా.మా. వాడిదనం, వాడిమి, చికిలిదనం, కోసుదనం, వాలారిక, వాలారుదనం. **నిశిత పరిశీలన** పదునైన తేఱిచూడ్కి. **నిశిత పరిశీలకుఁడు** వాడి తేఱిచూడరి.

నిశితాలోచన లోఁతైన తలపోత.

నిశ్చయం (resoluteness, determination) నేటు.

నిశ్చయించు (to detrermine) నేటు.

నిశ్చితం నేటు. సా.మా. నిరుకు.

నిశ్చితార్థం (betrothal) తములాలు. సా.మా. పైడిముడుపు, వక్కాఁకరం, మనుమాటకం.

నిశ్చలం (constant) కట్టెపారు. సా.మా. మెఱియ. **నిశ్చల తత్త్వం** కట్టెపారు కాకడ. సా.మా. మెఱియ కాకడ. **నిశ్చలత్వం** కట్టెపారుదనం. సా.మా. కట్టెపారిక. సా.మా. మెఱియదనం. **నిశ్చల మనస్సు** మెఱియ నెఱం. **నిశ్చల హృదయం** మెఱియ డెందం. **నిశ్చల స్థితి/ నిశ్చలావస్థ** మెఱియ నిల్క.

నిశ్చింతగా అరిమాలుగా. **నిశ్చింత** అరిమాలిక.

నిశ్చింతుఁడు అరిమాలు(వు).

నిశ్చేష్టుఁడు (stunned) విఱాకు. సా.మా. మ్రాన్పాటి, తటకా, బిత్తరి.

నిఃశ్వసించు (exhale) దిగనూర్చు. **నిఃశ్వాస** దిగనూర్పు.

నిశ్శబ్దం (పరిసరాలలో చప్పుడు లేకపోవడం) నిమ్మళం. **నిశ్శబ్ద పరిణామం** నిమ్మళపు ఎసమారిక/ఎసమార్పు. **నిశ్శబ్ద వాతావరణం** నిమ్మళపు కరోలి. **నిశ్శబ్ద విప్లవం** నిమ్మళపు వక్కళం.

గమనిక :- ఇంగ్లీషులో అన్ని సందర్భాలకీ silence అనే వాడతారు. తెలుఁగులో మటుకు – పరిసరాలలో చప్పుడు లేకపోతే 'నిశ్శబ్దం' అనీ, మనుషులు చప్పుడు చెయ్యకపోతే 'మౌనం' అనీ వాడతారు. ఈ అర్థాలకి అచ్చతెలుఁగు మాటలు కూడా ఉన్నాయి. అవి ఇక్కడ ఇవ్వఁబడ్డాయి.

నిశ్శేషం ఊచమట్టు.

నిషా మత్తు. సా.మా. మంపు. మైకం, మైదు ,మ్రబ్బు, లాహిరి.

గమనిక :- 'నిషా, 'కైపు, కైవు' తెలుఁగు కావు. 'మత్తు' మటుకు తెలుఁగే. సంస్కృతంలో ఉన్న 'మత్తం, మత్తత' అనే మాటలతో దీనికి పోలికలు ఉన్నప్పటికీ దాని మూలం వేఱు. దీని మూలం వేఱు. తెలుఁగు 'మత్తు'కు మూలం మరు/మర్ అనే Proto-Telugu ధాతువు. 'కనిపించకపోవడం, తెలియకపోవడం' అని దాని అర్థం కావచ్చు. దాన్నుంచి కాలక్రమంలో 'అజ్ఞానం, చీఁకటి' మొదలైన అర్థచ్ఛాయలు కూడా ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాడుకలో ఉన్న 'మఱపు, మఱుగు, మఱక, మచ్చ, మబ్బు' మొదలైన బారాది మాటలకి ఈ 'మర్' ధాతువే మూలం.

నిషాదుఁడు బోయ. సా.మా. ఎఱుకు, ఎర్కు.

నిషిద్ధం (forbidden, prohibited) వదాటిదం.

నిషేధం (ban) వదాటం. సా.మా. ఆఁక, ఆంక.

నిషేధించు (to ban) వదాటించు.

నిషేధించేవాఁడు వదాటరి.

నిషేకం (శోభనం) చూలుగారం, చూల్గారం. సా.మా. అచ్చటుకం.

నిష్కంటకం గతుకిఁడి, గతుకిండి. సా.మా. గతుకుమాలు.

నిష్కళంకం, నిష్కళంకుఁడు, నిష్కళంకురాలు (spotless, unblemished) మచ్చలేని. సా.మా. మచ్చలేణి, మచ్చలేమరి, మచ్చమాలు(వు). **నిష్కళంక చరిత్ర** మచ్చలేని జరిమి. **నిష్కళంక జీవితం** మచ్చలేని బ్రదిమానం. **నిష్కళంక ప్రవర్తన** మచ్చలేని నడవడి. **నిష్కళంక సేవ** మచ్చలేని వరవ. **నిష్కళంక హృదయం** నలఁకలేని డెందం.

నిష్కామ కర్మ కోర్కిఁడి చైవు.

నిష్కాముఁడు కోర్కిఁడి, కోర్కిఁడివాను. **నిష్కాముఁరాలు** కోర్కిఁడి, కోర్కిఁడిత, కోర్కిమాలిత.

నిష్కారణం (unreasonable) నెట్టపంట.

నిష్కృతి (atonement - ప్రాయశ్చిత్తం) తీఱిమి, తీర్మి. సా.మా. ప్రోజు. ప్రోజుతతం.

నిష్క్రమణ (exit) బైల్వారిక. సా.మా. బయల్వారిక, వెలివారిక, వెల్వారిక.

నిష్క్రమించు (to quit, to exit) బైల్వారు. సా.మా. బయల్వారు, బగళించు, వెలివారు, వెల్వారు.

నిష్క్రాంతం/ నిష్క్రాంతుఁడు/ నిష్క్రామకుఁడు/ నిష్క్రామి బైల్వారువు.

నిష్క్రియ (inaction) రికామికం. సా.మా. రికామితనం.

నిష్క్రియాపరుఁడు రికామి, రికామివాను. **నిష్క్రియాపరురాలు** రికామి, రికామిత. **నిష్క్రియాపరత్వం** చూ. నిష్క్రియ.

నిష్ఠ (rigour) ప్రాదు, ప్రాదుక.

నిష్ఠాగరిష్ఠుఁడు/ నిష్ఠాపరుఁడు ప్రాదరి. సా.మా. ప్రాదువాను. **నిష్ఠాపరురాలు** ప్రాదిత, ప్రాదువానిత.

నిష్ఠురం/ నిష్ఠూరం (curt) కట్టెవిఱుపు. సామా. గెంటసం, గండ్ర.

నిష్ఠుర వచనం/ నిష్ఠురోక్తి కాఱొడ్డెం, కాఱొడ్డియం. సా. మా. జడ్డుఁబల్కు.

గమనిక :- 'నిష్ఠురం / పరుషం' అనే అర్థంలో ప్రస్తుతం విఱివిగా వాడుకలో ఉన్న 'దురుసు' అనే మాట తెలుఁగు కాదు.

నిష్ణాతత్వం ఆరితేఱిక. సా.మా. కాకల్దీరుడు, మెఱికతనం. **నిష్ణాత/ నిష్ణాతుఁడు, నిష్ణాతురాలు** (accomplished) ఆరితేఱువు. సా.మా. కాకల్దీరువు, మెఱిక.

నిష్పత్తి (ratio) పాళం.

నిష్పన్నం (derived/ derivative) కలిగిదం, కల్గిదం.

నిష్పాదకుఁడు, నిష్పాదకురాలు కలిగింపరి. **నిష్పాదన** (derivation) కలిగింపు. సా.మా. పుట్టింపు. **నిష్పాదించు** కలిగించు.

నిష్పక్షపాతం (impartiality) వలప్రక్కమాలు. సా. మా. సరిపాలికాను, సరిపాల్కాను. **నిష్పక్షపాతి** (impartial one) వలప్రక్కమాలు(వు) సా.మా. సరిపాలుకాను.

నిష్ఫలం (fruitless) దండుగ, దండగ. సా.మా. కడివోక, వమ్ము, వాయం.

నిష్ప్రయోజనం (useless) కొఱమాలు(వు) సా.మా. అక్కఱమాలు(వు), మేల్తనమాలు(వు), పొంటియ మాలు(వు), పొంటె మాలు(వు).

నిస్తేజం (lacklustre) పానుఁగు, పానుంగు. **నిస్తేజ-మగు** పానుఁగుపడు, పానుంగుపడు.

నిస్త్రాణ (haggard) త్రాణమాలు, త్రాణమాలిక. సా. మా. త్రాణలేమి.

గమనిక :- 'త్రాణ' పూర్తిగా తెలుఁగే. సంస్కృత 'త్రాణానికీ' దీనికీ అర్థంలోనే కాక మూలంలో కూడా పోలిక లేదు. సంస్కృతంలోని 'త్రాణానికి' రక్షణ అని అర్థం. తెలుఁగు 'త్రాణ'కి ఓపిక, శక్తి అని అర్థం. తెలుఁగు 'త్రాణ'కి మూలం – తెలుఁగు ధాతువైన 'తాళు' (ఓర్చుకొను). ఆ తరువాత ఎవఱో దానికి అనవసరమైన ఆదిరేఫ చేర్చి త్రాళ → త్రాణ చేశారు. ఈ 'తాళు' ధాతువు నుంచే వేఱే తెలుఁగు మాటలైన 'తాలిమి, తాళీకుఁడు' (సమర్థుఁడు) మొదలైన మాటలు కూడా వచ్చాయి. 'త్రాణ' సంస్కృతంగా ప్రచారం కావడమే కాకుండా దానికి 'నిస్' అనే సంస్కృత ఉపసర్గని కూడా చేర్చడం ఆశ్చర్యకరం.

నిస్పృహ (frustration) ఉసూరు. **నిస్పృహలో ఉన్న-వాడు** ఉసూరి. సా.మా. ఉసూరువాను. **నిస్పృహ కలి-గించు** ఉసూరించు. **నిస్పృహ పొందు** ఉసూరిల్లు, ఉసూరిలు.

నిస్పృహాకరం/ నిస్పృహామయం (frustrating) ఉసూరుకాను.

నిస్సంగం (detached) తొలమాలు. **నిస్సంగత్వం** (detachment) తొలమాలిక.

నిస్సంగుఁడు (detached) తొలమాలు(వు). **నిస్సంగు-రాలు** తొలమాలు(వు), తొలమాలిత.

నిస్సంతు (issueless) పట్టిమాలు(వు).

నిస్సత్తువ (haggard - నిస్త్రాణ) త్రాణమాలిక. సా.మా. ఓటాటిక, డయ్యిక, జావగారుడు.

నిస్సహాయత (helpless) చూ. దైన్యం.

నిస్సహాయుఁడు, నిస్సహాయురాలు (helpless) చూ. దీనం/ దీనుఁడు.

నిస్సారకారం మజ్జు. సా.మా. సవికాకు.

నిస్సారం (barren) చవిటి, చౌటి. సా.మా. అగంజ, చివుకు, పోరచి, పిండిపీచం, బూలి, మక్కి. **నిస్సారమగు** సాల్వడు.

నీ

నీచం (mean) క్రించు. సా.మా. తఱ్ఱ, నాలి, పాదలి.

నీచజాతి దురువరం.

నీచత్వం (meanness) క్రించుదనం. సా.మా. నాలి-తనం తఱ్ఱతనం.

నీచుఁడు క్రించువాను. సా.మా. నాలిమ్రుచ్చు, తఱవాను, పాదలి. **నీచురాలు** క్రించిత, క్రించెత, క్రించు-రాలు. సా.మా. తఱతి, పాదలిత

నీచోక్తి చూ. నీచ వచనం.

నీతి (a moral, morality, ethics) నడితి. **నీతి-నియమాలు** నడితిచౌకట్లు. **నీతిపద్యం నడితి** అల్లు. **నీతి-పరుఁడు** నడితివాను. **నీతిపరురాలు** నడితియ. **నీతి-విరుద్ధం** నడితెదిరి. **నీతిశాస్త్రం** నడితెఱిమి, నడితెర్మి. **నీతి శాస్త్రవేత్త** నడితెర్మివాను. **నీతిశాస్త్ర రచయిత** నడితెర్మి-కాను. **నీతిహీనం, నీతిహీనుఁడు** నడితిమాలు(వు). **నీతి-హీనురాలు** నడితిమాలు(వు), నడితిమాలిత **నీతిహైన్యం** నడితిలేమి. సా.మా. నడితిమాలిక.

నీప వృక్షం చూ. కదంబ వృక్షం.

నీరాజనం నివాళి. సా.మా. నివ్వాళి. (చూ. ఆరతి).

నీలమణి (blue sapphire) వినోకం. సా.మా. వినోక మిన్న.

నీలవర్ణం/ నీలిరంగు (blue) అవిరి. సా.మా. అవిరి కౌరు, వినోక, వినోక కౌరు.

నీలి/ నీలిని (Indigofera tinctoria) నీలిచెట్టు. సా. మా. అవిరి చెట్టు.

నీలిక చూ. శేఫాలి.

నీలివార్త వాకోటి.

నీలివృక్షం చూ. ఝింటీ వృక్షం.

నీవార తండులం నివ్వరి.

గమనిక : 'నీవారం' నివ్వరి కి సంస్కృతీకరణ అని తేఁటగా తెలిసిపోతున్నది.

నీవి పోకముడి.

ను

నుతి (praise) పొగడ్త, పొగడిక. సా.మా. మెచ్చు, కొండాట, కొండాటం, కొనియాట, కొనియాటం, కైవారం, గణుతి, తెలపం. **నుతించు** (to praise) పొగడు. సా.మా. మెచ్చు, కొండాడు, కొనియాడు, కైవారము చేయు, కైవారించు, గణుతించు, తెలచు.

నూ

నూతనం/ నూత్నం (new) క్రొత్త. సా.మా. లేఁబరువు. (సమాసంలో పూర్వావయవంగా, సందర్భాన్ని బట్టి) క్రొ, క్రొం, క్రో, క్రోన్.

నూతన గృహం క్రొత్త ఇల్లు. **నూతన గృహప్రవేశం** పాలపొంపు.

నూతనానురాగం లే-మరులు, లే-మర్లు.

నూపురం అందె, అందియ. సా.మా. జంగె, జంగియ. **నూపుర ధ్వని** గిలుకు.

గమనిక : 'అందె' కి కూడా మన పండితులు 'అందుః, అందుకమ్' అనే రూపాల్ని కల్పించి సంస్కృత నిఘంటువుల్లో కలిపారు. 'అందె' తెలుఁగులోని 'అంజ' అనే మాట నుంచి వచ్చింది. 'అంజ' అంటే పాదం, అడుగు అని అర్థం. తెలుఁగు లో జకార దకారాలకు పరస్పర వ్యత్యయం సాధారణమే. ఉదా: జడుసుకొను → దడుచుకొను మొ||

నృ

నృత్యం (dance) చూ. నర్తన. **నృత్యమంటపం** సిందు-మెర్ల. సా.మా. సిందు విరళియం.

నె

నెట్ నికరం.

నే

నేటివిటీ ఇరవాటికం

నేత చూ. నాయకుఁడు.

నేప్ ఆఫ్ ద నెక్ (మెడ వెనుక భాగం) పొంపు.

నేపథ్యం (background) వెనుబైలు. **నేపథ్య సంగీతం** వెనుబైలి సీకారం.

నేమ్ ప్లేట్ పేరుపలక. సా.మా. పేరుపట్టె.

నేఱ నిర్ధారణ నేఱనిక్కరం (conviction of a crime).

నేఱం నిర్ధారించఁబడినవాఁడు నేఱనిక్కరి. (a convict).

నేఱాన్ని నిర్ధారించు (to convict) నేఱనిక్కరించు.

నై

నైఋతి/ నైరృతి (Southwest) సోఁకుమూల. **నైరృతి-ముఖం** సోఁకుమూలవాటం.

నైచికి (శ్రేష్ఠమైన అవు) మజ్జరి.

నైచ్యం చూ. నీచత్వం.

నైజం (nature) ఆలుడి. సా.మా. తన్వైనం, తారి-యం, మెలన, మెల్న, త్రమ్మట, పోడిమి.

నైపుణ్యం (skill) చూ. కోవిదత్వం.

నైయాయికుఁడు (logician) కతింపరి.

నైరాశ్యం చూ. నిరాశ.

నైర్మల్యం చూ. నిర్మలత్వం.

నైవేద్యం ఆరగింపు. సా.మా. అమదు, తళిగ. **నైవేద్య సమర్పణ** తళిగ కయింపు/ కైంపు. (ఆరగింపు కాకుండా అమ్మవారికి సమర్పించే ఇతర వస్తువులు = సాక).

నైష్ఠిక బ్రహ్మచర్యం ప్రాదు మేణకరం.

నైష్ఠిక బ్రహ్మచారి ప్రాదు మేణకరి/ మెణకరి. **నైష్ఠిక బ్రహ్మ-చారిణి** ప్రాదు మేణకరిత/ మెణకరిత.

నైష్ఠికుఁడు ప్రాదరి. **నైష్ఠికురాలు** ప్రాదరిత.

నైసర్గికం (geographical) ఐకలిటి. **నైసర్గిక స్వరూపం** ఐకలిటి మైకానువు.

నో

నోట్ విప్రాసు. నోట్ బుక్ విప్రాంకం. **నోట్స్** విప్రాది.

నోటిఫికేషన్ వ్రాఁజాటన.

నోటిఫై చేయు వ్రాఁజాటు. **నోటిఫైడ్ ఏరియా** వ్రాఁజాటిద ఏఱువ.

నౌ

నౌక (ship) ఓడ. సా.మా. కడపలి, కడ్పలి, కలం.

నౌకరి చూ. ఉద్యోగం.

నౌకరు చూ. దాసుఁడు.

నౌకల బృందం (a fleet of ships) కలమాది.

నౌకాదండం ఓడరాట.

నౌకాదళం (navy) ఓడల బలగం. సా.మా. ఓడాది. **నౌకాదళ అధికారకేంద్రం** (naval command) ఓడాది మణియోరు. **నౌకాదళ అధికారి** (naval officer) ఓడాది మణియారి. **నౌకాదళ సైనికుఁడు** (naval marne) ఓడాదివాను. **నౌకాదళ స్థావరం** (naval base) ఓడాది డాఁగురం.

నౌకా నిర్మాణ కేంద్రం (shipyard) బొది.

నౌకా భంగం (shipwreck) ఓడ మునక.

నౌకా యాత్ర (voyage) ఓడేఁక. **నౌకా యాత్రికుఁడు/ నౌకా ప్రయాణీకుఁడు** (voyager) ఓడేఁగరి.

నౌకాశ్రయం ఓడరేవు.

నకార సంయుక్తాదులు

న్యగ్రోధం (Ficus bengalensis L.) మఱ్ఱిచెట్టు.

న్యగ్రోధి చూ. శంబరీవృక్షం.

న్యాయం (justice) పాటి. సా.మా. తగువు. **న్యాయం తప్పు** మెండోడు.

న్యాయనిర్ణయం పాటినేటు. **న్యాయపీఠం/ ధర్మాసనం** (jury bench) పాటిమిరుందం. **న్యాయబద్ధం/ న్యాయానుసారి** (legal/legitimate) పాటివైని. **న్యాయబుద్ధి** (sense of justice) పాటి కఱద. **న్యాయమూర్తి** (judge) పాటీను. **న్యాయవాద పట్టా** (law degree) బైవాటి తైమాంకు. **న్యాయవాదవృత్తి** (law profession) బైవాటు. సా.మా. బైవాటికం. **న్యాయవాది** (advocate/ attorney/ lawyer/ pleader) బైవాటి. **న్యాయవాదుల బృందం** (legal team) బైవాటిగం. **న్యాయవాదుల సంఘం** (bar as-sociation) బైవాటి కూటం. **న్యాయవిరుద్ధం** (illeg-al) అకపాటి. సా.మా. పాటిమార్తం. **న్యాయవ్యవస్థ**

(judiciary) పాటి అమరం. సా.మా. పాటియోరు. **న్యాయశాస్త్రం** (law) పాటిగం. సా.మా. పాటికట్టకం. **న్యాయ సమీక్ష** (judicial review) పాటి కలఁజూడ్కి/ కలఁజూపు. **న్యాయసూత్రం** (principle of justice) పాటి కటిమి. **న్యాయస్థానం** (court of law) తగవిలి. **న్యాయస్థాన ప్రాంగణం** (court premises) తగవిలి వలబైలు.

న్యాయాన్యాయాలు పాటి-వీటీలు.

న్యూనం తక్కువ. సామా కొంచెం, మెల్లం.

న్యూనతాభావం (inferiority, inferiority complex) క్రించుపాటు. **న్యూనతాభావి** (తనను తాను తక్కువగా భావించుకునేవాఁడు) క్రించుపాటి.

న్యూనపఱచు (to demean) క్రించుపఱచు. **న్యూనపఱిచేవాడు** క్రించు కాను. **న్యూనపఱచఁబడినది** క్రించిదం. **న్యూనపఱచఁదగినది** క్రించుపాదు.

ప

పంకం (mud) బుఱద. సా.మా. అడుసు, అసలు, ఉబ్బలి, ఉమ్మలి, చదుకు, జవుకు, బాడి, బాడె, ఱొంపి.

పంకా (fan) విసెన. సా.మా. విస్సెన, విసిన.

పంక్చువేట్ చేయు సఱపాంకలు వేయు.

పంక్చువేషన్ సఱపాంక. **పంక్చువేషన్ మార్క్** సఱపాంక. సా.మా. సఱపాంక గుర్తు.

పంక్తి (line) బారు. సా.మా. వ్రాబారు.

పంక్తిబాహ్యుఁడు (శిష్టుల వరుసలో కూర్చుని భోజనం చేయఁదగనివాఁడు – భ్రష్టుఁడు) ఎడపాదు. సా.మా. కెడపాదు.

పంక్తిభోజనం చాఁపకూడు. సా.మా. పొత్తుగుడుపు.

పంచకం ఏనంగి.

పంచగవ్యం ఏన్మొదవం.

పంచదశి పదేనుక.

పంచనామా (public hearing) పరివీనం.

పంచపాత్ర అర్లకోర.

పంచభక్ష్య పరమాన్నాలు ఏనంజు-తీసాదాలు.

పంచభక్ష్యాలు ఏనంజులు. సా.మా. ఐనంజులు.

పంచమస్వరం (సంగీతంలో - కోకిల స్వరం) అయిదో ఊలం.

పంచమి కేలిక.

పంచాంగం (Ephemeris) కడమానం. **పంచాంగం చెప్పేవాఁడు** కడమాని. **పంచాంగకర్త** కడమానకాను. **పంచాంగ రచన** కడమాన సంతరణ. **పంచాంగ సంప్రదాయాలు** కడమాన ప్రానోజలు. సా.మా. కడమాన ప్రావాటాలు.

పంచాంగుళ వృక్షం చూ. ఏరండం.

పంచాగ్నులు ఏఁజిరులు, ఏఁజిర్లు.

వివరణ : గార్హపత్యం, ఆహవనీయం, దాక్షిణం, సభ్యం, అవసభ్యం అనేవి పంచాగ్నులు.

పంచామృతం ఏఁబాలం.

వివరణ : పంచదార, ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె అనే ఈ ఐదు పదార్థాల్నీ ఐదు అమృతాలుగా చెబుతారు. వీటన్నింటినీ కలిపితే అది పంచామృతం.

పంచాయితి (village council) ఊరేలకం.

పంచదార (sugar) తీరవ్వ. **పంచదార పాకం** (sugar syrup) తీజూరు.

పంజరం (cage) బోను. సా.మా. పిట్టబోను.

పండితమ్మన్యుఁడు గ్రబినెన్నరి. **పండిత పరిషత్తు/ పండిత సభ** గ్రబి-మావటం. **పండిత పరిష్కృతం** గ్రబిదీటిదం. **పండిత-పామరులు** ముదురు-ముల్చలు. **పండిత పుత్త్రుఁడు** గఱువపట్టి. సా.మా. గఱువాత. **పండిత వంశం** గ్రబికందోలి. **పండిత శైలి** గ్రబిలేవ.

పండితుఁడు (scholar) గ్రబి. సా.మా. గఱువ. **పండితురాలు** గ్రబిత. సా.మా. గఱువతి, గఱువరాలు.

పండితోత్తముఁడు గఱువల మేటి.

గమనిక : 'పండితుఁడు' తెలుఁగే కావచ్చు. తెలుఁగులోని 'పండు' ధాతువే క్తార్థంలో 'పండిదుఁడు' అయి సంస్కృతం లోకి వెళ్ళి 'పండితః' అని రూపు మార్చుకొని ఉంటుంది. అయితే ఈ మాటకు మూలంగా 'పడి = గతౌ' (పోవడం అని అర్థం – పండతి – పండతః – పండతి అఁట) అనే సంస్కృత ధాతువును చూపుతున్నారు. కానీ ఆ ధాతువుకి ఆ భాషలో ఈ ఒక్క సందర్భంలో తప్ప ఇంక ఎక్కడా వాడుక లేకపోవడం గమనార్హం. కానీ తెలుఁగులో మటుకు, 'పండు' ధాతువుకి పండు, పండుదనం, పండువు, పంట లాంటి రూపాలతో ఒక పదకుటుంబమే ఉంది.

అదీ గాక 'పోవడం' అనే అర్థానికీ పండితుఁడనే అర్థానికీ ఎక్కడైనా పోలిక ఉందా?

పంతులు చూ. ఉపాధ్యాయుఁడు.

గమనిక :- 'పంతులు' తెలుఁగు కాదు. ఇది మరాఠీ (పంత్) ద్వారా తెలుఁగులోకి వచ్చినది.

పంథా తేను.

పంథీ/ పంథీనం/ పంథీనుఁడు తేని. సా.మా. తేనరి.

పక్క ప్రభావం (side–effect) తోహత్తరం.

పక్వం మ్రగ్గువ.

పక్వాన్నం ఉడికిన ఓమటి.

పక్షం[1] (political party - రాజకీయ పక్షం – పార్టీ) ఏటం.

పక్షం[2] (a side - ఒక ప్రక్క) ఏట.

పక్షం[3] (fortnight - నెలలో సగపాలు) పన్నె. సా.మా. నెలేట. **పక్షం రోజులు** పన్నెనాళ్ళు.

పక్షపాతం (partiality) వలప్రక్కం. **పక్షపాత ధోరణి** వలప్రక్కపు వాల్కం. **పక్షపాత పూరితం** (partial) వలప్రక్కాప. **పక్షపాతి** వలప్రక్కవాను.

పక్షవాతం/ పక్షవాతరోగం (paralysis) ప్రక్కపాటు. **పక్షవాతరోగి** (paralytic) ప్రక్కపాటువాను.

పక్షాంతరం మఱో వైపు. సా.మా. విరోక. **పక్షాంతరంలో** మఱో వైపున, మఱో వైపునుంచి.

పక్షి (bird) పిట్ట. సా.మా. పులుగు, పులువు, గఱీను, గఱివాను, నెగవి. **పక్షి ఈఁక** (bird's feather) లాఁక. **పక్షి ఈఁకలు** (bird's plumage) జుంజు. సా.మా పురి. **పక్షి తోఁక** (bird's tail) లవిటీ. **పక్షి ముక్కు** (bird's beak) మువ్వాయి. **పక్షిశాస్త్రం** (ornithology) పులుగెఱిమి, పులుగెర్మి. **పక్షిశాస్త్ర రచయిత** పులుగెర్మికాను. **పక్షిశాస్త్రవేత్త** పులుగెర్మివాను. (ornithology) **పక్షిశాల** (aviary) పులుగాణం.

పక్షుల అభయారణ్యం (bird sanctuary) పిట్టల ప్రాపుఁగోన.

పక్షుల సమూహం (a bevy of birds) జంజు.

పగడం (coral) సెమిక. **పగడపు ఉంగరం** సెమిక బటువు. **పగడపు దీవి** (coral reef) సెమికారం.

పచనం[1] (cooking) వంట. సా.మా. బానసం, సువారం.

పచనం[2] (digestion) అఱకువ (జీర్ణం).

పచంపచ చూ. దారుహరిద్ర.

పచారు (fidgeting) తారట. సా.మా. మిణకరం. **పచార్లు చేయు** తారటలాడు.

పచ్చకర్పూరం (Cinnamonum camphora extract) నెలవత్తి.

పటం[1] (map అనే అర్థంలో) మేరతేనం.

పటం[2] (Frame అనే అర్థంలో) చట్రం.

గమనిక : 'పటం' అంటే సంస్కృతంలో 'బట్ట' అని అర్థం. ఇది మన తెలుఁగు 'బట్ట' కే 'అమ్-అహా' పద్ధతిలో చేసిన సంస్కృతీకరణ అని నా ఎంచిక. ఎందుకంటే తెలుఁగు 'బట్ట'కి మూలం చెట్టుపట్ట (చెట్టుబెరడు). ప్రోటో-తెలుఁగు మాటలకు మొదట గజదదబలు ఉండేవి కావు. కనుక 'బట్ట'కి తొలుతటి రూపం 'పట్ట' అని ఊహించడం కష్టం కాదు. ఎప్పుడో ఆదిమ కాలంలో తెలుఁగువారి పూర్వీకులు చెట్టుబెరళ్ళనే ఒలిచి బట్టలుగా చుట్టుకునేవారు. ఆ అలవాటు పోయింది. కానీ ఆ మాట మటుకు భాషలో మిగిలిపోయింది సంస్కృతంలో పటానికి ఇలాంటి నేపథ్యమేదీ లేకపోవడమూ, పటంతో పాటు అదే అర్థంలో 'పట్టం, పట్టికా' అనే రూపాలు కూడా ఉండడమూ మన అనుమానాన్ని బలపఱిచే అంశాలు.

పటహం చూ. ఆనకం.

పటాటోపం బటాబూరం. సా.మా. బటారం, బూరం.

పటాలం (battalion) దుముదారు.

పటిమ రవరిమి. పటిష్ఠం (robust) రవరం. సా.మా. కట్టుదిట్టం, బింగం.

పటుత్వం రవరిమి.

పట్టణం/ పట్నం (town) ప్రోలు. సా.మా. వీడు వీటిపట్టు, నెలవీడు పడుసర. **పట్టణ గృహనిర్మాణం** (urban housing) ప్రోలి ఇళ్ళ కట్టుబడి. **పట్టణ ఛాయలు** ప్రోలి పోల్కెలు. **పట్టణ పరిసరాలు** (town's periphery) ప్రోలిపొంతాలు. **పట్టణ పౌరుఁడు**, **పట్టణ పౌరురాలు** (townsman, townswoman) ప్రోలి పరీను. **పట్టణ ప్రజలు** (townsmen) ప్రోలిమంది. **పట్టణ ప్రాంతం** (urban area/ region) ప్రోలేఱువ. **పట్టణవాసం/ పట్నవాసం** ప్రోలికాపరం. **పట్టణవాసి** (town's resident) ప్రోలి కాపరస్తుఁడు. **పట్టణ సదుపాయాలు** (urban facilities) ప్రోలి మైమాయిలు. **పట్టణ సివారు** (suburban) ప్రోలి సివారు. సా. మా. ప్రోలిమేర.

పట్టణాభివృద్ధి (urban development) ప్రోలిపెంపు. **పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ** (urban development authority) ప్రోలిపెంపు మణియోరు.

పట్టణీకరణ (urbanization) ప్రోలింపు **పట్టణీకరణ కార్యక్రమం** (urbanization program) ప్రోలింపు కానాటం. **పట్టణీకృతం** (urbanized) ప్రోలిదం.

పట్టభద్రుఁడు (graduate) తైమాంకరి.

పట్టమహిషి మణివ రాయన్ని.

పట్టా (degree/ dilpoma) మిదిక. సా.మా. తైమాంకు.

పట్టాభిషిక్తుఁడు రా-జలకవాను.

పట్టాభిషేకం రా-జలకం.

పట్టి వృక్షం/ పట్టికా వృక్షం చూ. క్రముకం[1].

పట్టీ చుటుకం.

పఠనం (reading) చదువు, చదవడం. సా.మా. వల్లింపు, వాపట్టు, ఉళింపు. **పఠనక్రమం** చదివే వరుస. సా.మా. చదువరుస. **పఠన జాబితా** (reading list) చదువోలి. **పఠనమందిరం** (reading room) చదువిలి. **పఠనయోగ్యత/ పఠనీయత** (readability) చదవఁదైమి.

పఠనాభ్యాసం (reading habit) చదువలవాటు. **పఠనాసక్తి** చదుహాళి. **పఠనాసక్తుఁడు** చదుహాళివాను.

పఠనీయం (readable) చదవఁదగ్గ. సా.మా. చదవల్వి. **పఠనీయ రూపం** (readable format) చదవఁదగ్గ సైకోపు. **పఠనీయ శైలి** (readable style) చదవఁదగ్గ లేవ.

పఠించు (to read) చదువు. సా.మా. వల్లించు, వాపట్టు, ఉళించు. **పఠిత** (reader) చదువరి. **పఠితం** చదివిదం. సా.మా. వల్లిదం, వాపట్టిదం, ఉళిదం.

పడిసెం టొంప.

గమనిక :- 'పడిసెం' అనే మాట సంస్కృతంలోని 'ప్రతి-శ్యాయం' నుంచి వచ్చింది.

పణం (stake) ఒడ్డిదం.

పణవం ఉడుక.

పణితం (stake) ఒడ్డనం. సా.మా. ఒడ్డిదం, పన్నిదం, పందెం, ముడియ. **పణితం పెట్టు** (to stake) పన్నిదం సఱచు. **పణితం పెట్టేవాఁడు** (to staker/ stake-holder) అరుకలి.

పతకం/ పదకం (medal) విస్తం. **పతక విజేత** (medalist) విస్తవాను.

పతనం (decline, downfall) కైవాలిక. సా.మా. పాటు, ఎసపాటు, కూలకం, నేలఁగూలకం, త్రెళ్ళు, త్రెళ్ళిక, త్రెళ్ళకం, రాలకం, నేల-రాలకం, రాలిక, రాల్కం, పెళారం.

పతితం (fallen) కైవాలిదం. సా.మా. త్రెళ్లిదం, రాలిదం, పెళారు. **పతితమగు** పడు, పడిపోవు. సా.మా. కూలు, నేలఁగూలు, మట్టిగఱచు, కైవాలు, త్రెళ్ళు, రాలు, నేలరాలు. **పతిత/ పతితురాలు** చెడిప.

పతితుఁడు కైవాలిదుఁడు. సా.మా. రాలుగాయ, రాల్గాయ.

పతాక/ పతాకం (flag/ banner) టెక్కియం, టెక్కెం సిడెం, సిడియం **పతాక స్థాయి** (crescendo) కొసాకి మేర. **పతాక సన్నివేశం** (climax) కొసాకి. సా.మా. కొసాకి కూడమానం.

పతి మగఁడు. సా.మా. మొగుడు, పెనిమిటి, పెన్మిటి, ప్రెనిమిటి, ప్రెన్మిటి. **పతి-ఆజ్ఞ** మగని ముదల. సా.మా. ప్రెనిమిటి ముదల. **పతిదేవుఁడు** పెనిమిటి-దొర. **పతి-ద్రోహం** మగనికెగ్గు. **పతిద్రోహి** మగనికెగ్గరి. **పతిభక్తి** పెనిమిటి నెరిమ. **పతిపాదసేవ** మగని కాల్వరవ. **పతిప్రేమ** మగని కూరిమి. **పతిసేవ** మగని వరవ. **పతివ్రత** ఈలువిత. **పతివ్రతాత్వం** ఈలువు. **పతిహంతకి/ పతిహంత్రి** మగనీల్పి. **పతిహత్య** మగనీల్పు. **పతిహీన** మగమాలిత.

పత్తా లేఁడు ఐపు లేఁడు. **పత్తా లేదు** అజా-పజా లేదు.

గమనిక :- ఇటువంటి వాక్యాలలోని 'పత్తా' హిందీలోని 'పతా' నుంచి వచ్చింది.

పత్ని మగనాలు. సా.మా. ఇల్లాలు, పెళ్ళాం.

పత్నీధర్మం ఇల్లాలిపాటి. సా.మా. మగనాలి తగువు.

పత్రం (document) ఆంకు. సా.మా. వ్రాయాంకు. **పత్రరూపం** (document form) ఆంగానువు. **పత్ర-సమర్పణ** (seminar లో) ఆంకయింపు. **పత్రసాక్ష్యం** (documentary evidence) ఆంకు పట్టీవి.

పత్రి పూలంగి. పత్రిపూజ పూలంగి కొలుపు.

పత్రిక (journal/ magazine/ periodical) తరాంకు. **పత్రిక చిరునామా** (magazine address) తరాంకు ఐపు. **పత్రిక ముఖపత్రం** (magazine cover page) తరాంకు మోమిక. **పత్రిక ముద్రణాలయం** (magazine press) తరాంకు అచ్చుకూటం. **పత్రిక లేయౌట్** (paper layout) తరాంకు ఎసకూర్పు. **పత్రికలో వ్యాపార ప్రకటన** (paper advertisement)

తరాంకు రోజాటన. **పత్రిక సీరియల్** (magazine serial) తరాంకు పాసరి.

పత్రికా కార్యాలయం (magazine office) తరాంకు కెలసమిలి. **పత్రికాధిపతి** (magazine proprietor) తరాంకొడయ. సా.మా. తరాంకు తారివాను. **పత్రికా ప్రకటన** (press statement) తరాంకు చాటన. **పత్రికా ప్రచురణ** (magazine publication) తరాంకు వెల్వరణ. **పత్రికా ప్రతినిధి** (magazine correspondent) తరాంకు పనుప. **పత్రికారంగం** తరాంకు చేబైలు. **పత్రికా రచయిత** (journalist) తరాంకు వ్రాతరి. **పత్రికా విక్రేత** (news-vendor) తరాంకు అమ్మరి. **పత్రికా విలేకరి** (news reporter) తరాంకు వేగరి. **పత్రికావ్యాసం** (article) తరాంకు ఉరవం. **పత్రికా శీర్షికలు** (news headings) తరాంకు మిడిపేర్లు. **పత్రికా సంపాదకీయం** (editorial) ఐరకానియం. **పత్రికాస్వేచ్ఛ** (freedom of the press) తరాంకుల విచ్చుకం. **పత్రికా సంపాదకుఁడు** (editor) ఐరకాను.

పత్రోర్ణం చూ. అరళు వృక్షం.

పథకం (plan/ scheme) ప్రావ. సా.మా. పన్నకం.

పథం త్రోవ. సా.మా. తెన్ను, తెరువు, దారి, బాట.

గమనిక : 'బాట' తెలుఁగు కావచ్చు, కాకపోవచ్చు.

పథ్య చూ. హరీతకి.

పథ్యం (diet esp. the one prescribed by a doctor) ఆనుమాను. **పథ్యభోజనం** ఆనుమాను మెసవం. (వ్య. **అపథ్యం** = అకానుమాను).

పదం (word) మాట. సా.మా. నుడువు, పలుకు, ఆడకం, దబ్బు. **పదకేళి** మాటల విరంచి. **పదజాలం** (vocabulary) మాటోలి. **పదగుణితం** (spelling) వ్రాకట్టు. **పదనిర్మాణం** మాటకట్టు. పదనిష్పాదన (coining of words) మాట(ల) కాయింపు. సా.మా. మాటల కల్పన, మాటల పుట్టింపు. **పదప్రయోక్త** (word-user) మాటవాడుకరి. **పదప్రయోగం** (word usage) మాట(ల) ఎసవాడుక. **పదబంధం** (phrase) మాటాది. **పదమూలం/ పదవ్యుత్పత్తి** (etymology) మాట వెదాయి. **పద సంయోజన** మాటల కలఁగూర్పు.

పదవి (position or office) క్రేణి. సా.మా. ఐమి. **పదవిలో ఉన్నవాఁడు** క్రేణివాను. **పదవిలో ఉన్న స్త్రీ** క్రేణిత.

పదవీకాంక్ష క్రేణికచ్చు. **పదవీగర్వం** క్రేణిగీఱి. **పదవీ ప్రమాణం/ పదవీప్రమాణ స్వీకారం** క్రేణియాన, క్రేణియానకోలు. **పదవీప్రమాణ స్వీకార మహోత్సవం** క్రేణియాన వేఁడుక. **పదవీభంగం** క్రేణివేటు. **పదవీభ్రష్టుఁడు** క్రేణివేటి. **పదవీత్యాగం** క్రేణి-కేడన. **పదవీ విరమణ** క్రేణి-మానకం.

పదాతి (foot-soldier) కాల్బంటు సా.మా. నడలెంక. **పదాతిదళం** (infantry) కాల్బలం సామా నడలెంకోరు.

పదార్థం (substance) నలిగం. **పదార్థ తత్త్వం/ పదార్థ స్వభావం** నలిగపు కాకడ. **పదార్థవాదం** (materialism) నలిగవాటు. **పదార్థవాది** (materialist) నలిగవాటి.

పదార్థాల సమ్మేళనం నలిగాల కలఁబోత.

పదికోట్లు సురుం. సా.మా. సురుము.

పది లక్షల కోట్లు తోప. సా.మా. పన్నుతికం.

పది లక్షలు వేవేతి.

పదివేల కోట్లు తండరం.

పద్ధతి (method) కైవడి. సా.మా. ఓజ, చాడ్పు, చొప్పు, జోక, తీరు, తెన్ను, పగిది, పదురు, పన్ను, పరసు, పోడిమి, మాడిక, మాడికి, మాడ్కి, విన్ననువు,

వైనం, సవతు, **పద్ధతి ప్రకారం(గా)** చొప్పున. సా.మా. చొప్పువెంట. **పద్ధతి ప్రకారంగా ఉండే** (meth-odical) కైవటి. సా.మా. కైవడిసరి.

పద్మం (lotus) తమ్మి.

పద్మ చూ. హంజిక.

పద్మరాగం (ruby) తమ్మికెంపు. సా.మా. కఱపక్క. **పద్మరాగ కాంతి** మొక్కళి.

పద్మవ్యూహం చూ. చక్రబంధం.

పద్మాసనం తమ్మిసతి. **పద్మాసనస్థుఁడు** తమ్మిసతివాను.

పద్యం (verse) అల్లు. **పద్యకవి** అల్లు(ల) పోహి. **పద్యకథ** అల్లువాకువ. **పద్యకావ్యం** అల్లుల కావింత. **పద్యచ్ఛందస్సు** అల్లమట. **పద్యజాతి** (genre of the poem) అల్లువన్నువ. **పద్యనియమం** అల్లుచౌకట్టు. **పద్యభాష** అల్లునుడి. సా.మా. అల్లువాయరం. **పద్యరీతి** అల్లు సవతు. **పద్యరచన** అల్లుల సంతరణ. **పద్యశైలి** అల్లుఠేవ.

పనస (Artocarpus heterophyllus) ముంటెపు చెట్టు. **పనసకాయ/ పనసపండు** ముంటెం.

పబ్లిక్ (ప్రజలందఱికీ చెందిన, వారికి సేవే చేసే, మఱియు వారి ప్రత్యక్ష పరోక్ష పాల్గొలూ, పెట్టుబడీ, ప్రయోజనాలూ కలిగి ఉన్న/ ఏ ప్రత్యేక వ్యక్తికి గానీ, వ్యక్తుల గుంపుకు గానీ, కుటుంబానికి గానీ చెందని) పరియోక. (సమాసంలో పూర్వావయవంగా పరి-). **పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్** పరిమైతి.

పబ్లిక్ (ఉపసర్గ రూపంగా) పరి.

పబ్లిక్ డొమైన్ పరిబైలు.

పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ పరిమప్పిత పదువం.

పరం (మతంలో) అందటి. **పరలోకం** అందొలవు. సా.మా. అందానసం. **పరలోక చింతన** అందానస నెనైక.

పరంపర[1] (series) దొంతర. సా.మా. తెరతెర. **పరంపరా రూపి** (serial) దొంతరాటి. సా.మా. వరుస, వరుసాటి.

పరంపర[2] (అనూచాన సంప్రదాయం అనే అర్థంలో) ప్రాదొంతర. **పరంపరాగతం** ప్రాదొంతరాటి.

పరకీయ (అలంకార శాస్త్రంలో - తన ధర్మపత్ని కానటువంటి/ వేఱేవాడి ధర్మపత్ని ఐన కథానాయిక) లాయిత.

పరకీయం (వేఱేవారికి చెందినది) లానోక, లానోకం.

పరగణా (తాలూకా వంటి ఒక చిన్న పరిపాలిత భూభాగం) పాయకట్టు.

పరతంత్రుఁడు (dependent/ submissive) చాలుమాసి, చాల్మాసి. సా.మా. లోఁగరి. **పరతంత్ర జీవనం** చాల్మాసి బ్రదిమానం. సా.మా. లోఁగరి బ్రదిమానం. **పరతంత్ర స్థితి** చాల్మాసి నిల్క. సా.మా. లోఁగరి నిల్క.

పరదేశం (foreign country) లాసీమ. సా.మా. ఒరుసీమ, విసీమ. **పరదేశి** (foreigner) లాసీమరి. సా.మా. విసీమరి. **పరదేశీయం** (foreign) లాసీమటి. సా.మా. విసీమటి.

పరధ్యానం (distraction) పరాకు. సా.మా. ఆదమఱపు.

పరం/ పరపదం (వ్యాకరణంలో – ఒక మాట ప్రక్కన వచ్చిన మఱో మాట) మలియం.

పరపిండాదుఁడు (ఎప్పుడూ వేఱేవాళ్ళ ఇళ్లలో పడి తినేవాఁడు) తేరతిండికాఁడు. సా.మా. బోగుబడి.

పరపురుష చింతన ఒరు-నెనైక. **పరపురుష పరిచయం** ఒరు-నెళవు. **పరపురుష పరిచయం గల స్త్రీ** ఒరు-నెళ-

విత. **పరపురుష వాంఛ** ఒరువైకం. **పరపురుష వాంఛ గల స్త్రీ** ఒరువైకరాలు. **పరపురుష విరహం** ఒరు-విరాళి. **పరపురుష సంపర్కం** ఒరుతౌలం. **పరపురుష సంభోగం** ఒరు-కవైక. సా.మా. ఒరు-దనీవు. **పరపురుషస్పర్శ** ఒరుతాఁకు. సా.మా. లాఁదాఁకు.

పర పురుషాసక్తి ఒరుహాళి. సా.మా. లాహాళి.

పర పురుషుఁడు ఒరుఁడు. సా.మా. లాతిమీసి, లామీసి, లాతివాఁడు.

పరమగు (వ్యాకరణంలో – ఒక మాట ప్రక్కన మఱో మాట రావడం) మలియమగు.

(ఉదా: కుఱు+ఉసురు = కుట్టుసురు అనే సంధి రూపంలో 'కుఱు' కి 'ఉసురు' మలిక అయింది).

పరమ పదం కోపారిలి. **పరమపద సోపాన పటం** కోపారిలి మెట్ల పట్టిక.

పరమం (extreme, highest, topmost) కోపారు.

పరమ గురువు కోపారు కాంచువు.

పరమ పవిత్రం మిఱుగంగి.

పరమ పవిత్రుఁడు మిఱుగంగివాను. **పరమ పవిత్రురాలు** మిఱుగంగిత. సా.మా. పులుగడిగిన ముత్యం, సుద్దపూస.

పరమహంస మిడి-పయారి. **పరమహంస స్థితి** మిడి-పయారం.

పరమాణువు (atom) నన్నలి. **పరమాణు విచ్ఛేదం** (nuclear fission) నన్నలి వ్రచ్చు. **పరమాణు శక్తి** (nuclear power) నన్నలి బ్రోము/ బ్రోం. **పరమాణు సంలీనం** (nuclear fusion) నన్నలి సాళగం.

పరమాత్మ ప్రెందాను, ప్రెందాన్, ప్రెందా. **పరమాత్మ ఆశీస్సు** ప్రెందాన దీవెన. **పరమాత్మదర్శనం** ప్రెందాన తిలకన. **పరమాత్మ సంకల్పం** ప్రెందాన చేఁదల్పు.

పరమాన్నం తీసాదం. సా.మా. పాలోమటి.

పరమార్థం ఆతటి. **పరమార్థ కథ** ఆతటి వాకువ. **పరమార్థ బోధ** ఆతటి గఱపం.

పరమావధి (ultimate goal) కడలెప్పం.

పరమేశ్వరుఁడు ప్రెన్నంకుఁడు, ప్రెనంకుఁడు. **పరమేశ్వరి** ప్రెన్నంకిత, ప్రెనంకిత.

పరమోత్తమం బల్ మేలు.

పరవశం మైమఱ, మైమఱపు. సా.మా. అన్నుకోలు, ఎరగోలు, మనికం, వల్లమాలిమి, వల్లమాలిక, సొలయిక, సొలపు, సోలం.

పరవశాన్ని కలిగించే మైమమఱకాను. సా.మా. సోలకాను.

పరవశించు మైమఱచు. సా.మా. అన్నుకొను, ఎరగొను, తేలగిల్లు, మెయిదు, మెయ్దు, వల్లమాలు, సొలయు, సోలగిల్లు.

పరవశుఁడు మనికుఁడు. సా.మా. మైమఱవాను. సా.మా. వల్లమాలువు. **పరవశురాలు** మైమఱతి. సా.మా. వల్లమాలిత.

పరస్త్రీ లాయిత. సా.మా. ఒరురాలు, లాఁజాన, వేఱిత. **పరస్త్రీ చింతన** లాయిత నెనైక. **పరస్త్రీ పరిచయం** లాయిత నెళవు. **పరస్త్రీ లంపటం/ పరస్త్రీ లాలస/ పరస్త్రీ లోలత** లాయిత వెంపర. **పరస్త్రీ లోలుఁడు** లాయిత వెంపరి. **పరస్త్రీ విరహం** లాయిత విరాళి. **పరస్త్రీ వాంఛ** లాయితవైకం. **పరస్త్రీ వ్యామోహం** లాయిత వాపిరి. **పరస్త్రీ వ్యవహారం** లాయిత తగలాటం. సా.మా. లాయిత

పెటకం. **పరస్త్రీ సంబంధం** లాయిత-తౌలం. **పరస్త్రీ సంపర్కం/ పరస్త్రీ సంభోగం** లాయిత కవైక. సా.మా. లాయిత-దనీవు. **పరస్త్రీ స్పర్శ** లాయిత తాఁకు.

పరస్పరం (each other) ఒండొరులు. (సమాసంలో పూర్వావయవంగా - mutual) ఒండొరు, ఒండోరు.

పరస్మైపదం/ పరస్మైపది నిచ్చేయిక.

పరాకాష్ఠ (epitome) కోపారిమి, కోపార్మి.

పరాక్రమం (gallantry) వీఁక. సా.మా. పొనుపు, ఎసకడ్మి. **పరాక్రమవంతుఁడు/ పరాక్రమశాలి** వీఁకవాను.

పరాక్రమించు వీఁకమిగులు. సా.మా. వీఁకఁదాఁకు, కడ్మిఁగాన్పు, కడ్మించు, ఎసకడ్మించు.

పరాజయం (defeat) ఓటమి. సా.మా. గెలువమి, గెల్వమి, నెగ్గమి.

పరాజితుఁడు (loser) ఓటరి. సా.మా. ఓటమరి.

పరాత్పరుఁడు ఆవలాతటి. సా.మా. ఆవలాతటీను.

పరాధీన జీవితం, **పరాధీన స్థితి**, **పరాధీనుఁడు** చూ. పరతంత్రుఁడు.

పరాన్నజీవి (parasite – వేఱే జీవుల శరీరాల్లో దాఁగి ఉండే జీవి) మెయిమనీకి.

పరాన్నభోజి చూ. పరపిండాదుఁడు.

పరాభవం (affront) తలతాఁపు. సా.మా. మొక్క-పాటు. **పరాభవకారి** తలతాఁపరి.

పరాభవించు తలతాఁపు చేయు.

పరాభూతుఁడు తలతాఁపి.

పరామర్శ కైఁదనుకు.

పరామర్శించు కైఁదనుకు.

పరాయి (alien) లానాయి.

పరాయీకరణ (alienation) లానాయింపు.

పరాయీకరించు (to alienate) లానాయించు.

పరాయీకృతం (the alienated) లానాయిదం.

గమనిక :- 'పరాయి' తెలుఁగు కాదు.

పరార్ (at large, absconding)) ఎడఁబారువు. **పరార్ అగు** ఎడఁబారు.

పరారీ ఎడఁబారిక.

పరారుణ కిరణాలు (infrared rays) దిత్సెఱ హవ-ణాలు, దిచ్చెఱ హవణాలు.

పరావయవం చూ. పరపదం.

పరావర్తనం నెఱిమళ్ళకం. **పరావర్తితం** నెఱిమళ్ళిదం.

పరికరం (appliance/instrument/device/gadget) పనిముట్టు, పనిమూటు. సా.మా. కొఱ-ముట్టు, కొఱమూటు, ఎస్తలి. **పరికర సామగ్రి** ఎస్తలిగం.

పరికల్పన (concept) సవితటం. సా.మా. సవీతటం. **పరికల్పనాత్మకం** (conceptual) సవీతటాప. **పరికల్పిం-పు** (conceptualization) సవీతటింపు. చూ. పరి-భావన.

పరికించు తేఱిచూచు. సా.మా. అరయు, ఆరయు.

గమనిక :- 'పరికించు' తెలుఁగు కాదు.

పరిగృహీతం తీసికోలిదం. సా.మా. కైకోలిదం, గైకోలిదం, చేకోలిదం.

పరిగ్రహణం తీసికోలు. సా.మా. కైకోలు, గైకోలు, చేకోలు, పుచ్చుకోలు, కేలన.

పరిగ్రహించు తీసుకొను. సా.మా. పుచ్చుకొను, కైకొను, గైకొను, చేకొను, కేలించు.

పరిగ్రహణీయం/ పరిగ్రాహ్యం కైకొనల్వి. సా.మా. కైకోలు-పాదు మొ॥

పరిగ్రహీత తీసికోలరి. సా. మా. కైకోలరి, గైకోలరి, చేకోలరి, కేలింపరి.

పరిఘ గుదియ. సా.మా. గుడుప.

పరిచయం/ పరిచితి (familiarity, introduction) నెళవు. **పరిచయం చేయు** (to introduce) నెళవు కలిగించు. సా.మా నెళవించు. **పరిచయం చేసుకొను** నెళవు కలిగించుకొను. సా.మా. నెళవించుకొను.

పరిచితుఁడు (familiar man) నెళవరి.

పరిచరించు (to nurse, to serve, to wait on) కోట్నగించు. **పరిచర్య** కోట్నం.

పరిచారకుఁడు (servant) కోట్నమరి. సా.మా. కోట్న-కాను.

పరిచారిక (servant maid) కోట్నమిత. సా.మా. కోట్నకానిత.

పరిచ్ఛేదం (అధ్యాయం) ఎసవీటు. సా.మా. చదువీటు.

పరిజనం (retinue) తోయం, తోయంవారు. సా.మా. త్రస్తపడ.

పరిజ్ఞానం (knowhow) ఐదెలిమి, ఐదెల్మి.

పరిణతం (mature/ evolved) పానారం. సా.మా. మ్రాఁగిదం, ఎసమారిదం.

పరిణతి (maturity) పానారం. సా.మా. మ్రాఁకువ, ఎసమారిక.

పరిణతుఁడు (mature – male) పానారి. సా.మా. మ్రాఁగరి, ఎసమారిదుఁడు. **పరిణతురాలు** (mature – female) పానారి, పానారిత. సా.మా. మ్రాఁగరి, మ్రాఁ-గరిత, ఎసమారిదురాలు.

పరిణమించు (to evolve) ఎసమారు.

పరిణామం (evolution) ఎసమార్పు. **పరిణామక్రమం** ఎసమార్పోజ. **పరిణామవాదం** (evolutionism) ఎస-మార్పువాటు. **పరిణామవాది** (evolutionist) ఎస-మార్పువాటి. **పరిణామ సిద్ధాంతం** (theory of evo-lution) ఎసమార్పు కడఁదేల్మి.

పరితపించు (to repent) మల్లడిగొను. సా.మా. మిడికి పడు. **పరితప్త హృదయుఁడు/ పరితప్తుఁడు** మల్ల-డిదుఁడు. సా.మా. మల్లడివాను. **పరితప్త హృదయు-రాలు/ పరితప్తురాలు** మల్లడిదురాలు. సా.మా. మల్లడిత. **పరితాపం** తరుకుందు. సా. మా. మల్లడి, మండ్రాటం.

పరిత్యక్తం (abandoned) పోవీడిదం. **పరిత్యక్తురాలు** పోవీడిదురాలు. **పరిత్యజించినవాఁడు** పోవీడరి. **పరిత్య-జించు** (to abandon) పోవీడు. సా.మా. పోవిడు. **పరిత్యాగం** (abandonment) పోవీట, పోవీడిక. **పరి-త్యాగ పత్రిక** పోవిడాంకు. (పక్షాంతరంలో) విడాకులు.

పరిత్యాజ్యం (పరిత్యజించఁదగినది) పోవీటపాదు.

పరిధి[1] (ఒక గుండ్రం యొక్క ఎల్ల అనే అర్థంలో) మేర.

పరిధి[2] (jurisdiction - అధికార పరిధి అనే అర్థంలో) మణేమేర.

గమనిక :- 'మేర'ని వైకృతమని పేర్కొంటూ 'మిరా' అనే ప్రకృతిని చూపారు పండితులు. ఈ 'మిరా' అనే మాట ఏ ప్రాచీన సంస్కృత నిఘంటువులోనూ కనిపించడం లేదు. దీనికి గల సంస్కృత వ్యుత్పత్తి కూడా అర్థం కావడం లేదు. ఏ కవీ వాడినట్లు కూడా లేదు. ఇది తెలుఁగులో తప్ప ఇంక ఏ భార-తీయ భాషలోనూ వాడుకలో లేదు. ఒకవేళ అరుదుగా ఎక్క-డైనా ఉన్నా అది ఇక్కడి నుంచే అక్కడికి వెళ్ళి ఉండవచ్చు.

'మేర'కు తొల్తటి రూపం 'మిఱ్ఱ' లేక 'మిఱ్ఱు'. ఎత్తయిన చోటు లేక గట్టు అని దీని అర్థం. పల్లెటూళ్ళలో మట్టితో ఎత్తయిన గట్లు కట్టి వాటిని పొలాలకి ఎల్లలుగా భావిస్తారు. తెలుఁగులో

పెక్కు వేఱే మాటలు కూడా ఈ 'మిఱ్ఱు' నుంచే వచ్చాయి. మిట్ట, మెట్ట, మేట, మిట్టు, మీరుట, మిడిసిపడు మొ॥

కనుక 'మేర' తెలుఁగు మాటయే అని తేఁటపడుతోంది.

పరిపక్వం (mature) పానారం. సా.మా మ్రాఁగిదం.

పరిపాకం (maturity) పానారం. సా.మా. మ్రాఁకువ.

పరిపాలకుఁడు (ruler/administrator) ఏలిక. సా.మా. ఏలరి, ఏలువాను, ఏల్వాను. **పరిపాలన** (rule /administration) ఏలుబడి, ఏల్బడి. (పక్షాంతరంలో) ఏలుబాటు, ఏల్బాటు. **పరిపాలన భవనం** (administrative building) ఏల్బాటు సపారం. **పరిపాలన విషయాలు** (administrative matters) ఏల్బాటు ఎడాటాలు. **పరిపాలన వ్యవహారాలు** (administrative affairs) ఏల్బడి మెలఁగరాలు. **పరిపాలన సమస్యలు** (administrative issues) ఏల్బడి కైపదాలు/ చిక్కులు. **పరిపాలన తప్పిదాలు** (administrative lapses) ఏల్బడి తప్పిదాలు. **పరిపాలన సిబ్బంది** (administrative staff) ఏల్బాటు ప్రోటెం/ ప్రోటియం. **పరిపాలన విభాగం** (administrative wing) ఏల్బాటు లోవీటు. **పరిపాలన సేవ** (administrative service) ఏల్బడి కొలువరం. **పరిపాలన రంగం** (administrative field) ఏల్బాటు చేబైలు.

పరిపుష్టం కడిదేఱువు.

పరిపుష్టి కడిదేఱిక.

పరిపూర్ణం (perfect) ఐనిండు. సా.మా. నిఱులెస్స, ఐపొందువు. **పరిపూర్ణత**, **పరిపూర్ణత్వం** (perfection) నెఱవణి. సా.మా. **ఐనిండు**, ఐనిండుదనం, నిఱులెస్సకం, ఐపొందిక.

పరిపూర్ణ రూపం (perfect shape) ఐనిండు కానువు.

పరిపూర్ణ హృదయం నిఱుడెందం. **పరిపూర్ణ హృదయుఁడు** నిఱుడెందరి. సా.మా. నిఱుడెందవాను. **పరిపూర్ణ హృదయంతో కూడిన** నిఱుడెందాప.

పరిప్రశ్న (ధర్మసందేహం) కోమల్క.

పరిభావన (concept) **పరిభావనాత్మకం** చూ. పరికల్పన.

పరిభాష (jargon/ parlance/ terminology/ glossary) లూపరం. సా.మా. వివాయరం.

పరిభ్రమణం (revolving) తిరుగాట, తిరుగాటం. సా.మా. బడిమి. **పరిభ్రమించు** తిరుగాడు.

పరిమళం (fragrance) తావి. సా.మా. గుబాళం, గుబాళింపు, గుమారం, నెత్తావి, మందావి, ఔదావి, తీదావి. **పరిమళ భరితం** తావి-నింటం. **పరిమళ వ్యాప్తి** తావిప్రాకిడి.

పరిమాణం (size) మైబారు. సా.మా. కొలఁదులు, కొలందులు (ఈ అర్థంలో 'కొలఁదులు' నిత్య బహువచనం).

పరిమితం (limited) మప్పితం.

పరిమితి (limit) మప్పితం.

పరిరక్షణ (protection) అయిగాఁపు, ఐఁగాఁపుదల.

పరివర్తన (transformation) మఱుమార్పు.

పరివారం (retinue/ entourage) తోయం, తోయంవారు. సా.మా. త్రస్తపడ. **పరివార సభ్యుఁడు/ సభ్యురాలు** తోయపాతి(తీ). సా.మా. తోయాప, త్రస్తపడి. **పరివార సమేతుఁడు** తోయవాను. సా.మా. త్రస్తపడవాను.

పరివేషం (corona) గుడుసు. సా.మా. గాలిగుడి.

పరివేష్టించు (to surround) చుట్టుకొను, చుట్టుముట్టు, చుట్టి ఉండు. సా.మా. ప్రమ్ము, బరిగొను, బవిరించు.

పరివ్యాధం (Cochlospermum religiosum) కొండ గోఁగు చెట్టు.

పరివ్రాజక జీవితం పంచారి బ్రదిమానం.

పరివ్రాజకుఁడు (wanderer–monk) పంచారి.

పరిశిష్టం (epilogue – పుస్తకంలోని చివరి భాగం)) కడమీలకం. **పరిశిష్ట ప్రకరణం** కడమీలక సంచం. **పరిశిష్ట భాగం** కడమీలక వీటు.

పరిశీలకుఁడు (observer) తేటిచూడరి, తేటిచూపరి. **పరిశీలన** (observation) తేటిచూడ్కి. సా.మా. ఆరయకం.

పరిశీలనీయం (observable) తేటిచూడ్కిపాదు. సా. మా. తేటిచూడల్వి. ఆరయల్వి.

పరిశీలించు (to observe) తేటిచూచు. సా.మా. ఆరయు. **పరిశీలితం** తేటిచూడ్కిదం.

పరిశుభ్రం అయినొబ్బిడి. **పరిశుభ్రత** అయినొబ్బిడికం. **పరిశుభ్రం చేయు** అయినొబ్బిడి చేయు. **పరిశుభ్రం చేసేవాఁడు** అయినొబ్బిడికాను.

పరిశోధన (research/ investigation) నెమకు, నెమకరం, నెమకాటం. **పరిశోధక పాత్రికేయత** (investigative journalism) నెమకువ తరాంకరం. **పరిశోధక పాత్రికేయుఁడు** (investigative journalist) నెమకువ తరాంకరి. **పరిశోధకుఁడు** (researcher) నెమకరి, నెమకారి. **పరిశోధన కార్యకలాపం** (research activity) నెమకు పనిమారం. **పరిశోధన కార్యక్రమం** (research programmme) నెమకర కానాటం. **పరిశోధన కేంద్రం** (research centre) నెమకాణం. **పరిశోధన సంస్థ** (research institute/ organisation) నెమకోరు. సా.మా. నెమకుమైతి.

పరిశోధనాంశం (research topic) నెమకుపరియ. సా.మా. నెమకు-వందం. **పరిశోధనాత్మకం** (investigative) నెమకువ. సా.మా. నెమకుడు. **పరిశోధనార్హం** నెమకుపాదు. **పరిశోధనీయం** నెమకల్వి.

పరిశోధించు (to research) నెమకు. **పరిశోధితం** (researched) నెమకిదం. **(సుపరిశోధితం** – well–researched – బల్-నెమకిదం, బా-నెమకిదం).

పరిశ్రమ (industry) హొంతం. **పరిశ్రమ వర్గాలు** (industry sources) హొంతపు వింగడాలు. **పరిశ్రమ విధానం** (industrial policy) హొంతపు పోఁగైవడి.

పరిశ్రమాభివృద్ధి హొంతపు మెఱుగుపెంపు.

పరిశ్రమించు పాటుపడు. సా.మా. హొంతపడు.

పరిశ్రమించే తత్త్వం గల (industrious) హొంతపారు.

పరిషత్తు (council/academy) మావటం.

పరిషత్ కార్యక్రమం మావట(పు) కానాటం. **పరిషత్ కార్యాలయం** (council office) మావట(పు) కెల్సమిలి. **పరిషత్ సభ్యత్వం** (council membership) మావట(పు) పాతీటికం. **పరిషత్సభ్యుఁడు** (council member) మావట(పు) పాతి. సా.మా. మావట పాతీ. **పరిషత్ సమావేశం** (council meeting) మావట కలఁజేరం. **పరిషత్ స్థాపన** మావట నెలకొల్పన.

పరిష్కరణ చూ. పరిష్కారం.

పరిష్కరణీయం విడఁదెంచల్వి, విడఁద్రెంచల్వి.

పరిష్కరించు (to solve) విడఁదెంచు, విడఁద్రెంచు.

పరిష్కర్త (trouble-shooter) విడఁదెంపరి, విడఁద్రెంపరి.

పరిష్కారం (solution) విడఁదెంపు, విడఁద్రెంపు,

పరిష్కారాతీతం విడఁదెంపాతలి, విదఁద్రెంపాతలి.

పరిష్కృతం విడఁదెంచిదం, విడఁద్రెంచిదం. విడఁదెంపిదం, విడఁద్రెంపిదం.

పరిసరం (surroundings, neighborhood) పొంత పొంతం. సా.మా. హిరువు. **పరిసర ప్రజలు** పొంతపు మంది. **పరిసర ప్రాంతం** పొంతపు ఏఱువ. సా.మా. పొంతపు పేర్చెలు, పొంతపు చోను. **పరిసరాల పరిరక్షణ** పొంతాల అయిఁగాఁపు.

పరిస్థితి (circumstance) అయినిల్క. సా.మా.ఉనుకలి.

పరిహసనీయం, పరిహసనీయుఁడు/ పరిహాసపాత్రుఁడు ఎగతాళిపాదు.

పరిహసించు (to deride) ఎగతాళి చేయు. సా.మా. ఎక్కిరించు, వెక్కిరించు, కొక్కరించు, కేరు, కోడిగమాడు, జక్కలించు, తచ్చనలాడు, మేలమాడు.

పరిహాసం (derision) ఎగతాళి. సా.మా. ఎక్కిరింత, వెక్కిరింత, కొక్కిరింత, కేరడం, కోడిగం, జక్కలి, తచ్చన, మేలం.

పరిహరణీయం/ పరిహార్యం (avertable) తప్పింపలవి.

పరిహరించు (to avert) తప్పించు. సా.మా. తఱఁకించు, తొలఁగించు, తీసివేయు, మాను, మానుకొను.

పరిహర్త (పరిహరించేవాఁడు) తొలఁగింపరి.

పరిహారం (compensation) మారీవి. **నష్టపరిహారం** (indemnity) సేఁగిపూడ్పు. **పరిహారమిచ్చు** (to compensate for/ to indemnify) మారీవించు. **పరిహారం ఇవ్వఁబడ్డ నష్టం** (a loss which was compensated for) మారీవిదం. **పరిహారం ఇవ్వఁబడని నష్టం** (a loss which was not compensated for) మారీవిఁడి. **పరిహారమివ్వడం సాధ్యం కాని నష్టం** (uncompensatable) పూడ్చరిది. **పరిహార గ్రహీత** (పరిహారం తీసుకునేవాఁడు) మారీవిదుఁడు. **పరిహారదాత** (పరిహారమిచ్చేవాఁడు - compensator) మారీవికాను.

పరీక్ష (test/examination) అరయిక, అరైక. **పరీక్షకుఁడు** (examiner) అరైకరి. సా.మా అరయరి. **పరీక్షణీయం** (verifiable) అరైకపాదు. సా.మా. అరయల్వి.

పరీక్ష మార్కులు (test score) అరైక ఎన్నాలు.

పరీక్షల నియంత్రణాధికారి (controller of examinations) అరైకల అదుపరి.

పరీక్షాకాలం/ పరీక్షాసమయం (testing times) అరైకారు.

పరీక్షాకేంద్రం (test centre) అరైకాణం.

పరీక్షాపాత్రం/పరీక్షార్హం (test-worthy) అరైకపాదు.

పరీక్షాప్రాయం (test-like) అరైకంటి.

పరీక్షించు (to test) అరైకించు. **పరీక్షితం** (tested) అరైకిదం.

పరుషం[1] కరుసు. సా.మా. పిఱుము. (ఇంకా చూ. నిష్ఠురం). **పరుషభాషణ** కరుసుమాటకం. **పరుషవాక్కు** కరుసుపల్కు,

పరుషం[2] (వ్యాకరణంలో) కరుసు. **పరుషాక్షరం** (కచటతప లలో ఏదైనా) కరుసువ్రాయి.

పరోఽక్షం[1] (in absentia – **అసన్నిధి/ అసన్నిధానం** – దగ్గర లేనప్పుడు అనే అర్థంలో) ఎడవాటం. సా.మా. అకురంగలి. **పరోఽక్షంలో** ఎడవాటంలో. సా.మా. అకురంగట.

పరోఽక్షం[2] (indirect) పెడసూటి. సా.మా. అకసూటి. అకతిన్నని, అకనేరు. **పరోఽక్ష అభ్యంతరం** (indirect objection) పెడసూటి అంకిలి. **పరోఽక్ష ఆక్షేపణ** పెడసూటి దెప్పు. **పరోఽక్ష నష్టం** (indirect loss) పెడసూటి సేఁగి. **పరోఽక్ష నిర్దేశం** (indirect instruction) పెడసూటి క్రేఁజూపకం. **పరోఽక్ష పరాజయం** పెడసూటి ఓటమి. **పరోఽక్ష ప్రభావం** (indirect impact/ influence) పెడసూటి హత్తరం. **పరోఽక్ష ప్రస్తావన** (indirect reference) పెడసూటి మోక. **పరోఽక్ష మద్దతు** (indirect support) పెడసూటి వెన్దన్ను. **పరోఽక్ష మార్గదర్శనం** (indirect guidance) పెడసూటి త్రోవగారం. **పరోఽక్ష విజయం** పెడసూటి గెలుపు. **పరోఽక్ష విజేత** పెడసూటి గెలువాను. **పరోఽక్ష విమర్శ** (indirect criticism) పెడసూటి మెండీట. **పరోఽక్ష సలహా** (indirect advice) పెడసూటి చేఁబల్కు. **పరోఽక్ష సూచన** (indirect suggestion/ note) పెడసూటి క్రేవన.

పర్కటి (Ficus lacor) జువ్విచెట్టు.

పర్జని చూ. దారుహరిద్ర.

పర్ణశాల ఆఁకుటిల్లు.

పర్ణాసం (Ocimum sanctum – తులసి) నల్లగగ్గెర.

పర్దా (veil) దీడి, దీడీ.

పర్ఫామ్ చేయు (to perform) నెఱఁజూపు. సా.మా. పరిసల్పు. **పర్ఫామెన్స్** (performance) నెఱఁజూపకం, నెఱఁజూపం. సా.మా. పరిసల్పన, పరిసల్పు. **పర్ఫామెన్స్-బేస్డ్** (performance-based) నెఱఁజూపానువు. **పర్ఫామర్** (performer) నెఱఁజూపరి. **పర్ఫామింగ్ ఆర్ట్** (performing art – పదిమంది ఎదుట అప్పటికప్పుడు చేసి చూపాల్సిన కళ – నాట్యం, సంగీతం, మిమిక్రీ వంటిది) నెఱఁజూప చెకుందం.

పర్యటన (tour/ tourism) పర్యాటకం మలయిక, మలైక. **పర్యటన నిర్వాహకుఁడు** (tour operator) మలైక నెఱపరి. **పర్యాటకుఁడు** (tourist) మలైకరి. **పర్యాటక ప్రదేశం** (tourist spot) మలైకచోను. **పర్యాటక శాఖ** (tourism department) మలైక లేట.

పర్యాటకాభివృద్ధి (tourism development) మలైక పెంపు. **పర్యాటకాభివృద్ధి సంస్థ** (tourism development corporation) మలైక పెంపుమైతి.

పర్యవసానం (culmination) తరుకౌట, తరుకౌటం.

పర్యవసించు (to culminate in) తరుకౌటించు.

పర్యవేక్షక ప్రాధికారం (supervising authority) మీఁదుగాంచరం. **పర్యవేక్షకుఁడు** (supervisor – male) మీఁదుగాంచరి. సా.మా. మీఁదుగాంచువు. **పర్యవేక్షకురాలు** (supervisor – female) మీఁదుగాంచరి. సా.మా. మీఁదుగాంచువు, మీఁదుగాంచరిత.

పర్యవేక్షణ (supervision) మీఁదుగాంచిక. సా.మా. మీఁదుగాంచరికం.

పర్యవేక్షితం (supervised) మీఁదుగాంచిదం.

పర్యాప్తం (moderate) తగుమట్టు, తౌమట్టు. సా.మా. మోస్తరు. **పర్యాప్తత** (moderation) తగుమట్టుదనం, తౌమట్టుదనం. సా.మా. మోస్తరుదనం. మోస్తరిమి.

పర్యాయం సారి. సా.మా. మారు, మాటు, పరి, పాలి, తేప, తూరి, విడత.

పర్యాయపదం (synonym) సాటి మాట.

పర్లేదు/ పర్వాలేదు అంకిలి లేదు.

గమనిక :- 'ఫర్వా' తెలుఁగు కాదు.

పర్వతం (hill, mountain) కొండ. సా.మా. మల, గట్టు, గుబ్బలి. **పర్వత గుహ** (cave) తొఱట. సా.మా. పడఁకు. **పర్వతపాదం** (downhill) కొండ్రం. **పర్వతమయ దేశం** (hilly country) మలపారు సీమ. సా.మా. కొండపారు సీమ. **పర్వత మార్గం** (hill-way) నరవ **పర్వతప్రాంతం** (hill valley) లోయ. సా.మా. లోవ. **పర్వత శిఖరం** (apex, summit) కొప్పరం. సా.మా. మోరు, పేటు. **పర్వత శిల** కొండఱాయి. సా.మా. పడుకు. **పర్వతశ్రేణి** (mountain range) కనుమ. **పర్వత సానువు** కొండ చఱియ. **పర్వత క్షేత్రం** (hill shrine) కొండ కోబైలు.

పర్వతారోహకుఁడు (mountaineer) కొండెక్కరి. **పర్వతారోహణ** (mountaineering) కొండెక్కరం. **పర్వతారోహణ సంస్థ** (mountaineering institute) కొండెక్కర మైతి.

పర్వతాశ్రయం (hill station) కొండవిడిది.

పర్వతీయజాతి (hill tribe) కొండతెగ. **పర్వతీయుఁడు** కొండరెంచ

పర్స్ (purse) జాలియం, జాలెం. సా.మా. వల్లం, వల్లువం, విడియ.

పర్సీవ్ చేయు (to perceive – అభిదర్శించు) తాఁజూచు. **పర్సీవర్** (perceiver – అభిదర్శకుఁడు) తాఁజూడరి. సా.మా. తాఁజూపరి. **పర్సీవ్డ్** (perceived – అభిదర్శితం) తాఁజూడ్కిదం. సా.మా. తాఁజూచిదం, తాఁజూసిదం.

పర్సెప్టిబుల్ (perceptible – అభిదర్శనీయం) తాఁజూడ్కిపాదు. సా.మా. తాఁజూడల్వి. **పర్సెప్షన్** (perception – అభిదర్శన) తాఁజూడ్కి. సా.మా. తాఁజూపు.

పలం చూ. గోకంటకం.

పలక (slate) పెంచిక. సా.మా. వ్రాపట్టె.

గమనిక :- 'పలక' తెలుఁగే కావచ్చు. దీనికి మూలమని చెప్పఁబడుతున్న సంస్కృత 'ఫలకానికి' ఆ భాషలో సంతృప్తికరమైన వ్యుత్పత్తి కనిపించడం లేదు. తెలుఁగులో నలుచదరమైన వాటికి ఇలాంటి మాటలే వాడతారు. ఉదాహరణకి – 'పంచదార పలుకులు' (sugar cubes). అలాగే, 'పలుకుపలుకుగా ఉంది = గట్టిగట్టిగా ఉంది'. ఇలాంటి వాడుకలు సంస్కృతంలో లేవు. పలక యొక్క పూర్వరూపం 'పలు + క = పలుక' (పలువైపులు కలది) కావచ్చు. కనుక దీనిని తెలుఁగులోంచి సంస్కృతంలోకి వెళ్ళిన మాటగానే పరిగణించాల్సి ఉంది.

పలాయనం వెన్నోట, వెన్నోటం. **పలాయన మంత్రం** వెన్నోట వల్లరం.

పలాశం (Butea monosperma) మోదుగ చెట్టు.

పల్లకి తిరుస. సా.మా. పలంగి, పల్లంగి.

గమనిక :- 'పల్లకి' తెలుఁగే కావచ్చు. మన నిఘంటువులు సూచిస్తున్నట్లు ఇది 'పల్యంకిక' కి వైకృతం కాకపోవచ్చు. 'పల్యంకిక' కి సంస్కృతంలో సంతృప్తికరమైన వ్యుత్పత్తి కనిపించడం లేదు. తెలుఁగులో దీనికి చెప్పఁదగ్గ వ్యుత్పత్తి : పలు + అంగి = పలువురు (మోసేవారు) కలది.

పల్లవం మారాఁకు. సా.మా. క్రోయాఁకు, నన, రేక.

పల్లవి (సంగీతంలో) ననిక.

పల్లవించు (to put forth new shoots) చిగురించు. చివురించు. సా.మా. చిగుర్చు, ఇగుర్చు, తలిర్చు, నన-

యు, ననలెత్తు, ననుచు, మారాఁకు వేయు, మొగ్గ-తొడుగు, రేకలు విచ్చు, అనలుగొనలు బాఱు.

పల్లవింపు చిగురింపు, చివురింపు. సా.మా. ననయిక, ననైక, మారాఁకరం.

పల్వలం చెలమ. సా.మా. పడియ, గొల్లం, లట్టు.

పవిత్రం (holy, sacred) గంగి. **పవిత్రత** (sanctity) గంగిదనం.

పశుపక్ష్యాదుల్ని పట్టే యంత్రం దీమ. సా.మా. మిడిబోను.

పశువు (beast/ a milch animal) మాడువం. సా.మా. తొడుకు. **పశువుల సంత** (cattle fair) మాడువాల సంత. **పశుపాలన** మాడువాల కావకం. **పశుఋతువు** (animal heat) ఎద. **పశుకామం** (primal urge for sex) గాడు. **పశుగణం** (cattle) మాడువాది. **పశుగణాభివృద్ధి** (cattle development) మాడువాల పెంపు. **పశుగణాభివృద్ధి శాఖ** (cattle development department) మాడువాల పెంపులేట. **పశుపాలకుఁడు** (shepherd) మాడువాల కాపరి. **పశుపాలన** (cattle-rearing) మాడువాల పెంపకం. **పశుప్రవృత్తి** మాడువాలుడి. సా.మా. మాడువ కాకడ. **పశుప్రాయుఁడు** మాడువపాటి. **పశుబలి** (animal sacrifice) మాడువాల గావు. **పశుమాంసం** (animal meat) మాడువాల నీసు. **పశువధ** (animal slaughter) మాడువాల త్రెక్కలి. సా.మా. మాడువాల సూనరం. **పశుసంపద** గొడ్డూ గోదా. **పశుహింస** (torturing of animals) మాడువాల కాఱియ.

పశ్చాత్తప్తుఁడు తరుకుందువు. సా.మా. తరుకుందరి, తరుకుందువాను.

పశ్చాత్తాపం (repentance) తరుకుందు. సా.మా. తరుకుంతం. **పశ్చాత్తాప పడు** (to repent) తరుకుందు.

పశ్చాత్తాపాన్ని కలిగించే (సంఘటన) తరుకుందుకాను.

పశ్చిమం (West) పడమర. **పశ్చిమ దిక్కు** పడమటి క్రేవ.

పహరా (police beat) బలకరం. సా.మా. కాపలా, కావలి.

పా

పాంజేబు సరపణి. సా.మా. గజ్జెగొలుసు.

పాండిత్యం (scholarship) గఱిమి. సా.మా. గ్రబికం, గఱువకం, గఱువతనం. **పాండిత్య గర్వం** గఱువతనపు గీర. **పాండిత్య ప్రదర్శకుఁడు** గఱిమిఁజూపరి. **పాండిత్య ప్రదర్శన** గఱిమిఁజూపకం. **పాండిత్య ప్రదర్శన లాలస** గఱిమిఁజూపరం. **పాండిత్య ప్రదర్శన లాలసుఁడు** గఱిమిఁజూపకమారి.

పాండురోగం పాలుడు జబ్బు.

పాంథుఁడు (wayfarer) బాటసారి. సా.మా. త్రోవరి, తెరువరి, దారివాను, దారీను.

గమనిక :- 'బాటసారి' ప్రాకృతం.

పాకం[1] (వండడమనే అర్థంలో) వంట. సా.మా. బానసం, సునారం. **పాక ప్రవీణుఁడు** (culinary expert) వంటవలంతి. **పాకభాండం** (వంటకుండ) పరఁటి, పరంటి. **పాకశాల** (kitchen) వంటిల్లు. సా.మా. పోటు, సువారప్రాకం. **పాకశాస్త్ర ప్రావీణ్యం** (culinary expertise) వంటెఱిమి. **పాకశాస్త్రవేత్త** వంటెర్మివాను.

పాకం[2] (syrup - పంచదారపాకం/ బెల్లప్పాకం అనే అర్థంలో) తీజూరు.

పాకాంబష్ఠ చూ. వనతిక్త.

పాచకుఁడు (cook) వంటవాఁడు. సా.మా. వంటాయన, బానసి, కుండగోకరి. **(సీ)** వంటామె, వంటావిడ.

పాటల/ పాటలి చూ. కాళావృక్షం.

పాటలం (rose color) పస్సె, పస్సెకౌరు. సా.మా. కలిగోటి కౌరు.

పాటలి (Schrebera swietenioides) మొక్కపు చెట్టు.

పాఠకవర్గం (readership) చదువరిగం.

పాఠకుఁడు (reader) చదువరి. సా.మా. ఉళింపరి, వాపట్టరి.

పాఠకాదరణ చదువరుల నెమ్మి.

పాఠం (lesson) నేరిక. **పాఠశాల** (school) బడి. సా.మా. పల్లెకూటం. **పాఠశాల వయస్సు** (school-going age) బడియీడు, బడీడు. సా.మా. బడిప్రాయం.

పాఠశాలా విద్యార్థి (schoolboy) బడి పిల్లవాఁడు. సా.మా. బడికుఱ్ఱ, బడికుఱ్ఱాఁడు, బడివాను. **పాఠశాలా విద్యార్థిని** (school-girl) బడిపిల్ల. సా.మా. బడివానిత. **పాఠశాలా విద్యార్థులు** (school-children) బడిపిల్లలు.

పాఠాంతరం (version) విపానలి. సా.మా. విపానలు, విపానల్.

పాలి చూ. చిత్రకం.

పాఠ్యం (text) సఱపం. సా.మా. చఱపం. **పాఠ్యగ్రంథం/ పాఠ్యపుస్తకం** (textbook) నేర్పుడాంకం. సా.మా. నేర్పుడు పొత్తం.

పాఠ్యావళి (curriculum/ syllabus) నేరికాది.

పాఠ్యేతరం (extracurricular) నేరికావలి. **పాఠ్యేతర కార్యకలాపాలు** (extra-curricular activities) నేరికావలి పనిమారాలు.

పాడ్యమి వంచిక.

పాణిగృహీత (పెళ్ళిచేసుకోఁబడ్డ స్త్రీ) కేలూన.

పాణిగ్రహణం కేలూనకం, కేలూనిక. **పాణిగ్రహీత (తృ)** కేలూనరి.

పాతకం జీండ్రం. **పాతకుఁడు** జీండ్రవాను.

పాతాళం/ పాతాళ లోకం (the nether world) క్రిందొలవు. సా.మా. క్రిందానసం.

పాతివ్రత్యం ఈలువు. **పాతివ్రత్య మహిమ** ఈలుమిహికం.

పాత్ర[1] (vessel - నింపేది) గిన్నె.

పాత్ర[2] (role - నాటకంలో వేషం) సాతం. **పాత్రధారణ** సాతం దాల్పన. **పాత్రధారి** సాతవాను. **పాత్రపోషణ** సాతమొప్పింపు. **పాత్ర పోషించు** సాతం ఒప్పించు.

పాత్ర సామాను (crockery) బణ్ణం.

పాత్రం (worthy - తగినవాఁడు/ తగినది) పాదు.

పాథేయం దారిబత్తెం. సా.మా. దారిచల్ది.

పాదం (foot) హంజ. సా.మా. అడుగు, అంజ, నడప, నడపా, నడపాయి, కడకాలు. **పాదచారి** (pedestrian) నడకరి. **పాదపూజ** హంజకొలుపు. **పాదరక్ష** (foot wear) మలకడం, మల్కడం. సా.మా. ఉద్దం, ఊడుపు, లూడువు, సంబవి, అడిగఱ్ఱ. **పాదరసం** (mercury) తడివెండి.

పాద సంవాహనం హందాచిక, హంజల తాచిక. **పాదసేవ** హంజ-వరవ, హంజల వరవ, హన్వరవ.

పాదాక్రాంతం కాల్మట్టం.

పాదారవిందం అడుగుఁదమ్మి.

పాదోదకం/ పాద్యం కాల్కడుగు.

పాదుక చూ. పాదరక్ష.

గమనిక :- ప్రాఁత నిఘంటువులలో ఇవ్వఁబడ్డ 'పాపోసు' తెలుఁగు కాదు.

పాన్ డెమిక్ (pandemic – ప్రపంచమంతటా ఒకేసారి ప్రాఁకే వీలున్న అంటుజబ్బు) ఎలసోంకు.

పానకం చేక.

పానశాల (a drinking bar) త్రావిలి.

పానీయం (any drink) క్రోలకం.

పాపం (sin) కావళం. సా.మా. అన్నెం, కొడిమె, **పాప-కార్యం** కావళపు పని. సా.మా. కావళపు చేత, కావళ చైదం.

పాపచేలి చూ. వనతిక్త.

పాపఫలితం కావళ పంటకం. **పాపవచనం/ పాపాలాపం** కావళపు మాట. సా.మా. కావళప్పలుకు.

పాపాత్ముఁడు/ పాపి /పాపిష్ఠి కావళకాను. సా.మా. కావళ వాను, కావళి, కొడిమెలాడు.

పామరత్వం ముల్చదనం.

పామరుఁడు ముల్చ.

పాయసం చూ. పరమాన్నం.

పాయిఖానా కాకసు, కాకస్. సా.మా. కక్కసు.

పారంగతుఁడు కడఁదాఁకువు. సా.మా. కడఁదాఁకరి. (చూ. నిష్ణాతుఁడు).

పారంపర్యం (తరతరాలుగా వచ్చిన సంప్రదాయం) ప్రాదొంతర.

పారణ (ముందునాడు ఉపవాసముండి మర్నాడు దాన్ని ముగిస్తున్నట్లు సంకేతంగా కొద్దో గొప్పో ఎంగిలిపడడం) ఇలియర్తి.

పారదర్శకం (transparent) కనుసోరు. సా.మా. కన్సోరు, ఆవలాను. **పారదర్శకత** (transparency) కనుసోరుదనం. సా.మా. ఆవలానుదనం. **పారదర్శక పద్ధతి** (transparent method) కనుసోరు కైవడి. **పారదర్శక ప్రక్రియ** (transparent procedure) కనుసోరు అవునోజ. **పారదర్శక వ్యవస్థ** (transparent system) కనుసోరు అమరం.

పాదసంవాహన (కాళ్ళు ఒత్తడం) కాల్మేదన. సా.మా. హన్మేదన.

పాయసం తిరువీసం.

పారమార్థికం ఆతటి. **పారమార్థిక చింతన** ఆతటి నెఱింత. **పారమార్థిక మార్గం** ఆతటి త్రోవ. **పారమార్థిక సాధన** ఆతటి సంసల్పన.

పారమార్థికుఁడు ఆతటి. సా.మా. ఆతటీను, ఆతటి-వాను. **పారమార్థికురాలు** ఆతటి. సా.మా. ఆతటిత, ఆతటిరాలు.

పారమార్థికోన్నతి ఆతటి హెత్తరం.

పారలౌకికం అందొలవిటి. **పారలౌకిక చింతన** అందొల-విటి నెఱింత.

పారలౌకికుఁడు అందొలవరి.

పారవశ్యం చూ. పరవశం.

పారాయణ నోపవల్లె, నోపవల్లి. **పారాయణకర్త** నోపవల్లె-కాను. **పారాయణకాలం** (పారాయణ duration) నోప-

వల్లె సేఁపరం. **పారాయణ గ్రంథం** నోపవల్లె పొత్తం. **పారాయణ నియమం** నోపవల్లె చౌకట్టు. **పారాయణ యోగ్యం** వోపవల్లెపాదు. **పారాయణ వేళ** నోపవల్లె ఎడరు.

పారిభద్రకం[1] (Mimusops elengi L.) పొగడ చెట్టు.

పారిభద్రకం[2] చూ. దేవదారు వృక్షం.

పారితోషికం (remuneration) ఎలర్పం.

పారిశుద్ధ్యం (sanitation) అయినొబ్బిడి. **పారిశుద్ధ్య కార్మికుఁడు** (sanitation worker) అయినొబ్బిడి పనివాను. **పారిశుద్ధ్య వాహనం** అయినొబ్బిడి బండి.

పారిశ్రామికం (industrial) హొంతాప. **పారిశ్రామిక అశాంతి** (industrial unrest) హొంతాప కలంక. **పారిశ్రామిక ఋణదానం** (industrial finance) హొంతాప వారకమీవి. **పారిశ్రామిక దేశం/ పారిశ్రామికీకృత దేశం** (industrialized country/nation) హొంతాప సీమ. **పారిశ్రామిక పనివారలు** (Industrial labour) హొంతాప పనివారలు. **పారిశ్రామిక పెట్టుబడి** (industrial capital) హొంతాప పెట్టుబడి. **పారిశ్రామిక ప్రాంతం** (industrial zone) హొంతాప ఏఱువ. **పారిశ్రామిక మదుపు** (industrial investment) హొంతాప మదుపు. **పారిశ్రామిక మౌలిక సదుపాయాలు** (industrial infrastructure) హొంతాప ఇమ్మైమ. **పారిశ్రామిక రాష్ట్రం/ పారిశ్రామికీకృత రాష్ట్రం** (industrialized state/province) హొంతాప లోనాడు. **పారిశ్రామిక విధానం** (industrial policy) హొంతాప పోఁగైవడి. (Industrialist) **పారిశ్రామికవేత్త** హొంతరి, హొంతారి. **పారిశ్రామిక శిక్షణ** (industrial training) హొంతాప నేర్పకం. **పారిశ్రామిక శిక్షణకేంద్రం** (industrial training) హొంతాప నేర్పక నటారం.

పారిశ్రామిక సమాజం/ పారిశ్రామికీకృత సమాజం (industrialized society) హొంతాప కూటం.

పారిశ్రామికీకరణ (industrialization) హొంతగింపు.

పారిశ్రామికీకరించు (to industrialize) హొంతగించు.

పారిశ్రామికీకరించేవాఁడు (industrializer) హొంతగింపరి.

పారిశ్రామికీకృతం (industrialized) హొంతగిదం.

పారీణత చూ. కోవిదత్వం.

పారీణుఁడు చూ. నిష్ణాతుఁడు.

పారుష్యం చూ. పరుషం.

పార్థివదేహం (శవం) సమామేను.

పార్లమెంట్ (parliament) రాయోలగం. సా.మా. రాయోల్గం. **పార్లమెంట్ సభ్యత్వం** పాతీఱికం. **పార్ల-మెంట్ సభ్యుఁడు/ సభ్యురాలు** (member of parliament – MP) రాయోలగ పాతి/పాతీ.

పార్లమెంటరీ రాయోలగాప. సా.మా. రాయోల్గాప. **పార్లమెంటరీ కమిటీ** రాయోలగ(పు) రెంచగం. **పార్లమెంటరీ వ్యవహారాలు** రాయోలగ(పు) మెలఁగరాలు. **పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి** రాయోలగ(పు) మెలఁగరాల ప్రెగడ. **పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ** (ministry of parliamentary affairs) రాయోలగ(పు) మెలఁగాల సెసారికం.

పార్శ్వం (flank or side) ప్రక్క. సా.మా. అంక, ఏట, బరి, కెలను, కెలఁకు, కెలంకు, గరువు, చెరప, చెంప. (సమాసంలో కెల-). **పార్శ్వనొప్పి** బర్ల నొప్పి. సా.మా. బరిపోటు, అంకనొప్పి.

పాలన (governance/rule) ఏల్బడి. **పాలకుఁడు** (ruler) ఏలిక. **పాలితులు** (subjects) ఏలిదులు.

పాళింది (Operculina turpethum) నల్లతెగడ చెట్టు.

పావలా (ఇరవై అయిదు పైసలు) చివుకం.

పావు (quarter) కాలు, కాల్-

పాశం[1] (rope) త్రాడు.

పాశం[2] (అనురాగ బంధం అనే అర్థంలో) కెలహత్తిక. సా.మా. లాఁకువ.

పాశుపతం చూ. బకపుష్పం.

పాశ్చాత్యదేశం (western country) పడమటి సీమ. **పాశ్చాత్య పద్ధతి** (western manner) పడమటి కైవడి. **పాశ్చాత్య సంస్కృతి** (western culture) పడమటి అలజందం.

పాశ్చాత్యుఁడు పడమటివాఁడు, పడమటీను.

పాషండుఁడు రెటమటి. పాషండమతం రెటమటం.

పాషాణం (arsenic) నాబి.

పాస్ చేయు (to pass – బిల్లు, తీర్మానం గట్రా) జాల్వారు చేయు.

పాస్ పోర్ట్ (passport) పోనాంకు. **పాస్ పోర్ట్ ఏజంట్** (passport agent) పోనాంకు పనుప. **పాస్ పోర్ట్ ఏజన్సీ** (passport agency) పోనాంకు పనుపోరు. **పాస్ పోర్ట్ కార్యాలయం** (passport office) పోనాంకు కెల్సమిలి. **పాస్ పోర్ట్ జారీ చేసే అధికారి** (passport-issuing authority) పోనాంకు వీడ్వాటరి.

పాసివ్ (passive) రికాము, రికాం. **పాసివ్ పార్ట్నర్** (passive partner) రికాం పాలివాను. **పాసివిటీ** (passivity) రికామరం.

పి

పింఛన్ (pension) వరవర్తి. **పింఛన్ దారు**. (pensioner) వరవర్తివాను. (సీ) వరవర్తివాను, వరవర్తిత.

పింఛం పురీఁక. సా.మా. పీలి.

పిండం[1] ముద్ద. సా.మా. పిడుచ. **పిండప్రదానం** పిడుచ-దోఁటు. **పిండప్రదాత** పిడుచ-దోఁటరి. **పిండస్వీకర్త** పిడుచఁగోలి.

పిండం[2] (గర్భస్థ పిండం – embryo అనే అర్థంలో) లోఁగందు. సా.మా. వ్రేఁకందు. **పిండశాస్త్రం** (embryology) లోఁగందెర్మి.

పిండీతకం చూ. మదన వృక్షం.

పిచికారీ (spray) జిమ్మనం. సా.మా. చిమ్మనం. **పిచికారీ సాధనం** జిమ్మనకోల. **పిచికారీ గొట్టం** (sprayer) జిమ్మనక్రోవి. సా.మా. చిమ్మనక్రోవి, పింజనక్రోవి.

పిచుమంద వృక్షం చూ. నింబవృక్షం.

పిచులం (Tamarix indica) పక్కెచెట్టు.

పిచ్చాసుపత్రి (mental hopsital) రిమ్మవాసిలి. **పిచ్చి డాక్టర్** రిమ్మ లెసకాను.

పిచ్చిలా వృక్షం[1] చూ. శాల్మలి.

పిచ్చిలా వృక్షం[2] చూ. అగురు వృక్షం.

పితరులు/ పితాళ్ళు సమపెద్దలు, సమాపెద్దలు.

పితూరీ (mutiny) తిరుగుబాటు. సా.మా. మర్ల-బాటు.

పితృద్రోహం అబగౌరు. **పితృద్రోహి** అబగౌర. సా.మా. అబగౌరుకాను. **పితృ-పితామహాదులు** తాతండ్రితోయం. **పితృలోకం** సమానసం. పితృవాక్యపాలకుఁడు **తండ్రి-మాటకాను**. **పితృస్థానం** (జ్యోతిష్యంలో) తండ్రినెలవు. **పితృశేషం** అబారగం.

పితృహంత/ పితృహంతకుఁడు అబక్రమీను. సా.మా. అబక్రమికాను.

పితృ హంత్రి/ పితృహంతకురాలు అబక్రమిత.

పితృహత్య (patricide) అబక్రమి.

పితృహత్యాసదృశం (patricidal) అబక్రమిపాటి.

పిత్తాశయం పసాది.

పిన్ గుచ్చువు.

పిప్పలి (Piper longum) పిప్పలితీఁగె. సా.మా మోడి-తీఁగె.

పిశాచం (imp) నెగడి, నెగాడి. సా.మా. తెత్తి, తేతి.

పీ

పీఠం మిరుందం. **పీఠస్థుఁడు** మిరుందరి.

పీఠాధిపతి మిరుందవాను. **పీఠాధిష్ఠితుఁడు** మిరుంద సతివాను.

పీఠిక (foreword) ముందుమాట. సా.మా.మున్నుడి.

పీడ (menace) బెడద. **పీడనం** మల్లామడి.

పీడాకరం బెడదకాను.

పీడించు మల్లామడి చేయు. సా.మా. అగడుపఱచు, ఈండ్రించు, నఱుము, నెరుము, నలగుడు పెట్టు, పల్లార్చు, పసగరగొను, వెడ్డుకొలుపు, అదుము, అణఁచు, ఒత్తు, నొక్కు.

పీడితం, పీడితుఁడు మల్లామడి.

పీత కరంజం (Cascabela thevetia) రుద్రగన్నేరు చెట్టు.

గమనిక : దీని పేరులో 'గన్నేరు' ఉన్నా ఇది గన్నేరుజాతికి చెందిన మొక్క కాకపోవచ్చు.

పీతదారువు చూ. దేవదారు వృక్షం.

పీతద్రుమం[1] చూ. సరళ వృక్షం.

పీతద్రుమం[2] **/ పీతద్రువు** చూ. దారుహరిద్ర.

పీతనం (Spondias pinnata) అంబాళపు చెట్టు.

పీతసాలం/ పీతసాలకం (Pterocarpus marsupium) వేగిచెట్టు, పెదవేగిచెట్టు.

పీతాంబరం పట్టువలువ. సా.మా. దువ్వలువ.

పీలుపర్ణి చూ. మూర్వ.

పీలువృక్షం (Acacia concinna) గోఁగుచెట్టు.

పు

పుంఖానుపుంఖాలు అంతర దొంతరలు.

పుంగవుఁడు మేటి. సా.మా. మిన్న, బాటు.

పుంజం జొంపం. సా.మా. అంపర.

పుండ్రం నామం.

గమనిక :- 'బొట్టు' అనే అర్థంలో వాడఁబడే 'నామం' అనే మాట తెలుఁగే. సంస్కృతంలోని 'నామం' వేఱు. దాని అర్థం 'పేరు' అని.

పుండ్రకం చూ. మాధవీలత.

పుంస్త్వం (sexual potence) మగంటిమి. **పుంస్త్వం గలవాఁడు** (sexually potent male) మగంటి. **పుంస్త్వం లేనివాఁడు** (sexually impotent male)

మగంటిగాణి. **పుంస్త్వం లేకపోవడం** (sexual impotence) మగంటిగామి.

పుకారు (rumour) ప్రాఁకిడి. సా.మా. వినికిడి.

గమనిక :- 'పుకారు'కు తెలుఁగులో ఉన్న అర్థం వేఱు కనుక దాన్ని తెలుఁగుమాటగానే భావించి ఎసవాడవచ్చు.

పుటాకార కటకం (concave lens) నొకద్దం. సా.మా. సొట్టద్దం.

పుణ్యం గర్గలం. **పుణ్యకార్యం** గర్గలపు పని. **పుణ్యఫలం** గర్గల(పు) పంటకం. **పుణ్యభూమి** గర్గల(పు) నేల. సా. మా. గర్గలపారి. **పుణ్యలోకం** గర్గలానసం. గర్గల(పు) కానసం.

పుణ్యాత్ముఁడు గర్గలుఁడు.

పుణ్యాహవాచనం మేలెంపు దీవన.

పుత్ర పౌత్రాదులు మనుమ-మేనాతలు.

పుత్రస్థానం (జ్యోతిష్యంలో - లగ్నం నుంచి ఐదో ఇల్లు) పట్టినెలవు.

పుదీనా (Mentha arvensis) ఇగేంగిలి కూర.

పునరుక్తి మామఱం. సా.మా. మామఱింపు, మఱువల్కు.

పునరుజ్జీవనం (renaissance) మరుమన్పం. **పునరుజ్జీవన కాలం** మరుమన్ప(పు) కారు. **పునరుజ్జీవన యుగం** మరుమన్ప(పు) ఎడాయి. **పునరుజ్జీవితం** మరుమన్పిదం. **పునరుజ్జీవించు** మరుమన్ను. **పునరుజ్జీవింపఁజేయు** మరుమన్పు.

పునరుత్తేజం తిరి-సుమాళం.

పునరుత్థానం (resurrection - క్రైస్తవమతంలో) లేరాక, లేరాకడ. **పునరుత్థానం చెందినవాఁడు** (resurrected person) లేరాకరి.

పునరుద్ధరణ (revival) మఱుదేరణ.

పునరుద్ధరణీయం మఱుదేర్పలవి. సా.మా. మఱుదేర్పుపాదు, మఱుదేర్పాదు.

పునరుద్ధరించు (to revive) మఱుదేరించు. సా.మా. మఱుదేర్చు.

పునరుద్ధారకుఁడు (reviver) మఱుదేర్పరి, మఱుదేర్పువు.

పునరుద్ధారితం మఱుదేఱిదం.

పునర్జన్మ (reincarnation) మఱుపుట్టువు. సా.మా. మఱుపొడమిక, మారొదవిక.

పునర్జన్మించు (to reincarnate) మఱుపుట్టు. సా. మా. మఱు-పొడము, తిరి-పొడము, మారొదవు.

పునర్నవ (Trianthema portulacastrum – భృంగరాజి) గలిజేరు. సా.మా. అంబటి మాడు, గుంట గలగర.

పునర్వసు నక్షత్రం ఉప్పరిగ మిలారం.

పునర్వినియుక్తం (recycled) ప్రోచికోలిదం.

పునర్వినియోగం (recycling) ప్రోచికోలు. **పునర్వినియోగించు** (to recycle) ప్రోచికొల్పు.

పునర్వివాహం (re-marriage) మారుమనువు. సా. మా. మార్వాణం. **పునర్వివాహితుఁడు**, **పునర్వివాహితురాలు** మార్మనువరి..

పునశ్చరణ/ పురశ్చరణ (revision) మఱువల్లింపు. సా. మా. మఱువల్లె, మారువల్లె. **పురశ్చరణ చేయు** (to revise) మఱువల్లించు.

పునస్సంధానం (Re-unison - పూర్వాచారం : భార్య రజస్వల అయిన తరువాత ఆమెను భర్తతో కలపడం)

దరిగూర్పు. **పునస్సంధాన ముహూర్తం** దరిగూర్పు హద / హదా.

పునాది (foundation) పలవకట్టు. సా.మా. పాసు, మట్టుగల్లు.

గమనిక : 'పునాది' తెలుఁగు కాదు, ఉర్దూ (బునియాద్).

పున్నాగవృక్షం (Ochrocarpus longifolius) సుర-పొన్నచెట్టు. సా.మా. వేల్పొన్నచెట్టు.

పురం ప్రోలు. సా.మా. వీడు. **పురజనుల అభ్యర్థన/ విజ్ఞప్తి మేరకు** ప్రోలిమంది మనవి మేరకు. **పురజనుల డిమాండ్** ప్రోలిమంది నిలఁదీత. **పురజనులు/ పురప్రజలు** ప్రోలి-మంది. **పురపాలకసంస్థ** (municipality) ప్రోలేలకం. **పురపాలక సంస్థ కార్మికులు** (municipal workers) ప్రోలి పనీనులు. **పురపాలక సంస్థ లారీ** (municipal truck) ప్రోలి పెఱికం.

పురాధ్యక్షుఁడు/ పురపాలక సంస్థ అధ్యక్షుఁడు/ (mayor/ municipal chairman) ప్రోలెకిమీను. సా.మా. వీడేలు.

పురస్కరించుకొని కైకటించుకొని.

పురస్కారం/పురస్కృతి (award) ఉడుగర. **పురస్క-రించు** ఉడుగరించు. **పురస్కృతుఁడు** ఉడుగరవాను. **పురస్కారి/ పురస్కరించేవాఁడు** ఉడుగరకాను. **పురస్క-రణీయం** ఉడుగరపాదు.

పురస్సరం తివిదం.

పురాకృతం తొలిచైవు. సా.మా. తొలిచైదం

పురాణం (mythology/ mythological text) అడువం. **పురాణ ఇతివృత్తం** అడువ(పు) కలమానం. **పురాణకథ** అడువ (పు) వాకువ. సా.మా. అడువాకువ. **పురాణకాలం** అడువ(పు) కారు. సా.మా. అడువ(పు) సావి. **పురాణ పాత్ర** అడువసాతం. **పురాణ పురుషుఁడు** అడువాను. **పురాణ ప్రవాచకుఁడు** అడువరి. **పురాణ రచ-యిత/ పురాణకర్త** అడువకాను. **పురాణ శైలి** అడువ(పు) ఠేవ. **పురాణస్త్రీ** అడువరాలు. సా.మా. అడువానిత.

పురాతనం (ancient) తుకాట, తుకాటం. సా.మా. ప్రాఁగారి.

పురాతన ఆధారాలు తుకాట కరివందాలు. **పురాతన కళ** తుకాట చెకుందం. **పురాతన కళాకారులు** తుకాట చెకుందరులు. **పురాతన గ్రంథం** తుకాటాంకం. సా.మా. తుకాట నోలు. **పురాతన జాతి** తుకాట త్రేసు. **పురాతన జ్ఞాపకం** తుకాట నెనపు. **పురాతనత్వం** (antiquity) తుకాటదనం. సా.మా. ప్రాఁతఱికం. **పురాతన నగరం** తుకాట వటారు. **పురాతన నాగరికత** తుకాట తీరుం-టం. **పురాతన నిర్మాణం** తుకాట కట్టడం. **పురాతన పద్ధతి** తుకాట కైవడి. **పురాతన భవనం** తుకాట సపారం. **పురాతన భాష** తుకాట నుడి. **పురాతన మతం** తుకాట కొలువలి. **పురా-తన యుగం** తుకాట ఎడాయి. **పురాతన రాజ్యం** తుకాట మన్యం. **పురాతన లిపి** తుకాట గీసు. **పురాతన వాసనలు** తుకాట గుబాళింపులు. సా.మా. తుకాట తావులు. **పురాతన విద్య** తుకాట నేర్మి. **పురాతన వృత్తాంతం** తుకాట కౌట. **పురాతన వ్యవస్థ** తుకాట అమరం. **పురాతన శకం** తుకాట ఎన్మి. **పురాతన శిథి-లాలు** తుకాట బ్రల్లులు. **పురాతన శిల్పం** తుకాట పంచా-ణం. సా.మా. తుకాట చెక్కడం. **పురాతన సంప్రదాయం** తుకాట ప్రానోజ. **పురాతన సంస్థ** తుకాట మైతి. **పురా-తన సాహిత్యం** తుకాట వ్రాయాది. **తుకాట సామ్రాజ్యం** తుకాట పేరుమన్యం. **పురాతనస్మారకం** తుకాట నెనవం.

పురావస్తువు (artefcat) ప్రావందం. **పురావస్తు శాఖ** (archeology department) ప్రావంద లేట, ప్రావం-

దాల లేట. **పురావస్తు సంగ్రహాలయం** (museum) ఆన్చిలి.

పురుషకంఠం మగ గొంతుక. సా.మా. మగయెల్గు. **పురుషకారం** రెంబూనిక. **పురుషజాతి** మగత్రేసు. **పురుష దేహం/ పురుషశరీరం** మగమేను.

పురుషద్వేషం (misandry) మవకంటు. **పురుషద్వేషిణి** (misandrist) మవకంటెత.

పురుష ప్రకృతి/ పురుషస్వభావం మగాలుడి. **పురుష ప్రపంచం/ పురుషలోకం** మగానసం. **పురుషలక్షణం** మగ పోడిమి. **పురుషలోకం** మగానసం. **పురుషవేషం** (male guise) మగపీచం.

పురుషాంగం/ పురుషలింగం (penis) మగగుఱి. సా. మా. మగతనం, గ్రాడు, కామ, మకామ, పింగు, దడ్డు, బడ్డు.. **పురుషాంగ చూషణ** (fellatio) గ్రాటానిక. **పురుషాంగ ప్రవేశం** (penile penetration) గ్రాటి సోరణ. **పురుషాంగ పూర్వచర్మం** (fore-skin) మిందం. **పురుషాంగ శిరస్సు** కెమ్మం. **పురుషాంగ స్తంభన** (penile erection) లేపన, లేపనం. సా.మా. గ్రాటి నిటారం, నిటారం, నివిడిక.

పురుషాధిపత్యం (patriarchy, male domination) మగపెత్తనం. **పురుషాధిపత్య సమాజం** (male-dominated society) మగపెత్తనపు కూటం. **పురుషాధిపత్య దేశం** మగపెత్తనపు సీమ.

పురుషాయితం పైకూటమి. సా.మా. మగలాగు, మగపాటి.

పురుషార్థం (ధర్మార్థ-కామ-మోక్షాలలో ఏదైనా) దెప్పం.

పురుషుఁడు (man) మగవాఁడు. సా.మా. మగాఁడు, మీసి.

పురుషోచితం మగపాటి. సా.మా. మగచెల్లు(వు).

పురుషోత్తముఁడు/ పురుష పుంగవుఁడు/ పురుషశ్రేష్ఠుఁడు మగమేటి. సా.మా. మగరవాయి, మగమిన్న, మీసి-మీసరుఁడు.

పురోగతం (advanced) మునంజరి. సా.మా. ముందంజరి.

పురోగతి/ పురోగమనం (advancement) మునంజ. సా.మా. ముందంజ, ముందడుగు.

పురోగమించు (to advance) ముందంజ వేయు.

పురోగామి (progressive) మున్నడి. సా.మా. మునంజరి, ముందంజరి.

పురోహిత దక్షిణ మిడియారి తనీవిక.

పురోహిత వర్గం (priestly class) మిడియారిగం.

పురోహిత వృత్తి మిడియారం.

పురోహితుఁడు మిడియారి.

పులకలు గగుర్లు. **పులకించు** గగురించు.

పులకింత (horripilation) గగురింత.

పులకిత హృదయుఁడు గగుర కందని. **పులకిత హృదయురాలు** గగుర కందని, గగుర కందనిత.

పులావు పొలోమటి.

పుల్లింగం (masculine – వ్యాకరణంలో) మవ. సా. మా. మవజంపు. **పుల్లింగ క్రియ** (masculine verb) మవచేయిక. **పుల్లింగక్రియారూపం** మవచేయిక కానువు. **పుల్లింగ నామవాచకం** (masculine noun) మవ పేరుపల్కు. **పుల్లింగ ప్రత్యయం** (masculine suffix) మవ వెనం. **పుల్లింగ రూపం** (masculine form) మవ కానువు. **పుల్లింగ శబ్దం** మవమాట.

పుష్కరం (పన్నెండేళ్ళు) పదీరు. **పుష్కరకాలం** పదీరు కారు.

పుష్కరాలు పదీర్లు.

పుష్కరిణి (గుళ్ళలో ఉండే నీరాట చెఱువు) కోనేఱు. సా.మా. తలకం.

పుష్కలం (abundant) మిక్కుటం. సా.మా. తట్టెడు, పుట్టెడు, బోలెడు, కుప్పలు-తెప్పలు, తొప్పలు-దోరలు, కోకొల్లలు, దండి, దందడి, పెల్లు, పూటు, మెండు, ఇట్టలం, హేరాళం,

పుష్టి దుండు. సా.మా. ప్రోది.

పుష్పం (flower) పువ్వు. సా.మా. పువు, పువ్వారు, పూ, విరి, అలరు, మలరు.

పుష్పమాల (garland) పూలమాల. సా.మా. అలరు-దండ, పూఁజేరు, విరిసేరు, విరిసరం, ఇండియ.

పుష్పకం ఇమ్మరి. **పుష్పక విమానం** ఇమ్మరి వించలి.

పుష్పాంజలి విరిదోసిలి.

పుష్పాలంకరణ (floral decoration) పూల కైసేత. సా.మా. పూల పాటన. విరుల కైసేత, అలరుల తెమ-ల్పం.

పుష్పించు పూచు. సా.మా. ఎలర్చు, తొంగలించు, ననుచు, పొదరు, మదాళించు, మొగ్గవిచ్చు, విచ్చు, విడుగు, విరియు, విరఁబూచు, విరియఁబాఱు

పుష్యమీ నక్షత్రం అంప మిలారం.

పుస్తకం (book) నోలు. సా.మా. ఆంకం, ఆకీరం, పుస్తె కమ్మ, పొత్తం. **పుస్తక జ్ఞానం** నోలెఱుక. **పుస్తకాల పిచ్చి** నోలుల పిచ్చి. **పుస్తక ప్రచురణ** నోలువెల్వరణ. సా. మా. నోలుల వెల్వఱింపు. **పుస్తక ప్రపంచం** నోలొలవు. సా. మా. నోలానసం, నోలుకానసం, ఆకీరానసం, ఆంక విర్వి యం. **పుస్తక ప్రేమికుఁడు** నోలాదటి. **పుస్తక విక్రేత** నోల-మ్మరి. **పుస్తక శైలి** నోలిఱేవ. **పుస్తకాల దుకాణం** నోలు-కొట్టు. సా.మా. నోలుపసారం. **పుస్తకాల భాష** నోలు-నుడి, నోల్నుడి.

గమనిక : 'పుస్తకం' తెలుఁగే. ఇది 'పుస్తె + కమ్మ' అనే రెండు మాటల కలయిక. పూర్వం తాటాకుల మీఁద వ్రాసేవారు. 'పుస్తె' అంటే త్రాడు. 'కమ్మ' అంటే తాటాకు. 'పుస్తెకమ్మ' అంటే త్రాటితో కట్టిన తాటాకులు. అటువంటి తాటాకుల బొత్తికి 'పుస్తెకమ్మలు' అని పేరు. అదే 'పుస్తెకమ్మ' అనే రూపం లో ఒకప్పుడు గ్రంథానికి వాచకమైంది. అదే సంస్కృతంలోకి 'పుస్తకమ్' అనే రూపంతో వెళ్ళింది. మళ్లీ అక్కణ్ణుంచి అది అన్ని భారతీయ భాషల్లోకే కాక పర్షియన్ లాంటి విదేశ–భాష–ల్లోకి సైతం ప్రయాణించింది. ఇలా ప్రయాణించిన తెలుఁగు మాట ఇదొక్కటే కాదు. ఇంకా చాలా ఉన్నాయి.

పుళిందుఁడు బోయ, బోయవాఁడు.

పూ

పూచీ (bail) అడదలి. **పూచీకత్తు** (bail agree–ment) అడదలాంకు. **పూచీపడు** (to bail out) అడ-దలిపడు. **పూచీపడేవాఁడు** అడదలికాను. **ఎవఱి కోసం/ దేనికోసం పూచీపడుతున్నారో వారు/అది** అడదలివాను.

గమనిక :- 'పూచీ' తెలుఁగు కాదు.

పూజ కైసల్పు. కైసల్పన. **పూజనీయుఁడు/పూజ్యుఁడు** కైస-ల్పలవి. సా.మా. కైసల్పుపాదు, కైసల్పాదు.

పూజాఫలం కైసల్పుపంట. కైసల్పుపంటకం.

వివరణ : ఒక భాషలోని విభక్తి ప్రత్యయాలూ, సమాసాలూ వేఱే భాషలో కలిపి మాట్లాడడం/ వ్రాయడమన్నమాట. ఉదా : వారు కాలక్రమేణ స్థానిక మతస్వీకారం చేశారు.

మణిబంధం (wrist) మనికట్టు. సా.మా. పోచి.

గమనిక: 'మణిబంధం' అనే సంస్కృత మాటని జాగ్రత్తగా గమనిస్తే అది 'మనికట్టు' అనే తెలుఁగుమాటకి అనుసరణ అని తేఁటగా తెలిసిపోతుంది. 'మనికట్టు' అనేది నాడి చూసే శరీర భాగం. అక్కడ నెత్తురు పోతే మనిషి చనిపోతాడు. కనుక అది ఒక ఆయువుపట్టు. అందుచేత ప్రాచీన తెలుఁగువారు దానికి 'మనికట్టు' అని పేరు పెట్టారు. ఇందులో 'మని' అంటే మన్ని (ప్రాణం/ జీవం). 'కట్టు' అంటే ఏర్పాటు/ అమరిక. వేఱే శరీర అవయవాల తెలుఁగు పేర్లలో కూడా ఇలాంటి సమాస ఘటనని మనం గమనించవచ్చు. ఉదాహరణకి – చనుకట్టు, తలకట్టు, నడుంకట్టు మొ॥ సంస్కృత 'మణి'బంధాన్ని కల్పించే నాటికి తెలుఁగుమాటలోని 'మని' స్వతంత్ర వాడుకలోంచి తొలఁగిపోయింది. అందుచేత అది ఆకళింపు కావడం మానే-సింది. దానితో అక్షరాల పోలిక గల మఱో సంస్కృత మాట

అయిన 'మణి' యే మని అనే అపోహ వ్యాపించింది. ఫలితం గా – ఒక సరైన, సమర్థనీయమైన అర్థం గానీ సందర్భశుద్ధి గానీ లేని 'మణిబంధం' తెలుఁగుమాటకు సంస్కృత అనువా–దంగా రంగప్రవేశం చేసింది. ఆ తరువాత మిగితా అన్ని అచ్చతెలుఁగు మాటల వలెనె అసలుదీ, ఇనుప్రాఁతదీ అయిన మనికట్టును కూడా తలక్రిందుల పద్ధతిలో క్రొత్త సంస్కృత మాటకి అనువాదంగానూ, అనుసరణగానూ పొఱబడి వైకృ–తాల పట్టికలో వేసేయడం కూడా జరిగిపోయింది.

మణిహారం నేవళం.

మతం (religion) కొలువలి, కొల్వలి. సా.మా. గర–పేటు. **మతకలహాలు** కొల్వలి కొట్లాటలు. **మతకల్లోలాలు** కొల్వలి అలజడులు. **మత కార్యకలాపాలు** కొల్వటి పని–మారాలు. **మతకారణాలు** (religious grounds) కొల్వటి కతాలు. **మతకేంద్రం** (religious hub) కొల్వలి నటారం. **మతకోణం** (religious angle) కొల్వటి రోక. **మతగ్రంథం** కొల్వలి నోలు. **మతగురువు** కొల్వటి కాంచువు. **మతచరిత్ర** కొల్వటి జరిమి. **మత–చ్ఛాందసం/ మతచాదస్తం** (religious orthodoxy) కొల్వటి ముదిగారం. **మతచ్ఛాందసుఁడు/ మత చాదస్తుఁ–డు** కొల్వటి ముదిగారి. **మతజ్ఞానం** కొల్వటి ఎఱుక. **మత దీక్ష** కొల్వటి మేగలి. **మతదీక్షాదానం** కొల్వటి మేగలీవి. **మతదీక్షాదాత** కొల్వటి మేగలీవరి. **మతదీక్షాస్వీకారం** కొల్వటి మేగలికోలి. **మతదేవుఁడు** కొల్వటి వేల్పు. **మత–దూషణ** కొల్వలిఁదిట్టుడు. **మతదూషకుఁడు** కొల్వలిఁ–దిట్టుడు. **మతదృక్కోణం/మతదృక్పథం/మతదృష్టి** కొల్వటి కనురోక. **మతనియమం** కొల్వటి చౌకట్టు. **మతనిర్మాణం** కొల్వటి కట్టుబడి. **మతనీతి** కొల్వటి నడితి. **మతద్వేషం** కొల్వలికంటు. **మతద్వేషి** కొల్వటికంటరి. **మతధర్మం** కొల్వటి పాసవు. **మతపండుగ** కొల్వటి పండుగ. **మత–పత్రిక** కొల్వటి తరాంకు. **మతపరం** (religious) కొలు–వటి. **మతపరమైన ఆంక్షలు/ కట్టళ్ళు/ నిషేధాలు** కొల్వటి ఆంక్షలు. **మతపరమైన కర్తవ్యం** కొల్వటి వలుసు. **మతపరమైన** చింతన కొల్వటి నెఱింపు. **మతపరమైన మెజారిటీ** కొల్వటి అడివెరసు. **మతపరమైన మైనారిటీ** కొల్వటి అసివెరసు. **మతపార్టీ** (communal party) కొల్వటి ఏటం. **మతతత్త్వం/ మతపిచ్చి/ మతోన్మాదం** (religious bigotry/ fanaticism) కొల్వటి వే–దూరు. **మతపిచ్చిగాఁడు/ మతోన్మాది** (religious fan–atic) కొల్వటి వేదూరి. **మతపీఠం** కొల్వటి మిరుందం. **మతప్రదేశం** కొల్వటి చోటు. **మతప్రేరణ** కొల్వటి ఎస–కొల్పు. **మతప్రేరితం** కొల్వలి రేఁపిదం. **మతభవనం** కొలు–వటి సపారం. **మతబోధ/ మతబోధన/ మతోపదేశం** కొలు వటి దరివల్కు. **మతబోధకుఁడు/ మతోపదేశకుఁడు** కొలు–వటి దరివల్కరి. **మతభావజాలం** కొల్వటి మెదలాది. **మతభాష** (liturgical language) కొల్వటి నుడి. **మతమార్పు/ మతమార్పిడి** (religious conversion) కొల్వలి మార్పు, కొల్వలిమార్పిడి. **మత మీడియా** కొల్వలి క్రోవియం/ క్రోవియాలు. **మతయుద్ధం** కొల్వటి పోరు. **మతరహితం/ మతరహితుఁడు/ మతరహితురాలు** కొల్వలి–మాలు(వు). **మతరాహిత్యం** కొల్వలిలేమి. సా.మా. కొలు వలిమాలిక. **మతరాజ్యం** (a theocracy/ theocra–tic state) కొల్వటి సీమ. **మతరాజకీయం** (commu–nal politics) కొల్వలి ప్రెమ్మాటం. **మత రాజకీయవేత్త** కొల్వలి ప్రెమ్మాటి. **మతవాదం** (communalism) కొలు వలివాటు. **మతవాది** (communalist) కొల్వలివాటి. **మతవివాదం** కొల్వటి వావాటు. **మతవిశ్వాసం** కొల్వటి నమ్మకం. **మతవేఁడుక/ మతోత్సవం** కొల్వటి వేఁడుక/ సాకం. **మతవేదాంతం** కొల్వటి కాకడ. **మతవ్యతిరేకి/ మతవిరోధి/మతశత్రువు** కొల్వలెదిరి. **మతశాస్త్రం** (theo–logy) కొల్వలెఱిమి. **మతశాస్త్రవేత్త** (theologian) కొల్వలెఱిమివాను. **మతశాస్త్రపరం** (theological) కొల్వలెఱిమిటి. **మతసంకుచితత్వం** (bigotry) కొల్వ–లింటరం. **మతసంకుచితుఁడు** (bigot) కొల్వలింటరి.

మతసంబంధి/మతసంబంధిత కొల్వటి. **మతసంస్థ** కొల్వటి మైతి. **మతసత్యం** కొల్వటి నిక్కం. **మతసాహిత్యం** కొలువటి వ్రాయాది. **మతసైన్యం** కొల్వటి దండు. **మతసైనికుఁడు** కొల్వటి లెంక/ లెంకవాను. **మతస్థుఁడు/ మతావలంబి** (religionist) కొల్వటీను. **మతావలంబిని** కొల్వటీను. సా.మా. కొల్వటిత. **మతసహనం** కొల్వటోటిమి. **మతస్మృతి** (religious code) కొల్వటి పాసవెర్మి. **మతహింస** (communal violence) కొల్వటి కాటియ.

మతాంతరం (వేఱే మతం**)** వికొల్వలి. **మతాంతరుఁడు (**వేఱే మతస్థుఁడు**)** వికొల్వటీను. **మతాంతరీణం** వేఱే మతానికి చెందినది వికొల్వటి. **మతాతీతం** (secular) ఒలవాటి. **మతాతీతదేశం** (secular country) **మతాతీత పాలసీ** (secular policy) ఒలవాటి పోఁగైవడి. **మతాతీత రాజ్యాంగం** (secular constitution) ఒలవాటి మన్యకట్టు. **మతాతీత స్వభావం** (secular nature/ character) ఒలవాటి ఆలుడి. **మతాధిపతి** కొల్వటేలు. **మతాధిపత్యం** కొల్వటి పెత్తనం. **మతాధ్యయనం** కొల్వలి చదువం. **మతాధ్యేత** కొల్వలి చదువాను. **మతానుకూలం** (pro-religion) కొల్వలనువు. సా.మా. కొల్వలివాటం. **మతానుకూలుఁడు** కొల్వలనువరి. **మతాధారితం** కొల్వలానిదం. **మతాచరణ/ మతానుష్ఠానం** కొల్వలి కాసల్పు. **మతాచారం** కొల్వటి గరుసు /వాడుక **మతాతీతం** కొల్వలాతటి. **మతానుసారం/ మతానుసారి** కొల్వటివైని. **మతాభిమానం** కొల్వలాదట. మతాభిమానం కొల్వలాదటి.

(తోటి మతస్థుఁడు – co-religionist– తోఁగొల్వటీను. **; ఒకే మతానికి చెందిన** ఆయికొల్వటి**).**

మతలబు లోగుట్టు.

గమనిక : 'మతలబ్' తెలుఁగు కాదు.

మతాబా/ మతాబు దుండొత్తి.

గమనిక : 'మతాబా' తెలుఁగు కాదు.

మతి తెల్క. **మతిభ్రమ** తెల్కదిమ్ము. **మతిమాలినవాఁడు** తెల్కమాలినవాఁడు. **మతిస్థిమితం** తెల్కకుదురు.

మత్తగజం హాప ఏనుఁగు. సా.మా. హాప కయ్యేలు, హామేనుఁగు.

మత్తు (ఇది తెలుఁగు మాటయే. చూ. 'అంతర్ధానం' అనే మాట క్రింద ఇచ్చిన విడఁబర్పు**).** సా.మా. మంపు. మైకం, మైదు, మ్రబ్బు, లాహిరి, సాలయిక, సోలిక.

మత్సరం (jealousy) చూ. అసూయ. **మత్సరగ్రస్తుఁడు** చూ. అసూయాపరుఁడు.

మత్స్యం (fish) చేఁప. సా.మా. మీను.

మత్స్యకారుఁడు (fisherman) బెస్త. సా.మా. పల్లెకాను.

మత్స్యపిత్త చూ. కటువు[1].

మత్స్యశాఖ (fisheries department) మీల లేట. **మత్స్యశాఖాధికారి** (fisheries officer) మీల లేట మణియారి.

మత్స్యశాస్త్రం (icthyology) మీనెర్మి.

మత్స్యశాస్త్రవేత్త (icthyologist) మీనెర్మివాను.

మత్స్యసంపద మీల కలిమి.

మత్స్య సమూహం (a school of fish) వేలం.

మత్స్యాలు (fishes) చేఁపలు. సా.మా. మీలు.

మథన/ మథనం చిలుకుడు. సా.మా. తఱవకం, త్రచ్చు.

మథించు చిలుకు. సా.మా. తఱచు, త్రచ్చు.

మదం (arrogance) కావరం. సా.మా. హాము, హామిక, ఆము, క్రొవ్వు, గోవతనం, చుప్పరం, నముకు, నమురు, పొగరు, పోసరం, మసరు, మల్లరం, గజ్జు. **మదమత్తుఁడు / మదాంధుఁడు** హాప, హామరి, హామికారి, కావరి, కావరుఁడు, క్రొవ్వరి, నమురుబోఁతు, పొగరుబోఁతు, పోసరి, పోసరవాను, మల్లరి, మల్లరవాను, మసటి.

మదన వృక్షం[1] (Randia spinosa) మంగచెట్టు.

మదన వృక్షం[2] (Datura alba) ఉమ్మెత్త. సా. మా. రిమ్మేరు.

మదించు కావరించు. సా.మా. ఆము కవియు, హాము కవియు, క్రొవ్వు, క్రొవ్వుగొను, క్రొవ్వెక్కు, గజ్జురేఁగు, తెక్కు, పొగరుపట్టు, పొగరెక్కు, పోసరించు, మసరుకొను, మసరుపట్టు, మసరెక్కు, మల్లరమెక్కు, మిటారించు.

గమనిక : ప్రాఁత నిఘంటుకర్తలు ఆము, హాము, హామిక అనే మాటల్ని వైకృతాలుగా చూపారు. కానీ ఈ 'వికృతులకు' ప్రకృతులేమిటో ఎంత వెతికినా నాకు కనిపించలేదు.

మద్దతు (support) వెన్దన్ను. సా.మా. వెనుదన్ను, వాదన్ను, వాదోడు, దన్ను. **మద్దతు ఇచ్చు** (to support) వెనుదన్నగు, వెనుదన్ను ఇచ్చు. సా.మా. వాదోడగు. . **మద్దతు గలవాఁడు** దన్నువాను. **మద్దతుదారు** (supporter) వెన్దనుకాను. సా.మా. దన్నరి, వాదోడుకాను.

మద్దెల వీరంగం. సా.మా. ఆఁదాటం.

గమనిక :- 'మద్దెల' కి సంస్కృతంలోని 'మర్దల' శబ్దం మూలమని చెప్పఁబడుతున్నా, దానికి ఆ భాషలోనే సరైన అర్థమూ, వ్యుత్పత్తీ కుదరడం లేదు. (మర్దించఁబడేది మర్దళమఁట) మఱో ప్రక్క 'ఎల, ఎన, ఎడ' అనే ప్రత్యయాలతో ముగిసే తెలుఁగుమాటలు చాలా ఉన్నాయి. వాటిల్లో ఇది కూడా ఒకటిలా కనిపిస్తున్నది. కనుక 'మద్దెల' తెలుఁగు మాటయే అయి ఉండవచ్చు. 'మర్దలమే' దీనికి సంస్కృతీకరణ కావచ్చు. అయితే దీనికి మూలమైన తెలుఁగు మాట ఇంకా బయట పడవలసి ఉంది.

మద్యం (liquor) మ్రందు. సా.మా. కోపు, త్రాఁగుడు, వెట్టినీరు, హిప్పం. **మద్యం సీసాలు** మెడసన్నాలు. **మద్యపాత్ర** (liquor glass) మ్రందు కోర. **మద్యపానం** మ్రందానిక. **మద్యపాన మత్తత** త్రాఁగుడు మత్తు. **మద్యపాన మత్తుఁడు** త్రాఁగుడు మత్తుగాఁడు. **మద్యపానలోలుఁడు** త్రాఁగుబోఁతు.

మద్యశాల కోపాణం. సా.మా. కోపానిలి.

గమనిక :- 'మద్యం' అనే అర్థంలో ఉన్నది మ్రందు ('మత్తు' అని అర్థం). 'ఔషధం' అనే అర్థంలో ఉన్నది 'మందు' (మ్రాను నుంచి వచ్చింది). కాని ఇప్పుడు ఈ తేడా తెలియక రెంటికీ 'మందు' అనే వాడుతూ, 'ఔషధం' అనే అర్థంలో ఉన్న 'మందు' శబ్దాన్ని వెలివేస్తున్నారు.

మధుకం చూ. మధుయష్టి.

మధుకరం/ మాధుకరి (బ్రహ్మచారులూ, సన్న్యాసులూ ఉపాసకులూ చేసే అన్నభిక్షాటన) కడివేఁటం.

మధుపర్కం తేనెతోగు.

మధుపర్ణి మధుపర్ణిక చూ. నీలి.

మధుమేహం (diabetes) తెఱగం. సా.మా. తెఱవు, తెఱగ త్యాలు. **మధుమేహ అధ్యయనం** (a study on diabetes) తెఱగ చదువం. **మధుమేహ అపస్మారం** (diabetic coma) తెఱగ సోలం. **మధుమేహ ఔషధం** (diabetic medicine) తెఱగ మందు. **మధుమేహ జనిత కనీనికా రోగం** (diabetic retinopathy) తెఱగాప పొన్నఱం. **మధుమేహ జనితమైన నరాల జబ్బు** (diabetic neuropathy) తెఱగాప నరనోవు. **మధుమేహ జనిత మూత్రపిండరోగం** (diabetic nephropathy) తెఱగాప నీర్పాయఱం. **మధుమేహ దుష్పరిణామాలు** (diabetes complications) తెఱగ చిక్కు-

బాట్లు. **మధుమేహ నిదానం** (diabetes diagnosis) తెఱగ నోవెర్మి. **మధుమేహ నియంత్రణ** (diabletes control) తెఱగ కట్టడి. **మధుమేహ పరిశోధన** (diabetic research) తెఱగ నెమకు. **మధుమేహ పరిశోధకుఁడు** (diabetic researcher) తెఱగ నెమకారి. **మధుమేహ పరిశోధన సంస్థ** (diabetic research institute) తెఱగ నెమకాణం. **మధుమేహ పూర్వస్థితి** (pre-diabetes) తెఱవేరి అంచె. సా.మా. తెఱవేరు. **మధుమేహ పూర్వస్థితిలో ఉన్నవాఁడు** (pre-diabetic) తెఱవేరిటి. **మధుమేహ రోగి/ మధుమేహి** (diabetic) తెఱవి. **మధుమేహ నివారణ** (diabetes prevention) తెఱగ మున్నాఁపు. **మధుమేహ వైద్యం** (diabetes treatment) తెఱగ మాన్పం. **మధుమేహ వైద్యశాల** (dia betes hospital) తెఱగ వాసిలి. **మధుమేహ వైద్యుఁడు** (diabetologist) తెఱగ లెసకాను. **మధుమేహ సంక్రమణ** తెఱగ సోఁకిడి. **మధుమేహ శాస్త్రం** (diabetology) తెఱవెర్మి. **మధుమేహ స్థాయి** (diabetes level) తెఱగ మట్టం.

మధుయష్టి/ మధుయష్టిక (Glycyrrhiza glabra) అతిమధురం. సా.మా. ముంగనారు.

మధురం (sweet) తీపి, తీయ, తీయన. సా.మా. కమ్మన.

మధుర భాషణం తీయని మాటలు. సా.మా. తీయ మాటకం.

మధుర పదార్థం తీపిక.

మధురస[1] చూ. మూర్వ.

మధురస[2] చూ. ద్రాక్ష.

మధుర స్మృతి తీయ నెనపు.

మధురానుభవం తీపి ఔపొందు, తీయ ఔపొంతం. సా.మా. తీయ ఔపొందు, తీయ ఔపొంతం.

మధురానుభూతి తీయ సవింత, తీపి సవింత.

మధురిమ చూ. మధురం.

మధురోహలు తీపి తలఁపులు, తీయ తలఁపులు. కమ్మ తలఁపులు, కమ్మని తలఁపులు. సా.మా. తీపి ఉజ్జలు, తీయ ఉజ్జలు, కమ్మ ఉజ్జలు, కమ్మటి ఉజ్జలు, కమ్మని ఉజ్జలు

మధువు[1] తేనె. సా.మా. తంగేటి జున్ను, నన్ని.

మధువు[2] (మద్యం అనే అర్థంలో) మ్రందు. సా.మా. కోపు, త్రాగుడు, వెఱ్ఱినీరు.

మధుపర్ణి చూ. సోమవల్లి.

మధుపర్ణిక (Gmelina arborea) గుమ్ముడు చెట్టు. చూ. గంభారి.

మధుపాత్ర (liquor glass) మ్రందుకోర. మధుపానం మ్రందానిక. **మధుపాన మత్తత** త్రాఁగుడు మత్తు. **మధుపాన మత్తుఁడు** త్రాఁగుడు మత్తుగాఁడు.

మధురిక చూ. మిసి.

మధుశాల కోపాణం. సా.మా. కోపానిలి.

మధుశిగ్రువు ఎఱ్ఱపూల మునగచెట్టు.

మధుశ్రేణి చూ. మూర్వ.

మధూకం (Acacia intsia) ఇప్పచెట్టు.

మధూలకం నీటి ఇప్ప.

మధూలిక చూ. మూర్వ.

మధ్యం నడుము. సా.మా. కౌను, లీగు.

మధ్య నడుమ.

మధ్యంతర ఉత్తర్వులు (interim orders) నడిసంది ఉత్తర్వులు. **మధ్యంతర ప్రభుత్వం** (interim government) నడిసంది దొరతనం.

మధ్యమం నడిపి. సా.మా. నడిమి. **మధ్యమశ్రేణి** (mid-range) నడి వరాయి.

మధ్యతరగతి (middle class) నడి తరఁగది.

మధ్యతరహా పరిశ్రమ (medium-size industry) నడితెఱఁగు హొంతం.

మధ్యమ పురుష (grammar – Second person) నిమిరంకం.

మధ్యమస్థాయి (middle level) నడి(మి) మట్టం.

మధ్యయుగాలు (middle ages) నడిసావీలు. **మధ్యయుగీనం** (medieval) నడిసావిటి. **మధ్యయుగీనుఁడు** నడిసావీను.

మధ్యరకం/ మధ్యస్థం (midway) నడిమింటి.

మధ్యరాత్రి (midnight) నడికిరేయి, నడి-రేయి. సా. మా. కాదారి, మాందారి, సగరేయి, సహ-రేయి, సా-రేయి.

మధ్యవయస్కుఁడు (middle-ager) నడి(మి)-ప్రాయరి. **మధ్యవయస్సు** (middle age) నడి(మి)-ప్రాయం.

మధ్యవర్తి/ మధ్యస్థుఁడు (middle-man, go-between, arbiter) నడిమరి, నడుమరి.

మధ్యమార్గం (via media- పూర్తిగా అది గానీ, ఇది గానీ కానిది- దీన్ని ఇప్పుడు పొఱపాటుగా 'మధ్యేమార్గం' అని వాడుతున్నారు) నడిమి దారి, నడిందారి.

మధ్యసంతానం నడిపి కొడుకు/ కూఁతురు.

మధ్యసోదరి నడిపామె.

మధ్యసోదరుఁడు నడిపాయన.

మధ్యాహ్నం (mid-noon) సందఱి. సా.మా. వెంపటి.

మధ్యాదాయం (middle inclome) నడిరాఁబడి. **మధ్యాదాయ వర్గం** (middle-income group) నడిరాఁబడి వింగడం.

మధ్యేమందిరం నట్టిల్లు. సా.మా. బంకు. (పక్షాంతరంలో) నట్టింట.

మననం (memorizing) లోవల్లె. **మననం చేయఁబడినది** లోవల్లిదం. **మననం చేయు** (to memorize) లోవల్లించు. **మననం చేసేవాఁడు** లోవల్లెకాను.

మనః కేంద్రీకరణ (concentration of mind) ఎదనిల్పన.

మనస్కరించు ఉల్లగించు.

మనస్తత్త్వం (psychology) నెఱగాకడ. సా.మా. లోఁగాకడ.

మనస్తత్త్వశాస్త్రం (psychology) లోనెర్మి. **మనస్తత్త్వ శాస్త్రవేత్త/ మనశ్శాస్త్రవేత్త/ మనోవేత్త** (psycho-logist) లోనెర్మివాను.

మనస్తత్త్వశాస్త్రానికి సంబంధించిన (psychology-related) లోనెర్మిటి. **మనస్తత్త్వానికి/ మనస్సుకు సంబంధించిన** (mental, psychological) ఉల్లాప. సా. మా. నెఱాప, తెల్కటి.

మనస్తాపం మల్లడి, మండ్రాటం. (సాటిమాటలకై చూ. బాధ).

మనస్వి ఉల్లమరి.

మనస్సాక్షి (conscience) లోన-కరి.

మనస్సు (mind) ఉల్లం. సా.మా. నెఱం, లోనం, లోన్, తెల్క.

మనస్సు కేంద్రీకరించు (to focus) ఎదనిల్పు. **మనస్సు కేంద్రీకరించేవాఁడు** ఎదనిల్పరి. **దేని మీఁద మనస్సు కేంద్రీకృతమవుతుందో అది** ఎదనిల్ప/ ఎదనిల్పిదం.

మనాది విలారం. సా.మా. నెంజిలి, దిగులు, గుబులు, బుగులు. చూ. బాధ.

మనిషి/ మనుజుఁడు/ మనుష్యుఁడు (human – male) రెంచ, రెంచవాను. సా.మా. మడియువు, సమయువు. **మనుజురాలు/ మనుష్యురాలు** (human – female) రెంచ, రెంచిత, సా.మా. మడియువు, సమయువు.

మనువర్తి/ మనోవర్తి (alimony) ఇదే. చూ. 'ఇంద్ర ధనుస్సు' అనే మాట క్రింద ఇచ్చిన విడఁబర్పు.

మనుష్యయజ్ఞం రెందనుపం.

మనోజ్ఞం పొన్నారి. సా.మా. పొతపు, ప్రన్న, ప్రన్నటి, ప్రన్నని, హరువు.

మనోజ్వరం (tension) చూ. గాభరా.

మనోరథం ఉల్లాఁకువ.

మనోవేదన/ మనోవ్యాధి విలారం. సా.మా. దిగులు, గుబులు, బుగులు. చూ. బాధ.

మనోహరం చూ. మనోజ్ఞం.

మనోహరుఁడు ప్రన్నవాను, ప్రన్నీను. సా.మా. హరువరి, హరువాను. **మనోహరురాలు** ప్రన్నిత, ప్రన్నెత. సా.మా. హరువిత, హర్విత.

మమకారం/ మమత ఎలమి. **మమకారి** ఎలమివాను. సా.మా. ఎలమీఁడు. **మమకారవతి** ఎలమిత. సా.మా. ఎలమీనిత.

మమతానురాగాలు ఎలమి-కెలవులు.

మయూరం[1] (peacock) నెమలి. సా.మా. నమ్మి, నమి, నమలి, నమిలి.

మయూరం[2] చూ. కారవి.

మయూరకం చూ. అపామార్గం.

మరకతం (emerald) పచ్చ. సా.మా. మక్కఱాయి. **మరకత ఖని** (emerald mine) పచ్చల పాతర. **మరకత ధారణ** పచ్చఁదాల్పన. **మరకతధారి** పచ్చఁదాల్పు. **మరకత మణి** పచ్చమిన్న. **మరకతమూర్తి** పచ్చవేరం.

మరణం (death) చావు. సా.మా. సమ, సమా, సమయిక, సమ్మైక, కన్నుమూత, కనుమూత, కన్మూత, పెనుగూర్కు, కడూర్పు, చనిపోవిక, కడసనిక, కడతేఱిక, పరిమారిక. **మరణ కారణం** (cause of death) సమాకతం. **మరణ ధ్రువపత్రం** (death certificate) సమాపంజనం. **మరణ మృదంగం** చావుడప్పు. సా.మా. సమాడవిణ, సమాడమాయి. **మరణయాతన** చావఱ్ఱాక. సా.మా. చావుటఱ్ఱాక. **మరణవాఙ్మూలం** సమావాకరి. **మరణశాసనం** (death warrant) సమాక్రంకు. **మరణవార్త** సమాకోటి.

మరణాల రేటు (death rate) చావుల వెసవాటం సా.మా. సమ్మైకల వెసవాటం.

మరణాల సంఖ్య సమ్మైకల వెరసు.

మరణావస్థ చావంచె, చావు-టంచె. సా.మా. సమాంచె.

మరణించు (to die) చనిపోవు. సా.మా. చచ్చు, చచ్చిపోవు, ఇలుగు, ఈలుగు, ఈల్గు, ఎడలు, కడసను, కడతేఱు, కనుమూయు, కారుచేయు, కివ్వు, కీవు, కూలు, క్రుంకు, గిట్టు, చదియు, చెల్లు, చేడ్పడు, త్రెళ్ళు, దోరు, నలిసిపోవు, పరిమారు, పరిమాలు, పిలుకుమారు, పొరిమారు, పొరిమాలు, పొలివోవు,

బిద్దు, మడియు, మిడుకుమాలు, మ్రందు, మ్రగ్గు, సమయు.

మరణోత్తర పరీక్ష (post–mortem) సమార్తి.

మరమ్మత్తు/ మరామత్తు (repair) బాగుసేత. సా.మా. బాసేత, సదిరింపు. **మరమ్మత్తు చేసేవాఁడు** (repairer) బాగుసేతరి. సా.మా. బాసేతరి, బాగుపాదు. **మరమ్మత్తు కాఁగలది** (repairable) బాగలవి, బాగల్వి. సా.మా. బాగుపడువు. **మరమ్మతు కాఁజాలనిది** (irrepairable) బాగరిది, బాగర్ది. **మరమ్మత్తయినది** బాగుపాటి. సా.మా. బాపాటి. **మరమ్మత్తు చేయు** (to repair) బాగుచేయు. సా.మా. బాసేయు. **బాగుచేసే చోటు** (repair shop) సదరాణం. సా.మా. (garage) బాగాణం.

మరిడీ వ్యాధి (కలరా) గత్తర.

మరుత్తులు (మరుద్ దేవతలు) వీవంకులు.

మరుభూమి ఎడారి. సా.మా. పట్టు, చౌడు, బీడు.

మరువకం[1]/ మరువం (Majorana hortensis) మంగాఁకు.

మరువకం[2] చూ. మదన వృక్షం.

మర్కటం కోఁతి. సా.మా. క్రోఁతి, మ్రానట్టు. **మర్కటాల సమూహం** కోఁతుల దండు.

మర్కటి చూ. కండూర.

మర్కటీ వృక్షం తీఁగెకానుగు చెట్టు.

మర్త్యలోకం రెంచానసం. సా.మా. రెంగానసం. **మర్త్యలోక సహజం** రెంగానసాప.

మర్త్యుఁడు (mortal) మడియువు. సా.మా. సమయువు.

మర్దన (massage) మైపట్టు. సా.మా. మైమేదన. **మర్దనకారుఁడు** (masseur) మైపట్టరి. **మర్దన పద్ధతి** (massage techniques) మైపట్టు కిటుకులు. **మర్దనశాల** (massage centre) మైపట్టిలి/ మైపట్లి.

మర్మం/ మర్మస్థానం ఆయం. సా.మా. నెఱను, గురుసు.

మర్మకళ ఆయపట్టు.

మర్మజ్ఞుఁడు/ మర్మవేత్త ఆణికాను.

మర్మభేదనం ఆయ-వ్రీల్పు.

మర్మాన్ని భేదించు ఆయాన్ని వ్రీల్చు.

మర్మాంగం (private part – యోని-లింగాలలో ఏదైనా) కవైలి. సా.మా. గుట్టజ, పుఱసం. **మర్మాంగ బంధం** (tie or penis captivus) దూగంచు. సా.మా. దూపట్టు.

మర్యాద మేరిక. సా.మా. నరి, ఉగ్గుడు.

మర్యాదాపూర్వకం మేరికనింటం.

మలం (faeces) నింపీరియం, నింపిరియం. సా.మా. నింపిరి, నీగు, పీయి, పెంట, ఏర్గం.

మలపరీక్ష నీగరైక.

మలపూ చూ. ఫల్గువృక్షం.

మలబద్ధకం (constipation) నీవఱం.

మలయమారుతం కమ్మగాడ్పు. సా.మా. తెమ్మెఱ, పైరగాలి.

మలమూత్ర బంధనం ఇరువాయికట్టు సా.మా. నీగు-నీరుకట్టు.

మల విసర్జన (defecation) ఏర్కువ. సా.మా. ఉలకదేఱిక. **మలవిసర్జన స్థానం** (toilet) కాకసు. సా.మా. కక్కసు.

మలాన్ని విసర్జించు (to defecate) ఉలకదేఱు. సా. మా. ఏర్గు, ఏరుగు.

మలామ్ (coat, coating) పూత, పూయకం.

మలినం మకిల. సా.మా. మైల, కలఁక, కసటు, పిసక, మక్కుడు, మడ్డి, మసటు, మస్టు, మురికి.

మలినమగు మైలపడు. సా..మా. కందువాఱు.

మలినుఁడు మకిలారి. **మలినురాలు** మకిలెత.

మల్లకం ప్రమిద. సా.మా. పంతి, పంతియ.

గమనిక: తెలుఁగులో ప్రవ/ ప్రవ్వ అంటే కుండ. ప్రవిక అంటే చిన్న కుండ. ఆ ప్రవికయే కాలక్రమంలో ప్రమిద అయింది.

మల్లయుద్ధం (wrestling) కలఁబాటు. సా.మా. కలఁబడిక. **మల్లవిద్య** ఉపతాయి. సా.మా. జెట్టికం, కైమాస్టికం.

మల్లిక (Jasminum sambac) మల్లెచెట్టు.

మల్లుఁడు (wrestler) జెట్టి. సా.మా. కవణకాను, కలఁబాటి. సా. మా. కైమాసటి, కైమాస్టి.

మసాల/ మసాలా (seasoning) మాదరం.

మసూర విదళ సా.మా. పాళింది.

మస్తిష్కం (brain) మెదడు. సా.మా. మేదిరం.

మహజరు (people's appeal - ప్రజలంతా సంతకాలు చేసి అధికారులకు సమర్పించే అభ్యర్థన పత్రం) పరిమనవాంకు.

మహత్కార్యం దండిపని.

మహత్తు/ మహత్త్వం మిహికం. సా.మా. మిహిమి, మిహీమి, వలందు, వలందం. వాసి, వాసిమి, వాస్మి.

మహనీయుఁడు (great soul) పేరెంచ, పేరెంచవాను. **మహనీయురాలు** పేరెంచరాలు. సా.మా. పేరెంచిత.

మహర్షి పెందులి, పెన్దులి. సా.మా. ప్రెందులి. **మహర్షిప్రోక్తం** ప్రెందులి సాయిదం.

మహా గొప్ప. (సమాసంలో పూర్వావయవంగా 'గోపా'. సా.మా. పెను, పెన్, ప్రెను, ప్రెన్, పేరు, పేర్, ఓరు, బోరు, బోర్).

మహాత్ముఁడు/ మహానుభావుఁడు చూ. మహనీయుఁడు.

మహాప్రళయం (Doom's Day) కడబ్రూయం. సా.-మా. మలిబ్రూయం, పెనుబ్రూయం, పెన్‌బ్రూయం.

మహాబలుఁడు పెనుపోఁతరి, ప్రెన్ పోఁతరి. సా.మా. పెనుపోఁతరుఁడు, పెనుపోఁతరవాను, పెన్‌పోఁతరవాను, ప్రెన్ పోఁతరవాను.

మహా మహిమాన్వితం ప్రెన్ మిహిమరి. సా.మా. ప్రెన్-వాసి, ప్రెన్-వాసిమరి.

మహమహులు హేమాహేమీలు.

మహాయుగం (eon) ప్రెన్నెడాయి. సా.మా. పెనుసావి, పెన్సావి, ప్రెన్-సావి. **మహాయుగీనం** ప్రెన్నెడాతి. సా.మా. పెన్సావిటి, ప్రెన్-సావిటి.

మహారథి/ మహారథుఁడు పెన్దేరి, ప్రెన్దేరి, పెన్దేరివాను, ప్రెన్దేరివాను.

మహారాజశ్రీ (ముద్రాధికారవంతులైన పెద్దల నుద్దేశించి వ్రాసే మనవిలో లేదా ఉత్తరంలో మొట్టమొదట వచ్చే సంబోధన) **(పేరుకు ముందైతే)** "ఏలినవారైన మిహి...." **(పేరుకు తరువాత అయితే - మగవారిని ఉద్దేశించి)** "..... దొరగారి మన్-మ్రోలకు". **(పేరుకు తరువాత అయితే - ఆడవారిని ఉద్దేశించి)** ".....దొరసానిగారి మన్-మ్రోలకు"

మహావ్యక్తి ప్రెన్నెడవాను.

మహాశంఖం (ఒకానొక పురాణ నిధి) పెనుజిందం.

మహాశయుఁడు మిహివాను. **మహాశయురాలు** మిహిరాలు. సా.మా. మిహిత, మిహివానిత.

మహాశ్వేత చూ. ఋక్షగంధి.

మహాసహ (Barleria cristata) పెద్దగోరింట చెట్టు. చూ. సహావృక్షం.

మహిమ చూ. మహత్త్వం.

మహిమాన్వితం వాసిమరి. సా.మా. వాస్మికలిదం. వలందరి, వలందవాను. **మహిమాన్వితుఁడు** వాసిమరి, వాస్మికలిదుఁడు. సా.మా. వలందరి, వలందవాను. **మహిమాన్వితురాలు** వాసిమరి, వాస్మిత. సా.మా. వలందిత.

మహిషం (he-buffalo) దున్న, దున్నపోఁతు, సా. మా. ఎనుము, ఎనుఁబోఁతు, దుంత.

మహిషి (she-buffalo) గేదె. సా.మా. బఱ్ఱె.

మహిళ[1] పైదలి.

గమనిక :- 'స్త్రీ' అనే అర్థంలో తెలుఁగులో చాలా మాటలున్నాయి కాని దురదృష్టవశాత్తు అవేవీ 'మహిళ' అనే మాటకు సరిపోలడం లేదు. శృంగారపరంగా ధ్వనించడం చేతా, గాంభీర్యం లోపించడం చేతా వాటిని ఇక్కడ సాటిమాటలుగా ఇవ్వడం లేదు.

మహిళ[2] చూ. కారంభ.

మహౌషధం చూ. శృంగి.

మా

మాంగల్యం తాళి. **మాంగల్యధారణ** తాళి కట్టడం. **మాంగల్యబలం** తాళిగట్టి, తాళిగట్టితనం.

మాండలికం (dialect) లోనుడి. **మాండలిక భేదం** ఒకానొక లోనుడి. **మాండలిక భేదాలు** (dialectal differences) లోనుడి తేడాలు. **మాండలిక రచన** లోనుడి సంతరం. సా.మా. లోనుడి వ్రాయిక. **మాండలిక రచయిత** లోనుడి వ్రాతరి.

మాంత్రిక ద్వీపం వల్లారి నెడిమ.

మాంత్రికుఁడు (wizard) వల్లారి.

మాంద్యం (slump, depression) మ్రందుకొడి, మ్రందుకొడితనం.

గమనిక :- ఇది ప్రస్తుతం 'మందకొడి' అనే రూపంలో వ్యవహారంలో ఉంది. అందువల్ల ఇది సంస్కృత 'మందమ్' శబ్దానికి సంబంధించినదని భావించఁబడుతోంది. కానీ ఇది పైపైన చూసి అనుకునేదే. దీని పూర్వరూపం 'మ్రందుకుడి' – అంటే 'మద్యం త్రాగినట్లు నెమ్మదిగా' అని అర్థం. 'మ్రందు' అంటే మత్తు లేదా మద్యం. 'కుడియు' అంటే త్రాగడం/ తినడం.

మాంసం (meat) నీసు. సా.మా. నీచు, కౌచు, కౌసు, ఎఱచి, పెరసు, పొల, పొలసు, ఈరువు, కలిమం, చియ్య, నంజర, దొబ్బ, నదుదింపు. **మాంసకంపెనీ** (meat corporation) నీసు-పదువం.

మాంసకృత్తులను సమకూర్చే ఆహారం (protein food) కౌసుకాను తిండి. **మాంసకృత్తులు** (proteins) కౌసుకానులు, కౌస్కానులు.

మాంస దుకాణం (meat shop) నీసుకొట్టు. సా.మా. నీసు-పసారం. సా.మా. కలిమాది. **మాంసధర** నీసువెల. **మాంసనైవేద్యం** పొలారగింపు. **మాంసపదార్థం** నీసు నలిగం. **మాంస ప్రక్రియాపన** (meat processing) నీసు ఔనోజరం. **మాంస ప్రక్రియాపన కర్మాగారం** (meat processing factory) నీసు ఔనోజరవానిలి. **మాంస ప్రియుఁడు**, **మాంస ప్రియురాలు** నీసుమక్కువు. సా.మా. నీసాదటి. **మాంసప్రీతి** నీసుమక్కువ. సా.మా. నీసాదట. **మాంస భోజనం** (non-veg meals) నీసు మెసవం. **మాంసమిశ్రం/ మాంసమిశ్రితం** నీసు-కలివిడి. నీసు-కల్విడి. **మాంసరుచి** నీసు-చవి.

మాంసల వక్షం నానుబోర. **మాంసల వక్షం గలవాఁడు** నానుబోరటి.

మాంస వాణిజ్యం (meat trade) నీసంపుఁదేఱం. సా. మా. నీసు కోలీవి. **మాంస విక్రయం** (meat sale) నీసమ్మకం. **మాంస విక్రయశాల** చూ. మాంస దుకాణం. **మాంస విక్రేత** (meat seller) నీసమ్మరి. **మాంస విపణి** మైల సంత. **మాంస వ్యతిరేకి** నీసెదిరి. **మాంసవ్యాపారం** (meat business) నీసంకోలు. **మాంసవ్యాపారి** (meat merchant) నీసంకోలరి.

మాంసాధారితం (meat-based) నీసానిదం.

మాంసాభిరుచి నీసుతంజవి. **మాంసాహారం** నీసుతిండి. సా.మా. నీసు మెసవరం. **మాంసాహార ఉపయోగాలు** నీసు మేల్తనాలు. **మాంసాహార జీవి** (carnivore) పొలానువు. సా.మా. పొలాను మనీకి. **మాంసాహార బెడదలు** నీసు-బెడదలు. **మాంసాహార రెస్టారెంట్/ మాంసాహార హోటల్** నీసుమెసవిలి. **మాంసాహార వంటలు/ మాంసాహార వంట కాలు** నీసువంటలు/ వంటకాలు. **మాంసాహార వంటాయన** నీసు వంటాయన. **మాంసాహార వంటావిడ** నీసు వంటామె/ వంటావిడ.

మాంసాహారి (non-vegetarian) నీసుదీను.

మాంసాహారుల వర్గం నీసుదీనుల వింగడం.

మాంసోత్పత్తి (meat production) నీసు-సయారం.

మాగధి[1] (Jasminum auriculatum) సన్నజాజి. సా. మా. అడవి మొల్ల,

మాగధి[2] చూ. పిప్పలి.

మాఘ పురాణం పంకస అడువం.

మాఘమాసం పంకసం. సా.మా. ఏరిమాపి.

మాఘ్యం చూ. కుందం.

మాజీ (former, ex-) తలిక. **మాజీ అధ్యక్షుఁడు** తలిక ఎకిమీను. **మాజీ ఉద్యోగి** తలిక కొలువరి. **మాజీ కార్యదర్శి** తలిక కెలనారి. **మాజీ ప్రధాన మంత్రి** తలిక హిరస ప్రెగడ. **మాజీ భర్త** తలిక పెనిమిటి. **మాజీ భార్య** తలికాలు. **మాజీ మంత్రి** తలిక ప్రెగడ. **మాజీ ముఖ్యమంత్రి** తలిక వంచ-ప్రెగడ.

మాణిక్యం మిన్నాది.

మాతులం చూ. ఉన్మత్తం.

మాతులుఁడు మేనమామ.

మాతులుంగకం (Citrus medica) మాదీఫలం. సా. మా. గజనిమ్మ, తియ్యనిమ్మ, నారదబ్బ, పుల్లదబ్బ.

మాతృ ఆశీర్వచనం/ మాతృఆశీర్వాదం/ మాతృ ఆశీస్సు తల్లిదీవన. **మాతృ ఆశీర్వాద బలం** తల్లిదీవన బలిమి.

మాతృక (original version) ముంది, ముందీ. సా. మా. వెలంకియం.

మాతృకానుసారం ముందిని బట్టి.

మాతృకానుసారి ముందివైని.

మాతృకా విధేయం (మూల విధేయం) ముందిలోఁగరి.

మాతృగండం తల్లిక్రందు.

మాతృగండాన పుట్టినవాఁడు తల్లి క్రందున పుట్టినవాఁడు.

మాతృగోత్రం తల్లిచాలు.

మాతృగోత్రికుఁడు తల్లిచాలరి.

మాతృత్వం తల్లితనం.

మాతృదేవత కన్నజేజి.

మాతృదేవతోపాసన తల్లికొల్పన సా.మా. తల్లికొల్పు.

మాతృద్రోహం అమగౌరు.

మాతృద్రోహి అమగౌర.

మాతృద్వేషం తల్లిసూడన. సా.మా. తల్లికంటు.

మాతృద్వేషి తల్లిసూడని.

మాతృపీఠం తల్మిరుందం.

మాతృపూజ/ మాతృ ఆరాధన చూ. మాతృదేవతపాసన.

మాతృపూజకుఁడు తల్లికొల్పరి.

మాతృప్రేమ తల్లిమక్కువ.

మాతృప్రేమి/ మాతృప్రేమికుఁడు తల్లిమక్కువు.

మాతృభక్తి తల్లినెఱిమ.

మాతృభక్తుఁడు తల్లి నెఱిమవాను.

మాతృభాష (mother tongue) తన్నుడి.

మాతృభాషాధ్యయనం తన్నుడి చదువరం. **మాతృభాషాభిమానం** తన్నుడిమక్కువ. **మాతృభాషాభిమాని** తన్నుడి-మక్కువు. **మాతృభాషా మాధ్యమం** తన్నుడి చేరుమానం.

మాతృ మమకారం/ మాతృ మమత తల్లి ఎలమి.

మాతృవందనం తల్లికి కైమోడ్పు.

మాతృవంశం తల్లి కందోలి.

మాతృవంశీకుఁడు తల్లి కందోలరి.

మాతృవంశీయం తల్లి కందోలిటి.

మాతృవర్గం తల్లి వింగడం.

మాతృశాపం తల్లి పదరు.

మాతృశాపగ్రస్తుఁడు తల్లిపదర.

మాతృశ్రీ కన్నజేజి.

మాతృసంస్థ తన్మైతి.

మాతృసేవ తల్లివరవ. మాతృసేవకుఁడు తల్లి వరవరి.

మాతృసౌఖ్యం (జ్యోతిష్యంలో) తల్లిసోము.

మాతృస్థానం (జ్యోతిష్యంలో-నాలుఁగో ఇల్లు) తల్లినెలవు.

మాత్ర[1] (ఛందో వ్యాకరణ శాస్త్రాలలో) వ్రేల్మిడి.

మాత్రాకాలం వ్రేల్మిడి సేఁపరం.

మాత్రాగణం వ్రేల్మిడి గుమి. **మాత్రాచ్ఛందస్సు** వ్రేల్మిడికట్టు.

మాత్ర[2] (pill/ tablet - వైద్యంలో) బిళ్ళ. సా.మా మందుబిళ్ళ, గుడేరం.

మాత్రం మట్టు, మటుకు. సా.మా. మట్టుకు. **మాత్రమే** మటుకే. సా.మా. మట్టుకే.

మాత్సర్యం చూ. ఈర్ష్య.

మాదక ద్రవ్యం (intoxicant, narcotic) మత్తుమందు.

మాధవీలత పూల గురివింద.

మాధుకరం చూ. మధుకరం.

మాధురి/ మాధుర్యం చూ మధురం.

మాధ్యమం[1] (medium/ media - ప్రసార మాధ్యమం అనే అర్థంలో) క్రోవియం.

మాధ్యమం[2] (language medium - భాషా మాధ్యమం అనే అర్థంలో) చేరుమానం.

మానం[1] చూ. గౌరవం.

మానం[2] (దశాంశం, కాలగతి మొదలైనవాటిని లెక్కించే పద్ధతి) కొలారం.

మానం[3] (యోని అనే అర్థంలో) చూ. అంగం.

మాననీయం/ మాన్యం మాన్యశ్రీ పేర్మిపాదైన. **మాననీయుఁడు/ మాన్యుఁడు** పేర్మిపాదు.

మానభంగం (rape) చెఱపం. **మానభంగం చేయు** (to rape) చెఱచు. **మానభంగం చేసినవాఁడు** (raper) చెఱపకాను. **మానభంగ ఆరోపణ** (rape allegation) చెఱప మోఁపకం. **మానభంగాళువు** (rapist – స్త్రీలను చెఱచడం అలవాటైనవాఁడు) చెఱపాల మారి. **మానభంజిత** (a violated woman) చెఱప.

మానవ అభివృద్ధి సూచిక (human development index – HDI) రెన్నేఁపు క్రేవిక.

మానవ కల్పన రెంగల్పన. **మానవ కల్పితం** (man-made) రెంగల్పిదం. **మానవ జన్మ** రెంచపుట్టువు. సా.మా. రెంబుట్టువు. **మానవ జన్యుపటం** (human gene map) రెంచొదవుకట్టు. **మానవజన్యువు** (human gene) రెంచొదవు. **మానవజాతి/ మానవాళి** (mankind, humanity) రెంచాది. **మానవ జీవితం** రెంబ్రదిమానం. **మానవ జీవిత గమనం** రెంబ్రదిమాన నడక/ పోకడ. **మానవత** (humanity) రెంచదనం. సా.మా. రెందనం, రెంచకం. **మానవ తత్త్వం** రెంచకాకడ. సా.మా. రెంగాకడ. **మానవతావాదం/ మానవవాదం** (humanism) రెంచవాటు. సా.మా. రెన్వాటు. **మానవవాది/ మానవతావాది** (humanist) రెంచవాటి. సా.మా. రెన్వాటి. **మానవ తెగ** (human tribe) రెంచతెగ. సా.మా. రెందెగ. **మానవత్వం** (humanity) చూ. మానవత. **మానవ నాగరికత** రెంచ తీరుంటం. **మానవ నాగరికతా పరిణామం** రెంచ తీరుంట ఎసమారిక. **మానవ నైజం** రెంచతారియం. సా.మా. రెందారియం, రెమ్మెలన. **మానవ పరిణామం** (human evolution) రెంచ ఎసమారిక. **మానవ ప్రగతి** (human development) రెంచల ముందంజ. **మానవ ప్రగతి సూచిక** (human development index– HDI) రెంచల ముందంజ క్రేవణిక. **మానవ బుద్ధి** (human intellect) రెంచ కఱద. సా.మా. రెంగఱద, రెంచతెల్క. **మానవభాష** రెంచనుడి. సా.మా. రెన్నుడి, రెంచవాయరం, రెన్వాయరం. **మానవ మేధస్సు** రెంచబుఱ్ఱ. **మానవ మేధాశక్తి** రెంచ కఱదోపకం. **మానవ రక్తం** రెంచ నెత్తురు. సా.మా. రెన్నల. **మానవరూపం** రెంగానువు. **మానవరూపి** (anthropomorphic) రెంగానువరి. **మానవరూపీకరణ** (anthropomorphization) రెంగానువింపు. **మానవరూపీకరించు** (to anthropomorphize) రెంగానువించు. **మానవరూపీకృతం** (anthropomorphized) రెంగానువిదం. **మానవ లక్షణం** రెంచతీర్తేను. **మానవ లోకం** రెంగానసం. సా.మా. రెంచానసం. **మానవ శరీరం/ మానవ దేహం** రెంచమేను. సా.మా. రెమ్మేను. **మానవ సహజం** రెంచ-తనకం. సా.మా. రెందనకం. **మానవ స్వభావం** రెంచాలుడి. **మానవ హక్కుల కమిషన్** రెందారిమీల మణియోరు. **మానవ హక్కులు** రెంచతారిమీలు. సా.మా. రెంచతార్ములు, రెందారిమీలు, రెందార్ములు.

మానవాంకితం రెంచ-లలీవిదం. **మానవాతీతం** (super human) రెంచాతలి. **మానవాతీత తలం** (supra-human plane) రెంచాతలి పయం. **మానవాతీత మహామేధ** రెంచాతలి ప్రెన్-కఱద. **మానవాతీత శక్తి** (superhuman power) రెంచాతలి బ్రోము. **మానవాతీత సందేశం** రెంచాతలి వేగు. **మానవాతీత సహాయం** రెంచాతలి బాసట. **మానవాతీతుఁడు** రెంచాతలి, రెంచాతలీను. **మానవాతీతురాలు** రెంచాతలి, రెంచాతలిత. **మానవాదృశం** (human-like) రెంచంటి. **మానవారాధన** రెంచఁగొల్పన సా.మా. రెంగొల్పన. **మానవారాధకుఁడు** రెంచఁగొల్పరి. సా.మా. రెంగొల్పరి.

మానవీకరణ (humanization) రెంచన. **మానవీకరించు** (to humanize) రెంచించు. **మానవీకృతం** రెంచిదం.

మానవీయం రెంచాటి. **మానవీయ దృక్కోణం/ మానవ దృక్పథం** రెంచాటి కనురోక. **మానవీయత** రెంచాటికం. సా.మా. రెంచాటిదనం. **మానవీయ శాస్త్రాల విభాగం** (department of humanities) రెంచాటి ఎఱుముల లేట. **మానవీయ శాస్త్రం** రెంచాటియం. సా. మా. రెంచాటి ఎఱిమి. **మానవీయశాస్త్రాలు** (human–ities) రెంచాటియాలు. సా.మా. రెంచాటి ఎఱుములు.

మానవుఁడు రెంచ. సా.మా. రెంచవాను. **మానవురాలు/ మానవి** రెంచ, రెంచరాలు. సా.మా. రెంచిత.

మానవేంద్రుఁడు/ మానవేశ్వరుఁడు రెంచేలు. సా.మా. రెంచెకిమీఁడు, రెంచేల్, రెంచేలిక, రెంచదొర, రెందొర, రెంచమన్నియుఁడు, రెమ్మన్నియుఁడు, రెంచమన్నీఁడు, రెంచమన్నీను, రెమ్మన్నీఁడు, రెమ్మన్నీను.

మానవోత్పత్తి రెంచామతి. **మానవోత్పత్తి స్థానం** రెంచామతిలి.

మానసం చూ. మనస్సు. **మానసపూజ** నెఱాపకొల్పు. **మానసవీణ** నెఱం-తిరణి.

మానసికం (mental/ psychological) నెఱాప. సా. మా. ఉల్లాప. **మానసికంగా** నెఱాపగా.

మానసిక ఆరోగ్యవంతుఁడు, **మానసిక ఆరోగ్యవంతురాలు** (sane person – తిక్కలూ, పిచ్చులూ లేకుండా తెలివీ, చురుకుదనమూ కలిగి ఉన్నవాఁడు/ ఉన్నది) లూగరి. **మానసిక స్వస్థత** (sanity) లూగం.

మానసిక ప్రార్థన (mental prayer) నెఱాప వేఁడిక. **మానసిక వేదన** (mental agony) చూ. మనోవేదన.

మానుషం[1] (ఆత్మగౌరవం/ ఆత్మాభిమానం అనే అర్థంలో) తన్పెరిమ. సా.మా. తన్పేరిమి, తన్పేర్మి.

మానుషం[2] (మానవకృతం అనే అర్థంలో) రెంజైదం.

మానుషం[3] (మానవసహజం అనే అర్థంలో) రెందనకం.

మాఫీ రూతం. **మాఫీ చేయు** రూతం చేయు.

మామూలు (frequent) తఱచు. (పక్షాంతరంలో – common/ordinary/general) తందరుసు. సా. మా. ఎలవంచి.

గమనిక :- 'మామూలు' తెలుఁగు కాదు.

మామూలే ఎప్పటి మాదిరే.

మాయ మతకం. సా.మా. బూమె, వేడబం, కనికట్టు.

మాయమాటలు జిడికిలింతలు.సా.మా. వెడ్డరి మాటలు.

మాయలూ-మంత్రాలూ మంపులూ-మతకాలూ.

మాయావి మతకరి. సా.మా. బూట **మాయాలోకం** మత కానసం. **మాయాద్వీపం** మతకపు నెడిమ. **మాయా-నైపుణ్యం** మతకపు నేర్పు. **మాయాయుద్ధం** మతకపు పోరు. **మాయావశుఁడు** మతకపు చేవాటు. **మాయావిద్య** మతకపు నేర్మి. **మాయాసృష్టి** మతకపు టామతి.

మాయోపాయం (a ruse) కైలాటం. సా.మా. మతకపు టెత్తు, మతకపు జిత్తు.

మారకం/ మారకయోగం (జ్యోతిష్యంలో – చనిపోయే యోగం/ సమయం) పరిమారిక.

మారకగ్రహం/మారకుఁడు (జ్యోతిష్యంలో) పరిమార్చువు. (సమాసంలో పూర్వావయవంగా – పరిమార్చు-).

వివరణ : ఎవఱి మహాదశలో– లేదా అంతర్దశలో చావొస్తుందో ఆ గ్రహం. ఇది ఒక్కో లగ్నానికి ఒక్కో రకంగా ఉంటుంది.

మార్కులు (marks scored in an examination) ఎన్నాలు.

మార్గం (way) దారి. సా.మా. అమని, త్రోవ, తోవ, దోవ, తెన్ను, తేను, నరవ, మయి, మయీ, సవ, సవా, సాక, నెరవు. **మార్గదర్శకుఁడు/ మార్గదర్శి** (guide) త్రోవకాను. సా.మా. మెండీడు. **మార్గదర్శనం** (guidance) త్రోవగారం. **మార్గపటం** (road-map) పోమేరతేనం. **మార్గవేత్త** త్రోవఁదెలి.

మార్గశ్రాంతి/ మార్గాయాసం (ప్రయాణం నడుమ/ప్రయాణం వల్ల అలుపు) దారి-బడలిక. సా.మా. త్రోవలుపు, త్రోవల్పు. **మార్గశ్రాంతుఁడు** (ప్రయాణం నడుమ అలసినవాఁడు) దారి-బడలువు. సా.మా. త్రోవల్ల. **మార్గశ్రాంతురాలు** చూ. మార్గశ్రాంతుఁడు.

మార్గ సూచి (road sign) దారిమాను.

మార్గస్థుఁడు (wayfarer) త్రోవరి.

గమనిక : మార్గస్థుఁడు అనే అర్థంలో ప్రచురంగా ఉన్న 'బాట సారి' తెలుఁగు కాదు. అది ప్రాకృతం నుంచి వచ్చినట్లు కనిపిస్తున్నది.

మార్గశీర్ష మాసం పొంగటి, పొంగటి నెల. సా.మా. పయరం, ఈరాపి.

మార్జని చీపురు. సా.మా. పొరక, బోరిగం.

మార్దంగికుఁడు (మృదంగం వాయించే కళాకారుఁడు) ఆఁదాటవాను.

మార్దవం నౌరు, నౌరుదనం. సా.మా. జినుగుఁదనం, నవకం, మవ్వం, సున్నితం, సుతారం.

గమనిక : 'సున్నితం' వైకృతమని మన నిఘంటువుల్లో వ్రాసినా, దానికి సరిపోలే సంస్కృత/ ప్రాకృత మాట ఏదీ కనిపించడం లేదు.

మాల/ మాలిక (garland) దండ. సా.మా. చేరు.

మాలక వృక్షం చూ. నింబవృక్షం.

మాలతి చూ. జాతి[3]

మాలాకారుఁడు సూనరి.

మాలిన్యం చూ. మలినం.

మాలీసు మేఁదొల్పు.

మాలూరం (Aegle Marmelos) మారేడు.

మావటి బరికాఁడు.

గమనిక: 'మావటి' తెలుఁగే కావచ్చు. కాని ఇది మొదట్లో ఏనుఁగుల రౌతుకు కాక గుఱ్ఱాల రౌతుకు వాడి ఉంటారు. లోఁతుగా తేఱిచూడఁగా 'మావు' అంటే తెలుఁగులో గుఱ్ఱం. 'మావటి' అనేది దాని ఔపవిభక్తిక/ విశేషణ రూపంలా కనిపిస్తున్నది.

మాస్క్ (mask – కళ్ళనీ, వాటి పైభాగాన్నీ తప్ప మిగతా ముఖాన్ని కప్పే ముసుగు) దలపం. సా.మా. దాల్పం.

మాసం (month) నెల.

మాసికం (చనిపోయిన పెద్దలకు చనిపోయిన మొదటి ఏడాది పొడవునా నెలనెలా పెట్టే పిండాల కార్యక్రమం) నెలుడి, నెలూడి.

మాహాత్మ్యం చూ. మహత్త్వం.

మి

మిఠాయి (sweet, confection) తాయిలం. సా.మా. కరిజి, కరిజె, తీపిక, తీపివందం, తీవందం, తీపి తినువందం. **మిఠాయి దుకాణం**, **మిఠాయిలు తయారుచేసే చోటు** (sweet shop, confectionery) తాయిలాల కొట్టు. సా.మా. కరిజాణం. **మిఠాయిలు తయారు చేసే వాఁడు** (sweets' maker, confectioner) తాయిల కాను. సా.మా. కరిజెకాను.

మితం చూ. పరిమితం. **మితభాషి** అసిమాటరి. **మిత భోజనం/ మితాహారం** అసితిండి. **మితవాదం** (moderatism) అసివాటు మితవాది (a moderate) అసివాటి. **మితవ్యయం** అసివెచ్చం. **మితి** మట్టసం. మితి **మీఱు** మేర మీఱు. సా.మా. బరిమీఱు.

మితాహారం (frugal eating) డేగ పదను.

మిత్రద్రోహం చెలిగౌరు.

మిత్రద్రోహి చెలిగౌర.

మిత్రబృందం నేస్తాది.

మిత్రదేశం నేస్తసీమ.

మిత్రభావం నేస్తటికం.

మిత్రభేదం (చతుర్విధ ఉపాయాల్లో ఒకటి) నేస్తకందళం.

మిత్రసంస్థ నేస్తమైతి.

మిత్రం/ మిత్రుఁడు (friend) చెలి, చెలికాఁడు. సా.మా. నెయ్యుఁడు, నేయుఁడు, నేస్తం, నేస్తు, నేస్తుఁడు. **మిత్రురాలు** చెలి, చెలియ, నెయ్యురాలు, నేయురాలు, నేస్తం, నేస్తు, నేస్తురాలు.

మిథునరాశి (Gemini– జ్యోతిష్యంలో) కవాయి వామి.

మిథ్య (pseudo) కల్ల. సా.మా. బిజూకు.

మినహాయించఁదగినది (exceptable/ exemptible) వసీలిపాదు.

మినహాయించినది/ మినహాయింపు పొందినది. (excepted/ exempted) వసిలిదం, వసీలిదం.

మినహాయించు (to except/ to exempt) వసీలించు, వసిలించు.

మినహాయింపు (exception/exemption) వసీలిక, వసిలిక. సా.మా. తప్పింత. **మినహాయింపు లాంటిది** (exceptional) వసీలంటి.

గమనిక : 'మినహా' తెలుఁగు కాదు, అరబ్బీ.

మినియేచర్ (ఒక పెద్ద వస్తువుకు గానీ, జీవికి గానీ ఏర్పడిన/ ఏర్పఱచిన సూక్ష్మరూపం) అలంతిక.

మిశ్రమం (mix/admixture) కలివిడి. సా.మా. కలఁబోత, తాలింపు.

మిశ్రమ లోహం (alloy) కల్లడి. సా.మా. పందడి.

మిశ్రితం కలివిడి. సా.మా. కలిదం, కలిపిదం.

మిశ్రేయ చూ. మిసి.

మిష (pretext) నెపం. సా.మా. వంక, తచ్చ.

మిసి (Ruta angustifolia) సదాప చెట్టు. సా.మా. అరుడుచెట్టు, సుద్దం చెట్టు.

మిస్ట్ పొగమంచు.

మిళితం (mixed) కలిపిదం. సా.మా. కలివిడి కలఁగల్పిదం, కలఁబోయిదం, ఎనయిదం, బెరయిదం, సాతాళిదం, సాళగం. **మిళితం చేయు** (to mix) కలివిడి చేయు. సా.మా. కలఁగలుపు, కలఁబోయు, ఎనయించు, బెరయించు, సాతాళించు, సాళగించు.

మీ

మీటర్ (దేన్నయినా కొలిచే సాధనం) క్రైలు.

ము

ముండనం (tonsuring) తల-గొరకం. సా.మా. తల గొరగడం, తల గొరుగుడు. **ముండిత శిరస్కుఁడు/ ముండితుఁడు** తల-గొరగ.

ముక్తి (salvation) విడమానం. **ముక్తికాంక్ష** విడమాన వైకం. **ముక్తిమార్గం** విడమాన(పు) దారి. సా.మా. విడ-మాన(పు) త్రోవ.

ముక్త్యార్ నామా మణేదోఁటు.

ముఖం మోము. సా.మా. మొగం, మొహం. **ముఖ నిదానం** (ప్రాచీన వైద్యంలో - ముఖాన్ని పరిశీలించడం) మోమరైక. **ముఖతః** నోట. సా.మా. నోరార.

గమనిక :- 'ముఖం' మొదట్లో తెలుఁగే కావచ్చు ఎందుకంటే ఇలా ముందుభాగపు అవయవాల్నీ వాటికి సంబంధించిన విషయాల్నీ సూచిస్తూ 'ము' వర్ణకంతో మొదలయ్యే మాటలన్నీ తెలుఁగులోనే ఉన్నాయి. ఉదా: 'మూతి, ముక్కు, ముద్దు, ము-చ్చూచు, మోర, మూగ'. ఇటువంటిది సంస్కృతంలో 'ముఖం' తప్ప ఇంకేమీ లేదు.

ముఖద్వారం తలవీడు.

ముఖపత్రం (cover-page) మోమాంకు. **ముఖపత్ర చిత్రం** మోమాంకుమేవిక. **ముఖపత్రదృశ్యం** మోమాంకు పొన్నం. **ముఖపత్ర సుందరి** మోమాంకు సొగసరి. **ముఖ పత్ర సుందరుఁడు** మోమాంకు ఒసపరి.

ముఖప్రీతి మెఱమెచ్చు.

ముఖమల్ వలియ. సా.మా. హొంటెం, హొంటియం.

ముఖస్తుతి (flattery, sycophancy) ఇంచకం. సా. మా. ఊటింపు, ఉబ్బవేత, మెఱమెచ్చులు. **ముఖస్తుతి చేసేవాఁడు** (flatterer, sycophant) ఇంచకమారి.

ముఖాముఖి ఎదురు-బొదురు

ముఖ్యం (chief, important, main, key-) వంచ, వంచం. సా.మా. కూకటి, నటారు, హిరసం, హిర్సం. ముఖ్య అతిథి (chief guest) వంచవిందరి. **ముఖ్య అధికారి** (chief officer) వంచ మణియారి. **ముఖ్య కారణం** (principal reason) వంచ కతం. **ముఖ్య కార్యదర్శి** (chief secretary) వంచ మెల్గరి. **ముఖ్యకేంద్రం** (key hub) వంచ నటారం. **ముఖ్య నాయకుఁడు** (chief) వంచ పరికాను. **ముఖ్యపట్టణం** (headquarters) వంచప్రోలు. సా.మా. వంచవీడు. **ముఖ్య పరిణామం** వంచ ఎసమారిక. **ముఖ్య భవనం** వంచ సపారం. **ముఖ్యభాగం** వంచవీటు. **ముఖ్యమంత్రి** (chief ministers) వంచప్రెగడ. **ముఖ్యమైన అంశం** (main item) వంచపరియ. (vital phase/stage) **ముఖ్యమైన దశ** వంచ తాపిక. **ముఖ్యమైన ప్రదేశం** వంచ చోటు/ అసిబైలు. **ముఖ్యమైన ప్రాంతం** వంచ ఏఱువ. **ముఖ్యమైన విషయం** (an important matter) వంచ ఎడాటం

ముఖ్యుఁడు (chief) వంచవాను. సా.మా. వంచరి. **ముఖ్యురాలు** వంచవానిత. సా.మా. వంచతి.

ముఠా (mafia or a band of brigands) తెట్టా. **ముఠాకోరు** (mafiaso/ a member of a robb-ers' gang) తెట్టామారి.

ముఠా మేస్త్రి గుంపనీఁడు. సా.మా. గుంపనీను.

గమనిక :- 'ముఠా' తెలుఁగు కాదు.

ముత్యం కట్టాణి. సా.మా. కయ్యెర, కైర, సుపాణి, సుప్పాణి.

ముత్యపు కాంతి చౌలు.

ముత్యపు చిప్ప గఱిచిప్ప.

ముత్యాల హారం కైరదండ, కైరసరం.

గమనిక :- 'ముత్యం' గుఱించి ఇంకా యోచించవలసి ఉంది.

ముద్గపర్ణి చూ. కాకముద్గ.

ముద్దాయి మోఁప. సా.మా. నేరమోఁప.

ముద్ర[1] (stamp or seal) అచ్చు. సా.మా. హత్తెన. **ముద్రణ** (printing) అచ్చు, అచ్చువేత. సా.మా. హత్తకం.

ముద్రణాలయం (printing press) అచ్చుకూటం. సా.మా. హత్తుకూటం.

ముద్ర[2] (brand/ commercial brand) అంటసం.

ముద్ర[3] (impact/ influence) హత్తరం.

ముద్ర[4] (ఉపాసనలోని చేతి భంగిమ) వెరలి, వెరలిక.

ముద్రాంకితం/ ముద్రాంగుళీయకం (రాజు పెట్టుకునే అధికారపు టుంగరం) పేర్చటువు.

ముద్రాధికారం (stamping power = a government post) హత్తెన-మణియం.

ముద్రాధికారి (the one holding a government office) హత్తెనవాను.

ముద్రాక్షరశాల (printing press) చూ ముద్రణాలయం.

ముద్రించు (to print) అచ్చువేయు. సా.మా. హత్తువేయు. **ముద్రితం** హత్తిదం. **ముద్రితప్రతి** (printed copy) అచ్చుమారుక. సా.మా. హత్తుమారుక.

గమనిక :- తెలుఁగు 'అచ్చు'తో సంబంధం గల మాటలు 'అద్దుట, హత్తుట'. తకారం దకార చకారాలుగా మారడం తెలుఁగులో సాధారణమే. ఉర్దూలోని 'అక్స్' కీ దీనికీ సంబంధం లేదు. పైపెచ్చు ఉర్దూ 'అక్స్' తెలుఁగు 'అచ్చు'కే హిందుస్థానీకరణ కావచ్చును కూడా.

ముద్రిక చూ. ముద్రాంకితం.

మునసబు పల్లె మణేవాను.

ముని వరల. సా.మా. వర్ల.

మునికుమారి వరల-పట్టి. సా. మా. వరలామి, వర్లామి.

మునికుమారుఁడు వరల-పట్టి. సా.మా. వరలాత, వర్లాత.

మునిపత్ని వరలాలు, వర్లాలు. సా.మా. వరలన్ని, వర్లన్ని.

మున్యాశ్రమం (hermitage) వర్లాణం.

ముభావం మోడి.

మురళి చూ. వేణువు.

ముల్కీ[1] (local person – స్థానికుఁడు) ఇరవరి.

ముల్కీ[2] (local – స్థానికం) ఇరవాటి.

ముసాయిదా (draft) చితం. సా.మా. చితాంకు. **ముసాయిదా ప్రతి** (draft copy) చితమారుక, చితమార్క.

ముస్తాబగు తీరుకొను. సా.మా. కైసేసికొను. **ముస్తాబు** (deck up/ do-up) తీరుకోలు. సా.మా. కైసేసికోలు, తెమిలిక, తెములుకోలు.

ముష్కరుఁడు (minion, goon, henchman) కట్టిఁడి.

ముష్టి (బిచ్చం అనే అర్థంలో) తిరిపం, తిరిపెం.

ముష్టివాఁడు తిరిపగాఁడు. సా.మా. కైసాఁపరి, కైసాఁపి.

ముష్టెత్తు అడుక్కొను. సా.మా. తిరియు, తిరిపమెత్తు, చేయి చాఁచు, కైసాఁచు.

ముష్టియుద్ధం గ్రుద్దులాట.

ముహూర్తం హద, హదా.

మూ

మూగవాఁడు నోరుమెంగ, నోర్మెంగ.

గమనిక: 'మూగ' శబ్దం వైకృతమని ప్రాఁత నిఘంటువులన్నిటిలోను వ్రాసినా మూతికి సంబంధించిన ఆ మాట మొదటిలో తెలుఁగే అయి ఉండవచ్చునని నా అభిప్రాయం.

మూఢవిశ్వాసం (superstition) పొల్లకం. **మూఢవిశ్వాస పూరితం** (superstitious) పొలకారి. సా.మా. పొల్లకారి.

మూఢవిశ్వాసి (superstitious person) పొల్లకారి.

మూఢత్వం మొప్పెతనం. సా.మా. ఎడ్డెతనం, వెంగలితనం, ముల్చదనం, ముమ్మోటుదనం, పెచ్చారం, పెచ్చారికం, పెచ్చారితనం, బొడ్డిగం.

మూఢుఁడు (ignorant and obstinate fool) మొప్పె. సా.మా. అడిబండ, అబ్బకాఁడు, ఉక్కివుఁడు, ఉక్కీఁడు, ఎడ్డె, మొద్దు, ఎద్దుమొద్దు, కొయ్యనగాఁడు, తఱుసంటి, పెచ్చారి, పెడకట్టె, పెడసరకట్టె, పెళుచు, మంకుబోఁతు, మడియఁడు, ముమ్మోటు, ముల్చ, మొండరి, మొండికట్టె, మొండీఁడు, వెంగలి,

మూఢురాలు ఎడ్డెత. సా.మా. ఉక్కివురాలు, బొడ్డి, మట్టెత, ముల్చెత, ముల్చతి.

మూత్రం (urine) ఉచ్చ. సా.మా. కాల్మడి, నీరుడు, నీర్డు, మైనీరు. **మూత్ర ఇన్ఫెక్షన్** నీరుడు సోంకు. **మూత్రకృచ్ఛ్రం** నీరుడుకట్టు. **మూత్రకోశం** (bladder) నీరుడసిమి, నీరుడస్మి. **మూత్రదోషం** నీరుడు తేడా. **మూత్రద్వారం** (urinary meatus or pee hole) ఓడిలి. **మూత్రనాళం** (urethra) పోగాల్విక. **మూత్ర పరీక్ష** (urine test) నీరుడు అరైక. **మూత్రశాల** (urinal) మైనీరిలి. **మూత్రసారకం** (diuretic – మూత్రం సరాడంగా విడుదల అయ్యేలా చేసే మందు) నీరుడుకాను, నీర్డుకాను.

మూత్రపిండం (kidney) నీరుపాయి, నీర్పాయి. **మూత్రపిండ గ్రహీత** (kidney recipient) నీర్పాయికోలి. **మూత్రపిండదాత** (kidney donor) నీర్పాయీవరి. **మూత్రపిండాల ఆరోగ్యం** (kidney health) నీర్పాయి ససిమి. **మూత్రపిండాల ఆసుపత్రి** (kidney hospital) నీర్పాయి వాసిలి. **మూత్రపిండాల ఇన్ఫెక్షన్** (kidney infection) నీర్పాయి సోంకు. **మూత్రపిండాల శాస్త్రం** (nephrology) నీరుపాయెర్మి. **మూత్రపిండాల శాస్త్రవేత్త** (urologist/ nephrologist) నీరుపాయెర్మివాను. **మూత్రపిండాల మార్పిడి** (kidney transplantation) నీర్పాయి మార్పిడి. **మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స** (kidney transplantation surgery) నీరుపాయి మార్పిడి కైవాలరం. **మూత్రపిండాల సంగతి పట్టించుకోవడం** (kidney –care) నీర్పాయి ఆలన. **మూత్రపిండాల సంగతి పట్టించుకునే కేంద్రం** (kidney–care centre) నీర్పాయి ఆలనకూటం.

మూత్రబంధనం చూ అశ్మరి.

మూత్రించు (to urinate) ఉచ్చపోయు. (ఆవులైతే) పంచితిలు, పంచితిల్లు.

మూర్ఖత్వం చూ. మూఢత్వం.

మూర్ఖించు ఎడ్డిగించు, ఎడ్డెగించు సా.మా. బిఱ్ఱ బిగియు, మొండికేయు, మొండికి పోవు.

మూర్ఖుఁడు చూ. మూఢుఁడు.

మూర్ఛ (fit, seizure) సొమ్మసు. సా.మా. సొలిమిడి, సొల్మిడి, ఒల్ల, కళ, బొమ్మ. **మూర్ఛబిళ్ళ** సొమ్మసు-బిళ్ళ. **మూర్ఛ-రోగం** (epilepsy) సొమ్మసు జబ్బు. సా.మా. సొమ్మసు త్యాలు. **మూర్ఛరోగి** (epileptic) సొమ్మసి. సా.మా. సొమ్మసు నోవరి.

మూర్ఛితుఁడు (a fainted man) సొమ్మసిదుఁడు. సా.మా. అరపీనుఁగు.

మూర్ఛిల్లు (to faint) సొమ్మసిల్లు.. సా.మా. సోలు, సొరగు.

మూర్తం (physical – as opposed to abstract) మైవాను. సా.మా. మేనాటి.

మూర్తి (idol - విగ్రహం) వేరం. సా.మా. మైపోసు. **మూర్తిపూజ** వేరకొల్పన. **మూర్తిపూజకుఁడు** వేరకొల్పరి.

మూర్తిమంతుఁడు వేరవాను. **మూర్తిమత్త్వం** (image, imagery) వేరవానికం.

మూర్తిచిత్రణ (imaging) వేరణ. సా.మా. వేరింపు.

మూర్వ (Sansevieria roxburghiana) చాఁగచెట్టు. సా.మా. చామకాడ నార, సగ్గాయి.

మూలం కుదురం. సా.మా. వెలంకి, వెల్లంకి, పుటం.

మూలకం (element) పొరసు.

మూలకాల అవర్తన పట్టిక (periodic table of elements) పొరసాది.

మూలకారణం తొలికతం.

మూలగ్రంథం (source book) ముందాంకం. సా.మా. ముందినోలు, కుదురాంకం.

మూలచ్ఛేదం/ మూలోచ్ఛేదం కుదురేటు. **మూలచ్ఛేదవాదం** కుదురేటు వాటు. సా.మా. కుదురేటు అలవల్కు.

మూలధనం (capital money) పెట్టుబడి. సా.మా. సంచిమొదలు.

మూలపదం (root–word - భాషా-వ్యాకరణ శాస్త్రాలలో - ధాతువు) ఈరిక.

మూల పురుషుఁడు (progenitor) కుదురీను.

మూలప్రకృతి కుదురాలుడి.

మూలబలం (రాజనీతిశాస్త్రంలో) తన్రాణువ.

మూలవ్యాధి (piles) మొలలు.

మూలస్త్రీ కుదురెత.

మూలస్థానం (ఒక కళ/ సంప్రదాయం/ జ్ఞానం పుట్టి పెరిగిన చోటు) కాణాచి. సా.మా. కాణయాచి.

మూలాధారం కుదురానకం.

మూలాధార చక్రం (యోగశాస్త్రంలో) కుదుర్గాను.

మూలా నక్షత్రం సోకు మిలారం.

మూలిక (medicinal herb) మందుమాఁకు.

గమనిక : 'మందూ–మాకూ' అనే రూపంలో చాలామంది ఈ మాటని విడఁగొట్టి ద్వంద్వ సమాసంలా ఎసవాడతారు. అది తప్పు. ఇది ఒకే మాట. దీనికి 'మందైన మాఁకు (మందుగా ఉపయోగపడే మాఁకు)' అని విగ్రహవాక్యం చెప్పుకోవాలి. మాఁకు అంటే మొదట ఉన్న అర్థం – మొక్క/ చెట్టు.

మూల్యం (value) విలువ. (డబ్బురూపంలో అయితే) వెల. **మూల్యం చెల్లించు** వెల చెల్లించు, వెల కట్టుకొను, సా.మా. విలువ కట్టుకొను.

మూల్యదాత వెలదోఁటరి. **మూల్యదానం** వెలదోఁటు.

మూల్యాంకకుఁడు (valuator) విల్వనకాను.

మూల్యాంకన (valuation) విల్వన. **మూల్యాంకన కాలం** (valuation duration) విల్వన సేఁపరం. **మూల్యాంకన కేంద్రం** (valuation centre) విల్వన నటారం. **మూల్యాంకన చేయు** (to valuate) విలువించు. **మూల్యాంకన పద్ధతి** (valuation method) విల్వన కైవడి. సా.మా. విల్వనోజ. **మూల్యాంకన వేతనం** (re–muneration for valuation) విల్వన అగవం. **మూల్యాంకన వేళలు** (valuation timings) విల్వన ఎడర్లు.

మూల్యాంకనాధికారి (valuation officer) విల్వన మణియారి.

మూషికపర్ణి చూ. శంబరీవృక్షం.

మూస (crucible) పొయిగారం. సా.మా. కరువు.

గమనిక : 'మూస' అనేది 'మూషా' అనే సంస్కృత శబ్దానికి వైకృతమని ప్రాఁత నిఘంటువులు చెబుతున్నాయి. దానికి మూలంగా 'మూజ్ బంధనే' అనే ధాతువును చూపుతున్నారు. అయితే 'మూషా' లోని [షా] వర్ణకానికి అర్థం చెప్పలేకపో-వడం చేత అది సరిగా అతకడం లేదు.

మృ

మృగం (beast, animal) పసరం. సా.మా. ఏలు. **మృగప్రాయం/ మృగప్రాయుఁడు/ మృగప్రాయురాలు** పసర-పాటి.

మృగయ (hunting) వేఁట. సా.మా. సారి.

మృగయుఁడు (hunting) వేఁటగాఁడు. సా.మా. వేఁట కరి, వేఁటరి.

మృగరాజు (సింహం) పసరేలు. **మృగాలకు సంబం-ధించిన** పసరాప.

మృగశిర/ మృగశీర్ష నక్షత్రం జాబిలి మిలారం.

మృగ్యం హుళక్కి.

మృణాళం తూడు. సా.మా. తామరతూడు.

మణ్మయపాత్ర ఎసల.

మృతదేహం (dead body) చామేను. సా.మా. సమ-మేను, సమామేను, పీనుఁగు, బొంద.

మృతసంజీవని సమామన్పి.

మృతి (death) చావు. సా.మా. సమ, సమా, సమ యిక, సమైక, కన్నుమూత, కనుమూత, కన్మూత, పెనుగూర్కు, కడూర్పు, చనిపోవిక, కడసనిక, కడతే-ఱిక, పరిమారిక. **మృతిచెందు** (to die) చనిపోవు. సా. మా. కనుమూయు, కడసను, కడతేఱు.

మృత్యుంజయుఁడు సమాగెల్వరి.

మృత్యుఘంటిక సమాగంగణం.

మృత్యువు చూ. మరణం.

మృదంగం ఆఁదాటం.

మృదుత్వం చూ. మార్దవం.

మృదుత్వచం చూ. భూర్జం.

మృదులం/ మృదువు (delicate) జినుగు, జినువు, నౌరు, నవకపు- మవ్వపు- సున్నితపు- సుతారపు-

మృద్వీక చూ. ద్రాక్ష.

మృష్టాన్నం లంబోమటి.

మే

మేఁకపోఁతు గాంభీర్యం మేఁకపోఁతు గుంబన. సా.మా. బంకుతనం.

మేఘం (cloud) మబ్బు. సా.మా. మొగిలు, మొయి-లు. **మేఘమాల** మోడం. సా.మా. ఆడెం, ఆడెప, ఆగడప. **మేఘశకలం** మబ్బుతునుక. **మేఘసందేశం** మొయిల్వేగు.

మేఘావరణం (an overcast sky - మబ్బుపట్టిన ఆకాశం) మందారం.

మేఘావృతం మందారిదం.

మేజా బల్ల.

మేనేజ్ చేయు నెఱపు. సా.మా. నెఱపం చేయు. **మేనేజర్** నెఱపరి **మేనేజ్ మెంట్** నెఱపోరు. **మేనేజ్ మెంట్ కోటా** నెఱపోరు పరిపాయి. **మేనేజ్ మెంట్ సీట్** నెఱపోరు సతి.

మేనేజింగ్ పార్ట్ నర్ నెఱప్పాలివాను.

మేధ (brain) కఱద. సా.మా. మెదడు, బుఱ్ఱ.

మేధామథనం (brainstorming) కఱదర్వకం.

మేధావి (genius, intellectual) కఱదరి, కఱదారి. సా.మా. కఱదవాను, తెలి. **మేధావి వర్గం** కఱదారిగం.

మేధాశక్తి (intellectual caliber) కఱదోపకం.

మేళం మ్రోయం. సా.మా. మ్రోయారం. **మేళతాళాలు** మ్రోవాయిదములు.

మేళన (amalgam) కలఁగల్పు. సా.మా. ఎనయిక, బెరయిక, ఎలమిక, సాతాళం.

మేళవించు (to amalgamate, to combine) కలఁగలుపు. సా.మా. ఎనయించు, పెనఁగొల్పు, బెరయించు, సాతాళించు, సాళగించు.

మై

మైక్ లాసిక. **మైక్ సెట్** లాసికట్టు.

మైత్రి (friendship) చెలిమి. సా.మా. చెలికారం, నంటు, నెయ్యం, నేయం, నేస్తం.

మైథునం (coition/sexual intercourse) పైసరం. సా.మా. మరుపని, మరుపం, దనివు, దనీవు, రేతిపం, గండాట, గండాటం, పొందు, కవైక, సయ్యాట.

మైదానం (flat ground) ఊరబైలు. సా.మా. ఆటబైలు.

మో

మోక్షం (salvation) విడమానం. **మోక్షదాయకం** విడమానకాను. **మోక్ష పురుషార్థం** విడమాన దెప్పం. **మోక్షమార్గం** విడమాన(పు) దారి. సా.మా. పెంద్రోవ. **మోక్షశాస్త్రం** విడమానమెర్మి.

మోఘ చూ. కాళావృక్షం.

మోచకం (Moringa oleifera) మునగచెట్టు.

మోచ చూ. కదళి.

మోచా వృక్షం చూ. శాల్మలి.

మోతాదు (dose) పడికట్టు.

మోరట చూ. మూర్వ.

మోస్తరు (moderate/ moderation) సా.మా. తగుపాటి, తవుపాటి, తౌపాటి.

గమనిక :- 'మోస్తరు' విషయం ఇంకా పరిశీలించవలసి ఉంది. వేఱే భాషల్లో దీని వాడకం కనిపించడం లేదు.

మోహం మోజు. సా.మా. వాఁపిరి. **మోహజాలం** మోజువల. సా.మా. మోజుచ్చు, మోజుటుచ్చు. **మోహ పరవశుఁడు/ మోహ పరవశురాలు** మోజుమైమఱపి. **మోహ పారవశ్యం** మోజుమైమఱపు. **మోహయంత్రం** మోజుమర.

మోహాతిశయం మోజుపెల్లిదం. సా.మా. మోజు-ప్రెక్కువ.

మోహాంధకారం/ మోహాంధత. మోజీఁకుతనం. సా.మా. మోజిరులు.

మోహాంధుఁడు, మోహాంధురాలు మోజీఁకు.

మోహించు మోజుపడు. **మోహితుఁడు** మోజువాను. సా.మా. మోజరి. **మోహితురాలు** మోజురాలు, మోజరిత, మోజరి.

మోరీ తూము.

మౌ

మౌఖికం (oral) వాపారు. సా.మా. నోటిమాట. **మౌఖిక ఆజ్ఞ/ఆదేశం** (oral order) వాపారు ముదల /

ఉత్తర్వు. **మౌఖిక ఉద్ఘాటన** (oral statement) వాపారు ఎసాటం. **మౌఖిక ప్రకటన** (oral announcement) వాపారు చాటన. **మౌఖిక సంక్రమణ** (oral bequeathing) వాపారు ఎసోంకు. **మౌఖిక సందేశం** (oral message/voice-message) వాపారు వేగు. **మౌఖిక సంప్రదాయం** (oral tradition) వాపారు ప్రానోజ. **మౌఖిక సాహిత్యం** (oral literature) వాపారు వ్రాయాది. **మౌఖిక సాక్ష్యం** (oral deposition) వాపారు కరి/ కరీవి.

మౌఢ్యం చూ. మూఢత్వం.

మౌనం (silence) మిన్నకం. **మౌనముద్ర** మిన్నక(పు) వాల్కం. **మౌనవ్రతం** మూగనోము.

మౌని (silent person) **మిన్నకారి**.

మౌలికం[1] (original) తనాటి. మౌలికత (originality) తనాటికం. **మౌలిక చింతన** (original thought) తనాటి నెఱింపు. **మౌలిక చింతనుఁడు** (original thinker) తనాటి నెఱింపరి. **మౌలిక పరిశోధన** (original research) తనాటి నెమకు/ నెమకాటం. **మౌలిక పరిశోధకుఁడు** (original researcher) తనాటి నెమకారి. **మౌలిక రచన/ కృతి** (original work) తనాటి సంతరం.

మౌలికం[2] (basic, fundamental) తొల్తాప. **మౌలిక సదుపాయాలు** (basic infrastructure) తొల్తాప ఇమ్మైమ. **మౌలిక సదుపాయాల కల్పన ప్రాధికారం** (infrastructure development authority) ఇమ్మైమ కల్పనోరు. **మౌలిక ఆలోచన** (fundamental thinking – or thinking from the the fundamentals) తొల్తాప తలపోత.

మౌలిక ఆధారం[1] (basic support) తొల్తాప ప్రాపు.

మౌలిక ఆధారం[2] (చట్టం మఱియు న్యాయశాస్త్రంలో – prima facie evidence) తొల్తాప కరివందం.

మకార సంయుక్తాదులు

మ్యాన్ హోల్ తెఱుఁబడి.

మ్లానం (wilted) వడలిదం.

మ్లానమగు వాడిపోవు. సా.మా. ఒల్లబోవు, వడలు, వాడఁ బాఱు, వాడుదెంచు, సొగటు.

య

యంత్రం (machine, mill) మర. సా.మా. క్రాలుమూటు, క్రాల్మూటు. **యంత్రప్రాయం** (mechanical) మరంటి. సా.మా. మరపాటి. **యంత్రసహాయం** మరబాసట.

యక్షగానం జేక్కుల పాట. **యక్షప్రశ్నలు** జేక్కుమల్కలు.

యజనం వేల్పడం.

యజమాని/ యజమానుఁడు (owner) తారివాను. సా.మా. అరియుఁడు, ఒడయ, ఒడయఁడు. **యజమానురాలు** తారివాను. సా.మా. అరియరాలు, ఒడయరాలు, తారివానిత.

యజ్ఞం వేలిమి, వేల్మి. **యజ్ఞకర్త** వేల్మికాను. **యజ్ఞపురుషుఁడు** వేల్మివేలుపు. **యజ్ఞఫలం** వేల్మిపంటకం **యజ్ఞమంత్రాలు** వేల్మి వల్లరాలు. **యజ్ఞభోక్త** వేల్మి చెందరి. **యజ్ఞవాటం/ యజ్ఞవాటిక** వేల్మిమెల్లా. **యజ్ఞసూత్రం/ యజ్ఞోపవీతం** గన్నూలు. యజ్ఞియం వేల్మిటి.

యజ్వ వేల్మరి. సా.మా. వేల్మివాను.

యతి (monk) హఱవ. సా.మా. హఱవాను, కప్పడి, బోడ, గొరగ. **యతిధర్మం** హఱవ-పాసవు. **యతిసంప్రదాయం** హఱవ(ల) ప్రానోజ. **యతిరాజు/ యతీంద్రుఁడు**

హఱవటేఁడు. సా.మా. హఱవదొర, హఱవేలు, హఱ-వేల్.

యత్నం చూ. ప్రయత్నం.

యథాతథం ఉన్నది ఉన్నట్లు(గా). సా.మా. కలతీరు.

యథాతథవాదం (statusquoism) ఉన్నీమరం. **యథాతథవాది** (statusquoist) ఉన్నీమరి.

యథాపూర్వం ముందులాగా(నే).

యథాశక్తి ఓపిక మేర(కు)

యథాస్థానం తొల్తటి చోట. సా.మా. ముందటి చోట.

యథాయథలు చెల్లాచెదురు.

యథార్థం కలరూపు. సా.మా. నిక్కలం. **యథార్థగాథ** నికవాఁకువ. **యథార్థవాది** నికమాటరి.

యథావిధి తతవైని.

యథేచ్ఛ విచ్చులవిడి.

యథోచితం తగినట్లు.

యదృచ్ఛాలాభ సంతుష్టుఁడు (దొరికిన దానితో తృప్తిపడేవాఁడు) దక్కుతని, దక్కు-తనియ.

యద్భవిష్యత/ యద్భవిష్యతావాదం (fatalism) కానిమ్మరం. **యద్భవిష్యుఁడు** (fatalist– "ఎలా జరిగితే అలా జరగనీ/ కానిమ్ము" అని ఊరుకునేవాఁడు) కానిమ్మరి.

యమాలు (యోగంలో) అదుపరం.

వివరణ : అహింస, సత్యం అస్తేయము, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనే ఈ అయిదింటినీ యమాలంటారు.

నియమాలు (యోగంలో) పాటింతలు.

వివరణ : యమాలతో పాటు పేర్కొనఁబడేవి నియమాలు. శౌచం, సంతోషం, తపస్సు, స్వాధ్యాయం, ఈశ్వర ప్రణిధానం అనే ఈ అయిదింటినీ నియమాలంటారు.

యమకింకరులు/ యమదూతలు/ యములాళ్ళు తెన్నిలేఁకలు. **యమధర్మరాజు/ యముఁడు** తెన్ని. తెన్నీఁడు, తెన్నీను. సా.మా. సమాంకుఁడు. **యమపాశం** కేటత్రాడు. **యమబాధ/ యమయాతన** అఱ్ఱాక, అఱ్ఱాకలు. సా.మా. పంచకరపాట్లు. **యమలోకం** బిస్త. సా.మా. తెన్నానసం, తెన్నొలవు, తెన్నికానసం, సమాంకానసం, సమాంకు కానసం, సమాంకొలవు.

యమి తెన్నిత.

యమున కట్టేడు.

యవాగువు గంజి. సా.మా. అంబలి, కలి, కాట, వెలవ.

యవాసం చూ. కచ్చుర.

యశస్సు చూ. కీర్తి. **యశస్కరం** వహికాను. సా.మా. నెగడ్తకాను, మంతుకాను.

యశస్వి పేరుమోవరి. సా.మా. పేరుమోవు, పేర్మోవు, వహివాను, వహీను, నెగడ్తరి, నెగడ్తవాను, మంతరి, మంతుకాను.

యష్టిమధుకం చూ. మధుయష్టి.

యా

యాంత్రికం[1] (mechanical – యంత్రంలా భావమూ, జీవమూ లేకుండా) మరంటి. సా.మా. మరపాటి.

యాంత్రికం[2] (mechanical – యంత్ర సహాయంతో చేయఁబడేది అనే అర్థంలో) మరవైని.

యాంత్రికీకరణ (mechanization)

యాంత్రికీకరించు (to mechanize) మరవైనించు.

యాంత్రికీకృతం (mechanized) మరవైనిదం.

యాగం, **యాగకర్త**, **యాగమంత్రాలు** చూ. యజ్ఞం.

యాగశాల వేలిమిప్రాకం.

యాచక స్వభావం గలవాఁడు దేవిరిగొట్టు.

యాచకుఁడు దేవిరి.

యాచన దేవురం. సా.మా. అడుక్కోలు, మండాడిక.

యాచనీయం, **యాచనీయుఁడు** దేవురపాదు.

యాచించు (to beg, to beseech) అడుక్కొను. సా. మా. దేవిరించు, మండాడు.

యాచితం దేవిరిదం. సా.మా. దేవ్రిదం.

యాజకుఁడు/ యాజి/ యాజ్ఞికుఁడు చూ. యజ్ఞం.

యాజమాన్యం[1] (ownership) తారివానికం. సా.మా. అరియకం, చెందకం, చెందిక. **యాజమాన్య కోటా** (management quota) నెఱపోరు పరిపాయి. **యాజమాన్య సీటు** (management seat) నెఱపోరు సతిక. **యాజమాన్య హక్కు** (ownership right) చెందిక తార్మి.

యాజమాన్యం[2] (management board) నెఱపోరు.

యాచకుఁడు, **యాచన**, **యాచించు**, **యాచితం** చూ. బిచ్చం/ భిక్ష.

యాతన (torture) అట్టూక. సా.మా. రంపు.

యాతనామయం అట్టూక నింటం.

యాతనాశరీరం(పాపి చనిపోయాక నరకంలో తన కర్మల ఫలితాన్ని అనుభవించడం కోసం అతనికి ఇవ్వఁబడే, ఎక్కువ నొప్పికి ఓర్చుకోఁగల దివ్యశరీరం. దానిలో ప్రవేశించాక హింసలు పడతాడు తప్ప చావడు**)** అట్టూక మేను.

యాత్ర (pilgrimage) కోఁదేఱకం. కోఁదేఱిక.

యాత్రా చరిత్ర (travelogue) తెరలాంకం.

యాత్రా స్పెషల్ కోఁ దేఱిక మట్టు.

యాత్రాస్థలం (pilgrimage centre) కోఁదేఱాణం.

యాత్రికుఁడు (pilgrim) కోఁదేఱువు.

యాత్రి భవనం (travellers' bungalow) కోఁదేఱిలి.

యాథార్థ్యం నిక్కలం.

యాదవ కుటుంబం వ్రేలెంబి. సా.మా. వ్రేని లెంబి. **యాదవ** కులం కిలారి త్రెవ. **యాదవ రాజు** వ్రేదొర. **యాదవ వంశం** వ్రేఁగందోలి. సా.మా వ్రేఁజాలు. **యాదవ వంశీకుఁడు** వ్రేఁజాలిటి.

యాదవుఁడు వ్రేఁడు. సా.మా. కిలారి, ఆల కాఁపరి, గొల్ల, కాటిపాపఁడు **యాదవురాలు** వ్రేఁత, కిలారిత, గొల్లత, కాటిపాప.

యాదృచ్ఛికం (spontaneous, casual) అలవోక. **యాదృచ్ఛిక (సం)ఘటన** (freak incident) అలవోక జరుక. సా.మా. అలవోక కౌట.

యానకం (Physics – medium) ఏఁగుమానం.

యాయవారం ఆటువారం. సా.మా. ప్రావేఁడిక. **యాయ వార బ్రాహ్మణుఁడు** ఆటువారపు బాపఁడు. సా.మా. ఆటువార బాపఁడు, ఆటువార బ్బాపఁడు. చూ. ఆయ-వారం.

యావత్తు మొత్తం. సా.మా. సబ్బండం, సబ్బండు.

యాసం చూ. కచ్చుర.

యు

యుక్తం (proper) సరి. సా.మా. బాగు, ఒడికం.

యుక్తాయుక్తాలు బాగోగులు.

యుక్తి వెరవు. సా.మా. ఎత్తు. **యుక్తిపరుఁడు** వెరవరి.

యుక్తియుక్తం వెరవాటి.

యుగపత్ (simultaneous – at a time) ఒకే సారి. (సమాసంలో పూర్వావయవంగా) ఆయిసారి.

యుగం (age, eon) ఎడాయి.

యుగంధరం నొగ.

యుగధర్మం ఎడాతి పొసవు. **యుగపురుషుఁడు** ఎడాయికాను **యుగయుగాలు** ఎడాయెడాయి.

యుగాంతం ఎడాయర్తి.

యుగాది ఎడాయేరి.

యుగానుసారం ఎడాయిని బట్టి.

యుగానుసారి ఎడాతి వైని.

యుగీనం/ యుగీనుఁడు/ యుగీనురాలు ఎడాతి, ఎడాతి-వాను.

యుద్ధం (war) పోరు, పోరాటం. సా.మా. పోరితం, అని, ఆలం, ఎసలు, కంగిస, కయ్యం, కలను, కవిదల, దందడి, దురం, బవరం, పెనఁకువ, మేడెం, మేడియం. **యుద్ధకాలం/ యుద్ధసమయం** (war–time) పోరు-కారు. సా.మా. పోరాట కారు. **యుద్ధకారణం** పోరు-కతం. **యుద్ధధోరణి** పోరువాల్కం. యుద్ధనిర్ణయం పోరు నేటు. **యుద్ధనేఱాలు** (war crimes) పోరునేఱాలు. **యుద్ధనేఱస్థుఁడు** (war criminal) పోరు-నేఱస్థుఁడు. **యుద్ధ నేఱాల న్యాయస్థానం** (war crime tribunal) పోరునేఱాల తగవిలి. **యుద్ధనౌక** (war–ship) పోరు-టోడ. సా.మా. పోరోడ, పోరాటపు ఓడ, పోరాట కలం, పోరుకలం. **యుద్ధ నౌకల సమూహం** (a fleet of war –ships) కలమాది. **యుద్ధపిపాస** (war–monger–ing) పోరుక్రచ్చు. **యుద్ధ పిపాసువు** (war–monger) పోరుక్రచ్చువు. **యుద్ధ ప్రకటన** (war declaration) పోరుచాటన. **యుద్ధ ప్రణాళిక** (war–plan) పోరు మునుగీటు. **యుద్ధప్రాంతం** (war–zone) పోరుచోను. **యుద్ధప్రాతిపదికన** (on war–footing) పోరి నిలు-మట్టుపై. **యుద్ధబందీ** (prisoner of war) పోరు-మస్తరి. **యుద్ధభయం** (war threat) పోరుముప్పు. **యుద్ధభేరి** (war drum) పోరుడవిణ. **యుద్ధ మంత్రి-వర్గం** (war cabinet) పోరు-సెసారిగం. **యుద్ధ-మందిరం** (war–room) పోరుప్రాకం. **యుద్ధమేఘాలు** పోరుమబ్బులు. **యుద్ధరంగం** (battle–filed) పోరు-బైలు, పోర్బైలు. **యుద్ధ వాతావరణం** (air of war) పోరుకరోలి. **యుద్ధ వాహనం** పోరు-హుమాయి. **యుద్ధ-విద్యలు/ యుద్ధకళలు** (martial arts) పోరుములు సా.మా. పోర్ములు, పోరిమీలు. **యుద్ధవిమానం** (war–plane) పోరువించలి. **యుద్ధ విరమణ/ యుద్ధవిరమణ ఒప్పందం** (cessation of hostilities/ armist–ice) పోరుమానకం. **యుద్ధవీరుఁడు** (war comba–tant) పోరుమాసటి, పోరుమాస్టి. సా.మా. పోరు-మాస్టీను. **యుద్ధవ్యూహం** (war strategy) పోరు-మోహరం, పోర్మోహరం. **యుద్ధవ్యూహకర్త** (war stra–tegist) పోర్మోహరకాను. **యుద్ధవ్యూహ నిపుణుఁడు** (war strategy expert) పోర్మోహర వలంతి. **యుద్ధ-వ్యూహరచన** (war–planning) పోర్మోహరపు సంత-రణ. **యుద్ధసన్నద్ధం** (combat–ready) పోరాయితం. **యుద్ధసన్నద్ధత** (combat–readiness) పోరాయితం. **యుద్ధసన్నద్ధుఁడు** పోరాయితుఁడు. **యుద్ధ సామగ్రి** (war munitions) పోరు కలింబారు.

యుద్ధోన్మాదం పోరుపిచ్చి.

యుద్ధోన్మాది పోరుపిచ్చివాఁడు.

యువకుఁడు (young man) పరువాను. సా.మా. కోడెకాను.

యువతి (young woman) పరువానిత. సా.మా. పరువరాలు, కోడెత.

యువ అభినేత కోడె పైపరికాను. **యువ గాయకుఁడు** (young singer – male) కోడె పాటకాను. **యువ గాయని** (young singer – female) కోడె పాటెత. **యువ చింతనుఁడు** (young thinker) కోడె నెఱింపరి. **యువనటి** (young actress) కోడె త్రసి. **యువ నటుఁడు** (young actor) కోడె త్రసీను. **యువ దర్శకుఁడు** (young director) పరువ క్రేఁగాను. **యువత/ యువతరం** (young generation) కోడె తరం. **యువ నాయకుఁడు/ యువనేత** (young leader) కోడె పరికాను. **యువ నాయకత్వం** (young leadership) కోడె పరికానికం. **యువ నిర్మాత** (young producer) **యువ పరిశోధకుఁడు** (young researcher) కోడె నెమకారి. **యువ పర్యాటకుఁడు** (young tourist) కోడె మలైకరి. **యువబృందం** (young team) కోడె జట్టు. **యువ బోధకుఁడు** (young preceptor) కోడె దరివల్కరి. **యువ మేధావి** (young intellectual) కోడె కఱదారి. **యువ రచయిత** (young writer) కోడె వ్రాతరి. **యువరాజు** (prince) పినఱేఁడు. **యువదశ/ యువావస్థ** (young stage) పరువపు అంచె. సా.మా. కోడె తాపిక. **యువ వయస్సు** (young age) కోడె ప్రాయం. సా.మా. పరువపు ప్రాయం, పరువ ప్రాయం. **యువ విద్వాంసుఁడు** (young scholar) కోడె గ్రబి. సా.మా. కోడె గఱువ, కోడె గర్మివాను. **యువ విద్వాంసురాలు** (young woman–scholar) కోడె గర్మివానిత. **యువ శాస్త్రవేత్త** (young scientist) కోడె ఎర్మివాను. **యువ సన్న్యాసి** (young monk) కోడె హఱువ/ హఱువాను. **యువ సన్న్యాసిని** (young nun) కోడె హఱువిత.

యూ

యూథిక చూ. మాగధి.

యూనిట్ చూ. ఏకాంగం.

యూప వృక్షం చూ. క్రముకం[3].

యో

యోగం[1] (జ్యోతిష్యంలో చెప్పఁబడే యోగం) రావిదం. **యోగకారకం/ యోగకారక గ్రహం/ యోగకారకుఁడు** రావిదకాను. **యోగజాతకుఁడు** రావిదవాను. **యోగ-భంగం** రావిద వ్రేటు.

యోగం[2] క్రయం, క్రయ్యం.

యోగక్షేమాలు (వైదికార్థంలో) ప్రోఁగావళ్ళు. (లౌకికార్థం-లో) బాగోగులు.

గమనిక: వైదికార్థంలో – యోగమంటే గడించడం. క్షేమ-మంటే గడించినదాన్ని కాఁపాడుకోవడం.

యోగగ్రంథం క్రయాంకం, క్రయ్యాంకం. **యోగదృష్టి** క్రయచూడ్కి. **యోగనిద్ర** క్రయ సోలం. సా.మా. క్రయపు సోలం. **యోగాభ్యాసి** క్రయ సంసల్పరి. **యోగభ్రంశం** క్రయరాలిక, క్రయరాలకం. **యోగభ్రష్టుఁడు** క్రయరాలువు. **యోగశక్తులు** క్రయ్యోపకాలు, క్రయోపకాలు. **యోగశిక్షణ** క్రయనేర్పకం. **యోగశిక్షణ శిబిరం** క్రయనేర్పక గుడారం.

యోగాభ్యాసం క్రయ సంసల్పన.

యోగి క్రయ్య, క్రయ్యవాను, క్రయవాను. **యోగిని** క్రయ్యతి, క్రయతి, క్రయ్యరాలు, క్రయరాలు.

యోగ్యం, యోగ్యుఁడు తైమరి. సా.మా. తైమివాను.

యోచన తలపోత. **యోచనపరుఁడు** తలపోత(ల) మారి.

యోచించు తలపోయు. **యోచితం** తలపోయిదం. సా.మా. నెఱిదం.

యోజనవల్లి చూ. మంజిష్ఠ.

యోధుఁడు/ యోద్ధ పోటరి. సా.మా. పోరాటరి, మాసటి, పారకి, మాస్టి, మాస్టీను.

యోని చూ. అంగం. **యోనిప్రవేశం** చూ. అంగప్రవేశం. **యోనివ్యాధి** కన్వఱం.

యోనిముద్ర (ఉపాసనలో చూపే హస్తభంగిమ) దూ-వెరళి.

యోనిశీర్షం (clitoris) గొల్లి. సా.మా. గొల్లికాయ, ఇత్తిరి, ఇత్తిరికాయ, ఇత్రి.

యోని సంబాధం (vaginismus) బ్రిందం.

యౌ

యౌగపద్యం (simultaneity) ఆయిసారికం.

యౌగికం కలఁగూటువ. **యౌగిక శబ్దం** చేర్మివాను.

యౌవనం పరువం. సా.మా. ఎలప్రాయం, కోడెప్రాయం, కోడెతనం, ముయ్యీడు. **యౌవన విలాసం** బయకారం.

యౌవరాజ్యం పినతేనికం.

ర

రంగం[1] (a field of activity) చేబైలు.

రంగం[2] (drama stage – నాటకాలాడే అరుగు) తీనియ. సా.మా. అరప, తిన్నె, జగిల, జగిలియ.

రంగం[2] (అసలైన పరిస్థితి, నిజమైన పని) ఉదా : **రంగం-లోకి దిగు** మ్రుగ్గులోకి దిగు.

గమనిక : 'రంగం' అనేది 'అమ్–అహా' పద్ధతిలో సంస్కృతీ-కరించఁబడిన 'అరుఁగు/ అరుంగే' నని ఒక అభిప్రాయం ఉన్నది.

రంగవల్లి మ్రుగ్గు. సా.మా. పరిక.

రంగు (color) కౌరు. సా.మా. హోమి. (**మంచిరంగున్న వాఁడు** = హోమీఁడు, హోమీను ; **మంచి రంగున్న స్త్రీ** = హోమిత). **రంగుచీర** ఓరవలి. **రంగుల మయం** (color-ful) హోమీఱం. **రంగులు వేసేవాఁడు** (wall-painter) బచ్చెనకాఁడు.

గమనిక : 'రంగు' తెలుఁగు కాదు.

రంజకం అలర్పువు. **రంజకుఁడు** అలర్పి. **రంజనం** అలర్పు.

రంజని చూ. నీలి.

రంజిల్లు అలరు. **రంజించు** అలరించు.

రండ చూ. శంబరీవృక్షం.

రంధ్రం (hole, perforation – స్వతహాగా పడ్డ రంధ్రం) బెజ్జం. సా.మా. తొలిక, బొక్క, బొఱక, చిల్లి, గండి, చిడిమి, బడిలి, లాగ, దుంకం. (**మనిషి చేసిన రంధ్రం** = ఇరివిలి).

రంధ్రం చేయు (to perforate, to bore a hole) తొలుచు. సా.మా. తఱువు, ఇరివిలించు.

రంధ్రం చేసే సాధనం తొరపణం.

రంధ్రాన్వేషణ లాగల వెతుకుడు. **రంధ్రాన్వేషణ చేయు** లాగలు వెదకు/ నెమకు.

రంధ్రాన్వేషి (a pettifogging man) లాగ(ల) వెతు-కరి.

రంధ్రాలు పడు తొఱటలు వాఱు.

రంభ చూ. కదళి.

రకం తెఱఁగు, తెఱంగు. రకరకాలు తెందెఱఁగు(లు).

గమనిక: 'రకం' తెలుఁగు కాదు.

రక్తకం బంధూకం[2].

రక్తం (blood) నెత్తురు, నెత్రు. సా.మా. నల, నల్ల. **రక్త-కణం** నెత్తుటి నలుసు. సా.మా. నెన్నలుసు.

రక్తం గడ్డకట్టడం (blood clot) మోఁద.

గమనిక : అఱసున్న లేని 'మోద' ఇంకొకటుంది. దానికి తమలపాఁకుల కట్ట అని అర్థం.

రక్తగ్రహణి నెత్తురుబంక బేదులు.

రక్తదానం (blood donation) నెత్తురీవి. **రక్తదాత** (blood donation) నెత్తురీవరి. **రక్తనిధి** (blood-bank) నలదాఁపిలి. **రక్త పరీక్ష** (blood test) నెత్తుటి అరైక. **రక్త పరీక్షా కేంద్రం** (blood test centre) నెత్తుటి అరైకాణం. **రక్తపరీక్షా నిపుణుఁడు** (blood examiner) నెత్తుటి అరైకరి. **రక్తపీడనం** నెత్తుటీండ్రం. **రక్తప్రసరణ/ రక్తప్రసారం** (blood circulation) నెత్తుటి పారకం. సా.మా. నలవారకం. **రక్తబంధువు** (blood relation) నలచుట్టం. **రక్తబాంధవ్యం** నల-చుట్టటికం. **రక్తసంబంధం** నలతౌలం. **రక్తసంబంధంతో ముడిపడ్డ విషయం** నలతౌలాప. **రక్తసంబంధీకుఁడు** నలతౌలమరి.

రక్తి హానిక. **రక్తి కట్టు** హానిక నొసఁగు. సా.మా. హానిక నిచ్చు.

రక్ష (protection) కాఁపు, కాఁపుదల. సా.మా. కాఁపాట, కాఁపాటం, కాఁపాడిక, ప్రోపు, ప్రోపకం, ప్రోవకం, ఓమిక, ఓమకం, ఆదిక, ఆదకం, ఆదుకోలు. **రక్షకం** (protective thing) కాఁచువు. సా.మా. ప్రోచువు, ఆదువు, ఓమరి. **రక్షక దేశం** కాఁపారి సీమ.

రక్షకభట అకాడమీ (police academy) ప్రోపోరు గఱువాది. **రక్షకభట అధికారి** (police officer) ప్రోపోరు మణియారి. **రక్షకభట ఎస్కార్ట్** (police escort) ప్రోపోరు వెనుగాఁపు/ వెన్గాఁపు. **రక్షకభట చర్య** (police action) ప్రోపోరు చైది. **రక్షకభట నిలయం** (police station) ప్రోపరిలి, ప్రోపిలి. సా.మా. ప్రోపాణం. **రక్షకభట వాహనం** (police vehicle) ప్రోపోరు హుమాయి. **రక్షకభట వ్యవస్థ** (police establishment) ప్రోపోరు అచ్చుకట్టు. **రక్షక భటశాఖ** (police department) ప్రోపోరు, ప్రోపోరు లేట. **రక్షకభట సైరన్** (police siren) ప్రోపోరు పరికీసు.

రక్షక భటుఁడు (police constable) లేఁక. సా.మా. ప్రోపోరు లేఁక. సా.మా. ప్రోపరి. **రక్షక భటుల కవాతు మైదానం** (police parade ground) ప్రోపోరు కలంగ నడబైలు. **రక్షక భటుల కాలనీ** (police colony) ప్రోపోరు పంచాది. **రక్షక భటుల కాల్పులు** (police firing) ప్రోపోరు కాల్పులు. **రక్షక భటులకు ఫిర్యాదు** (police complaint) ప్రోపోరు మిఁదాటం. **రక్షక భటుల క్వార్టర్** (police quarter) ప్రోపోరు లోంపా. **రక్షక భటుల డైరీ** (police diary) ప్రోపోరు పొలాంకం. **రక్షక భటుల దుస్తులు** (police uniform) ప్రోపోరు ఆయిబారిసం. **రక్షక భటుల పటాలం** (police battalion) ప్రోపోరు దుముదారు. **రక్షకభటుల బంధనం** (police custody) ప్రోపోరు అదుపరం. **రక్షక భటుల బీట్** (police beat) ప్రోపోరు తిరుగాటం. **రక్షక భటుల బృందం** (police party) ప్రోపోరు జట్టు. **రక్షక భటుల రక్షణ** (police protection) ప్రోపోరు కాఁపుదల. **రక్షక భటుల రాజ్యం** (police state) ప్రోపోరు మన్యం. **రక్షక భటుల విచారణ** (police inquiry) ప్రోపోరు కన్నీసం.

రక్షకుఁడు (protector/ saviour) కాఁపారి. సా.మా. కాఁపాడువు, ప్రోవరి, ఓమరి, ఆదుకోలరి, ఆదుకోలి. **రక్షణ** (security - భద్రత అనే అర్థంలో) పైలం. (సాటి మాటలకై చూ. రక్ష). **రక్షరేకు** (talisman - తావీదు/ తాయత్తు) ఆదుటేకు. **రక్షణ మంత్రి** (Defence min-

ister) **రక్షణ మంత్రిత్వశాఖ** (Defence ministry) కాఁపుదల సెసారం. **రక్షణశాఖ** (defence department) కాఁపుదల లేట. **రక్షణీయుఁడు** కాఁపాదు. సా.మా. కాఁచల్వి.

రక్షలేకు బడిసి.

రక్షించు (to save, to protect, to defend) కాఁచు. సా.మా. కాఁపాడు, ప్రోచు, ఓము, ఆదుకొను, మనుచు. **రక్షితం** (saved, protected, defended) కాఁపాడిదం. సా.మా. ప్రోప, ప్రోవ, ప్రోపిదం, ప్రోవిదం, ఓమిదం, ఆదుకోలిదం. **రక్షిత దేశం** (Protectorate) ప్రోవాణియం. సా.మా. ప్రోపిదాణియం. **రక్షితుఁడు** (saved/ protected man) కాఁపాడిదుఁడు. సా.మా. ప్రోప, ప్రోవ, ప్రోపిదుఁడు, ఓమిదుఁడు, ఆదుకోలిదుఁడు.

రగ్గు (rug) పచ్చడం.

రచన (సాహిత్యంలో) సంతరం, సంతరణ. సా.మా. వ్రాయిక.

రచనానుభవం సంతరణ ఔపొందు. **రచనా నైపుణ్యం** సంతరణ నేర్పు. **రచనాశైలి** సంతరణ తేవ.

రచయిత (writer – male) వ్రాతరి. సా.మా. సంతరకాను.

రచయిత్రి (writer – female) వ్రాతరి. వ్రాతరిత.

రచించు (to author) సంతరించు. సా.మా. పసరించు, పొంకించు, రవణించు.

గమనిక : 'సంతరించు' అనే తెలుఁగు క్రియాధాతువుకు ఖచ్చితమైన మూలం తెలియదు. 'చందం' (తీరు) అనే తెలుఁగు మాటకే 'అరం' ప్రత్యయం చేర్చి మళ్ళీ దానికి 'ఇంచు' చేర్చఁగా ఇది ఏర్పడి ఉండవచ్చు. మొత్తమ్మీద ఇది సంస్కృతంలో లేదు.

రజక కులం (washermen's caste) రేవాను త్రెవ. **రజక సంఘం** రేవాను(ల) కూటం. **రజక స్త్రీ** రేవానిత. సా.మా రేవిత, చాఁకెత, మడివాలెత.

రజకుఁడు (washerman) రేవాను. సా.మా. చాఁకలి, మడివాలు, ఉదుకరి.

రజతం (silver) వెండి. సా.మా. మడికాసు. **రజత పతకం** (silver medal) వెండి విస్తం. **రజత పతక విజేత** (silver medalist) వెండి విస్తవాను.

రజతాద్రి (కైలాసం) వెండికొండ.

రజస్వల ముట్టుత. **రజస్సు** ముట్టు. సా.మా. చెరఁగు మాత, బైటఁజేరిక, కడనున్కి.

రజఃప్రకోపం/ రజోగుణ ప్రకోపం హవాణ చెలంగం. సా.మా. హవాణ పేట్రేఁక, హవాణ పేట్రేఁకం. **రజోగుణ ప్రకోపంతో కూడిన** హవాణ పేట్రేఁకువ. **రజోగుణం** హవాణం. **రజోగుణ సంబంధి** హవాణాప. **రజోగుణశాలి** హవాణి. **రజో గుణశాలిని** హవాణిత.

రణం (war) చూ. యుద్ధం. **రణగర్జన** పోరుకేక. సా.మా. పోరుబొబ్బ. **రణ నినాదం** పోరు వాదేరణ. **రణరంగం** పోరుబైలు, పోర్బైలు. **రణగుణ ధ్వని** పోరువిల్లుల జుంయి.

రతి/ రతిక్రీడ చూ. మైథునం. **రతివేళ** సయ్యాట తఱి. **రతిసుఖం** పైసర(పు) హాయి. సా.మా. పైసరపు చొక్కు పైసర(పు) మెలపం.

రత్నం (jewel) మిలం. సా.మా. పంజు, మిన్న, మెఱుపూస. **రత్నదోషం** మిలపు నెరసు. **రత్నఖచితం** మిలతాపిదం. సా.మా. మిన్నతాపిదం. **రత్నఖచిత సింహాసనం** మిల-తాపిద రాసతిమాను. **రత్నపరీక్ష** మిలమరైక. **రత్నమాల/ రత్నహారం** మిన్నసరం. సా.మా. మిలాల సరం.

రత్నశాస్త్రం (gemology) మిలమెర్మి. **రత్నశాస్త్రవేత్త** (gemologist) మిలమెర్మివాను.

రత్నాల వ్యాపారం మిలాల అంకోలు. **రత్నాల వ్యాపారి** మిలాల అంకోలరి.

రత్యతృప్తి (wish for a second orgasm – మళ్ళీ ఇంకోసారి సంభోగం కావాలనిపించడం) తిమ్మదియ్యం.

రథం (chariot) తేరు. సా.మా. పోవలి. **రథకారుఁడు** (chariot–maker) తేరుకాను, తేర్కాను. **రథయాత్ర** తేరేఁక. సా.మా. తేరి తెర్లం. **రథసారథి** (charioteer) వార్పి.

రథాశ్వం (draft horse) తేరి వారువం, తేర్వారువం.

రథి/ రథికుఁడు తేరువాను, తేర్వాను.

రథోత్సవం తేరి వేఁడుక(లు).

రద్దాదేశం (cancellation order) లస్కు ఉత్తర్వు.

రద్దీ (rush) కిటకిట. సా.మా. త్రొక్కిడి, కిటారం, రాటం. **రద్దీమయం** కిటారు. సా.మా. త్రొక్కిడి.

గమనిక :- 'రద్దీ' తెలుఁగు కాదు. కాని దీని అర్థం మూల–భాషలో పూర్తి తేడాగా ఉండడాన దీన్ని మేలిమి తెలుఁగులో వాడుకోవడానికి అభ్యంతరం లేదు.

రద్దు (cancellation) లస్కు, లసుకు. **రద్దుచేయు** (to cancel) లస్కుచేయు. **రద్దుకై అభ్యర్థన** పత్రం (cancellation form/ application) లసుకాంకు.

రప్పించు (to summon) డాకొల్పు. **రప్పించు (రమ్మంటూ కోర్టువారి) ఆదేశాలు** (court summons) డాకొల్పాంకులు.

రబ్బర్ (rubber) గ్రెమ్మ.

రభస (commotion) రగడ. సా.మా. గొడవ, లొల్లి.

రమణీయం (delectable) పొన్నారి. **రమణీయత** పొన్నారం.

రమించు (to enjoy sexually) కవయు. సా.మా. దనియు, పైసరించు.

రమించేవాఁడు/ రంత కవయరి. సా.మా. కవైకరి, దనివరి, దనీవరి, పైసరకాను. **రమించఁ బడిన** కవయిద- కవైద- దనిద- పైసరిద- .

రమ్యం చూ. రమణీయం.

రవాణా (transport) మోపోవరం. సా.మా. పెటికాటం. **రవాణా ఛార్జి** మోపోవర కేవు. **రవాణా వాహనం** మోపోవర బండి/ హుమాయి. **రవాణా వ్యాపారం** మోపోవర అంకోలు. **రవాణాసంస్థ** మోపోవర మైతి. **రవాణా సమస్యలు** మోపోవర కైపదాలు. **రవాణాసౌకర్యం** మోపోవర మైమ. సా.మా. మోపోవర మైమ/ మైమా, మోపోవర మైమాయి.

రవి నెసరు, నెసర్. సా.మా. ప్రొద్దు. **రవి అంతర్దశ (జ్యోతిష్యంలో)** నెసరి లోఁదాపిక. **రవి మహాదశ** నెసరి ప్రెందాపిక. **రవివారం** నెసరేడం. **రవి విదశ** నెసరి బైతాపిక.

రుసుము (fees) సస్కాను.

రశ్మి చూ. కిరణం.

రసం[1] (juice) గీలు. సా.మా. అసరు. **రసపాత్ర** (a glass of juice) గీలికోర. **రసభాండం** గీలిప్రవ/ ప్రవా.

రసం[2] (drama effect - అలంకార శాస్త్రంలో) నెటిహా, నెటిహ. **రసజ్ఞుఁడు/ రసికుఁడు** నెటిహాతి. **రసజ్ఞత/ రసికత** నెటిహాతికం. **రసపట్టు** నెటిహపట్టు. **రసభరితం/ రసపూర్ణం/రసమయం** నెటిహనింటం. **రసభాండం** నెటిహప్రవ

/ప్రవా. **రసరమ్యం** నెఱిహ-కమ్మన. **రససిద్ధాంతం** నెఱిహ కడఁదేల్మి. **రస సిద్ధాంత కర్త** నెఱిహ కడఁదేల్మికాను. **రస-సిద్ధాంతి** నెఱిహ కడఁదేల్మివాను.

రసాత్మకం నెఱిహాయిటి. **రసాత్మకత** నెఱిహాయిటితనం. **రసాత్మకీకరించు** నెఱిహాయిటించు. **రసాత్మకీకృతం** నెఱి-హాయిదం.

రసాన్ని పోషించు. నెఱిహ ప్రోదించు.

రసాభాస కల్ల నెఱిహ. సా.మా. బిజూకు నెఱిహ.

రసవాదం (alchemy) నరుజువాటు. **రసవాది** (al-chemist) నరుజువాటి.

రసాయనం (chemical) కలుసు. **రసాయన పదార్థం** (chemical substance) కలుసు నలిగం. **రసాయన బంధం** (chemical bond) కలుసల్లిక. **రసాయన భాగాలు** (భాగంగా ఉన్న రసాయనాలు - chemical ingredients) కలుసు పాయరాలు. **రసాయన మిశ్ర-మం/ రసాయన మిశ్రితం** (chemical combina-tion) కలుసు కలివిడి. **రసాయనశాస్త్రం** (chemist-ry) కలుసెర్మి. **రసాయనశాస్త్ర ఆచార్యుఁడు** (chemis-try professor) కలుసెర్మి నేర్మికాను. **రసాయనశాస్త్ర ప్రయోగశాల** (chemistry laboratory) కలుసెర్మి ఎసేటిలి. **రసాయనశాస్త్ర విద్యార్థి** (chemistry stu-dent) కలుసెర్మి నేఱువాను. **రసాయనశాస్త్ర విభాగం** (chemistry department) కలుసెర్మి లేట. **రసా-యనశాస్త్రవేత్త** కలుసెర్మి-వాను. **రసాయనాల ఎంజినీరు** (chemical engineer) కలుసు మరకాను.

రసాయనికం (chemical) కలుసోక. **రసాయనిక ఉత్పత్తి** (chemical production) కలుసు వానకం. **రసాయనిక ఘటకం** (chemical battery) కలుసు పక్కణీ. **రసాయనిక చర్య** (chemical action) కలుసోక చైది. **రసాయనిక ప్రతిచర్య** (chemical reaction) కలు-సోక మారుచైది.

రహస్యం (secret) గుట్టు. సా.మా. మాటు, మర్తి, దాఁపసం. **రహస్యం దాఁచలేనివాడు** మచ్చనాలుకవాడు. **ఎన్నో రహస్యాలు దాఁచుకు తిరిగేవాఁడు** గుట్లమారి.

రహస్య అంశం గుట్టు పరియ. **రహస్య అను-భవం** గుట్టు ఔపొందు. **రహస్య అనుభూతి** గుట్టు సవింత. **రహస్య ఒప్పందం** గుట్టొప్పందం. **రహస్య కళ** గుట్టు చెకుందం. **రహస్య కామకలాపాలు** చాటుమాటు మరుమారాలు. **రహస్య కామకేళి** చాటుమాటు మరు-విరంచి, మరుల విరంచి. **రహస్య కార్యకలాపం** గుట్టు పనిమారం. **రహస్య జీవనం** గుట్టు బ్రదిమానం. **రహస్య జ్ఞానం** గుట్టెఱుక. **రహస్యజ్ఞాపకం** గుట్టు నెనపు. **రహస్య దూత** గుట్టు ఎడ-కాను. **రహస్య దూతిక** గుట్టు ఎడకానిత. **రహస్య దృశ్యం** గుట్టుపొన్నం. **రహస్య దౌత్యం** గుట్టు ఎడకానికం. **రహస్య ద్వారం** గుట్టు సరబడి. **రహస్య పత్రం** గుట్టు వ్రాయాంకు. **రహస్య పద్ధతి** గుట్టు-కైవడి. **రహస్య పరిశో-ధన** గుట్టు నెమకాటం. **రహస్య పరీక్ష** గుట్టు అరైకలు. **రహస్య పర్యటన** గుట్టుమలైక. **రహస్యప్రదేశం** గుట్టు చోటు. **రహస్య ప్రయాణం** గుట్టు తెరలం/తెర్లం. **రహస్య ప్రయోగం** గుట్టు ఎసేటు. **రహస్య ప్రయోగశాల** గుట్టు ఎసేటిలి. **రహస్య ప్రియుఁడు** గుట్టు ననుపుకాఁడు. **రహస్య ప్రియురాలు** గుట్టు ననుపుకత్తె. **రహస్య ప్రేమ** గుట్టువలపు. సా.మా. దాఁపుడు వలపు. **రహస్య ప్రేమకలాపాలు** చాటుమాటు వలపువాటములు. **రహస్య ప్రేమికుఁడు** గుట్టు కూర్మికాను. **రహస్య ప్రేమికు-రాలు** గుట్టు కూర్మిత. **రహస్యబోధ/ రహస్యోపదేశం** గుట్టు దరివల్కు. **రహస్యనిధి** గుట్టుదాఁపిలి. సా.మా. గుట్టు-ముల్లె. **రహస్య భావాలు** గుట్టు మెదలాలు. **రహస్య భావజాలం** గుట్టు మెదలాది. **రహస్య మందిరం** గుట్టు

ప్రాకం. **రహస్యమార్గం** గుట్టుదారి. **రహస్య మిత్రుఁడు/ మిత్రురాలు** గుట్టు నేస్తం. **రహస్యమైత్రి** గుట్టు నెయ్యం. **రహస్యలేఖ** గుట్టుకమ్మ. **రహస్య వస్తువు** గుట్టు వందం. **రహస్య విజ్ఞానం** గుట్టెఱిమి. **రహస్య విద్య** గుట్టు నేర్మి. **రహస్య విషయం** గుట్టు ఎడాటం. **రహస్య వ్యాపారం** గుట్టు అంకోలు. **రహస్యవ్యూహం** గుట్టు మోహరం. సా.మా. గుట్టు ఎత్తుగడ. **రహస్య శత్రువు** గుట్టుమార్తుఁడు/ మార్తురాలు. **రహస్య సంఘం** గుట్టు కూటం. **రహస్య సంజ్ఞ** గుట్టుమిసుకు/మిస్కు. **రహస్య సందేశం** గుట్టువేగు. **రహస్య సంబంధం** గుట్టులంకె. సా.మా. గుట్టుతౌలం. **రహస్యసంభాషణ** గుట్టుమాటకం. **రహస్య సంస్థ** గుట్టుమైతి. **రహస్య సమాలోచన** గుట్టు కలమాటకం. **రహస్య సమావేశం** గుట్టు కలఁజేరం. **రహస్య సలహా** గుట్టు చేఁబల్కు. **రహస్య సహకారం** గుట్టు తోడ్పాటు. **రహస్య సహాయం** గుట్టుబాసట. **రహస్య సాధకుఁడు** గుట్టు సంసల్పరి. **రహస్య సాధన** గుట్టు సంసల్పన. **రహస్య సామగ్రి** గుట్టు ఉరువాది/ ఉరవాది. **రహస్య సాహిత్యం** గుట్టు వ్రాయాది. **రహస్య సిద్ధాంతం** గుట్టు కడఁదేల్మి. **రహస్య స్థలం** చూ. రహస్య ప్రదేశం. **రహస్య స్థావరం** గుట్టుడాఁగురం. **రహస్య స్నేహం** గుట్టు చెలిమి. సా.మా. గుట్టు నేయం. **రహస్య స్నేహితుఁడు** గుట్టుచెలి. సా.మా. గుట్టునేస్తం.

రహస్యాంగం (private part) కవైలి. సా.మా. గుట్టజ, గుట్టు మైవీటు, పుఱసం. **రహస్యాంగ బంధం** చూ. మర్మాంగ బంధం.

రహస్యాలు గుట్లు, గుట్టుమట్లు.

రహస్యాలోచన గుట్టు తలపోత.

రహస్యావయవం చూ. రహస్యాంగం.

రా

రాకాపూర్ణిమ నెఱవణి.

రాగులు తమిఁదలు.

రాక్షస కృత్యం రంపెలాని పని. **రాక్షస చేష్ట** రంపెలాని చైదం. **రాక్షస జన్మ** రంపెలాని పుట్టువు. **రాక్షస జాతి** రంపెలాని త్రేసు. **రాక్షస తిండి** రంపెలాని తిండి. **రాక్షస పాలన** రంపెలాని ఏల్బడి. **రాక్షసమైన నవ్వు** రంపెలాను కహారం. **రాక్షస మూఁక** రంపెలాను మూఁక. **రాక్షస లక్షణం** రంపెలాని తీర్తేను. **రాక్షస వంశం** రంపెలాను కందోలి. **రాక్షస వివాహం** రంపెలాను పెళ్ళి.

రాక్షసానందం రంపెలాను రహారం.

రాక్షసి రంపెలాడి సా.మా. రంపెలానిత, ఏల్రెంచిత.

రాక్షసుఁడు (demon) రంపెలాను. సా.మా. నల్లఁద్రావుడు, నల్లఁద్రావరి, వేల్పుగొంగ, వేల్పుసూడు, రేద్రిమ్మరి, ఏల్రెంచ, ఏల్రెంచవాను.

రాగం (అనురాగం అనే అర్థంలో) కాయువు. సా.మా. బేటం. **రాగద్వేష ప్రేరితం** కాయు-కంటు రేపిదం. **రాగద్వేష రహితుఁడు** కాయు-కంటుమాలు(వు). **రాగద్వేష రాహిత్యం** కాయు-కంటుమాలిక. సా.మా. కాయు-కంటులేమి **రాగద్వేషాలు** కాయు-కంట్లు.

రాచకార్యం రా-కెలసం, రా-కెల్సం. సా.మా. రాపని.

రాచలీవి రా-ఠీవి.

రాచనగరు రా-వీడు.

రాచఱికం (monarchy) ఱేనికం. సా.మా. రాయేలకం. **రాచఱికవాదం** రాయేలకవాటు. **రాచఱికవాది** రాయేలకవాటి.

రాజకవి రా-పోహి. **రాజ కవయిత్రి** రా-పోహిత.

రాజకీయం ప్రేమ్మాటం. **రాజకీయ ఆధిపత్యం** ప్రేమ్మాట పెత్తనం. **రాజకీయ ఉద్యమం** ప్రేమ్మాట మేహలి. **రాజకీయ**

కార్యకర్త ప్రేమ్మాట కెలసారి. **రాజకీయ కార్యకలాపం** ప్రేమ్మాట పనిమారం. **రాజకీయ ఖైదీ** ప్రేమ్మాట మస్తరి. **రాజకీయ చర్య** ప్రేమ్మాటి చైది. **రాజకీయ జీవితం** ప్రేమ్మాట బ్రదిమానం. **రాజకీయ తీర్మానం** ప్రేమ్మాట తీర్మానం. **రాజకీయ నాయకుఁడు** ప్రేమ్మాటి. సా.మా. ప్రేమ్మాట పరికాను. **రాజకీయ నాయకురాలు** ప్రేమ్మాటి. సా.మా. ప్రేమ్మాటిత, ప్రేమ్మాట పరికానిత. **రాజకీయ నిర్ణయం** ప్రేమ్మాట నేటు. **రాజకీయ పగసాధింపు** ప్రేమ్మాట పగఁదీర్చుకోలు. **రాజకీయ పక్షం** ప్రేమ్మాట ఏటం. **రాజకీయ పటం** ప్రేమ్మాట మేరతేనం. **రాజకీయ పరిష్కారం** ప్రేమ్మాట విడఁద్రెంపు. **రాజకీయ ప్రకటన** ప్రేమ్మాట చాటన. **రాజకీయ ప్రతిస్పందన** ప్రేమ్మాట మారుచైది. **రాజకీయ ప్రచారం** ప్రేమ్మాట వాపఱపం. **రాజకీయ భావజాలం** ప్రేమ్మాట మెదలాది. **రాజకీయ రంగం** ప్రేమ్మాట చేబైలు. **రాజకీయ రహస్యం** ప్రేమ్మాట గుట్టు. **రాజకీయ వ్యవహర్త** ప్రేమ్మాట మెల్గరి. **రాజకీయ వ్యవహారం** ప్రేమ్మాట మెలఁగరం. **రాజ-కీయ వ్యూహం** ప్రేమ్మాట మోహరం. సా.మా. ప్రేమ్మాట ఎత్తుగడ. **రాజ-కీయ సభ** ప్రేమ్మాట ఓలగం/ ఓల్గం. **రాజకీయ సమా-వేశం** ప్రేమ్మాట ప్రోఁకం. **రాజకీయ సిద్ధాంతం** ప్రేమ్మాట కడఁదేల్మి. **రాజకీయ హింస** ప్రేమ్మాట కాటియ.

రాజకీయీకరించు (to politicize) ప్రేమ్మాటించు. **రాజకీయీకరణ** (politicization) ప్రేమ్మాటన. సా. మా. ప్రేమ్మాటింపు. **రాజకీయీకృతం** (politicized) ప్రేమ్మాటిదం.

రాజకుటుంబం (royal family) రా-లెంబి.

రాజకుమారుఁడు (prince) ఱేనాత. **రాజకుమార్తె** (princess) ఱేనామి.

రాజకోట రా-కోట.

రాజగృహం (royal mansion or castle) పటారు. సా.మా. పటారం.

రాజ ఖడ్గం రాకత్తి. సా.మా. రా-కటారి.

రాజతుల్యుఁడు రాసాటి. సా.మా. రాసరిసాటి.

రాజదండం రాలాతం. సా.మా. రాకోల.

రాజ దూషకుఁడు రాదూఱువు. **రాజ దూషణ** రాదూఱు. సా.మా. రాయాడిక.

రాజద్రోహం రా-చేఁతఱికం. **రాజద్రోహి** రా-చేఁతఱి.

రాజద్వేషం రా-కంటు. సా.మా. రాకంటగం.

రాజద్వేషి రా-కంటరి.

రాజధనం రామొల్లం. సా.మా. రాపైకం, రానెల్గ.

రాజధర్మం రాపాటి. సా.మా. రా-పొసవు.

రాజధాని (capital) రాప్రోలు. **రాజధాని ప్రాంతం** రాప్రోలి ఏఱువ.

రాజనర్తకి రా-సిందిత.

రాజ నిర్ణేత (king–maker) రానేటరి.

రాజనీతి (statecraft) ఏలుసోయి.

రాజనీతిశాస్త్రం (political science) ఏలెర్మి. **రాజ-నీతిశాస్త్రజ్ఞుఁడు** (political scientist) ఏలెర్మివాను. **రాజనీతిశాస్త్ర రచయిత** (author of political sci–ence) ఏలెర్మికాను.

రాజ నౌక రాయోడ. సా.మా. రాకలం.

రాజ నౌకాదళం రా-కలమాది.

రాజ పక్షం రాజట్టు. **రాజ పక్షీయుఁడు** రాజట్టరి.

రాజపదవి రాక్రేణి.

రాజ పరివారం (royal retinue) రాతోయం. **రాజ పరివారస్థుఁడు** రాతోయవాను.

రాజ పరోఽక్షం రా-యెడవాటం.

రాజ పీఠం రా-మిరుందం.

రాజ పురోహితుఁడు రా-మిడియారి.

రాజపోషణ (royal patronage) రాప్రోది, రాప్రోదింపు.

రాజపోషితం, **రాజపోషితుఁడు**, **రాజపోషితురాలు** రాప్రోదివాను.

రాజ ప్రతినిధి (regent) రా-పనుప. సా.మా. రా-పన్ప.

రాజబంధువు రా-చుట్టం. **రాజబాంధవ్యం** రా-చుట్టఱికం.

రాజభవనం/ రాజసౌధం (castle) రా-సపారం.

రాజభక్తి రా-నెరిమ.

రాజభయం/ రాజభీతి రా-జంకు.

రాజభీతుఁడు రా-జంకువు. సా.మా. రా-జంకరి.

రాజభాష (official language) రా-నుడి. సా.మా. రా-వాయరం.

రాజభోజనం రాయోమటి. సా.మా. రా-మెసవం.

రాజమకుటం (crown) రా-తపారు, రా-తపారం. **రాజ-మకుట ధారణ** రా-తపార తాల్పన. **రాజ మకుటధారి** రా-తపార తాల్పు. సా.మా. రా-తపారి, **రా**-తపారవాను.

రాజమతం (official religion) రా-కొల్వలి.

రాజమర్యాదలు రా-మేరికలు.

రాజమార్గం (thoroughfare) రాదారి. సా.మా. రా-త్రోవ, రావాళియం, ఉక్కళం.

రాజమైత్రి రాచెలిమి, రాచెల్మి. సా.మా. రానంటు, రానేయం, రానెయ్యం.

రాజముద్ర (royal seal) రాహత్తు.

రాజముద్రాంకితం రా-హత్తిదం.

రాజయోగం (జ్యోతిష్యంలో) ఱేరావిదం.

రాజయోగి (యోగశాస్త్రంలో) రా-క్రయ్య. రా-క్రయ.

రాజరక్షణ రాకాఁపు. సా.మా. రా-కాఁపుదల.

రాజరాజు (emperor) చూ. చక్రవర్తి.

రాజర్షి రా-వరల. సా.మా. రా-వర్ల.

రాజలక్షణం రా-తీర్తేను.

రాజలాంఛనాలు/ రాజచిహ్నాలు (royal paraphernalia) రా-వావిరాలు.

రాజవంశం (dynasty) రా-కందోలి.

రాజ విధేయుఁడు రా-లోఁగరి.

రాజ విరోధి/ / రాజ శత్రువు రా-మార్తుఁడు. సా.మా. రా-సూడు, రా-గొంగ.

రాజ వ్యతిరేకి రాయెదిరి.

రాజవేషం రా-కోలం.

రాజ వైమానిక దళం రా-వించలిగం.

రాజశాసనం రాకట్టడి.

రాజశేఖరుఁడు/రాజశ్రేష్ఠుఁడు రామేటి. సా.మా. రా-మిన్న, రా-మీసరుఁడు.

రాజ సఖుఁడు ఱేని చెలికాఁడు. సా.మా. రా-నేయుఁడు, రా-నేస్తుఁడు.

రాజ సన్నిధి/ రాజ సమక్షం ఱేని పజ్జ. సా.మా. ఱేని మ్రోలు, ఱేని కురంగలి.

రాజసభ రాయోలగం, రాయోల్గం.

రాజ సముఁడు చూ. రాజతుల్యుఁడు

రాజ దర్బారు ఱేని కొలువుకూటం.

రాజ ఆస్థానం రా-హజారం.

రాజ సభాసదుఁడు రాయోల్గరి. సా.మా. రాయోల్గ-వాను.

రాజ సమ్మానం రా-పరిమేటన. **రాజ సమ్మానపాత్రుఁడు** రా-పరిమేటనపాదు. **రాజ సమ్మానితుఁడు** రా-పరిమేటి-దుఁడు.

రాజ సహాయం ఱేని బాసట.

రాజ సింహాసనం (throne) రాసతిమాను.

రాజసం హవాణం. **రాజస గుణం** హవాణ తనరం. **రాజస ప్రదర్శన** హవాణ చూపకం. **రాజస భంగిమ** హవాణ హోయిక.

రాజ సంబంధమైన (royal) రాయోక, రాయోకం.

రాజ సంబంధీకుఁడు రాయోకరి. సా.మా. రావాను.

రాజ సంస్థానం రా-హజారం.

రాజసేవ రా-వరవ. **రాజసేవకుఁడు** రా-వరవుఁడు. **రాజ-సేవకురాలు/ రాజసేవిక** రా-వరవిక.

రాజ సైనికుఁడు రా-లెంక, రా-లెంకవాను.

రాజ సైన్యం రా-లెంకోరు

రాజస్త్రీ రా-పైదలి. సా.మా. రాజాన, రాయుగ్మలి.

రాజస్వం (revenue) రా-మొల్లం. **రాజస్వ విభాగం** (revenue department) రా-మొల్లపు లోవీటు.

రాజహంస రా-సెఱియ.

రాజాగ్రహం రా-కనల్, రా-కనలు. సా.మా. రాకిన్క. **రాజాగ్రహపాత్రుఁడు** రా-కనల్పాదు. సా.మా. రాకిన్క-పాదు.

రాజానుగ్రహం రా-సాకతం **రాజానుగ్రహ పాత్రుఁడు** రా-సాకతపాదు.

రాజాజ్ఞ రాముదల. సా.మా. రాయుత్తర్వు. **రాజాజ్ఞా బద్ధుఁడు** రా-ముదల ఠవణి.

రాజాంగీకారం/ రాజామోదం రా-మ్మైకోలు. **రాజామోది-తం** రా-మ్మైకోలిదం.

రాజాదరం రా-నెమ్మి. **రాజాదర పాత్రుఁడు** రా-నెమ్మి-పాదు.

రాజాన్నం రాయోమటి.

రాజాంతఃపురం (royal harem) రాయాండ్రిలి. **రాజాంతఃపుర ప్రవేశం** రాయాండ్రిలి సోరణ.

రాజాంతరంగికుఁడు/ రాజాప్తుఁడు రాయనుంగు.

రాజాదనం[1] (Trema orientalis) మోరటి చెట్టు. చూ. ప్రియాళం.

రాజాదనం[2] చూ. క్షీరికా వృక్షం.

రాజాశ్రయం రాప్రాపు. సా.మా. ఱేని ప్రాపు, రానీడిలి.

రాజాశ్రిత వర్గం రాప్రాపరిగం.

రాజాశ్రితుఁడు రాప్రాపరి.

రాజిల్లు వెలుఁగొందు, వెల్గొందు. సా.మా. వరలు వ్రాలు

గమనిక : 'రాజిల్లు' లోని మూలధాతువు తెలుఁగులోని 'రాజు కొను' అయి ఉండాలి. సంస్కృతం నుంచి తీసుకున్నవాటికైతే సాధారణంగా 'ఇంచు' ప్రత్యయం చేరుతుంది. అయితే ఇది–వరకు చాలామంది 'రాజిల్లు'ని తత్సమంగానే భావించి ప్రయో గించారు.

రాజీ (compromise) ఒగ్గరం. **రాజీ కుదుర్చు** ఒగ్గరం కుదుర్చు. **రాజీపడు** ఒగ్గరపడు. **రాజీలేని** (uncompromising) ఒగ్గరమాలు. **రాజీలేనితనం** ఒగ్గరమాలిక. సా.మా. ఒగ్గరలేమి.

రాజీనామా (resignation) కేడన. **రాజీనామా చేయు** కేడన చేయు. సా.మా. కేడించు. **రాజీనామా పత్రం** కేడనాంకు. **రాజీనామా చేయఁబడ్డ** పదవి కేడిదం. **రాజీనామా చేసినవాఁడు** కేడనారి.

గమనిక : 'రాజీ, రాజీనామా' రెండూ తెలుఁగు కావు.

రాజు (king) ఱేఁడు. సా.మా. ఏలిక, పరిదొర, పరేలు, పరేల్, పరేలిక, ఎకిమీఁడు, మన్నీఁడు, పారివాను, పారివాన్.

రాజోచితం ఱేని-సరి

రాజోద్యోగం/ రాజోద్యోగి రాకొలువు, రాకొల్వు.

రాజ్యం (kingdom) మన్నియం. సా.మా. మన్నెం, మనియం, మన్యం.

రాజ్యచిహ్నం (state emblem) మన్యమార్కలి.

రాజ్యపాలకుఁడు (governor) ఏలువాను, ఏల్వాను.

రాజ్యపాలన మన్యపు ఏల్బడి.

రాజ్యపోషణ (state patronage) మన్య(పు) ప్రోది. సా.మా. మన్య(పు) ప్రోదింపు.

రాజ్యపోషితం, **రాజ్యపోషితుఁడు**, **రాజ్యపోషితురాలు** మన్య ప్రోదివాను.

రాజ్యభ్రష్టత తపార-వాలిక. **రాజ్యభ్రష్టుఁడు** తపార-వాలువు.

రాజ్యరహితుఁడు (stateless) సీమలేమరి. **రాజ్యరాహిత్యం** సీమలేమి.

రాజ్యహింస (state violence) మన్యకాఱియ. సా.మా. మన్నెకాఱియ.

రాజ్యస్థానం (జ్యోతిష్యంలో - సాధారణంగా పదో ఇల్లు**)** ఏలునెలవు, ఏల్నెలవు.

రాజ్యాంగం (constitution) మన్యకట్టు. సా.మా. మన్నెకట్టు. **రాజ్యాంగ అధికరణం** (article of the constitution) మన్యకట్టి మిడివ్రాసు. **రాజ్యాంగ అధికారి** (costitutonal functionary) మన్యకట్టి కెలసకాను. **రాజ్యాంగ ఆవిష్కరణ** మన్యకట్టి ఏరుకొల్పు/ ఏరుకొల్పన. **రాజ్యాంగ ఆవిష్కర్త** మన్యకట్టి ఏరుకొల్పరి. **రాజ్యాంగ ఉల్లంఘన** (violation of the constitution) మన్యకట్టి జవదాఁటు. **రాజ్యాంగ చట్టం** (constitutional law) మన్యకట్టి చట్టం. **రాజ్యాంగ చట్రం** (constitutional framework) మన్యకట్టి చట్రం. **రాజ్యాంగ ట్రిబ్యునల్** (constitutional tribunal) మన్యకట్టి తగవిలి. **రాజ్యాంగ ధర్మాసనం** (constitutional bench) మన్యకట్టి తీర్పరం. **రాజ్యాంగ నిబంధన/ నియమం** (constitutional rule) మన్యకట్టి చౌకట్టు. **రాజ్యాంగ నిర్మాణం** మన్యకట్టి పేర్పు. **రాజ్యాంగ నిర్మాత** మన్యకట్టి పేర్పరి. **రాజ్యాంగ నిర్దేశం** (constitutional directive) మన్యకట్టి క్రేఁజూపం. **రాజ్యాంగ న్యాయశాస్త్రం** (constitutional law) మన్యకట్టి పాటిగం. **రాజ్యాంగ పదవి** (constitutional office) మన్యకట్టి ఐమి. **రాజ్యాంగ పరిషత్తు** మన్యకట్టి మావటం. **రాజ్యాంగ పరిషద్ అధ్యక్షుఁడు** మన్యకట్టి మావట(పు) ఎకిమీను. **రాజ్యాంగపరిషద్ భవనం** మన్యకట్టి మావట సపారం. **రాజ్యాంగ పరిషత్ సభ్యుఁడు** మన్యకట్టి మావట పాతి/ పాతీ. **రాజ్యాంగ పరిషత్ సమావేశం** మన్యకట్టి మావటపు కలఁజేరం. **రాజ్యాంగ ప్రతి** మన్యకట్టి మారుక. **రాజ్యాంగ ప్రతిపత్తి** (consti-

tutional status) మన్యకట్టి సపాట. **రాజ్యాంగ ప్రతి-ష్టంభన** (constitutional breakdown) మన్యకట్టి ఎడగల్లు. **రాజ్యాంగ ముసాయిదా** (draft constitution) మన్యకట్టి చితం/ చితాంకు. **రాజ్యాంగ వ్యవస్థ** (constitutional system) మన్యకట్టి అమరం. **రాజ్యాంగ సంబంధమైన** (constitutional) మన్యకట్టి. **రాజ్యాంగ సంస్థ** మన్యకట్టి మైతి. **రాజ్యాంగసూత్రం** (constitutional principle) మన్యకట్టి కటిమి. **రాజ్యాంగ హామీ** (constitutional guarantee) మన్యకట్టి కానమ్మిక.

రాజ్యాంగాతీతం మన్యకట్టాతలి.

రాజ్యాంగేతర అధికారం (extra-constitutional power) మన్యకట్టాతలి మణియం. **రాజ్యాంగేతర చర్య** (extra-constitutional action) మన్యకట్టాతలి చైది. **రాజ్యాంగేతర పదవి** (extra-constitutional office) మన్యకట్టులాతి క్రేణి. **రాజ్యాంగేతర శక్తి** (extra-constitutional element) మన్యకట్టులాతి బ్రోము. **రాజ్యాంగేతర సంస్థ** (extra-constitutional institution) మన్యకట్టులాతి మైతి.

రాజ్యాభిషేకం టేనిక నెటోల. సా.మా. మన్య(పు) కై-నీటు.

రాజ్యేతరం (non-state) మన్యలాతి. సా.మా. అక-మన్యాప. **రాజ్యేతర పాత్రధారి** (non-state actor) మన్యలాతి సాతవాను.

రాణి (queen) రాయణ్ణి. సా.మా. రాసాని.

రాణివాసం (harem, seraglio) ఆండ్రిలి, ఆండ్రిలిఁ-గాఁపం.

రాత్రి (night) రే, రేయి. సా.మా. రేతిరి

రాత్రించరం (nocturnal) రేతియం, రేత్యం. సా.మా. రేతిరం, రే-మనీకి.

రాదారి (highway) రాత్రోవ.

గమనిక :- ఇది నిండా తెలుఁగుమాటయే. కొందఱు చెబు-తున్నట్లుగా ఉర్దూలోని 'రాహ్' ని మఱియు తెలుఁగులోని 'దారి' నీ కలపఁగా వచ్చిన మాట కాదు. ఇందులోని 'రా' అనే మాట 'ఱేఁడు' శబ్దానికి సమాసరూపమైన 'రా-' ప్రత్యయమే తప్ప మఱొకటి కాదు. రాజమార్గమని దీని అర్థం.

రాద్ధాంతం యాగీ.

రామణీయకం చూ. రమణీయత.

రాయబారం (delegation, mission) రా-పనుపం, రా-పన్పం.

రాయబారి (emissary) రా-పనుప, రా-పన్ప.

రాయితీ (concession) వసిలింపు.

రారాజు చూ. చక్రవర్తి.

రాశి[1] (heap) ప్రోఁగు. సా.మా. ప్రోవు, కుప్ప, కుఱుకు, కువ, కువ్వ, కొణిగె, తిట్ట, తెమ్మ, దోఱ, కుఱుకు, లొద్ద, వామి, లప్ప, లంప.

రాశి[2] (constellation - జ్యోతిష్యంలో) వామి. సా.మా. లోద. **రాశి తత్త్వం/ రాశి స్వభావం** లోదాలుడి. **రాశినాథుఁడు** లోదేలు. **రాశిఫలం** లోద-పంట, లోద-పంటకం.

రాశులు కొల్లలు, కోకొల్లలు. **రాశులుగా** కొల్లలుగా.

రాష్ట్రం (a province or constituent state) లోనాడు. సా.మా. లోసీమ. **రాష్ట్రంలో శాంతిభద్రతలు** (law and order in the state) లోనాటి పైల-నెమ్మనాలు.

రాష్ట్ర గవర్నర్ (state governor) లోనాటి ఏలువాను. **రాష్ట్ర గీతం** (state anthem) లోనాటి పాట. **రాష్ట్ర గౌరవం** లోనాటి పేర్మి. **రాష్ట్రచిహ్నం** (state symbol) లోనాటి గుర్తు/ మార్కలి. **రాష్ట్రజంతువు** లోనాటి పసరం. **రాష్ట్ర చట్టం** (state law) లోనాటి చట్టం. **రాష్ట్ర జనాభా** లోనాటి పరియం. **రాష్ట్ర నిధులు** లోనాటి రోవాములు. **రాష్ట్రపక్షి** లోనాటి పిట్ట/పులుగు. **రాష్ట్రపతి** (president) ఎకిమీను. సా.మా. నాడెకిమీను. **రాష్ట్ర పరిధి** (state jusrisdiction) లోనాటి మణేమేర. **రాష్ట్రపార్టీ** లోనాటి ఏటం. **రాష్ట్రపౌరసత్వం** (state citizenship) లోనాటి పరీనికం. **రాష్ట్ర పౌరుఁడు** (state citizen) లోనాటి పరీను. **రాష్ట్రప్రజలు** లోనాటి మంది. **రాష్ట్ర ప్రతిష్ఠ** లోనాటి నెగడ్డ. **రాష్ట్రప్రభుత్వం** (state government) లోనాటి దొరతనం. **రాష్ట్ర మంత్రి** (state minister) లోనాటి ప్రెగడ. **రాష్ట్ర మంత్రివర్గం** (state cabinet) లోనాటి సెసారిగం. **రాష్ట్ర ముఖ్యమంత్రి** (state chief minister) లోనాటి వంచప్రెగడ. **రాష్ట్ర శాసనమండలి** (state legislative council) లోనాటి చట్టమావటం. **రాష్ట్ర శాసనసభ** (state assembly) లోనాటి చట్టోలగం. **రాష్ట్రసంపద** లోనాటి కలిమి. **రాష్ట్ర సచివాలయం** లోనాటి వరవాణం. (state secretariat) **రాష్ట్ర సరిహద్దు** లోనాటి ఎల్ల. **రాష్ట్రసంపద** లోనాటి కలిమి. **రాష్ట్ర సంస్థ** లోనాటి మైతి. **రాష్ట్ర సరిహద్దులు** లోనాటి ఎల్లలు. **రాష్ట్ర స్థాయి** (state level) లోనాటి మట్టం. **రాష్ట్ర హక్కులు** లోనాటి తార్ములు. సా.మా. లోనాటి తారిమీలు.

రాష్ట్రాదాయం లోనాటి రాఁబడి. **రాష్ట్రాధికారాలు** లోనాటి మణియాలు. **రాష్ట్రాధికారి** లోనాటి మణియారి. **రాష్ట్రాభిమానం** లోనాటి కూటిమి. **రాష్ట్రాభిమాని** లోనాటి కూర్మివాను. **రాష్ట్రాభివృద్ధి** లోనాటి ప్రెంపు.

రాష్ట్రిక చూ. బృహతి.

రాహిత్యం లేమి. సా.మా. మాలిక, మాలకం.

రాహు అనుగ్రహం మాతి సాకతం. **రాహుగ్రహం/ రాహువు** మాతి. సా.మా. మాతివిన్నరం, మాయివాను. **రాహుగ్రస్తం** మాతిమాటి. రాహు జపం మాతి అలవల్లె. **రాహు అంతర్దశ** మాతి లోఁదాపిక. **రాహు ప్రభావం** మాతి హత్తరం. **రాహు మహాదశ** మాతి ప్రెందాపిక. **రాహు యుతి** మాతి కూటమి. **రాహు విదశ** మాతి బైతాపిక. **రాహు సూక్ష్మదశ** మాతి నులితాపిక. **రాహు స్తోత్రం** మాతి కైవారం.

రి

రిక్తహస్తం వట్టి చేయి.

రిజిస్టర్ లావణం. **రిజిస్టర్ చేయు** లావణించు. **రిజిస్ట్రేషన్** లావణింపు. **రిజిస్ట్రార్** లావణకాను. **రిజిస్ట్రార్ ఆఫీస్** లావణకూటం. **రిజిస్టర్డ్ డాక్యుమెంట్** లావణాంకు.

రిపుల్స్ (చెఱువులో గుండ్రంగా ఏర్పడే చిన్న చిన్న అలలు) తళ్ళు.

రిమోట్ మారుమూల, మార్మూల.

రిమోట్ కంట్రోల్ ఎడమీటం.

రియల్ ఎస్టేట్ నికమాన్యం. **రియల్ ఎస్టేట్ కంపెనీ** నికమాన్య పదువం. **రియల్ ఎస్టేట్ వెంచర్** నికమాన్య పూనుకోలు. **రియల్ఎస్టేట్ వ్యవహారం** నికమాన్య మెలఁగరం. **రియల్ ఎస్టేట్ వ్యాపారం** నికమాన్యపు అంకోలు **రియల్ ఎస్టేట్ వ్యాపారి** నికమాన్యపు అంకోలరి.

రివాజు (norm) పరిపాటి. సా.మా. అలనోజ.

గమనిక : 'పరిపాటి' ని సంస్కృతంగా భావిస్తున్నారు చాలా మంది. సామాన్యులే కాదు, కొమ్ములు తిరిగిన పండితులు కూడా. ఇది ఈనాటి పొఱపాటు కాదు. మహాకవి శ్రీనాథుఁడి కాలం నుంచీ – బహుశ ఇంకా అంతకన్న ముందునుంచే ఉన్నట్లు కనిపిస్తున్నది. ఎంతగా అంటే – ఈమాట అన్ని

సంస్కృత నిఘంటువులలోకి ఎక్కేసింది కూడా. ఇదొక్కటే కాదు, ఇలా 'పరి' తో మొదలయ్యే తెలుఁగుమాటలన్నిటినీ సంస్కృతంగా పొఱపడడం జరుగుతోంది. సంస్కృతంలో 'పరి' అనే ఉపసర్గ ఉండడం వల్లా, ఆ ఉపసర్గతో చాలా మాటలు ఆ భాషలో ఉండడం వల్లా !! తెలుఁగులో కూడా ఒక 'పరి' ఉంది. అయితే దాని అర్థం 'ప్రజలు' అని. సంస్కృత 'పరి' కి అర్థం చుట్టూతా అని ! తెలుఁగు 'పరి'కీ పరస, వలస, పఱత, వఱద మొదలైన వేఱే తెలుఁగు మాటలకీ సంబంధం ఉంది. పరిపాటి అనేది 'పరి + పాటి' అనే రెండు తెలుఁగుమాటల సమస్త రూపం. 'జనన్యాయం, జనధర్మం, జన సంప్రదాయం' అని దీని అర్థం. ఈ 'పాటి'యే గోదావరి జిల్లాల వాడుకలో 'పాడి'గా మారి ఆ రూపంలోనే అక్కణ్ణుంచి మిగితా ప్రాంతాల క్కూడా ప్రాఁకింది.

రిసెప్షన్ ఎదుర్కోలు. **రిసెప్షన్ కౌంటర్** ఎదుర్కోలు సలప/ సల్ప.

రిఫర్ చేయు[1] (to refer a book etc) ఆచూకించు.

రిఫర్ చేయు[2] (కేసు అప్పగించు) చేకొల్పు.

రీ

రీతి (way, method, type, genre) చొప్పు. సా. మా. ఓజ జోక రేవ, పగిది, పవిది, పోడిమి, బంగి, వన్నువ, వైనం, సవతు.

రు

రుగ్మత (ailment) జబ్బు. సా.మా. తెగులు, తెవులు, త్యాలు, నలఁత, నలఁకువ, నోవు, కుసకుస, కుసారం.

రుచకం చూ. మాతులుంగకం.

రుచి (taste) చవి. సా.మా. దౌరు. **రుచికరం/ రుచ్యం** చవింపు. **రుచించు** నచ్చు. సా.మా. ఇంచు, కూర్చు, ననుచు, నంచు.

రుజువు (evidence, proof) మూదలి. **రుజువుచేయు** మూదలించు.

గమనిక : 'రుజువు' తెలుఁగూ కాదు, సంస్కృతమూ కాదు.

రుద్రాక్ష ముక్కంటిపూస. **రుద్రాక్షమాల** ముక్కంటి పూసల దండ.

రుమాలు చేవలువ.

గమనిక : 'రుమాల్' తెలుఁగు కాదు.

రుసుము (fees) సస్కాను.

గమనిక : 'రుస్మ్/ రుసుమ్' తెలుఁగు కాదు.

రూ

రూఢి (definite) నిక్కరం. **రూఢి అగు** నిక్కరమగు. **రూఢిచేయు** (to confirm) నిక్కరించు.

రూపకం చూ. నాటకం.

రూపకల్పన(designing, design) **రూపకల్పన చేయు** (to design) కాగీటు. **రూపకల్పయిత** (designer) కాగీటరి.

రూపకాలంకారం (metaphor) అంటస పాటన.

రూపం/ రూపు (form) కానువు. సా.మా. పొడ.

రూపధారి/ రూపి కానువ, కానువరి.

రూపు చెడు (to get disfigured) కానువు చెడు.

రూపుఁదాల్చు కానువుఁ దాల్చు. **రూపుమాపు** కానువు-మాపు. **రూపుమాయు** కానువు మాయు.

రూపురేఖలు కౌరుగానువులు.

రె

రెటీనా కందెఱ.

రెస్టారెంట్ మెసవిలి.

రే

రేఖ (line) గీత. సా.మా. గీటు, గెఱ, గిరి, చాఱ, తాలిక, సాఱిక.

రేఖాంశం (longitude) పొడసాఱిక.

రేఖాగణితం (geometry) గీతాది. **రేఖాగణిత ఆకారం** (geometrical shape) గీతాది మైగిరి. **రేఖాగణిత గుణీకరణం** (geometrical progression) గీతాది హెచ్చువేత.

రేఖాచిత్రం (line drawing) గీతల బొమ్మ సా.మా. గీయకం.

రేఖాపటం (graph) గడియాంకు.

రేఖేయం (linear) గీతసరి. **రేఖేయ జనపదం** (linear habitation ఒక దారి వెంట గానీ, ఏటి వెంట గానీ పొడవుగా పెంపొందిన పల్లె) గీతసరి కొఱలకం.

రేచకం ఊర్చిక. **రేచితం** ఊర్చిదం.

రేచకి చూ. హరీతకి.

రేచని చూ. త్రిపుట.

రేట్ వెసవాటం.

రేణుక ఎల్లమ్మ.

రేణుకాలయం ఎల్లమ్మ గుడి.

రేణువు (particle) పిసరు. సా.మా. అలంతి, రవ, రవ్వ, నలుసు.

రేతః పతనం ఓరిదపాటు. సా.మా. సాడుపాటు. **రేతస్సు** (sperm) సాడు. సా.మా. ఓరు, ఓరిదం. **రేతః స్ఖలనం** (ejaculation) ఓరు సీపన. సా.మా. సాడుసీపన. **రేతస్సు స్ఖలించు** (to ejaculate) ఓరిదం సీపించు. చూ. వీర్యం.

రేఫం/ రేఫ రయన్ను.

రేవంతుఁడు (గుఱ్ఱాలవాఁడు) గులప. సా.మా. వారువకాను, వార్వకాను.

రేవతీ నక్షత్రం కడచుక్క.

రేవుపట్నం (port-town, port-city) రేవూరు. సా.మా. రేవుప్రోలు.

రై

రైతు (farmer) అరకాను. సా.మా. సాఁగుకాను. **రైతు బడ్జెట్** అరకాను రో-పన్నకం. **రైతు సంక్షేమం** అరకానుల బాగు/ బావునికి/ బావున్కి. **రైతు సంఘం** అరకాను(ల) కూటం. **రైతు సమస్యలు** అరకాను కైపదాలు. **రైతుల ఆందోళన** అరకానుల అలజడి.

రైలు (train) పన్ని. **రైలు పట్టాలు** పన్నిపట్టాలు. **రైలు బండి** పన్నిబండి. **రైల్ బోగీ** పన్ని ప్రెందువ. **రైల్వే** పన్నియోరు. **రైల్వే అధికారి** పన్నియోరు మణియారి. **రైల్వే ఉద్యోగి** పన్నియోరు కొలువరి. **రైల్వే ఎంజినీరు** పన్నియోరు మరకాను. **రైల్వే కాలనీ** పన్నియోరు పంచాది. **రైల్వే జోన్** పన్నియోరు ఏఱువ. **రైల్ టిక్కెట్టు** పన్ని కేవు. **రైల్వే డివిజన్** పన్నియోరు వీటుక. **రైల్వే ప్రాజెక్టు** పన్నియోరు చేపట్టు. **రైల్వే సంస్థ** పన్నియోరు మైతి. **రైల్వే స్టేషన్** పన్ని ఆఁగాణం. **రైల్వే హాస్పిటల్** పన్నియోరు వాసిలి.

రొ

రొక్కం/ రొక్కం (cash) పైకం.

రొట్టె (bread) చాపట్టు.

గమనిక : రొక్కమూ, రొట్టే – రెండూ తెలుఁగు కావు.

రో

రోగం (disease) చూ. రుగ్మత. **రోగ చికిత్స** జబ్బుమాన్పం. సా.మా. త్యాలి మాన్పం. **రోగ కారకం** త్యాలుకాను. **రోగకారక క్రిమి** (pathogen) జబ్బు-పుట్ర. **సా.మా**. త్యాలి పుట్ర. **రోగ కారక వాతావరణం** జబ్బుకరోలి. సా.మా. త్యాలి కరోలి. **రోగ తీవ్రత** జబ్బు తీండ్రం. **రోగ నిదానం/ రోగ నిర్ణయం** (diagnosis) నోవెఱుకువ. **రోగ నివారణ** (prevention) జబ్బాఁ-పకం. సా.మా. త్యాలాఁపకం. సా.మా. నోవాఁపకం, మున్నాఁపకం.

రోగ నివారణౌషధం (prophylactic/ preventive medicine) మున్నాఁపక మందు.

రోగ లక్షణం (symptom) పొటమరం.

రోగస్థానం (జ్యోతిష్యంలో – ఆఱు, ఎనిమిది, పన్నెండు సంఖ్య గల ఇళ్ళు) నోవి నెలవు.

రోగి/ రోగగ్రస్తుఁడు/ రోగ పీడితుఁడు/ (patient) నోవరి. సా.మా. నలఁతరి, జబ్బురెంచ, తెవులుగొంటు.

రోచన వృక్షం చూ. కూటశాల్మలి.

రోజు (day) నాడు. **రోజురోజుకీ** నానాటికీ. **రోజువారీ** నాడు-సరి.

రోజూ (daily) నానాడూ.

గమనిక : 'రోజు' తెలుఁగు కాదు.

రోడ్డు రెండోవ.

రోదన ఏడుపు, ఏడ్పు. సా.మా. అలదురు, ఉమ్మలిక, ఒఱలిక, కుమారం, కుములుడు, కుసులం, చూకురు, క్రందు, దావంతం, పనవు, పనవిక, పొగిలిక, పొగులు, మనికితం, వంత, వందురు, వనట, వాచారకం, వాచారిక, వాపోక, సళి, ఱోలిక. **రోదనధ్వని** ఏడ్పుమొరసం.

రోదించు (to weep, to sob) ఏడ్చు. సా.మా. అల-దురు, ఉమ్మలించు, ఒఱలు, కుమారిలు, కుములు, కుసులు, చూకురు, క్రందు, దావంతపడు, పనవు, పొగులు, మనికితపడు, వందు, వందురు, వాచారు, వాపోవు, ఱోలు.

రోదసి[1] చూ. కచ్చుర.

రోదసి[2] (space) వెలిమిన్ను. సా.మా. వెలిమిన్, మిన్ను. మిన్, మినుబైలు, మిన్నైలు.

రోదసీ పరిశోధన (space exploration) మింటి నెమ కాటం. సా.మా. మిన్నెమకాటం, మిన్నెమకాట, మిన్నె-మకు. **రోదసీ పరిశోధకుఁడు** (space explorer) మిన్నెమకారి. **రోదసీ పరిశోధనశాల** (space research centre) మిన్నెమకిలి. **రోదసీ ప్రయోగం** (space launch) మిన్-ఎసేటు. సా.మా. మిన్నెసేటు. **రోదసీ యాత్రికుఁడు** (space traveler) మిందెర్లవాను. **రోదసీ వేషం** (space suit) మినుబారిసం. సా.మా. మిన్-బారిసం, మినుసాతు, మిన్సాతు. **రోదసీనౌక** (space–ship) మిన్నోడ. **రోదసీ యాత్ర** (space travel) మిన్-దెర్లం. **రోదసీ వస్తువు** (space object) మిను-వందం. సా.మా. మిన్వందం. **రోదసీ స్టేషన్** (space station) మిన్-ఆఁగాణం. **రోదసీ వాహనం** (space vehicle) మిను-హుమాయి. సా.మా. మిన్-హుమా.

రోమం (hair) నెఱి. **రోమకూపం** (hair follicle) నెఱి . **రోమరోమాన** నెఱి-నెఱినీ.

రోమాంచం (horripilation) గగుర్పాటు, గగుర్పొ-డుపు గగ్గురుపాటు. సా.మా. గగురం, జలదరం, **రోమాంచకం/ రోమాంచితం** గగురకాను. సా.మా. గగు-ర్పొడుపు, జలదరకాను. **రోమాంచితుఁడు** గగురవాను, గగుర్వాను. సా.మా. గగుర్పాటి, జలదరి.

రోమావళి ఆరు. సా.మా. నెఱిజొంపం.

రోమోత్పాటని (tweezers – వెంట్రుకల్ని ఊడఁబీకే సాధనం) తంటసం.

రోషం కోఱడం. సా.మా. బామం, పుస్సు. **రోషగాఁడు** కోఱడవాను. సా.మా. బామారి, పుస్సుమారి. **రోషపూరితం** కోఱడాప. సా.మా. కోఱడ నింటం. **రోషించు** కోఱడించు. సా.మా. బామారించు, పుస్సుగొను.

రోహిణి చూ. కటువు[1].

రోహిణీ నక్షత్రం బండిమిలారం.

రోహితం (వంకరగా కాక సురసూటిగా ఏర్పడ్డ అఱివిల్లు) కొరడు.

రోహితకం/ రోహివృక్షం (Erythrina stricta) ముల్లు మోదుగచెట్టు .

రౌ

రౌతు (equestrian- గుఱ్ఱమెక్కి తిరిగేవాఁడు) వారువాను, వార్వాను.

రౌద్రం బైడాలం. **రౌద్రపూరితం/ రౌద్రాత్మకం** బైడాల నింటం. **రౌద్రరసం** బైడాల నెఱిహ.

ర్యా

ర్యాంక్ కంగవం. **ర్యాంక్ హోల్డర్** కంగవి.

ర్యాంప్ (ramp) సారువ.

లీ (rally) మెరవణి.

ల

లంగరు (anchor) తలగం, తల్గం. **లంగరు వేయు** తలగం వేయు.

లంగోటా/ లంగోటి (బరువు పనులు చేసేటప్పుడు మగవారు కట్టుకునే ఒక తెఱఁగు క్రీ-ఉడుపు) తాళగోణం.

లంఘనం[1] (a leap or jump – దుమికి దాటడం అనే అర్థంలో) దుముకుడు. సా.మా. కడతెంపు, కుప్పింత, కుప్పిగంతు, జంగ, దాఁటు, దూటు, పయ్యంగ, పరిసెనం, వింగలం.

లంఘనం[2] (skipping a meal - చికిత్స కోసమైన ఉపవాసం అనే అర్థంలో) మానిల్లి. సా.మా. మానిల్లిక.

లంఘించు (to leap) కుప్పించు. సా.మా. కడతెంచు, జంగవేయు, ఎగదాఁటు, ఎగదూటు, పయ్యంగ వేయు, పరిసెనించు.

లంచ్ వెంపాను.

లంపటం (వ్యసనం) మరగం. **లంపటుఁడు** వెంపరి.

లంబం (vertical) నిలువు. చూ. దీర్ఘం. **లంబకోణం** నిలురోక, నిర్రోక. **లంబరేఖ** నిలుగీత, నిలువుగీత.

లకుచం (Citrus aurantium) గజనిమ్మ. సా.మా. కమ్మరేఁగు.

లక్క తవరం. సా.మా. కోరింద, కెంజీరు.

గమనిక : లక్క 'లాక్ష' కు తద్భవం.

లక్ష వేనూఱు. **లక్ష కోట్లు** నుతికం. **లక్షా పదివేలు** వేనూట పదివేలు. **లక్షోపలక్షలు** వేనూఱాది, వేనూఱులాది.

లక్షణం (feature) తీరుతేను, తీర్తేను.

లక్షించు (target) గుఱిపెట్టు. (పక్షాంతరంలో) సరకుగొను. సా.మా. సరకుసేయు, లెక్కచేయు. **లక్షితం** (to target) గుఱిదం. సా.మా. లెప్పిదం.

లక్ష్యం (target, goal, aim) లెప్పం. సా.మా. గుఱి. **లక్ష్యరహితం** (aimless) గుఱిమాలు. **లక్ష్యరహితుఁడు, లక్ష్యరహితురాలు** గుఱిమాలు(వు). **లక్ష్యవంతుఁడు/ లక్ష్యవంతురాలు** లెప్పమరి. **లక్ష్యసాధన** లెప్పపు గుఱిగోటు. **లక్ష్యసాధకుఁడు** లెప్పపు గుఱిగోటరి.

లక్ష్య-లక్షణాలు గుఱి-తీర్తేనులు. **లక్ష్య-లక్షణ సమన్వయం** గుఱి-తీర్తేనుల పొసఁగింపు. సా.మా. గుఱి-తీర్తేనావటం.

లగాయతు/ లగాయితు నుండి సా.మా. నుంచి, కెల్లి, కోలె, మొదలు, మొదలుకొని, సుత.

గమనిక :- 'లగాయతు/ లగాయితు' తెలుఁగు కాదు.

లగేజి లాచి.

లగ్నం (జ్యోతిష్యంలో - ఒక నక్షత్రం ఉదయించే రాశి) ఉందఱి. **లగ్ననిర్ణయం** ఉందఱి నేటు.

లగ్నమగు (మనస్సు) కీల్కొను. **లగ్నం చేయు** కీల్కొలుపు. **లగ్నమధ్యం** (జ్యోతిష్యంలో) ఉందఱి నడిమి. **లగ్నమైనది** కీల్కోలి, కీల్కోలిదం.

లగ్నాంతం (జ్యోతిష్యంలో) ఉందఱి చివరు. **లగ్నాది** (జ్యోతిష్యంలో) ఉందఱి మొదలు.

లఘుచిత్రం చిట్టి తెఱాటం.

లఘువు (ఛందస్సులో – పలకడానికి ఒకే ఒక్క మాత్ర సమయం తీసుకునే అక్షరం) గిటం.

లఘుశంక ఒంటివ్రేలు. సా.మా. ఒంటేలు.

లజ్జ (modesty, shame, shyness) సిగ్గు. సా.మా. సిబ్బితి, నాన, పుచ్చడీక, పుచ్చడీకతనం, దూబతనం, బిడియం.

లజ్జాళువు (shy) సిగ్గరి.

లజ్జాహీనం, లజ్జాహీనుఁడు, లజ్జాహీనురాలు (shameless) సిగ్గిఁడి. సా.మా. నానగండ.

లడాయి చూ. కలహం.

గమనిక : 'లడాయి' తెలుఁగు కాదు.

లడ్డు/ లడ్డూ లప్పి.

లత (creeper) తీఁగె. సా.మా. తీఁగ, తీవ, తీవియ, రివట.

లతానికుంజం (bower-house) పొదరిల్లు.

లతాప్రతానం తీవజొంపం.

లబ్ధం పొందుబడి.

లబ్ధి (benefit) దక్కుడు.

లభించు దొరకు, దొరుకు, దొర్కు. సా. మా. అబ్బు, అందు, ఒడఁగూడు, ఒనఁగూడు, కలుగు, కైపడు, చిక్కు, చేపడు, చేకూడు, చేఁజిక్కు, జక్కొను, సమకూడు. (**చెడ్డవి దొరకడం** = దాఁపరించు).

లభ్యం (available) అందుబాటి, అందుబాటు. **లభ్యత** (availability) అందుబాటు.

లయ (rhythm) తూఁగు. సా.మా. దరువు, దంపం. **లయబద్ధం** (rhythmatic) తూఁగుసరి. సా.మా. దరువాటి. సా.మా. దంపారు.

లయం (dissolution - వేఱేదానిలో కలిసిపోయి మాయం కావడం) ఆవికం. సా.మా. ఆవిలిక, ఆవింపు, సాళగం. **లయం చేయు** (to dissolve) ఆవించు సా. మా. సాళగించు.

లయానుగుణం/ లయాన్వితం చూ. లయబద్ధం.

లయించిపోవు (to be dissolved - వేఱేదానిలో కలిసిపోయి మాయమగు) ఆవిల్లిపోవు. **లయించు** ఆవిల్లు.

లలితం (gentle) సుతారం.

లవంగం (clove) ఒఱంగి. సా.మా. ఒఱంగి మొగ్గ, ఒఱమొగ్గ.

లవణం (salt) ఉప్పు. సా.మా. కారు, పోడిమి, నీర్వ-రుగు, నీర్వరువు, ఇంతిక.

లవణీకరణ ఉప్పరింపు.

లవణీకరించు ఉప్పరించు.

లస్తకం (వింటి నడుము) పిడిపట్టు.

లస్సీ సిగరి.

లా

లాంగలి చూ. తోయపిప్పలి.

లాంఛనం (formality, feature, paraphernalia) వావిరం. **లాంఛనప్రాయం** వావిరపాటి. సా.మా. వావిరాప.

లాంతరు (lantern – చేతి లాంతరు) తక్కటి.

లాక్షణికుఁడు (ఛందశ్శాస్త్రకర్త) అమటకాను.

లాక్షాప్రసాదన వృక్షం చూ. క్రముకం[1].

లాక్షారసం లత్తుక.

లాఘవం ఒడుపు. సా.మా. మెళకువ, చిట్కా, లివ, లివా.

లాలీ బాణాకట్ట. సా.మా. దుడ్డుకట్ట, దుడ్డుకోల మడ-గట్ట.

లాడ్జి రోవిడిఁది.

లాభం (profit) పాలి. సా.మా. పాలియం, దక్కు, దక్కుడు, దక్కోలు. **లాభం ఆర్జించు/ సంపాదించు** (to earn profit) పాలి గడించు.

లాభదాయకం/ లాభసాటి (profitable) పాలిసాటి. దక్కుసాటి, పొందుసాటి. **లాభదాయక వ్యాపారం/ లాభ సాటి వ్యాపారం** (profitable venture) పాలిసాటి అంకోలు. సా.మా. దక్కుసాటి అంకోలు.

లాభపడు/ లాభం పొందు. సా.మా. పాలిఁదీయు. **లాభ-పడేవాఁడు** పాలివాను. సా.మా. పాలిఁదీయరి, పాలిఁ-దీతరి. **లాభనష్టాలు** వచ్చురాములు.

లాభస్థానం (జ్యోతిష్యంలో) పాలి-నెలవు.

లాల (saliva) నొచ్చిలి, నోసిలి. సా.మా. చొంగ, సొంగ, చొల్లు, సొల్లు.

లాలన బుజ్జగింపు.

లాలించు బుజ్జగించు.

లాలసత/ లాలసత్వం వెంపర.

లాలసుఁడు వెంపరి. **లాలసురాలు** వెంపరిత

లాలిత్యం సుతారం, సుతారకం.

లారీ పెఱికం. **లారీ ట్రాన్స్‌పోర్ట్** పెఱిక మోపోవరం. **లారీ డ్రైవర్** పెఱిక తోలరి. **లారీల పార్కింగ్** పెఱికాల నిలుబైలు.

లాలూచి (truck, collusion) కూడఁబల్కు.

లావణ్యం సోయగం. సా.మా. సొరు.

లావాదేవీ (transaction) ఈవికోలు.

లాస్యం (స్త్రీ చేసే నాట్యం) దిమస.

లి

లింగం[1] (శివలింగం) దిమం.

లింగం[2] (sex organ, sex difference) తఱస. సా.మా. క్రచ్చ, క్రత్స.

లింగం[3] (gender) జంపు.

లింగ అసమానత్వం (gender inequality) జంపుల అకసాటికం.

లింగ దుర్విచక్షణ (gender discrimination – లింగ వివక్ష) జంపు వికాంచిక.

లింగదేహం (వేదాంతంలో) పొన్నమేను.

లింగవాదం (sexism) జంపుమారం. **లింగవాదంతో కూడిన/ లింగవాది** (sexist) జంపుమారి.

లింగ సంబంధాలు (gender relations) జంపుల తౌలాలు.

లింగ సమానత్వం (gender equality) జంపు(ల) సాటికం.

లింగభేదం తఱస వేఱిమి. సా.మా. క్రత్సవేర్మి.

లింగాకారం దిమకానువు.

లింగావయవం (sex organ) కవైలి. సా.మా. పుఱసం.

లింగాధ్యయనం (gender studies) జంపు(ల) చదువరం. **లింగాధ్యయన కేంద్రం** (centre for gender studies) జంపు చదువర నటారం. **లింగాధ్యయన విభాగం** (department of gender studies) జంపు చదువర లేట.

లికుచం చూ. లకుచం.

లిఖించు (to write) వ్రాయు. సా.మా. ఆఁగీటు, పొలపించు. **లిఖితం** (written) వ్రాయిదం. **లిఖిత పూర్వకం** (written form) వ్రాపారు. **లిఖితప్రతి** (manu script) వ్రాతిక. **లిఖిత రూపం** (transcription) వ్రాకానువు.

లిపి (script) గీసు. **లిపికర్త** గీసుకాను. **లిపికల్పన/ లిపిసృష్టి** గీసుకల్పన. **లిపిగతం/ లిప్యాత్మకం** గీసుపారు. **లిపిబద్ధం** గీసువైని. **లిపిరహితం** గీసుమాలు. **లిపివేత్త** గీసరి. **లిపివ్యవహర్త** గీసువాడరి. **లిపిసంబంధి** గీసుతౌలం. **లిపిసహితం** గీసువాను. **లిపిహీనం** గీసుమాలు.

లిప్యంతరం విగీసు. **లిప్యంతరణ** (transliteration – ఒక భాషాలిపిలో ఉన్న పాఠ్యాన్ని మఱో భాషాలిపిలో వ్రాయడం. ఉదా: cycle ని తెలుఁగులిపిలో సైకిల్ అని వ్రాసినట్లు). విగీసింపు.

లిప్యంతరించు (to translaterate) విగీసించు.

లిప్యంతరితం/ లిప్యంతరీకృతం (transliterated) విగీసిదం.

లీ

లీక్ అగు పొక్కు, బయటికి పొక్కు. **లీకేజి** పొక్కిడి. సా.మా. కారడం, కారుడు.

లీజ్ ఔకాఁపు. **లీజ్ అగ్రిమెంట్** ఔఁకాఁపు ఒప్పందం. **(లెస్సర్** = ఔకాఁపరి ; **లెస్సీ** = ఔకాఁపి).

లీనం (merger/ dissolution)) సాళగం. **లీనమగు** సాళగమగు. **లీనం చేయఁదగ్గది** సాళగపాదు. **లీనం చేయు** సాళగం చేయు. సా. మా. సాళగించు. **లీనం చేసేవాఁడు** సాళగారి. **లీనమైనది** సాళగం, సాళగిదం.

లీల మేల. **లీలామానుష దేహుఁడు** మేల-రెంగానువరి.

లీష్ (leash– కుక్క మెడకు కట్టే గొలుసు లేదా త్రాడు) సడికె.

లు

లుచ్చా చూ. తుచ్ఛుఁడు.

లుప్తం (ఖిలం) పంచం.

లుబ్ధుఁడు చూ. లోభి.

లూ

లూటీ (robbery) నొల్లుకోలు. సా.మా. దోపిడి, తెక్కలి , ఒలివాటు.

లే

లేఖ చూ. ఉత్తరం.

లేఖనం వ్రాత. **లేఖన కళ** (calligraphy) వ్రాయసం. సా.మా. తీఁగమోడి. **లేఖన కళాకారుఁడు** (calligra-pher- male) వ్రాయసకాను. **లేఖన కళాకారురాలు** వ్రాయసురాలు.

లేఖకుఁడు/ లేఖరి వ్రాతకాను. (పక్షాంతరంలో) వ్రాయిక.

లేఖాచరణ అనుపాది.

లేట్ కమర్ జాగురాకరి. **లేట్ కమింగ్** జాగురాక.

లేటెస్ట్ బల్-ఇటీవలి. సా.మా. క్రోచి.

లేన్ సందు.

లేపనం పూత. సా.మా. మైపూత.

లేపనం చేయు (to smear) పూయు. సా.మా. అలఁదు, అలందు, మేదు, పాము.

లేయౌట్ చోగీటు.

లేశం, **లేశమాత్రం** అలఁతి, అలంతి. సా.మా. అసదు, ఆవంత, ఇంచుక, ఇసుమంత, ఒక్కింత, కొంచెం, కొలఁది, గోరంత, చిడిపి, తక్కెఱ, తినిరి, దోని, పిసరు, పిసరంత, పక్కళం, పులుకాసి, మినుకంత, చినుకంత, చింతాఁకంత, రవంత, లులి.

లేస్ లానూలు.

లై

లైంగికం (sexual) తఱసాటి. సా.మా. తఱసటి. **లైంగిక అంతరార్థం** (sexual connotation/ meaning) తఱసాటి లోఁదెల్లం. **లైంగిక అకృత్యాలు** (sexual atrocities) తఱసాటి దుండగాలు. **లైంగిక అనుభూతి** (sexual feel) తఱసాటి సవింత. **లైంగిక అనుభవం** (sexual experience) తఱసాటి ఔపొందు. **లైంగిక అపవిత్రత/ అపరిశుద్ధత** (sexual in-sanctity) తఱసాటి అగంగికం. **లైంగిక అభివ్యక్తి** (sexual expression) తఱసాటి వెలిబుచ్చు. **లైంగిక అలవాట్లు** (sex habits) తఱసాటి అలవాట్లు. **లైంగిక అసంతృప్తి** (sexual dissatisfaction) తఱసాటి తనియమి. **లైంగిక ఆకర్షణ** (sexual attraction) తఱసాటి ఆకట్టు/ లాఁకువ. **లైంగిక ఆరోగ్యం** (sexual health) తఱసాటి ససిమి/ సస్మి. **లైంగిక ఆలోచనలు** (sexual thoughts) తఱసాటి తలఁపులు. **లైంగిక ఇతివృత్తం** (sexual theme) తఱసాటి కలమానం. **లైంగిక ఈర్ష్య** (sexual jealousy) తఱసాటి ఎరసు. సా.మా. తఱసాటి కాంతాళం. **లైంగిక ఉద్రేకం** (sexual arousal) తఱసాటి ఒడికారం. **లైంగిక ఉపకారం/ ప్రయోజనం** (sexual favour) తఱసాటి కైమేలు. **లైంగిక ఊహలు** (sexual fantasies) తఱసాటి ఉజ్జలు. **లైంగిక కథ** (sex story) తఱసాటి వాకువ. **లైంగిక కథల రచయిత** (sex story-writer) తఱసాటి వాకువల వ్రాతరి. **లైంగిక కారణం** (sexual factor) తఱసాటి కతం. **లైంగిక కార్యకలాపాలు** (sexual activities) తఱసాటి పనిమారాలు. **లైంగిక క్రీడనకం** (sex toy) తఱసాటి బొమ్మ. **లైంగిక క్లినిక్** (sex clinic) తఱసాటి సస్మిలి. **లైంగిక గోప్యత**

(sexual privacy) తఱసాటి దాఁపరికం. **లైంగిక చర్చ** (sexual debate) తఱసాటి ఒఱపాట/ అలవల్కు. **లైంగిక చర్య** (sex act) తఱసాటి చైది. **లైంగిక చికిత్స** (sexual treatment) తఱసాటి మాన్పం. **లైంగిక చిహ్నం** (sex symbol) తఱస గుర్తు/ మార్కలి. **లైంగిక చేష్టలు** (sexual gestures) తఱసాటి చైవులు. **లైంగిక జీవి** (sexual being) తఱసాటి మనీకి. **లైంగిక జీవితం** (sexual life) తఱసాటి బ్రదిమానం. **లైంగిక జ్ఞానం** (sexual knowledge) తఱసటెఱుక, తఱసటెర్క. **లైంగికత** (sexuality) తఱసాటికం. **లైంగిక తృప్తి** (sexual gratification) తఱసాటి తనివి/ ఆపోవిక సామా తఱసాపోవిక, తర్సాపోవిక. **లైంగిక దాడి** (sexual assault) తఱసాటి దాడి. చూ. మానభంగం. **లైంగిక దృశ్యకం** (sex video) తఱసాటి పొన్నరం. **లైంగిక నిషేధాలు** (sexual restrictions/ taboos) తఱసాటి ఆంక్షలు/ కట్టళ్ళు. **లైంగిక నేఱం** (sexual offence) తఱసాటి నేఱం. **లైంగిక నేఱస్థుఁడు** (sexual offender) తఱసాటి నేఱస్థుఁడు. **లైంగిక నేర్పు** (sexual prowess) తఱసాటి నేర్పు. **లైంగిక పత్రిక** (sex magazine) తఱసాటి తరాంకు. **లైంగిక పవిత్రత** (sexual sanctity) తఱసాటి గంగికం. **లైంగిక ప్రతిచర్య** (sexual reaction) తఱసాటి మారుచైది. **లైంగిక ప్రతిస్పందన** (sexual response) మారుక్రాలిక. **లైంగిక ప్రస్తావన** (sexual topic) తఱసాటి మోక. **లైంగిక ప్రాతిపదిక** (sexual basis) తఱసాటి నిలుమట్టు. **లైంగిక ప్రేమ** (sexual love) మరులు. సా.మా. వలపు. **లైంగిక బంధం** (sexual bond) తఱసాటి కీల్కోలు. **లైంగిక బానిస** (sex-slave) తఱసాటి బానిస. **లైంగిక భంగిమ** (sex pose) తఱసాటి హోయిక. **లైంగిక భాగస్వామి** (sexual partner) తఱసాటి పాలివాను. **లైంగిక భాగస్వామ్యం** (sexual partnership) తఱసాటి పాలివానికం. **లైంగిక భావాలు** (sexual feelings) తఱసాటి మెదలాలు. **లైంగిక భ్రష్టత** (sexual libertinism) తఱసాటి జీర్కుతనం. **లైంగిక భ్రష్టుఁడు** (sexual libertine), **లైంగిక భ్రష్టురాలు** తఱసాటి జీర్కు. **లైంగిక మనస్తత్త్వం** (sexual psychology) తఱసాటి లోఁగాకడ. **లైంగిక రచన** (sexual write-up) తఱసాటి వ్రాయిక. **లైంగిక వస్తువు** (sex object) తఱసాటి వందం. **లైంగిక వాంఛ** (sexual desire/ libido) తఱసాటి క్రచ్చు. చూ. కామం. **లైంగిక వికారాలు** తఱసాటి ఉలకరాలు. **లైంగిక వికృతులు** (sexual perversions) తఱసాటి ఎబ్బేటులు. **లైంగిక విజ్ఞానం** (sexology) తఱసటెర్మి. **లైంగిక విజ్ఞాని** (sexologist) తఱసటెర్మివాను. **లైంగిక విశ్లేషణ** (sexual analysis) తఱసాటి విరలింపు/ విర్లింపు. **లైంగిక విశ్లేషకుఁడు** (sex analyst) తఱసాటి విరలింపరి. **లైంగిక విషయాలు** (sexual matters) తఱసాటి ఎడాటాలు. **లైంగిక వేంస** (ఒక మనిషి పట్ల లైంగిక వేధింపు మఱియు హింస - sexual abuse) తఱసాటి కాఱడి. **లైంగిక వేంసకారి** (ఒక మనిషి పట్ల లైంగిక వేధింపు మఱియు హింస ఒకేసారి చేసేవాఁడు - sexual abuser) తఱసాటి కాఱడికాను. **లైంగిక వేధింపు** (sexual harassment) తఱసాటి ఆరడి. **లైంగిక వైద్యుఁడు** (sex doctor) తఱసాటి లెసకాను. **లైంగిక వైద్యశాల** (sex hospital) తఱసాటి వాసిలి. **లైంగిక వ్యాధి** (sexually-transmitted disease – STD) తఱసఱం. **లైంగిక వ్యాధుల ఆసుపత్రి** (hosipital for sexually-transmitted diseases – STD) తఱసఱ వాసిలి. **లైంగిక శ్లేష/ శ్లేషార్థాలు** (sexual double entendre) తఱసాటి

పలుదెల్లం. సా.మా. తఱసాటి పలుదెల్లాలు, తఱసాటి రెటీ/రెటీలు. **లైంగిక సంపర్కం** (sexual contact) తఱసాటి కైతాఁకు. **లైంగిక సంబంధం** (sexual relationship) తఱసాటి తౌలం. **లైంగిక సంభాషణ** (sex–chat) తఱసాటి మాటామంతీ. **లైంగిక సమస్యలు** (sexual problems) తఱసాటి కైపదాలు. **లైంగిక సలహా** (sex advice) తఱసాటి చేఁ-బల్కు. **లైంగిక సహకారం** (sexual cooperation) తఱసాటి తోడ్పాటు. **లైంగిక సాన్నిహిత్యం** (sexual intimacy) తఱసాటి అనుంగుదనం. **లైంగిక సామ-ర్థ్యం** (sexual potence) తఱసాటి చాల్పాటు. **లైంగి-క సామర్థ్యం గలవాఁడు** (sexually potent male) మగంటి. **లైంగిక సామర్థ్యం లేనివాఁడు** (sexually impotent male) మగంటిగాణి. **లైంగిక సామర్థ్యం లేకపోవడం** (sexually impotence) మగంటిగామి. **లైంగిక సాహిత్యం** (sexual literature) తఱసాటి వ్రాయాది. **లైంగిక సుఖం** (sexual pleasure) తఱసాటి మెలపు. **లైంగిక సైట్** (sex site) తఱసాటి వలగూడు. **లైంగిక హతాశ/ లైంగిక నిరాశోపహతి** (sexual fraustration) తఱసాటి వేస్త్రం. **లైంగిక హింస** (sexual violence) తఱసాటి కాఱియ. **లైంగికేతరం** (asexual) తఱసాటి-లాతి.

లైంగికీకరణ (sexualization) తఱసటింపు, తర్సటింపు. **లైంగికీకరించు** (to sexualize) తఱసటించు, తర్సటించు. **లైంగికీకృతం** (sexualized) తఱసాటిదం, తర్సటిదం.

లైసెన్సు వల్లెం, వల్లియం. సా.మా. వలియాంకు, చేనీవాంకు. **లైసెన్సు జారీ చేసే అధికారి** వల్లెమీవరి. **లైసెన్సు జారీ చేసే సంస్థ** వల్లెమోరు. **లైసెన్సు లేకపోవడం** వల్లెమాలిక. **లైసెన్సు లేనిది/ లేనివాఁడు/ లేనివారు** వల్లెమాలు. సా.మా. వల్లెమిఁడి. **లైసెన్స్ హోల్డర్** (లైసెన్సు గలవాఁడు) వల్లెమరి. సా.మా. వలియారి.

లో

లోకం (world) ఒలవు (సమాసంలో పూర్వావయవంగా ఒలవ, ఒల-) సా.మా. ఆనసం, కానసం, విర్వియం. **లోకకంటకం/ లోక కంటకుఁడు** ఒలగొడ్డం. **లోక కల్యాణం** ఒలమేలు. **లోకజ్ఞత/ లోకజ్ఞానం** ఒలవెఱుక, ఒలవెర్క. **లోకజ్ఞాన రహితుఁడు/ లోకజ్ఞాన హీనుఁడు** ఒలవెర్కమాలు. సా.మా. ఒలవెర్కలేమరి. **లోకజ్ఞుఁడు** ఒలవెఱుకరి. **లోకపాలకుఁడు/ లోకేశుఁడు** ఒలవేలిక. **లోకమాత** ఒలదల్లి. **లోక సంగ్రహం** ఒలసాకతం. **లోక సహజం** ఒలవ తనకం, ఒల-తనకం. **లోకసిద్ధం** ఒల-జరువు. **లోకేశ్వరి** ఒలదుండి. **లోకేశ్వరుఁడు** ఒలవేలిక. సా.మా. ఒలవేలు, ఒలవేలువాను, ఒల వేల్వాను, ఒలదొర.

లోకోక్తి (proverb, dictum) నానుడి.

లోకోత్తరం/ లోకోత్తరుఁడు/ లోకోత్తరురాలు ఒలవాతలి. సా.మా. ఆనసాతలి, కానసాతలి. విర్వియాతలి.

లోచమస్తకం చూ. కారవి.

లోటా చెంబు.

గమనిక :- 'లోటా' తెలుఁగే కావచ్చు. ఇది ఖాళీ (స్థలం గలది) అని అర్థమిచ్చే 'లొట్ట' నుంచి వచ్చి ఇతర భాషలకు ప్రయాణించి ఉండవచ్చు. 'లోటు' అనే మాటతో కూడా దీనికి సంబంధం కనిపిస్తున్నది.

లోధ్రం (Symplocos cochinchinensis) తెల్లలొద్దుగు చెట్టు.

లోపం (defect) లోటు. సా.మా. వీసర, వీసరం, అచ్చిక, అఱ, అలకువ, ఏతు, ఒచ్చెం, కఱగొఱ, కొఱ,

కొఱంత, కొదవ, జడిమ, నచ్చికం, నులుసు, బెరికి, వార, వారడి, విన్న, వెలితి, రిప్పు, లుక్కు.

లోపాలు లోటుపాట్లు.

లోపించు లోటిల్లు. సా.మా. వెలితించు, ఏతగు, ఒచ్చె మగు, అఱవడు, కొఱవడు, కొదవపడు, వెలితించు.

లోభం (parsimony) పిసినారితనం. సా.మా. పిసి-నారం, పిసినికం, పీనాసం, పీసుముచ్చుతనం, కాపీనం, కక్కుఱితి, కక్కుర్తి, జిగిమానం.

లోభి (miser) పిసినారి. సా.మా. పిసినివాఁడు, పీనాసి, పీసుముచ్చు, బంకముచ్చు, పిలుగు, కాపీనవాను, జిగి మాని. (సీ) బంకెత. **లోభించు** పిసినించు. సా.మా. జిగిమానించు.

లోహం (metal) కరకల్లు. **లోహ ఉత్పత్తి/లోహ తయారీ** కరకంటి వానకం. **లోహకళ** కరకల్లం. **లోహకారుఁడు** కర కల్లుకాను. **లోహపదార్థం** కరకంటెం. సా.మా. కరకం-టియం. **లోహప్పని** కరకల్లం. **లోహ పరిశ్రమ** కరకంటి హొంతం. **లోహ మిశ్రమం** (alloy) కల్లడి. **లోహ మూల-కం** (metallic element) కరకంటి పొరసు. **లోహ-వస్తువు** కరకంటి వందం. **లోహశాస్త్రం** (metallurgy) కరకల్లెఱిమి, కరకల్లెర్మి. **లోహ శాస్త్రవేత్త** కరకల్లెఱిమి-వాను. **లోహశాస్త్రీయం** కరకల్లెఱిమిటి. **లోహసంబంధి** (metallic) కరకంటి.

లౌ

లౌకికం (secular) ఒలవాటి. **లౌకికత** ఒలవాటికం. **లౌకిక తత్త్వం** ఒలవాటి కాకడ. **లౌకిక భావజాలం** (secular ideology) ఒలవాటి మెదలాది. **లౌకిక భావాలు** ఒలవాటి మెదలాలు. **లౌకిక రచన** (secular work) ఒలవాటి సంతరం. **లౌకిక రాజ్యం** (secular state) ఒలవాటి మన్యం. **లౌకిక రాజ్యాంగం** (secu–lar constitution) ఒలవాటి మన్యకట్టు. **లౌకికవాదం** (secularism) ఒలవాటు. **లౌకిక వాది** (secularist) ఒలవాటీను. **లౌకిక విషయం** ఒలవాటి ఎడాటం. **లౌకిక వ్యవస్థ** (secular establishment) ఒలవాటి అమరం. **లౌకిక వ్యవహారం** ఒలవాటి మెలఁగరం. **లౌకిక సంస్థ** (secular organization) ఒలవాటి మైతి. **లౌకిక శాస్త్రం** (secular branch of knowledge) ఒలవాటి కట్టకం. **లౌకిక సాహిత్యం** (secular liter–ature) ఒలవాటి వ్రాయాది.

లౌకికుఁడు సా.మా. ఒలవరి.

లౌక్యం (worldly wisdom) బ్రతుకనేర్పు.

లౌక్యుఁడు బ్రతుకనేర్వరి.

లౌల్యం వెంపరం. సా.మా. వాపిరి.

లకార సంయుక్తాదులు

ల్యాండ్ అగు (విమానం వంటివి) పారివాలు. **ల్యాండింగ్** పారివాలిక.

వ

వంచకుఁడు (a cheat – male) మోసగాఁడు. సా.మా. కంత్రీ, కంత్రీగాఁడు, కికురుఁడు, కఱటి, కువాళి, కైలాట-కాఁడు, గినుమరి, చెరికి, జాజరకాఁడు, టక్కరి, టాటోటు, రవళి, తచ్చనగొండి, తసుకరి, దందన-కాఁడు, వెడ్డరి.

వంచకుఁడు (a cheat – female) మోసగత్తె. సా. మా. కంత్రీ, కంత్రీది, కికురి, కఱటి, కువాళి, కైలాట-కత్తె, గినుమరి, చెరికి, జాజరకత్తె, టక్కరి, టాటోటు, రవళి, తచ్చనగొండి, తసుకరి, దందనకత్తె, లయకాఁడు, వెడ్డరి.

వంచన (cheating) మోసం. సా.మా. అటమటం, కికురం, కఱటికం, కఱటితనం, గాయకం, గినుము, చెరికితనం, జాజర, టకటొంకు, టక్కు, టాటోటు, రవళితనం, తచ్చన, తటమటం, తసుకు, దందన, బచ్చెన, బూటకం, బెల్లింపు, బేరజం, బేలు, లయలు, లూలామాలం, వలుము, వాలకతనం, వాల్కతనం, వెడ్డు.

వంచనపూరితం/ వంచనాత్మకం (fraudulent) మోసకారి. సా.మా. బిలుగు.

వంచనాశిల్పం మోసపు బిస.

వంచించు (to cheat) మోసగించు. సా.మా. అట-మటించు, అడకించు, కనుబ్రాము, కన్మొఱఁగు, కికు-రించు, కువాళించు, గినుమాడు, గినుము చేయు, చెరికించు, టక్కాడు, రవళించు, తటమటించు, బేలు-పఱచు, బేల్పఱచు, మేడ్పఱచు, మేడ్పెట్టు.

వంచితుఁడు మోసపోవరి, కికురిదుఁడు, చెరికిదుఁడు, రవళిదుఁడు, బెల్లిదుఁడు బేలు.

గమనిక :- 'మోసం' సంస్కృతంలోని 'మోషం' నుంచి వచ్చిం దని కొందఱంటారు. ఆ వ్యుత్పత్తి సరికాదు. 'మోష' శబ్దానికి సంస్కృతంలోనే పెద్దగా ప్రసిద్ధి లేదు. అటువంటప్పుడు అది తెలుఁగువారి నడుమ ప్రచురమైనదనడం సమంజసంగా తోఁచదు. మోసమనే మాటకి మూలం 'దొంగ' అని అర్థమిచ్చే తెలుఁగు మాట 'మ్రుచ్చు'. దీనికి మొదట 'అమ్' ప్రత్యయం చేరి 'మ్రుచ్చం' అయింది. కాలక్రమంలో మొచ్చం → మోచం → మోసంగా మారుతూ పోయింది.

వంజుళం[1] (Ougeinia oojeinensis) నెమ్మిచెట్టు.

వంజుళం[2] చూ. అశోక వృక్షం.

వంద చూ. జీవన్తిక.

వందకం చూ. హంజిక.

వంద కోట్లు తోర. సా.మా. తోరా.

వందనం దండం, దణ్ణం. సా.మా. కైమోడ్పు. సా.మా. చేమోడ్పు, కేల్మోడ్పు, ఎరగు, ఎరంగు. ఒరిగ, కేల్మొగ్గ, కొణిగె, కౌడీలు, గిడిగిళ్ళు, జోత, జోతం, జోతాం, బేడిస, వెన్నెలకోలు. **వందనం చేయు** దండం పెట్టు, దండాలు పెట్టు. సా.మా. టేంకణించు. కేల్మొగుచు, కేలుమోడ్చు, కైమోడ్చు, చేమోడ్చు, ఎరఁగు, ఎరంగు, జోతలిడు, జోతలు చేయు, వెన్నెలకోలులొప్పగించు.

వందనీయుఁడు దండపాదు. సా.మా. టేంకణపాదు.

వందిమాగధుఁడు కైవారి. సా.మా. క్రిక్క, క్రిక్కవాను, క్రికవాను.

వంద్యం/ వంద్యుఁడు టేంకణపాదు.

వంధ్య (barren woman) గొడ్రాలు. సా.మా. పఱతి.

వంధ్యత్వం (sterility) పఱవానికం.

వంధ్యాత్వం (sterility) గొడ్రాలితనం. సా.మా. పఱ-తికం, పఱతి-తనం

వంధ్యీకరించు పఱతించు.

వంధ్యుఁడు (sterile man) పఱవాను.

వంశం/ వంశవృక్షం/ వంశావళి ఇల్వరుస, ఇల్వెరసి. సా.మా. కందోలి, చాలు, డిగ్గం, కోవ. **వంశకర్త** చాలు-కాను, చాల్కాను. **వంశచరిత్ర** కోవ జరిమి. సా.మా. చాలుజరిమి, చాల్జరిమి. **వంశనాశకుఁడు** చాల్మాఁపరి. **వంశనాశనం** చాల్మాత. సా.మా. చాల్మాపు, చాల్మాయిక. **వంశ పారంపరికం** తరతరాప. సా.మా. కోవసరి. **వంశ ప్రతిష్ఠ** కందోలి పెరిమ. సా.మా. కందోలి నెగడ్త.

వంశాభివృద్ధి చాలేఁపు.

వంశాంకురం చాలుగందు. **వంశోత్పత్తి** చాలామతి.

వంశోద్ధరణ చాలెగఁదేరణ. సా.మా. చాలెగఁదేఱిక. **వంశోద్ధారకుఁడు** చాలెగఁదేర్పువు.

వకీలు (advocate) బైవాటి.

వకుళం (Mimusops elengi L.) పొగడ చెట్టు. సా. మా. నెమ్మిచెట్టు.

వక్త (speaker, orator) వాకోలరి.

వక్తృత్వం (oration) వాకోలరం.

వక్తవ్యం (topic) వామోక.

వక్రం (bend) వంకర. సా.మా. నెఱి, మురివి, రోటు.

వక్రదృష్టి (జ్యోతిష్యంలో - వెనక్కి మళ్ళిన గ్రహపు చూపు) రోటుచూపు.

వక్రభాషణ ఒఱగొడ్డం. సా.మా. సడుగు.

వక్రాలోచన వంకర తలఁపు. సా.మా. రోటావపారిక.

వక్రించడం (జ్యోతిష్యంలో - ఒక గ్రహం వెనక్కి మళ్ళిన-ట్లు కనిపించడం) రోటుపోక.

వక్రించు[1] వంకరపోవు. సా.మా. వంకరిల్లు, నెఱివోవు.

వక్రించు[2] (జ్యోతిష్యంలో - ఒక గ్రహం వెనక్కి మళ్ళినట్లు కనిపించు) రోటుపోవు.

వక్రోక్తి (అలంకారశాస్త్రంలో) వంకరమాట. సా.మా. రోటువల్కు.

గమనిక :- "వక్రం ప్రకృతి, వంకర వికృతి" అని చాలా చోట్ల కనఁబడేది వాస్తవం కాదు. తెలుఁగు 'వంకర'కీ, సంస్కృత వక్రానికీ పోలికే తప్ప నిజంగా ఏ సంబంధమూ లేదు. మన తెలుఁగు 'వంకర' వంగు అనే మన ధాతువు నుంచే వచ్చింది. ఇది తన్మూలకమైన 'వంక' అనే మాటకే మఱో రూపం. సంస్కృత వక్రానికి 'వకి' అనే ధాతువొకటి కనిపిస్తున్నది కానీ ఆ ధాతువుకి ఆ భాషలో క్రియారూప ప్రయోగాలే లేవు. సంస్కృతీయులే వాడని ధాతువుని తెలుఁగువారు తీసుకుని వాడుతున్నారనే వాదన యుక్తియుక్తంగా తోఁచదు. తెలుఁగు 'వంగు' తో సంబంధం గల కన్నడ ధాతువు 'బాగు'. కనుక సంస్కృతం నుంచి తెలుఁగు 'వంగు' గానీ 'వంకర' గానీ రావడం నిరవకాశం.

వక్షఃస్థలం ఱొమ్ము. సా.మా. గుండెలు, అక్కు, బోర.

గమనిక : 'అక్కు' ను కూడా వైకృతాలలో చేర్చివేశారు మన నిఘంటుకారులు. "దానికి ప్రకృతి అంకః" అని వ్రాశారొక చోట. కాని ఎన్ని సంస్కృత నిఘంటువులు తిరగేసినా 'అంకః' అనే మాటకి ఒడి, తొడ, బరులు అనే అర్థాలే తప్ప వక్షఃస్థలం అనే అర్థం మటుకు కనిపించలేదు.

నిజానికి ఇది తెలుఁగు మాటయే. ప్రోటో–తెలుఁగులో మాట–లకి 'క, కు' అనే ప్రత్యయాలు చేరిస్తే వాటి అర్థం కాస్త మారు–తుంది. చన్ను + క = చంక. (చన్నులకు దగ్గరలో ఉన్న భాగం). అలా మెడ అనే అర్థం గల 'అఱ్ఱు' అనే మాటకి 'కు' ప్రత్యయం చేర్చఁగా వచ్చినది అర్కు → అక్కు. అంటే 'అఱ్ఱు' కు దగ్గరలో ఉన్న భాగం.

వక్షోజం (breast) చన్ను. సా.మా. పాలిలి, పాలిల్లు, గుబ్బ.

వగైరా (et cetera) గట్రా.

గమనిక : 'వగైరహ్' తెలుఁగు కాదు, అరబ్బీ.

వచ (Acorus calamus) వస. సా.మా. వాగుచెట్టు.

వచనం[1] (prose) చఱం. సా.మా. చెబకం చెవకం. **వచన కవిత** చఱపోహణ. **వచనకారుఁడు** చఱకాను. **వచన గ్రంథం** చఱాంకం. **వచనప్రాయం** (prosaic) చఱాప. **వచనశైలి** చఱఱేవ.

వచనం[2] (word) మాట. సా.మా. పలుకు, పల్కు, నుడువు, నొడువు, ఆడకం, అనిక, దబ్బు.

వచనం[3] (number– వ్యాకరణంలో) ఎంచరం. (ఉదా: ఏకవచనం = ఒంటరం ; ద్వివచనం = రెంటరం ; బహువచనం = పెక్కరం).

వచించు చటించు. **వచితం** చటిదం. సా.మా. మాట, నుడుగు, నుడివిదం నొడువు, పల్కు.

వజ్రం (diamond) రవాయి. సా.మా. మూలఱాయి.

వజ్రదేహం. రవామేను.

వజ్రదేహుఁడు రవామేని. సా.మా. రవామేనరి.

వజ్రద్రుమం చూ. సింహుండం.

వజ్రవల్లి (Cissus quadrangularis) నల్లేరు.

వజ్రాయుధం (thunder–weapon) పిడుకైదువు. సా. మా. పిడువాలు.

వటవృక్షం(Ficus bengalensis – bunyan tree) మఱ్ఱిచెట్టు. సా.మా. మఱ్ఱిమ్రాను, మఱ్ఱిమాను.

వడ్డీ (interest) తేమానం. సా.మా. మిత్తి. **వడ్డీ మాఫీ** తేమాన(పు) రూతం. **వడ్డీ మాఫీ చేయు** (to waive interest) తేమానం రూతం చేయు. సా.మా. తేమానం ఎగవ్రాయు. **వడ్డీ వ్యాపారం** తేమానకం. వడ్డీ వ్యాపారి తేమాని.

గమనిక :- 'వడ్డీ' తెలుఁగు కాదు. 'మిత్తి' ని గుఱించి కూడా పరిశీలించాల్సి ఉంది.

వత్సం (calf) దూడ. సా.మా. క్రేపు, తఱిపి, తఱుపు, లేగ త్రువ్వ, త్రువ్వట. **(ఆడదూడ** = పెయ్య, పేయ ; **మగదూడ** = కోడె**)**.

వత్సక వృక్షం చూ. కుటజవృక్షం.

వత్సతరం/ వత్సతరి (ముదురు దూడ**)** తఱిపి, తఱిపి దూడ.

వత్సాదని చూ. సోమవల్లి.

వదాన్యత (generosity) కైజాలిమి, కైజాల్మి. సా.మా. తెగుదారికం, తెవుదారికం, వెడందం.

వదాన్యుఁడు కైజాలువాను. సా.మా. తెగుదారి, వెడందుఁడు, చేఁగలవాను.

వధ (slaying) తెగటార్పు. సా.మా. కడతేర్పు, కూలార్పు, పరిమార్పు, పాలార్పు, సమయింపు, సమరింపు, సమరణ.

వధ్యస్థలి చంపుడుగట్టు.

వధ్యుఁడు సమరణపాదు.

వధువు (bride) పెళ్ళికూఁతురు. సా.మా. పెండ్లికూఁతురు.

వధూవరులు మనుకవ. సా.మా. మనుజంట.

వనతిక్త/ వనతిక్తక అగురుసొంటి.

వనమాల (ఆఁకులూ, పువ్వులూ కలిపి కూర్చిన దండ**)** తోదండ.

వనమాలి తోదండవాను.

వనశృంగాటం చూ. గోకంటకం.

వన్నె (రంగు - colour అనే అర్థంలో) కౌరు. వర్ణచ్ఛాయ - shade అనే అర్థంలో) జవరం. సా.మా. నిగ్గు, వాసి. **(**ఉదాహరణ :- ఒక వాసి తక్కువ = ఒక shade తక్కువ.**)**

వన్నెచిన్నెలు కౌరుదీరులు.

గమనిక :- వన్నె, చిన్నె – రెండూ తెలుఁగు కావు.

వన్యం (wild) రేచు. సా.మా. రేసు, కానాటి, కోనాటి. **వన్యప్రాణులు** కాన మనీకులు. **వన్యమృగాలు** (wild animals) రేచు పసరాలు.

వప (కడుపులో బొడ్డు దగ్గర ఉండే బట్టవంటి పొర) అంటె. సా.మా. అంటియ.

వమనం (vomiting) క్రక్కు. సా.మా. డోకు, క్రాత, ఓకరం, ఓకిలి.

వయసు/ వయస్సు (age) ప్రాయం. సా.మా. ఈడు. **వయఃపరిమితి** (age bar) ప్రాయపు కట్ట. సా.మా. ప్రాయపుటెల్ల, ఈడుకట్ట.

వయస్కుఁడు ఈడరి. సా.మా. ప్రాయారి.

గమనిక :- 'ప్రాయం' అనే మాట 'పరయ' అనే Proto-Telugu మాట నుంచి 'అమ్' ప్రత్యయాన్ని చేర్చఁగా (పర-యం) పరిణమించింది. 'పరయ' శబ్దానికి ప్రాఁత అని అర్థం. 'ప్రాఁత, ప్రాఁచి, ప్రాయు, ప్రాఁచిపోవు' మొదలైన ఇతర తెలుఁగు మాటలు కూడా 'పరయ' నుంచే పరిణమించాయి. దీని సోదర శబ్దాలు ఇప్పటికీ తక్కిన దక్షిణాది భాషల్లో ఉన్నాయి. ఈ సంగతి తెలీక "ఇది సంస్కృత శబ్దంలా ఉందే" అనుకుని మన పండితులు దీన్ని తమ సంస్కృత గ్రంథాల్లో కూడా ప్రయోగించారు. అంతటితో ఆగకుండా దాన్ని తీసుకుపోయి సంస్కృత నిఘంటువుల్లోకి కూడా ఎక్కించారు. ఆ నిఘంటువులు చదివిన విదేశీయ సంస్కృత పండితులు తమ సంస్కృత నిఘంటువుల్లో కూడా దీన్ని ఎక్కించారు.

వయస్థ చూ. ఆమలకి.

వయొలెట్ వంకౌరు.

వయోభేదం (age-gap, age difference) ఈడు-తేడా. సా.మా. ప్రాయపు వార.

వయోజనుఁడు (adult) ఎగోదరి.

వయోవర్గం (age-group) ఈడుగుంపు. సా.మా. ప్రాయారిగం.

వరం (boon) తాయం. **వరదానం** తాయమీవి. **వరదాత / వరదుఁడు** తాయమీవరి.

వరప్రదాయిని తాయమీవిత.

వరప్రసాదం తాయిదం.

వరప్రసాది తాయిదుఁడు. **(సీ)** తాయిదురాలు.

వరండా వసార, వసారా. సా.మా. తాళువారం, తాళ్వా-రం.

వరణీయం కోరల్వి. సా.మా. ఎంచల్వి.

వరార్థి తాయంగోరువు.

వరి చూ. శతావరి.

వరిష్ఠం (senior) ప్రెన్న. **వరిష్ఠత** (seniority) ప్రెన్నా-రం, ప్రెనారం. సా.మా. పెన్నారం.

వరిష్ఠుఁడు ప్రెన్న. సా.మా. పెనారి, ప్రెనారి. **వరిష్ఠురాలు** ప్రెన్న. సా.మా. ప్రెన్నెత.

వరించు ఎన్నరించు. సా.మా. ఏను.

వరుణ వృక్షం (Crataeva nurvala) ఉలిమిరి చెట్టు.

వర్గం (class) వింగడం. **వర్గదృష్టి** వింగడపు చూపు. **వర్గనాయకుఁడు/ వర్గనేత** వింగడేలు. **వర్గపోరు** వింగ-డపోరు. **వర్గభేదం** వింగడ వేఱిమి. **వర్గశత్రుత్వం** వింగడ మార్తం. **వర్గశత్రువు** (class enemy) వింగడ మార్తుఁ-డు. **వర్గసంబంధి** (sectarian) వింగడాప.

వర్గీకరణ (classification) వింగడింపు.

వర్గీకరణీయం వింగడించలవి.

వర్గీకరించు (to classify) వింగడించు

వర్గీకర్త (classifier) వింగడకాను.

వర్గీకృతం (classified) వింగడిదం. **వర్గీకృత ప్రకటనలు** (classified ads) వింగడిద చాటనలు.

వర్గీయుఁడు వింగడారి.

వర్చస్సు మిసిమి, మిస్మి. **వర్చస్కరం** (వర్చస్సు కలి-గించేది) మిస్మికాను. **వర్చస్వి** మిసిమిరి. సా.మా. మిస్మి-

వాను. **వర్చస్వి** మిసిమిత, మిస్మిత. సా.మా. మిస్మి-వానిత.

వర్ణన (description) వాగీటు.

వర్ణయిత (describer) వాగీటరి. సా.మా. వాగీటు-కాను.

వర్ణించు (to describe) వాగీటు. **వర్ణితం** (described) వాగీటిదం.

వర్ణం[1] (రంగు అనే అర్థంలో) కౌరు. చూ. రంగు.

వర్ణం[2] (caste - కులం అనే అర్థంలో) త్రెవ.

వర్ణం[3] (గుణకర్మల విభాగాన్ని బట్టి ఏర్పడ్డ నాలుఁగు ప్రాచీన వర్ణాలలో ఏదైనా ఒకటి అనే అర్థంలో) రొక్కం.

వర్ణం[4] (అక్షరం అనే అర్థంలో) వ్రాయి. సా.మా. వ్రా.

వర్ణకం[1] (ప్రత్యయమనే అర్థంలో) వెనం. సా.మా. చేర్మి.

వర్ణకం[2] ('ఒక మాటలో అక్షరానికి గానీ, అక్షరమున్నరకి గానీ రెండక్షరాలకు గానీ మించని భాగం' అనే అర్థంలో) పావల్కు.

వర్ణచ్ఛాయ (shade of color) జవరం. సా.మా. నిగ్గు, వాసి.

వర్ణమాల (alphabet) వ్రాయోలి.

వర్ణ వ్యత్యయం (Metathesis - ఒక మాటలోని అక్షరాలు - అటుది ఇటూ, ఇటుది అటూ కావడం. ఉదా: పగులు → పలుగు) వ్రా-విజ్జోడు.

వర్ణాంధత/ వర్ణాంధత్వం (color-blindness) కౌరు-బైజ.

వర్ణాంధుఁడు (color-blind) కౌరుబైజరి.

వర్తకం (business) అంకోలు. **వర్తక వాణిజ్యాలు** (business and commerce) అంకోలంపుదేరాలు.

వర్తకుఁడు (businessman) అంకోలరి.

వర్తమానం (present) జరుమానం. **వర్తమానకాలం** (present time) జరుమాన కారు.

వర్తమానార్థకం (grammar - present tense) జరుమాన గడితి.

వర్తించు (to apply) రవణిల్లు వర్తింపఁజేయఁదగినది (applicable) రవణించలవి.

వర్తింపఁజేయు (to apply something to something) రవణించు.

వర్తింపఁజేసేవాఁడు రవణి.

వర్తింపు రవణింపు.

వర్తితం రవణిదం.

వర్తులం (round) గుండ్రం.

వర్తులాకారం గుండ్ర మైగిరి. **వర్తులాకారం గల** (roundish) గుండ్రని, గుండ్రటి. సా.మా. గుండ్రపాటి.

వర్ధంతి ప్రెందనాప.

వర్ధంత్యుత్సవం ప్రెందనాప వేఁడుక.

వర్ధమానం పెంపారువు. సా.మా. ప్రెంపారువు.

వర్ధమాన వృక్షం చూ. ఏరండం.

వర్ధిల్లు పెంపొందు. సా.మా. పెనుపొందు, ప్రెంపొందు, పురణించు, పొదలు, బాళు, రెక్కొను.

వర్షం (rain) వాన. సా.మా. జల్లు, తూర, కుఱిదం.

వర్షఋతువు నీరామని.

వర్షచ్ఛాయా ప్రాంతం (rain-shadow region) వాన తప్పుకోలు ఏఱువ.

వర్షబిందువు చినుకు. **వర్షసూచన** వాన క్రేవన.

వర్షాకాలం వానకారు. సా.మా. క్రొక్కారు, వానతఱి, ఆయటి. **వర్షాకాల మేఘాలు** వానకారు మబ్బులు.

వర్షించు (to rain) కుఱియు. సా.మా. చినుకు.

వలయం బరి. సా.మా. గిరి, గిరికీ.

వలయితం బరిదం, సా.మా. గిరిదం.

వల్మీకం పుట్ట. సా.మా. మడువ.

వల్లభుఁడు మేలువాఁడు.

వశం లోను. సా.మా. అంకియ, అగ్గం, చేవలతి, చేవాటు, లోఁబాటు. **వశంవదుఁడు**, **వశంవదురాలు** లోఁగరి. **వశుఁడు** లోఁగరి.

వశిత్వం ఒక (యోగసిద్ధి) అగ్గమరం.

వశీకరణం (mesmerization) లోఁగోలు. **వశీకరణ ఔషధం** మర్లుమందు. సా.మా. పెట్టుమందు, మైదు, మొగ్గసిరి. **వశీకరణ మంత్రం** అగ్గమాటం. **వశీకరణ శక్తి** అగ్గమోపకం.

వశీకరించు (to mesmerize) అగ్గంపఱచు.

వశీకారి లోఁగోలరి. సా.మా. అగ్గమరి, అగ్గంకాను.

వశీకృతం/ వశ్యం లోఁగోలుపాదు. సా.మా. అగ్గంపాదు.

వశ్యుఁడు లోఁగోలు. సా.మా. అగ్గం.

వశిత్వం ఒక (యోగసిద్ధి) అగ్గమరం.

వసంతం (spring) ఆమని. సా.మా. ననకారు, పూఁదఱి, పూలకారు. **వసంత కోకిల** ఆమని కోయిల. సా.మా. ననకార్తి కుహువ. **వసంత గానం** ఆమని పాట.

వసంతాగమనం (onset of spring) ఆమని రాక(డ).

వసతి (accommodation) చెన్నుగడ.

వసతిగృహం (hostel) ఉంగడ. **వసతిగృహ పాలకుఁడు** (hostel warden) ఉంగడేలు. **వసతిగృహ భోజనశాల** (hostel mess) అడపరం. **వసతిగృహ రుసుము** (hostel fees) ఉంగడ సస్కాను. **వసతిగృహవాసి** (hostel inmate) ఉంగటి. **వసతిగృహ సౌకర్యాలు** (hostel facilities) ఉంగడ మైమాయిలు.

వసిరం చూ. కరిపిప్పలి.

వసుకం చూ. అర్కం.

వసువు చూ. బకపుష్పం.

వసూలు (collection) రాఁబట్టు. **వసూలు చేయు** (to collect) రాఁబట్టు. **వసూళ్ళు చేసే సంస్థ** (collection agency) రాఁబట్టోరు. సా.మా. రాఁబట్టు పనుపోరు/ రో-పనుపోరు. **వసూలు చేసేవాఁడు** (collection agent) రాఁబట్టరి. **వసూలు చేయఁదగిన మొత్తం** రాబట్టుపాదు. **వసూలైన మొత్తం** రాఁబట్టిదం.

వసూళ్ళు జరిగే కార్యాలయం (collection office) రాఁబట్టిలి. సా.మా. రాఁబట్ల కెల్సమిలి. **వసూళ్ళ అధికారం** రాఁబట్ల మణియం. **వసూళ్ళ అధికారి** (collection officer) రాఁబట్ల మణియారి. **వసూళ్ళ రారాజు** (collection king) రాఁబట్ల రాఱేఁడు.

గమనిక : 'వసూల్' తెలుఁగు కాదు.

వస్తాదు జెట్టి.

వస్తువు (object/ article) వందం. సా.మా. ఇసిరె, ఉరువు, బండం. **వస్తువాహనాలు** బండివందాలు. సా.మా. పోవలి-వందాలు. **వస్తు సంపద** వందాది.

వస్త్రం (cloth/ textile/ fabric) బట్ట. సా.మా. గుడ్డ, వలువ, మడుగు. **వస్త్ర కర్మాగారం** బట్టల వానిలి. కార్మికుఁడు వలువల పనీను. **వస్త్ర దుకాణం** బట్టల

కొట్టు. సా.మా. వలువల కొట్టు, వలువల పసారం. **వస్త్ర-ధారణ** వలువఁదాల్పన. **వస్త్రధారి** వలువఁదాల్పు. **వస్త్ర పరిశ్రమ** (textile industry) వలువల హొంతం. **వస్త్ర పారిశ్రామికుఁడు** వలువల హొంతరి. **వస్త్రవిపణి** (cloth/ textile market) వలువల విల్పాణం. **వస్త్ర వ్యాపారం** వలివల అంకోలు. **వస్త్ర వ్యాపారి** వలువల అంకోలరి. **వస్త్ర శ్రేణి** (garments' range) ఉడుపుల వరాయి. **వస్త్ర సాంకేతికత** (textile technology) వలువల బిసెర్మి/ బిసెఱిమి. **వస్త్ర సాంకేతికతా శిక్షణసంస్థ** (institute of textile technology) వలువల బిసెర్మి చదువాణం.

వహ్వా ఆహా ఓహో.

వా

వాంఛ (desire) వైకం, వైక.

వాంఛా పరిపూర్తి వైక తనివి. సా.మా. వైక తనుపం. **వాంఛాపరుఁడు** వైకరి.

వాంతం (vomit) క్రాయిదం.

వాంతి చూ. వమనం.

వాకబు (enquiry) ఇమేదింపు. సా.మా. ఇమ్మేదింపు. **వాకబు చేయు** (to enquire) ఇమేదించు. సా.మా. ఇమ్మేదించు.

వాకూచి కారుగచ్చ చెట్టు.

వాక్కు/ వాక్శక్తి వాకలి. సా.మా. అనుకలి.

వాక్పారుష్యం ప్రల్లదం.

వాక్యం (sentence) నొడువు. **వాక్యనిర్మాణం** (syntax) నొడువల్లిక.

వాక్యాలంకారం లవి.

వాగ్వాదం (altercation) వావాటు.

వాగ్దత్తం వాదోఁటు. సా.మా. వాఁదోఁటిదం.

వాగ్దానం (promise) వాదోఁటు. సా.మా. నుడీవి, చేమాట. **వాగ్దానం చేయు** (to promise) మాట ఇచ్చు. సా.మా. వాదోఁటు, నుడీవించు. **వాగ్దానకర్త** (promiser) వాదోఁటరి. సా.మా. నుడీవరి. **వాగ్దానకర్త్రి** వాదోఁటరి, వాదోఁటరిత. సా.మా. నుడీవిత. **వాగ్దాన పత్రం** (promisory note) అరువాంకు. సా.మా. నుడీవాంకు. **వాగ్దాన పాలన** మాట చెల్లింపు. సా.మా. వాదోఁటు చెల్లింపు, నుడీవి చెల్లింపు. **వాగ్దానబద్ధం/ వాగ్దాన బద్ధుఁడు** మాటవైని. సా.మా. వాదోఁటువైని. **వాగ్దాన ప్రకటన** (manifesto) వాదోఁటరం. **వాగ్దాన భంగం** మాటఁదప్పకం. **వాగ్దాన యోగ్యం** వాదోఁటుపాదు. సా.మా. నుడీవిపాదు. **వాగ్దాన సాధ్యం** వాదోఁటలవి.

వాగ్బంధనం (మంత్రశాస్త్రంలో - అవతలివారు మాట్లాడలేని విధంగా మంత్రం వేయడం) వాకట్టు.

వాగ్వాదం/ వాగ్వివాదం వావాటు.

వాజ్నియతి/ వాజ్నియమం (ఉపాసనలో – "ఇవే మాట్లాడాలి, వీరితోనే మాట్లాడాలి, ఈయీ వేళల్లోనే మాట్లాడాలి" మొదలైన నియమాలు) వాజక్కం.

వాజ్నియతుఁడు (అలాంటి నియమం పాటించేవాఁడు) వాజక్కమరి.

వాజ్నియమ రహితుఁడు వాజక్కమాలు(వు). **వాజ్నియమ రహితురాలు** వాజక్కమాలు(వు). సా.మా. వాజక్కమాలిత.

వాఙ్మయం సతుకం. సా.మా. వ్రాయాది. **వాఙ్మయకారుఁడు** సతుకాను. **వాఙ్మయ చరిత్ర** సతుక జరిమి. సతుక జర్మి. **వాఙ్మయ సంపద** సతుక కలిమి, సతుక కల్మి.

వాఙ్మూలం వాకరి.

వాచకం[1] (పాఠ్యపుస్తకం అనే అర్థంలో) సఱపం. సా. మా. నేర్పుడాంకం, నేర్పుడు పొత్తం.

వాచకం[2] (గొంతు అనే అర్థంలో) గొంతుక.

వాచకం[3] (ఉచ్చారణ అనే అర్థంలో) పల్కరం. సా.మా. పలుకుబడి.

వాచనం (మంత్రాలు చదవడం) వల్లన.

వాచ్ మన్ బారికాను.

వాచ్యం (explicit in words) ఎగఁబల్కు. **వాచ్యత** ఎగఁబల్కు. సా.మా. ఎగఁబల్కరం.

వాజిదంతకం చూ. వాశిక.

వాజీకరణౌషధం (aphrodisiac) చూ. ఉద్దీపన[2] .

వాటిక/ వాడ కొటిక. సా.మా. కోటిక.

వాట్యాలకం చిట్టాముదపు చెట్టు.

వాణిజ్యం (commerce- దేశాల నడుమా, రాష్ట్రాల నడుమా ఎగుమతిదిగుమతులతో కూడుకున్న వ్యాపార వ్యవహారం) అంపుఁదేఱం. సా.మా. కోలీవి. **వాణిజ్య కార్యకలాపాలు** (commercial operations) అంకో-లి(టి) పనిమారాలు. **వాణిజ్యపర ఉత్పత్తి** (comme–rcial production) అంకోలి(టి) సయారం. **వాణి-జ్యపర ఉత్పాదన** (commercial product) అంకో-లి(టి) వానిదం. **వాణిజ్యశాఖ** అంపుఁదేఱపు లేట. **వాణి-జ్యశాఖామంత్రి** అంపుఁదేఱ ప్రెగడ. **వాణిజ్య సంబంధాలు** అంపుదేఱ(పు) తొలాలు.

వాతం (ఆయుర్వేదం చెప్పే త్రివిధ దోషాలలో ఒకటి) ఈద. **వాతకారి** ఈదకాను. **వాతగుణం** ఈదతనరం. **వాతప్రకృతి** ఈదాలుడి. **వాతప్రకోపం** ఈద చెలంగం. **వాతబాధలు** ఈదనోవులు. **వాతరోగం** కిరుదెస. సా.మా. ఈదజబ్బు, ఈదత్యాలు. **వాతరోగి** ఈదరి. **వాత-సంబంధి** ఈదతొలం. సా.మా. ఈదటి.

వాతౌషధం ఈద మందు.

వాతావరణం[1] (atmospehere) గాలిబైలు. **వాతావరణ పీడనం** (atmospheric pressure) గాలిబైలొత్తిడి.

వాతావరణం[2] (weather) కరోలి. **వాతావరణ పరిస్థి-తులు** కరోలి అయినిల్కలు. **వాతావరణ చాంచల్యాలు** (weather fluctuations) కరోలి అట్టిట్లు. సా.మా. కరోలి రెపారాలు.

వాతావరణం[3] (climate) క్రమ్మిడి. **వాతావరణ పరిస్థి-తులు** (climatic conditions) క్రమ్మిడి అయినిల్క-లు.

వాతావరణ అధ్యయనం కరోలి చదువరం. **వాతావరణ కేంద్రం** కరోలి నటారం. **వాతావరణ జోస్యం** కరోలి కాఁబల్కు/ మునువల్కు. **వాతావరణ నివేదిక** కరోలి కాఁదెల్పిక. **వాతావరణ విశేషాలు** కరోలి వైమాలాలు. **వాతావరణ పరిశీలన** కరోలి తేఱిచూడ్కి. **వాతావరణ పరిశోధన** కరోలి నెమకు/ నెమకాటం. **వాతావరణ యాప్** (weather app) కరోలి రవణం. **వాతావరణ వార్తలు** కరోలి కోటీలు. **వాతావరణ శాఖ** కరోటి లేట. **వాతావరణ శాస్త్రం** కరోలెర్మి. **వాతావరణ శాస్త్రవేత్త** కరోలెర్మివాను. **వాతావరణ సంస్థ** కరోలిమైతి. **వాతావరణ సమాచారం** కరోలి తెలిమానం. **వాతావరణ హెచ్చఱిక** కరోలి హెచ్చఱిక.

వాత్సల్యం (పిన్నల పట్ల పెద్దలు చూపే ప్రేమాభిమానాలు) అరిమిలి, అర్మిలి. **వాత్సల్యపాత్రుఁడు** అరిమిలిపాదు, అర్మిలిపాదు.

వాదం (argument) వాటు. సా.మా. అలవల్కు. **వాదకారుఁడు** వాటుకాను. సా.మా. అలవల్కరి. **వాదన**

వాటు. సా.మా. అలవల్కు. **వాదపటిమ** వాటుపోటరం. **వాదపటిమ గలవాఁడు** వాటుపోటరి.

వాదించు (to argue) వాటు. సా.మా. అలవల్కు.

వాది (arguer) వాటి. అలవల్కరి.

వాదోపవాదం వాటు-పైవాటు.

వాదకం (player – record–player, CD player, DVD player etc.) ఆడ్పెన.

వాద్యం (musical instrument) వాయిదం. **వాద్యకారుఁడు** వాయిదకాను. **వాద్యకార బృందం** (orchestra) వాయిదాది.

గమనిక :- తెలుఁగు 'వాయించు' ధాతువు గానీ దాని 'క్త' ప్రత్యయ రూపమైన 'వాయిదం' గానీ సంస్కృత 'వాద్యం' నుంచి రాలేదు. తెలుగు 'వాయించు' ధాతువు యొక్క తొలు–తటి రూపం 'వాగించు'. అది 'నోరు' అనే అర్థమిచ్చే 'వా' శబ్దానికి 'ఇంచు' ప్రత్యయాన్ని చేర్చఁగా ఏర్పడింది. నోటితో పాడినట్లు ఆ సాధనం చేత పాడించడం అని ఉద్దిష్టార్థం.

వానప్రస్థం/ వానప్రస్థాశ్రమం అరగణం, అర్గణం. **వానప్రస్థుఁడు** అరగణవాను. **వానప్రస్థురాలు** అరగణురాలు.

వాపసు/ వాపస్ తలారం. వాపస్ **ఇచ్చు/ వాపసు చేయు** (to return) తలారం చేయు. సా.మా. తలారించు. **వాపసు కానిది** తలారగాణి. **వాపసు చేసేవాఁడు** తలారకాను. **వాపసు చేసినది** తలారిదం. **వాపసు చేయదగినది** తలారపాదు. **వాపసు వచ్చు** (to come back) తలారిల్లు. **వాపసు వెళ్ళు** (to go back) తలారపోవు.

గమనిక : 'వాపస్' తెలుఁగు కాదు.

వాపి నడబావి. సా.మా. దొరువు.

వాపీమాతృక (well–irrigated farm - బావినీరు పాఱించి పండించే పొలం) ములుం, ములుము.

వామహస్తం ఎడమ చేయి. సా.మా. బడిచేయి.

వామనుఁడు పొట్టివాఁడు. సా.మా. కుసుని, కొట్ర, గిటక గిడ్డ, గిఱక, పొదడు, పొదిటి.

వామాచారం తఱసిల్లం.

వామాచారి తఱసిల్లమరి.

వాయిదా[1] (a payment in instalment) కంతు.

వాయిదా[2] (postponement) అసర. **వాయిదా పడు** అసరపడు. **వాయిదా పడినది** (postponed) అసరవాను. **వాయిదా వేయఁదగనిది** అసరపఱ. **వాయిదా వేయఁదగినది** అసరపాదు. **వాయిదా వేయు** (to post pone) అసరవేయు. **వాయిదా వేసేవాఁడు** అసరకాను.

వాయవ్యం (Northwest) ఈదాటి. **వాయవ్యముఖం** ఈదాటిమోము.

వాయవ్యాస్త్రం (పురాణాల్లో చెప్పిన ఒక మంత్రాయుధం) ఈదకోల.

వాయుగుండం మమ్ము.

వాయుగోళం వీవగుండరం.

వాయుగ్రహం వీతపలి.

వాయుదేవుఁడు సురాంకుఁడు.

వాయుబీభత్సం గాడ్పు-నిప్పచ్చం.

వాయువు[1] (గ్యాస్ అనే అర్థంలో) వీవు. (సమాసంలో పూర్వావయవంగా) వీవ- / వీవ్-

వాయువు[2] (మామూలు గాలి అనే అర్థంలో) గాలి. సా.మా. వీత, వీతం, వీదం, వీవలి, కరువలి, గాడ్పు, సుర, సురా.

వారం (week) హేడం. **వారఫలాలు** హేడ పంటకాలు.

వారణ సవర.

వారణ బుస చూ. కదళి.

వారధి (bridge) వంతెన. సా.మా. అట్టెడ, దాఁటు-మాను, కడమాను.

వారసత్వం (heritage/ legacy) తరువానికం. **వారసత్వంగా వచ్చు** తరువానికంగా వచ్చు. సా.మా. తరువానిల్లు. **వారసత్వ కట్టడం** (heritage structure) తరువానిక కట్టడం. **వారసత్వచిహ్నం** (symbol of heritage) తరువానికపు గుర్తు. సా.మా. తరువానిక మార్కలి. **వారసత్వ సంప్రదాయం** (bequeathed tradition) తరువానిక ప్రానోజ.

వారసుఁడు (heir) తరువాను. **వారసురాలు** (heiress) తరువానిత.

వారాంతం (weekend) హేడర్తి.

వారించు సవరపెట్టు.

వార్డ్ (ఒక ప్రజాభవనంలో ఒక ప్రత్యేక ప్రయోజనం కోసం కేటాయించిన భాగం) వీటిలి. **వార్డర్** (అటువంటి భాగానికి పర్యవేక్షక అధికారి) వీటిలీను. **వార్డెన్** (హాస్టల్ లో) ఉంగడేలు.

వార్త (news) కోటి, కోటీ. **వార్తల సెన్సార్షిప్** కోటీల ఉసుమరం/ ఉస్మరం. **వార్తలను సెన్సార్ చేయు** కోటీలను ఉసుమరించు. **వార్తలను సెన్సార్ చేసేవాఁడు** కోటీల ఉసుమరి.

వార్తాకి చూ. భంటాకీ వృక్షం.

వార్తానివేదన (newsreporting) కోటిఁదెల్పన. **వార్తా పత్రిక** (newspaper) కోటి తరాంకు. **వార్తావాహిని** (news channel) కోటి పావారిక. **వార్తావిశేషాలు** కోటీల వైమాలాలు. **వార్తాహరుఁడు** (news correspondent) కోటిఁదెల్పరి.

వార్తికం (short notes) విర్వాది. **వార్తిక కారుఁడు** విర్వాదికాను.

వార్ధక్యం (old age) ముసలితనం. సా.మా. ముదుసలితనం, ముదిమి. **వార్ధక్యదశ/ వార్ధక్యావస్థ** ముదిమి అంచె. సా.మా. ముదిమంచె, ముదిమి తాపిక.

వార్షికం (annual) ఏటా. సా.మా. ఏటేటి. **వార్షిక నివేదిక** (annual report) ఏటా కాఁదెల్పిక. **వార్షిక లాభం** (annual profit) ఏటా దక్కు.

వార్షికాదాయం (annuity – వ్యక్తిగతంగా) పడితరం.

వార్షికోత్సవం (annual celebration) ఏటేటి వేఁడుక(లు).

వాశిక (Justicia adhatoda) అడ్డసరపు చెట్టు. సా.మా. అడ్డసరం.

వాసంతి చూ. మాధవీలత.

వాసన[1] (smell - ముక్కుకు కలిగే అనుభూతి అనే అర్థంలో) తావి. సా.మా. తైలిక, సోంకం, కమిత, పసి.

వాసన[2] (conditioning - ఆధ్యాత్మికం : పూర్వజన్మ సంస్కారాలు అనే అర్థంలో) పారువ. సా.మా. లోఁజందం.

వాసనామయం (వేదాంతంలో) పారువ-కలగం సా.మా. లోఁజంద నింటం.

వాసనా క్షయం (వేదాంతంలో) పారువల డిందు/డిందుపాటు.

వాసికం చూ. వాశిక.

వాసి/ వాస్తవ్యుఁడు (resident) కాఁపరస్థుఁడు. సా.మా. కాఁపు. **వాసిని/వాస్తవ్యురాలు** కాఁపరస్థురాలు. సా.మా. కాఁపెత.

గమనిక :- ఈ మాట 'కాఁపురం' అనే రూపంతో వాడుకలో ఉంది. కాని ఇదే కాక తెలుఁగులో 'పు' వర్ణకంతో ఎసవాడఁ బడే 'మూఁపురం, గోపురం' మొదలైన మాటలన్నీ తప్పే. సంస్కృతంలో వాడకపోయినా ఈ రూపాలు 'ఒక రకమైన' సంస్కృతీకరణలే. వీటి యొక్క అసలు రూపాలు 'ప' వర్ణకంతో కూడుకున్నవి. అంటే – 'కాఁపరం, మూఁపరం, గోపరం' అనేవే సరియైన రూపాలు. ఎందుకంటే వీటిల్లో ఉన్న అచ్చతెలుఁగు ప్రత్యయం 'అరమే'. 'ఉరం' కాదు.

వాస్తవం (actuality, fact) నిక్కువం. **వాస్తవ చిత్రణ** (portrayal of reality) నిక్కువ మేవకం. **వాస్తవ జీవితం** (real life) నిక్కువ బ్రదిమానం. **వాస్తవవాదం** (realism) నిక్కువాటు, నికువాటు. **వాస్తవవాది** (realist) నిక్కువాటి, నికువాటి.

వాస్తవాధీన రేఖ (Line of Actual Control or LAC – రెండు దేశాల నడుమ శాశ్వత ఎల్ల ఇంకా నిశ్చయం కానప్పుడు గీసుకున్న ఆపటి ఎల్ల) నిక చేవాటు గీత.

వాస్తవికం (realistic) నిక్కువాప, నికువాప.

వాస్తవ్యుఁడు (resident) కాఁపరస్తుఁడు. సా.మా. నెలవరి.

వాస్తు వలంకం. **వాస్తుశాస్త్రం** వలంకెటిమి, వలంకెర్మి. **వాస్తువేత్త** వలంకరి. **వాస్తుబద్ధం** వలంకాప.

వాహకం (medium) చేరుమానం.

వాహనం (vehicle) బండి. సా.మా. ఎక్కుడు, గిఱ్ఱంగి, గిఱంగి, మక్కెర, మాడి, హుమా, హుమాయి, హుమాయ్. **వాహన ఋణం** బండి అప్పు. సా.మా. బండివారకం, హుమావారకం. **వాహన కారకుఁడు** (significator of vehicles - జ్యోతిశ్శాస్త్రంలో– శుక్రుఁడు) బండికాను, బండీవరి. **వాహన క్రేత** (వాహనం కొనేవాఁడు) బండికోలి. **వాహన చోదకుఁడు** బండి-నడపరి. **వాహన చోదన** బండి-నడపకం. **వాహన డిజైన్** బండి కాగీటు. **వాహన తయారీ** బండివానకం. **వాహన తయారీదారు** బండి వానరి. **వాహనదారు/ వాహన యజమానుఁడు** బండివాను. **వాహన దృఢత్వం** (fitness) బండి గట్టితనం. **వాహన పరిశ్రమ** బళ్ళ హొంతం. **వాహన ప్రమాదం** బండి మోపాది. **వాహనబీమా** బండి హవణు. **వాహన బృందం** (convoy) మక్కెరాది. **వాహన బ్రాండ్** బండి అంగుర్తు. **వాహన యాజమాన్యం** బండి తారివానికం. **వాహనయోగం** బండిరావిదం. **వాహన లైసెన్సు** బండివల్లెం. **వాహన విక్రేత** బండి-అమ్మరి. **వాహన విడిభాగాలు** బండి విడివీట్లు. **వాహన సమ్మర్దం** బళ్ళ త్రొక్కిడి. **వాహన సాంకేతికత** బండి బిసెర్మి. **వాహన సుంకం** బండి పన్ను. **వాహన సుఖం** బండిహాయి. **వాహనసౌకర్యం** బండిమైమాయి. **వాహన-స్థానం** (జ్యోతిశ్శాస్త్రంలో – నాలుఁగో ఇల్లు) బండ్ల ఇల్లు.

వాహనాల కంపెనీ బళ్ళ పదువం. **వాహనాల కర్మాగారం** బళ్ళ వానిలి/ వానుప్రాకం. **వాహనాలకై అప్పిచ్చేవాఁడు/ అప్పిచ్చే సంస్థ** (vehicle financier) బళ్ళ రోవామరి. **వాహనాల చట్టం** బళ్ళ చట్టం. **వాహనాల దుకాణం** బళ్ళ పసారం. **వాహనాల పార్కింగ్** బళ్ళ నిలుబైలు. **వాహనాల మరమ్మత్తు** బళ్ళ బాగుసేత. **వాహనాలను మరమ్మత్తు చేసే చోటు** (garage) బళ్ళ బాగాణం. **వాహనాల షెడ్డు** బళ్ళ ఇలారం.

వాహనాల షోరూమ్ బళ్ళ చూప్రాకం.

వాహకం (physics : a medium) చేరుమానం.

వాహకుఁడు మోవరి. సా.మా. పెఱికాను.

వాహ్యాళి వయ్యాళి. సా.మా. ఒయ్యవాళి, వయ్యవాళి.

గమనిక :- 'ఒయ్య' అంటే నెమ్మదిగా. 'వాళి' అంటే దారి. ఈ రెండు మాటలూ కాక, ఇక్కడ మూఁడో మాట (నడక?) ఏదో

వాడుకలో మాయమయినట్లు కనిపిస్తున్నది. నెమ్మదిగా 'దారి వెంట' నడవడం అని దీని అర్థం.

ఈ విధంగా 'వాహ్యాళి' వాస్తవంగా తెలుఁగులోంచి తీసి మార్చి సంస్కృతపు ఖాతాలో చేర్చివేయఁబడ్డ మాటయే అయినా, అది సంస్కృతమేనని ఆ భాషాభిమానులు అంటారు. ఇందుకు వారిచ్చే వ్యుత్పత్తి కొంచెం విచిత్రంగా ఉంటుంది. వారనేది – 'వాహ్యం' అంటే గుఱ్ఱం. 'ఆళి' అంటే 'వరుస'. 'గుఱ్ఱాల వరుస మీఁద విహారానికి వెళ్ళడం' అని మొత్తమ్మీద దాని అర్థం. ఇందులో కూడా విహారమనేది ప్రస్తావించఁబడడం లేదు.

నా అభిప్రాయమేంటంటే – సంస్కృతంలో గుఱ్ఱానికి 'వాహ్య' మనే పేరు ఎక్కడా లేదు. 'వాహ'మనే మాట ఉంది, కానీ అప్రసిద్ధం. రోజూ చేసే పని కోసం అప్రసిద్ధ మారుమూల పదాల్ని ఎవఱూ ఎంచుకోరు. అంతే కాక గుఱ్ఱాల మీఁద తిర–గడాన్ని 'విహార'మని ఎవఱూ పిలవరు. గుఱ్ఱం మీఁద పరిగె–త్తడమే తప్ప నెమ్మదిగా 'విహారం' చేయడం కుదరదు. గుఱ్ఱపు ప్రయోజనమే పరిగెత్తడం. అందుచేత 'విహరించా'లనుకునే వాఁడెవఁడూ గుఱ్ఱమెక్కఁడు.

ఇందులో మఱో ముఖ్య విషయం – ఈ 'వాహ్యాళి' అన్న మాట తెలుఁగువారికి తప్ప భారతదేశంలో ఈ ఇతర భాషల వారికీ తెలీదు. సరే, "ఇది సంస్కృత మాటయే" అనుకుందామంటే ఇది ఆధునిక నిఘంటువులలోనే తప్ప, అమరకోశం లాంటి ఏ ప్రాచీన సంస్కృత నిఘంటువులోనూ కనిపించదు. కాఁబట్టి ఈ మాటకి మూలం తెలుఁగేనని స్పష్టమవుతోంది.

వి

వింజామర వీచోపు. సా.మా. ఆలవట్టం, వీవెన, సీవిరి, సురఁటి, సూరెపాను, జల్లి.

వికంకతం(Feronia elephantum) పుల్లవెలగ చెట్టు.

వికటం మింకిరి. సా.మా. మింకి. **వికటకవి** మింకిరి పోహి. **వికటరూపం** మింకిరి కానువు.

వికటాకృతి మింకి మైగిరి.

వికటాట్టహాసం మింకి కహారం.

వికటించు మింకిరిల్లు. సా.మా. మింకిరించు.

వికసించు విఱియు. **(మిక్కిలి వికసించు** = విక్కవిఱి-యు, వెల్లివిఱియు, వెల్లివొడుచు).

వికలాంగత్వం (handicap) అవిటితనం. సా.మా. అవిటికం, కొనటితనం, దొడవతనం, వీట్రికామికం.

వికలాంగుఁడు (handicapped man/ boy) అవిటి, అవిటివాఁడు. సా.మా. అవిటివాను, అవిటీను, ఒప్పర, కుడిపి, కొనటి, దొడవ, వీటు-రికామి, వీట్రికామి. **విక-లాంగురాలు** (handicapped woman/ girl) అవిటి. సా.మా. అవిటిత, కొనటి, కొనటిత, దొడవ, వీట్రికామి, వీట్రికా-మిత.

వికలాంగుల కార్పొరేషన్ వీట్రికామీల రామైతి. **వికలాం-గుల కోటా** వీట్రికామీల ఎడాపన. **వికలాంగుల పెన్షన్** వీట్రికామీల వరవర్తి. **వికలాంగుల పాఠశాల** వీట్రికామీల బడి. **వికలాంగుల హాస్టల్** వీట్రికామీల ఉంగడ.

వికల్పం మారుజ్ఞ.

వికస చూ. మంజిష్ఠ.

వికారం ఉలుకరం, ఉలుగరం. సా.మా. ఉల్కరం, ఉల-గరం. **వికార చేష్టలు** ఉలకరపు చైవులు. **వికార రూపం** ఉలకర(పు) కానువు.

వికారి ఎబ్రాసి. సా.మా. ఉలుకరి. ఉల్కరి, ఉలకరి, ఉలగరి.

వికాసం రోకు. సా.మా. విఱిత, విఱియకం.

వికిరణం[1] చెదిరిక. **వికిరణ శీలం** చెదురువు.

వికిరణం[2] చూ. అర్కం.

వికీర్ణం చెదిరిదం.

గమనిక : 'వికిరణం' అనే మాటని కొందఱు radiation అనే అర్థంలో వాడుతున్నారు. ఆ అర్థంతో నేను ఏకీభవించడం లేదు.

వికృతం (ugly) ఎబ్రం. సా.మా. ఎబ్బరం, ఎబ్బెట్టు. **వికృత రూపం** ఎబ్ర(పు) కానువు.

వికృతాకారం ఎబ్ర(పు) మైగిరి.

వికృతి (deformity) ఎబ్రకం. సా.మా. ఎబ్బెరికం, విమారిక.

విక్రమం (gallantry) చూ. పరాక్రమం. **విక్రమశాలి** చూ. పరాక్రమశాలి. **విక్రమించు** చూ. పరాక్రమించు, పురిలోము.

విక్రయం (sale) అమ్మకం. సా.మా. తెగుబడి, వెలఁబేటు. **విక్రయశాల** అమ్మిలి.

విక్రయించు అమ్ము. సా.మా. వెలఁబేటు.

విక్రేత అమ్మరి. సా.మా. వెలఁబేటరి.

విక్లబం, **విక్లబుఁడు విక్లబురాలు** బెగడువు, బెగ్గడువు. **విక్లబత్వం** బెగడు. సా.మా. బెగ్గడం.

విఖ్యాతం, **విఖ్యాత పురుషుఁడు/ విఖ్యాతుఁడు**, **విఖ్యాతి** చూ. ప్రఖ్యాతం.

విగ్రహం (idol, statue) వేరం. సా.మా. మైపోసు. **విగ్రహ ప్రతిష్ఠ** వేర(పు) కోనిల్పన. **విగ్రహ ప్రతిష్ఠాపకుఁడు** వేరకోనిల్పు. సా.మా. వేరకోనిల్పరి.

విగ్రహారాధక జాతి (idolatrous race) వేరకొల్పరి త్రేసు. **విగ్రహారాధక దశ** (idolatrous stage/ phase) వేరకొల్పరి అంచె. **విగ్రహారాధక దేశం** (idolatrous country) వేరకొల్పరి సీమ. **విగ్రహారాధక నాగరికత** (idolatrous civilization) వేరకొల్పరి తీరుంటం. **విగ్రహారాధక మతం** (idolatrous religion) వేరకొల్పరి కొల్వలి. **విగ్రహారాధక సంప్రదాయం** (idolatrous tradition) వేరకొల్పరి ప్రానోజ.

విగ్రహారాధకుఁడు (idolator) వేరకొల్పి.

విగ్రహారాధన (idolatry) వేరకొల్పన, వేరకొల్పు.

విఘాతం చుక్కెదురు. **విఘాతకారి** ఎదురుచుక్క.

విఘ్నం డెక్కు. **విఘ్ననాశకుఁడు** డెక్కు(ల) పొకాల్పి. విఘ్ననాశనం డెక్కు(ల) పొకాలు/ పొకాల్. విఘ్నేశ్వరుఁడు డెక్కు(ల) దొర.

విచక్షణ (discretion) విడఁగానిక. సా.మా. విడఁగాంచిక, విడఁగానకం, విడఁగానరం. **విచక్షణయుతం** విడఁగానరం. **విచక్షణపరుఁడు/ విచక్షణయుతుఁడు**, **విచక్షణపరురాలు** విడఁగానువు. సా.మా. విడఁగానరి, విడఁగాంచరి, విడఁగాంచువు.

విచక్షణారహితం విడఁగానని. **విచక్షణా రహితుఁడు**, **విచక్షణా రహితురాలు** విడఁగానమరి. **విచక్షణా రాహిత్యం** విడఁగానమి.

విచారం (sorrow) వగపు. సా.మా. వగ. **విచారగ్రస్తుఁడు** వగ-వరుగు.

విచారణీయం/ విచార్యం (బాగా ఆలోచించఁదగినది చింతించఁదగినది) వగపాదు. సా. మా. తలపోయల్వి.

విచారించు వగచు.

విచారించేవాఁడు వగపరి. సా.మా. వగవాను.

విచారణ (enquiry/ investigation) కన్వీనం సా. మా. కనువీను, కన్వీను, కనువీనింపు. **విచారణ ప్రక్రియ** (investigation procedure) కన్వీన(పు) ఔనోజ. **విచారణ బృందం** (investigation team) కన్వీన(పు) జట్టు.

విచారణాధికారి (investigation officer) కన్వీనరి. సా.మా. కన్వీన(పు) మణియారి.

విచారించు (to inquire, to investigate) కనువీనించు.

విచిత్రం (strange) వింత. సా.మా. విడ్డూరం, చోద్యం, ఇంగం. **విచిత్ర ఘటన** వింత జరుక. **విచిత్ర చేష్ట** వింత చైవు. **విచిత్ర పరిణామం** వింత ఎసమారిక. **విచిత్ర పరిస్థితి** వింత అయినిల్క. **విచిత్ర ప్రవర్తన** వింత నడవడి/ నడత **విచిత్ర భంగిమ** వింత హోయిక. **విచిత్ర మనస్తత్త్వం** వింత లోఁగాకడ. **విచిత్ర వ్యక్తి** వింత వేదారు. **విచిత్ర సన్నివేశం** వింత కూడమానం.

గమనిక : 'వింత. పిందె, మీఁద' లాంటి మాటల యొక్క Proto-Telugu రూపాల నడిమి భాగంలో ఒక 'రు' వర్ణకం ఉండేది. అంటే ఇలాంటివి మొదట్లో 'విరుంద, పిరుంద, మిరుంద' అన్నట్లుగా పలకఁబడేవి.

'విడ్డూరం, చోద్యం' అనే మాటలు వైకృతాలని భావించఁబడుతున్నాయి. కానీ వీటికి మూలమైన సంస్కృత మాటలు (అసలవి ఉంటే) ఇదే అర్థంలో నాకెక్కడా కనబడలేదు. వీటికి మూలంగా చెప్పబడుతున్న 'విడ్వరం, శోధ్యం' అనేవి తెలుఁగు మాటల్ని అనుసరించి కృత్రిమంగా కల్పించిన ప్రకృతుల్లా ఉన్నాయి. ఈ మాటలకు బదులు సంస్కృతంలో వేఱే మాటలు వాడతారు. ముఖ్యంగా 'విడ్వరం' అనే మాటకి సంస్కృతంలో వ్యుత్పత్తే లేదు. కాఁబట్టి వీటి తెలుగు వ్యుత్పత్తులు ఇంకా బయటపడకపోయినా ప్రస్తుతానికి వీటిని తెలుఁగు మాటలుగానే భావించడానికి అభ్యంతరం లేదు.

విచ్ఛిత్తి (fission, dismemberment, fragmentation) వడుసు. సా.మా. ఎడలిక. **విచ్ఛిన్నం** వడుసు. సా.మా. ఎడలిదం. **విచ్ఛిన్నమగు** వడుసగు. సా.మా. ఎడలు. **విచ్ఛిన్నకారి** వడుసుకాను. సా.మా. ఎడల్పరి, ఎడల్పి.

విచ్ఛేదం వడుసు. సా.మా. ఎడల్పు.

విజయం (triumph) గెలుపు, గెల్పు. సా.మా. గెలువం, నెగ్గకం, నెగ్గు, నెగ్గుదల, నెట్టం, అంగవం, మక్కం. **విజయం చేయు** వేంచేయు. **విజయసాధన** గెలుపు గుఱిగోటు. **విజయం సాధించు** గెలుపు గుఱిగోటు. సా.మా. గెలుగుఱిగోటు, గెల్గుఱిగోటు. **విజయలక్ష్మి** గెలుపుజేజి. **విజయ విహారం** గెల్పసివాఱు.

విజయోత్సాహం గెలువ కేరింత. సా.మా. గెలుకేరింత, గెల్కేరింత.

విజేత గెలువరి. సా.మా. గెలుపరి, గెలువాను, నెగ్గరి, అంగవి.

గమనిక :- 'విజయం చేయు' అనేది తెలుఁగు 'వేంచేయు' కే సంస్కృత అనుకరణ కావచ్చు. ఎందుకంటే సంస్కృతంలో 'విజయ' శబ్దానికి 'రావడం' అనే అర్థం లేదు.

విజయదశమి జేజి ప్రోదం.

విజృంభణ చెలరేఁగుడు. సా.మా. కెరలిక, కెరల్, చెలరేఁక, చెలరేఁకం, చెలరేఁకువ, జువ్వరం, జూవరం, కటపుట, కొప్పరింత.

విజృంభించు చెలరేఁగు. సా.మా. ఉరవడించు, ఏసరేఁగు, కవ్వు, కసిమసఁగు, కెరలు, కెరల్వొడుచు, చిందరగొను, చిమ్మరేఁగు, చెలఁగు, చెలయు, జువ్వరించు, జూవరించు, నలిరేఁగు, పిచ్చలించు, పెచ్చరిల్లు, పేర్రేఁగు, మారిమసఁగు, రెచ్చు, రెచ్చిపోవు, రేఁగు, రేయు, లాయు, సెలయు.

విజృంభించేవాఁడు చెలరేఁగరి. సా.మా. జువ్వరి, జూవరి.

విజృంభితం చెలరేఁగిదం. సా.మా. రెచ్చిదం, జువ్వరిదం, జూవరిదం.

విజ్ఞప్తి (an appeal) మనవి. **విజ్ఞప్తి పత్రం** మనవాంకు. **విజ్ఞప్తికారుఁడు** మనవికాను. **(ఏ విషయమై విజ్ఞప్తి చేశారో**

అది = మనవిదం. **విజ్ఞప్తిని ఏ వ్యక్తి అందుకోవాలో అతఁడు** = మనవిదుఁడు).

విజ్ఞానం (science) ఎఱిమి, ఎర్మి. **విజ్ఞానశాస్త్రాలు** (sciences) ఎఱుములు. ఎర్ములు. సా.మా. ఎఱిమీలు, ఎర్మీలు, ఎఱిమికట్టకాలు. **విజ్ఞాన సంబంధమైన** (scientific) ఎఱిమిటి. సా.మా. ఎర్మిటి. **విజ్ఞాన సర్వస్వం** (encyclopedia) ఎలమోఁపం. **విజ్ఞాన సర్వస్వం** లాంటి (encyclopedic) ఎలమోఁపంటి.

విజ్ఞాని (scientist) ఎఱిమరి. సా.మా. ఎఱిమివాను, ఎర్మివాను.

విజ్ఞాపన, విజ్ఞాపన పత్రం చూ. విజ్ఞప్తి.

విటకత్తె (సుఖదాతకు ఎదురుమేలు చేసేది) బొజుగురాలు, జుమ్మరాలు, జుమ్మిత, జుమ్మెత, గోవాలిత.

విటుఁడు (డబ్బిచ్చి సుఖం కొనుక్కునేవాఁడు) బొజుగు. సా.మా. జుమ్మి, జుమ్మికాఁడు, గోవాలు.

విట్ఠదిరం చూ. అరిమేద వృక్షం.

విడంగం (Embelia ribes) వాయువిళంగపు చెట్టు. సా.మా. సూలపొట్టు చెట్టు.

వితండావాదం (convoluted argument) పెడవాటు.

వితండావాది పెడవాటి.

గమనిక : 'వితండ' కి ఉన్న నిజమైన అర్థం వేఱు. ఇక్కడ జన ప్రాచుర్యంలో ఉన్న అర్థమే ఇవ్వఁబడింది.

వితంతువు (widow) ప్రానైదువ. సా.మా. త్రెంపి, ప్రాముత్తో. **వితంతు పింఛన్** ప్రానైదువల వరవర్తి. **వితంతు పునర్వివాహం** ప్రానైదువల మారుమనువు.

వితరణ[1] (munificence) ఈవి. సా.మా. దోఁటు, ఇందం. **వితరణశీలం** ఈవరితనం. సా.మా. దోఁటరికం, ఇందరికం. **వితరణశీలి** (munificent) ఈవరి. సా.మా. దోఁటరి, ఇందరి.

వితరణ[2] (distribution – పంచడం అనే అర్థంలో) పంపిణి. సా.మా. పందేరం, పంద్యారం.

వితర్కం మరు-కతన, మారు-కతన.

విత్తం చూ. ధనం.

విదగ్ధుఁడు నెరవణికాను.

విదశ (జ్యోతిష్యంలో) బైతాపిక.

విదారి చూ. క్రోష్ట్రి.

విదారిగంధ చూ. అంశుమతీవృక్షం.

విదిక్కు (corner direction) మూల, మూలక్రేవ. సా.మా. నడిక్రేవ.

విదితం (known) తెలిదం. సా.మా. ఎఱిఁగిదం. **విదితపూర్వం** ముందే తెలిసినది. సా.మా. ముందెలిదం.

విదియ గెడిక.

విదూషకుఁడు (clown) ఇకిలారి. **విదూషక చేష్టలు** (clownish antics) ఇకిలారి చేతలు. **విదూషక పాత్ర** (clown's role) ఇకిలారి సాతం.

విదేశం (foreign country) విసీమ (విడి + సీమ). సా.మా. లాసీమ (లాయి + సీమ). **విదేశ దండయాత్ర** విసీమల సూయాణం. **విదేశ పాలన** (foreign rule) విసీమ ఏల్బడి. **విదేశ యానం/ విదేశ యాత్ర** (foreign travel) విసీమ తెర్లం. **విదేశ వాణిజ్యం** (foreign/ overseas trade) విసీమ అంపుదేరం.

విదేశాంగమంత్రి (foreign minister) విసీమ మెలఁగరాల ప్రెగడ. **విదేశాంగశాఖ** (foreign ministry) విసీమల లేట. **విదేశాల ఆక్రమణ** (foreign occupa–

tion) విసీమల అరుముకోలు/ అరుముడు. **విదేశీయం** (foreign) విసీమటి. **విదేశీయుఁడు** (foreigner) విసీమరి. సా.మా. లాసీమరి.

విద్య (studies/ education) చదువు. సా.మా. నేఱిమి, నేర్మి.

విద్యాగురువు (ఆధ్యాత్మిక/ పరమార్థ గురువు కన్నా వేఱైన లౌకిక గురువు) చదుకాంచువు. సా.మా. నేర్మి-కాంచువు. **విద్యాబుద్ధులు** చదువు-తెలువులు. **విద్యా-పాలసీ** (education policy) చదువుల పోఁగైవడి. **విద్యాబోధన** చదువు-నేర్పకం. సా.మా. చదువుఁజెప్ప-కం. **విద్యాభ్యాసం/ విద్యాసాధన** చదు-సంసల్పన. **విద్యా-మంత్రి** (minister of education) చదువుల ప్రెగడ. **విద్యామంత్రిత్వ శాఖ** (ministry of education) చదువుల సెసారికం. **విద్యాయోగం** చదువబ్బకం. సా.మా. చదురావిదం. **విద్యార్థి** (student) నేఱువాను. సా.మా. నేర్వాను. **విద్యార్థిని** నేఱువాను, నేర్వాను. సా.మా. నేఱువానిత, నేర్వానిత. **విద్యాలయం** (college/ institute) చదువాణం. సా.మా. నేఱిమిప్రాకం. **విద్యా వంతం**, **విద్యావంతుఁడు** (educated) చదువాను. **విద్యావంత జనాభా** చదువాను పరియం. **విద్యావంత పౌరులు** చదువాను పరీనులు. **విద్యావతి** చదువాను. సా.మా. చదువానిత. **విద్యావిధానం** (education system) నేఱిమోజ. **విద్యావిశారదుఁడు** చదువుల వలంతి. సా.మా. నేర్మివలంతి. **విద్యావిషయికం/ విద్యా-సంబంధి** (academic) నేర్మిటి. సా.మా. నేర్మితౌలం. **విద్యావైశారద్యం** నేర్మి వఱరకం. **విద్యావ్యాప్తి** నేఱిమి ప్రాఁకిడి. **విద్యాస్థానం** (జ్యోతిష్యంలో) నేర్మినెలవు. **విద్యా శాఖ** (education department) చదువుల లేట. సా.మా. నేర్మిలేట.

విద్యుచ్ఛక్తి (electricity) మెఱుం బ్రోము.

విద్యుత్తు (electricity) మెఱుం, మెఱుము. **విద్యుత్ ఉపకరణం** (electrical gadget) మెఱుం ఎస్తలి. **విద్యుత్ ఎంజినీరు** (electrical engineer) మెఱుం మరకాను. **విద్యుత్ ఎంజినీరింగ్** (electrical engin-eering) మెఱుం మరగారం. **విద్యుత్ కర్మాగారం/ విద్యుత్కేంద్రం** (power-station) మెఱుం వాను-ప్రాకం. **విద్యుద్ ఘటకం** (electrical battery) మెఱుం పక్కణీ. **విద్యుత్ ఘాతం** (electrical shock) మెఱుం పెట్టు. **విద్యుత్ తీగె** (electrical wire) మెఱుం తీవియ. **విద్యుత్ ప్రవాహం** (electri-cal current) మెఱుం పారకం. **విద్యుత్ మీట** (ele-ctrical switch) మెఱుం మీట. **విద్యుత్ యంత్రం** (electrical machinery) మెఱుం-మర. సా.మా. మెఱుం క్రాలుమూటు. **విద్యుత్ యంత్రాంగం** (elec-trical machinery) మెఱుం మరాది. **విద్యుత్ వాహ-నం** (electrical vehicle) మెఱుం బండి. **విద్యుత్ శాఖ** (electrical department) మెఱుం లేట. **విద్యుత్ సాధనం** మెఱుం ఎస్తలి. **విద్యుత్ సరఫరా** (power supply) మెఱుం పార్నంపు. **విద్యుత్ స్తంభం** (electrical pole) మెఱుం రాడు.

విద్యుత్తుతో చంపడం (electrocution) మెఱుమా-ర్చిక. **విద్యుత్తుతో చంపు** (to electrocute) మెఱు-మార్చు.

విద్యుత్తు వల్ల చనిపోవు (to be electrocuted) మెఱు మారు.

విద్యుదీకరణ (electrification) మెఱుమరింపు.

విద్యుదీకరించు (to electrify) మెఱుమరించు/

విద్యుదీకృతం (electrified) మెఱుమరిదం.

విద్రధి (abscess - పైకి తేలకుండా లోలోపల అణఁగి ఉండే పుండు) లూటి. సా.మా. మండిలూటి.

విద్వత్కవి గఱువపోహి. విద్వత్పరిషత్తు/ విద్వన్మండలి గఱువ మావటం.

విద్వత్తు గ్రబికం.

విద్వాంసుఁడు గ్రబి. సా.మా. గఱిమివాను, గర్మివాను. **విద్వాంసురాలు** గ్రబి, గఱిమివాను. సా.మా. గ్రబిత, గర్మివానిత.

విద్వేషం ఒడ్డారం. (చూ. ద్వేషం).

విధం/ విధానం[1] కైవడి. సా.మా. ఓజ, తీరు, తెన్ను, తెఱఁగు, పగిది, పవిది, పరుసు, బంగి, చాడ్పు, జోక, మందల, మాడిక, మాడికి, మాడ్కి, మెర, మొడికట్టు, వైనం, సవతు, చొప్పు, పాట.

విధానం[2] (policy) పోఁగైవడి. **విధాన ప్రకటన** (policy statement) పోఁగైవడి ఎసాటం. **విధాన నిర్ణయం** (policy decision) పోఁగైవడి నేటు. **విధాన ముసాయిదా పత్రం** (policy draft/ draft–policy) పోఁగైవడి చితాంకు.

విధాన సభ (legislature) చట్టోలగం. సా.మా. చట్టోల్గం. **విధానసభ సభ్యుఁడు** (legislator) చట్టోలగరి. సా.మా. చట్టోల్గరి, చట్టోలగ పాతి.

విధాయకం (incumbent on) ఒంటింపు. సా.మా. చేవలయిక, చేవలుసు.

విధి[1] (fate/destiny/ గతి అనే అర్థంలో) ఔకడ.

విధి[2] (కర్తవ్యం అనే అర్థంలో) వలుసు.

విధి[3] (బ్రహ్మదేవుఁడు అనే అర్థంలో) నలువ. **విధి-విలాసం** నలువ చెయిదం. సా.మా. నల్వచైదం, నల్వమేల.

విధించు (to impose) పడించు. సా.మా. మిడిపేటు, మీఁదుపేటు.

విధింపు (imposition) పడింపు. సా.మా. మిడిపేటు, మీఁదుపేటు.

విధి-నిషేధాలు (Do's and Don'ts) వలుసాఁకలు.

విధి-విధానాలు వాటవైనాలు.

విధురుఁడు (widower) సమాలి. సా.మా. సమాలరి.

విధేయత (loyalty) లోఁగరం. సా.మా. ఔఁదలఁదాల్పన. **విధేయం** (loyal) లోఁగరి.

విధేయుఁడు, **విధే-యురాలు** (loyal person) లోఁగరి. సా.మా. ఔఁదలఁదాల్పు.

విద్ధకర్ణి చూ. వనతిక్త.

విధ్యుక్తం/ విధ్యుక్త కర్తవ్యం/ విధ్యుక్త ధర్మం ఒంటింపు.

విధ్వంసం, **విధ్వస్తం** (vandalism) రుత్తు, రుత్త. సా.మా. పటాపంచలు, కాడ్పాటు, చాగఱ, తొమ్మాటం, నేలమట్టం, పాడు, పొలియిక, వ్రీలు, వ్రీల్పాటు.

విధ్వంసకారుఁడు/ విధ్వంసకుఁడు (vandal) రుత్తుకాను. సా.మా. కాడ్పాటరి, కాడ్పాటి, వ్రీల్పాటరి, వ్రీల్పాటి.

వినతి (an appeal) మనవి. **వినతిపత్రం** మనవాంకు

వినమ్రం/ వినమ్రత (humble/ humility) అణఁకువ. సా.మా. మేవణి, మందట, తానకం, కుఱుమట్టం.

వినమ్రుఁడు అణఁకువరి, అణఁకువారి. సా.మా. మేవణివాను, మందటవాను, తానకవాను. **వినమ్రురాలు** అణఁకువరాలు. సా.మా. మేవణిత, మందటిత, తానకరాలు.

వినయం/ వినయశీలం చూ. వినమ్రం. **వినయవంతుఁడు/ వినయశీలుఁడు/ వినీతుఁడు** చూ. వినమ్రుఁడు. **వినయవతి/ వినీతురాలు** చూ. వినమ్రురాలు.

వినయ విధేయతలు మేవణి-లోఁగరాలు.

వినయరహితం, **వినయరహితుఁడు**, **వినయరహితురాలు** (self-willed) మేవణిమాలు. సా.మా. మేవణిమాలిత. **వినయ రాహిత్యం** మేవణిమాలిక.

వినాళ గ్రంథులు (endocrine system) క్రోవిఁడి గుదులు. (మానవ శరీరంలో - వాహకాలేవీ లేకుండా నేరుగా నెత్తుటిలోకే స్రావాలను వదిలే పాంక్రియాస్ లాంటి గ్రంథుల వ్యవస్థ).

వినిమయం (exchange) మార్పిడి. సా.మా. ఇచ్చిపుచ్చుకోలు, సాటా.

వినిమయనం (interaction) మైమెల్గరం.

వినిమయాస్పదం (interchangeable) మార్పిడిపాదు.

వినిమయాత్మకం (interactive) మైమెల్గరాప.

వినిమయాత్మక కార్యక్రమం (interactive program) మైమెల్గరాప కానాటం.

వినియోక్త (consumer – వినియోగదారు) కైవాడరి. **వినియోగం** (consumption) కైవాడకం. **వినియోగదారుల జాగృతి** (consumer awareness) కైవాడరుల తెప్పఱం. **వినియోగదారుల ఫోరమ్** (consumer forum) కైవాడరుల జగిల. **వినియోగదారుల సంఘం** (consumers' society) కైవాడరుల కూటం. **వినియోగదారుల హక్కులు** (consumer rights) కైవాడరుల తారిమీలు.

వినుతి గణుతి. **వినుతించు** గణుతించు.

వినూత్నం (brand-new) కొంగ్రొత్త. **వినూత్న పద్ధతి** కొంగ్రొత్త కైపడి. **వినూత్నమార్గం** కొంగ్రొత్త దారి. **వినూత్న ప్రక్రియ** కొంగ్రొత్త ఔనోజ.

వినోదం (entertainment) చెరలం, చెర్లం. సా.మా. చెంగలం. **వినోదకం/ వినోదకుఁడు** (entertainer) చెర్లకాను. **వినోద క్రీడ** చెరలాట, చెర్లాట.

వినోదాత్మకం (entertaining) చెరలాప, చెర్లాప.

వినోది చెర్లవాను. **వినోదితం** చెర్లిదం. సా.మా. చెంగలిదం. **వినోదించు** (to enjoy) చెరలిల్లు. సా.మా. చెంగలపడు. **వినోదింపఁజేయు** (to entertain) చెరలించు. సా.మా. చెంగలించు.

విన్నపం మనవి.

విన్యాసం (feat) చేయోజ.

విపక్షం (opposition party) ఎదిరేటం.

విపక్షీయుఁడు ఎదిరేటవాను.

విపణి (market) విలుపాణం, విల్పాణం. సా.మా. మణిహం. **విపణి ఆర్థిక వ్యవస్థ** (market economy) విల్పాణ రోకట్టు. **విపణి కమిటీ** (market committee) విల్పాణ రెంచగం. **విపణించఁదగినది** (marketable) విల్పాణపాదు. **విపణించఁబడినది** (marketed) విల్పాణిదం. **విపణించు** (to market) విల్పాణించు. **విపణించేవాఁడు** (marketing executive) విల్పాణకాను. **విపణింపు సంస్థ** (marketing company) విల్పాణోరు. సా.మా. విల్పాణమైతి. **విపణి మైదానం** (market yard) విల్పాణ బైలు. **విపణివీథి** (market street) విల్పాణ క్రంతం. **విపణి సంస్కరణలు** (market reforms) విల్పాణ సరిదీట్లు.

విపత్ నిర్వహణ (disaster management) ఎడ్డమి నెఱపకం. **విపత్ నిర్వహణ సంస్థ** (disaster management organization) ఎడ్డమి నెఱపోరు.

విపత్తు (disaster) ఎడ్డమి. చూ. ఆపద.

విపరీతం (ఎక్కువ అనే అర్థంలో) చూ. అధికం

విపరీతార్థాన్ని (వ్యతిరేకార్థాన్ని) ఇచ్చే వాక్యదోషం ప్రావ.

వివరణ: కొన్నిసార్లు ఇది దోషం కాదు, గుణమే. ఉదాహరణకి– "బియ్యం నిండుకున్నాయి" అంటే "అయిపోయాయి" అని వ్యతిరేకార్థంలో బోధపఱచుకోవలసి ఉంది.

విపర్యయం (inversion) తలక్రిందులు. సా.మా. అడ్డదిడ్డం, అడ్డాదిడ్డి, ఎడమడుగు, కకాపిక, కకపిక, కకావిక, కక్కిరి బిక్కిరి.

గమనిక :- 'కకావికలు' (చెల్లాచెదఱు) అనే తెలుఁగు బహువచన పదాన్ని ఈనాడు దినపత్రిక 'కకావికలం' అని సంస్కృతీకరించి వాడుతున్నది. కాని 'కకావికలం' అన్నమాట సంస్కృతంలో ఎక్కడా లేదు.

విపర్యస్తం విటతాటం. సా.మా. తాటదూటం, తాటాదూటం.

విపర్యాసం మారుపాటు, మార్పాటు.

విపులం (detailed - సవివరం అనే అర్థంలో) లోరువాటి. సా.మా. తఱవాటి.

విపులీకరణ (explanation, elaboration) విడఁబర్పు. సా.మా. లోరువాటింపు, తఱవాటింపు.

విపులీకరించు (to elaborate) విడఁబర్చు. సా.మా. లోరువాటించు, తఱవాటించు.

విప్రలంభం ఎడఁబాటు. **విప్రలబ్ధ** ఎడఁబాటిత. **విప్రలబ్ధుఁడు** ఎడఁబాటరి.

విప్లవం (revolution) వక్కళం. **విప్లవకారుఁడు** వక్కళకాను. **విప్లవ కార్యక్రమాలు** వక్కళపు కానాటాలు. **విప్లవ కాలం** వక్కళ(పు) కారు. **విప్లవ ద్రోహం** వక్కళ చేఁతఱికం. **విప్లవ ద్రోహి** వక్కళ చేఁతఱి. **విప్లవ నాయకుఁడు** (revolutionary leader) వక్కళ పరికాను. **విప్లవ పాఠాలు** వక్కళ(పు) నేరికలు. **విప్లవ పార్టీ** వక్కళపు ఏటం. **విప్లవ భావజాలం** (revolutionary ideology) వక్కళ మెదలాది. **విప్లవ భావాలు** వక్కళపు మెదలాది. **విప్లవ యుగం** వక్కళాల ఎడాయి. **విప్లవ యుద్ధం** వక్కళ పోరు, వక్కళ పోరాటం. **విప్లవ సమాఖ్య** వక్కళ దరికూటం. **విప్లవ సాహిత్యం** వక్కళ వ్రాయాది. **విప్లవ సైన్యం** వక్కళపు లెంకోరు.

విప్లవాత్మకం (revolutionary) వక్కళాప. **విప్లవాత్మక పరిణామం** వక్కళాప ఎసమారిక.

విప్లవించు (to rebel) తిరగఁబడు. సా.మా. మర్లఁబడు, మొగరించు, వక్కళించు.

విప్లవీకరణ (revolutionization) వక్కళాపన.

విప్లవీకరించు (to revolutionize) వక్కళాపించు.

విప్లవీకృతం (revolutionized) వక్కళాపిదం.

విఫలం వమ్ము. సా.మా. బెడుసు. **విఫలం చేయు** వమ్ముచేయు. సా.మా. వమ్మరించు. **వమ్ము చేసేది, చేసేవాఁడు** వమ్ముకాను. **విఫలత్వం** సా.మా. వమ్మరం. సా.మా. బెడిత, బెడియకం. **విఫల ప్రయత్నం** వమ్ము కైచూడ్కి. సా.మా. వమ్ము కడంక. వమ్ము పూనిక. **విఫలమగు** వమ్మగు. సా.మా. వమ్మరిల్లు, బెడియు, మడవు.

విఫల మనోరథం వమ్ము కోరిక.

విఫలాశయం కాఁగోర్కివమ్మరం.

విఫలాశయుఁడు కాఁగోర్కివమ్మరి.

విఫలుఁడు వమ్మరి.

విఫలోద్యమం వమ్ము మేహాలి. సా.మా. వమ్మేహాలి.

విఫలోద్యమి వమ్మేహాలి. సా.మా. బెడియువు.

విభక్తి (case - వ్యాకరణంలో) పేరంటు. **విభక్తిప్రత్యయం** (post-position) పేరంటు వెనం. **విభక్తి రూపాలు** పేరంటు కానువులు.

విభజన (division) విడివాటు. సా.మా. విడఁగొట్టుడు, విడఁగొట్టడం, విడఁగొట్టకం, విడఁదీత, విడఁదీయకం, వేఱడం.

విభజించు (to divide) విడఁగొట్టు. సా.మా. విడఁదీయు, వేఱడించు, తేర్చు, పంచు, పాలుపుచ్చు, సరసు.

విభాజకం, **విభాజకుఁడు** విడఁగొట్టరి. సా.మా. విడఁదీయరి, వేఱడకాను.

విభాగం (sub-part, sub-branch, sub-division sub-department) బైవీటు. సా.మా. బైలేట.

విభాష (వ్యాకరణంలో) మారుజ్ఞ.

విభిన్నం (variegated) పరిపరి. **విభిన్నత్వం** పరిపరికం. సా.మా. పరిపరితనం.

విభీతక వృక్షం (Terminalia bellerica) తాండ్రచెట్టు.

విభూతి[1] (పవిత్రమైన బూడిద అనే అర్థంలో) వెలిమిడి, వెల్మిడి. **విభూతి సంచి** బొక్కణం.

విభూతి[2] (యోగసిద్ధి అనే అర్థంలో) క్రయ్యోపకం. సా.మా. క్రయోపకం.

విభేదం (internecine squabble) అరమఱ. సా.మా. అరమఱిక, అఱ, చిరమర, పొరపు, పొరపొచ్చెం, వేఱువందం, వేర్వందం, లుకారం, లుకలుక.

విమర్శ (critique/ criticism) మెండీట. **విమర్శకుఁడు** (critic) మెండీటరి.

విమర్శనాస్త్రం మెండీట తూపు.

విమర్శనాస్త్రాలు సంధించు మెండీట తూపులు ఎక్కుపెట్టు.

విమర్శించు (to criticise) మెండీడు.

విమలం (pure) తేఁట.

విమానం (airplane) వించలి. సా.మా. నెవైక, నెవయిక. **విమాన ఎంజినీరింగ్** (aeronautical engineering) వించలి మరగారం. **విమాన ఎంజినీరు** (aeronautical engineer) వించలి మరకాను. **విమాన కార్గో** (air-cargo) వినుకంట్లం. **విమాన చోదకుఁడు** (pilot) వినుమిట్టు. సా.మా. మిట్టు, వించలిమిట్టు. **విమాన టచ్ డౌన్** (plane touch-down) వించలి గాన్మోపకం. **విమాన టికెట్టు** (air-ticket) వినుకేవాంకు. **విమాన టికెట్ కన్ఫర్మే-షన్** (air-ticket confirmation) వినుకేవాంకు నిరుకు. **విమాన టికెట్ బుక్ చేయు** (to book an air-ticket) వినుకేవాంకు చెప్పిపెట్టు. **విమాన టికెట్ బుకింగ్** (air-ticket booking) వినుకేవాంకు చెప్పెటకం. **విమాన టేకాఫ్** (plane take-off) విను-లేవకం. **విమాన డిజైన్** (plane design) వించలి కాగీటు. **విమాన ప్రయాణం/విమానయానం** (air-travel/aviation/flight) ఎగవు. సా.మా. ఎగవం. **విమాన ప్రయాణీకుఁడు** (air-traveller/ aviator) ఎగవారి. **విమాన బ్యాగ్** (air-bag) వినుసంచి. సా.

మా. విన్నసిమి. **విమాన బోర్డింగ్ పాస్** (plane boarding pass) వించలి ఎక్కువల్లెం. **విమాన భోగట్టా నమోదకం** (flight data recorder/ black box) వించలి వెంటచిందువ. సా.మా. కఱిచిందువ. **విమానయాన శాఖ** (department of aviation) ఎగవులేట. **విమానయాన సంస్థ** (airliner) ఎగవోరు. **విమాన సహాయకురాలు** (flight attendant) వినుబాసటి. **విమాన సిబ్బంది** (air-crew) వినుప్రోటియం. సా.మా. విన్-ప్రోటెం, వినుప్రోటెం. **విమానాల తయారీ సంస్థ** (plane-maker) వించలిమైతి. **విమాన రన్వే** (runway) వినుదారి. **విమాన ల్యాండింగ్** (plane landing) వించలి దిగువారిక. **విమానాతిథేయి** (air-hostess) వినుమేరికాను. **విమానాల రద్దీ నియంత్రకుఁడు** (air-traffic controller) వినుత్రొక్కిడి అదుపరి. **విమానాల రద్దీ నియంత్రణ కేంద్రం** (air-traffic control – ATC) వినుత్రొక్కిడి అదుపోరు. **విమానాశ్రయం** (airport) ఎగవాణం.

విమానిక (helocopter) నెగైలి. సామా నెగయలి. **విమాన వేదిక** (helipad) దీమట్టు. సా.మా. దివుమట్టు, దిగుమట్టు, దీమట్టు.

విముక్తి చూ. విమోచన.

విముక్తం విడుప. సా.మా. విచ్చుక, విడిపిదం.

విముఖత్వం (aversion) లేటం. సా.మా. పెడమోము, పెడం. (వ్యతిరేకార్థకం : బేటం).

విముఖమగు (to be averse) మడవు. సా.మా. మొగదప్పు.

విముఖుఁడు (averse) లేటి. సా.మా. లేటమరి. (వ్యతిరేకార్థకం : బేటమరి, బేటి).

విమోచన (emancipation) విడుమర. సా.మా. విడుపు. **విమోచకుఁడు** విడుపరి. విడుమరకాను. **విమోచనమార్గం/ విముక్తిమార్గం** విడుమర త్రోవ.

విరక్తి/ విరాగం విసిమాలం. సా.మా. ఏవ, లేటం. **విరక్తి చెందు** విసిమాలు.

విరసం పెటుకు. సా.మా. పుల్లవిఱుపు.

విరసుఁడు పెటుకరి. సా.మా. పుల్లవిఱుపరి. (వ్యతిరేకార్థకం : నెఱిహాతి = సరసుఁడు)

విరహం (pangs of separation) వలవంత. సా.మా. వలకాఁక, విరాళి.

విరహోత్కంఠిత వలవందుర. సా.మా. వలకాఁకెత, విరాళిత.

విరహోత్కంఠితుఁడు వలవందుర. సా.మా. వలకాఁకరి, విరాళిదుఁడు.

విరాగి విసిమాలరి. సా.మా. విసిమాలువు.

విరాజిల్లు చూ. ప్రకాశించు.

విరామం (intermission/interval/hiatus/pause/gap) తెఱపి. సా.మా. ఎడం, ఎడతెఱపి, వార, ఊర్కువ, ఎడఁదేఱిక, సందు. **విరామ సమయం** సందుకట్టు.

విరుద్ధం (opposite) ఎదిరి. సా.మా. ఎదురేఁకం, ఎదురేఁకువ.

విరేచనం (excretion) దోము. సా.మా. కసవోక, కసోక.

విరేచనాలు (loose motions) బేదులు. సా.మా. పారుడు.

విరోధం (rivalry) మార్తం. సా.మా. పగతం, సూడుదనం, గొంగదనం.

విరోధి (rival/ enemy) మార్తుఁడు. సా.మా. పగతుఁడు, సూడు, గొంగ, పగవాఁడు. **విరోధించు** సూడించు.

విలక్షణం (unique/ distinct) వావంచి. **విలక్షణపంథా** వావంచి త్రోవ. **విలక్షణమైన తత్త్వం** వావంచి కాకడ. **విలక్షణమైన స్వభావం/ శీలం** వావంచి ఆలుడి. **విలక్షణ వ్యక్తిత్వం** వావంచి వేదారిమి. **విలక్షణ శైలి** వావంచి లేవ.

విలపించు చూ. దుఃఖించు.

విలసిల్లు ఒప్పు. సా.మా. చెలఁగు, చౌకళించు, తవణించు, తురఁగలించు, తులకించు, నివ్వటిల్లు, పొలుపొందు, పొల్పెసలారు, రహించు, హవణిల్లు, పరఁగు, అలరారు, తనరు, తనరారు, పరిడవిల్లు.

గమనిక :- 'పరిడవిల్లు/ పరిధవిల్లు' అనే క్రియాధాతువు దేశ్యమని ఒకచోటా, వైకృతమని ఇంకొక చోటా పేర్కొనఁబడింది. ఇది వైకృతమైతే మఱి దీనికి మూలమైన సంస్కృత ధాతువు ఎక్కడో ఒకచోట ఉండాలి కదా ! కాని అటువంటిది ఎక్కడా కనిపించడం లేదు. కనుక ఇది దేశ్యమన్న అభిప్రాయమే సరైనదిగా తోస్తున్నది.

విలాపం చూ. దుఃఖం.

విలాసం[1] (చిరునామా అనే అర్థంలో) చూ. చిరునామా.

విలాసం[2] (luxury - ఖరీదైన సుఖం అనే అర్థంలో) హాసవురు. సా.మా. హాసారు. **విలాసవంతం** (luxurious) హాసారి.

విలాసం[3] (అందమైన భంగిమ లేక చేష్ట అనే అర్థంలో) టీవి, ఠీవి. సా.మా. టీకు, టీగు, టెక్కువ, తెక్కరం, రువారం.

విలాసవంతుఁడు/ విలాస పురుషుఁడు హాసారువాను.

విలాసవతి[1] మసలాఁడి.

విలాసవతి[2] చూ. వేశ్య.

విలోమం దిగునోజ. **విలోమ క్రమం** దిగునోజ సరవి.

విలోకించు పొడగను. సా.మా. పొడగాంచు.

వివక్ష, వివక్షాపూరితం చూ. దుర్విచక్షణ.

వివరణ/ వివృతి (explanation) విడఁబర్పు. చూ. విపులీకరణ.

వివరణాత్మకం (explanatory) విడఁబర్చుడు. **వివరించు** విడఁబర్చు.

వివర్ణం, వివర్ణుఁడు (discoloured) పలుక, పల్క. సా.మా. కమలిదం. **వివర్ణత** (discoloration) పలుకదనం, పల్కదనం. సా.మా. కమలిక. **వివర్ణమగు** పలకబాఱు. సా.మా. మాడు, మాడిపోవు, మాడుచెక్క అగు.

వివశత తమకం. లాహిరి. **వివశం, వివశుఁడు, వివశురాలు** తమకమరి.

వివాదం (controversy) వావాటు.

వివాదాస్పదం (controversial) వావాటుపాదు.

వివాహం (wedding) పెళ్ళి. సా.మా. పెండ్లి, మనువు ముమ్ముడి, మూఁడుముళ్ళు, వ్రేలూఁతం, సిసుకరిమి, బ్రదియాన, బ్రదినేయం. **వివాహ తంతు** పెండ్లితతం. సా.మా. మనుతతం. **వివాహ మహోత్సవం** పెళ్ళివేఁడుక (లు), **వివాహ మహోత్సవాహ్వాన శుభపత్రిక** పెండ్లి వేఁడుకల పిలుపుఁగమ్మ. సా.మా. పెళ్ళి వేఁడుకల రాఁజీరికాంకు. **వివాహ ముహూర్తం** పెళ్ళిహదా. **వివాహ శోభ** పెళ్ళి హొరంగు. సా.మా. పెళ్ళిహరువు, పెళ్ళిసొరు.

వివాహితుఁడు మనువరి. **వివాహితురాలు** మనువిత. సా.మా. మన్వితి.

వివేకం (discretion, wisdom) తెఱకువ. **వివేకవంతుఁడు వివేకశాలి/ వివేకి** తెఱకువరి. సా.మా. తెఱకువారి. **వివేకహీనుఁడు** తెఱకువమాలు(వు).

వివేకాధారితం (discretional) తెఱకువానకం.

వివేచించు తెఱగించు. **వివేచితం** తెఱగిదం.

విశదం తేఁట.

విశదీకరణ (elucidation) తేఁటగింపు.

విశదీకరించు (to elucidate) తేఁటగించు

విశదీకృతం (elucidated) తేఁటగిదం.

విశల్య చూ. సోమవల్లి.

విశాఖా నక్షత్రం చేట మిలారం. **విశాఖా నక్షత్ర జాతకుఁడు** చేట మిలార పుట్టువు.

విశారదత్వం చూ. కోవిదత్వం.

విశారదుఁడు చూ. కుశలుఁడు.

విశాలం (spacious) వెడలుపు, వెడల్పు వెడల్పాటి. సా.మా. అగలం, పాలుము, బాకి, విప్పు, విరళి, విఱివి, వెడఁద, వెడంద, వెడఁదరం. **విశాల ప్రపంచం** వెడంద ఒలవు. **విశాల భావజాలం** వెడంద మెదలాది. **విశాల భావాలు** వెడంద మెదలాలు. **విశాలమైన ఇల్లు** వెడంద ఇల్లు. **విశాలమైన ప్రాంగణం** వెడంద వలబైలు. **విశాలమైన దేశం** వెడంద సీమ. సా.మా. వెడంద ఆణియం. **విశాలమైన రోడ్డు** వెడల్పాటి రాదారి. **విశాలవిశ్వం** వెడంద త్రెటియం. **విశాల హృదయం** వెడంద డెందం. సా.మా. వెడల్పు కందన.

విశాల హృదయుఁడు వెడంద కందని.

విశాలీకరణ (widening, extending) విఱివింపు.

విశాలీకరించు (to widen, to extend) విఱివించు.

విశాలీకృతం విఱివిదం.

విశాలీకృతి (extension or annexe) విఱివికం, విర్వికం.

విశిష్టం, విశిష్టుఁడు, విశిష్టురాలు (distinguished) వేవేర్మిటి. **విశిష్టత** (distinction) వేవేర్మి. సా.మా. వేవేర్మివాను.

విశుద్ధం (pure, perfect), **విశుద్ధత** (purity, perfection) చొక్కటం. సా.మా. అప్పటం. **విశుద్ధుఁడు** చొక్కటి, చొక్కటుఁడు. సా.మా. అప్పటి, అప్పటుఁడు. **విశుద్ధురాలు** చొక్కటురాలు. సా.మా. అప్పటి, అప్పటురాలు.

విశృంఖలం విచ్చులవిడి. సా.మా. విచ్చలవిడి, ఏగి, ఏగితనం.

విశేషం వైమాలం.

విశేషాలు వైమాలాలు.

విశేషాగ్ని బల్మంట.

విశేషణం (adjective) తనారం.

విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం (వ్యాకరణంలో**)** ముందనారపు తోగు.

విశేష్యం (a substantive or noun qualified by an adjective) తనారి.

విశేష్యనిఘ్నం రెపారు తనారం.

వివరణ: తెలుక్కి సంబంధించినంత వఱకూ – లింగవచనాలు గల ప్రత్యేకమైన విశేషణ శబ్దం. ఉదా: వాళ్ళు చాలా తంపులమార్లు. ఇక్కడ 'తంపులమారి' అనేది విశేష్యనిఘ్నం.

తెలుఁగులోని విశేషణాలకు సర్వసాధారణంగా లింగవచనాలు ఉండవు.

విశ్రమించు (to rest) ఎసలించు.

విశ్రాంతం (retired) ఎసలిదం. (సమాసంలో పూర్వావయవంగా ఎసలిద-)

విశ్రాంతి (rest) ఎసలిక. సా.మా. తెఱపి, తీరిపారు. **విశ్రాంతిగృహం** ఎసలాణం. సా.మా ఎసలుప్రాకం, తెఱపిలి.

విశ్రాంతుఁడు (retired) ఎసలిదుఁడు. సా.మా. తెఱపివాను.

విశ్లేషకుఁడు (analyst) విరలింపరి.

విశ్లేషణ (analysis) విరలింపు.

విశ్లేషణార్హం విరలించలవి.

విశ్లేషించు (to analyse) విరలించు. **విశ్లేషితం** (analysed) విరలిదం

విశ్వ చూ. శృంగి.

విశ్వం (universe) త్రెటియం, త్రెటెం. (సమాసంలో పూర్వావయవంగా త్రెటి-) సా.మా. ఎలారం, ఎల్లారం.

విశ్వకర్మ ఎలజైవి.

విశ్వజనీనం (universal) ఎలపరియం. సా.మా.ఎల్పరియం.

విశ్వజనీనుఁడు ఎలపరీను. సా.మా. ఎల్పరీను. **విశ్వజనీనురాలు** ఎలపరీనిత. సా.మా.ఎల్పరీనత.

విశ్వతోముఖం ఎలక్రేవటి.

విశ్వనాథుఁడు ఎలఱేఁడు.

విశ్వరూపం ఎలకానువు. సా.మా. ఎల్కానువు. **విశ్వరూప దర్శనం** ఎల్కానువ చూడ్కి. **విశ్వరూప ప్రదర్శనం** ఎల్కానువ చూపకం.

విశ్వరూపాత్మకం ఎల్కానువ. సా.మా. ఎలకానువిటి.

విశ్వరూపుఁడు ఎల్కానువరి.

విశ్వశాంతి (universal peace) త్రెటినెమ్మనం.

విశ్వసనీయం (credible) నమ్ముకస్థం. సా.మా. నమ్ముబాటి. **విశ్వసనీయత** నమ్ముబాటు.

విశ్వసనీయుఁడు నమ్ముకస్థుఁడు. **విశ్వసనీయురాలు** నమ్ముకస్థురాలు.

విశ్వసించు (to trust, to believe) నమ్ము. సా.మా. గరపెట్టు, గరపేటు, పయ్యూర్చు.

విశ్వాసం (trust, belief) నమ్మకం. సా.మా. గరపేటు, పయ్యూర్పు.

విశ్వాసి (believer) నమ్మరి.

విశ్వవిద్యాలయం (university) ఎలనేఱిమిలి. సా.మా. ఎలనేర్మిలి, ఎలనేఱిమికూటం. **విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల** (university–affiliated college) ఎలనేర్మిలి కొలంకె చదువాణం. **విశ్వవిద్యాలయ అనుబద్ధత** (university affiliation) ఎలనేర్మిలి కొలంకె. **విశ్వవిద్యాలయ ఆచార్యుఁడు** (university professor) ఎలనేర్మిలి నేర్మికాను. **విశ్వవిద్యాలయ ఉద్యోగం/ నియామకం** (university post) ఎలనేర్మిలి కొలువు. **విశ్వవిద్యాలయ ఉద్యోగాల భర్తీ** ఎలనేర్మిలి కొలువుల నింపిడి. **విశ్వవిద్యాలయ ఉద్యోగి** (university employee) ఎలనేర్మిలి కొలువరి. **విశ్వవిద్యాలయ కరిక్యులమ్** (university curriculum) ఎలనేర్మిలి నేరికాది. **విశ్వవిద్యాలయ కళాశాల** (university coll–

ege) ఎలనేర్మిలి చదువాణం. **విశ్వవిద్యాలయ ఉప కులపతి** (university) Vice-Chancellor) ఎలనేర్మిలి పల్లెకూటవాను. **విశ్వవిద్యాలయ కులపతి** (university Chancellor) మిడివాను. **విశ్వవిద్యాలయ కోర్సులు** ఎలనేర్మిలి సరోలీలు. **విశ్వవిద్యాలయ క్వార్టర్** ఎలనేర్మిలి లోంపా. **విశ్వవిద్యాలయ క్వార్టర్స్** ఎలనేర్మిలి పంచాది. **విశ్వవిద్యాలయ గుర్తింపు** ఎలనేర్మిలి గుర్తింపు. **విశ్వవిద్యాలయ గ్రంథాలయం** ఎలనేర్మిలి ఆంకాణం. **విశ్వవిద్యాలయ పతకం** (university medal) ఎలనేర్మిలి విస్తం. **విశ్వవిద్యాలయ పట్టణం** (university town) ఎలనేర్మిలి ఊరు. **విశ్వవిద్యాలయ పట్టభద్రుఁడు** (university graduate) ఎలనేర్మిలి మిదికారి. **విశ్వవిద్యాలయ పట్టా** (university degree) ఎలనేర్మిలి మిదిక. **విశ్వవిద్యాలయ పరిధి** (university jurisdiction) ఎలనేర్మిలి మణేమేర. **విశ్వవిద్యాలయ పీఠం** (university chair) ఎలనేర్మిలి మిరుందం. **విశ్వవిద్యాలయ ప్రతిపత్తి** (హోదా – university status) ఎలనేర్మిలి సపాట. **విశ్వవిద్యాలయ ప్రచురణ** (university publication) ఎలనేర్మిలి వెలువరింపు. **విశ్వవిద్యాలయప్రవేశాలు** (university admissions) ఎలనేర్మిలి సోరణలు. **విశ్వవిద్యాలయ ప్రవేశాల నోటిఫికేషన్** (university admissions notification) ఎలనేర్మిలి సోరణల వ్రాజాటన. **విశ్వవిద్యాలయ ప్రాంగణం** (university campus) ఎలనేర్మిలి వలబైలు. **విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్** (university principal) ఎలనేర్మిలి మిడియేలు. **విశ్వవిద్యాలయ భవనం** (university building) ఎలనేర్మిలి సపారం. **విశ్వవిద్యాలయ మార్గదర్శకాలు** (university guidelines) ఎలనేర్మిలి త్రోవగారం. **విశ్వవిద్యాలయ ముద్రణాలయం** (university press) ఎలనేర్మిలి అచ్చుకూటం. **విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్** (university management) ఎలనేర్మిలి నెఱపకం. **విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్** (university registrar) ఎలనేర్మిలి లావణకాను. **విశ్వవిద్యాలయ రుసుము** (university fees) ఎలనేర్మిలి సస్కాను. **విశ్వవిద్యాలయ వసతిగృహం** (university hostel) ఎలనేర్మిలి ఉంగడ. **విశ్వవిద్యాలయ వార్షికోత్సవం** (university anniversary celebrations) ఎలనేర్మిలి ఏటేటి వేఁడుక(లు). **విశ్వవిద్యాలయ విద్యార్థి** (university student) ఎలనేర్మిలి నేరువాను. **విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం** (university students' association) ఎలనేర్మిలి నేరువానుల కూటం. **విశ్వవిద్యాలయ విభాగం** (university department) ఎలనేర్మిలి లేట. **విశ్వవిద్యాలయ సిండికేట్** (university syndicate) ఎలనేర్మిలి నేటోరు. **విశ్వవిద్యాలయ సిబ్బంది** (university staff) ఎలనేర్మిలి ప్రోటియం. సా.మా ఎలనేర్మిలి ప్రోటెం. **విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తి** (university autonomy) ఎలనేర్మిలి తావిచ్చుకం. **విశ్వవి-ద్యాలయ స్థాయి** (university level) ఎలనేర్మిలి మట్టం. **విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం** (university convocation) ఎలనేర్మిలి చదువర్తి వేఁడుక(లు).

విష చూ. శృంగి.

విషం[1] (venom - పాము విషం అనే అర్థంలో) చిలుం. సా.మా. చిలుము.

విషం[2] (poison - రసాయన/ కృత్రిమవిషం) అనే అర్థం లో) నంజం. సా.మా. నంజు. **విషకన్య** నంజపడుచు. **విషక్రిమి/ విషకీటకం** చిలుం పురుగు. **విషచూర్ణం** నంజప్పొడి. **విషజ్వరం** మాయదారి వేఁకి. **విషతీవ్రత** నంజ (పు) తీండ్రం. **విషదంష్ట్ర** నంజ(పు) కోఱ. **విషదిగ్ధం** నంజ పామిదం. **విషద్రవం/ విషద్రావణం** నంజ(పు) గీలు. **విషపదార్థం** (poisonous substance) నంజనలిగం.

విషపు ఇంజెక్షన్ నంజపు సూదిమూటు. **విషపు టాలోచన** నంజావపారిక. **విషపు సీసా** నంజపు ఇసపాయి. **విషపూరితం** (poisonous) నంజనింటం. సా.మా. నంజాప. **విషప్రకోపం** నంజపు చెలంగం. **విషప్రచారం** నంజ వాపఱపం. **విషప్రభావం** నంజ హత్తరం. **విషప్రయోగం** నంజపు ఎసేటు. **విషప్రయోగం** నంజమేటు. **విషభోజనం** నంజపు తిండి. సా.మా. నంజ మెసవం. **విషపు మోతాదు** నంజపు పడికట్టు.

విషమం (uneven, critical) నెరడు. సా.మా. గదుకం, తఱక. **విషమ దృష్టి** (పక్షపాత దృష్టి) నెరటి చూపు. సా.మా. నెరటి చూడ్కి. **విషమ పరీక్ష** (tough ordeal) నెరటి అరైక.

విషమించు నెరడిల్లు.

విషమిశ్రితం (poison-laced) నంజకలగం.

విష రసాయనం నంజ కలుసు.

విషవలయం నంజగిరికీ.

విషవాయువు నంజ(పు) గాలి. సా.మా. నంజ(పు) వీవు.

విషవైద్యం నంజమాన్పం. **విషవైద్యుఁడు** నంజ(పు) లెసకాను.

విషయం (matter, subject-matter) ఎడాటం. **విషయక్రమం** ఎడాట సరవి. **విషయ పరిజ్ఞానం** ఎడాటపు తెలిమి. **విషయ-భరం** (content) నిఱం. **విషయప్రాముఖ్యం** ఎడాట వంచం. **విషయ వివరణ** ఎడాట విడఁబర్పు. **విషయ విస్తరం** ఎడాట పొడిగింపు. **విషయ-సంగ్రహం** (abstract) ఎగ్గుర్తు. సా.మా. ఎగ్గుఱుతు. **విషయసూచిక** (contents index) చూపరం.

విషయాంతరం మరుమోక.

విషయాధారితం (subjet/ topic/ matter-based) ఎడాటానిదం.

విషాగ్ని నంజిచ్చు. **విషాగ్నికుండం** నంజిచ్చు పడువ. **విషాగ్నిజ్వాలలు** నంజిచ్చు రైలికలు. **విషాన్నం/ విషాహారం** చూ. విషభోజనం.

విషాదం (tragedy) కునారం. సా.మా. కునారు. **విషాద భరిత జీవితం** (tragic life) కునార బ్రదిమానం.

విషాదాంతం కునారాప. **విషాదాంత కథ** (tragic story) కునార వాకువ. **విషాదాంత నవల** (tragedy novel) కునార చఱాంకం. **విషాదాంత నాటకం** (tragedy drama) కునార పంజలి. **విషాదాంత నాటక కర్త** కునార పంజలికాను. **విషాదాంత రచన** కునార సంతరం. **విషాదాంత రచయిత** (tragedy writer) కునార వ్రాతరి. **విషాదాంత సినిమా** (tragedy movie) కునార తెఱాటం.

విషాహారం చూ. విషభోజనం.

విష్ (wish) అవఁగోర్కి. **విష్ ఫుల్ థింకింగ్** (wishful thinking) అవఁగోరు తలపోత.

విష్ణుక్రాంత (Evolvulus alsinoides) విష్ణుక్రాంతపు చెట్టు. సా.మా. నెంపు చెట్టు.

విష్వక్సేన చూ. కారంభ.

విసర్జకం (excretory) నీగువు. సా.మా. నీకువ. **విసర్జక అవయవం** (excretory organ) నీగువీటు. **విసర్జక వ్యవస్థ** (excretory system) నీగువమరం.

విసర్జన (excretion) నీగరం.

విసర్జనీయం, **విసర్జనీయుఁడు** (వదిలించుకోఁదగినవాఁడు) నీగరపాదు.

విసర్జించు (to shed sweat faeces etc) నీగు. సా.మా. నీగరించు.

విసర్జించే (exceretory) నీకువ.

విసర్జితం (excreted matter) నీగిదం. సా.మా. నీగు.

విస్తరణ (expansion) విటివింపు. సా.మా. విటివిడి, విటివికం, విటివికం.

విస్తరించు (to expand) విటివించు.

విస్తారకుఁడు విటివికాను. సా.మా. విటివింపరి. **విస్తారం** విటివి. సా.మా. పొసపరి.

విస్తీర్ణం (vast, expansive) విటివి.

విస్తృతం విటివి.

విస్మయం (surprise) వెరగు. సా.మా. అక్కజం, ఇంగం.

విస్మితుఁడు కోళె.

గమనిక :- 'ఆశ్చర్యం ప్రకృతి – అక్కజం వికృతి' అని మన పుస్తకాల నిండా వ్రాసేశారు. మళ్ళీ అదే చేత్తో, 'ఆశ్చర్యం ప్రకృతి – అచ్చెరువు వికృతి' అని కూడా వ్రాసేశారు. ఇదెలా సాధ్యం? ఒకే సంస్కృత పదం నుంచి రెండు తద్భవాలొ-స్తాయా? 'అక్కజం' విషయానికొస్తే సంస్కృతంలో [శ్చ] వర్ణకంగా ఉన్నది తెలుఁగులో [క్క] వర్ణకమెలా అవుతుంది? ఇతర సంస్కృత పదాల విషయంలో ఇలాగే జరిగిన సందర్భం కనిపించడం లేదు. ఒకవేళ అరుదుగా ఎక్కడైనా ప్రాకృతంలో ఒక మూలన ఈ మాట ఈ అర్థంలో ఉన్నా, అదీ తెలుఁగు నుంచే ఎత్తుకెళ్ళినదై ఉంటుంది.

కాఁబట్టి ఈ ప్రకృతి–వికృతులు నిజం కావు. 'అక్కజం' నిండా తెలుఁగు మాటయే. "తెలుఁగులో ఈనాడు ద్విత్వాలుగా కని-పిస్తున్న బారాది మాటలు ఒకప్పుడు సంయుక్తాక్షరాలే" అన్న సూత్రాన్ని గమనంలో ఉంచుకుంటే మన మాటల యొక్క అసలు వ్యుత్పత్తులు సగం బయట పడతాయి. ఇదే సూత్రాన్ని అక్కజానికి అనువర్తిస్తే దీని తొల్తటి రూపం 'అళుకు'. బెదురు అని దీని అర్థం. ఇది ఉలుకు లాంటిది. ప్రోటో–తెలుఁగులో 'అసం' అనే ప్రత్యయం ఉండేది. అది మనకు 'వ్రాయసం, ఉబ్బసం, మట్టసం, దీమసం, పుఱసం' మొదలైన పెక్కు మాటలలో కనిపిస్తుంది. ఈ ఉదాహరణల యొక్క అసలు రూపాలు 'వ్రాయు, ఉబ్బు, మట్టు, దీము, పుఱ్ఱు'. ఆ తెఱగునే 'అళుకు' అనే మాటకి 'అసం' చేరఁగా ఏర్పడ్డ మాట 'అళు-కసం → అళ్కసం → అక్కసం → అక్కజం'. ఇలా తెలుఁగు మాటలలో సకారం జకారంగా మారడం కద్దు. ఉదాహరణకి – మోసు → మోజు.

వ్యుత్పత్తి అనంగానే మనవారు అటు సంస్కృత ప్రాకృతాల వైపో, ఇటు మూలద్రావిడం వైపో పరుగెత్తడం వల్ల మన మాటల వ్యుత్పత్తులు మనకే అర్థం కాకుండా పోతున్నాయి. పైపెచ్చు తప్పుడు వ్యుత్పత్తులు కూడా పుట్టుకొస్తున్నాయి. ప్రోటో –తెలుఁగు మీఁద జరగాల్సినంత పరిశోధన జరగడం లేదు.

విస్మరణ/విస్మృతి మఱపు. సా.మా. మఱ, అలఁజోపం, అలఁజోపు.

విస్మరణీయం మఱవలవి. సా.మా. మఱవల్వి.

విస్మరించు(to forget) మఱచు. సా.మా. అలఁజోపు.

విస్మృతం (forgotten) మఱిదం. సా.మా. అలఁజోప, అలఁజోపిదం.

విస్రబ్ధాలాపం అచ్చిక-నచ్చిక.

విహంగం చూ. పక్షి. **విహంగ వీక్షణం** (bird's eye-view) మిడి-తిలకన.

విహరణ[1] (sauntering) అసివాఱు. సా.మా. అబి-సీలు, మలయకం, మలత, వయ్యాళి.

విహరణ[2] (Net–browsing అనే అర్థంలో) తఱ-చాటం.

విహరించు[1] (to saunter) అసివాఱు. సా.మా. మలయు, వయ్యాళిపోవు, వయ్యాళించు.

విహరించు[2] (to browse the Net అనే అర్థంలో) తఱచాడు .

విహారం[1] (బౌద్ధవిహారం అనే అర్థంలో) తిరిపి గుడి.

విహారం[2] (sauntering– సరదాగా తిరిగి రావడమనే అర్థంలో) చూ. విహరణ. **విహార ప్రదేశం/ విహార స్థలం** వయ్యాళి బైలు. **విహార ప్రియుఁడు** వయ్యాళిబేటి. **విహార-యాత్ర** అసివాఱేఁక. సా.మా. వయ్యాళిపోక. **విహార యాత్రికుఁడు/ విహారి** అసివాఱువు. సా.మా. మల-యువు.

విహారం[3] (net–browsing అనే అర్థంలో) చూ. విహరణ.

విహితం (విధించఁబడినది) మిడిపేటిదం. సా.మా. మీఁదుపేటిదం.

విహ్వలం, **విహ్వలుఁడు**, **విహ్వలురాలు** (వెఱపు, ఏడుపు మొదలైన స్థితుల వల్ల తమ మేని భాగాల మీఁద తమకే అదుపు తప్పినవారు) పెల్కుఱువు. **విహ్వలత** పెల్కు-ఱిక.

విహ్వలించు పెల్కుఱు.

వీ

వీక్షకావళి (viewership/ audeinece) పరిగానరం.

వీక్షకుఁడు పరిగానరి.

వీక్షణ పరిగానకం.

వీక్షించు చూ. విలోకించు.

వీణ (a big lute) తిరణి. **వీణ కచేరి** తిరణి ఇసాటం. **(చిన్నవీణ** – తిపిరిదండె).

వీణాతంత్రి తిరణి తీఁగె.

వీణానాదం తిరణి మెడిదం.

వీణావాదన తిరణి వాయింపు. సా.మా. తిరణి మీటకం.

వీణావాద్యం తిరణి వాయిదం.

వీథి (street) క్రంతం. సా.మా. తెరువు, పానాది. **వీథి-నాటకం** బైల పంజలి. **వీథిమధ్య** తెట్టతెన్ను. **వీథివీథినా** తెరు-తెరువునా.

వీరకుమారుఁడు పోటరి కోడె. **వీరకుమారి** పోటరి పట్టి. **వీరగంధం** లెంగమిదం. **వీరపత్ని** పోటరాలు. **వీరమాత** పోటరమ్మ. సా.మా. లెందల్లి. **వీరత్వం** పోటరితనం. సా.మా. పోటరం. **వీర తిలకం** పోటరి బొట్టు. సా.మా. మాసటి బొట్టు, లెంజుక్క. **వీర వైష్ణవుఁడు** బల్ పెరుమాళి. **వీరవంశం/ వీరుల వంశం** పోటరి చాలు. సా.మా. లెంజాలు. **వీర శైవుఁడు** బల్ ముక్కంటివాను.

వీరవృక్షం[1] చూ. అగ్నిముఖీ వృక్షం.

వీరవృక్షం[2] చూ. అర్జున వృక్షం.

వీరస్వర్గం లెన్లాహ.

వీరాలాపాలు పోటరి మాటలు. సా.మా. మాసటి మాటలు, లెమ్మాటలు.

వీరాధివీరుఁడు మమ్మాసటి.

వీరాసనం గండుబాసెన.

వీరుఁడు పోటరి. సా.మా. మాసటి, లెంక.

వీర్యం (semen, sperm) సాడు. సా.మా. ఓరు, ఓరిదం. **వీర్యకణం** (sperm cell) ఓరు-నలుసు. సా.మా. ఓరిద(పు) నలుసు. సా.మా. సాడు నలుసు. **వీర్యకణాల చలనశీలత** (sperm motility) ఓరిద నలుసుల కదలుబాటు. **వీర్యదాత** (sperm–donor) ఓరిదమీవరి. సా.మా. సాడీవరి. **వీర్యచికిత్స** (semen therapy) ఓరిదమాన్పం. **వీర్యదానం** (sperm don–ation) ఓరిదమీవి. **వీర్యధారలు** (rush of semen)

ఓరిద(పు) జాళ్ళు. సా.మా. సాడుజాలులు. **వీర్యనాణ్యం** (sperm quality) ఓరిదనాణ్యం. **వీర్యనిధి** (sperm bank) ఓరిదాది. **వీర్యపరీక్ష** (sperm test) ఓరిదపు అరైక. సా.మా. సాడరైక. **వీర్యపాతం** ఓరిదపాటు. సా. మా. సాడుపాటు. **వీర్యలోపాలు** (sperm defects) ఓరిదపు లోటుపాట్లు. **వీర్యవంతుఁడు** ఓరిదవాను. **వీర్యం స్ఖలించు** (to ejaculate) సీపించు. సా.మా. ఓరించు, ఓరిదం సీపించు, సాడు సీపించు. **వీర్యస్ఖలనం** (ejac-ulation) ఓరణ. సా.మా. ఓరిద సీపన. సా.మా. సాడుసీపన. **వీర్యం స్వీకరించు** ఓరిదాన్ని గైకొను. **వీర్య స్వీకారిణి** (sperm-donee) ఓరిదకోలి, ఓరిద కోలిత.

వీర్యోత్పత్తి (sperm production) ఓరిద వానకం.

వీర్యోత్సేకం పోరుపోసరం. సా.మా. పోర్పోసరం.

వీసా (visa) రానాంకు **వీసా కార్యాలయం** (visa off-ice) రానాంకు కెల్సమిలి. **వీసా జారీ** (visa issuan-ce) రానాంకు వీడ్వాటు. **వీసా జారీ చేసే అధికారి** (visa issuing officier) రానాంకు వీడ్వాటరి. **వీసా-కై దరఖాస్తు** (visa application) రానాంకు వాసరం. **వీసాకై దరఖాస్తు చేసుకొన్నవాఁడు** (visa applicant) రానాంకు వాసరి. **వీసా స్టాంపింగ్** (visa stamping) రానాంకు హత్తెన. **వీసా స్టాంపింగ్ చేయు** (to stamp the visa) రానాంకు హత్తెన వేయు.

వృ

వృకం (wolf) తోడేలు. **వృకాల సమూహం** (a pack of wolves) ముసుఁడి, ముసుండి.

వృక్షం (tree) చెట్టు. సా.మా. మ్రాను, మాను. **వృక్ష-త్వక్కు** (tree bark) బెరడు. సా.మా. తొంట, పొప్పర. **వృక్షవాటిక** చెట్లతోఁపు సా.మా. మ్రానాది. **వృక్షవైద్యం** చెట్ల మాన్పం. **వృక్షశాస్త్రం** మ్రానెఱిమి. సా.మా. మానె-ఱిమి, మానెర్మి. **వృక్షశాస్త్రవేత్త** మానెర్మివాను. **వృక్ష శాస్త్రీ-యం** మానెర్మిటి.

వృక్షరుహ/ వృక్షాదని చూ. జీవన్తిక.

వృతి (fence) కంచె. సా.మా. వెలుగు, ముల్ల.

వృత్తం[1] (circle – వర్తులాకార రేఖ అనే అర్థంలో) వవ్రి. సా.మా. వవిరి, గుండ్రం. **వృత్తం గీచు** వవ్రించు. **వృత్తలే-ఖనం** గుండ్రాలు గీయడం సా.మా. వవ్రింపు. **వృత్తలేఖిని** వవ్రికాను. **వృత్తవైశాల్యం** వవ్రి పాలుం.

వృత్తం[2] (పద్యనిర్మాణానికి సంబంధించిన రకం అనే అర్థంలో) వావు.

గమనిక :- సంస్కృత లాక్షణికుల ఎంచికలో మాత్రాచ్ఛంద-స్సులు వృత్తాల క్రిందికి రావు. కాని మేలిమి తెలుఁగు ఛంద-స్సులు మాత్రాధారితమే అయినా వాటికీ వావులనే పేరు-పెట్టఁ బడింది. మేలిమి తెలుఁగులో వీటికి వేర్వేఱుగా లెక్కింపు లేదు. ఆ అక్కఱ కూడా లేదు.

వృత్తాంతం జరిదం.

వృత్తాకారం బొండు. సా.మా. బవీరి కానువు

వృత్తి[1] (craft/ profession) ఔజం. **వృత్తి పని** ఔజప్పని. **వృత్తిపరం** (professional) ఔజాప. **వృత్తికా-రుఁడు** (professional) ఔజు. **వృత్తివిద్య** ఔజనేఱిమి, ఔజనేర్మి.

వృత్తి[2] (short note) విర్రా.

వృథా/ వృథ (waste, in vain) దండగ. సా.మా. వాయం. **వృథాప్రయత్నం** దండుగమారి కైచూడ్కి. సా.మా. దండుగమారి పూనిక. **వృథాప్రయాస** దండుగ తాంతి. సా.మా. దండుగ అలమట. **వృథా కంఠశోష** వట్టి గొంతునొప్పి. సా.మా. వట్టి గొంతురాయిడి.

వృద్ధాప్యం (old age) ముసలితనం. సా.మా. ముదు-సలితనం, ముదురుప్రాయం.

వృద్ధావస్థ (senility) ముదిమంచె. సా.మా. ముదిమి తాపిక.

వృద్ధి (growth) పెరుగుదల. చూ. అభివృద్ధి.

వృద్ధి చేయు ప్రెంపు చేయు. సా.మా. పెనచు, పెంపొందించు, అడరించు, పొదలించు, మక్కళించు, మూరిబుచ్చు, రెక్కొలుపు, సెలగించు.

వృద్ధిరేటు (growth rate) పెరుగుదల వెసవాటం.

వృద్ధుఁడు ముసలి, ముసలివాఁడు. సా.మా. ముదుసలి, ముదివగ్గు, పన్న, ప్రాఁగోడె, ప్రాఁబరువాను. **వృద్ధురాలు** ముసలి, ముసలిది. సా.మా. ముదివగ్గు, ముదుసలి, ముదుసలిది, పన్నెత.

వృశ్చికరాశి (scorpio– జ్యోతిష్యంలో), తేల్వామి, తేలువామి. **వృశ్చికరాశి** ఫలితాలు తేల్వామి పంటకాలు. **వృశ్చికలగ్నం** తేలుందటి. **వృశ్చిక లగ్న జాతకం** తేలుందటి విన్నరాది. సా.మా. తేలుందటి పలియం. **వృశ్చికలగ్న జాతకుఁడు** తేలుందటి పలియవాను.

వృషం[1] చూ. శంబరీవృక్షం.

వృషం[2] చూ. వాశిక.

వృషణం (testicle) సాటెం, సాటియం. సా.మా. వట్ట, వట్టకాయ, పిచ్చ. **వృషణకోశం** (scrotum) సాటెం, సాటెమసిమి, సాటెమస్మి. సా.మా. సాటెపు నిఱం.

గమనిక :- 'పిచ్చ' తెలుఁగు కాకపోవచ్చు.

వృషభరాశి (Taurus - జ్యోతిష్యంలో) గ్రీబవామి. **వృషభ రాశిఫలితాలు** గ్రీబవామి పంటకాలు. **వృషభలగ్నం** గ్రీబ ఉందటి. **వృషభలగ్న జాతకం** గ్రీబ ఉందటి పలియం. **వృషభ లగ్న జాతకుఁడు** గ్రీబ ఉందటి పుట్టువు.

వె

వెట్టి చాకిరి (bonded labour) అమిజి.

వెలాసిటీ దువాళం. సా.మా. దువాళి.

గమనిక : 'వెట్టి, చాకిరి' – రెండూ తెలుఁగు కావు.

వే

వేంకటాచలం కట్టిమల. **వేంకటేశ్వరస్వామి/ వేంకటేశ్వరుఁడు** వెంకన్న. సా.మా. వెంకయ్య, అంకన్న, అంకయ్య, అంకుడు.

వేగం (speed) నెప్రం, నెప్పరం. సా.మా. ఉత్తలం, ఉఱివి, తొందఱ, దొందడి, పదటం, పరువిడి, బిఱాన, బోలెం, బోలియం, వడి, విసారం, వెస, వే, వైళం. **వేగనిరోధకం** (speed–breaker) అడమిఱ్ఱు. **వేగవంతం** (speedy) నెప్పరి. సా. మా. నెప్పరవాను, నెప్రవాను, వెసవాను, వైళవాను, విసారవాను, విసారు.

వేగవంతీకరం (accelerator) వెసమూటు. **వేగవంతీకరణ** (acceleration) వైళాపన. **వేగవంతీకరించు** (to accelerate) వైళాపించు.

వేణీవృక్షం చూ. దేవతాళవృక్షం.

వేణుకారుఁడు (flute–maker or flute–seller – గ్రోవులు తయారు చేసేవాఁడు లేదా అమ్మేవాఁడు) గ్రోవికాను.

వేణుగానం గ్రోవిపాట. **వేణుగానలోలుఁడు** గ్రోవిపాట-వెంపరి.

వేణునాదం గ్రోవి మెడిదం.

వేణువాదకుఁడు గ్రోవీను. **వేణువాదన** గ్రోవాయన.

వేణువు పిల్లనగ్రోవి. సా.మా. అలోజ, మైలగ్రోవి, వాసెగ్రోవి, గ్రోవి. (సమాసంలో పూర్వావయవంగా గ్రో-).

వేతనం (salary) జీతం. సా.మా. పనీవిక. **వేతన జీవనం** జీత మనిక.

వేతన జీవి జీత మనీకి.

వేతన జీవుల వర్గం (salaried class) జీత మనీకాది.

గమనిక :- 'జీతం' తెలుఁగు కాకపోవచ్చు.

వేతసం (Calamus rotang) ప్రబ్బలి చెట్టు.

వేత్త ఎఱిమరి. సా.మా. ఎఱుకరి, తెలిమరి, తెలి.

వేత్రం (బెత్తం – baton) చువక. సా.మా. బరికె, నీటు-కోల, సజ్జనకోల.

వేదం మిడియ. సా.మా. ప్రాఁజదువు, ప్రామినుకు. **వేద కాలం** మిడియల కారు. **వేదగౌరవం** మిడియ మేరిక. **వేదఘోష/ వేదధ్వని** మిడియహోరు. **వేదచర్చ** మిడియ ఒఱపాట. **వేదనాదం** మిడియ మెడిదం. సా.మా. మిడి-య మ్రోయం, మిడియ మొఱసం. **వేదనింద** మిడియ-దూఱు. సా.మా.మిడియాడిక. **వేదనిందకుఁడు** మిడియ దూఱువు. సా.మా. మిడియాడరి. **వేదపారంగతుఁడు** మిడియారితేఱువు. సా.మా. మిడియమెఱిక. **వేద పా-ఠం** మిడియ నేరిక. **వేదపాఠశాల** మిడియ బడి. **వేద-పురుషుఁడు** మిడియమీసి. **వేదబ్రాహ్మణుఁడు** మిడియ-పారుఁడు. మిడియబాపఁడు. **వేదభాగం** మిడియవీటు. **వేదమంత్రం** మిడియవల్లరం. **వేదమంత్రోచ్చారణ** మిడియ వల్లరాల పలుకరం. **వేదమాత** మిడియతల్లి. **వేదయుగం** మిడియసావి. సా.మా. ప్రామినుకెడాయి. **వేదయుగీనం** మిడియల నాటి. సా.మా. ప్రామినుకెడాతి. **వేదయుగీ-నుఁడు** మిడియసావీను. **వేదమూర్తి** మిడియవేరం. **వేద-వచనం/ వేదవాక్కు** మిడియపల్కు. **వేదవాదం** మిడియ-వాటు. **వేదవాది** మిడియవాటి. **వేదవిద్య** మిడియనేర్మి. **వేదవిభజన** మిడియల వింగడింపు. **వేదవిరుద్ధం** ప్రా-మినుకెదిరి. **వేదవేత్త** ప్రాఁజదువరి. **వేదసంహిత** మిడియ కలఁగూర్పు. **వేదసారస్వతం/ వేదసాహిత్యం** మిడియల వ్రాయాది. సా.మా. మిడియ సతుకం. **వేదసూక్తం** మిడి-య దబ్బం.

వేదాంగం (ancilliary - ప్రధాన వేదాలకి అంగాలైన ధనుర్వేదం, గాంధర్వవేదం మొ॥) మిడియపాయి.

వేదాంతం (philosophy) మిడికాకడ. **వేదాంత ధోరణి** కాకడ వాల్కం. **వేదాంతవేద్యుఁడు** కాకడ-నెళవి. **వేదాంత సారం** కాకడ చేవం.

వేదాంతి (philosopher) కాకడారి.

వేదాధ్యయనం మిడియల చదువరం.

వేదాధ్యాయి మిడియ చదువరి.

వేదానుగుణం మిడియకనువు.

వేదిక (forum, dais) జగిల. సా.మా. అరప, అరుగు, తిన్నె, తీనియ. **వేదిక నలంకరించు** జగిల కైసేయు.

వేదోక్తం మిడియపల్కు. సా.మా. మిడియసాయిదం.

వేదోచ్చారణ మిడియల పలుకరం.

వేదోపదేశం మిడియ దరివల్కు.

వేదోపాధ్యాయుఁడు మిడియ గఱపరి.

వేధించు (to abuse/ to harass – మాటలతోను, చేతలతోనూ హింసపెట్టు) కాఱడిపెట్టు. సా.మా. కాఱ-డించు. **వేధించేవాఁడు** (abuser/ harasser) కాఱడి కాను.

వేధింపు (abuse/ harassment) కాఱడి. సా.మా. కాఱడింపు.

వేయికోట్లు తుమూరు.

వేల చెలియలి కట్ట.

వేల్లం చూ. విడంగం.

వేశ్య (sex-worker) రోజాన. సా.మా. వెలయాలు, వాడవదినె, సాని, గడసాని. **వేశ్యకిచ్చే డబ్బు** బాడతి. **వేశ్య చేష్టలు/ వేశ్యవేషాలు** సాని చేతలు. **వేశ్య జిత్తులు** సాని-టక్కులు. **వేశ్య ప్రదర్శ-నలు** సాని పరిజూపకాలు, సాని పరిజూపాలు.

వేశ్యాగృహం (brothal) సానికొంప. **వేశ్యాజీవనం** సాని బ్రతుకు. **వేశ్యాధనం** సానిమొల్లం. **వేశ్యానుభవం** సానుల ఔపొందు. **వేశ్యాబృందం** సానిగుంపు. **వేశ్యామాత** సాని-తల్లి. **వేశ్యావాటిక** సానివాడ. **వేశ్యావిలాసం** సాని-హొయలు. **వేశ్యాలంకరణ** సాని కైసేత. **వేశ్యాలంప-టుఁడు/ వేశ్యాలోలుఁడు** సానివెంపరి. **వేశ్యావిటులు కలుసు-కునే సంకేతగృహం** తాపిలి. సా.మా. తాపిల్లు. **వేశ్యా-సౌందర్యం** సాని సొగసు. సా.మా. సానిసొరు.

వేషం కోలం.

వేషధారణ కోలందాల్పన.

వేషధారి కోలమరి. సా.మా. కోలందాల్పు.

వేషభాషలు వాకోలాలు.

వేళ ఎడరు. సా.మా. తఱి, అదను.

వేళావిశేషం ఎడరు వైమాలం.

గమనిక :- 'వేళ' ను సంస్కృతంలో 'వేలా' అని వ్రాస్తారు. కాని 'వేలా' అంటే 'చెలియలికట్ట' అనే అర్థం కూడా ఆ భాషలో ఉంది. రెండూ ఆ భాషలో విఱివిగానే వాడఁబడ్డాయి. సమయ మని అర్థమిచ్చే సంస్కృత 'వేళ' – తెలుఁగు 'ఎడరు/ ఎడ' నుంచే తీసుకున్న మాట అయి ఉండవచ్చు.

వై

వైకల్పికం (optional) మారుజ్జటి.

వైకల్యం చూ. వికలత్వం.

వైక్లబ్యం చూ. విక్లబత్వం.

వైఖరి (attitude) వాల్కం. సా.మా. మోదీరు.

వైచిత్రి (oddity) వింత. సా.మా. వింతకం, వింతరం, విందనం.

వైజయంతి/ వైజయంతిక చూ. తర్కారీ వృక్షం.

వైజ్ఞానికం (scientific) ఎఱిమిటి/ ఎర్మిటి. **వైజ్ఞానిక దృక్కోణం/ వైజ్ఞానిక దృక్పథం/ వైజ్ఞానిక దృష్టి** (scie-ntific temper) ఎర్మిటి కనురోక. **వైజ్ఞానిక పరిశోధన** (scientific research) ఎర్మిటి నెమకు. **వైజ్ఞానిక ప్ర-యోగం** (scientific experiment) ఎర్మిటి ఎసేటు. **వైజ్ఞానిక ప్రయోగశాల** (scientific lab) ఎర్మిటి ఎసే-టిలి. **వైజ్ఞానిక పరికరం/ సాధనం** (scientific in-strument) ఎర్మిటి ఎస్తలి. **వైజ్ఞానిక బృందం** (a team of scientists) ఎర్మివానుల జట్టు. **వైజ్ఞానిక యోగ్యత** (science qualification) ఎర్మితైమి. **వైజ్ఞా-నిక విద్య** (science education) ఎర్మి చదువు. సా. మా. ఎర్మిటి నేర్మి. **వైజ్ఞానిక సంస్థ** (science insti-tution) ఎర్మిమైతి. సదస్సు (science seminar) ఎర్మి కలాటం. **వైజ్ఞానికుఁడు** (scientist) ఎర్మివాను.

వైడూర్యం విడూరి, విడ్డూరి. సా.మా. పిల్లికంటి ఱాయి.

గమనిక :- వైడూర్యానికి సంస్కృతంలో సరైన వ్యుత్పత్తి కని-పించడం లేదు. కనుక ఇది తెలుఁగు 'విడ్డూరం' నుంచే తీసు-కున్న మాట అయి ఉండవచ్చు.

వైణవికుఁడు (పిల్లనగ్రోవి వాయించేవాఁడు**)** అలోజరి.

వైణికుఁడు తిరణివాను. సా.మా. తిరణీను.

వైతరణి సమవాఁక. సా.మా. సమావాఁక.

వైతాళికుఁడు (a waker of the king or nation) వేవికాను.

వైదగ్ధ్యం నెరవణి.

వైదికం మిడియాటి. **వైదిక కార్యకలాపం** మిడియాటి పనిమారం. **వైదిక క్రతువు** మిడియాటి తతం. **వైదిక పద్ధతి/ వైదిక విధానం** మిడియాటి కైవడి. **వైదిక బ్రాహ్మణుఁడు** మిడియాటి పాఱుఁడు. సా.మా. మిడియాటి బాపఁడు/ బాపన. **వైదిక విధి** మిడియాటి చేవలుసు. **వైదిక సంప్రదాయం** మిడియాటి ప్రానోజ. **వైదిక సాహిత్యం** మిడియాటి వ్రాయాది.

వైదికాచారం మిడియాటి గరుసు/ వాడుక.

వైదికుఁడు మిడియాటి.

వైదుష్యం గ్రబికం. సా.మా. గఱిమి, గర్మి, గర్మివానికం.

వైద్యం (treatment) మాన్పం. **వైద్యకళాశాల** (medical college) మాన్ప(పు) చదువరం.

వైద్యమాత చూ. వాశిక.

వైద్యవర్గాలు (medical fraternity) లెసకానాది. **వైద్యవృత్తి** (medical profession) మాన్ప(పు) ఔజం. **వైద్యశాల** (hospital) వాసిలి. **వైద్యసహాయం** (medical help) మాన్పబాసట. **వైద్యసహాయక సిబ్బంది** (paramedical staff) మాన్పబాసటి ప్రోటెం. **వైద్యసహాయకుఁడు** (paramedic) మాన్పబాసటి. **వైద్యసౌకర్యం** (medical facility) మాన్పమైమాయి.

వైద్యుఁడు (doctor/ physician –man) లెసకాను. సా.మా. సంచికట్టు. **వైద్యురాలు** (doctor/ physician – woman) లెసకానిత.

వైపరీత్యం తలక్రిందులు. సా.మా. దద్దరం, ఎడమడుగు, పోరచి.

వైఫల్యం (failure) వమ్ము. సా.మా. బెడితి, బెడియకం, బెడిసి కొట్టకం.

వైభవం (grandeur) పరిడవం. వైభవోపేతం పరిడవాప.

వైమనస్యం చూ. విభేదం.

వైమానికం (aeronautical) వించటి. **వైమానిక దళం/ వైమానిక బలగం** (airforce) వించటి బలగం. **వైమానిక దాడి** (air–borne attack) వించటి దాడి. **వైమానిక శిక్షణ** వించటి నేర్పకం. **వైమానిక స్థావరం** (airbase) వించలిబైలు. **వైమానికుఁడు** (air–man) వించలీను. సా.మా. వించలివాను.

వైయక్తికం (personal) వేదార.

వైయాకరణుఁడు (grammarian) జక్కరి. సా.మా. నుడిజక్కరి.

వైరం చూ. విరోధం. వైరి చూ. విరోధి.

వైరాగ్యం విసిమాలం. సా.మా. విసిమాలకం, విసిమాలిక, లేటం, ఱోయకం, ఱోయిక, మోరత్రోపు.

వైవాహికం మనువాటి. **వైవాహిక జీవితం** (marriage / married life) కాఁపరం. **వైవాహిక సంబంధం** మైజ తౌలం.

వైవిధ్యం (variety) పరిపరికం. సా.మా. పరిపరం. **వైవిధ్యభరితం** (variegated) పరిపరాప. **వైవిధ్యరహితం** పరిపరమాలు.

వైశాఖమాసం మామిగం. సా.మా. కొంగాపి, కందాపి.

వైశారద్యం ఆరితేఱిక. సా.మా. దంటఱికం.

వైశాల్యం (expanse) విఱివి. సా.మా. పాలుం, విప్పు, పఱుపు, చాల్పు.

వైశిష్ట్యం వేవేఱిమి, వేవేర్మి.

వైశ్వానరాగ్ని మన్నిమండువు.

వైషమ్యం కావేసు. చూ. వైమనస్యం.

వైష్ణవం పెరుమాళం. **వైష్ణవ ఆగమం** పెరుమాళ గరుసాది. **వైష్ణవ గ్రంథం** పెరుమాళాంకం. **వైష్ణవ చిహ్నం** పెరుమాళ గుర్తు/ మార్కలి. **వైష్ణవ దివ్య ప్రబంధం** పెరుమాళ కోనోక వైఁగటం. **వైష్ణవ నామాలు** పెరుమాళ నామాలు. **వైష్ణవ నియమం** పెరుమాళ కట్టుబాటు. **వైష్ణవ మతం** పెరుమాళం. సా.మా. పెరుమాళ కొల్వలి. **వైష్ణవ పురాణం** పెరుమాళపు అడువం. **వైష్ణవ మఠం** పెరుమాళపు ఈఁగర్లి. **వైష్ణవ యతి** పెరుమాళ హఱువ. **వైష్ణవ వాసనలు** పెరుమాళ పారువలు. **వైష్ణవశాస్త్రం** పెరుమాళ కట్టకం. **వైష్ణవ సంప్రదాయం** పెరుమాళ ప్రానోజ. **వైష్ణవ సంస్కృతి** పెరుమాళ అలజందం. **వైష్ణవ స్వీకారం** పెరుమాళపు గైకోలు. **వైష్ణవ క్షేత్రం** పెరుమాళ కోజోను.

వైష్ణవాచారం పెరుమాళ గరుసు.

వైష్ణవీయం పెరుమాళి.

వైష్ణవుఁడు పెరుమాళి.

వైశ్యకులం కోమటి త్రెవ. సా.మా. సెట్టి త్రెవ. **వైశ్యసంఘం** కోమటి కూటం.

వైశ్యుఁడు కోమటి. సా.మా. సెట్టిగారు.

వకార సంయుక్తాదులు

వ్యంగ్యం/ వ్యంగ్యోక్తి (sarcasm) వెటకారం. **వ్యంగ్య రచన** (satire) త్రస్తరి. **వ్యంగ్యరచయిత** (satirist) త్రస్తరికాను.

వ్యంగ్యీకరణ (satirization) త్రస్తరింపు.

వ్యంగ్యీకరించు (satirize) త్రస్తరించు.

వ్యంగ్యీకృతం (satirized) త్రస్తరిదం.

వ్యంజకం (expressive) వెలిబుచ్చుడు. సా.మా. వెలువార్చరి, వెలువార్పి. **వ్యంజకం** (expressiveness) వెలిబుచ్చుదనం.

వ్యంజనం (అన్నంలో కలుపుకునే ఆదరువు**)** నంజుడు, నంజుకోలు. సా.మా. సాదకం.

వ్యంజన (expression) వెలిబుచ్చు.

వ్యంజించు (to express – వ్యక్తం చేయు) వెలిబుచ్చు. **వ్యంజించునట్టి** (expressive) వెలిబుచ్చుడు. సా.మా. వెలువార్పి.

వ్యండ చూ. కండూర.

వ్యక్తం వెల్లడి. సా.మా. వెలువఱం, వెల్వఱం, వెలువఱిదం, వెల్వఱిదం. **వ్యక్తం చేయు** వెల్లడి పఱచు.

వ్యక్తి[1] (person – మనిషి - ఆడమగలకి సరిసాటిగా పొసఁగే పేరు) వేదారు. **వ్యక్తిగతం** వేదార. **వ్యక్తిగత విషయాలు** వేదార ఎడాటాలు. **వ్యక్తిస్వార్థం** వేదార తామట్టుకం/తామట్టు. **వ్యక్తిస్వాతంత్ర్యం/వ్యక్తిస్వేచ్ఛ** వేదార విచ్చుకం.

వ్యక్తి[2] (individual – వ్యక్తుల్ని పదిమందిలో భాగంగా కాకుండా ఒక్కొక్కఱుగా పేర్కొనేటప్పుడు వాడవలసిన మాట) ఎడవాను. **వ్యక్తిగతగృహం** (individual house) ఎడవానిల్లు. **వ్యక్తిస్థాయి** (individual level) ఎడవాను మట్టం.

వ్యక్తీకరణ (expression) వెలిబుచ్చు. **వ్యక్తీకరణ నైపుణ్యాలు** (communication skills) వెలిబుచ్చు నేర్పులు.

వ్యక్తీకరించు (to express) వెలిబుచ్చు. సా.మా. మెఱయించు.

వ్యక్తీకారి చూ. వ్యంజకం.

వ్యడంబక వృక్షం చూ. ఏరండం.

వ్యతిరిక్తం (opposite) ఎదురేఁక, ఎదురేఁకువ.

వ్యతిరేకం, **వ్యతిరేకత** ఎదురేఁక, ఎదురేఁకువ. సా.మా. మార్మొన.

వ్యతిరేకి (opponent) ఎదురేఁకరి.

వ్యతిరేకించు (to oppose) ఎదురేఁగు.

వ్యత్యయం (jumble) విజ్జోడు.

వ్యత్యస్తం ఎడమడుగు.

వ్యత్యాసం తేడా. సా.మా వార. చూ. భేదం.

వ్యథ గుబులు, బుగులు. సా.మా. ఒంజిలి, నెంజిలి, కస్తి, కుతిల, కొందలం, చూకురు, వసట, బాళి. **వ్యథ చెందు** గుబులుపడు. సా.మా. చూకురు చెందు.

వ్యథాకరం గుబులుకాను, గుబుల్కాను. **వ్యథాకులుఁడు /వ్యథార్తుఁడు/వ్యథితుఁడు** కస్తికలంగ. సా.మా. చూకురు-పెల్కుఱ.

వ్యభిచరించు[1] (డబ్బిచ్చి/ డబ్బు కోసం) తెండు.

వ్యభిచరించు[2] (డబ్బు ప్రసక్తి లేకుండా) అంకాడు.

వ్యభిచారం[1] (prostitution – డబ్బిచ్చి/ డబ్బు కోసం) తెంట.

వ్యభిచారం[2](adultery, fornication - డబ్బు ప్రసక్తి లేకుండా) అంకు. సా.మా. మిండాటం. మిండరం, నల్ల మేఁకతప్పు, చీఁకటితప్పు, వెలిసవి, గోడదూఁకుడు.

వ్యభిచారి[1] (డబ్బిచ్చి/ డబ్బు కోసం) తెంటి. **వ్యభిచారిణి** తెంటిత. సా.మా. దిచ్చరి. చూ. జారత్వం.

గమనిక : "దిచ్చరి' అనే మాట 'దిక్చారిణీ' అనే సంస్కృత శబ్దానికి వికృతి" అని ప్రాఁత నిఘంటువులు. కానీ ఆ 'దిక్చారిణీ' శబ్దం సంస్కృతంలో ఎంత వెతికినా ఎక్కడా కనిపించడం లేదు.

నిజానికి 'దిచ్చ' అనేది 'దిస్స' (నగ్నం) అనే తెలుఁగుమాటకి పూర్వరూపం. దిచ్చ + అరి = దిచ్చరి (నగ్నురాలు). దీనికి కాలక్రమంలో 'సిగ్గులేనిది' అనే అర్థమూ, మళ్లీ దానికి పరిణామరూపంగా 'వ్యభిచారిణి' అనే అర్థమూ ఏర్పడ్డాయి.

వ్యభిచారి[2] (డబ్బు ప్రసక్తి లేకుండా) అంకరి. సా.మా. అంకులాఁడు. **వ్యభిచారిణి** అంకులాడి, అంకెత.

వ్యయం (expense) వెచ్చం. సా.మా. వెచ్చింత, వెచ్చింపు. **వ్యయం చేయు/ వ్యయించు** (to spend) వెచ్చించు. **వ్యయకర్తనం** (cost–cutting) వెచ్చాల తగ్గింపు. **వ్యయకర్తన చర్యలు** (cost–cutting measures) వెచ్చాల తగ్గింపు చైదులు. **వ్యయభారం** వెచ్చపు వ్రేకం/ పూటం.

వ్యయస్థానం (జ్యోతిష్యంలో - పన్నెండో ఇల్లు) డిందు-నెలవు.

వ్యర్థం (waste) దండుగ, దండగమారి. సా.మా. వాయం. కాకు, కడి, ఈటు, త్రమ్ము, వీటు, పొల్ల, **వ్యర్థం చేయు** (to waste) దండుగ చేయు. సా.మా. వాయము చేయు, కాకుసేయు, కడివుచ్చు, ఈటుపుచ్చు, వీటుబుచ్చు, పొల్లసేయు. **వ్యర్థత/ వ్యర్థత్వం** (wastefulness) దండుగతనం, దండగమారితనం. **వ్యర్థమగు** దండుగ అగు. సా.మా. వాయమగు, ఉత్తది అగు, కాకుబోవు, కడివోవు, ఈటుబోవు, వీటుబోవు, పొల్లవారు, మసిముట్టు.

వ్యర్థాలాపాలు దండుగ మాటలు. సా.మా. ఊకదంపుడు, పల్లఱపులు, రజ్జులు, పొల్లుమాటలు.

వ్యర్థుఁడు, **వ్యర్థురాలు** దండుగమారి.

వ్యవకలనం (subtraction) తీసివేత.

వ్యవధానం (gap, hiatus) ఎడతెఱపి. సా.మా. ఎడం, వార.

వ్యవధి గడువు. సా.మా. తఱిమేర.

వ్యవసాయం (farming) సాఁగు, సాఁగుబడి. **వ్యవసాయ ఆదాయం** సాఁగు రాఁబడి. **వ్యవసాయ ఋణం** సాఁగువారకం. **వ్యవసాయక్షేత్రం** పొలం. సా.మా. గుడ్డం, దొంపు, మాఁగిలి. **వ్యవసాయదారు** సాఁగుకాను. **వ్యవసాయ రంగం** సాఁగు చేబైలు. **వ్యవసాయ శాఖ** సాఁగులేట.

వ్యవసాయోత్పత్తి (agricultural production) సాఁగువానకం.

వ్యవసాయోత్పాదన (agricultural product) సాఁగు సయారం.

వ్యవస్థ (system, establishment) అమరం. సా.మా. అచ్చుకట్టు, అచ్చుపాటు, పడితరం, సముతు (?)

వ్యవస్థాగతం (systemic, organizational) అమరాప.

వ్యవస్థాపకుఁడు (founder) నెలకొల్పరి.

వ్యవస్థీకరణ (organizaing) అమరాపన.

వ్యవస్థీకరించు (to organize) అమరాపించు.

వ్యవస్థీకృతం (organized) అమరాపిదం.

వ్యవహర్త మెలఁగరి, మెల్గరి.

వ్యవహారం (dealing) మెలఁగరం, మెల్గరం.

వ్యవహార ప్రాబల్యం (పుస్తకాల్లో ఏమున్నదనే దానితో నిమిత్తం లేకుండా నిత్యజీవిత అవసరాలకీ, సంఘానికీ ఉండే పైచేయి) వాడుకబల్మి.

వ్యవహార విరుద్ధం **వాడుకెదిరి**.

వ్యవహార హాని (disturbance to routine life – నిత్యజీవిత క్రమానికి భంగమేర్పడడం, అడ్డుకావడం) వాడుకచేటు. **వ్యవహార హాని ఘటిల్లు** వాడుకచేటు వాటిల్లు.

వ్యవహితం (staggered – నడుమ నడుమ ఎడం గలది) తెఱపివాను. సా.మా. ఎడతెఱపివాను. (వ్యతిరేకార్థకం : తెఱపిమాలు = అవ్యవహితం).

వ్యవహితోచ్చారణ తెఱపి పల్కరం.

వ్యసనం (over–indulgence) మరగం. సా.మా. కుతి. **వ్యసన లంపటుఁడు/ వ్యసనలోలుఁడు** మరగమారి. సా.మా. కుతిగొట్టు.

వ్యా

వ్యాకరణం/ వ్యాకరణ శాస్త్రం/ వ్యాకృతి (grammar) జక్కం. సా.మా. నుడిజక్కం. **వ్యాకరణకర్త/ వ్యాకర్త** జక్కింపరి. సా.మా. జక్కరింపరి. **వ్యాకరణ కర్తృత్వం/ వ్రాకరణం వ్రాయడం** జక్కరం సా.మా. జక్కరణ. **వ్యాకరణ గ్రంథం** జక్కాంకం. **వ్యాకరణ చ్ఛాందసం** జక్కపు ముదిగారం. **వ్యాకరణ చ్ఛాందసుఁడు** జక్కపు ముదిగారి. **వ్యాకరణజ్ఞానం** జక్కమెఱుక. **వ్యాకరణజ్ఞాని/ వ్యాకరణజ్ఞుఁడు/ వ్యాకరణవేత్త** (grammarian) జక్కవాను. **వ్యాకరణ నియమం** జక్కపు కట్టుబాటు. **వ్యాకరణ నిర్మాణం** జక్కపు కట్టుబడి. (పక్షాంతరంలో) జక్కపు సంతరణ. **వ్యాకరణ రచన** జక్కరణ. **వ్యాకరణ రహితం** జక్కమాలు. **వ్యాకరణ బద్ధం** జక్కాప. **వ్యాకరణ విద్య** జక్కపు చదువు. **వ్యాకరణ విద్యార్థి** జక్కపు నేరువాను. **వ్యాకరణ విరుద్ధం** జక్కమెదిరి. **వ్యాకరణ సహితం** జక్కాప. **వ్యాకరణ సూత్రం** జక్కపు కటిమి. **వ్యాకరణ సూత్రాలు** జక్కపు కటుములు/ కటిమీలు.

వ్యాకరణాభ్యాసం జక్కపు సంసల్పన.

వ్యాకరణాభ్యాసి జక్కపు సంసల్పరి.

వ్యాకరణాసక్తి జక్కపు హాళి.

వ్యాకరించు జక్కించు. సా.మా. జక్కరించు.

వ్యాకృతం జక్కిదం. సా.మా. జక్కరిదం. (వ్యతిరేకార్థకం : జక్కమాలు(వు) = అవ్యాకృతం)

వ్యాకులం, **వ్యాకులత**, **వ్యాకులుఁడు** చూ. వ్యథ.

వ్యాకోచం ఉబ్బు. సా.మా. పొటమర్లు, పొటమర్లిక.

వ్యాకోచించు ఉబ్బు. సా.మా. పొటమర్లు. **వ్యాకోచితం** ఉబ్బరం. సా.మా. పొటమర్లు.

వ్యాఖ్య (comment) మీఁదువల్కు. సా.మా. మీ-వల్కు. **వ్యాఖ్యాత** (commentor/ commentator) మీఁదువల్కరి. **వ్యాఖ్యాతం** మీఁదువల్కిదం. **వ్యాఖ్యానం** (commentary) మీఁదువల్కరం. **వ్యాఖ్యాన సాపేక్షం** (వ్యాఖ్యానం అవసరమైన రచన) మీవలుకక్కటి. **వ్యాఖ్యానించు** (to comment) మీఁదువల్కు.

వ్యాఖ్యేయం (వ్యాఖ్యానించఁదగినది) మీ-వల్కలవి. సా.మా. మీ-వల్కుపాదు.

వ్యాఘ్రపాదం (Feronia elephantum) పుల్లవెలగ చెట్టు.

వ్యాఘ్రపుచ్ఛం చూ. ఏరండం.

వ్యాఘ్రి చూ. బృహతి.

వ్యాజం (pretext, excuse) సాకు. సా.మా. నెపం, వంక, ఒచ్చెం, ఓల.

వ్యాజనింద నెఱిదూఱు. **వ్యాజనిందాకావ్యం** నెఱిదూఱు కావింత.

వ్యాజస్తుతి నెఱిమెచ్చు. **వ్యాజస్తుతికావ్యం** నెఱిమెచ్చు కావింత.

వ్యాజ్యం (court case) తంప్రీ సా.మా. తంప్రి, తంపిరి.

గమనిక: 'వ్యాజ్యాన్ని' కొన్ని నిఘంటువులు దేశ్యమని పేర్కొంటున్నాయి అందుకు తగ్గట్లే సంస్కృత నిఘంటువుల్లో కూడా ఈ మాట కనిపించడం లేదు. అయినా ప్రస్తుతానికి నేను దీన్ని తత్సమంగానే లెక్కవేస్తున్నాను. ఇంకా ఆలోచించాల్సి ఉన్న మాటల్లో ఇదొకటి.

వ్యాధి (disease) జబ్బు. సా.మా. త్యాలు, తెగులు, నోవు, నలఁత. **వ్యాధిగ్రస్తుఁడు/ వ్యాధితుఁడు** (patient) నోవరి. సా.మా. నొప్పిగొండి. **వ్యాధిచికిత్స** జబ్బుమాన్పం. సా.మా. త్యాలి మాన్పం. **వ్యాధితీవ్రత** జబ్బుతీండ్రం. **వ్యాధినివారణ** (prevention/ prophylaxis) జబ్బాఁపకం. **వ్యాధిలక్షణం** (symptom) పొటమరం.

వ్యాధుఁడు (hunter) వేఁటగాఁడు. సా.మా. వేఁటరి, బినుగు.

వ్యాపకుఁడు ప్రాఁకింపరి. సా.మా. పర్వింపరి, అవఘళకాను. **వ్యాపనం/ వ్యాప్తి** (spread) ప్రాఁకిడి. సా.మా. పర్వకం, పర్విక, ప్రబ్బకం, అవఘళం. (చెడు విషయాల వ్యాప్తి) ప్రబలిక.

వ్యాపారం (business) అంకోలు. **వ్యాపారం చేయు** అంకోలు చేయు. **వ్యాపారం లాంటిది/ వ్యాపారంతో సమానం** (business-like) అంకోలంటి. సా.మా. అంకోలుపాటి. **వ్యాపార అవసరాలు** అంకోలక్కఱలు. **వ్యాపారకార్యకలాపాలు** అంకోలు పనిమారాలు. **వ్యాపార కనెక్షన్** (business connection) అంకోలి కౌఁగల్పు. **వ్యాపార కేంద్రం** (business hub) అంకోలి నటారం. **వ్యాపారకృషి** అంకోలు పాటుక. **వ్యాపార చర్చలు** (business talks) అంకోలి ఒఱపాటలు. **వ్యాపార తృష్ణ**

అంకోలాబ. **వ్యాపారదృష్టి/ వ్యాపార దృక్పథం** అంకోలు కనురోక. **వ్యాపార నమూనా** (business model) అంకోలి మాదరి. **వ్యాపార నిర్వహణ** అంకోలి నెఱపకం. **వ్యాపార పట్టణం** (trading town) అంకోలి ప్రోలు. **వ్యాపారపత్రం** (business document) అంకోలాంకు. **వ్యాపార ప్రయోజనాలు** (business interests) అంకోలి మేల్తనాలు. **వ్యాపార ప్రాంతం** అంకోలేఱువ. **వ్యాపార రంగం** అంకోలి చేబైలు. **వ్యాపార లావాదేవీ** (business transaction) అంకోలి ఈవికోలు. **వ్యాపార లేఖ** అంకోలి కమ్మ. సా.మా. అంకోలనుప. **వ్యాపార లేఖాచరణ** (business correspondence) అంకోలనుపాది. **వ్యాపారవర్గం** (business community) అంకోలరిగం. **వ్యాపార విషయాలు** (business matters) అంకోలి ఎడాటాలు. **వ్యాపార విస్తరణ** (business expansion) అంకోలి విఱివికం. **వ్యాపార విస్తరణ ప్రణాళిక** (business expansion plan) అంకోలి విఱివిక మునుగీటు. **వ్యాపార వ్యవహారాలు** (business affairs) అంకోలు మెలఁగరాలు.

వ్యాపారాత్మకం (commercial) అంకోలిటి. **వ్యాపారాత్మక కోణం** (commercial angle) అంకోలిటి రోక. **వ్యాపారాత్మక దృష్టి** (commercial view) అంకోలిటి కనురోక. **వ్యాపారాత్మక పార్శ్వం** (commercial aspect) అంకోలిటి చెంప. **వ్యాపారాత్మక ప్రాజెక్టు** (commercial project) **అంకోలిటి చేపట్టు**. **వ్యాపారాత్మక విలువ** (commercial value) అంకోలిటి విలువ. **వ్యాపారాత్మక సంబంధం** (commercial relation) అంకోలిటి.

వ్యాపారి అంకోలరి. **వ్యాపారితత్త్వం** (business mentality) అంకోలరం.

వ్యాపించు (to spread) ప్రాఁకు. సా.మా. పర్వు, ప్రబ్బు, అవఘళించు. **(చెడు విషయం వ్యాపించు** = ప్రబలు). **వ్యాపింపఁజేయు** ప్రాఁకించు. సా.మా. పఱపు, పర్వించు, ప్రబ్బించు, అవఘళించు. **వ్యాప్తం** ప్రాఁకిదం. సా.మా. పర్విదం, ప్రబ్బిదం, అవఘళం. **(వ్యాపించిన చెడు విషయం** = ప్రబలిదం).

వ్యామోహం (infatuation) వాఁపిరి. **వ్యామోహపరుఁడు**, **వ్యామోహపరురాలు** వాఁపిరిగొట్టు. **వ్యామోహ పూరితం** వాఁపిరి-నింటం. **వ్యామోహ ప్రచోదితుఁడు**, **వ్యామోహ ప్రచోదితురాలు** వాఁపిరిఁద్రోప.

వ్యామోహితుఁడు (infatuated) వాఁపిరీను. **వ్యామోహితురాలు** వాఁపిరీనిత.

వ్యాయామం (workout) గరిడి. సా.మా. గరిడీ. **వ్యాయామం చేయు** (to work out) గరిడి చేయు. సా.మా. గరిడి సల్పు. **వ్యాయామం చేసేవాఁడు** గరిడివాను. **వ్యాయామశాల** (gym) గరిడికూటం. **వ్యాయామ శిక్షకుఁడు** (gym coach) గరిడికాను.

వ్యావహారికం (operational) మెల్గరాప. (పక్షాంతరంలో) వాడకాప. **వ్యావహారికభాష** (colloquial language) వాడుక నుడి. **వ్యావహారిక భేదాలు/ తారతమ్యాలు** మెల్గరపు తేడాలు. **వ్యావహారిక సత్యం** మెల్గరపు నిక్కువం.

వ్యాసంగం (career) లోలాయం. **వ్యాసంగ అవకాశాలు** (career opportunities) లోలాయ ఆస్కారాలు. **వ్యాసంగ విజయం** (career success) లోలాయ గెలువం. **వ్యాసంగ చరిత** (career record) లోలాయ జరిమి. **వ్యాసంగ రాజకీయవేత్త** (career politician) లోలాయ ప్రేమ్మాటి.

వ్యాసం (essay, article) ఉరవం. సా.మా. ఇమురం, ఇమరం. **వ్యాసకర్త/ వ్యాసరచయిత** (essayist/ columnist) ఉరవకాను. **వ్యాసవిషయం** ఉరవపు వామోక. **వ్యాసశీర్షిక** ఉరవపు మిడిపేరు. **వ్యాస సంకలనం** ఉరవాల కలఁగూర్పు. **వ్యాస సంపుటం** ఉరవాల అట్టం. **వ్యాస సంపుటి** ఉరవాల మోదిక. సా.మా. ఉరవ మోదిక. **వ్యాస సారాంశం** ఉరవపు ఎగ్గుర్తు.

వ్యాసావళి (an anthology of essays) ఇమరాది.

వ్యు, వ్యూ, వ్యో

వ్యుత్పత్తి (etymology) వెదాయి. **వ్యుత్పత్తికం** (వ్యుత్పత్తి గల మాట) వెదాయివాను. **వ్యుత్పత్తికారుఁడు** (etymologist) వెదాయరి. **వ్యుత్పత్తికోశం** (etymological dictionary) వెదాయిగం.

వ్యుత్పత్తి-అవయవం (మాటని ఏర్పఱిచే పదభాగాలలో ఒకటి. ఉదాహరణకు : 'పెందరాడ' అనే మాటలో 'ప్రెన్, తళుకు' మఱియు 'ఎడరు' అనే 3 ఆ మాటని ఏర్పఱిచే వ్యుత్పత్తి అవయవాలు) వెదాయికాను. **వ్యుత్పత్తి-రహితం** వెదాయిమాలు.

వ్యూహం (strategy) మోహరం. సా.మా. మొగ్గరం, ఒడ్డనం. **వ్యూహకర్త** (strategist) మోహరి. సా.మా. మోహరకాను. **వ్యూహరచన** మోహర పన్నకం. **వ్యూహ-రహితం** మోహరమాలు. **వ్యూహరాహిత్యం** మోహర-లేమి. **వ్యూహవంతం** (వ్యూహసహితం) మోహరవాను. **వ్యూహవిరుద్ధం** మోహరమెదిరి.

వ్యూహాత్మకం (strategic) మోహరాప. **వ్యూహాత్మక ఆస్తి** (strategic asset) మోహరాప ఆస్తి. **వ్యూహాత్మక చర్య** (strategic move) మోహరాప చైది. **వ్యూహాత్మక మౌనం** (strategic silence) మోహరాప మిన్నకం.

వ్యూహానుగుణం మోహరవాటం.

వ్యోమనౌక (space-ship) మిన్నోడ. **వ్యోమగామి** (astronaut) మిన్నేఁగరి. **వ్యోమయానం** (space travel) మిన్నేఁక. సా.మా. మిన్-దెరలం. **వ్యోమవేషం** (space suit) మినుబారిసం. సా.మా. మిన్సాతు, మిన్సాతు.

వ్రాత్యత (apostasy) తఱకరం. సా.మా. సుగ్గడికం.

వ్రాత్యుఁడు (apostate-మతభ్రష్టుఁడు- స్నానం, సంధ్య, మడి, పూజ మొదలైన సదాచారాలను, సంస్కారాలను, శాస్త్రాలను వదిలివేసినవాఁడు) తఱకు. సా.మా. సుగ్గడి.

శ

శంక (doubt) బిమ్మిటి.

శంకాతంకాలు బెదరు-బిమ్మిటులు.

శంకాపీడితుఁడు/ శంకాళువు / శంకితుఁడు బిమ్మిటివాను. సా.మా. బిమ్మిటీను.

శంకరుఁడు ముక్కంటి. సా.మా. గంగఁదాల్పు, వాఁకఁదాల్పు, నెలఁదాల్పు, నెలవంకఁదాల్పు, పాఁప-తొడవరి, పాఁప-నగారి, గ్రీబ-హుమాతి, గ్రీబ-హుమారి, సహజానరి, సాఁజానరి, సహనాతి, సహనాతివాను, సానాతి, సానాతివాను, ఏఁదోలి.

శంకువు ఆదోఁకం. **శంకుస్థాపకుఁడు** ఆదోఁకమీటరి. **శంకు స్థాపన** ఆదోఁకమీటు. **శంకుస్థాపన మహోత్సవం** ఆదోఁకమీటు వేఁడుక.

శంఖం (conch) చిందం. సా.మా. వలమురి, వెలిగుల్ల, ప్రెనుగుల్ల, బూరగొమ్ము.

శంఖధ్వని/ శంఖారావం చిందపు మెడిదం. సా.మా. చిందమ్రోయం.

శంఖపుష్పి చూ. విష్ణుక్రాంత.

శంబరీ వృక్షం ఎలుకచెవి చెట్టు.

శకం (era) ఎనిమి. ఎన్మి.

శకటం చూ. వాహనం.

శకపురుషుఁడు ఎన్మికాను. **శకమధ్యం** ఎన్మినడిమి. **శకసంబంధి** ఎనిమిటి. **శకసంవ-త్సరం** ఎనిమేడు. **శకస్థుఁడు** ఎన్మివాను. (ఒకానొక శకంలో బ్రతికినవాఁడు) **శకస్థురాలు** (ఒకానొక శకంలో బ్రతికినామె) ఎన్మిత.

శకలం (chunk, fragment) తునుక. సా.మా. తునియ, గనియ, చక్కు, చిందఱ, తుంట, త్రుంకం, త్రుంపు, ద్రబ్బ, పఱి, పఱియ, పట్టె, పలుకు, బ్రద్ద, బ్రద్దర, మురియ, మొటిక, మొట్టిక, మోదర, రవ, వంచఱ, వ్రక్క, వ్రయ్య.

శకాంతం ఎనిమర్తి.

శకారంభం ఎనిమేరి.

శకునం (omen) ప్రోసిలి. **శకునపక్షి** చలపాది.

శకునశాస్త్రం ప్రోసిలెఱిమి. **శకునశాస్త్రవేత్త** ప్రోసిలీను.

శకులాదని[1] చూ. కటువు[1].

శకులాదని[2] చూ. తోయపిప్పలి.

శక్తి (energy/ power) బ్రోము. సా.మా. ఓపకం. బిసాతు(?) **శక్తిభద్రత** (energy security) బ్రోం-పైలం. **శక్తిమంతుఁడు/శక్తిశాలి** (energetic/ power-ful) బ్రోమువాను. **శక్తిసాధన/ శక్తిసంపాదన** బ్రోము-గడన. **శక్తిస్వరూపం** బ్రోము-కానువు. **శక్తిస్వరూపుఁడు** బ్రోము-కానువరి. **శక్తిస్వరూపురాలు** బ్రోము-కానువిత. **శక్తిహీనం**, **శక్తిహీనుఁడు** బ్రోమ్మాలు. సా.మా. బ్రోమిఁడి.

శక్తుఁడు (able, able-bodied) బ్రోమరి.

శక్యం (feasible/ possible) అలవి. సా.మా. ఐతి, అయితి, ఏతం, తరం, తలం.

శక్రపాదపం[1] చూ. దేవదారు వృక్షం.

శక్రపాదపం[2] / **శక్రం** చూ. కుటజవృక్షం.

శణపుష్పి చూ. ఘంటారవ.

శతకం (centum of verses) నూఱాది. **శతక-కవి** నూఱాదికాను. **శతక మకుటం** నూఱాది అర్తిక. **శతక లక్షణం** నూఱాది తీర్తేను. **శతక సంపుటం** నూఱాది అట్టం. **శతక సాహిత్యం** నూఱాది సతుకం.

శతకోటి (billion/ hundred crores) తోర. సా. మా. తోరా. **శతకోటి జన్మలు** తోరపుట్టువులు. **శతకోటి వందనాలు** తోరదండాలు.

శతఘ్ని (cannon) దెంచనం. సా.మా. జజాయి.

శతపర్విక చూ. వచ.

శతపోరు చెవిపోరు.

శతభిషా నక్షత్రం కల్మిలారం.

శతప్రాసం చూ. కరవీర వృక్షం.

శతమానం[1] (తాళికుండే బిళ్ళ అనే అర్థంలో) తాళి-బొట్టు.

శతమానం[2] (శతాబ్దమనే అర్థంలో) నూఱంగి.

శతమూలి చూ. శతావరి.

శతాబ్దం/ శతాబ్ది (century) నూఱంగి.

శతావధానం నూఱాలకం.

శతావధాని నూఱాలకి.

శతావరి (Asparagus racemosus) పిల్లపీచర. సా. మా. పిల్లిపీచర, చల్లగడ్డ, ఎఱ్ఱవాలుడు తీఁగె, పిల్లితేగలు.

శత్రుగ్రహం (జ్యోతిష్యంలో) మార్తపలి. సా.మా. మార్త విన్నరం.

శత్రు క్షేత్రం మార్తు బైలు.

శత్రుత్వం మార్తం. సా.మా. పగ, పగతం, సూడరం, గొంగటికం.

శత్రుదృష్టి మార్త(పు) చూపు.

శత్రుత్వపూరితం/ శత్రుసంబంధి (inimical) మార్తాప.

శత్రుప్రవర్తన మార్తపు నడత. **శత్రుభావన/ శత్రుభావం** మార్తపు మెదలం. **శత్రురాజు** మార్త(పు) ఱేఁడు. **శత్రు-రాజ్యం** మార్తుమన్యం. **శత్రురాశి** (జ్యోతిష్యంలో) మార్తు వామి. **శత్రువర్గం** మార్తు వింగడం.

శత్రువు[1] (enemy) మార్తుఁడు. సా.మా. పగతుఁడు, పగవాఁడు, పగఱ, సూడు, కంటు, గొంగ, గొట్టు, తొలగుబావ, వెట్టం. (సమాసంలో పూర్వావయవంగా మార్తు-)

శత్రువు[2] (స్త్రీ – enemy woman). మార్తురాలు. సా. మా. పగతురాలు, పగతె, పగతి, సూడురాలు, కంటు-రాలు, గొంగరాలు.

శత్రు సంకీర్తన మార్తు కైవారం. **శత్రుసంకీర్తనపరుఁడు** మార్తు కైవారి. **శత్రుసైనికుఁడు** మార్తు లెంక. **శత్రుసైన్యం** మార్తు పడ. సా.మా. మార్తుదండు, మార్తు లెంకోరు మార్వీడు. **శత్రుస్థానం** (జ్యోతిష్యంలో) మార్తు నెలవు.

శని/ శనీశ్వరుఁడు/ శనైశ్చరుఁడు (Saturn) గాడ్పలి. సా. మా. మెలవాను, నెసరాత, కేటన్న, చమురాదటి, ఒర-గాలరి, ఒరగాలివాను, నీడాత, వరవంకుడు, వినోకుఁ-డు. **శనిదానం** గాడ్పలిందం. **శనివారం** (Saturday) గాడ్పలి-హేడం.

శపథం (vow) ఒట్టు. సా.మా. ఆన, బైసుక, దిబ్బం.

శపథం చేయు ఒట్టుపెట్టు. సా.మా. ఆనవెట్టు, బైసు-కాడు, దిబ్బమెత్తు, పంతగించు.

శపించు (to curse) పదరు. సా.మా. కాఁదిట్టు, నుగ్గించు.

శప్తం (cursed) పదరిదం. సా.మా. నుగ్గిదం.

శప్తుడు (cursed) పదర. సా.మా. పదరిదుఁడు, నుగ్గి-దుఁడు. **శప్తురాలు** పదర. సా.మా. పదరిదురాలు.

శబ్దం (sound) చప్పుడు. సా.మా. సవ్వడి, అలికిడి, మెడిదం, మొఱసం, మ్రోత, మ్రోయం.

శబ్దశాస్త్రం మాటెఱిమి. **శబ్దశాస్త్రపరం** మాటెర్మిటి. **శబ్ద-శాస్త్రబద్ధం** మాటెర్మివైని. **శబ్దశాస్త్రవేత్త/ శాబ్దికుఁడు** మాటె ర్మివాని.

శమం ఊరుకోలు, ఊర్కోలు.

శమదమాది షట్క సంపత్తి ఊరుకోలు నిల్వరాల కలిమి **శమదమాది షట్క సంపన్నుఁడు** ఊరుకోలు నిల్వరి. **శమ దమాలు** ఊరుకోలు-నిల్వరాలు.

వివరణ : అంతరింద్రియ నిగ్రహానికి శమమనీ, బహిరిం–ద్రియ నిగ్రహానికి దమమనీ పేరు.

శమీవృక్షం (Prosopis cineraria) జమ్మిచెట్టు.

శమీర వృక్షం పిన్నజమ్మిచెట్టు.

శమ్యాకం (Cassia fistula) రేల చెట్టు.

శయనం పవళింపు, పవ్వళింపు. (పక్షాంతరంలో) పాన్పు, పానుపు. **శయనసుఖం** పడకహాయి. సా.మా. కూర్కు మెలపం. **శయనసేవ** పవళింపు వఱవ.

శయనించు పడుకొను. సా.మా. తేఁడు, పరుండు, పన్నుండు, పవ్వళించు, పవళించు, తెనమణు.

శరణం నీడిక.

శరపరంపర అంపఱ. సా.మా. అంపవాన, అంపవెల్లి, అంపవెల్లువ, అంపెసక.

శరభ మృగం మీఁగంటి.

వివరణ : ఇది తల దగ్గర కళ్ళూ, క్రింద ఎనిమిది కాళ్ళూ కలిగి సింహాన్ని కూడా చంపఁజాలినదని ప్రాఁత పుస్తకాల వర్ణన.

శరణాగతి నీడవేఁడిక.

శరణాగతుఁడు నీడవేఁడరి.

శరణార్థి చౌకళి. చూ. కాందిశీకుఁడు.

శరణీయం, **శరణీయుఁడు**, **శరణ్యం**, **శరణ్యుఁడు** నీడికపాదు.

శరత్కాలం/ శరదృతువు (Autumn) వెలిమి, వెల్మి. సా.మా. వెలిమి కార్తి. **శరత్కాల చంద్రికలు/ శరచ్చంద్రికలు** వెలిమి వెన్నెలలు. **శరత్కాల వర్ణన** వెలిమి వాగీటు.

శరన్నవరాత్రులు వెల్మి తొమిరేలు. **శరన్మేఘం** వెలిమి మబ్బు.

శరీరం (body) ఒళ్ళు. సా.మా. ఒడలు, ఓళం పయ్య, బొంది, మెయి, మే, మేను, మై. **శరీరత్యాగం** మేనివీడిక. **శరీరధారణ** మేని తాల్పన. సా.మా. మేఁదాల్పన, మైఁదాల్పన. **శరీరధారి** మేనితాల్పు. సా.మా. మేఁదాల్పు మైఁదాల్పు. **శరీరపాతం** మేనిపాటు. **శరీర సంబంధం** మేనితొలం. **శరీర సంబంధి** (bodily) మేనాటి. సా.మా. మేనిటి, ఓళాప. **శరీర సుఖం** మేని హాయి. సా.మా. మేహాయి, మైహాయి, మైమెలపు, మైమెలపం. **శరీర సౌందర్యం** మేని సొగసు. సా.మా. మేని సొబగు, మేని సోయగం. **శరీర సౌకుమార్యం** మేని నవకం. సా.మా. మేని నౌరు, మేని మవ్వం, మైనవకం, మైమవ్వం. శరీరి మేదాల్పు.

శర్కర (sugar – చక్కెర) తెఱగు.

శలభం (locust) మిడత, మిడుత.

శలాక గసిక. సా.మా. కడ్డి, కమ్మి, పుల్ల, ఊచిక.

గమనిక: 'కడ్డీ' ని పండితులు 'ఖటికా' అని సంస్కృతీకరించారు. 'కడ్డీ' అనేది 'కర' అనే ప్రోటో–తెలుఁగు నామధాతువు నుంచి వచ్చింది. కరుడు, కరకట్ట, కట్టు, కడ్డీ, గట్టు, గడ్డు మొదలైన మాటలన్నీ దానికి సంబంధించినవి.

శల్యం/ శల్యకం చూ. మదన వృక్షం.

శవం (corpse) చూ. మృతదేహం. **శవఖననం** (intering) నేల్పు. **శవదహనం** (cremation) చామేఁగాల్పన. సా.మా. చామేని మంబరం. **శవ పంచనామా** సమా-పరివీనం. **శవపరీక్ష** చామేనరైక. **శవపేటిక** చామేనియం. **శవపూజ/ శవారాధన** చామేని కొల్పు. **శవపూజారి/ శవారాధకుఁడు** చామేని కొల్పరి. **శవప్రాయం** పీనుఁగంటి. **శవబంధం** పాడె. సా.మా. కటుకు. **శవయాత్ర** మలేఁక. **శవసాధన** (తాంత్రిక మతంలో) చామేనోము.

శస్త్రం[1] (యుద్ధంలో) కైవాలు. సా.మా. కైదువు.

శస్త్రం[2] (శస్త్రచికిత్సలో) చేవాలు.

శస్త్రచికిత్స (surgery) చేవాలరం. **శస్త్రచికిత్సకుఁడు** (surgeon) చేవాలరి.

శస్త్రధారి (armed person) కైవాలరి. **శస్త్రప్రయోగం** కైదువేటు. **శస్త్రప్రయోక్త** కైదువేటరి. **శస్త్రలాఘవం** కైదువ చులాకు. **శస్త్రశాల/ శస్త్రాగారం** (arsenal) కైదువిలి.

శస్త్రావళి (munition) కైదువాది.

శా

శాండిల్యం (Aegle Marmelos) మారేడు.

శాంతం/ శాంతి (peace) నెమ్మనం. సా.మా. నిమ్మళం, మట్టసం. **శాంత మనస్సు** నెమ్మనపు టుల్లం. **శాంత-**

రూపం/ శాంతాకారం నెమ్మన(పు) కానువు. **శాంత-స్వభావం** నెమ్మనపు టాలుడి. సా.మా. నెమ్మనాలుడి.

గమనిక :- నెమ్మనాన్ని 'నెఱ + మనం' అని విడఁగొట్టి వీటిలో 'మనం' సంస్కృత 'మనస్సు' నుండి వచ్చిందని మన పుస్తకాల నిండా వ్రాసేశారు. పొఱపాటు. 'నెఱ' వఱకు సరే గాని, 'మనం' కూ 'మనస్సు'కూ ఏ సంబంధమూ లేదు. తెలుఁగు 'మనం' మనుట అనే క్రియాధాతువు నుండి వచ్చింది. 'మను' కు 'అం' అనే ప్రత్యయం చేరఁగా మనం = జీవితం అని అర్థం. 'నెఱ + మనం = నెమ్మనం' అంటే నిండైన తృప్తి గల జీవితమని అర్థం. అదే కాలక్రమంలో 'శాంతి' అనే అర్థానికి దారి తీసింది.

శాంతిక కర్మ ఊరుకొల్పు తతం.

శాంతికాముకత నెమ్మనమారం. **శాంతికాముకుఁడు** నెమ్మనమారి. **శాంతిగీతం** నెమ్మనపాట, నెమ్మనప్పాట. **శాంతి చేయు** ఊరుకొల్పు. **శాంతించు** ఊరుకొను. **శాంతింపఁజేయు** ఊరుకొల్పు. **శాంతిదూత** నెమ్మన పనుప. **శాంతిపాఠం** (ఉపనిషత్తులలో) నెమ్మన చఱం. **శాంతి ప్రయత్నం** (peace initiative) నెమ్మన పూనిక. **శాంతి బావుటా** నెమ్మన టెక్కెం. **శాంతిభద్రతలు** పైల-నెమ్మనాలు. **శాంతిమంత్రం** (ఉపనిషత్తులలో) నెమ్మన వల్లరం. **శాంతియాత్ర** నెమ్మనపు టేఁక. **శాంతి ర్యాలీ** నెమ్మనపు టూరేఁగింపు. సా.మా. నెమ్మన మెరవణి. **శాంతివాక్కులు/ శాంతివాక్యాలు/ శాంతివచనాలు** నెమ్మన పల్కులు. **శాంతివాదం** (pacifism) నెమ్మనవాటు. **శాంతివాది** (pacifist) నెమ్మనవాటి. **శాంతిసందేశం** నెమ్మన వేగు. **శాంతిసందేశ యాత్ర** (peace mission) నెమ్మన లెప్పోక. **శాంతిసందేశహరుఁడు** (peace emissary) నెమ్మన వేగరి. **శాంతిసమయం** నెమ్మన తఱి. సా.మా. నెమ్మనమెడరు. **శాంతికాలం** నెమ్మనకారు. **శాంతిసూక్తం** (వేదాలలో) నెమ్మనదబ్బం. **శాంతిసౌఖ్యాలు** నెమ్మన మెలపులు. సా.మా. హానెమ్మనాలు.

శాంతుఁడు నెమ్మని. సా.మా. నెమ్మనవాను. **శాంతురాలు** నెమ్మనిత. సా.మా. నెమ్మనరాలు.

శాకాహారం (vegetarian food) అలాప. సా.మా. అలాప తిండి. **శాకాహార ఉపయోగాలు/ శాకాహార ప్రయోజనాలు** అలాప తిండి మేల్తనాలు. **శాకాహార ప్రియుఁడు** అలాపాదటి. **శాకాహార భోజనశాల** (vegetarian restaurant) అలాప మెసవిలి. **శాకాహార వంటలు** అలాప వంటలు. **శాకాహార వంటవాఁడు**. అలాప వంటాయన.

శాకాహారి (vegetarian) అలాపరి. సా.మా. అలందీను.

శాక్తేయం బ్రోమాటికం. **శాక్తేయ ఉపాసన** బ్రోమాటి ఓకొల్పు. **శాక్తేయమతం** బ్రోమాటి కొల్వలి. **శాక్తేయ సంప్రదాయం** బ్రోమాటి ప్రానోజ. **శాక్తేయుఁడు** బ్రోమాటి.

శాఖ[1] కొమ్మ. సా.మా. లేట, సురిగ.

శాఖ[2] (branch) లేట. **శాఖా కార్యాలయం** (branch office) లేట కెల్సమిలి. **శాఖాధికారి** (branch officer) లేట మణియారి. **శాఖేయం** (sectarian) లేటోక.

శాతం (percentage) వంద్రం.

శాపం (curse) పదరు. సా.మా. పదరం, కాఁదిట్టు, నుగ్గింత, నుగ్గింపు. **శాపనివృత్తి** పదరుఁగ్రమ్మఱం. **శాపప్రభావం** పదరచ్చుపాటు. సా.మా. పదరుహత్తరం.

శాపానుగ్రహ శక్తి పదరు-సాకత చాలిక. **శాపానుగ్రహ సమర్థుఁడు** పదరు-సాకత చాలువు.

శాపి (శాపమిచ్చినవాఁడు) పదరువు. సా.మా. పదరుకాను, కాఁదిట్టరి.

శాబరం (Symplocos cochinchinensis) తెల్ల లొద్దుగు చెట్టు.

శాబ్దికం (verbal) మాటోక.

శాబ్దికుఁడు మాటెర్మివాను. చూ. శబ్దశాస్త్రవేత్త.

శారది చూ. తోయపిప్పలి.

శారిబ/ శారివ (Hemidesmus indicus) మామెన. సా.మా. సుగంధిపాల చెట్టు, అడవి ప్రత్తితీఁగె, నన్నారి, ముత్తవ-పులగం.

శారీరం (anatomy) మైకట్టు. సా.మా. మైకట్టెఱిమి.

శారీరికం మేనాటి. సా.మా. మేనిటి.

శాల[1] (పదిమంది కలిసి/ గుమిగూడి ఏదైనా పని చేయడం కోసం కట్టిన కట్టడం అనే అర్థంలో) ప్రాకం.

శాల[2] (shed అనే అర్థంలో) ఇలారం.

శాలువ (shawl) పోరువ, పోర్వ. సా.మా. జోటి.

శాలేయం చూ. మిసి.

శాల్తీ (item - ఒక జాబితాలోని పేరు - వస్తువు గానీ మనిషి గానీ) ఉరువు. (**పది శాల్తీలు** = పది ఉరువులు).

శాల్మలి/శాల్మలీవృక్షం (Ceiba pentandra) బూరుగు చెట్టు.

శాశ్వతం (etrenal, permanent) కలకారు. సా.మా. ఎప్పసం, ఎల్లప్పటి. **శాశ్వత ఉద్యోగం** కలకారు కొలువు. **శాశ్వత కీర్తి** కలకారు వినుక. **శాశ్వతత్వం** (etrenity, permanence) కలకారుదనం. సా.మా. కలకారిమి, ఎప్పసతనం ఎప్పసికం. **శాశ్వత నివాసం** (the eternal abode) కలకారిలి. **శాశ్వత పరిష్కారం** కలకారు విడఁద్రెంపు/ విడఁదెంపు. **శాశ్వత విముక్తి** కలకారు విడుమర. **శాశ్వత శాంతి** కలకారు నెమ్మనం. **శాశ్వత శాంతిని స్థాపించు** కలకారు నెమ్మనాన్ని నెలకొల్పు. **శాశ్వత సంపద** కలకారు కలిమి. **శాశ్వత స్థానం** కలకారు నెలవు/ నెలకువ.

శాసకుఁడు (commander) క్రంకువాను. సా.మా. క్రంకరి, క్రంకువు.

శాసనం[1] (an act of law) చట్టం.

శాసనం[2] (inscription) పరిదెల్పం.

శాసనం[3] (command) క్రంకన. సా.మా. క్రంకు.

శాసనసభ (legislative assembly) చట్టోలగం, చట్టోల్గం.

శాసనసభా ప్రాంగణం చట్టోలగ(పు) వలబైలు. **శాసనసభా భవనం** చట్టోలగ సపారం. **శాసనసభా సమావేశం** చట్టోలగపు కలఁజేరం.

శాసన సభ్యుఁడు (member of the legislative assembly) చట్టోలగరి. సా.మా. చట్టోలగవాను.

శాసనికం (legislative) చట్టాప. **శాసనిక చర్య** (legislative action/ measure) చట్టాప చైది. **శాసనిక రక్షణలు** (legislative safeguards) చట్టాప కాఁపుదలలు.

శాసించు (to command) క్రంకు.

శాస్యుఁడు క్రంకలవి.

శాస్తి నేరకం. **శాస్తి అగు** నేరకమగు. **శాస్తిచేయు** నేరకం చేయు.

శాస్త్రం (science – విజ్ఞానశాస్త్రమైతే) ఎఱిమి, ఎర్మి. (ఇతర శాస్త్రమైతే) కట్టకం. **శాస్త్రకారుఁడు** ఎర్మికాను. సా.మా. కట్టకారి. **శాస్త్రజ్ఞుఁడు** ఎర్మివాను. సా.మా. కట్టకవాను. **శాస్త్రగతం** ఎఱిమిటి. **శాస్త్రపఠన** ఎర్మి చదువరం. **శాస్త్రపు శాసనం** ఎఱిమిక్రంకు. సా.మా. ఎఱిమి క్రంకన.

శాస్త్రప్రకారం/ శాస్త్రానుసారం/ శాస్త్రబద్ధం ఎర్మివైని. **శాస్త్ర-బోధ/ శాస్త్రోపదేశం** ఎఱిమి దరివల్కు. **శాస్త్రరచన** ఎఱిమి సంతరణ. **శాస్త్రరహస్యం** ఎఱిమిగుట్టు. **శాస్త్ర-వాక్యం** ఎఱిమి-నొడువు. **శాస్త్రవాదం/ శాస్త్రార్థం** ఎఱిమి-వాటు. **శాస్త్రవిరుద్ధం** ఎఱిమెదిరి. **శాస్త్రవేత్త** (scientist) ఎర్మివాను. **శాస్త్రశోధన** ఎఱిమి-నెమకు. **శాస్త్రసత్యం** ఎఱిమి-నిక్కువం.

శాస్త్రాధ్యయనం ఎఱిమి-చదువం

శాస్త్రాధ్యాయి/ శాస్త్రాధ్యేత/ శాస్త్రాభ్యాసి ఎఱిమి చదువరి. సా.మా. ఎఱిమి సంసల్పరి.

శాస్త్రాభ్యాసం ఎఱిమి-సంసల్పన.

శాస్త్రోక్తం ఎఱిమిసాయిదం.

శి

శింజిని మువ్వ. సా.మా. చిఱుగజ్జె, బురజ.

శింశుప (Dalbergia latifolia) ఇరుగుడు చెట్టు. సా.మా. చిట్టేగి చెట్టు.

శిక్షణ (training) నేర్పకం. **శిక్షణసంస్థ** (training institute) నేర్పోరు. సా.మా. నేర్పుమైతి, నేర్పుడు మైతి.

శిక్షణార్థి/ శిక్ష్యుఁడు (trainee) నేర్ప.

శిక్షణార్హుఁడు/ శిక్షణీయుఁడు నేర్పాదు.

శిక్షితుఁడు నేర్పిదుఁడు. **శిక్షితురాలు** నేర్పిదురాలు.

శిక్ష (punishment/ penalization) వరకం. సా.మా. రాకం, తెలఁగోటు, చెలఁదాఁకు. **శిక్ష అమలు జరుపు/ చేయు** వరకం జరిపించు. సా.మా. వరకాన్ని జరిపిడి చేయు, వరకం గొల్పు. **శిక్షకుఁడు/ శిక్షకురాలు** (punisher) వరకారి.

శిక్షాకాలం (term of punishment) వరక సేఁపరం.

శిక్షాత్మకం (penal) వరకాప. సా.మా. రాకాప.

శిక్షాప్రాయం/ శిక్షాసదృశం వరకమంటి.

శిక్షాపాత్రుఁడు/ శిక్షార్హుఁడు (punishable) వరక-పాదు.

శిక్షాస్మృతి (penal code) రాకాది.

శిక్షించు (to punish/ penalize) వరకించు. సా.మా. రాకించు, తెలఁగోటు, చెలఁదాఁకు. **శిక్షితుఁడు** (a punished man) వరకిదుఁడు. సా.మా. రాకిదుఁడు.

శిఖ చుంచు. సా.మా. పిలక.

శిఖామణి తలమిన్న. సా.మా. ఔఁదలమిన్న.

శిఖరం (zenith/ apex/ summit) కొప్పరం. సా.మా. క్రేళ్ళు, మోరు.

శిఖరాగ్రం మోరుకోపు. సా.మా. మోర్కోపు. **శిఖరాగ్ర సమావేశం** పైమోరు కలఁజేరం. **శిఖరాయమాణం** పై-మోరంటి.

శిగ్రువు (Moringa oleifera) మునగచెట్టు. సా.మా. నెరవంజి, నెరవంద.

శితిసారకం (Diospyros malabarica) తుమికి చెట్టు.

శిథిలం (ruin) బ్రల్లు. **శిథిల గృహం** (dilapidated house) బ్రల్లుకొంప. సా.మా. పాడుబడ్డ కొంప. **శిథిల భవనం** బ్రల్లు కట్టడం. సా.మా. పాడుబడ్డ కట్టడం. **శిథిల హృదయం** జాఱుగుండె.

శిథిలాలు (ruins) బ్రల్లులు.

శిబిరం (camp, tent) గొల్లెన. సా.మా. గుడారం, నవగోజ.

గమనిక :- 'గుడారం' తెలుఁగే. ఇదొకటే కాదు. 'గుడి/ గుండు' అని మొదలయ్యే అన్ని మాటలూ తెలుఁగే. గుండ్రమని ప్రాథమికార్థం.

శిరస్సు (head) తల. సా.మా. నెఱ్ఱు, నెత్తి, బుఱ్ఱ, బుఱ్ఱకాయ, దిప్పకాయ.

శిరశ్ఛేదం (beheading) తలఁదీత. **శిరశ్ఛేద శిక్ష/ దండన** తలఁదీత వరకం.

శిరస్త్రాణం (helmet/head-gear) నెట్టెం, నెట్టియం. సా.మా. బొమిడికం.

శిరీష వృక్షం (Albizia lebbeck) దిరిసెన చెట్టు. సా. మా. బాగిచెట్టు, బిళ్ళచెట్టు.

శిరోగృహం (penthouse - చంద్రశాల) సజ్జ.

శిరోవేదన (headache) తలనొప్పి. సా.మా. తల-యేరు.

శిరోవేష్టనం చూ. ఉష్ణీషం.

శిల (stone, rock) ఱా, ఱాయి. సా.మా. కల్లు, మిడుగు, మిడువు.

శిలాకర్కశం (stone-hard) ఱాగండ్రం. **శిలాకర్కశ హృదయం** (stony heart) ఱాగండ్ర డెందం. **శిలా-కర్కశ హృదయుఁడు** (stony-hearted man) ఱా-గండ్ర కందని.

శిలాజం (fossil) గండ్ర. **శిలాజ ఇంధనం** (fossil fuel) గండ్ర సిదువు.

శిలాపాత్ర ఱాచ్చిప్ప. సా.మా. మరిగ.

శిలామయం (rocky) ఱాతిపారు.

శిలామూర్తి ఱాతివేరం. సా.మా. ఱావేరం.

శిలాయుగం ఱా-ఎడాయి. **శిలాయుగీనం** ఱా-ఎడాతి. **శిలాయుగీనుఁడు** ఱా-ఎడాతివాను.

శిలాలేఖనం ఱాతి-వ్రాత. సా.మా. ఱాతివ్రాయకం.

శిలావిగ్రహం ఱాతి వేరం సా.మా. ఱాతి మైపోసు.

శిలాశాసనం (rock inscription) ఱాతి పరిదెల్పం. సా.మా. ఱా-పరిదెల్పం

శిలాసదృశం ఱాయంటి. సా.మా. ఱాతిపాటి.

శిల్పం (a piece of sculpture) పంచాణం. సా.మా. చెక్కడం, బొమ్మకల్లు, కల్లి. **శిల్పకళ** (sculpture) పంచాణ చెకుందం. **శిల్పకళానైపుణ్యం** పంచాణ విడం-గం. **శిల్పవిద్య** పంచాణ నేర్మి. **శిల్పవృత్తి** పంచాణ ఔజం. **శిల్పశాస్త్రం** పంచాణ కట్టకం. **శిల్పసౌందర్యం** పంచాణ సోయగం.

శిల్పి (sculptor) పంచాణి. సా.మా. కల్లికాను.

శివకృప ముక్కంటి అక్కటిక. **శివగోత్రం** ముక్కంటి చాలు. **శివసన్నిధి/ శివసాన్నిధ్యం** ముక్కంటి పజ్జ. **శివ సాయుజ్యం** ముక్కంటి మైమనిక.

శివ చూ. వనతిక్త.

శివమల్లి చూ. బకపుష్పం.

శివమెత్తు చిందఱ రేఁగు. సా.మా. తిక్కరేఁగు.

శివాజ్ఞ ముక్కంటి ముదల. సా.మా. ముక్కంటి ఉత్తర్వు.

శివానుగ్రహం ముక్కంటి సాకతం.

శివారాధన/ శివార్చన ముక్కంటి కొలుపు.

శివాలయం ముక్కంటి గుడి/ కోవెల.

శివావృక్షం[1] చూ. శమీవృక్షం.

శివావృక్షం[2] చూ. హరీతకి.

శివుఁడు ముక్కంటి. చూ. శంకరుఁడు.

శివైక్యం ముక్కంటెనయిక.

శివోపాసన ముక్కంటి ఓకొల్పు.

శిశిరం/ శిశిర ఋతువు ఆఁకురాలు(వు). సా.మా. ఆఁకురాలు కారు, మలికారు, మల్కారు.

శిశు ఆహారం పాఁపల తిండి.

శిశు జననం పాఁప పుట్టుక.

శిశు మందిరం నిసువిలి. సా.మా. నిసుప్రాకం.

శిశు వయస్సు నిసుప్రాయం.

శిశువు (infant) నిసుగు, నిసువు. సా.మా. కందు, పాఁప, పాఁపఁడు.

శిశువైద్యం (paediatrics) పాఁపల మాన్పం. **శిశువైద్య శాల** (children's clinic) పాఁపల వాసిలి. **శిశు-వైద్యుఁడు** (paediatrician) పాఁపల లెసకాను.

శిశుప్రాయుఁడు పాఁపంటి. సా.మా. నిసుపాటి.

శిశు సంరక్షణ (child care) పాఁపల చూసుకోలు.

శిశుస్నానం లాల. సా.మా. బోరుకు, బోర్కు.

శిశుహంత నిసుక్రమీను. **శిశుహంతకురాలు** నిసుక్రమిత.

శిశుహత్య (infanticide) నిసుక్రమి. **శిశుహత్యాపాత-కం** నిసుక్రమి కావళం.

శిశ్నం చూ. పురుషాంగం.

శిశ్నోదర పరాయణుఁడు కూడు-కూటలమారి.

శిస్తు చేనరి.

శిష్టం (formal) రేవాను. **శిష్టగుర్తింపు** (formal re-cognition) రేవాను గుర్తింపు. **శిష్టత్వం** (formal-ness) రేవానికం. **శిష్టపద్ధతి** రేవాను కైవడి. **శిష్ట-ప్రయోగం** రేవాను ఎసవాడకం/ ఎసవాడుక. **శిష్టలాం-ఛనం** (formality) వావిరం. **శిష్టవర్గం** (gentry) రేవాను వింగడం. **శిష్టవిద్య** (formal education) రేవాను చదువు/ నేఱిమి. **శిష్టవ్యవహారం/ శిష్టవ్యావహా-రికం** (educated colloquium) రేవాను వాడుక. **శిష్టవేషం** (formal dress) రేవాను ఉడుపులు. **శిష్ట-సంప్రదాయం** (orthodox convention) రేవాను ప్రానోజ. **శిష్టసంస్కారాలు** రేవాను ఔఁజందాలు. **శిష్ట-సంస్కృతి** (formal culture) రేవాను అలఁజందం.

శిష్టాచారం రేవాను గరుసు.

శిష్టుఁడు రేవాను. సా.మా. రేవానరి.

శిష్యపరంపర నేరువాది. సా.మా. నేర్వాది. సా.మా. నేరువుల దొంతర. **శిష్యప్రశిష్యులు** నేర్నేరువులు. **శిష్య-ప్రశిష్య పరంపర** నేర్నేరువాది. **శిష్యటీకం** నేరువకం. **శిష్యవత్సలుఁడు** నేరువర్మిటి. **శిష్యవాత్సల్యం** నేరువర్మిలి.

శిష్యుఁడు (disciples) నేరువు. సా.మా. డింగరి.

శీ

శీఘ్రం వైళం. చూ. వేగం.

శీతభీరువు చూ. మల్లిక.

శీతలం (cool) చల్లని. సా.మా. చల్లటి, చల్ల, ఉహువ, ఉహూవ.

శీతలత్వం చలి. సా.మా. చల్లదనం, వలిపిరి, కులిరు, ఉహువ, ఉహూవ, సోలం.

శీతలీకరణ యంత్రం (fridge) చలిదిపెట్టె, చల్దిపెట్టె.

శీతలీభవన యంత్రం (air-conditioner) వలిమిపెట్టె. సా.మా. వలింపెట్టె.

శీతలోపచారం చల్లవరవ.

శీతవాయువు తనుగాలి.

శీతశివ చూ. మిసి.

శీతాకాలం (winter) చలికారు. సా.మా. వలికారు, ఉహుకారు, ఉహూకారు.

శీర్షిక (title of a write-up or book) మిడిపేరు.

శీలం (character) ఆలుడి. **శీలరక్షణ** ఆలుడి కాఁపు. సా.మా. ఆలుడి కాఁపుదల. **శీలవతి** ఆలుడిత. **శీలవంతుఁడు** అలుడివాను. సా.మా. ఆలుడీను. **శీలవర్ధకం** ఆలుడికాను. **శీలహీనుఁడు** ఆలుడిమాలు. **శీలహీనురాలు** ఆలుడిమాలు. సా.మా. అలుడిమాలిత. **శీలహీనత్వం/ శీలహైన్యం** ఆలుడిలేమి. సా.మా. ఆలుడిమాలిక.

శు

శుంఠ, **శుంఠాగ్రేసరుఁడు** బడుద్ధాయి, బడుద్ధాయ్ సా.మా. బడిగోదె.

గమనిక :- ఈ మాట 'బడిబ్రద్దగం' నుండి వచ్చింది బడికి వెళ్ళడానికి బ్రద్దగించే పిల్లకాయ 'బడిబ్రద్దకాయ'. అదే కాలక్రమంలో 'బడుద్ధాయి' అయింది. 'శుంఠ' కూడా మొదట్లో తెలుఁగే కావచ్చు.

శుకం (parrot) చిలుక, చిల్క. సా.మా. చిరి, చిమి, వాగువు, పత్సెఱక.

శుకనాసం చూ. అరళు వృక్షం.

శుక్ర గోచారం (Venus transit) వేఁగుపలి తారాట. **శుక్ర గోచార ఫలం** వేఁగుపలి తారాట పంటకం. **శుక్రగ్రహం/ శుక్రుఁడు** (Venus) వేఁగుపలి, సా.మా. తెల్లపలి, వేఁగువిన్నరం, తెలివిన్నరం, తెలీను. **శుక్రవారం** (Friday) వేఁగేడం. **శుక్ర అంతర్దశ** (minor period of Venus) వేఁగుపలి లోఁదాపిక. **శుక్రదశా-ఫలం** వేఁగుపలి తాపిక పంటకం. **శుక్ర ప్రాణదశ** వేఁగుపలి లులితాపిక. **శుక్ర మహాదశ** (major period of Venus) వేఁగుపలి ప్రెందాపిక. **శుక్ర విదశ** వేఁగుపలి చిఱుతాపిక.

శుక్ల తెల్లవస. సా.మా. తెల్లవాగుచెట్టు.

శుక్లపక్షం తెలేట. సా.మా. తెలి సహాప.

శుక్ల పాడ్యమి తెలివంచిక.

శుక్లాలు (cataracts) కన్పొఱలు. సా.మా. వెలుసులు.

శుచి, **శుచిత్వం** (ritual purity - మతపరమైన పవిత్రత అనే అర్థంలో) మడి. **శుచీ-శుభ్రం** మడీ-తడి. (వ్యతిరేకార్థకం : మైల).

శుద్ధం/ శుద్ధమైన (pure, purity) అప్పటం. సా.మా. అప్పటిదం, వెల్పిదం.

శుద్ధ పాడ్యమి చూ. శుక్ల పాడ్యమి.

శునకం (dog) కుక్క. సా.మా. వేఁపి, జాగిలం. **శునక సమూహం** బురిక.

శుద్ధి (cleansing, purification or refining) వెల్పన. సా.మా. అప్పటింపు. **శుద్ధిచేయు** (to cleanse, to purify) వెల్పన చేయు. సా.మా. అప్పటించు

శుభం (auspicious) మేలు. సా.మా. లగ్గ, హంజి. **శుభఫలం/ శుభఫలితం** మేలుపంటకం. **శుభముహూర్తం** మేలుహద/హదా. సా.మా. ఔహద. **శుభయాత్ర** మేలేఁక. సా.మా. మేలుఁదెరలం, మేలుఁదెర్లం. **శుభరాత్రి** మేలురేయి. **శుభలగ్నం** మేలుందఱి. **శుభవాక్కు** మేలు-

పలుకు, మేల్పలుకు. **శుభవార్త** మేలుకోటి, మేల్కోటి. **శుభవేళ/ శుభ సమయం** మేలెడరు. సా.మా. మేలుతఱి, మేల్తఱి. **శుభ సంకల్పం** మేలి చేఁదల్పు. **శుభసంకేతం** మేలుగుర్తు. సా.మా. మేలుమార్కలి. లగ్గఱుతు, లగ్గుర్తు. **శుభ సందేశం** మేలువేగు. సా.మా. మేలివేగు. సా.మా. మేల్వేగు. **శుభసందర్భం** మేలుకైకట్టు. **శుభ-సాయంత్రం** మేలుమాఁపు. మేల్మాఁపు. **శుభసూచకం/ శుభసూచన** మేలుక్రేవన. **శుభస్వాగతం** హంజి మేల్రాక.

శుభాంతం మేలర్తి. సా.మా. మేల్ముగిదం.

శుభాకాంక్షలు మేలెంపులు.

శుభాశీస్సు మేలుదీవన.

శుభాహ్వానం మేలి రాఁజీరిక.

శుభోదయం మేలిప్రొద్దు. సా.మా. మేల్వేఁకువ.

శుభోదర్కం మేలిరాఁగడ.

శుభ్రం (clean) ఒబ్బిడి. సా.మా. పొతం. **శుభ్రంగా ఉండే మనిషి** ఒబ్బిడివాను. (సీ) ఒబ్బిడిత. **శుభ్రం చేయు** ఒబ్బిడి చేయు. సా.మా. బీరాఁజు. **శుభ్రం చేసేవాఁడు** ఒబ్బిడికాను. **శుభ్రకం** (శుభ్రం చేసే పదార్థం లేదా సాధనం) ఒబ్బిడెం. **శుభ్రత** ఒబ్బిడి. సా.మా. ఒబ్బిడికం.

శుల్కం (tax, tariff) పన్ను. సా.మా. పంజి, బెడిగ. **శుల్కం చెల్లించేవాఁడు** పన్నువాను.

శుల్కాధికారి (officer of taxes) పన్నుల మణి-యారి.

శుశ్రూష (జ్ఞానాన్ని అర్థించి చేసే సేవ) చేవాటిక.

శుశ్రూషించు (జ్ఞానాన్ని అర్థించి సేవచేయు) చేవాటిల్లు. సా. మా. చేవాటిక సల్పు.

శుశ్రూషువు (జ్ఞానాన్ని అర్థించి సేవచేసేవాఁడు) చేవాటి.

శుష్కచర్మం (ఎండఁబెట్టిన తోలు) తట్టం.

శుష్కప్రియాలు/ శుష్కవాగ్దానాలు గట్టిమాటలు-వట్టి చేతులు.

శుష్కించు (to waste away) క్రుయ్యు. సా.మా. ఎండు, ఆరు, ఆర్చుకొనిపోవు.

శూ

శూకశింబి చూ. కండూర.

శూన్యం[1] / **శూన్యత** (vacuum) లేమరం. సా.మా. కాకు, దోయిడి, బరివి, లొటారం, హుళకి, హుళక్కి. **శూన్యహస్తాలు** వట్టి చేతులు.

గమనిక : ప్రాఁత నిఘంటువులలో పై మాటని 'లేబరం' అనే రూపంతో ఇవ్వడం జరిగింది. అది ఆ మాట యొక్క అసలు వ్యుత్పత్తిని చంపేలా ఉండడం చేత ఇక్కడ దాని తొల్తటి రూపాన్నే ఇచ్చాను.

శూన్యం[2] (zero) సున్న. సా.మా. గుండుసున్న, బుజ.

గమనిక: 'శూన్యం' అనే మాట తెలుఁగు 'సున్న'కే సంస్కృ-తీకరణ. నా ఇతర రచనలు చూడవలసినది.

శూరత/శూరత్వం (gallantry) పోటరితనం. సా.మా. పోటరం, పోటరికం, పోటుగారం, పోరుబంటుతనం, పోర్బంటుతనం, పోరువానికం, పోర్వానికం, మాసటి-కం, మాస్టికం, మైగలికం, మైహలికం. **శూరవంశం/ శూ-రుల వంశం** పోటరిచాలు. సా.మా. మాసటి చాలు, మాసటి కందోలి, మైహలిచాలు.

శూరాలాపాలు మాస్టి జజ్జరలు.

శూరుఁడు పోటరి, పోరుబంటు, పోర్బంటు, పోరు-వాను, పోర్వాను, మాసటి, మాస్టి, మైగలి, మైహలి.

శూలం (spear) ఈటె. సా.మా. ఇట్టె, చిల్లకోల, నేజ, నేజం, బరిసె, సవడి, సవళి, మొనవాలు. **శూలధారి** ఈటెఁదాల్పు. సా. మా. మొనఁ దాల్పు.

శృ

శృంఖల[1] (chain) గొలుసు.

శృంఖల[2] (fetters - చెఱసాలకు సంబంధించి) అరదండ, అర-దండలు.

శృంఖలాబద్ధుఁడు, శృంఖలాబద్ధురాలు అరదండ గండ.

శృంగభంగం తలబొప్పి.

శృంగారం (romance) ఏల. **శృంగార కవి** (romantic poet) ఏలపోహి. **శృంగార కవిత** (romantic poem) ఏలపోహణ. **శృంగార కవిత్వం** (romantic poetry) ఏలపోహణం. **శృంగార కావ్యం** (romantic classic) ఏలకావింత. **శృంగార కేళి** ఏలవిరంచి. **శృంగార గీతం** (romantic song) ఏలపాట. **శృంగార చేష్ట** ఏలచైవు. **శృంగార నాయకుఁడు** (romantic hero) ఏలదావరి. **శృంగార నాయిక** (romantic heroine) ఏల దావరిత. **శృంగార పదజాలం** ఏల-మాటోలి. **శృంగార పదప్రయోగం** ఏలమాటల ఎసవాడకం. **శృంగార పద్యం** ఏలల్లు. **శృంగార భంగిమ** (sexy/ romantic pose) ఏలహోయిక. **శృంగార భావన** (romantic feeling) ఏలమెదలం. **శృంగార భోగం** ఏలహాజూరు. **శృంగార రచన**(romantic writing) ఏలసంతరం. సా.మా. ఏలవ్రాయిక. **శృంగార రసం** ఏలనెఱిహ. **శృంగార రసాస్వాదన** ఏల-నెఱిహా లలానిక. **శృంగార రసాస్వాదకుఁడు** ఏలనెఱిహ లలానువు. **శృంగార రసికుఁడు** ఏలనెఱిహాతి. **శృంగార శైలి** ఏలతేవ. **శృంగారసాహిత్యం** ఏలవ్రాయాది. సా.మా. ఏల-సతుకం.

శృంగారీకరణ (romanticization) ఏలరింపు.

శృంగారీకరించు (to romanticize) ఏలరించు.

శృంగారీకృతం (romanticized) ఏలరిదం.

శృంగి (Aconitum ferox) అడివస.

శే

శేఫాలి/ శేఫాలిక (Justicia gendarussa) నల్లవావిలి చెట్టు. సా.మా. అడ్డసరపు చెట్టు, నల్లనొచ్చిలి చెట్టు.

శేలువు (Cordia dichotoma) విరిగిచెట్టు.

శేషం/శేషితం (remaining/remainder) మిగులు. సా.మా. మిగిలిక, మీలిక, మిడివోక, మిడివోకడ, కడమ, తక్కటి, తక్కు, తక్కిన, తక్కుంగల, త్రిక్కం, చుంగుడు, లోఁదక్కువ.

గమనిక: ఈ అర్థంలో వాడుకలో ఉన్న 'తతిమ్మా' అనే మాట తెలుఁగు కాదు,

శేషించు (to remain) మిగులు. సా.మా. మీలు, మిడివోవు, తక్కు, త్రిక్కు, చుంగు.

శై

శైక్షకల్పం (Primer – ఒక విద్యలో తొలుత చేతఁబట్టవలసిన పాఠ్యపుస్తకం) తొలాంకం. **శైక్షవిద్య** (primary education) తొల్తాప చదువు.

శైక్షుఁడు (beginner) తొల్తాపరి.

శైఖరికం చూ. అపామార్గం.

శైత్యం చూ. శీతలత్వం.

శైత్యోపచారం చూ. శీతలోప-చారం.

శైలి (style) తేవ.

శైలీకరణ (stylization) తేవరణ. సా.మా. తేవరింపు. **శైలీకరించు** (stylize) తేవరించు. **శైలీకర్త** (sylizer) తేవరింపరి. **శైలీకృతం** (stylized) తేవరిదం. **శైలీ-**

కాలిన్యం రేవనిగ్గడి. **శైలీపరం** రేవాటి. **శైలీమంతుఁడు** (stylist) రేవారి. **శైలీవైవిధ్యం** (variety of style) రేవ(ల) పరిపరం. **శైలీవైశిష్ట్యం** రేవ వేవేఱిమి. **శైలీసామ్యం** (style–resemblance) రేవల పోలిక. **శైలీసారళ్యం** రేవలేసు. సా.మా. రేవలేసుదనం.

శైలూషం (Aegle Marmelos) మారేడు.

శైలూషి/ శైలూషిక (dancer – female) **సిందిత**.

శైలూషుఁడు (dancer – male) సిందరి.

శైవం/ శైవికం ముక్కంటియాప. సా.మా. ముక్కంటేప. **శైవమతం** ముక్కంటియం. సా.మా. ముక్కంటెం. **శైవ-గురువు** ముక్కంటెపు కాంచువు. **శైవగ్రంథం** ముక్కం-టెపు నోలు. **శైవపీఠం** ముక్కంటెపు మిరుందం. **శైవ పీఠాధిపతి** ముక్కంటెపు మిరుందవాను. **శైవమంత్రం** ముక్కంటెపు వల్లరం. **శైవశాస్త్రం** ముక్కంటెపు కట్టకం. **శైవయతి** ముక్కంటెపు హఱవ. **శైవ సంప్రదాయం** ముక్కంటెపు ప్రానోజ.

శైవాగమం ముక్కంటెపు కట్టకం.

శైవాచారం ముక్కంటెపు గరుసు.

శైవాచార్యుఁడు ముక్కంటెపు నేర్మికాను.

శైవాశ్రమం ముక్కంటెపు ఈగర్లి.

శైవుఁడు ముక్కంటియారి.

శో

శోకం (grief) చూ. దుఃఖం. **శోకపూరితం** దావంత-నింటం. **శోక సముద్రం** దావంత కడలి.

శోకావహం దావంతగొల్పు.

శోకావిష్టుఁడు, **శోకావిష్టురాలు** (grief–stricken) దావంత పూన.

శోకావేశం దావంత(పు) చిందఱ.

శోకించు చూ. దుఃఖించు.

శోకోద్రేకం చూ. శోకావేశం.

శోచనీయం, **శోచనీయుఁడు** వగపాదు. సా.మా. వగ-వల్వి.

శోణకం[1] చూ. అరళు వృక్షం.

శోణకం[2] (Barleria cristata) ఎఱ్ఱపూల పెద్ద గో-రింట. చూ. మహాసహ & సహావృక్షం.

శోధన[1] (పరీక్షించడం అనే అర్థంలో) అరైక.

శోధన[2] (శుద్ధి చేయడం అనే అర్థంలో) వెల్పన.

శోధన[3] (వెతకడం అనే అర్థంలో) గాలన. సా.మా. గాలింపు, రోపకం, రోపు, దేవాడు, దేవు, దేవులాట, నెమకాట, నెమకు.

శోధకుఁడు (వెతికేవాఁడు) వెతుకరి. సా.మా. రోపరి. **శోధకం** (వెతికేది) వెతుకరి. సా.మా. రోపరి. **శోధక యంత్రం** (search engine) రోపెన.

శోధించు (to search) వెతుకు. సా.మా. గాలించు, నెమకు, దేవాడు, దేవులాడు, రోచు.

శోభ హొరంగు. సా.మా. ఉవాయి, ఉవ్వాయి.

శోభనం/ శోభనరాత్రి తొలిరేయి. **శోభన ముహూర్తం** తొలి రేతి హద/ హదా.

శోభాయమానం హొరంగారు(వు).

శోభించు హవణిల్లు. చూ. విలసిల్లు.

శోష ఓటాటిక. సా.మా. ఈసురు.

శోషిల్లినవాఁడు ఓటాఱువు. సా.మా. ఈసుటి.

శోషిల్లు/ శోషించు[1] ఓటాటిపోవు, ఓటాఱు. సా.మా. ఈసురుమను, జావగారు.

శోషించు[2] (ఎండిపోవు అనే అర్థంలో) ఈటాఱు. సా.మా. ఈసపోవు, క్రల్లవడు, డొంకు, నీరాఱు, బెండువడు, పసిమి సెడు, మిడుకు, వట్టు.

శౌ

శౌండి చూ. పిప్పలి.

శౌచం మడి.

శౌర్యం (gallantry) మగఁటిమి. సా.మా. గండరం, మాస్టిమి, పోటరితనం, మైహలికం.

శకార సంయుక్తాదులు

శ్మశానం (cremation ground) కాడు. సా.మా. వల్లకాడు, ఒలికిమిట్ట, బొందల గడ్డ, ఒలికిలి, కామల, సమాణం. **శ్మశాన నిశ్శబ్దం** కాటి నిమ్మళం. **శ్మశాన వైరాగ్యం** కాటిలేటం. **శ్మశాన (ప్ర)శాంతి** కాటి నెమ్మనం. **శ్మశాన శుల్కం** (శవాన్ని కాల్చినందుకు కాటి కాఁపరికి చెల్లించేది) కాటి పన్ను. సా.మా. పదటి పన్ను.

శ్యామ[1] చూ. కారంభ.

శ్యామ[2] సా.మా. పాళింది.

శ్యామ[3] చూ. శారిబ.

శ్యేనం (falcon) డేగ. సా.మా. అడుజు, అణుజు, కంచుమించు, గిద్దు, చెంచడం, జలకట్టె, జాలియ, జాలె, జావళం, తోచిగాఁడు, తోనిగాఁడు, బైరి, వైళ, సాళువం.

శ్యోనాకం చూ. అరళు వృక్షం.

శ్రద్ధధానుఁడు (attentive) ప్రాలీను. సా.మా. ప్రాలివాను, అక్కఱగండఁడు. **శ్రద్ధధానురాలు** ప్రాలిత.

శ్రద్ధ ప్రాలి. సా.మా. నంటు. **శ్రద్ధపెట్టు/ శ్రద్ధచూపు** ప్రాలివెట్టు. సా.మా. ప్రాలిఁ జూపు.

శ్రద్ధాభక్తులు ప్రాలినెరిమలు. **శ్రద్ధారాహిత్యం** ప్రాలిమాలిక. **శ్రద్ధావంతుఁడు/ శ్రద్ధాళువు** చూ. శ్రద్ధధానుఁడు. **శ్రద్ధాసక్తులు** ప్రాలిహాళులు. **శ్రద్ధాసబూరి** ప్రాలి-తాలిమి. **శ్రద్ధాస్థానం** ప్రాలిపాదు.

శ్రమ (labour/ risk) హొంత. సా.మా. పాటు, పాటుక, అలవు, అలమట, అలత, అటమట, నవత, ఇజుకు, రవరవ, రవారం. **శ్రమ ఇచ్చు** గాసిచ్చు. **శ్రమదానం** హొంతమేలు. **శ్రమపడు** గాసిపడు. సా.మా. గాసిల్లు, ఓలాకుపడు, పాటుపడు, వడదేఱు. **శ్రమపెట్టు** గాసిపెట్టు. సా.మా. అల్లటపెట్టు, పాటుపెట్టు, అలచు.

శ్రమశీలం/ శ్రమశీలిత్వం (industrious–ness, Industrious nature) గాసిమారం.

శ్రమశీలి (industrious person) గాసిమారి. సా.మా. పాటుకారి, నవతరి, నవతారి, ఇజుకరి, ఇజుకుమారి, రవారి.

శ్రమసాధ్యం హొంతవీలు.

శ్రమాపనోదన/ శ్రమాపనోదన కోసమైన ఊఁతమాట మించడుగు. (ఉదా : పల్లకీ మోసేటప్పుడు బోయీలు పలికే "ఒహోమొహోంహూం" లాంటిది)

శ్రమించు (to strive) పాటుపడు. సా.మా. హొంతపడు.

శ్రవణా నక్షత్రం కుఱుమట్టం.

శ్రాద్ధం ఏడుడి. సా.మా. ఏడూడి. **శ్రాద్ధ కర్మ** ఏడూడి తతం. సా.మా. ఉడితతం. **శ్రాద్ధ తర్పణం** ఉడివాటిక.

శ్రాద్ధ తిథి ఉడిప్రోదు. **శ్రాద్ధదినం** ఉడినాడు. **శ్రాద్ధ పురోహితుఁడు** ఏడూడి మిడియారి. **శ్రాద్ధ భోక్త** ఉడిదీను. **శ్రాద్ధ భోజనం** ఉడిమెసవం. **శ్రాద్ధ మంత్రం** ఉడివల్లరం. **శ్రాద్ధ విధి** ఏడూడి చేవైనం. **శ్రాద్ధ యజమానుఁడు/ శ్రాద్ధ కర్త** ఉడిసేతరి.

శ్రామికుఁడు పాటడి.

శ్రావ్యం, శ్రావ్యత (melodious) వినసొంపు.

శ్రీపర్ణవృక్షం (Pygmaeopremna herbacea) కూర నెల్లిచెట్టు. సా.మా. గంటబారంగి చెట్టు, చెన్నచెట్టు, నేల నేరేడు.

శ్రీపర్ణి[1] (Gmelina arborea) గుమ్ముడు చెట్టు. చూ. గంభారి.

శ్రీపర్ణి[2] టేకు చెట్టు.

శ్రీఫలి చూ. నీలి.

శ్రీమంతం, శ్రీమంతుఁడు (rich man) లిబివాను. చూ. ధనవంతుఁడు. **శ్రీమంతత్వం** లిబివానికం. **శ్రీమంతురాలు** లిబివానిత.

శ్రీముఖం (పెద్దలూ, పూజ్యులూ ఐనవారు ప్రత్యేకంగా సంబోధిస్తూ వ్రాసిపంపిన ఉత్తరం) మిహాంకు.

శ్రీహస్తిని (Amaranthus polygamus) గురుగుచెట్టు. సా.మా. చిట్టికూరచెట్టు.

శ్రుత పాండిత్యం వినికి-నేఱిమి.

శ్రుతి (సంగీతంలో) బల. **శ్రుతి చేయు** బలచేయు. **శ్రుతి చేసుకొను** బలకొట్టు.

శ్రేణి[1] (range) వరాయి.

శ్రేణి[2] (cadre of a party/outfit) సిసువం.

శ్రేణులు సిసువాలు.

శ్రేయసి[1] చూ. హరీతకి.

శ్రేయసి[2] చూ. వనతిక్త.

శ్రేయసి[3] చూ. కరిపిప్పలి.

శ్రేయస్సాధనం మేలుమూటు, మేల్మూటు.

శ్రేయస్సు (welfare) మేలు. సా.మా. లగ్గ. చూ. శుభం. **శ్రేయస్సు పొందు** బాళు.

శ్రేయోఽభిలాష మేలుఁగోర్కి.

శ్రేయోఽభిలాషి (wellwisher) మేలుఁగోరువు, మేల్కోరువు, మేల్గోరువు.

శ్రేష్ఠం/ శ్రేష్ఠత (the best) వాసి. సా.మా. నిగరం, నిగారం, పంతు, ప్రేపం, మలసం, మీసరం, మేలిమి, మేల్తరం, రపణం, లెస్స.

గమనిక : 'మేల్తరం' లోని 'తరం' సంస్కృతంలోని తర–తమ భేదాలకి సంబందించినది కాదు. ఇక్కడి తరానికి 'వరుస' (శ్రేణి) అని అర్థం. 'మేలిమి వరుస' అని మొత్తం భావం.

శ్రేష్ఠుఁడు వాసివాను. సా.మా. నిగరుఁడు, నిగారుఁడు, ప్రేపుఁడు, మలసుఁడు, మీసరుఁడు, రపణుఁడు, లెస్సరి. **శ్రేష్ఠురాలు** వాసిత. సా.మా. నిగరురాలు, నిగారురాలు, నిగారిత, ప్రేపురాలు, మలసి, మలసురాలు, రపణి, రపణురాలు, లెసిత, లెస్సిత, లెస్సెత.

శ్రోత (listener) వీనరి.

శ్రోతృవర్గం (audience) వీనరిగం.

శ్రోత్రం చెవి. సా.మా. జానుగు, లాగరి.

శ్రోత్రియ జీవన విధానం (ధర్మశాస్త్రాలలో చెప్పిన నియమ నిష్ఠలను అన్నివేళలా తు.చ. తప్పకుండా పాటించే నడవడి) అలసాతి బ్రతుకోజ. **శ్రోత్రియత్వం** అలసాతికం.

శ్రోత్రియుఁడు అలసాతి. **శ్రోత్రియవాడ** అలసాతిపేఁట. **శ్రోత్రియ సంప్రదాయాలు** అలసాతి ప్రానోజలు.

శ్లాఘ (praise) చూ. ప్రశంస.

శ్లాఘనీయం/ శ్లాఘనీయుఁడు/ శ్లాఘాపాత్రం/ శ్లాఘ్యం/ శ్లాఘ్యుఁడు చూ. ప్రశంసనీయం.

శ్లాఘించు (to praise) చూ. ప్రశంసించు.

శ్లీపదం (elephantiasis) బోదకాలు. సా.మా. బూర కాలు, ఏనుఁగు కాలు.

శ్లేష (double entendre) రెటి. **శ్లేషకవి** రెటిపోహి. **శ్లేషకవిత్వం** రెటిపోహణం. **శ్లేషకావ్యం** రెటికావింత. **శ్లేష-పద్యం** రెటియల్లు.

శ్లేషార్థం రెటితెల్లం.

శ్లేష్మం (phlegm) కళ్ళె. సా.మా. తెమడ.

శ్వదంష్ట్ర చూ. గోకంటకం.

శ్వసన వృక్షం చూ. మదన వృక్షం.

శ్వసించు (to breathe) ఊపిరి తీయు. సా.మా. ఊపిరి తీసుకొను, ఊర్చు.

శ్వాస (breath) ఊపిరి. సా.మా. ఊర్పు. **శ్వాసకాసలు** రొప్పు-రోజుళ్ళు. **శ్వాసకోశం** (lung) ఊపిరితిత్తి. సా.మా. ఊర్పసిమి. **శ్వాసకోశవ్యాధి** (respiratory disease) ఊపిర తిత్తుల జబ్బు. **శ్వాసనాళం** (wind-pipe) ఊపిరిక్రోవి. **శ్వాసమార్గం** ఊపిరిదారి. **శ్వాస-యంత్రం** (ventilator) ఊర్పెన. **శ్వాసవేగం** ఊపిరి వైళం.

శ్విత్రం బొల్లి. సా.మా. ప్రుంగుడు.

శ్వేతసురస (Vitex negundo) తెల్లవావిలి చెట్టు. సా. మా. లుక్కిచెట్టు.

ష

షట్కం (sextet) ఆఱంగి. సా.మా. ఆఱాది.

షట్కుఁడు/ షడ్డకుఁడు తోఁడి అల్లుఁడు, తోఁడల్లుఁడు.

గమనిక :- 'షట్కుఁడు' గానీ, 'సత్కుఁడు' గానీ, 'షడ్డకుఁడు; గానీ సంస్కృతంలో ఎక్కడా కనిపించడం లేదు. తెలుఁగువారు విఱివిగా వాడుతున్నప్పటికిన్నీ కొన్ని ప్రామాణిక తెలుఁగు నిఘంటువులలో కూడా లేదు. కనుక వీటిని అచ్చతెలుఁగు మాటలుగానే లెక్కవేయాల్సి ఉంది.

షడాననుఁడు/ షణ్ముఖుఁడు చూ. కుమారస్వామి.

షడ్గ్రంథం కణుపు-కానుగు చెట్టు.

షడ్గ్రంథ చూ. వచ.

షడ్వర్గం ఆఱేఁటిగం. **షడ్వర్గ జయం** ఆఱేఁటి గెలువం.

షరతు (conditionality) మునుకట్టు. సా.మా. బరి వల్లె, ఏనివంచి. **షరతులతో కూడిన** (conditional) మునుకట్టి. **షరతులతో కూడిన పూచీఖత్తు** (conditional bail) మునుకట్టి అడదలి.

షరాబు మిన్నరుసు.

షుమారు ఇంచుమించు. సా.మా. ఉజ్జాయింపుగా, దరి-దాఁపు, దాదాఁపు, రమారమి.

గమనిక : 'రమారమి' సంగతి ఆలోచించాల్సి ఉంది.

షష్టిపూర్తి అఱవై వేఁడుక. సా.మా. అర్వదికం.

షష్ఠాష్టకం (జ్యోతిష్యంలో రెండు గ్రహాలు ఒకదాన్నుంచి మఱొకటి ఆఱవ లేదా ఎనిమిదవ ఇంట్లో ఉండడం. ఇలా ఉన్నప్పుడు ఆ గ్రహాల నడుమ శత్రుత్వం ఏర్పడు-తుంది) ఆఱెందికం.

షష్ఠి చక్కటిక.

షా

షాడబం (sweet drink) తెఱగీలు.

షాణ్మాతురుఁడు (సుబ్రహ్మణ్యస్వామి) ఆర్ద్రలివాను. సా. మా. ఆర్ద్రలీను.

షాణ్మాసికం ఆర్నెలాటి.

షార్ట్ కట్ (మర్మం - నైపుణ్యాల విషయంలో) చిట్కా. సా.మా. మెళకువ, కిటుకు, లివ, లివా.

ష

షిప్ యార్డ్ (ఓడలూ, పడవలూ తయారుచేసే చోటు) బొది.

షికారు (విహారం) వయ్యాళి. సా.మా. అసివాఱు.

షె

షెడ్ ఇలారం. సా.మా. ఇలవరం, ఇల్వరం, ఓరపాక, మోరపాక.

షే

షేమ్ షేమ్ జిల్లాయ్ జిల్లాయ్.

షేర్ వాటా. **షేర్ ట్రాన్స్‌ఫర్** వాటాల మార్గని. **షేర్ బిజినెస్** వాటాల అంకోలు. **షేర్ బ్రోకర్** వాటాల ముడికాను. **షేర్ మార్కెట్** వాటాల విల్పాణం. **షేర్ హోల్డర్** వాటారి.

స

సంకటం (a fix) త్రొక్కటం. సా.మా. ఇఱకటం, ఇఱకాటం, అనరు. **సంకట మోచనం** త్రొక్కట విడుపు/ విడుమర.

సంకట మోచనుఁడు ఇఱకాట విడుపరి. సా.మా. అనరాదువు.

సంకరం (hybrid) కంగాళి. సా.మా. అంటుదాఁటు, కలవేత. **సంకరం చేయు** (to hybridize) కంగాళించు. సా.మా. అంటుదాఁటించు, కలవేయు. **సంకరజాతి** (hybrid race) కంగాళి త్రేసు. సా.మా. అంటు దాఁట. సా.మా. కలవేసు. **సంకరణం** (hybridization) కంగాళింపు. సామా. అంటుదాఁటింపు. సా.మా. కలవేత.

సంకలనం[1] (Maths - లెక్కలలో) కూడిక.

సంకలనం[2] (compilation – పుస్తకాల వెలువఱింపులో) కలఁగూర్పు. సా.మా. పొదికట్టు.

సంకలన కర్త (compiler – పుస్తకాల వెలువఱింపులో) కలఁగూర్పరి.

సంకలితం[1] (Maths - లెక్కలలో) కూడిదం.

సంకలితం[2] (compilation - పుస్తకాల వెలువఱింపులో) కలఁగూర్ప.

సంకల్పం (will) చేఁదల్పు. సా.మా. చేఁదల్పకం, చేఁదల్పన. **సంకల్పకర్త** (సంకల్పం చేసినవాఁడు) చేఁదల్పరి. సా.మా.చేఁదల్పు. **సంకల్పబలం** (will–power) చేఁదల్పోపకం. **సంకల్ప రహితం** చేఁదల్పిఁడి. సా.మా. చేఁదల్పుమాలు. **సంకల్పసహితం** చేఁదల్పుకలగం. **సంకల్పసిద్ధి** చేఁదల్పొందిక. **సంకల్పసిద్ధుఁడు** చేఁదల్పొందువు. సా.మా. చేఁదల్పొందరి.

సంకల్పాతీతం చేఁదల్పాతలి. **సంకల్పానుసారం** చేఁదల్పును బట్టి. సా.మా. చేఁదల్పువైనం. **సంకల్పానుసారి** చేఁదల్పువైని.

సంకీర్ణం కలివిడి. సా.మా. కస్తరి. **సంకీర్ణ కూటమి** కలివిడి కూటమి. **సంకీర్ణ ప్రకరణం/ సంకీర్ణాధ్యాయం** కలివిడి సంచం. **సంకీర్ణ ప్రభుత్వం** కలివిడి దొరతనం.

సంకీర్తన (అందఱూ కలిసి చేసే భగవద్భజన) కలసాయన.

సంకుచితం (narrow) ఇఱుకు. సా.మా. ఇంటరం, ఇంట్రం. **సంకుచిత ఆదర్శం** ఇఱుకు మేల్బారు. **సంకుచిత ఆలోచన** ఇఱుకు తలపోత. **సంకుచిత చిత్రం** (narrow picture) ఇఱుకు మేవిక. **సంకుచిత దృక్కోణం/ సంకుచిత దృక్పథం/** (narrow viewpoint) ఇఱుకు రోక. **సంకుచిత దృష్టి** ఇఱుకు చూపు. సా.మా. ఇఱుకు చూడ్కి. **సంకోచిత ధోరణి/ సంకుచిత వైఖరి** (narrow attitude) ఇఱుకు వాల్కం. **సంకుచిత నియమాలు/ సంకుచిత నిబంధనలు** ఇఱుకు చౌకట్లు. **సంకుచిత పాలసీ** ఇఱుకు పోఁగైవడి. **సంకుచిత పిండితార్థం** (narrow conclusion) ఇఱుకు కాఁదేల్మి. **సంకుచిత బుద్ధి** (narrow mind) ఇఱుకు కఱద. **సంకుచిత భావజాలం** (narrow ideology) ఇఱుకు మెదలాది. **సంకుచిత భావాలు** (narrow feelings) ఇఱుకు మెదలాలు. **సంకుచిత మతం** ఇఱుకు కొల్వలి. **సంకుచిత మార్గం** ఇఱుకుదారి. **సంకుచిత లక్ష్యం** ఇఱుకు లెప్పం. **సంకుచిత వాతావరణం** ఇఱుకు కరోలి. **సంకుచిత విధానం** ఇఱుకు కైవడి. **సంకుచిత సంప్రదాయం** ఇఱుకు ప్రానోజ. **సంకుచిత సిద్ధాంతం** ఇఱుకు కడఁదేల్మి. **సంకుచిత స్థలం** (ఇఱుకు చోటు) బ్రిందు. సా.మా. ఇక్కం. **సంకు-చిత స్వభావం** ఇఱుకాలుడి.

సంకుచితుఁడు ఇంటరి. సా.మా. ఇఱుకు రెంచ. **సంకుచితురాలు** ఇంటరి, ఇంటరిత. సా.మా. ఇఱుకురాలు.

సంకుల సమరం (a free-for-all) దొమ్మి, దొమ్మీ. సా.మా. దందడి, క్రందుకయ్యం.

సంకెల (బేడీ) అరదండ. **సంకెళ్ళు** అరదండలు.

సంకేతం (signal) మిసుకు. సా.మా. మిస్కు. **సంకేత పదం** (password) మిసుకుమాట. **సంకేత స్థలం** (an appointed place) ఓలిమి. సా.మా కందువ.

సంకేతాల వ్యవస్థ (signaling system) మిసుకరం. సా.మా. మిస్కరం.

సంకేతించు (to signal) మిసుకాడు. సా.మా. మిసికించు, మిస్కించు. **సంకేతింపు** మిసుకాట, మిసుకాటం సా.మా. మిస్కాటం, మిసికింపు, మిస్కింపు. **సంకేతితం** మిసికిదం, మిస్కిదం.

సంకోచం (hesitation) వెనుకాట, వెనుకాటం. సా.మా. అరవాయి, వెనుదీత, ఓలమాస, ఓహాటం, ఓహాటం, కొంకు, కొదకు, నంజిలి, పంటన, పఱివోక, పుయిలోట, పుయిలోటం.

సంకోచించు (to hesitate) వెనుకాడు. సా.మా. వెనుకంజ వేయు, అరవాయిఁగొను, తట్టువాఱు, తటాపటాయించు, వెనుదీయు, ఓహాటించు, కొంకు, కొదకు, పంటించు, పిఱుదివియు, పుయిలోడు, మడవు.

సంక్రమణం[1] (రోగాలైతే) సోఁకిడి.

సంక్రమణం[2] (ఆస్తి మొదలైనవి సంక్రమించు) ఎసోంకు.

సంక్రమించు[1] (రోగాలైతే) సోఁకు.

సంక్రమించు[2](ఆస్తి మొదలైనవి సంక్రమించు) ఎసోంకు.

సంక్రమింపఁజేయు[1] (రోగాలైతే) సోఁకించు.

సంక్రమింపఁజేయు[2] (ఆస్తి మొదలైనవి) ఎసోంకించు.

సంక్రాంతం[1] (రోగాలైతే) సోఁకిదం.

సంక్రాంతం[2] (ఆస్తి మొదలైనవి) ఎసోంకిదం.

సంక్రాంతి బైరిప్రొద్దు.

సంక్రామక ఆస్తి ఎసోంకు ఆస్తి.

సంక్రామక రోగం (contagion, a communicable disease) అంటుజబ్బు. సా.మా. సోఁకుడు, సోఁకుడు జబ్బు. **సంక్రామక రోగ ఔషధం** అంటుజబ్బు మందు. **సంక్రామక రోగ చికిత్స/ సంక్రామక రోగ వైద్యం** అంటుజబ్బు మాన్పం. **సంక్రామక రోగ వైద్యశాల** అంటు జబ్బుల వాసిలి. **సంక్రామక రోగవైద్యుఁడు** అంటుజబ్బుల లెసకాను. **సంక్రామకరోగవ్యాప్తి** అంటు జబ్బుల ప్రాఁకిడి. **సంక్రామక రోగశాస్త్రం** అంటుజబ్బుల ఎఱిమి. **సంక్రామక రోగాల పరిశోధన సంస్థ** అంటుజబ్బుల నెమకాణం.

సంక్రామక వారసత్వం ఎసోంకు తరువానికం.

సంక్లిష్టం (complex/ complicated) జిలుగు. సా. మా. అల్లిబిల్లి, గజిబిజి, కల్లడం-తెల్లడం. **(**సమాసంలో పెనన్-**)**. **సంక్లిష్టమగు** జిలుగగు. సా.మా. జిలుగు వారు, జిలుగుపడు. **సంక్లిష్ట పఱచు** (to complicate) జిలుగుచేయు. సా.మా. జిలిగించు, జిలుగువార్చు, జిలుగుపఱచు. **సంక్లిష్టపఱిచేవాఁడు** జిలుగరి. **సంక్లిష్ట మనస్తత్త్వం** జిలుగు లోఁగాకడ. సా.మా. జిలుగాలుడి. **సంక్లిష్టమైన మనిషి** (complex personality) జిలుగువాను. **సంక్లిష్టత**(complexity) జిలుగు, జిలుగుదనం.

సంక్షిప్తం (abridged/ brief) టూకీ. సా.మా. కుది, కుదివాటం. **సంక్షిప్తం చేయఁదగినది/ సంక్షేపించఁదగినది** (abridgeable) టూకీపాదు. సా.మా. కుదించలవి. **సంక్షిప్త ఎడిషన్** (abridged edition) టూకీ దీటం. **సంక్షిప్త నోట్** (brief note) టూకీ విన్రా. **సంక్షిప్త పాఠాంతరం** (abridged version) టూకీ విపానలి. **సంక్షిప్త పాఠ్యం** (brief text) టూకీ సరపం. **సంక్షిప్త శైలి** (abridged style) టూకీ రేవ. సా.మా. కుదిరేవ. **సంక్షిప్త సందేశం** (brief message) టూకీ వేగు. సా.మా. కుదివేగు.

సంక్షేపం/ సంక్షేపణ (abridgement) కుదింపు. **సంక్షేపకుఁడు** కుదింపరి. **సంక్షేపించు** (to abridge) టూకించు. సా.మా. కుదించు.

సంక్షేమం (welfare) బావున్కి. సా.మా. అయిమేలు. **సంక్షేమకార్యకలాపాలు** (welfare activities) బావున్కి పనిమారాలు. **సంక్షేమ కార్యక్రమాలు** (welfare programmes) బావున్కి కానాటాలు. **సంక్షేమపథకాలు** (welfare schemes) బావున్కిప్రావలు. **సంక్షేమ రాజ్యం** (welfare state) బావున్కి మన్యం. **సంక్షేమశాఖ** (welfare department) బావున్కి లేట. **సంక్షేమసంఘం** (welfare association) బావున్కి కూటం.

సంక్షుబ్ధ హృదయం కలగుండెద. సా.మా కలగుండుగుండె. **సంక్షుబ్ధ యుగం** కలగుండు ఎడాయి. **సంక్షుబ్ధ పరిస్థితి** కలగుండు అయినిల్క. **సంక్షుబ్ధ స్థితి** కలగుండు నిల్క.

సంక్షోభం (crisis) కలగుండు. సా.మా. తొప్పఱ. **సంక్షోభ పరిస్థితి** కలగుండు అయినిల్క. **సంక్షోభ సమయం** కలగుండు తఱి. **సంక్షోభ కాలం** కలగుండు కారు.

సంఖ్య (number) వెరసు. **సంఖ్యామానం** వెరసాది. **సంఖ్యాశాస్త్రం** (numerology) వెరసెర్మి. **సంఖ్యాశాస్త్రవేత్త** (numerologist) వెరసెర్మివాను. **సంఖ్యాశాస్త్రపరం** వెరసెర్మిటి.

సంగతం కైకట్టి, కైకటి.

సంగతి ఎడాటం.

సంగమం కలయిక. **సంగమస్థానం** (confluence - నదుల విషయంలో) కవకం. సా.మా. జంటేఱు.

సంగం (attachment) తగులం. సా.మా. తగలాటం, మాఁతు.

సంగాతీతుఁడు (above attachments) తగులాతటి.

సంగి (సంగం కలిగినవాఁడు) తగలాటి.

సంగీతం సీకారం. సా.మా. ఇస. **సంగీత అకాడమి** సీకార గఱువాది. **సంగీత కళాశాల** సీకార చదువాణం. **సంగీత దర్శకుఁడు** ఇసారకాను. **సంగీతవాద్యం** సీకార వాయిదం. సా.మా. ఇసమూటు. **సంగీతవిద్య** సీకార నేఱిమి. **సంగీత విద్వత్తు** సీకార గఱిమి. **సంగీత విభావరి** సీకార రేయి. **సంగీతవేత్త** సీకారవాను. **సంగీత శాస్త్రం** ఇసకట్టకం. **సంగీతశాస్త్రపరం** ఇసకట్టకాప. **సంగీతశాస్త్రవేత్త** ఇసకట్టకారి. **సంగీత సమ్రాట్** సీకార పరిపారివాను. **సంగీత సాధన** సీకార సంసల్పన.

సంగీతోత్సవం సీకార వేఁడుక(లు).

సంగ్రహం (precis) టూకియం. **సంగ్రహణం** టూకింపు. **సంగ్రహించు** టూకించు. **సంగ్రహీత** టూకింపరి.

సంగ్రహాలయం (museum) ప్రోఁగాణం.

సంగృహీతం (abridged) టూకిదం.

సంఘం (society) కూటం. సా.మా. కూట, వెలిబైలు, హేనవం. **సంఘజీవనం/ జీవితం** కూట బ్రదిమానం. **సంఘజోక్యం** కూటపు చొఱకం.

సంఘటన (incident) జరుక. సా.మా. కౌట, కౌటం.

సంఘటించు (to mobilize) కూడఁగట్టు. సా.మా. దులుము.

సంఘదాసుఁడు కూటబానిస. **సంఘదాస్యం** కూటబానిసం. **సంఘద్వేషం** కూటకంటు. **సంఘద్వేషి** కూటకంటరి. **సంఘనాశకుఁడు** కూట-పొకాల్పి. **సంఘనాశనం** కూట పొకాలు. **సంఘనింద** కూటదూఱు. **సంఘపరం** కూటాప. **సంఘపరిణామం** కూట ఎసమారిక. **సంఘప్రగతి** కూట ముందంజ. **సంఘ ప్రశంస** కూట పొగడ్త. **సంఘప్రసక్తి** కూట మోక. **సంఘబలం** కూటపోతరం. **సంఘ బహిష్కారం** కూటవెలి. సా.మా. కూటగెంటు. **సంఘ బహిష్కృతుఁడు** కూటవెలి. సా.మా. కూట గెంటిదుఁడు. **సంఘభయం** కూట వెఱ(పు). **సంఘమిత్రుఁడు** కూటనేస్తం. **సంఘమైత్రి** కూటచెలిమి. సా.మా. కూటనేస్తఱికం. **సంఘరక్షణ** కూట కాపుదల.

సంఘర్షణ (clash) ఆర్పోరు.

సంఘర్షించు ఆర్పోరు.

సంఘవిచ్ఛేదం కూటవడుసు. **సంఘవిరుద్ధం/ సంఘవ్యతిరేకం** కూటమెదిరి. **సంఘవ్యతిరేకశక్తి** కూటమెదిరి బ్రోము. **సంఘవ్యతిరేకి** కూటమెదిరి. **సంఘశక్తి** కూటబ్రోము. **సంఘశత్రువు** కూటమార్తుఁడు. **సంఘశ్రేయస్సు** కూట(పు) మేలు. **సంఘసంపద** కూట కలిమి. **సంఘసంక్షేమం** కూట(పు) బావున్కి. **సంఘసంస్కరణ** కూట(పు) సరిదీటు. **సంఘసంస్కర్త** కూటపు సరిదీటరి. **సంఘసభ్యుఁడు** కూటపాతి. **సంఘసహకారం** కూట తోడ్పాటు. **సంఘసేవ** కూట-వరవ. **సంఘసేవకుఁడు** కూట-వరవుడు. **సంఘసేవిక** కూట-వరవిక. **సంఘ స్థాపన** కూట నెలకొల్పన. **సంఘస్థాపకుఁడు** కూట నెలకొల్పరి. **సంఘస్థాయి** కూట మట్టం.

సంఘ సంబంధి కూటాప.

సంఘాతీతం కూటాతలి.

సంఘానుగుణం కూటనువు.

సంఘాభ్యుదయం కూటపైరాక(డ). సా.మా. కూట(పు) ముందుపోక.

సంఘామోదం కూట మైకోలు.

సంఘీభావం (solidarity) కట్టు.

సంఘైక్యం కూటపు ఒందనం. సా.మా. కూటపు ఎనయిక.

సంఘోద్యమం కూట మేహలి.

సంచరించు (to wander) తిరుగు. సా.మా. క్రుమ్మఱు, మలగు, మెలఁగాడు, మలయు, మిట్టాడు.

సంచారం తిరుగుడు. సా. మా. త్రిమ్మరం, క్రుమ్మఱుం, మలక, మలయిక, మిట్టాట **సంచారి** త్రిమ్మరి. సా.మా. క్రుమ్మఱువు, మలగరి, మలయరి.

సంచలనం (sensation) ఉల్లాటం. సా.మా. ఉల్లటం. **సంచలనం సృష్టించు** ఉల్లటాన్ని కలిగించు.

సంచలనాత్మకం (sensational) ఉల్లటాప. **సంచలనాత్మక కథనం** ఉల్లటాప చెప్పకం. **సంచలనాత్మక ప్రకటన** ఉల్లటాప చాటన. **సంచలనాత్మక వార్త** ఉల్లటాప కోటి. **సంచలనాత్మక శీర్షిక** ఉల్లటాప మిడిపేరు.

సంచలించు ఊటాడు. సా.మా. క్రక్కదలు.

సంచాలకుఁడు (director - ఒక సంస్థకు) నడకాను.

సంచి (bag) బరకం. సా.మా. బాసం, వంచె, సలక, సల్క.

సంచిక (issue - ఇది తెలుఁగు మాటే. 'అధ్యాయం' అని అర్థమిచ్చే 'సంచం' నుండి వచ్చింది).

సంచిత కర్మ ప్రోగుఁజైవు.

సంజాయిషీ/ సంజాయిషీ చెప్పుకోవడం (explanation) సా.మా. విడఁబర్చుకోలు.

సంజీవకరణి/ సంజీవని మనుపేరు. సా.మా. బ్రదిమేరు.

సంజ్ఞ (sign) మిసుకు, మిస్కు. **సంజ్ఞచేయు** (to signal) మిసుకు చేయు.

సంతర్పణ (mass fedding) అందనుపం. **సంతర్పణ భోజనం** అందను-పారగం.

సంతానం/ సంతతి (issue) మేపుట్టువు. సా.మా. మయ్యాత, మేనాత. **సంతానభాగ్యం/ సంతానయోగం** మయ్యాత రావిదం. **సంతానలాభం/ సంతాన సిద్ధి** మయ్యాత దక్కు. **సంతానవతి** కొదమెత.

సంతాన సౌఖ్యం మయ్యాత మెలపం/ మెలపు.

సంతాపం (condolence) మండ్రాటం. **సంతాప దినం** మండ్రాట నాడు. **సంతాప వచనాలు** మండ్రాట నొడువులు. **సంతాప వేళ/ సంతాప సమయం** మండ్రాట తఱి. **సంతాప సభ** మండ్రాట ఓలగం/ఓల్గం. **సంతాప సందేశం** మండ్రాట వేగు.

సంతుష్టి తనివి. సా.మా. ఆపోక, ఆపోవిక.

సంతోషం (happiness) అలరాట, అలరాటం. సా.మా. అలరిక, తులకరం, పరసు, పొంపిరి, పొంపు.

సంతోషించు అలరు. సా.మా. తులకరించు, పరసించు, పొంపొరివోవు, పొంగు, ఉప్పొంగు.

సంథ (వేదాధ్యయనంలో) వల్లె.

సందర్భం (context) కైకట్టు. సా.మా. తారసం. **సందర్భ శుద్ధి** కైకట్టు వైనం. **సందర్భ సహితం** (contextual/ relevant) కైకట్టి.

సందిగ్ధం (dilemma) ఊఁగిసలాట. సా.మా. ఊఁగిస, ఊఁగిసలు. **సందిగ్ధ స్థితి/ సందిగ్ధావస్థ** ఊఁగిస నిల్క.

సందేశం (message) వేగు. సా.మా. వేగు, వేగు. **సందేశకుఁడు/ సందేష్ట** వేగుకాను. సా.మా. వేగీవరి. **సందేశపత్రం** వేగాంకు. **సందేశలేఖ** వేగుకమ్మ. సా.మా. వేగనుప. **సందేశ సారం/ సారాంశం** వేగుఁజేవ. సా.మా. వేగుటెగ్గర్తు. **సందేశహరుఁడు** (messenger) వేగరి.

సందేహం (doubt) మలికితం. సా.మా. బిమ్మిటి, అరగలి, అంజు, తడుమన, మెర. **సందేహ నివృత్తి** మలికితాల తీరింపు/ తీరణ. **సందేహ పీడితుఁడు** నొడలదొంతి. సా.మా. బిమ్మిటిమారి.

సందేహాస్పదం (doubtful) బిమ్మిటిపాదు.

సందోహం (కలగాపులగంగా గుమిగూడిన జన సమూహం) పొలోము, పొలోం.

సంధాత (connector) కొఁగల్పరి. సా.మా. తాపికాను.

సంధానం (connecton) కొఁగల్పన.

సంధాన కరణి (విఱిగిన అవయవాల్నీ, ఎముకల్నీ అతికే పురాణ మూలిక) అదుకేరు.

సంధానించు (to connect) కొఁగల్పు. **సంధానితం** (connected) కొఁగల్పిదం. **సంధానితత్వం** (connectivity) కొఁగల్పుబాటు.

సంధి[1] (వ్యాకరణంలో) బెరవు. (సమాసంలో పూర్వావయవంగా బెర-). **సంధి నియమం** బెరకట్టు. సా.మా. బెరకట్టుబాటు. **సంధిప్రకరణం** బెరసంచం. **సంధి ప్రక్రియ** బెరవౌనోజ. **సంధిరూపం** బెరకానువు.

సంధి[2] (armistice – గొడవ పడుతున్న రెండో, లేదా అంతకన్నా ఎక్కువో పక్షాలు, గొడవలు మాని ఒక ఒప్పందానికి రావడం) సరియోద, సర్యోద, సయ్యోద. సా.మా. ఒడఁబాటు, పిడివాటు.

గమనిక : దీన్ని ప్రాఁత పుస్తకాలలో 'సయ్యోద్ద' అనే రూపంలో చూడవచ్చు. ఇది ఇప్పుడు 'సయోధ్య' అని సంస్కృతీకరించఁబడ్డ రూపంలో వాడుకలో ఉంది. అదీ, ఇక్కడే తెలుఁగు రాష్ట్రాలలోనే. కాని సంస్కృతంలో ఎక్కడా 'సయోధ్య' అనే మాటయే లేదు. ఎవఱూ వాడలేదు. అందుచేత దీనికి సంస్కృత వ్యుత్పత్తి కూడా దొరకదు. తెలుఁగులో దీని తొల్తటి రూపం 'సరి + యొద్దిక = సరియొద్దిక' (చక్కని సామరస్యం) అయి ఉండవచ్చు.

సంధ్య పురఁట, పురంట.

సంధ్యావందనం ప్రొవాఱిక.

సంధ్యాసమయం మునిమాఁపు.

సంధ్యా హారతి మాఁపటి నివాళి .

సంపత్తి/ సంపద (prosperity) కలిమి. సా.మా. ప్రాయి, లిబ్బి, లిబి, ఒడమి, ఏద, బైసి. **సంపన్న కుటుంబం** కలిమరి లెంబి. **సంపన్న గృహం** కలిమిల్లు. సా.మా. కలిమి నెలవు. **సంపన్నగ్రామం** కలిమరి పల్లె. **సంపన్న దేశం** కలిమిసీమ. సా.మా. కలిమరి సీమ. **సంపన్న ప్రభుత్వం** కలిమరి దొరతనం. **సంపన్నరాష్ట్రం** కలిమరి లోనాడు. **సంపన్నభాష** కలిమరి నుడి. **సంపన్నభోజనం** కలిమరి మెసవం. **సంపన్నవంశం** కలిమరి కందోలి. **సంపన్న సంస్కృతి** కలిమరి అలజందం. **సంపన్న సంస్థ** కలిమరి మైతి.

సంపన్నుఁడు కలిమరి. సా.మా. కలిమివాను, కల్మివాను, లిబ్బివాను, గుజఱి, గుజాఱి, అచ్చుకుప్ప, ఆస్తివాను, ఏదవాను, ప్రాయివాను, బైసివాను.

సంపర్కం (contact) కైతాఁకు. సా.మా. నంటు.

సంపర్కించు (to contact) కైతాఁకు.

గమనిక :- ఇక్కడ ఇచ్చిన తెలుఁగు మాట కేవలం సాధారణ contact ని సూచించడానికే.

సంపాదకుఁడు (editor) ఐరకాను. **సంపాదకురాలు** ఐరకానిత. **సంపాదకత్వం** (editorship) ఐరకానికం. **సంపాదకవర్గం** (editorial board) ఐరకానాది **సంపాదకీయం** (editorial) ఐరకానియం.

సంపాదన గడన. సా.మా. రజన, జోక.

సంపాదనుఁడు (సంపాదించేవాఁడు) గడనారి.

సంపాదించు గడించు. సా.మా. రజన చేయు, జోక చేయు. **సంపాదితం** గడిదం.

సంపుటం (a hefty book volume) సారువం. సా.మా. అట్టం, పూలం.

సంపుటి (చిన్న సంపుటం/ అంతగా లావు లేని పుస్తక సంపుటం) మోదిక.

సంపూర్ణం (completed) రెప్పం. సా.మా. ఐపడి, కావిదం, నెట్టనం, ముగిదం, నివ్వటం.

సంప్రకారం (format) సయికోపు. సా.మా. సైకోపు. **సంప్రకారణ** (formatting) సయికోపన.

సంప్రకారించు (to format) సయికోపు. **సంప్రకారితం** (formatted) సయికోపిదం. **పునస్ సంప్రకారితం** (re–formatted) తిరి-సైకోపిదం.

సంప్రకార్యం (formattable) సయికోపలవి.

సంప్రదాయం ప్రానోజ. సా.మా. ప్రాదొంతర, ప్రావాటం. **సంప్రదాయ కుటుంబం** ప్రావాట లెంబి. **సంప్రదాయ డిజైన్** ప్రానోజ కాగీటు. **సంప్రదాయ ధోరణి/ వైఖరి** ప్రావాట వాల్కం. **సంప్రదాయ పద్ధతి/ విధానం** ప్రావాట కైవడి. **సంప్రదాయ వంశం** ప్రావాట కందోలి. **సంప్రదాయ శైలి** ప్రానోజ రేవ.

సంప్రీతి (ప్రీతి - తృప్తితో కూడిన ఇష్టం) రహిమి.

సంప్రీతి కలిగించు రహి చేయు.

సంప్రీతుఁడు (ప్రీతి, తృప్తి పొందినవాఁడు) రహిమివాను.

సంప్రోక్షకుఁడు కోఁజల్లరి.

సంప్రోక్షణ కోఁజల్లకం.

సంప్రోక్షించు కోఁజల్లు.

సంబంధం (relation) తౌలం. సా.మా. లంకె, అంటుబాటు, తొడుసు, నంటు, పాగెం. **సంబంధ బాంధవ్యాలు** చెలిమి-నంటులు.

సంబంధితం (related - తాలూకు) తౌలం. సా.మా. తౌలాప, తౌలపు, తగులాయం.

సంబంధితుఁడు/ సంబంధీకుఁడు (relation) తౌలమరి. సా.మా. తగులాయం.

సంబోధన (addressing) వక్కణ. సా.మా. వాకాణ.

సంబోధించు (to address) వక్కణ చేయు.

సంభవం (possible) అయితి. సా.మా. ఐతి, అలవి, అల్వి.

సంభవించు (to happen) జరుగు. సా.మా. అగు, ఏర్పడు, కలుగు, కల్గు, పాటిల్లు, వాటిల్లు, చేకూడు, చేపడు, తనుకు, పొనరు, మెక్కొను, రక్కొను.

సంభారం (సామగ్రి/ సామాను) ఉరువాది/ ఉరవాది.

సంభావన చూ. దక్షిణ.

సంభావించు (గౌరవించు) లలిగాను. సా.మా. లలిగాంచు.

సంభావ్యం (probable) కాఁబాటు. సా.మా. చొప్పడువు, వీల్పడువు, **సంభావ్యత** (probability) కాఁబాటు. సా.మా. చొప్పాటు, వీలుపాటు, వీల్పాటు.

సంభాషకుఁడు మాటరి.

సంభాషణ (conversation) మాటలాట, మాటలాటం. సా.మా. మాటకం, ముచ్చట, ఉబుసులాట. **సంభాషణ చతురుఁడు** (conversationist) మాటకారి. **సంభాషణ ప్రియుఁడు** (fond of conversation) మాటల మక్కువు. సా. మా. మాటల ప్రోఁగు, మాటల ప్రోవు, మాటల పుట్ట.

సంభాషించు (to converse) మాటలాడు. సా.మా. ఉబుసులాడు, ముచ్చటలాడు, ముచ్చఱు.

సంభోగం (copulation) అచ్చటు-ముచ్చట. చూ. మైథునం. **సంభోగ శృంగారం** దనివేల. **సంభోగ వేళ/ సంభోగ సమయం** కవైక తఱి. **సంభోగ సుఖం/ సంభోగ సౌఖ్యం** పైసర మెలపం.

సంభోగి (copulator) దనీవరి.

సంభోగించు (to copulate) కవయు. సా.మా. దనియు.

సంభోజనం (feast) విందు. సా.మా. ఆమెత, ఆమిత, పాలబువ్వ, పాలసాదం, పాలోమటి.

సంభ్రమం తొట్రుపాటు. సా.మా. చిడిముడి, తత్తఱం, తత్తఱపాటు, తత్తఱింపు, తమకం, బాతళింపు.

సంయమనం/ సంయమం (restraint) చూ. దమం.

సంయమి చూ. ముని.

సంయుక్తం/ సంయుక్తాక్షరం (cluster) గెంటియం.

సంయోగం (physical union) కలఁగూటమి.

సంయోగించు కలఁగూడు.

సంయోజన కలఁగూర్పు.

సంయోజితం కలఁగూర్చిదం.

సంరంభం సందడి. సా.మా. హడావిడి, హళాహళి.

సంరక్షక సంస్థ (caretaker firm) చూసుకోలరం.

సంరక్షకుఁడు (guardian – male) చూసుకోలరి. **సంరక్షకురాలు** (guardian – female) చూసుకోలరి, చూసుకోలిత.

సంరక్షణ (care and maintenance) చూసుకోలు. **సంరక్షణ బాధ్యతలు** చూసుకోలు మోపికలు.

సంవత్సరం (year) ఏడు. సా.మా. ఏడాది.

సంవత్సరాది ఏడేరి. సా.మా. ఏటేరి.

సంవత్సరీకం ఏడుడి. సా.మా. ఏడూడి.

సంవాదం (dialogue) కొమాటకం. **సంవాదరూపం** కొమాటకానువు.

సంశప్తకుఁడు (గెలిస్తేనే తిరిగొస్తానని ఒట్టు పెట్టుకొని యుద్ధానికి వెళ్ళినవాఁడు) మాసి.

సంశయం, **సంశయనివృత్తి**, **సంశయగ్రస్తుఁడు/ సంశయాళువు** చూ. సందేహం.

సంసర్గం మెయిఁగాపం. సా.మా. తోఁగాపం.

సంసారం సమోడం. **సంసార చక్రం** సమోడగాను. **సంసార జీవనం** సమోడ బ్రదిమానం. **సంసార పక్షం** సమోడపాటి. **సంసార సముద్రం** సమోడ కడలి. సా.మా. సమోడ మున్నీరు.

సంసారి సమోడి.

సంస్కరణ[1] (reform - సరిదిద్దడం అనే అర్థంలో) సరిదీటు. సా.మా. సరిదిద్దు, ఐరకొల్పన, ఐరకొల్పు.

సంస్కరణ[2] (edition – ప్రాఁత పుస్తకాన్నే కాస్త మార్చి వెలువఱించడం అనే అర్థంలో) దీటం.

సంస్కరణీయం/ సంస్కరణీయుఁడు/ సంస్కరణీయురాలు సరిదీటుపాదు. సా.మా. సరిదీటలవి, సరిదిద్దలవి, ఐరకొల్పలవి, ఐరకొల్పాదు, సవరుపాదు.

సంస్కరించు (to reform) సరిదీటు. సా.మా. సరిదిద్దు, ఐరకొల్పు, చక్కబఱచు, చక్కదిద్దు, చక్కొలుపు, సరిదీర్చు, సవరజేయు.

సంస్కారం[1] (మనస్సుకు గల మంచి పూర్వశిక్షణ అనే అర్థంలో) ఔఁజందం.

సంస్కారకుఁడు సరిదీటరి.

సంస్కారవంతుఁడు/ సంస్కారి ఔఁజందరి.

సంస్కారహీనం (uncultured, ill-bred) ఔఁజందమాలు.

సంస్కారం[2] (వ్యక్తులకు ఆయా వయస్సులలో, లేదా సందర్భాలలో చేయవలసిన మతపరమైన కర్మ) అగువ. (ఉదా :- షోడశ సంస్కారాలు = పదహాఱు అగువలు).

సంస్కారితం సరిదీటిదం. సా.మా. ఐరకొల్పిదం.

సంస్కార్యం/ సంస్కార్యుఁడు/ సంస్కార్యురాలు చూ. సంస్కరణీయం.

సంస్క్రియ చూ. సంస్కరణ.

సంస్థ (organization, institution) మైతి.

సంస్థాగతం (organizational, institutional) మైతిపారు.

సంస్థానం హజారం. **సంస్థాన పాలకవర్గం** హజార నెఱపోరు.

సంస్థానాధీశుఁడు హజారేలు.

సంస్థాపన (founding) నెలకొల్పన. **సంస్థాపకుఁడు** (founder) నెలకొల్పరి.

సంహరించు కడతేర్చు. సా.మా. కడతేఱించు, కూలార్చు,కోలుపుచ్చు, చంపు, చక్కాడు, చెండాడు, చెండు, తునుమాడు, త్రెక్కలిగొను, త్రెక్కొను, తెగటార్చు, త్రెళ్ళించు, నరుకాడు, నుఱుపు, నుఱుమాడు, నుఱుము, నొంచు, పరిమార్చు, పాలార్చు, పిలుకుమార్చు, పడనేయు, పొరిగొను, పొరిబుచ్చు, బారిసమరు, మట్టుపెట్టు, మడుప, మడియించు, మన్నిగొను, మ్రందించు, మ్రక్కించు, రెబ్బు, సదమదం చేయు, సమయించు, సమరించు.

గమనిక :- 'సమరించు' అనేది 'చమరు' అనే ధాతువుకే రూపాంతరం.

సంహారం కడతేర్పు. సా.మా. కడతేరణ, తెగటార్పు, పడనేటు, పరిమార్పు, మన్నిగోలు, మ్రందన, రెబ్బకం. **సంహారకం**, **సంహారకుఁడు/ సంహారి** కడతేర్పరి. సా.మా. కడతేర్పి, తెగటార్పరి, తెగటార్పి, పరిమార్పరి, పరిమార్పి.

సంహిత (సంపుటం = సంకలనం లాంటిది) ఎనయం.

సంహితాకారుఁడు ఎనయకాను.

సకలం సబ్బండు. సా.మా. సబ్బండం.

సకృత్తు అరుదు. సా.మా. ఎనమాటి.

సక్తుఫల చూ. శమీవృక్షం.

సఖి, **సఖుఁడు** చూ. మిత్రుఁడు.

సఖ్యం చూ. మైత్రి.

సగుణం (formed) అంటువాను.

సగుణోపాసన (formed worship) అంటువాను కొల్పు.

సగోత్ర వివాహం (ఒకే గోత్రానికి చెందిన వధూవరుల పెళ్ళి– ఇది ప్రాయశ్చిత్తం కూడా లేనంతటి మహాదోషమని శాస్త్రవచనం) ఆయిచాలి మనువు.

సగోత్రికుఁడు/ సగోత్రుఁడు ఆయిచాలి.

సచివాలయం (secretariat) వరవాణం. **సచివాలయ అధికారి** వరవాణ మణయారి. **సచివాలయ ప్రాంగణం** వరవాణ వలబైలు.

సచివుఁడు (sectretary) కెలనరి, కెలనారి.

సచేల స్నానం ఉన్నపాళంగా జలకం.

సజావు చులాకు.

సతత హరితారణ్యం (ever-green forest) అపా-పచ్చకోన.

సతాయించు, సతాయింపు చూ. వేధించు.

సతి/ సతీమణి గరిత. సా.మా. మగనాలు.

సతీసహగమనం సాఁగుమానం.

గమనిక :- 'సాఁగుమానం' తెలుఁగు కాకపోవచ్చు. కాని ప్రాఁత పుస్తకాలలో ఎసవాడకాలు ఉండడాన ఇక్కడ ఇవ్వఁ-బడింది.

సత్కరణీయుఁడు పరిమేటనపాదు.

సత్కరించు (to felicitate) పరిమేటించు.

సత్కారం (felicitation) పరిమేటన.

సత్కారార్హుఁడు చూ. సత్కరణీయుఁడు.

సత్కృతుఁడు పరిమేటిదుఁడు.

సత్తా (mettle) చేవ.

సత్తువ తాణ.

సత్యం (truth) నిక్కం. సా.మా. గరాయి. **సత్యపాలన** మాట-నిల్వకం. సా.మా. మాటనిలఁబాటు. **సత్యవాక్కు** నిక్కపు మాట. సా.మా. నికవల్కు. **సత్యవాక్పాలకుఁడు** మాటలువు. **సత్యవాక్పాలన** మాటనిల్వకం. **సత్యవాది** నిక-వల్కరి.

సత్రం (choultry) ఈవిలి. **సత్రంలో మకాం** ఈవిలి విడిది. **సత్రపు భోజనం** ఈవలి మెసవం.

సత్త్వం[1] **/సత్త్వగుణం** మెదాక. సా.మా. మెదాకం. మెదాకతనం.

సత్త్వం[2] (livng being) మేఁదాల్పు.

సత్వరం చూ. త్వర.

సదస్సు (seminar అని ఆధునికార్థం) కలాటం.

సదస్ పత్రం (seminar paper) కలాటాంకు.

సదస్యుఁడు (seminar కి హాజరైనవాఁడు)

సదా అప్పసం. (ఉపసర్గ రూపంలో అపా-).

సద్యస్ (వెంటనే) తోడ్తో-

సనాతనం ఎప్పసం.

సనాతనుఁడు ఎప్పసుఁడు.

సన్నద్ధం (ready/ prepared) ఆయితం. సా.మా. కట్టాయితం, సైపాటి, తెమలుపు, ఆలాయం.

గమనిక :- 'ఆయితం' తెలుఁగేనని ప్రసిద్ధ నిఘంటువులు కూడా పేర్కొంటున్నాయి. కానీ కొంతమంది అది సంస్కృత మనీ, ఆయితం భ్రష్టరూపమనీ, ఆయత్తం సాధురూపమనీ ఊహించుకుంటూ ఆయత్తానికి సంస్కృత ఉపసర్గలూ, సమా-సాలూ చేర్చి వాడుతున్నారు. ఉదా :- సమాయత్తం. సంస్కృ-తంలో 'ఆయత్త'మనే మాట ఉంది కాని దానికి సన్నద్ధమనే అర్థం లేదు.

తెలుఁగులోని 'అగు' ధాతువుకు తొల్తటి రూపం 'ఆగు'. ఇదే మిగతా అన్ని ద్రావిడభాషల్లోనూ ఉంది. ప్రోటో-తెలుగులో కూడా ఒకప్పుడు ఇదే ఉండి ఉండవచ్చు. దీనికి క్తార్థంలో 'ఇదం' ప్రత్యయం చేరఁగా ఆగు+ఇదం = ఆగిదం → ఆయిదం (అయినది/ పూర్తి అయినది). ఇది కాలక్రమంలో 'ఆయితం' గా మారి ఉండవచ్చు. తప్పిదం, ఒప్పిదం, చెయి-దం, పోరితం మొదలైనవి తక్కుంగల 'ఇదం' ప్రత్యయాం-తాలు.

సన్నద్ధం చేయు (to prepare something/some-one) ఆయితపఱచు. సా.మా. సైపఱచు, తెఱఁగు-పఱచు, పొంకపఱచు, పొంకించు, బచ్చనవెట్టు, సమ-కొల్పు.

సన్నద్ధమగు (to prepare self) సైపడు. సా.మా. ఆయితపడు, ఆయితమగు, సమకొను, అలాయమగు.

సన్నద్ధుఁడు ఆయితుఁడు. సా.మా. సైపాటి, తెమలువు ఆలాయి.

సన్నాయి మంగ్రోవి.

సన్నాహం (preparation) తెమలం. సా.మా. సమకోలు. **సన్నాహకం** (preparatory) తెమల్పు. సా.మా. సమకొల్పు. **సన్నాహక కసరత్తు** (preparatory exercise/ warm-up exercise) తెమల్పు గరిడి. సా.మా. సమకొల్పు గరిడి, ఆలాయ గరిడి.

సన్నిధానం/ సన్నిధి పజ్జ. సా.మా. కురంగలి, మ్రోలు.

సన్నివేశం కూడమానం.

సన్నిహితం, సన్నిహితుఁడు చూ. ఆప్తుఁడు.

సన్మానం (felicitation) పరిమేటన. **సన్మానకర్త** పరిమేటనకాను. సా.మా. పరిమేటింపరి. **సన్మాననీయుఁడు** పరిమేటనపాదు. **సన్మాన పత్రం** పరిమేటనాంకు. **సన్మాన సభ** పరిమేటనోలగం. **సన్మాన సంఘం** పరిమేటన రెంచగం.

సన్మానించు (to felicitate) పరిమేటించు. **సన్మానితుఁడు** పరిమేటిదుఁడు.

గమనిక : సమ్మానమే సరియైన శబ్దరూపం. కాని ఇక్కడ వాడుకని బట్టే ఇవ్వడమైనది.

సన్న్యాసం హఱవం.

సన్న్యాస దండం లాతం. సా.మా. లాతాం, వరలాతం.

సన్న్యాసాశ్రమం హఱవం. సా.మా. హఱవటికం. హర్వటికం, హఱవ-పావంచం. **సన్యాసాశ్రమ స్వీకారం** హఱవపు గైకోలు. సా.మా. హఱవపు సోరణ.

సన్న్యాసి (monk) హఱవ. సా.మా. బోడ, గొరగ, కప్పడి.

సన్న్యాసిని కొత్తెమ.

సపర్య అందీవిక.

సప్తకం ఏఁడంగి.

సప్తపది ఏఁడు చుట్లు.

సప్తమి ఏఁడుక.

సప్తల చూ. నవమాలిక.

సప్త వ్యసనాలు ఏఁడు మరగాలు.

వివరణ : జూదం, మాంసం తినడం, మద్యం త్రాఁగడం, వెలయాండ్ర తగులాటం, వేఁట, దొంగతనం, పరస్త్రీల పట్ల ఆసక్తి అనేవి సప్తవ్యసనాలు.

సప్పర్ ఇర్లాను.

సఫలం (fruitful, successful) పండరం. సా.మా. సారలా, సార్లా. **సఫలం చేయు** పండరం చేయు. **సఫలమగు** పండరమగు.

సఫల మనోరథం నిఱుగోర్కి. **సఫల మనోరథుఁడు** నిఱుగోర్కి. సా.మా. నిఱుగోర్కివాను, నిఱుగోర్కిను. **సఫల మనోరథురాలు** నిఱుగోర్కి, నిఱుగోర్కిత.

సఫలాశయం నిఱులెప్పం.

సఫలోద్యమం నిఱుపూన్కి.

సఫలుఁడు/సఫలురాలు నిఱుదమి. సా.మా. నిఱుక్రచ్చు.

సబబు ఒడికం. సా.మా. పొసఁగం, పొసంగం.

గమనిక : 'సబబు' తెలుఁగు కాదు.

సబ్జెక్ట్ తెలివందం. **సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్** తెలివందరి. **సబ్జెక్ట్ మేటర్** (సారాంశం) ఎగ్గుర్తు. **సబ్జెక్ట్ రిలేటెడ్** తెలివందాప. **సబ్జెక్ట్ వైజ్** తెలివందసరి.

సబ్బు (soap) సరమ, సర్మ.

సభ (meeting) ఓలగం. సా.మా. ఓల్గం.

సభాభవనం (conference hall) ఓల్గ సపారం.

సభానిర్వాహకులు (organisers, convenors) ఓల్గ-కానులు. **సభామర్యాద** ఓల్గ మేరిక. **సభాప్రాంగణం** ఓల్గ-(పు) వలబైలు. **సభాముఖం** ఓలగ మ్రోలు. **సభాసదులు/ సభాస్తారులు/ సభికులు** ఓలగులు. **సభాసమయం** ఓల్గ-తటి. **సభాస్థలం** ఓలగ(పు) చోటు. సా.మా. ఓలగచోను, ఓల్గచోను.

సభికుఁడు ఓలగి.

సభ్యం (decent by manners) పరిపాదు. **సభ్యత** (decency) పరిపాదరం.

సభ్యత్వం (membership) పాతిటికం, పాతీటికం. **సభ్యత్వం రద్దు** పాతీటిక లసుకు/ లస్కు. **సభ్యత్వ పునరుద్ధరణ** పాతీటిక మరుదేర్పు.

సభ్యుఁడు, **సభ్యురాలు** (member) పాతి, పాతీ.

సమంగ చూ. మంజిష్ఠ.

సమంజసం, **సమంజసత్వం** చూ. సబబు.

సమంతదుగ్ధ చూ. సింహుండం.

సమక్షం కనుమోలు. సా.మా. మ్రోలు, ఎదురుకట్టు, నొగదల, మొగదల. **సమక్షంలో** కనుమోల.

సమగ్రం ఐనిండు. **సమగ్రత** ఐనిండుదనం.

సమత/ సమత్వం సరిసాటికం. సా.మా. సరిసాటితనం.

సమం, **సముఁడు** (equal) సరిసాటి. **సమురాలు** సరి-సాటి, సరిసాటిత. చూ. సమానం.

సమతలం (flat) చదును. సా.మా. బల్లపఱుపు, సరి-పయం.

సమతులన (balance) సరితూకం. సా.మా. సరిజోకం.

సమతులిత ఆహారం (balanced diet) సరితూకపు తిండి. సా.మా. సరితూక మెసవరం.

సమదృష్టి సరిసాటి చూపు. సా.మా. ఎలప్రక్కం.

సమన్వయం (coordination) పొంతన. సా.మా. పొంతనం, పొందిక, ఆవటం. **సమన్వయం కలది** పొం-తని. సా.మా. ఆవటి. **సమన్వయం చేయఁదగినది** పొంతనపాదు. సా.మా. ఆవటపాదు. **సమన్వయం చేయఁబడినది** పొంతనిదం. **సమన్వయకర్త** (coordi-nator) పొంతనకాను. సా.మా. ఆవటకాను.

సమన్వయించు (to coordinate) పొంతనించు.

సమభాగం సరివాటా. సా.మా. మెయిపాలు.

సమయం[1] (appointed or a particular timing అనే అర్థంలో) తటి. సా.మా. తతి, సేఁపు.

సమయం[2] (duration/ schedule అనే అర్థంలో) సేఁపరం.

సమయపాలన (time sense) తటి పాటింపు.

సమభాగం మెయిపాలు.

సమయస్ఫూర్తి (readywit) చటుకు. సా.మా. వడి-సోయి.

సమయానుగుణం/ సమయోచితం సేఁపనువు.

సమయాసమయాలు మాఁపుఱేఁపులు.

సమయాపన (schedule, scheduling) సేఁపరణ. **సమయాపించు** (to schedule) సేఁపరించు. **సమ-యాపిదం** (scheduled) సేఁపరిదం.

సమర్థకుఁడు (supporter) వాదన్నరి. సా.మా. వాద-న్నుకాను. సా.మా. వాదన్నీవరి.

సమర్థత (efficiency/ ability/ competence) తాళీకం. సా.మా. కలితనం.

సమర్థన (support) వాదన్ను. **సమర్థన** (support/ **మద్దతు) కలిగినవాఁడు** వాదంటి.

సమర్థనీయం (supportable) దన్నుపాదు. సా.మా. వాదన్నుపాదు.

సమర్థించు (to support) వాదన్ను ఇచ్చు. **సమర్థితం** (supported) వాదన్నిదం.

సమర్థుఁడు తాళీకుఁడు.

(వ్యతిరేకార్థకాలు :- **అసమర్థత** = చేతఁగానితనం. సా. మా. చచ్చుతనం, అకతాళీకం ; **అసమర్థుఁడు** = చేతఁ-గానివాఁడు. సా.మా. దద్దయ్య, వాజయ్య, చచ్చు-వాఁడు, అకతాళీకుఁడు).

సమర్పకుఁడు (presenter) కయించరి. సా.మా. కైంచరి, కైంచువు, ఒప్పగింపరి.

సమర్పణ (presenting) కయింపు. సా.మా. కైంపు, ఒప్పగింపు.

సమర్పణీయం (presentable) కయింపాదు. సా. మా. కైంపాదు కయించలవి, కైంచలవి.

సమర్పించు (to present) కయించు. సా.మా. కైంచు. సా.మా. ఒప్పగించు. **సమర్పితం** (present-ed) కయించిదం. సా.మా. కయింప, కైంప, కైంచిదం, ఒప్పగిదం.

సమర్పిత వస్తువు (a present) కయింత. సా.మా. కైంత, ఒప్పగం, కానుక, సూడిద.

సమవర్తన/ సమవర్తిత్వం (impartiality) ఎలప్రక్కం. **సమవర్తి** (impartial person) ఎలప్రక్కటి.

సమవుజ్జీ సరివుజ్జీ.

సమశీతోష్ణం (temperate) సరివెంజలి. **సమశీతోష్ణ ప్రాంతం** (temperate region) సరివెంజలి ఏఱువ.

సమష్టి (common/ collective/ joint) ఉమ్మడి. **సమష్టి కృషి** (joint/ collective effort OR team-work) ఉమ్మడిపాటు. సా.మా. జట్టుపని. **సమష్టి తత్త్వం** ఉమ్మడి కాకడ. **సమష్టి ప్రయత్నం** ఉమ్మడి కైచూడ్కి. **సమష్టి బాధ్యత** (collective responsi-bility) ఉమ్మడి మోపిక. **సమష్టి వ్యవసాయం** (col-lective farming) ఉమ్మడి సాఁగు. **సమష్టి వ్యాపారం** (joint business) ఉమ్మడి అంకోలు.

సమసించు (రెండు లేదా అంతకంటే ఎక్కువ మాటల్ని కలిపి సమాసం చేయు/ అగు) తోగించు.

సమస్తం చూ. సర్వస్వం.

సమస్త రూపం (సమాస రూపం) తోగిదం. సా.మా. తోగుపాడ.

సమస్య కైపదం. సా.మా. చిక్కు, మలంక, వరఁకు, వరంకు, జందాటం.

సమస్యాత్మకం కైపదాప. **సమస్యాత్మక ప్రాంతాలు** కైపద(పు) ఏఱువలు.

సమాంతరం (parallel) తోడ్తోడి. సా.మా. బైపారు. **సమాంతరపాలకుఁడు** (parallel ruler) పోటీ ఏలిక. **సమాంతర పాలన** (parallel administration) పోటీ ఏల్బడి. **సమాంతర ప్రభుత్వం** (parallel gove-rnment) పోటీ దొరతనం. **సమాంతర రేఖలు** (par-allel lines) తోడ్తోడి గీతలు.

సమాఖ్య (front or federation) దరికూటం. సా. మా. దరిఁగూటమి. **సమాఖ్య ఏజన్సీ** (federal age-ncy) దరికూట పనుపోరు. **సమాఖ్యకు సంబంధించిన** (federal) దరికూటాప. **సమాఖ్య ప్రభుత్వం** (feder-

al government) దరికూట దొరతనం. సమాఖ్య బడ్జెట్ (federal budget) దరికూట రోపన్నకం. **సమాఖ్యవాదం** (federalism) దరికూటవాటు. **సమాఖ్యవాది** (federalist, federalistic) దరికూటవాటి. **సమాఖ్యా వ్యవస్థ** (federal establishment) దరికూట అమరం. **సమాఖ్య సంస్థ** (federal institution) దరికూట మైతి. **సమాఖ్య స్ఫూర్తి** (spirit of federalism) దరికూట సోపం.

సమాగమం దరిఁగూడిక. **సమాగమ ఫలం/ సమాగమ ఫలితం** దరిఁగూడికాత. **సమాగమ వేళ** దరిఁగూడిక. తటి. సా.మా. దరిఁగూడికెడరు.

సమాచారం (information) తెలిమానం. **సమాచార మందించు** (to inform) తెలియఁబఱచు. సా.మా. తెలియఁజేయు, తెలుపు తెల్పు. **సమాచార కేంద్రం** (information centre) తెలిమాన నటారం. **సమాచార పత్రం** (circular) రపాంకు. **సమాచార ప్రసార శాఖ మంత్రి** (information & broadcasting minister) తెలిమాన పఱపాల ప్రెగడ. **సమాచార ప్రసార మంత్రిత్వశాఖ** (information & broadcasting ministry) తెలిమాన పఱపాల సెసారికం. **సమాచార లోపం** (communication gap) తెలిమానలేమి. **సమాచారశాఖ** (information department) తెలిమాన లేట. **సమాచార సాంకేతికత** (information technology) తెలిమాన బిసెర్మి. **సమాచార సాంకేతికతా రంగం** (information technology field) తెలిమాన బిసెర్మి చేబైలు.

సమాజం కూటం. సా.మా. వెలిబైలు, హేనవం. **సమాజ సేవ** కూట వరవ. (ఇతర సమాసాలకై చూ. సంఘం).

సమాధానం మార్పలుకు. సా.మా. మారు, మార్నుడుగు, మార్నొడువు. (పక్షాంతరంలో) ఊర్కోలు, ఊరుకోలు. **సమాధానపడు** ఊర్కోలు చెందు.

సమాధాత (సమాధానమిచ్చేవాఁడు) మార్పలుకరి. సా.మా. మార్నొడువరి.

సమాధాన పత్రం (answer sheet) మారాంకు.

సమాధి[1] (grave – పార్థివ దేహాన్ని పూడ్చి దాని మీఁద కట్టిన కట్టడం అనే అర్థంలో) సమారప. **సమాధి చేయు** సమారప చేయు. **సమాధి భవనం** (mausoleum) సమాకటం. **సమాధి మందిరం** సమారప కోవెల.

సమాధి[2] (ధ్యానసమాధి అనే అర్థంలో) కోలంగం. **సమాధి స్థితి** కోలంగ నిల్క.

సమాధి[3] **అగు/ సమాధి చెందు** కోలంగమగు. (మహాత్ములు మేను విడవడానికి 'సమాధి' అని పేరు)

సమానం (equal) సరిసాటి. **సమానత్వం** (equality) సరిసాటితనం. సా.మా. సరిసాటికం. **సమానభాగాలు** సరిసాటి వీట్లు. **సమాన భాగస్వాములు** సరిసాటి పాలివానులు. **సమాన భాగస్వామ్యం** సరిసాటి పాలివానికం.

సమానుఁడు సరిసాటి. సా.మా. ముక్కనబంటి. **సమానురాలు** సరిసాటి, సరిసాటిత.

సమాపన/ సమాప్తి ముగింపు. సా.మా. తీఱుదల, అవకం, ముగి, కానీవి.

సమాప్తం రెప్పం. సా.మా. ఐపడి. **సమాప్తం చేయు** ముగించు. సా.మా. తీర్చు, అవఁజేయు, కానిచ్చు.

సమాపకం ముగించరి. **సమాపక క్రియ** (finite verb) ముగించరి చైవు.

సమారాధన (mass feeding) తనుపం, తన్పం.

సమాలోచన (parley) కలావపారకం.

సమావేశం (a meeting/gathering in session) కలఁజేరం. సా.మా. ప్రోఁకం. **సమావేశమగు** (a meeting/ a gathering in session) కలఁజేరమగు. **సమావేశ తీర్మానం** (house resolution) కలఁజేరపు తీర్మానం. **సమావేశ భవనం** (meeting hall) కలఁజేర ప్రాకం. **సమావేశ స్థలం** (meeting venue) కలఁజేరపు చోటు. **సమావేశ వివరాలు** (minutes of the meeting) కలఁజేరపు లోరువులు.

సమాసం తోగు. **సమాస భూయిష్ఠం** తోగునింటం. సా.మా. తోగుకలగం.

సమాహారం (compendium/collection) మలారం.

సమాహితం, **సమాహితుఁడు**, **సమాహితురాలు** (attentive) టికమరి. **సమాహితత్వం** (attentive-ness) టికమరం.

సమితి (council) పరిగం. సా.మా. మావటం. **సమితి భేటీ/ సమావేశం** (council meeting) పరిగపు కలఁజేరం. **సమితి తీర్మానం** పరిగపు తీర్మానం.

సమిధ వేలిమికట్టె, వేల్మికట్టె. సా.మా. వేల్మియం.

సమీకరణం (mobilization) కూడంగటం. **సమీకరించు** (to mobilize) కూడఁగట్టు.

సమీకారి (mobilizer) కూడఁగట్టరి.

సమీక్ష (review) ఐఁగానిక. సా.మా. ఐఁగాంచిక. సమీక్షకుఁడు (reviewer) ఐఁగానరి. **సమీక్షణీయం** ఐఁగానల్వి.

సమీక్షించు (to review) ఐఁగాను. సా.మా. ఐఁగాంచు. **సమీక్షితం** ఐఁగానిదం సా.మా. ఐఁగాంచిదం.

సమీక్ష్యకారి ఐఁగానువు. సా.మా. ఐఁగాంచువు. **సమీక్ష్యకారిత్వం** ఐఁగానువరం. సా.మా. ఐఁగాంచువరం.

సమీపం (proximate) దగ్గర. సా.మా. దరి, అంకం, చెంగలి, చెంత, చేరిక, చేరువ, దాఁపు, తలవీడు, దాకలి, దాయి, పరగడ, పొంత(న్), మందట, మందల. **సమీపగతం (లో)** ఈలోఁగడ. **సమీప ప్రదేశం** దగ్గరి చోటు. **సమీప ప్రాంతం** దగ్గరి ఏఱువ. సా.మా. దగ్గరి పేర్చెలు. **సమీప బంధువు** దగ్గరి చుట్టం. **సమీప భవిష్యత్తు** దగ్గరి రాఁగలి.

సమీరణం చూ. మరువకం[1].

సముఖం పజ్జ. సా.మా. కురంగలి, మ్రోలు, మిహిమ్రోలు.

సముచ్చయం (మాటల మొత్తం ; వాక్యాల మొత్తం ; లేదా అటువంటి మొత్తాన్ని సూచించే మాట - 'మఱియు' వంటిది) అతాప.

సముదాయం (a complex or an arcade) కలబారు. సా.మా. పొలోము. **సముదాయ నిర్మాణం** కలబారు కట్టుబడి.

సముద్రం (the sea) కడలి. సా.మా. మున్నీరు, ప్రాయేఱు, నీరువామి, నీర్వామి. **సముద్ర ఆహారం** (sea-food) కడలి-తిండి. **సముద్ర ఉత్పత్తి** (marine product) కడలి సయారం. **సముద్ర జలాలు** కడలినీరు. **సముద్రజీవి** కడలీను. **సముద్రతీరం** (beach) కడలొడ్డు. సా.మా. ఏనాదం, వాగర్త, కరబైలు. **సముద్రపు దొంగ** (pirate) ఓడదొంగ. **సముద్ర ద్వీపం** కడలి నెడిమ. **సముద్ర నలఁత** కడలి (sea sickness) నలఁత. **సముద్ర నౌక** కడలోడ. **సముద్రపు నాచు** కడలినాచు. **సముద్రపు లోఁతు** కడల్లోఁతు. **సముద్ర వాణిజ్యం** (sea trade) ఓడంపుఁదేరం. సా.మా. కడలి కోలీవి. **సముద్ర యాత్రికుఁడు** (voyager) ఓడ తెర్లవాను. **సముద్ర యానం** (voyage) ఓడతెర్లం. **సముద్ర యుద్ధం** కడలిపోరు.

సముద్రాంత చూ. కచ్చుర.

సముద్రాంత చూ. కార్పాసి.

సముద్రియం (pertaining to the sea, marine) ప్రాయేటి.

సమున్నతం, **సమున్నతి** (sublime/ sublimity) బలుహెత్తరం.

సమున్నతుఁడు బలుహెత్తరుఁడు.

సమూలం (radical) దుమాలు. **సమూల పరివర్తన** (radical change) దుమాలు మార్పు. **సమూలవాదం** (radicalism) దుమాల్వాటు. **సమూలవాద ఉద్యమం** (radicalist movement) దుమాల్వాటు మేగలి. **సమూలవాద కార్యకర్త** (radical activist, radicalist worker) దుమాల్వాటు కెలసరి. **సమూలవాద నాయకుఁడు** దుమాల్వాటు పరికాను. **సమూలవాద కవి** (radicalist poet) దుమాల్వాటు పోహి. **సమూలవాద కవిత్వం** (radicalist poetry) దుమాల్వాటు పోహణం. **సమూలవాది** (radicalist) దుమాల్వాటి. **సమూలవాద తత్త్వశాస్త్రం** (radicalist philosophy/ doctrine) దుమాలు కాకడ, దుమాల్కాకడ. **సమూలవాద ధోరణి** (radicalist attitude) దుమాల్వాటు పోకడ. **సమూలవాద రచయిత** (radicalist poet) దుమాల్వాటు వ్రాతరి. **సమూలవాద వాతావరణం** (radicalist atmosphere) దుమాల్వాటు కరోలి. **సమూలవాద సంస్థ** (radicalist outfit/ organization) దుమాల్వాటు మైతి. **సమూలవాద సాహిత్యం** (radicalist literature) దుమాలు వ్రాయాది. **సమూల సంస్కరణ** (radical reform) దుమాలు సరిదీటు. **సమూల సంస్కరితం** (radically reformed) దుమాలు సరిదీటిదం. **సమూల సంస్కర్త** (radical reformer) దుమాలు సరిదీటరి.

సమూహం (group) గుంపు. సా.మా. అంట, అంటం, అట్ట, అట్టె, అట్టియ, అత్తం, అతం, ఉరువిడి, కూటువ, కూటువు, గమి, గంతు, గడ, గుమి, గొత్తు, చట్ట, జట్టు, జత్తు, తండ, తండా, తంపర, తలి, తుటుము, తుటుం, తుట్టె, తుట్టియ, తుఱి, తొట్టు, తొట్టువ, తెట్టె, తెట్టియ, దాటు, దిమ్ము, నుగ్గు, పఱ, పిండు, పిండరం, పిచ్చ, పుట్ట, పెక్కువ, ప్రెక్కువ, పెల్లు, పేటం, పైకం, పొట్టెం, పొదుక, ప్రోఁక, ప్రోఁగు, ప్రోవు, మంద, మూఁక, మేడెం, మేడియం, వగ, రొక్కం, లాటు, వీడు, సంచు.

సమృద్ధి (abundance, preponderance) పెల్లు. సా.మా. పెల్లిదం, పెక్కువ, ప్రెక్కువ, పేరామని, అవారి, అవ్వారి.

సమృద్ధికాలం/ సమృద్ధియుగం (age of plenty and prosperity) పేరామని.

సమ్మతి (consent, assent) ఒప్పుదల. సా.మా. ఒల్లకం, మైవడి, సరాటం, సరియాటం, వల్లాటం. **సమ్మతించు** ఒప్పుకొను. సా.మా మైతెంచు.

సమ్మర్దం (rush) కిటకిట. సా.మా. త్రొక్కిడి, కిటారం.

సమ్మిళితం (combined) కలివిడి. సా.మా. బెరయిదం, బెరైదం.

సమ్మేళనం (combo/ combination) కలయిక. సా.మా. బెరయిక. బెరైక.

సమ్మేళించు (to combine) కలియు, కలుపు. సా.మా. బెరయించు, బెరయు.

సమ్రాట్టు చూ. చక్రవర్తి.

సరంగు ఓడంగి.

సరంజామా (toolkit) కలింబారు. సా.మా. ఎస్తలిగం.

గమనిక :- పై రెండూ తెలుఁగు కావు.

సరఫరా (supply) పార్నంపు. **సరఫరా చేయు** పార్నంపు. **సరఫరాదారు** (supplier) పార్నంపరి. **సరఫరాలు** (supplies) పార్నంపులు. **సరఫరాసంస్థ** (supplying company) పార్నంపోరు. **సరఫరా అయిన** పార్నంపిద-. **సరఫరా చేయఁదగ్గది** పార్నంపలవి.

సరసం మగచైవు. **సరసమాడు** (తన భార్యతో/ భర్తతో) చెర్లాడు.

సరసమాడు (బయటివారితో - to flirt) పైయాడు. (భావార్థకం) పైయాట.

సరస సల్లాపాలు ఏలాటాలు.

సరస్సు (lake) మడుగు. సా.మా. వెంచ.

సరస్వతి/ సరస్వతీదేవి చదువుల తల్లి. సా.మా. చదువులమ్మ, చదువుల జేజి, చదువుల దుండి.

సరస్వతీ కటాక్షం చదువుల తల్లి కడగంటి చూపు. **సరస్వతీపూజ** చదువుల తల్లి కైసల్పన.

సరళ చూ. త్రిపుట.

సరళం[1] (simple, liberal) ఉలక. సా.మా. లేసు.

సరళం[2] అవఘళపు చెట్టు. సా.మా. సరళపు చెట్టు.

సరళీకరణ (simplifucation, liberalization) లేసింపు.

సరళీకరించు (to simplify to liberal-ize) లేసించు.

సరళీకృతం (simplified, liberali-zed) లేసిదం.

సరళీస్వరం (music notes – solfa – స, రి, గ, మ, ప, ద, ని లలో ఏదైనా) ఏరూలం.

సరీసృపం (reptile or dinosaur) బోరుబల్లి. సా.మా. బోర్బల్లి.

సరిహద్దు (frontier, border) ఎల్ల. సా.మా. గిరి, బరి, మేర, అణి, అఱి, ఆణి, ఉగ్గుడు, ఏపరి, ఏపిరి, గరిగంటి, నరి, వఱ, మందల. (సమాసంలో పూర్వావయవంగా ఎల్లందు- ఎలందు-).

సరిహద్దు కాపలా (border policing) ఎల్లల కాపలా/ కావలి. **సరిహద్దు గీత** ఎల్లందు గీత. **సరిహద్దు జిల్లా** ఎల్లందు వంటెం/ వంటియం. **సరిహద్దు దేశం** ఎల్లందు సీమ. **సరిహద్దు బలగం** ఎల్లందు ఎటప్రోగు. **సరిహద్దు రాష్ట్రం** ఎల్లందు లోనాడు. **సరిహద్దుల భద్రత** (border security) ఎల్లందు పైలం. **సరిహద్దు భద్రతాదళం** (border security force) ఎల్లందు పైలపు దండు. **సరిహద్దు భద్రతాదళ సిబ్బంది** (border security personnel) ఎల్లందు పైలపు లెంకవాను.

సరిహద్దులలో/ సరిహద్దుల తాలూకు ఎల్లందు.

సరూపం (uniform) ఆయికానువు. **సరూపత్వం** (uniformity) ఆయికానువరం.

సరూపమైనవి, సరూపమైనవారు ఆయికానువరులు.

సర్కారు దొర, (పక్షాంతరంలో) దొరతనం. **సర్కారీ** దొరతనం వారి. సా.మా. దొరతనపు, దొరతనాప.

సర్జ వృక్షం[1] చూ. పీతసాలం.

సర్జ వృక్షం[2] (Morinda pubescens) మద్దిచెట్టు.

సర్దారు పడాలు, పడాల్.

సర్పిలం (spiral) గింగిరం.

సర్వజ్ఞత ఎల్తెలివరం. **సర్వజ్ఞుఁడు** ఎల్తెలి.

సర్వతోభద్ర[1] (Gmelina arborea) గుమ్ముడు చెట్టు. చూ. గంభారి.

సర్వతోభద్రం[2] చూ. నింబవృక్షం.

సర్వతోముఖం ఎలవాటం. **సర్వతోముఖప్రతిభాశాలి** ఎలవాట(పు) వలంతి. **సర్వతోముఖ వ్యాప్తి** ఎలవాట ప్రాఁకిడి.

సర్వత్ర/ సర్వేసర్వత్రా ఎల్లెడల(న్). సా.మా. ఎల్లెడ(న్).

సర్వదా ఎల్లప్పుడూ. సా.మా. ఎప్పుడూ, అప్పసం.

సర్వధా అన్నిందాల, అన్నిందాలా.

సర్వభక్షకం (omnivore) ఎలఁదీను. **సర్వభక్షక-** (omnivorous) ఎలఁదీను-.

సర్వభక్షకత్వం (omnivory) ఎలఁదిండి. సా.మా. ఎలఁదీనుతనం.

సర్వభక్షకుఁడు (omnivore) ఎలఁదీను.

సర్వభక్షణ (omnivory) ఎలదిండి.

సర్వం మొత్తం. సా.మా. అన్నీ, ఎల్ల, ఎల్లా, అంతా, సబ్బండు.

సర్వవ్యాపకత ఎలఁబ్రాఁకిడి. సా.మా. ఎలఁబర్వకం.

సర్వ వ్యాపి (all–pervasive) ఎలఁబ్రాఁకువు. సా.మా. ఎలఁబర్వరి.

సర్వశక్తిమంతుఁడు (omni–potent) ఎలబ్రోమి. సా.మా. ఎలబ్రోమువాను. **సర్వశక్తిమంతురాలు** ఎలబ్రోమిత. సా.మా. ఎలబ్రోమురాలు.

సర్వశక్తిమత్త్వం (omnipotence) ఎలబ్రోమికం.

సర్వసంగ పరిత్యాగం అన్నీఁగరం.

సర్వసంగ పరిత్యాగి అన్నీఁగరి.

సర్వసన్నద్ధం కట్టాయితం.

సర్వస్య శరణాగతి ఎలనీడ-వేఁడిక.

సర్వస్యశరణాగతుఁడు ఎలనీడ-వేఁడరి. **సర్వస్యశరణాగతురాలు** ఎలనీడ-వేఁడరి, ఎలనీడ-వేఁడరిత

సర్వస్వం (compendium) కలమోఁపం. సా.మా. మొత్తం, టోకు, త్రెబిక, తెబిక, తెట్టెం, నుతి. **సర్వస్వ సమర్పణ** మొత్తపు కైంపు.

సర్వానుభూతి చూ. త్రిపుట.

సర్వేశ్వరి ఎలదుండి. సా.మా. ఎలజేజి,

సర్వేశ్వరుఁడు త్రెటిటేఁడు. సా.మా. ఎల్లేలు, ఎల్లేలిక, ఎల్లెకిమీఁడు, ఎల తారివాను, ఎల్లదొర.

సలహా (advice) చేఁబల్కు. **సలహాదారు** (advisor) చేఁబల్కరి. **సలహామండలి** (advisory council) చేఁబల్కు పరిగం. **సలహాసంస్థ** (consultancy) చేఁబల్కరం.

సలామ్ బొమఁగేలు, బొమంగేలు.

సల్లాపాలు అచ్చికనచ్చికలు.

సవాలు (challenge) కుఱుసర్పు. సా.మా. కుఱుసఱపు. **సవాలు చేయఁదగనిది** (unchallengeable) కుఱుసర్పరిది. **సవాలు చేయఁదగినిది** (challengeable) కుఱుసర్పలవి. **సవాలు చేయఁబడినది** కుఱుసర్చిదం. సా.మా. కుఱుసఱచిదం. **సవాలు చేయు** (to challenge) కుఱుసర్చు. సా.మా. కుఱుసఱచు. **సవాలు చేయువాఁడు** (challenger) కుఱుసర్పరి.

సవ్యం వాటం. **సవ్యమార్గం** వాటపు దారి.

సవ్యాపసవ్యాలు వాట-పెడవాటాలు.

సశక్తం బ్రోమి. **సశక్తం చేయఁబడిన** బ్రోమిదం. **సశక్తం చేయు/ సశక్తపఱచు** (to enable) బ్రోమించు. **సశక్తుఁడు** బ్రోమి. **సశక్తురాలు** బ్రోమిత. **సశక్తత** బ్రోమికం.

(వ్యతిరేకార్థకాలు : అశక్తం = అకబ్రోమి ; అశక్తం చేయు = అకబ్రోమించు).

సస్యశ్యామలం పంటపచ్చన. **సస్యశ్యామల దేశం** పాడి-పంటల పచ్చని సీమ.

సస్యసంవరం (Morinda pubescens) మద్దిచెట్టు.

సహ చూ. కాకముద్గ.

సహకరించు (to cooperate) తోడ్పడు.

సహకారం (cooperation) తోడ్పాటు. **సహకార ధోరణి** (cooperative mood/ spirit) తోడ్పాటు వాల్కం. **సహకార సంస్థ** (cooperative body) తోడ్పాటు మైతి.

సహకారాత్మకం/ సహకారి (cooperative) తోడ్పాటువ.

సహగమనం సాగుమానం. సా.మా. మెయిసమత, మైసమత.

సహచరి తోఁడురాలు, వెన్నంటిత. **సహచరి**, **సహచరుఁడు** (companion) తోడిక. సా.మా. తోఁడుపోక, తోఁడుపోవరి, తోఁడువాను, వెన్నంటువు.

సహజం/ సహజ సిద్ధం (natural) తనకం, తనకపు. సా.మా. ఆలుటి, ఆల్టి, పుట్టుసరి. **సహజకవి** తనకపోహి. **సహజజ్ఞానం** (instinct) పుట్రేఁపు. **సహజత్వం** తనకం. **సహజ పాండిత్యం** తనకపు గర్మి. **సహజ రూపం** తనక కానువు. **సహజ సౌందర్యం** తనక సోయగం. **సహజస్థితి** తొంటి నిల్క. సా.మా. తొల్లింటి నిల్క.

సహజాకృతి తనక మైగిరి.

సహజాతం (instinct) పుట్రేఁపు. **సహజాతపరం** (in--stinctual) పుట్రేఁపటి.

సహధర్మచర్యం మెయిఁబాటి, మెయిఁబాటికం. **సహధర్మచారిణి** మెయిఁబాటిత.

సహనం (tolerance) ఓర్పు. సా.మా. ఓరుపు, ఓపిక, ఓపు, ఓరిమి, ఓర్మి, తాలిమి, తాల్మి, తాళ్మి, తాళిక, తట్టుకోలు, సైఁపు, సైరణ, సైరింపు. **సహనపరుఁడు/ సహనశీలి/సహనశీలుఁడు/సహిష్ణువు** (tolerant) ఓర్మివాను. సా.మా. ఓర్చువు, సైరణకాను, **సహనశీలురాలు** ఓర్మిత, తాల్మిత.

సహకారం (Mangifera indica – మంచి తావిని వెదఁజల్లే) తియ్యమామిడిచెట్టు.

సహపాఠి (classmate) మైనేరువాను, మైనేర్వాను. సా.మా. మెయినేరువాను.

సహవాసం మెయిఁగాఁపం. సా.మా. మైఁగాపం, తోఁగాఁపం. **సహవాస దోషం** మెయిఁగాఁప(పు) నెరసు. **సహవాసి** మెయిఁగాఁపి. సా.మా. తోఁగాఁపి.

సహస్రనామావళి వేయిపేరాది. సా.మా. వేపేరాది.

సహాధ్యాయుఁడు/ సహాధ్యాయి చూ. సహపాఠి.

సహాయం (help) బాసట. సా.మా. జోక, నెరవు.

సహాయం చేయు బాసట ఇచ్చు/ అందించు. **సహాయకం/ సహాయకారి/ సహాయకుఁడు** బాసటకాను. సా.మా. బాసటి. **సహాయ నిరాకరణ** (non-cooperation) బాసట పచారణ. **సహాయ నిరాకరణోద్యమం** బాసట పచారణ మేహలి. **సహాయ సహకారాలు** చేయూత-బాసటలు. సా.మా. ఊత-బాసటలు.

సహావృక్షం (Barleria longiflora) పిన్నగోరింట చెట్టు.

సహించు (to tolerate, to bear) ఓర్చు. సా.మా. ఓపు, తాళు, తట్టుకొను, దనుకు, సైఁచు, సైరించు.

గమనిక :- సైఁచు, సైఁపు తెలుఁగు కాకపోవచ్చు.

సహితం (accompanied/ flanked – సమేతం) కలిదం.

సహృదయం/ సహృదయత/ సహృదయత్వం ఔగందన.

సహృదయుఁడు ఔగందని. **సహృదయురాలు** ఔగందని, ఔగందనిత.

గమనిక: 'సహృదయం' అనే మాటకి అసలైన అర్థం 'తన వంటి మనసు' అని. కాని తెలుఁగులో ఇది 'మంచి మనసు' అనే అర్థంలో వాడఁబడుతోంది. ఇక్కడ తెలుఁగు వాడుకనే అనుసరించడం జరిగింది.

సహేతుకం (rational/ reasonable) కతమరి. సా. మా. కతమారి.

సా

సాంకర్యం (hybridization) చూ. సంకరం. **సాంకర్య దోషం** కంగాళి నెరసు.

సాంగత్యం, **సాంగత్యదోషం** చూ. సహవాసం.

సాంగోపాంగం వీటి-బైవీటి.

సాంత్వన ఓదార్పు. సా.మా. ఊఱట, కన్నుసుము, పజ్జరం, పజ్జరింపు.

సాంద్రం (thick/ viscose) చిక్క, చిక్కని. సా.మా. ఈఱం, ఈఱమి, కద్దుము, క్రుక్కిదం, గద్దఱి, జుజురు, జొంపం, జొబ్బిలం, తంపం, దప్పం, దళం, పొంపిరి, మొల్లం. **సాంద్రత** (viscosity) చిక్కదనం. సా.మా. దట్టం, పొంపిరి, మొల్లమి.

సాంసారికం సమోడాప. **సాంసారిక చింత** సమోడపు వగ(పు), సమోడ వగ. **సాంసారిక బాధలు** సమోడపు కడగండ్లు.

సాకారం నిక్కానువు. **సాకారం చేయు** (to materialize) నిక్కానువించు. **సాకారమగు** (to materialize) నిక్కానువిల్లు.

సాకారుఁడు, **సాకారురాలు** నిక్కానువ.

సాక్షాత్కరించు ఎటారిల్లు. సా.మా. ఎదుటిల్లు.

సాక్షాత్కారం ఎటారం. సా.మా. ఎటారిలిక. ఎదుటిలిక.

సాక్షాత్కృతం ఎటారు. సా.మా. ఎటారిదం.

సాక్షి (witness) కరివాను. **సాక్షిసంతకం** కరివాను సంతకం.

సాక్ష్యం (witness) కరీవి. సా.మా. కరివల్కు. **సాక్ష్యం చెప్పు** కరివల్కు.

సాత్త్వికం, **సాత్త్వికుఁడు**, **సాత్త్వికురాలు** మెదాక. **సాత్త్విక ప్రకృతి/ సాత్త్విక స్వభావం** మెదాకం. **సాత్త్విక భావం** మెదాక మెదలం.

సాత్త్వికాలోచనలు మెదాక తలఁపులు.

సాత్త్వికాహారం మెదాక తిండి.

సాదకం చూ. ఆదరువు.

సాదరం నెమ్మిటి. **సాదర స్వాగతం** నెమ్మిటి మేల్రాక.

సాదరాహ్వానం నెమ్మిటి రాఁజీరిక.

సాదా/ సాదా-సీదా ఎలవంచి.

సాదృశ్యం (simile, comparison) పోలిక. సా.మా. ఉద్ది, సాటికం, ఎనరాక.

సాధక బాధకాలు ఇబ్బంది-సబ్బందులు

సాధకుఁడు[1] (practitioner - అభ్యసించేవాఁడనే అర్థంలో) జితపాటి.

సాధకుఁడు[2] (go-getter – కార్యసాధకుఁడనే అర్థం లో) గుఱిగోటరి. సా.మా. నెఱవేర్చువు, నెఱవేర్పరి, ఐంచరి.

సాధనం (instrument/ implement/ gadget) ఎస్తలి. సా.మా. పనిముట్టు, పనిమూటు, పనిమటం, కొఱముట్టు, కొఱమూటు.

సాధన (practice) సంసల్పన, సంసల్పు. **సాధన చేయు** (to practise) సంసల్పు. **సాధన సంపత్తి/ సాధన సామగ్రి** కలింబారు.

సాధారణం (common, ordinary) తందరుసు. సా. మా. ఎలవంచి, కెంగ్రేవటి. **సాధారణత్వం** తందరుసు-తనం. సా.మా. ఎలవంచికం, ఎలవంచితనం.

గమనిక :- 'సాధారణం' అనే అర్థంలో చాలా విఱివిగా వాడుక లో ఉన్న 'మామూలు' తెలుఁగు కాదు.

సాధారణుఁడు తందరుసరి. సా.మా. ఎలవంచి, ఎలవం-చివాను, కెంగ్రేవటి, కెంగ్రేవరి. **సాధారణురాలు** తంద-రుసురాలు. సా.మా. ఎలవంచిత, కెంగ్రేవతి, కెంగ్రేవెత.

సాధించు[1] (to achieve) గుఱిగోటు. సా.మా. నిగ్గించు, నెఱవేర్చు, అయించు, ఐంచు.

సాధించు[2] (మాటలతో వేధించు) దెప్పు. సా.మా. వాఱడించు. **సాధింపులు** దెప్పులు. సా.మా. వాఱళ్ళు.

సాధికారం చేఁగలి. **సాధికారత** (empowerment) చేఁ గలికం. **సాధికారంచేయు** (to empower) చేఁగలించు. **సాధికారి** (empowered one) చేఁగలివాను.

సాధువు[1] (నిర్దుష్టమైన మఱియు వ్యాకరణానుసారమైన పదప్రయోగం అనే అర్థంలో) సరి.

సాధువు[2] (సన్యాసి అనే అర్థంలో) ససువు. సా.మా. సరి-వాను, సరీను.

గమనిక : తెలుఁగులో ससि' అంటే 'బాగున్న' అని అర్థం. దాని రూపాంతరం ससువు.

సాధ్యం (possible/ feasible) వీలు. సా.మా. ఐతి, అయితి.

సాధ్యాసాధ్యాలు ఔఁగాములు.

సాధ్వి సరిత. సా.మా. సరాలు.

సాధ్వీమణి సరితల మిన్న.

సానువు (కొండ మీఁది చదునైన చోటు) నెత్తం. సా.మా. డెప్ప, డెప్పం, డేప, డేపం.

సానుకూలం (positive) వంటు. **సానుకూల పరిణామం** వంటు ఎసమారిక. **సానుకూల భావనలు** వంటు మెద-లాలు. **సానుకూల స్పందన** వంటు క్రాలిక. (వ్యతిరేకార్థ-కానికి చూ. ప్రతీపం).

సాన్నిధ్యం చూ. సన్నిధానం.

సాన్నిహిత్యం చూ. ఆప్తత.

సానుకూలం (positive), **సానుకూలత** (positivi-ty) ఒడసరం. సా.మా. వంటు. (వ్యతిరేకార్థకం పెడ-సరం = ప్రతీపత - negative/ negativity)

సానుభూతిపరం (sympathetic) మెయివాల్కాప. **సానుభూతి** (sympathy) మెయివాల్కం. సామా. మై-వాల్కం. **సానుభూతిపరుఁడు** (sympathizer) మెయి-వాల్కరి. సా.మా. మైవాల్కరి.

సాపు[1] (సాఫ్) చేయు (శుభ్రం చేయు అనే అర్థంలో) ఒబ్బిడి చేయు.

సాపు[2] (సాఫ్) చేయు చదును చేయు. (పక్షాంతరం-లో) సా.మా. వంకర తీయు.

సాపేక్షం[1] (relative) చోవైని. సాపేక్షత (relativity) చోవైనికం. **సాపేక్షతా సిద్ధాంతం** (theory of rela-

tivity) చోవైనిక(పు) కడఁదేల్మి. **సాపేక్షతా సిద్ధాంతకర్త** (theory of relativity) చోవైనిక(పు) కడఁదేల్మి-కాను.

సాపేక్షం[2] (requiring = అపేక్షించేది, కోరుకునేది, అవసరమైనది) అక్కఱి. (ఉదా: గురుసాపేక్షం = గురువు అవసరమైన విద్య = కాంచువక్కఱి).

సాఫల్యం పండరం.

సాఫీ (smooth అనే అర్థంలో) చులాకు. సా.మా. సవరు.

సాఫ్టువేరు నెంతాది. **సాఫ్టువేర్ ఎంజినీర్** నెంతాది మర-కాను. సా.మా. నెంతాదికాను.

సామంతరాజు/ సామంతుఁడు (vassal) అరిగాఁపు.

సామగ్రి/ సామాను ఉరువాది. సా.మా. ఉరవాది.

సామ-దాన-భేద-దండోపాయాలు (రాజనీతిలో) ఇంచర మీవి-తంపు-తాఁపులు.

సామరస్యం (harmony) ఒద్దిక. సా.మా. సరిపాటు, సరిపడిక. సర్దుకోలు. **సామరస్య ధోరణి** ఒద్దిక వాల్కం. **సామరస్య పూరితం** (harmonious) ఒద్దికనింటం. **సామరస్య వాతావరణం** ఒద్దికనిండు కరోలి. **సామరస్య వాక్యాలు/ వచనాలు** ఒద్దిక మాటలు.

సామర్థ్యం (capacity) చాల్బాటు. సా.మా. పటుకలి, పట్టుకలి.

సామాజికం (social) కూటాప. **సామాజిక ఆస్తులు** కూటాప ఆస్తులు. **సామాజిక ఉద్యమం** కూటాప మేహలి. **సామాజిక కార్యకలాపాలు** కూటాప పనిమారాలు. **సామాజిక ప్రయోజనం** కూటాప మేల్తనం. **సామాజిక సందేశం** కూటాప వేగు. **సామాజిక భవనం** కూటాప సపారం. **సామాజిక లక్ష్యం** కూటాప లెప్పం. **సామాజిక వర్గం** పరివీటు. **సామాజికవాదం** (socialism) కూటవాటం. **సామాజికవాద దేశం** (socialist country) కూటవాటి సీమ. **సామాజికవాద వ్యవస్థ** (socialist setup) కూటవాటి అమరం. **సామాజికవాది** (socialist) కూటవాటి. **సామాజిక వ్యవస్థలు** కూటాప అమరాలు. **సామాజిక సంబంధాలు** కూటాప తౌలాలు. **సామాజిక సంక్రమణం** (community transmission – of a disease) గుమిసోఁకిడి. **సామాజిక సంస్థ** కూటాప మైతి. **సామాజిక స్పృహ** కూటాప తెప్పఱం.

సామాజికుఁడు కూటవాను.

సామాను ఉరవాది.

సామాన్య/ సామాన్యనాయిక (అలంకారశాస్త్రంలో) ఎలవంచిక.

సామాన్యం, **సామాన్యత్వం**, **సామాన్యుఁడు**, **సామాన్యురాలు** చూ. సాధారణం.

సాముద్రికం/ సాముద్రికశాస్త్రం చేగీతరం. సాముద్రిక శాస్త్ర వేత్త చేగీతరి.

సామూహికం (mass– collective, groupish) గుమికోలు. (ఈ అర్థంలో ఎసవాడే ఉపసర్గ పొలో-)

సామూహిక ఆత్మహత్య (mass suicide) గుమికోలు తాదోరు. **సామూహిక దాడి** (collective assault) పొలోదాడి. **సామూహిక భోజనాలు** పొలో-మెసవాలు. **సామూహిక మానభంగం** (gang–rape) పొలో-చెఱపం. **సామూహిక వివాహాలు** (mass weddings) పొలోమనువులు. **సామూహిక హత్య** (gang murder) పొలోక్రమి.

సామోపాయం (రాజనీతిలో - చతుర్విధ ఉపాయాల్లో ఒకటి) ఇంచరం. సా.మా. ఇంచర(పు) వెరవు.

సామ్యం చూ. సాదృశ్యం.

సామ్యవాదం (socialism) చూ. సామాజికవాదం.

సామ్రాజ్యం (empire) పేరుమన్నియం. సా.మా. పేర్మన్నియం, పేరు మన్యం, పేర్మన్యం, బోరుమన్నియం, బోర్మన్నియం, బోర్మన్యం, గోపాణియం, రాజేనికం. **సామ్రాజ్య పరిధి** పేరుమన్య(పు) మేర. **సామ్రాజ్య పాలన** పేరుమన్నియ(పు) ఏల్పడి. **సామ్రాజ్య పాలకుఁడు** పేరుమన్య(పు) ఏలిక. **సామ్రాజ్యవాదం** పేర్మన్యవాటు. **సామ్రాజ్యవాద శక్తి** పేర్మన్యవాటి బ్రోము. **సామ్రాజ్యవాది** పేర్మన్యవాటి. **సామ్రాజ్య విస్తరణ** పేరుమన్య(పు) విజివింపు. **సామ్రాజ్య సంబంధి** (imperial) పేరుమన్యాప. **సామ్రాజ్య స్థాపన** పేరుమన్య(పు) నెలకొల్పన, **సామ్రాజ్య స్థాపకుఁడు** పేరుమన్య(పు) నెలకొల్పరి.

సాయంకాలం (evening) మాఁపు. సా.మా. ప్రొద్దుక్రుంకుడు, ప్రొద్దువాలిక. **సాయంకాల ఆరాధన** మాఁపటి మెయిసల్పన. **సాయంకాల కార్యక్రమం** మాఁపటి కానాటం. **సాయంకాల తరగతులు** మాఁపటి తరఁగదులు. **సాయంకాల పత్రిక** మాఁపటి తరాంకు. **సాయంకాల పూజ** మాఁపటి కైసల్పు. **సాయంకాల ప్రసంగం** మాఁపటి వాకోలు. **సాయంకాల ప్రార్థన** మాఁపటి వేఁడికోలు. **సాయంకాలభజన** మాఁపటి కేల్తాటు. **సాయంకాల వాతావరణం** మాఁపటి కరోలి. **సాయంకాల షికారు** మాఁపటి వయ్యాళి. సా.మా. మాఁపటి నడక. **సాయంకాల సంచిక** మాఁపటి సంచిక. **సాయంకాల సమావేశం** మాఁపటి కలఁజేరం. **సాయంకాల సెషన్** మాఁపటి కూర్చోలు. **సాయంకాల సేవ** మాఁపటి వరవ.

సాయుజ్యం మెయిమనిక. సా.మా. మైమనిక.

సారథి (charioteer) వార్పి. **సారథ్యం** వార్పం. సా.మా. వార్పికం.

సారం (pith) చేవం. సా.మా. గంజరం, పస, అసరు, సావి.

సారసపక్షి బెగ్గురు పులుగు.

సారాంశం (gist/abstract) ఎగ్గుర్తు. సా.మా. చేవిక.

సారస్యం నెఱిహ. సా.మా. నెఱిహాతికం.

సారస్వతం వ్రాయాది. (సమాస రూపాలకై చూ. సాహిత్యం)

సారా/ సారాయి (liquor) చూ. మద్యం. **సారా కాంట్రాక్టరు** త్రాగుడు పూఁటకాఁపు. **సారాసీసా** త్రాగుడు ఇసపాయి. **సారా(యి) ప్యాకెట్టు** త్రాగుడు పొట్లం. **సారా(యి) దుకాణం** త్రాగుడు కొట్టు. సా.మా. త్రాగుడు పసారం.

సారూప్యం (uniformity) ఆయికానువరం.

సార్థకం నిలుపేరి. సా.మా. నిల్పేరి. **సార్థకత** నిలుపేరితనం, నిల్పేరితనం, నిలుపేరికం, నిల్పేరికం.

సార్థవాహం చనుప. సా.మా. బిడారు. **సార్థవాహకుఁడు** చనుపరి. సా.మా. బిడారి.

సార్వకాలికం/ సార్వకాలీనం (all-time) ఎలకారిటి.

సార్వజనీనం (universal) ఎలపరీని. సా.మా. ఎల్పరీని.

సార్వదేశీయం/ సార్వదేశ్యం ఎలనాటి.

సార్వయుగీనం ఎల్లెడాతి. సా.మా. ఎలసావిటి.

సార్వభౌమత/ సార్వభౌమత్వం (sovereign) ఎనమణ్యం. **సార్వభౌమ దేశం** (sovereign nation) ఎనమణ్య(పు) సీమ. **సార్వభౌమ పరిపాలకుఁడు** (sovereign ruler) ఎనమణ్యపు ఏలిక.

సార్వభౌమాధికారం (sovereign authority) ఎనమణ్య పెత్తనం.

సార్వభౌముఁడు (sovereign) ఎనమణ్యవాను.

సాలగ్రామం కోఁగల్లు. సా.మా. కోగుండు.

సాలగ్రావార్చన కోఁగంటి కైసల్పు.

సాలపర్ణి చూ. అంశుమతీవృక్షం.

సాలవృక్షం[1] (the Saltree OR *Shorea robusta*) గుగ్గిలపు చెట్టు. సా.మా. ఇనుమద్ది చెట్టు, జాలరి చెట్టు.

సాలవృక్షం[2] (Morinda pubescens) మద్దిచెట్టు.

సాలీనా ఏటా.

సాలోక్యం ఆయొలవరం.

సావధానం (attention) సైలం. **సావధాన కాముకత** (attention–seeking) సైలకోర్కి **సావధాన కాముకుఁడు**, **సావధాన కాముకురాలు** (attention–seeker) సైలకోరువు **సావధాన భంగం** (disturbance) సైలంపాడు.

సావధానాన్ని భంగం చేయు సైలంపాడు చేయు.

సావధానుఁడు (attentive) సైలమరి.

సావాసం సావాసగాఁడు/ సావాసి సావాస దోషం చూ. సహవాసం.

సాహసం (adventure) తెగువ. సా.మా. తెంపు, తెగింపు, చేతాఁకు. **సాహస కృత్యం** తెంపరి పని. సా.మా. తెంపరి చేత. **సాహస బాలిక** తెంపరి పిల్ల. సా.మా. తెంపరి పైది. **సాహస బాలుఁడు** తెంపరి కుఱ్ఱ. సా.మా. తెంపరి పైద. **సాహస యాత్ర** తెంపేక. సా.మా. తెంపేఁకువ. **సాహసి / సాహసికుఁడు** (adventurer) తెంపరి.

సాహితి/ సాహిత్యం (literature) వ్రాయాది. సా.మా. సతుకం. **సాహిత్య అకాడమి** సతుక గఱువాది. **సాహిత్య కళాశాల/ సాహిత్య పాఠశాల** వ్రాయాది బడి. సా.మా. సతుక పల్లెకూటం. **సాహిత్యకారుఁడు** వ్రాయాదికాను. **సాహిత్య కార్యకలాపం** వ్రాయాది పనిమారం. **సాహిత్య కార్యక్రమం** వ్రాయాది కానాటం. **సాహిత్య కృషీవలుఁడు** వ్రాయాది పాటుకాను. **సాహిత్య గ్రంథం/సాహిత్య పుస్తకం** వ్రాయాది నోలు. **సాహిత్యగౌరవం** వ్రాయాది పేఱిమి. **సాహిత్య ఘనత** వ్రాయాది మిహిదనం. **సాహిత్య చరిత్ర** వ్రాయాది జరిమి. **సాహిత్య చరిత్రకారుఁడు** వ్రాయాది జరిమికాను. **సాహిత్యచర్చ** వ్రాయాది ఒఱపాట. సా.మా. వ్రాయాది కలసఱం. **సాహిత్య చర్చాకారుఁడు** వ్రాయాది ఒఱపాటరి. **సాహిత్యజ్ఞానం** వ్రాయాది తెలివిడి. **సాహిత్య దృక్కోణం/ సాహిత్యదృక్పథం** వ్రాయాది కను-రోక. **సాహిత్యదృష్టి** వ్రాయాది చూపు. **సాహిత్య నిర్వ-చనం** వ్రాయాది నిఱువల్కు. **సాహిత్య పట్టా** వ్రాయాది తై-మాంకు. **సాహిత్య పత్రిక** వ్రాయాది తరాంకు. **సాహిత్య పరిశీలన/ సాహిత్య అనుశీలన** వ్రాయాది తేఱిచూడ్కి. **సాహిత్యపరం/ సాహిత్య సంబంధి** సతుకాప. **సాహిత్య పరిభాష/ సాహిత్య భాష** సతుక వివాయరం. **సాహిత్య పరిశోధన** వ్రాయాది నెమకు. సా.మా. వ్రాయాది నెమ-కాటం. **సాహిత్య పరిశోధకుఁడు** వ్రాయాది నెమకారి. **సాహిత్యపాఠం** వ్రాయాది నేర్మి. **సాహిత్య పాఠకుఁడు** వ్రా-యాది చదువరి. **సాహిత్య ప్రక్రియ** వ్రాయాది ఔనోజ. **సాహిత్యప్రచురణ** వ్రాయాది వెల్వరణ. సా.మా. వ్రాయాది వెల్వఱింపు. **సాహిత్య ప్రభావం** వ్రాయాది హత్తరం. సా. మా. వ్రాయాది అచ్చుపాటు. **సాహిత్య ప్రయోజనం** వ్రాయాది మేల్తనం. సా.మా. వ్రాయాది పొంటియం. **సాహిత్యపోషకుఁడు** వ్రాయాది ప్రోదికాను. **సాహిత్య పోషణ** వ్రాయాది ప్రోదింపు. **సాహిత్య బోధకుఁడు**, **సాహిత్య బోధకురాలు** వ్రాయాది దరివల్కరి. **సాహిత్య బోధన** వ్రాయాది దరివల్కు. **సాహిత్య మథనం** వ్రాయాది తఱపం. **సాహిత్య మథనుఁడు** వ్రాయాది తఱవరి. **సాహిత్య మర్యాదలు** వ్రాయాది మేరికలు. **సాహిత్య సంప్ర-దాయాలు** సతుక ప్రానోజలు. సా.మా. వ్రాయాది గరు-

సులు. **సాహిత్య రచన** సతుక సంతరణ. **సాహిత్య లక్ష్యం** వ్రాయాది లెప్పం. **సాహిత్య లోకం** వ్రాయాది కానసం. సా.మా. సతుకానసం. **సాహిత్య వాదోపవాదాలు** వ్రాయాది వావాటులు. **సాహిత్య వాసన** వ్రాయాది పారువ. సా.మా. వ్రాయాది లోఁజందం. **సాహిత్య విద్య** వ్రాయాది నేర్మి. **సాహిత్యవిద్యార్థి** వ్రాయాది నేరువాను. **సాహిత్య విభాగం** వ్రాయాది బైవీటు. **సాహిత్య విమర్శ(న)** వ్రాయాది మెండీట. **సాహిత్య విమర్శకుఁడు** వ్రాయాది మెండీటరి. **సాహిత్య విమర్శన గ్రంథం** వ్రాయాది మెండీటాంకం. **సాహిత్య విలువలు** వ్రాయాది విలువలు. **సాహిత్య వ్యాసం** వ్రాయాది ఉరవం. **సాహిత్య విశ్లేషణ** వ్రాయాది విరలింపు. **సాహిత్య విశ్లేషకుఁడు** వ్రాయాది విరలింపరి. **సాహిత్య వ్యాసంగం** వ్రాయాది లోలాయం. **సాహిత్యశాఖ** వ్రాయాదిలేట. **సాహిత్యశాస్త్రాలు** వ్రాయాది కట్టకాలు. **సాహిత్యశిక్షణ** వ్రాయాది నేర్పకం. **సాహిత్య శిక్షకుఁడు** వ్రాయాది నేర్పరి. **సాహిత్య శిక్షితుఁడు** వ్రాయాది నేర్పిదుఁడు. **సాహిత్యశిబిరం** వ్రాయాది గుడారం. **సాహిత్య సంస్థ** వ్రాయాది మైతి. **సాహిత్య సంపద** వ్రాయాది కలిమి. **సాహిత్య సదస్సు/ గోష్ఠి** వ్రాయాది కలాటం. **సాహిత్యసభ** వ్రాయాది ఓలగం. **సాహిత్య సమాలోచన** వ్రాయాది కలావపారకం. **సాహిత్య సమీక్ష** వ్రాయాది ఐఁగానిక. **సాహిత్యసాధకుఁడు** వ్రాయాది సంసల్పరి. **సాహిత్య సాధన** వ్రాయాది సంసల్పన. **సాహిత్య సిద్ధాంతం** వ్రాయాది కడఁదేల్మి. **సాహిత్య సౌరభం** వ్రాయాది మందావి.

సాహిత్యాధ్యయనం వ్రాయాది చదువరం. **సాహిత్యానుభవం** వ్రాయాది ఔపొందు/ ఔపొంతం. **సాహిత్యాభిమానం** సతుకాదట. సా.మా. వ్రాయాది మక్కువ. **సాహిత్యాభిమాని** సతుకాదటి. సా.మా. వ్రాయాది మక్కువు. **సాహిత్యాభిరుచి** వ్రాయాది తంజవి. **సాహిత్యాసక్తి** వ్రాయాది హాళి. **సాహిత్యార్థం** సతుకాప తెల్లం.

సాహిత్యోద్యమం వ్రాయాది మేహలి. **సాహిత్యోద్యమకారుఁడు** వ్రాయాది మేహలికాను. **సాహిత్యోపన్యాసం** వ్రాయాది వాకోలు. **సాహిత్యోపన్యాసకుఁడు** వ్రాయాది వాకోలరి.

సాష్టాంగం/ సాష్టాంగ నమస్కారం (prostration) చాగుబడిక. సా.మా. చాగిలింత.

సి

సిందుకం చూ. సిందువార వృక్షం.

సిందువార వృక్షం (Vitex trifolia) వావిలిచెట్టు. సా.మా. నొచ్చిలిచెట్టు.

సిందూరం అరిపెం. సా.మా. అర్పెం **సిందూర తిలకం** అరిపెపు బొట్టు. **సిందూరపు రంగు** అరిపెపు కౌరు.

సింహం (lion) వేహి. **సింహగర్జన** వేహిబొబ్బ. సా.మా. వేహి బొబ్బరింపు/ బొబ్బరింత.

సింహాల సమూహం (a pride of lions) వేహితండా.

సింహద్వారం (entrance door) తలవాఁకిలి. సా.మా. తలగుమ్మం, తల-గడప, సోరుమాను.

సింహనాదం (war–cry) పోరార్చిక.

సింహపుచ్ఛి చూ. క్రోష్టువిన్న.

సింహావలోకనం కలయఁజూడ్కి.

సింహాసనం (throne) రాసతిమాను. సా.మా. రామిరుందం.

సింహాస్యం/ సింహి చూ. వాశిక.

సింహి చూ. భంటాకీ వృక్షం.

సింహుండం (Euphorbia nivulia) ఆఁకుజెముడు చెట్టు. సా.మా. ఆఁకుకల్లి, ఎఱ్ఱకల్లి, జెముకుచెట్టు, బొంతజెముడు.

సిద్ధం చూ. సన్నద్ధం.

సిద్ధపడు డాకొను. సా.మా. ఆయితపడు, మెట్టిల్లు. **సిద్ధ పఱచు** డాకొల్పు. సా.మా. ఆయితపఱచు, మెట్టించు.

సిద్ధలోకం (సూర్యలోకానికే సిద్ధలోకమని మఱో పేరు) ఒనఁగూటిక.

సిద్ధాంతం (theory) కడఁదేల్మి. **సిద్ధాంతకర్త** (theor-etician) కడఁదేల్మికాను. **సిద్ధాంత రాద్ధాంతాలు** వాగు -యాగీలు.

సిద్ధాంతాంశం (tenet - ఒక పెద్ద సిద్ధాంతంలో భాగ-మైన చిన్న సూత్రం) అడనేటుక.

సిద్ధాంతి కడమాని.

సిద్ధి ఒనఁగూడిక. సా.మా. ఒడఁగూట, ఒనఁగూట, సమకోలు, సమకూట, సమకూటం, ఈడేఱిక, నెఱవే-ఱిక. **సిద్ధించు** ఒనఁగూడు. సా.మా. తలకూడు, సమ-కూడు, నెఱిపడు, దక్కు, కలుగు, నెఱవేఱు, ఈడేఱు, రక్కొను.

సిద్ధుఁడు ఒనఁగూటి.

సినిమా తెఱాట. సా.మా. తెఱాటం. **సినిమా థియేటర్** తెఱాటిలి. **సినిమా వాల్ పోస్టర్** తెఱాట గోడాంకు.

సిపాయి (soldier) లెంక. సా.మా. లెంకవాను. **సిపా-యి వేషం** (soldier's uniform) లెంకసాతు. సా. మా. లెన్సాతు.

సిఫారసు (recommendation) మేలాటం. సా.మా. మేలాట. **సిఫారసు చేయఁబడిన పని** మేలాటిదం. **సిఫా-రసు చేయబడినవాఁడు** మేలాటిదుఁడు. **సిఫారసు చేయు** (to recommend) మేలాటించు. సా.మా. మేలాడు. **సిఫారసు చేసేవాఁడు** మేలాడరి. **సిఫారసు లేఖ** (reco-mmendation letter) మేలనుప.

సిబ్బంది (staff) ప్రోటెం. సా.మా. ప్రోటియం. **సిబ్బంది క్వార్టర్స్** ప్రోటెం లోంప.

గమనిక : 'సిబ్బంది' తెలుఁగు కాదు.

సిర (vein) నలంగి.

సిరా (ink) మఱసి. **సిరాకలం** (ink-pen) మఱసి ఱెల్క. **సిరాబుడ్డి** (ink-bottle) మఱసి బుడ్డి.

సివంగి (lionesss) వేహిత.

సిసలు నికాప.

సిస్తు నేలరి.

స్సీ

సీనియర్ ప్రాఁగాఁపి. **సీనియారిటీ** ప్రాఁగాఁపం.

సీమంతం సూడిదలు. సా.మా. పూల ముడుపు.

సీమంతోత్సవం సూడిదల వేఁడుక.

సీరియల్ వీవీటి. సా.మా. వివ్వీటి.

సీవని (perinium – గుదానికీ, మర్మాంగానికీ నడిమి చోటు) దివాయి.

సీసా (bottle) ఇసపాయి. సా.మా. ఇస్పాయి.

సీ - సా (see-saw) దోరగల్లు.

సీ - సా స్థితి (see-saw position) ఒడ్డగెడవు.

సు

సుంకం (tariff/ tax) అరి. సా.మా. పన్ను, అనుపు, ఉంకువ, పలసం, బేడిగ. **సుంకం చెల్లించేవాఁడు** (tax-payer) అరివాను. **సుంకం వేయఁబడ్డ వస్తువు/** పని అరివందం.

సుంకరి/ సుంకరీఁడు అరిగోలి.

సున్తీ (circumcision) మిందప్రాము.

సుందరం (beautiful) అందాప. సా.మా. చెన్ను, ఒసపరం, జాను, త్రెవ్వన, ననువ, పొన్నారి, ప్రన్న, హరువ, హవణం.

సుందరి (a beautiful woman/ girl) అందగత్తె. సా.మా. సొగసరి, ఎలనాగ, ఏతుల, ఒయారి, ఒయ్యారి, హొయారి, హొయలాడి, క్రాలుగంటి, క్రాల్గంటి, గుబ్బలాడి, గుబ్బెత, గుమ్మ, ముద్దుగుమ్మ, చక్కనమ్మ, చక్కని చుక్క, చిగురుబోడి, చిగురుబోణి, చిగురాఁకుబోడి, చిగురాఁకుబోణి, తమ్మికంటి, తలిరుబోడి, తలిరుబోణి, తామరకంటి, తీఁగబోడి, తీగబోణి, తీవబోడి, తీవబోణి, తెలికంటి, తొగకంటి, పువ్వుబోడి, పువ్వుబోణి, పువుబోడి, పువుబోణి, పూబోడి, పూబోణి, మించుకంటి, మించుబోడి, మించుబోణి, మెఱుగుబోడి, మెఱుగుబోణి, లేడికంటి, వాల్గంటి, విరిబోడి, విరిబోణి, విరితీవబోడి, విరితీవబోణి, తొవకంటి, సోయగి, సొరిత, చెలువ, హొరంగి, హౌసిత, కొమిరె.

సుందరుఁడు (a handsome man/ boy) అందగాఁడు. సా.మా. సొగసుకాఁడు, ఒసపరి, హౌసుకాఁడు, చక్కనయ్య, చక్కనివాఁడు, చెన్నుఁడు, చెలువుఁడు.

సుకర్మ/ సుకృతం సరిచైవు.

సుకృతి సరిచైవరి.

సుఖం/ సుఖవంతం (comfort) హాయి. సా.మా. చొక్కు, మెలపు, మెలపం, ఇమ్ము, ఉసులు, పోణిమి, సోము

సుఖరోగం (venereal disease) తఱసఱం. సా.మా. ఱంకుతెగులు. **సుఖరోగాలకి సంబంధించిన** తఱసరాప. **సుఖరోగి** తరసఱి.

సుఖి హాతి. సా.మా. చొక్కువు, మెలపరి, మెలపి, ఇమ్మరి, ఉసులరి, ఉసులువాను.

సుఖోపభోగం అనుఁగు హాఁజూరు.

సుఖోపవిష్టుఁడు హాసతివాను.

గమనిక: మన ప్రాఁత కావ్యాల్లోను నిఘంటువుల్లోను సుఖానికీ, సంతోషానికీ నడుమ తేడా పాటించకుండా దాని పర్యాయపదాలూ దీనికీ, దీని పర్యాయపదాలు దానికీ ఇష్టమొచ్చినట్లు విజ్ఞోడు చేసి వాడేశారు.

సుకుమారం (delicate) నౌరు. **సుకుమారత్వం** నౌరిమి. సా.మా. నవకం.

సుకుమారి నౌరిత.

సుకుమారుఁడు నౌరువాను.

సుగంధం (fragrance) మందావి. సా.మా. ఘుమఘుమ, ఘుమారం గుబాళం.

సుగంధి మందావిటి. సా. మా. ఘుమారి, గుబాళి.

సుగమం (clear - ప్రవేశించడానికీ, ప్రయాణించడానికీ, చదవడానికీ, అర్థం చేసుకోవడానికీ తేలిగ్గా ఉన్నటువంటిది) సరాడం. **సుగమత్వం** (clarity) సరాడకం.

సుజనత్వం మంచితనం. సా.మా. ఔరెంచకం.

సుజనుఁడు మంచివాఁడు. సా.మా. ఔరెంచ.

సుతరామూ ససేమిరా.

గమనిక :- 'సుతరామ్' సంస్కృతమే. కాని 'ససేమిరా' సంస్కృతం కాదు. అయితే 'ససేమిరా' కి వ్యుత్పత్తి ఇంకా తెలీదు. ఇది తెలుఁగులో మటుకే వాడుకలో ఉంది. దీని గుఱించి ఒక తెలివైన భోజ–కాళిదాస కథ కల్పించి వ్రాసి ప్రచారంలోకి తెచ్చారు తెలుఁగువారైన సంస్కృత పండితులు. ఇలా కొద్ది తెలుఁగుమాటల మీఁద భోజ–కాళిదాస కథలు దొరుకుతున్నాయి. కనుక ఆ కథల్ని వ్రాసినవారు కూడా తెలుఁగువారేనని తేఁటపడుతున్నది.

సుతశ్రేణి చూ. శంబరీవృక్షం.

సుదీర్ఘకాలం తడకారు. **సుదీర్ఘకాలం పాటు** తడకారు పాటు.

సుదీర్ఘకాలికం తడకారిటి.

సుదీర్ఘ స్వప్నం సేఁపాటి కల.

సుదీర్ఘోపన్యాసం సేఁపాటి వాకోలు.

సుదూరం బల్ కెళవు.

సుదూర గతం (remote past) అలనాడు. సా.మా. పొలనాడు.

సుదూర భవిష్యత్తు చూ. దూర భవిష్యత్తు.

సునామీ ఉప్పెన.

సునాయాసం బల్ తేలిక.

సుద్ద పాల మన్ను.

గమనిక: 'సుద్ద' తెలుఁగు కాదు.

సుధ (ambrosia - అమృతం అనే అర్థంలో) సమైమి.

సున్న (zero) బుజ.

గమనిక :- 'సున్న' కూడా తెలుఁగే కావచ్చు. 'శూన్యం' దానికే సంస్కృతీకరణ కావచ్చు. 'సున్న' వంటి మాటలు తెలుఁగులో ఇంకా ఉన్నాయి. 'చుట్టూ, చూరు, సున్నం' మొదలైనవి. వీట-న్నింటిలోనూ ఉమ్మడిగా 'చుట్టడం, చుట్టూ వేయడం' అనే అర్థం కనిపిస్తుంది. కానీ సంస్కృత 'శూన్య' శబ్దానికి సరిపో-లిన మాటలు ఆ భాషలో లేవు. ఆ మాటకు ఆ భాషలో ధాతు పరమైన వ్యుత్పత్తి కూడా లేదు.

సున్నం (lime) వెల్ల.

సుపార్శ్వకం చూ. గర్దభాండ వృక్షం.

సుబ్రహ్మణ్యస్వామి చూ. కుమారస్వామి.

సుభాషితం (maxim) మేలిపలుకు, మేల్పలుకు.

సుభిక్షం పెల్లుపారు. సా.మా. పెల్పారు.

సుమంగళి ఐదువ. సా.మా. ఐదువరాలు, గరిత, ముత్తో.

సుమన(స్) చూ. జాతి[3].

సుమారు (approximate) ఇంచుమించు. సా.మా. ఉజ్జాయింపుగా, దరిదాఁపు, దాదాఁపు, రమారమి.

సుముఖం, **సుముఖత** ఒడమోము. సా.మా. తిరుగు మోము, వంటు.

సుముఖుఁడు ఒడమోమి. సా.మా. తిరుగుమోమి, వంటువాను. **సుముఖురాలు** ఒడమోమి, ఒడమోమిత. సా.మా. తిరుగుమోమి, తిరుగుమోమిత, వంటువా-నిత.

సురస చూ. భుజంగాక్షి.

సురూపం, **సురూపి** చూ. సుందరం.

సులభం/ సులువు (easy) తేలిక. సా.మా. చులాకు, మైపోక.

సులోచనం (spectacle) కళ్ళద్దం. సా.మా. ముక్కద్దం.

సువర్ణముఖీ నది మొగిలేఱు.

సువల్లి చూ. వాకూచి.

సువహ[1] చూ. శేఫాలి.

సువహ[2] చూ. భుజంగాక్షి.

సువాసన చూ. పరిమళం.

సుషుప్తి (sound sleep) లోఁగూర్కు.

సుసూక్ష్మం (micro or nano) నన్నలికం. (సమాసం లో పూర్వావయవంగా నలి- లేదా లులి-)

సుస్తీ (illness) నలఁత. **సుస్తీ చేయు** నలఁత చేయు.

సుస్థిరం (very stable) బల్ కుదురు.

సుషేణం చూ. కరమర్దక వృక్షం.

సుషేణిక సా.మా. పాళింది.

సుక్షేత్రం గంజ. సా.మా. గంజనేల.

సూ

సూక్తం (వేదాల్లో - ఒకే దేవత/ విషయం మీఁద ఒకచోట ఉన్న మంత్రాల మొత్తం) దబ్బం.

సూక్తి చూ. సుభాషితం.

సూక్ష్మం[1] (micro – కంటికి తేలికగా కనఁబడనంత చిన్నపాటి అనే అర్థంలో) నలికం. (ఉపసర్గగా లులి-)

గమనిక : సూక్ష్మానికి గల ఈ అర్థం ఆధునికమే. ప్రాచీన సాహిత్యంలో సూక్ష్మాన్ని తఱచుగా 'అదృశ్యం' (మాయం) అనే అర్థంలో వాడారు.

సూక్ష్మం[2] (సూక్ష్మోపాయం - దాఁగి ఉన్న రహస్యం అనే అర్థంలో) కిటుకు. సా.మా. చిట్కా, మెళకువ, బిస.

సూక్ష్మకణం (nano–particle) లులి-నలుసు.

సూక్ష్మగ్రాహి/సూక్ష్మబుద్ధి కిటుకరి. **సూక్ష్మగ్రాహిత్వం** కిటు-కరం.

సూక్ష్మజీవి (microbe) పుట్ర. **సూక్ష్మజీవుల చర్య** (microbial action) పుట్రచైది. **సూక్ష్మజీవుల ద్వారా వచ్చే జబ్బు** (microbial infection) పుట్రసోంకు.

సూక్ష్మదర్శిని (microscope) లులిఁజూపెన.

సూక్ష్మ పరికరం లులిమూటు.

సూక్ష్మ శరీరం (astral body) సురుమేను.

సూక్ష్మశస్త్రవైద్యం (micro–surgery) లులి చేవాలరం. **సూక్ష్మశస్త్రవైద్యుఁడు** (micro–surgeon) లులి చేవా-లరి.

సూక్ష్మసాంకేతికత (nano–technology) లులి బిసెర్మి.

సూక్ష్మీకరణ (simplification- గణితంలో) లులింపు.

సూక్ష్మీకరించు లులించు.

సూక్ష్మీకృతం లులిదం.

సూచకం (indicator) క్రేవన, క్రేవనకాను.

సూచకుఁడు క్రేవింపరి.

సూచన (suggestion, indication) క్రేవన.

సూచనామాత్రం క్రేవనమట్టు.

సూచిక (index) క్రేవణిక, క్రేవనిక.

సూతకం మైల.

సూత్రం (formula, aphorism) కటిమి. సూత్రకర్త కటిమికాను. **సూత్ర గ్రంథం** కటిమాంకం.

సూత్రధారుఁడు క్రేఁగాను.

సూత్రభాష్యం కటిమీల తాఁబల్కు. **సూత్రరచన** కటిమీల సంతరణ/వ్రాయకం. **సూత్రవ్యాఖ్యానం** కటిమీల మీఁదు వల్కు. **సూత్రహృదయం** కటిమి కందన. **సూత్రహృదయవేత్త** కటిమి-కందని.

సూత్రాధ్యయనం కటిమీల చదువరం.

సూత్రాధ్యేత కటిమీల చదువరి.

సూత్రానుసరణ కటిమీల వెనుగోలు.

సూత్రానుసారి కటిమివైని.

సూత్రార్థం/ సూత్రభావం కటిమి తెల్లం.

సూత్రాలు (formulae) కటుములు. సా.మా. కటి-మీలు.

సూత్రోద్దేశ్యం కటిమి గుఱికోలు.

సూత్రోల్లంఘకుఁడు కటిమీల జవదాఁటరి.

సూత్రోల్లంఘన కటిమీల జవదాఁటు.

సూది (needle) ముల్క. సా.మా. కొఱుము, కొఱుం.

సూర్యకాంతం/ సూర్యపుష్పం (sunflower) ప్రొద్దు-తిరుగుడు పువ్వు. సా.మా. ప్రొత్తిరువు.

గమనిక :- "సూర్యకాంత పుష్పమూ, సూర్యపుష్పమూ రెండూ వేఱువే" అని కొందఱంటున్నారు. బహుశా నిజమే కావచ్చు. నేను చంద్రకాంత పుష్పాన్నే చూశాను. కాని ఇది ఉన్నప్పుడు అది కూడా ఉండి ఉండవచ్చు.

సూర్యకాంత శిల నెసఱాయి.

సూర్యకాంతి (sunshine) ఎండ. **సూర్యకాంతి తీక్ష్ణత** ఎండవేండ్రం. **సూర్యకిరణాలు** నెసరు-హవణాలు. **సూర్య-గ్రహణం** నెసరు-మాటుక. **సూర్యగోళం** నెసరు-గుండ-రం. **సూర్యదర్శనం** నెసరు-తిలకన. **సూర్యబింబం** నెసరు బిల్లిక.

సూర్యక్షారం (saltpeter or potassium nitrate - సూరేకారం) పెట్లుప్పు.

సూర్య నమస్కారం నెసరుదండం.

సూర్యాస్తమయం (sunset) ప్రొద్దుగ్రుంకు. సా.మా. ప్రొద్దువాలకం, ప్రొద్దువాలిక, ప్రొవ్వాలిక, ప్రొవాలిక, వాటారిక.

సూర్యుఁడు (the Sun) ప్రొద్దు. సా.మా. నెసరు, నెసర్, వేవెల్గు, వే-వెల్గుఱేఁడు, వేవెల్గుల ఱేఁడు. (సమాసంలో పూర్వావయవంగా నెస-).

సూర్యోదయం (dawn) వేఁకువ. సా.మా. తెల్లవాఱిక, తెల్లాఱిక.

సె

సెమికోలన్ సాటకా.

సెల్లా (ఉల్లిపాఱ గుడ్డ) పోరువ.

సెన్సర్ (sensor) పసెన.

సెన్సార్ వడుపం. సా.మా. వడపం.

సెషన్ కూర్చోలు.

గమనిక : 'కూర్చోలు' వ్యాకరణపరంగా అప్రామాణిక నిర్మా-ణం. దీని యొక్క యథార్థ మూలధాతువు 'కూర్చుండు' కనుక 'కూర్చునికి' అని ఉండాలి. కాని వాడుకలో విఱివిగా ఉన్న 'కూర్చొను' అనే రూపాన్నే ఇక్కడ మూలధాతువుగా తీసుకో-వడమైనది.

స్వ

స్వజన (creation) ఆమతి. సా.మా. ఎసల్పన.

స్వజనాత్మకం (creative) ఆమతిపారు. **స్వజనాత్మక కలాపం** ఆమతిపారు పనిమారం. **స్వజనాత్మక కళ** ఆమతిపారు చెకుందం. **స్వజనాత్మకత** (creativity) ఆమతిపారిమి. **స్వజనాత్మక ప్రయత్నం** ఆమతిపారు కై-చూడ్కి/ పూనిక/ కడంక.

స్వజనాత్మకుఁడు ఆమతిపారు.

స్వజించు (to create) ఆమతించు. సా.మా. ఎసల్పు.

స్వష్టి (creation) ఆమతి. సా.మా. ఎసల్పు. **స్వష్టికర్త** (the creator) ఆమతికాను. సా.మా. ఎసల్పరి. **స్వష్టి-తత్త్వం** ఆమతి కాకడ. **స్వష్టి రహస్యం** ఆమతి గుట్టు. **స్వష్టిలోనివాఁడు/ స్వష్టిలోనిది** ఆమతీను. **స్వష్టిసహజం** ఆమతి పాటి. సా.మా. ఆమతి తనకం.

స్వష్ట్యాది ఆమతేరి.

సే

సేతువు (bridge) వంతెన. సా.మా. ఆళి, దాఁటు-మాను, కడమాను.

సేన (army) లెంకోరు. సా.మా. పడ. (**సేనలోని విభాగాలు** – కూటువ, దండు, పిండు, ఎటప్రోఁగు, దుముదారు).

గమనిక : 'దండు' ను కొన్ని నిఘంటువులు 'తండ' శబ్దభవం గాను, కాఁబట్టి వైకృతంగాను చూపాయి. అది పొఱఁబాటు. 'తండ' కూడా సంస్కృతంలోకి తరలిపోయిన తెలుఁగు మాట-యే. తండ్రి' మొదలైన అచ్చతెలుఁగు మాటలలో ఉన్న మాట తండయే. తండ + అరి = తండరి → తండ్రి (గుంపుకు నాయకుఁడు).

సేనానాయకుఁడు/ సేనాని/ సేనాపతి (army general) పడేలు, పడేల్. సా.మా. లెంకేలు, లెంకేల్.

సేనాముఖం పడవరం.

సేవ (service) వరవ.

సేవక ధోరణి (subservience) అడయరి వాల్కం.

సేవకుఁడు (servant) వరవుడు. చూ. దాసుఁడు. **సేవకురాలు/ సేవిక** (maid) వరవిక.

సేవా కార్యకలాపం (service activity) వరవ పనిమారం. **సేవాకాలం** (servive period) వరవ కారు. **సేవాతత్త్వం** (service-mindedness) వరవ-కాకడ. **సేవాతత్త్వం గల** (service-minded) వరవ-కాకడి. **సేవాదృష్టి** వరవ-చూపు. **సేవాభావం** వరవ-మెద-లం. **సేవాలక్ష్యం** (service-orientation) వరవ-గుఱి. **సేవాలక్ష్యం గల** (service-oriented) వరవ-గుఱివాను. **సేవాశీలం** వరవమారం. సా.మా. వరవా-లుడి. **సేవాశీలి** వరవమారి. సా.మా. వరవాలుటి. **సేవా-సాధనం** వరవమూటు. **సేవాసాధన** వరవ సంసల్పన.

సేవించు (to serve) వరవించు.

సేవియలు/ సేవియా/ సేమియా (vermicelli/ nood-les) ఇడి, ఇడిపోగు(లు).

సేవ్యం, సేవ్యుఁడు, సేవ్యురాలు వరవపాదు.

సై

సైంధవ లవణం ఇందుప్పు. సా.మా. ఱాయుప్పు, ఱాతి ఉప్పు.

సైకిల్ (bicycle) కౌగాను. **సైకిల్ త్రొక్కడం** (cycle-ride) కౌగానికం. **సైకిల్ త్రొక్కేవాఁడు** (cyclist) కౌ-గాని.

సైగ గిలుపు, గిల్పు. (**కనుసైగ** = కనుగిల్పు ; **చేతి సైగ** = చేతి గిల్పు).

సైతం కలిదం.

సైద్ధాంతికం (theoretical) కడఁదేల్మిటి. **సైద్ధాంతిక అంతర్ ఘర్షణ/ సైద్ధాంతికఘర్షణ** (theoretical con-lict) కడఁదేల్మిటి ఆర్పోరు. **సైద్ధాంతిక చర్చ** (theo-retical debate) కడఁదేల్మిటి ఒఱపాట. **సైద్ధాంతిక చాదస్తం** (theoretical orthodoxy) కడఁదేల్మిటి ముదిగారం. **సైద్ధాంతిక వాదోపవాదం** (theoretical ruckus) కడఁదేల్మిటి వావాటు. **సైద్ధాంతిక విభేదాలు** (theoretical differences) కడఁదేల్మిటి పొరపా-చ్చాలు. **సైద్ధాంతిక సంక్లిష్టత** (theoretical comple-xity) కడఁదేల్మిటి జిలుగు.

సైనిక ఉద్యోగం (military job) లెంగొలువు. **సైనిక ఉద్యోగి** (military employee) లెంగొలువరి. **సైనిక కవాతు** (army parade) లెంకవాను కలంగం. **సైనిక కుటుంబం** లెంకవాను లెంబి. **సైనిక క్రమశిక్షణ** (mili-tary discipline) లెంకవైనరం. **సైనికజోక్యం** లెంకోరు చొఱకం. **సైనిక దళం/ పటాలం** (army battalion) లెందండు. **సైనిక నియంత** (military dictator)

లెన్వాకుట్టరి. **సైనిక నియంతృత్వం** (military dictorship) లెన్వాకుట్టరం. **సైనిక న్యాయస్థానం** (court marshall) లెందగవిలి. **సైనిక పాలకుఁడు** (military ruler) లెంకేలిక. **సైనిక పాలన** (marshall law) లెంకేల్బడి. **సైనిక వాహనం** లెంకోరు హుమా(యి). సా. మా. లెంబండి. **సైనిక శిక్షణ** లెన్నేర్పకం. **సైనిక శిబిరం** (military camp) లెంకోరు గుడారం. **సైనిక సంచారం** లెంగ్రుమ్మరం. **సైనిక సరఫరాలు** (military supplies) లెంకోరు పార్నంపులు. **సైనిక స్థావరం** (military base) లెండాఁగురం.

సైనికాధికారి (military officer) లెన్మణియారి.

సైనికుఁడు (soldier) లెంకవాను. సా.మా. లెంక. (సమాసంలో పూర్వావయవంగా లెం- లెన్- లెమ్-).

సైన్యం లెంకోరు. సా.మా. పడ. **సైన్యపు ఎంజినీరింగ్ విభాగం** (garrison engineering department) లెమ్మరకాను లేట. **సైన్యపు క్యాంటీన్** లెంకోరు మెసవిలి. **సైన్యవిభాగం** (military department) లెన్వీటు.

సైన్యాధ్యక్షుఁడు చూ. సేనానాయకుఁడు.

సైజు (పరిమాణం) మైబారు.

సైరేయకం చూ. ఝుంటీ వృక్షం.

సొ

సొత్తు (a belonging) లాగం.

సో

సోకు నీటు. **సోగ్గాఁడు** నీటుకాఁడు.

గమనిక : 'అందం, ముస్తాబు' అనే అర్థాలలో వాడుకలో ఉన్న 'సోకు' తెలుఁగుమాట కాదు. అది 'షౌక్' అనే ఉర్దూ మాట నుంచి వచ్చింది.

సోదరత్వం/ సోదరభావం తోఁబుట్టుకం. సా.మా. తోఁబుట్టరం, తోఁబుట్రం. **సోదరి**, **సోదరుఁడు** తోఁబుట్టువు. **సోదరి** సైదోడు.

సోదరీభావం అకసెలియంట్రం. సా.మా. అకసెల్లెంట్రం.

సోదా (frisking/ search) రోపు. **సోదా ఉత్తర్వు** (search warrant) రోపు ఉత్తర్వు. **సోదా చేయు** రోపు చేయు. **సోదా చేసే అధికారం** రోపు మణియం. **సోదా చేసే అధికారి** రోపు మణియారి.

సోపానం మెట్టు. సా.మా. మెట్టిక, తాప, తాపరం, పావంచ, తంతియ, తంతె, పావటి, సారవ.

సోపానక్రమం మెట్ల వరుస. సా.మా. మెట్టోలి.

సోపాన నిర్మాణం (hierarchy) మేలుకట్టు, మేల్కట్టు. **సోపాన నిర్మాణం కలిగిన** (hierarchical) మేలుకట్టి, మేల్కట్టి.

సోమరాజి చూ. వాకూచి.

సోమవల్కం చూ. కదరం.

సోమవల్లి[1] (Tinospora cordifolia) తిప్పతీగె. సా. మా. దూయతీగె, కొరపుట్ట తీగె, ఇరులూచి తీగె, మణ పాల తీగె.

సోమవల్లి[2] **/ సోమవల్లిక** చూ. వాకూచి.

సోమవారం (Monday) జాబిలేడం. **సోమవార వ్రతం** జాబిలేడాప నోము.

సోల్లుంఠనం దెప్పు. దెప్పుడు. సా.మా. ఎత్తిపొడుపు, దెప్పిపొడుపు.

సౌ

సౌందర్యం (beauty) అందం. సా.మా. చక్కదనం, చక్కందనం, సొగసు, సొబగు, సోయగం, సొరు, చెలువం, ఔసు, హౌసు, ఒసపరితనం, ఒసపు, ఒసపరం,

కపురు, కొమరు, గొనబు, చందు, చెన్ను, జాను, త్రెవ్వన, ననువు, నలువు, పాన్నారం, ప్రన్నన, ప్రన్నదనం, మురువు, సవరదనం, సవరన, హరువు, హవణిక.

సౌందర్యవంతుఁడు, **సౌందర్యశాలి** చూ. సుందరుఁడు.

సౌందర్యవతి, **సౌందర్యశాలిని** చూ. సుందరి.

సౌకర్యం (facility) అనువరం. సా.మా. అనువు-బాటు, మైమ, మైమా, మైమాయి.

సౌకుమార్యం చూ. సుకుమారత్వం.

సౌఖ్యం చూ. సుఖం.

సౌజన్యం మంచితనం. సా.మా. ఔరెంచకం.

సౌధం (mansion) మాళువు. సా.మా. మాళువిలి, మాళ్విలి.

సౌభాగ్యం ఐదువరం. **సౌభాగ్యవతి** ఐదువ. సా.మా. గరిత, ముత్తో.

సౌభ్రాత్రం (fraternity) తోఁబుట్రం.

సౌమ్యం మెదువ. సా.మా. మెదువా, మెదువాయి. **సౌమ్యత** మెదువరం.

సౌమ్యుఁడు, **సౌమ్యురాలు** మెదువాతి.

సౌరకుటుంబం (solar system) నెసరాది. **సౌరఫలకం** (solar panel) నెసరు పలక. **సౌరమానం** (solar calendar) నెస-కొలారం. **సౌరశక్తి** (solar power) నెసబ్రోము, నెసబ్రోం.

సౌశీల్యం చెన్నాలుడి. సా.మా. మేలాలుడి.

సౌష్ఠవం (symmetry) అయిపొందిక. సా.మా. ఐ-పొందిక, ఎలపొందిక. **సౌష్ఠవ వంతం** (symmetri-cal) అయిపొందు(వు). సా.మా. ఐపొందు(వు).

సౌహార్దం (cordiality) చెలికారం.

సకార సంయుక్తాదులు

స్కంధావారం దండు విడిది.

స్కేల్ మూరకోల. సా.మా. మూరబద్ద, గీట్ల బద్ద.

స్కోర్ (ఆటల్లో) కొటకం.

స్క్రూడ్రయివర్ తిప్పెన. సా.మా. త్రిప్పెన.

స్ఖలనం (ejaculation) సీపన.

స్ఖలించు (to ejaculate) సీపించు. **స్ఖలితం** (ejacu-late) సీపిదం.

స్ఖాలిత్యం (discrepancy) పొఱపాటు.

స్టవ్ కుంపటి.

స్టీమర్ పాగోడ.

స్టీరింగ్ వీల్ నడగాను.

స్టేషన్ ఆఁగాణం. **స్టేషన్ మాస్టర్** ఆఁగాణి.

స్ట్రీమ్ లైన్ చేయు సరవించు. **స్ట్రీమ్ లైనింగ్** సరవింపు.

స్తంభం (pillar) రాడు. సా.మా. నిట్ట, నిట్టరాడు, నిట్రాడు, రాట, గుంజ, మొకరం, మొక్కరం.

స్తంభన[1] (standstill) నిట్టకం. సా.మా. నట్టుపాటు, మ్రాన్పడిక.

స్తంభన[2] (మంత్రశాస్త్రంలో) నిట్టకింపు.

స్తంభన[3] చూ. అంగస్తంభన.

స్తంభించు నిట్టనిల్చు. సా.మా. నిట్టకనిల్చు, నట్టుపడు.

స్తబ్దు మ్రాఁగన్ను.

స్తబ్ధం నిట్టకం.

స్తబ్ధోల్బణం (stagflation) నిలుపైకరం.

స్తనం (boob, breast) చన్ను. సా.మా. పాలిల్లు, చాచి, బాయి.

స్తన్యం చనుబాలు.

గమనిక : 'చన్ను' ను కూడా మన నిఘంటుకారులు వైకృ-తంగా చూపడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అది 'స్తనం' లోంచి పరిణమించిందని వారి భావన కాఁబోలు. కాని 'స్తన' మనే మాటకి సంస్కృతంలో సరైన వ్యుత్పత్తి లేదు. 'స్తన' అనే ధాతువు ఉంది గానీ దాని అర్థం మ్రోగడమని ! కనుక అది స్తనానికి మూలం కాఁజాలదు. తెలుఁగు 'చన్ను' కు అసలైన అర్థం 'అందమైనది' అని ! ఈ మాటకీ 'చెన్ను, చందం, చక్కని, జాను, జాబిలి, చాఁకలి' మొదలైన ఇతర తెలుఁగు పదాలకీ సంబంధం ఉంది. కనుక తెలుఁగు 'చన్ను' నుంచే సంస్కృత స్తనాన్ని దిగుమతి చేసుకొని మార్చుకుని ఉండాలి. 'చన్ను'ను 'త్సన్ను' అని వ్రాసి చూడండి. ఆ తరువాత దాన్ని 'అమ్-అహా' పద్ధతిలో ఎంత తేలిగ్గా 'స్తనం' గా మార్చ-వచ్చునో గమనించండి.

స్తనంధయుఁడు (suckling – male) చంటిబిడ్డఁడు. **స్తనంధయురాలు** (suckling – female) చంటి-పాఁప.

స్తవం (eulogy) కైవారం.

స్తుతి (eulogy) కైవారం. **స్తుతిగద్య** కైవార(పు) అనికాది. **స్తుతిగీతం** కైవార(పు) పాట. **స్తుతిగ్రంథం** కైవారాంకం. సా.మా. కైవార నోలు. **స్తుతిపద్యం** కైవారపు టల్లు. **స్తుతి-పాఠం** కైవార సఱపం. **స్తుతిపాఠకుఁడు** కైవార చదువరి.

స్తుత్యం కైవారపాదు. **స్తుత్యాత్మకం** కైవారాప.

స్తూపం గవారం. **స్తూప నిర్మాణం** గవారపు ఎసకట్టు **స్తూపాకారం** గవార(పు) కానువు **స్తూపాకార నిర్మాణం** గవార కానువ కట్టుబడి/ ఎసకట్టు.

స్తోత్రం చూ. స్తవం.

స్తోమత (purchasing power) చాల్బాటు. సా.మా. రోజాలిక.

గమనిక : 'స్తోమత' గుఱించి ఆలోచించాల్సి ఉంది. ఇది ఏ భాషకు చెందిన మాటయో తెలియడం లేదు. సంస్కృతంలో 'స్తోమం' (గుంపు) ఉంది గానీ 'స్తోమత' లేదు. ఉర్దూలో కూడా ఇటువంటి మాట ఏదీ లేదు. కోస్తాలో ఈ అర్థంలో "తాహతు/ తాహత" అని కూడా వాడుతున్నారు.

స్త్రీ (woman) పైదలి. సా.మా. అతివ, అన్ని, అన్నువ, ఆఁడది, ఉగ్మలి, కలికి, కవతి, కొమ్మ, కోమ, గుమ్మ, గోతి, గోల, చాన, చామ, చేడె, చేడియ, తెఱువ, తొయ్యలి, తోయలి, నవల, నవలా, నాతి, నాతుక, నెలఁత, నెలఁతుక, పడఁతి, పడఁతుక, పొలఁతి, పొలఁతుక, మగువ, మెలఁత, మెలఁతుక, మెల్త, లేమ, వెలఁది, వెలఁదుక.

గమనిక : ప్రాఁత నిఘంటువులలో 'అన్ని' అనే మాటని 'అన్ను' అని పేర్కొన్నారు. అది తప్పని నా అభిప్రాయం. 'అన్ని' కి 'అన్నులు' (అన్నుల మిన్న మొ॥) అనే బహువచన రూపం గా తప్ప ఏకవచన రూపంగా ప్రయోగాలు లేవు. అందుచేత దాని ఏకవచన రూపాన్ని కనుక్కోవడం కష్టంగా మారింది. అందువల్ల ఇదివరకటి నిఘంటుకర్తలు దాన్ని 'అన్ను+లు' అని విడఁదీసి 'అన్ను'నే ఏకవచనరూపంగా తీసుకున్నట్లు కనిపి-స్తోంది. అయితే 'అమ్మణ్ణి' మొదలైన మాటల్ని విడఁదీసిన-ప్పుడు అందులో 'అన్ని' అనే రూపం కనిపిస్తుంది. కనుక నేను 'అన్ని' నే ప్రామాణిక రూపంగా తీసుకున్నాను.

స్త్రీకంఠం/ స్త్రీస్వరం ఆడ గొంతుక. సా.మా. ఆడ ఎలుగు/ ఎల్గు. **స్త్రీగౌరవం** పైదలి పేఱిమి. **స్త్రీచేష్టలు** ఆడచేతలు. **స్త్రీజనం** ఆడంగులు. **స్త్రీజన్మ** ఆడపుట్టువు. **స్త్రీద్వేషం** ఆడ-కంటగం. **స్త్రీద్వేషి** ఆడకంటరి. **స్త్రీధర్మం** ఆడపాటి. **స్త్రీపక్ష-పాతం** ఆడ వలప్రక్కం. **స్త్రీపక్షపాతి** ఆడ వలప్రక్కవాను. **స్త్రీరోగం** ఆడత్యాలు. **స్త్రీలక్షణం** ఆడపోడిమి. **స్త్రీల కళా-శాల** పైదలుల చదువాణం. **స్త్రీల విశ్వవిద్యాలయం** పైద-లులు ఎలనేర్మిలి. **స్త్రీలోకం** ఆడానసం. **స్త్రీసంతానం** ఆడ

మయ్యాత. **స్త్రీసంబంధం** ఆడతౌలం. **స్త్రీసాధారణం** పైదలుల వాడుక. **స్త్రీసాహసం** ఆడ తెగువ. **స్త్రీవేషం** ఆడకోలం. **స్త్రీహృదయం** ఆడగుండె.

స్థపతి పై-పంచాణి.

స్థాణువు మ్రోడు. సా.మా. కొఱడు.

స్థానం నెలవు. సా.మా. నెలకువ, చోటు, వలతి, ఇక్క, ఇక్కువ, తెంకి, పట్టు, పట్టం, **స్థానబలం** నెలవుఖద్ది. **స్థాన ప్రభావం** నెలవు హత్తరం. **స్థానమహిమ** నెలవు మిహికం.

స్థానాన్ని సంపాదించు నెలకువ గడించు. సా.మా. నెలవొందు, ఇక్కఁగొను.

స్థానికం (local) ఇరవాటి.

స్థానికీకరణ (localization) ఇరవాటింపు.

స్థానికీకృతం (localized) ఇరవాటిదం.

స్థానికుఁడు (local man) ఇరవరి. **స్థానికురాలు** (local woman) ఇరవిత.

స్థాపకుఁడు, **స్థాపకురాలు** (founder) నెలకొల్పరి.

స్థాపన (installation, founding, establishment) కొల్పన.

స్థాపని చూ. వనతిక్త.

స్థాపించు (to instal, to found, to establish) నెలకొల్పు. **స్థాపితం** నెలకొల్పిదం.

స్థాయి (level) మట్టం.

స్థాయీభావం (నాట్య, అలంకారశాస్త్రాలలో) నిలుమెదలం, నిల్మెదలం.

స్థాయీసంఘం (standing committee) అపారెంచగం.

స్థాలి చూ. కాళావృక్షం.

స్థావరం (hideout, den, military base) డాఁగురం.

స్థితి (state, status condition) నిల్క. సా.మా. ఉనుగడ.

స్థిమితం, **స్థిమితత్వం** (mental stability) లోఁగుదురు.

గమనిక : సంస్కృతంలో 'స్తిమితం' ఉంది గాని 'స్థిమితం' లేదు. ఆ 'స్తిమితం' కూడా 'తడిసినది' అనే అర్థంలో ఉంది. తెలుఁగులో మాదిరి 'మనఃస్థిరత్వం' అనే అర్థం లేదు. కాఁబట్టి స్థిమితాన్ని మేలిమి తెలుఁగులో కూడా ఎసవాడను ఆస్కారం ఉంది.

స్థిరం (stable/ constant) కుదురు. సా.మా. ఇమ్ము, ఇరుము.

స్థిర చూ. అంశుమతీ వృక్షం.

స్థిర ఆదాయం కుదురైన రాఁబడి. **స్థిరచిత్తం** కుదురుల్లం. **స్థిర నివాసం** కుదురు కాఁపరం. **స్థిరనివాసి** కుదురు కాపరస్తుఁడు. **స్థిరత్వం** (stability) కుదురు. **స్థిరపడినవాఁడు** కుదురుకోలరి. సా.మా. కుదురుకోలి, ఇరుమరి. **స్థిరపడు** (to settle down) కుదురుకొను. సా.మా. నూలుకొను, నూల్కొను **స్థిరపఱచు** కుదురుకొల్పు, నూల్కొలుపు.

స్థిరాస్తి చూ. రియల్ ఎస్టేట్.

స్థిరుఁడు, **స్థిరురాలు** కుదురాటి.

స్థూలం[1] లావు. సా.మా. లావాటి, లావుపాటి, దొడ్డు, బంబ.

స్థూలకాయం (obesity) లందరం.

స్థూలకాయుఁడు (obese man) లంద. సా.మా. లందా , లందవాను, పోసక, పోస్క. **స్థూలకాయురాలు** (obese woman) లంద. సా.మా. లందా, లందరాలు, పోస్కతి, పోస్కరాలు.

స్థూలం[2] (gross) టోకు. **స్థూల జాతీయ ఆదాయం** (gross domestic income) టోకు తెరలిటి రాఁబడి. **స్థూల జాతీయోత్పత్తి** (gross domestic product) టోకు తెరలిటి సయారం.

స్థైర్యం (poise) దీమ. దీమా. సా.మా. నిబ్బరం, కుదురు.

స్థౌల్యం (obesity) లందరం.

స్నాతకం (convocation) చదువర్తి. **స్నాతక ఉత్సవం** చదువర్తి వేఁడుక(లు).

స్నాతకుఁడు చదువర్తీను.

స్నానం (bath) జలకం. సా.మా. ఓల, నీరాట, క్రుంకులు. **స్నానఘట్టం** నీరాట రేవు. **స్నానశాల** ఓలప్రాకం.

స్నాయువు (sinew) పట్టెన.

స్నిగ్ధం (fresh) నేవళం.

స్నుక్/ స్నుహి చూ. సింహుండం.

స్నేహం (friendship) చెలిమి. సా.మా. చెలికారం, నంటు, నెయ్యం, నేయం, నేస్తం. **స్నేహం చేయు** (to befriend) చెలిమి చేయు.

స్నేహితుఁడు (friend) చెలి, చెలికాఁడు. సా.మా. నేయుఁడు, నెయ్యుఁడు, నేస్తం, నేస్తుఁడు. **స్నేహితురాలు** చెలి, చెలియ. సా.మా. చెలికత్తె, నేయుఁడు, నెయ్యుఁడు, నేస్తం, నేస్తుఁడు.

స్నో ఫ్లేక్స్ వలి-జంతికలు.

స్పందన (response) క్రాలిక. సా.మా. ఊఁకర.

స్పందనాత్మకం (responsive) క్రాలుడు. **స్పందనాళువు** క్రాలువు.

స్పందించు (to respond) మారుక్రాలు. సా.మా. క్రాలు.

స్పర్ధ (competition) పోటి, పోటీ. సా.మా. ఓరడి, రవరవ, రవారం.

స్పర్ధాళువు పోటీలమారి.

స్పర్ధించు (to compete – పోటీ చేయు, పోటీపడు) ఉడ్డించు. సా.మా. కరకరించు.

స్పర్శ (touch) తాఁకు. సా.మా. తడవిక.

స్పష్టం (clear) తేఁట. సా.మా. నిగ్గ. **స్పష్టత** (clarity) తేఁటదనం.

స్పానర్ మెలిమూటు.

స్పీకర్ (శాసన సభకి) ఓల్గమేలు.

స్పృశించు (to touch) తాఁకు. సా.మా. తడవు, అంటు, ఒలయు, చెనయు, తగులు, తొట్టు, దనుకు, దొరయు, ముట్టు.

స్పృష్టం తాఁకిదం. సా.మా. తడవిదం.

స్పృహ (consciousness) తెప్పరం. **స్పృహలోనికి వచ్చు** తెప్పరిల్లు.

స్పేర్ పార్ట్ మారువీటు.

స్పైరల్ బైండింగ్ గింగిరాల కట్టరం.

స్పైయర్ చిమ్మనగ్రోవి. సా.మా. పింజనగ్రోవి బుఱటకొమ్ము, బుట్టుటకొమ్ము. చూ. పిచికారీ.

స్ఫటికం (crystal) పలుకు. సా.మా. తేఱాయి.

స్ఫటికీభవించు (crystalize) పలకరిల్లు.

స్ఫుటం చూ స్పష్టం.

స్ఫురణ మెరయిక, మెరైక. సా.మా. తోపిక, ఆవపారిక.

స్ఫురించు తట్టు. సా.మా. ఒలయు, తలిర్చు, తోచు, మెఱయు.

స్ఫూర్జకం (Diospyros malabarica) తుమికి చెట్టు.

స్ఫూర్తి (inspiration) మెఱసు. సా.మా. సోపం. **స్ఫూర్తిదాయకం**, **స్ఫూర్తిదాయకుఁడు**, **స్ఫూర్తిదాయకురాలు** (inspiring) మెఱసీవరి. సా.మా. సోపకాను. **స్ఫూర్తిమంతం** (inspirational) మెఱసరి.

స్ఫోటకం పొక్కరం.

స్మరణ (remembrance) నెనపు. సా.మా. నెనవు, నెన, నెనయిక, నెనైక.

స్మారకం (memorial) నెనవం. **స్మారకచిహ్నం** నెనవపు గుర్తు. సా.మా. నెనవ మార్కలి.

స్మృతి (memory) నెనపు. సా.మా. గుఱుతు, గుర్తు. **స్మృతిచిహ్నం** (memorial) నెనమార్కలి.

స్రవ చూ. మూర్వ.

స్రష్ట (creator) ఆమతికాను.

స్రువా వృక్షం (Feronia elephantum) పుల్ల వెలగ చెట్టు.

స్వంత/ స్వంతం (own) తారి. సా.మా. లోపు. **స్వంతంగా** తారిగా.

స్వంతం చేసుకొను (to own) తారించుకొను. **స్వంత అభిప్రాయం** తారి ఎంచిక. **స్వంత ఆలోచన** (own idea) తారి ఆవపారిక. **స్వంత కవిత్వం** తారి పోహణ. **స్వంత కష్టం** తారి పాటుక. **స్వంత డబ్బు** తారి పైకం. **స్వంతదనం** (ownness, originality) తారితనం. సా.మా. లోపరం. **స్వంతదారిణి** (owner – female) తారివానిత. **స్వంతదారు** (owner - male) తారివాను. **స్వంతదారుతనం** (ownership) తారివానికం. **స్వంత నిర్ణయం** తారి నేటు. **స్వంత పార్టీ** తారి ఏటం. **స్వంత పైత్యం** తారి పసాయి. **స్వంత భవనం** తారి కట్టడం **స్వంత రచన** తారివ్రాయిక. సా.మా. తారి సంతరం. **స్వంత వ్యాపారం** తారి అంకోలు. **స్వంత సంస్థ** తారి మైతి. **స్వంత సిద్ధాంతం** తారి కడఁదేల్మి.

స్వకి (selfie) తనంగి.

స్వకీయం (కళా-సాహిత్య-బౌద్ధిక రంగాలలో – original) తారిటి. **స్వకీయత** (originality) తారికం.

స్వచ్ఛం (pure) వెల్క. సా.మా. అప్పటం. **స్వచ్ఛత** (purity) వెల్కన. సా.మా. అప్పటం. **స్వచ్ఛం చేయడం** (purification) విల్కనింపు. **స్వచ్ఛం చేయఁబడినది** (purified) వెల్కనిదం. **స్వచ్ఛం చేయు** (pure) వెల్కనించు. **స్వచ్ఛం చేసేది** (purifier) వెల్కనకాను. **స్వచ్ఛం చేసే ప్రక్రియ** (purification process) వెల్కనింపు ఔనోజ.

స్వచ్ఛందం (voluntary) తమంత. సా.మా. తమంతరం.

స్వచ్ఛశీల, **స్వచ్ఛశీలుఁడు** సుద్దపూస. సా.మా. చొక్కంపూస.

స్వతంత్రం (free) విచ్చు. సా.మా. విచ్చుకపు, తన్పాటికం, విడువాటు పల్పోకడ. **స్వతంత్రత** (freedom) విచ్చుకం. **స్వతంత్రుఁడు** (free man) విచ్చువాను. సా.మా. తన్పాటి పల్పోక. **స్వతంత్రురాలు** (free woman) విచ్చురాలు. సా.మా. తన్పాటిత, పల్పోకతి.

స్వప్నం (dream) కల. సా.మా. కూర్కానువు. **స్వప్న-దృశ్యం** కలపొన్నం. **స్వప్నసందేశం** కలవేగు. **స్వప్న సం-పద** కలకల్మి. **స్వప్నసుందరి** కల-చెలువ. **స్వప్నసుంద-రుఁడు** కల-చెలువుఁడు.

స్వభావం (character) లోఁదీరు. సా.మా. ఆలుడి.

స్వభావోక్తి (అలంకారశాస్త్రంలో) కలతీరు పాటన.

స్వయం తారై. (పక్షాంతరంలో) చేజేన్.

స్వయంకృతం తంజైదం.

స్వయంకృతాపరాధం తన్నెరసు.

స్వయంకృతాపరాధ బాధితుఁడు/ స్వయంకృతాపరాధ భోక్త తన్నెరసుల స్రుక్కరి.

స్వయంకృతాపరాధి తన్నెరసరి.

స్వయం ప్రతిపత్తి తా-విచ్చుకం. **స్వయం ప్రతిపత్తికం** తా-విచ్చు.

స్వయం వ్యక్తం తావెల్లడి.

స్వయం సమృద్ధం (self–sufficient) తాదండి.

స్వయం సమృద్ధి (self–sufficiency) తాదండితనం. సా.మా. తాదండికం.

స్వయం సాధకుఁడు తానేర్వరి.

స్వయంసాధన (self–study, self–practice) తానే-ర్వకం.

స్వయంభువు (మనుషులు చెక్కి ప్రతిష్ఠించినది కాకుండా తనంతట తాను బయల్పడిన దేవతామూర్తి) వెలసు.

స్వయంభూ దేవాలయం వెలసు గుడి. సా.మా. వెలసు కోవెల.

స్వయంవరం ఎన్నరం. **స్వయంవర మహోత్సవం** ఎన్న-ర(పు) వేఁడుక.

స్వయంవరాహ్వానం ఎన్నర పిలుపు. సా.మా. ఎన్నర ప్పిలుపు, ఎన్నరపు రాఁజీరిక.

స్వరం[1] చూ. కంఠస్వరం.

స్వరం[2] ఊలం.

స్వరపఱచు (to set to tune) చూ. బాణీకట్టు.

స్వరపేటిక (larynx) ఊలసిమి, ఊలస్మి.

స్వరసంగమం ఊల-కవకం. **స్వరసాధన** ఊల-సంసల్పు.

స్వరస్థాయి (సంగీతంలో) నిగితి. సా.మా. నిజవణి, నిజావళి.

స్వరాభిషేకం ఊల-నెఱోల.

స్వరూపం (entity) అయికానువు. సా.మా. కలమేను.

స్వర్గం/ స్వర్గలోకం (heaven) లాహ. **స్వర్గలోక నివాసం** లాహ-కాఁపరం. **స్వర్గలోక నివాసి** లాహ కాఁపరస్థుఁడు. **స్వర్గసుఖం** లాహ-మెలపం.

స్వర్గీయ లాహవాను. (సీ) లాహరాలు.

స్వర్ణం (gold) బంగారం. సా.మా. చిన్నిదం, కడాని, పసిఁడి, పసిండి. పైడి, పొన్ను, అపరంజి, ఉదరి, హొన్ను (సమాసంలో పూర్వావయవంగా హొన్-). **స్వర్ణకమలం** హొందమ్మి. **స్వర్ణకారుఁడు** కమసాలి. సా.మా. కంసాలి, అగసాలి, అగసాలె, ఔసాలె, హౌసాలి, కమ్మటీను తట్ర-వాను. **స్వర్ణపతకం** (gold medal) అపరంజి విస్తం. సా.మా. హొన్-విస్తం. **స్వర్ణపతక విజేత** (gold me–dalist) అపరంజి విస్తవాను. సా.మా. హొన్-విస్త-వాను. **స్వర్ణలత** హొందీవియ. **స్వర్ణసింహాసనం** బంగారు రాసతిమాను.

స్వర్ణముఖీ నది చూ. సువర్ణముఖీ నది.

స్వర్ణాభరణం బంగారు నగ. సా.మా. హొన్నగ, హొం-దొడవు.

స్వర్ణాభరణాల దుకాణం బంగారు నగల కొట్టు. సా.మా. హొన్నాది పసారం.

స్వర్ణాభరణాలు (jewellery) హొన్నాది.

స్వలాభం తందక్కు.

స్వలాభాపేక్ష తందక్కితం.

స్వలాభాపేక్షి తందక్కితవాను.

స్వలింగ సంపర్కం[1] (homosexuality - మగవారికి మగవారితో) మవర్లు.

స్వలింగ సంపర్కం[2] (lesbianism - ఆడవారికి ఆడ-వారితో) మగువర్లు.

స్వలింగ సంపర్కి (homosexual or gay - మగవారిపై మోజుపడే మగవాఁడు) మవర్లి.

స్వలింగ సంపర్కిని (lesbian – ఆడవారిపై మోజుపడే ఆడది) మగువర్లిత.

స్వల్పం (minute, modicum) అలతి. సా.మా. అలిపిరి, అసదు, ఉలి, కసిడి, కిముడు, కీత, కీస, కీసర, కొదుక, చిడిపి, తక్కెఱ, తిబిరి, దోని, పలుచ, పిసరు, పులుగాసి, ముఱి, సలికం, సుంత.

స్వల్పకారణం (minor reason/cause) చిన్న కతం. సా.మా. చిఱుకతం.

స్వల్పవిషయం చిన్న ఎడాటం.

స్వస్థం (healthy) ససి. **స్వస్థత** (health) ససిమి.

స్వస్థలం (native place) తనూరు.

స్వస్తి హంజి. (సమానంలో పూర్వావయవంగా హన్-).

స్వస్తికం హంజికం. **స్వస్తిక చిహ్నం** హంజికం గుర్తు.

స్వస్తి పలుకు హంజి పలుకు. **స్వస్తివాచనం** (మేలు జరగాలని మంత్రాలు చదవడం) హంజి వల్లన.

స్వాగతం (welcome) మేలురాక. సా.మా. మేల్రాక. **స్వాగత తోరణం** మేల్రాక కమాను. **స్వాగత సత్కారాలు** మేల్రాక మేటనలు. **స్వాగతం పలుకు/ స్వాగతించు** (to welcome) మేల్రాక పలుకు. **స్వాగతమిచ్చేవాఁడు** మేల్రా-కరి. **స్వాగత సంఘం** (reception committee) ఎదుర్కోలు రెంచగం. **స్వాగత స్వీకర్త** మేల్రాక-కోలి.

స్వాగతార్హుఁడు (welcome person) మేల్రాకపాదు. **స్వాగతానర్హం** మేల్రాకపఱ.

స్వాగతోత్సవం మేల్రాక వేఁడుకలు. సా.మా. మేల్రాక సాకం.

స్వాతంత్ర్యం (liberty, freedom, independence) విచ్చుకం. సా.మా. తన్పాటికం, విడువాటు. **స్వాతంత్ర్య దినం** విడువాటు నాడు. **స్వాతంత్ర్య దినోత్సవం** విడు-వాటు వేఁడుకలు.

స్వాతీ నక్షత్రం పట్టిసం.

స్వాత్మానందం తన్మురువు. **స్వాత్మానంద నిమగ్నుఁడు/ పరాయణుఁడు** తన్మురువ.

స్వాదుకంటకం[1] (Feronia elephantum) పుల్లవెలగ చెట్టు.

స్వాదుకంటకం[2] చూ. గోకంటకం.

స్వాద్వి చూ. ద్రాక్ష.

స్వాధీనం చేవాటు. సా.మా. చేవలతి, లోను, లోఁగరం, దరివెట్టుకోలు. స్వాధీనత చూ. స్వాధీనం.

స్వాధీనుఁడు చూ. స్వాధీనం.

స్వాభావికం (instinctual) ఆలుటి. సా.మా. లోఁదీరి, లోఁదీరిటి. **స్వాభావిక ప్రేరణ** (instinctual urge) పుట్రేఁపటి ఎసకొల్పు.

స్వాభిమానం, **స్వాభిమాని** చూ. ఆత్మాభిమానం.

స్వామి (lord) ఒడయ. సా.మా. ఒడయఁడు. **స్వామిని** ఒడయిత. సా.మా. ఒడైత.

స్వామ్యం (a right) తారిమి, తార్మి. సా.మా. ఒడయరం, ఒడయటికం.

స్వారీ (ride) దువాళి. **స్వారీ చేయు** (to ride) దువాళి చేయు. **స్వారీచేసేవాడు** (rider) దువాళికాను.

స్వార్థం (selfish) తామట్టు. **స్వార్థపరత** (selfish–ness) తామట్టుతనం. సా.మా. తామటుకం, తామట్టుకం.

స్వార్థపరుఁడు తామట్టు. సా.మా. తామటువాను. **స్వార్థపరురాలు** తామట్టు. సా.మా. తామటురాలు, తామటిత. **స్వార్థపూరితం** తామటుక నింటం. **స్వార్థపూరిత ఆలోచన** తామట్టు తలపోత. **స్వార్థప్రయోజనం** తామట్టు మేల్తనం.

స్వావలంబకం/ స్వావలంబి (self–sufficient) తనానిదం. **స్వావలంబన** (self–sufficiency) తనానకం. సా.మా. తనానుకోలు.

స్విచ్ మీట. **స్విచ్ బోర్డు** మీటమాను.

స్వీకరించు (to accept) కైకొను. సా.మా. గైకొను. **స్వీకరణ/ స్వీకారం** (acceptance) కైకోలు. సా.మా. గైకోలు. **స్వీకర్త** కైకోలరి. సా.మా. కైకోలి, గైకోలరి, గైకోలి.

స్వీకార్యం (acceptable) కైకోలుపాదు. సా.మా. గైకోలుపాదు.

స్వీకృతం కైకోలిదం. సా.మా. గైకోలిదం.

స్వీయ (అలంకార శాస్త్రంలో - ధర్మానుసారంగా కథా నాయకుడిదే అయిన కథానాయిక – సామాన్యకీ, పరకీయకీ వ్యతిరేకం) తనిత.

స్వేచ్ఛ (liberty) విచ్చుకం. చూ. స్వతంత్రం, స్వాతంత్ర్యం.

స్వేదగ్రంథి (sweat gland) చెమరు గుది.

స్వైర విహారం విచ్చలవిడి అసివాఱు.

స్వైరవిహారి విచ్చవిడివాను. **స్వైరవిహారిణి** విచ్చవిడిత.

హ

హంగామా చూ. సంరంభం.

హంగు (ostentation) హవణిక.

గమనిక : 'హంగు' ను గుఱించి ఆలోచించాల్సి ఉంది.

హంజిక (Clerodendrum serratum) గంటు బారంగి చెట్టు. సా.మా. చిఱుతేక, నేత, పంజ, సువ్వీపి.

హండా చెరవం.

హంత/ హంతకుఁడు (murderer) క్రమికాను. సా.మా. క్రమీను. **హంతకురాలు** క్రమికానిత. సా.మా. క్రమిత.

హంస (swan) సెఱియ. హంసపాదు సెఱియపాదు.

హక్కు (a right) తారిమి. సా.మా. తార్మి. హక్కుదారు తార్మివాను. **హక్కుభుక్తాలు** తార్మితళిగాలు.

హక్కు రహితం తార్మిమాలు.

హక్కురహిత ప్రాంతం (rightless zone) తార్మిమాలు అసిబైలు.

హక్కురహితుఁడు తార్మిమాలు, తార్మిమాలువు. **హక్కురహితురాలు** తార్మిమాలిత, తార్మిమాలు, తార్మిమాలువు.

హక్కుల ప్రకటన (rights' declaration) తారిమీల చాటన.

హక్కుల రాహిత్యం (rightlessness) తార్మిమాలిక.

హఠం (obstinacy) పట్టుదల. సా.మా. పట్టు, పట్టుడు, పట్టు-పటాంగం, పటికిరింత, చలం, చలపకారం, పంతం, పంగెన, మోడి, వెగ్గం.

హఠయోగం మోడిక్రయ్యం. సా.మా. మోడి క్రయం. **హఠయోగి** మోడి క్రయ్య. సా.మా. మోడిక్రయ. **హఠయోగిని** మోడి క్రయ్యతి. సా.మా. మోడి క్రయతి.

హఠాత్తు చూ. ఆకస్మికం.

హతుఁడు క్రమిదుఁడు.

హత్య (murder) క్రమి. సా.మా. చంపుడు. **హత్యకేసు** క్రమి తంప్రీ.

హత్యానేఱం క్రమినేఱం. **హత్యాభియోగం** క్రమి నేఱమోపకం. **హత్యాస్థలి** క్రమిచోటు.

హద్దు (frontier, boundary) ఎల్ల. సా.మా. మేర, బరి, అందల, అరి, ఉగ్గుడు, ఏపరి, ఏపిరి, ఓర, గడి, గడువు, గరిగంటి, గురుసు, నరి, బయిసి, మందల, వఱ. **హద్దు అతిక్రమించు/ హద్దు మీఱు** ఎల్ల(లు) మీఱు. సా.మా. మేరమీఱు.

హయమారకం చూ. కరవీర వృక్షం.

హయాం[1] (reign అనే అర్థంలో) రాతతి. సా.మా.

హయాం[2] (office tenure అనే అర్థంలో) ఏల్తఱి. సా.మా. క్రేణికారు.

హయాం[3] (loan tenure అనే అర్థంలో) కట్టుకారు.

హరించు ఆర్చుకొను. సా.మా. పోకార్చు. (పక్షాంతరంలో) తివిసికొను, లాక్కొను, గుంజుకొను.

హరించుకు పోవు ఆర్చుకుపోవు.

హరిచందనం పసిమి కలపం.

హరితం (green) ఆఁకుపచ్చ, ఆఁకుపచ్చన. సా.మా. మదుపు.

హరిద్రుమం/ హరిద్రువు చూ. దారుహరిద్ర.

హరీతకి (Sterculia foetida) కరక చెట్టు.

హర్మ్యం (castle) మాడువు. సా.మా. మాడుగు, మాడుగం, మాడువం.

హర్షం (jubilation) పరసు. సా.మా. తులకరం, పొంపిరి.

హర్షించు (to rejoice at) పరసించు. సా.మా. తులకరించు, పొంపిరి జెందు.

హలంతం (consonant–ending word) మ్రోవర్తి.

హలిప్రియం చూ. కదంబ వృక్షం.

హల్లీసకం (ఆడవారు గుండ్రంగా ఏర్పడి వేసే సిందు) దిమస. సా.మా. దిమ్సు.

హల్లు (consonant) మ్రోవ.

హస్తం[2] చెయ్యి, చేయి. సా.మా. కయి, కై, కేలు.

హస్త కమలం కేల్దమ్మి.

హస్తప్రయోగం (masturbation) కైకంగు. **హస్తప్రయోగి** (masturbator) కైకంగువు.

హస్తమస్తక సంయోగం నెఱకేలంటు.

హస్తవాసి చేతివాసి. సా.మా. చేవాసి.

హస్తస్పర్శ కైతాఁకు.

హస్తాగ్రం క్రేఁగేలు.

హస్తా నక్షత్రం కైసాటి మిలారం.

హస్తోదకం చేవెల్లం.

హా

హాజరగు (to attend) ఉందేఱు. **హాజరి** ఉందేఱిక. సా.మా. ఉందేఱిమి, ఉందేర్మి. **హాజరుపఱచు** (to produce before) ఉందేఱించు. **హాజరు** (attendance) ఉందేఱువు. **హాజరు కానివాఁడు** (absentee) ఉందేఱణి. **హాజరైనవాఁడు**, **హాజరైన స్త్రీ** ఉందేఱువు.

హాని (harm) చేటు. సా.మా. ముప్పు, దెప్పరం, బారి. **హానికరం** (harmful) చేటుకాను. **హాని చేయు** (to harm) చేటు చేయు. **హాని తలపెట్టు** (to mean harm) చేటు తలపెట్టు. **హాని వాటిల్లు** చేటు వాటిల్లు.

హామీ (assurance) వాగర. **హామీ ఇచ్చు** వాగర ఇచ్చు. **హామీ ఇచ్చే వాఁడు** (assurer) వాగరకాను. **హామీ గలది** (assured) వాగరవాను. **హామీ లేనిది** (unassured) వాగరమాలు.

గమనిక : 'హామీ' వేఱు. 'భరోసా' వేఱు. 'హామీ' ఒక మాట. 'భరోసా' ఒక భావన.

హారం (necklace) సరం. సా.మా. కోవ, తావళం, తావడం, సరిపెణ, పేట, చేరం.

గమనిక : 'హారం' తెలుఁగే కావచ్చు. ఇది 'ఆరం' అనే ప్రోటో–తెలుఁగు మాట నుంచి వచ్చిన సంస్కృతీకరణ అని నా అభిప్రాయం. 'ఆరం' అనే మాటకు గుండ్రం, అనీ, చక్రం అనీ అర్థాలున్నాయి. ఇది మనకు ఈనాటికీ 'గడియారం' అనే మాటలో కనిపిస్తుంది. గడిచిన సమయాన్ని తెలిపే చక్రం గడియారం. అలాగే 'హారతి' లో ఉన్నది కూడా ఆరమే. ఆర + తీ = ఆరతి. 'తీ' అంటే తమిళంలో మంట. గుండ్రంగా త్రిప్పే మంట ఆరతి. 'తీ' అనే మాటయే తెలుఁగులో 'చిచ్చు' అనే రూపంతో వాడుకలో ఉంది.

'ఆరం' హారంగా మారడమే కాక తన స్వంత రూపంతో కూడా సంస్కృతంలోకి దూరింది. ఉదాహరణకి సహస్రారం = వేయి దళాల చక్రం. కాఁగా, హారానికి సంస్కృతంలో సరైన వ్యుత్పత్తి లేదు. దీనికి మూలమని ప్రచార మవుతున్న హృఇ్ ధాతువుకీ, దీనికీ ఎక్కడా అర్థసామ్యం పొసఁగడం లేదు.

'సరం' కూడా తెలుఁగే. ఇది చాలా ప్రాచీనకాలంలోనే సంస్కృతంలోకి వెళ్ళిపోయిన తెలుఁగు మాట అని నా ఎంచిక. ఎంత ప్రాచీనకాలంలో అంటే – భవభూతి మహాకవి రచనల్లో ఇది కనిపిస్తుంది. అయితే దీనిక్కూడా సంస్కృతంలో వ్యుత్పత్తి గానీ పదకుటుంబం గానీ లేదు. వట్టి ఏకాకి పదంగానే – అందులోనూ అరుదుగానే – ఆ భాషలో వాడఁబడింది. కాని తెలుఁగులో ఈ మాట మిక్కిలి ప్రచురం. దీనికి తెలుఁగులో వ్యుత్పత్తీ ఉంది. పదకుటుంబమూ ఉంది. ఇది మఱో తెలుఁగు మాట అయిన 'తరం' లోంచి వచ్చింది. తరమంటే వరుస. తెలుఁగులో సకార తకారాలు అప్పుడప్పుడు విజ్ఞోడవుతాయి. ఉదాహరణకి వచ్చేతఱికి → వచ్చేసరికి'. అలాగే పోతరం → పోసరం. తెలుఁగులో 'సరం' యొక్క పదకుటుంబం మనకు సరిపెణ, పలకసరం, పలకసరులు, బన్నసరం, మీసరం మొదలైన మాటల రూపంలో కనిపిస్తున్నది.

హాలాహలం చిచ్చేదు.

సా.మా. కొంటె కోనంగి, చిలిపి చిన్నోడు.

హాస్యం (humour) నౌటాల. **హాస్యగాఁడు** (clown) నౌటాలంగి. చూ. విదూషకుఁడు. **హాస్యచతురత/ హాస్యప్రియత్వం** నౌటాలరం. **హాస్యచతురుఁడు/ హాస్యప్రియుఁడు** నౌటాలరి. **హాస్యపాత్ర** గందోళి సాతం. **హాస్యపాత్రధారి/ హాస్యనటుఁడు** (comedian) నవుకాను, నౌకాను. **హాస్యసోఫరకం** (humorous) నౌటాలకాను.

హాస్యాస్పదం (ridiculous) నవ్వులపాలు. సా.మా. నగుబాటు, నగుబాటి. **హాస్యాస్పద విషయం** నవ్వుల ఎడాటం. సా.మా. నగుబాటు పరియ.

హాస్యాస్పదుఁడు (butt of ridicule) నగుబాటి.

హాహాకారం పెల్లార్చిక.

హి

హింగునిర్యాసం చూ. నింబవృక్షం.

హింగుళి చూ. భంటాకీ వృక్షం.

హింజ్ (తలుపుని ద్వారబంధానికి కలిపి ఉంచే బిగింపు) బిసి. సా.మా. తడిక బిట్టు.

హింస (violence, torture) కాటియ. సా.మా. కొల, పిలుకు, బారి.

హింసాకాండ కాటియారం. **హింసాత్మకం/ హింసామయం** (violent) కాటియాటి. **హింసానిపుణుఁడు** (torture expert) కాటియ వలంతి. **హింసాపద్ధతులు** (torture methods) కాటియ కైవళ్ళు. **హింసాపరుఁడు** కాటియారి. **హింసాపరురాలు** కాటియారిత. **హింసాబాధితుఁడు/ హింసితుఁడు** కాటిదుఁడు. సా.మా. కాటియ కుందరి **హింసా బాధితురాలు/ హింసితురాలు** కాటిదురాలు. సా.మా. కాటియ కుందరిత. **హింసాశాల** (torture chamber) కాటియప్రాకం. **హింసాశిక్షణ** కాటియ నేర్పకం. **హింసా సాధనం** (torture device) కాటియమూటు.

హింసించఁదగ్గ కాటియపాదు. **హింసించఁదగని** కాటియ పఱ.

హింసించు(to torture) కాటించు. సా.మా. కాటియ పెట్టు. **హింసితుఁడు** కాటిదుఁడు. **హింసితురాలు** కాటిదురాలు.

హింసోన్మాదం కాటియ-వేదూరు. **హింసోన్మాది** కాటియ -వేదూరి.

హిజ్జలం చూ. నిచుళం.

హితం (welfare) మేలు. సా.మా. లగ్గు, మంచి, బాగు. **హితవచనం/ హితోక్తి** మేలుపలుకు. సా.మా. మేల్పలుకు, మేలిమాట, మేల్నొడువు.

హితాభిలాషి/ హితైషి/ హితుఁడు/ హితురాలు మేలుఁగోరువు. సా.మా. మేల్గోరువు, మేల్కోరువు.

హిమం (ice or snow) వలి. **హిమక్రీము** (ice-cream) వలిదేఁట. **హిమపాతం** (snowfall) వలివాన. **హిమఫలకం** (a sheet of ice) వలిమేట. **హిమబిందువు** (dew-drop) వలిరి, వలీరి, వలీరిక.

హిమానీనదం (glacier) వల్లేఱు.

హిమాలయం (the Himalayas) వలిమల.

హిమ ఫ్లేక్స్ (snowflakes) వలిజంతికలు.

హిమబంతి (snowball) వలిబంతి.

హీ

హీనం (mean, abject) క్రించు. సా.మా. పాదలి, తట్టు, అడిగొట్టు. **హీనంగా చూడడం** ఈసడించుకోవడం. **హీనత** క్రించుదనం. సా.మా. పాదలికం, తట్టుతనం, అడిగొట్టరం. **హీనభావన** చులకన. సా.మా. అలుసు, ఈసడం. **హీనస్వరం** ఈరెలుగు, ఈరెల్గు. సా.మా. నూతిగొంతు, పీల గొంతు.

హీనుఁడు, హీనురాలు అడిగొట్టు. సా.మా. పాదటి.

హీరో (కథానాయకుఁడు అన్న అర్థంలో) దావరి.

హీరోయిన్ (కథానాయిక అన్న అర్థంలో) దావరిత.

హు

హుక్ వంకీ. సా.మా. కొక్కెం.

హుకుం ఉత్తర్వు.

హుండి తాఱపం.

హుంకారం బుస.

హుందా (dignified) రాణ. **హుందా కాని/ హుందా-తనం లేని** రాణమాలు. **హుందా కానివాఁడు/ హుందా-తనం లేనివాఁడు** రాణమాలు(వు).

హుందా కాని ఆమె/ హుందాతనం లేని ఆమె రాణ-మాలు(వు). సా.మా. రాణమాలిత.

హుందాతనం (dignity) రాణ.

హుందాతనం గలవాఁడు (dignified) రాణవాను. సా. మా. **రాణారి.**

హుందాతనం గలామె రాణవానిత. సా.మా. రాణతి, రాణారిత.

హుతం (దీపపు వత్తి గానీ, హవిస్సు గానీ పూర్తిగా "కాలి-పోయిం"దని చెప్పడం కోసం 'కాలిపోవడానికి' మారు వాడే పవిత్రమైన మాట) ఆవిదం.

హుషారు చూ. ఉత్సాహం.

హృ

హృదయం (heart) గుండె. సా.మా. గుండియ, ఎడ, ఎడఁద, ఎడంద, డెందం, కందన, కందనకాయ, నలంపు, నల్లంపు. (సమాసంలో పూర్వావయవంగా డెన్-) **హృదయంగమం** డెందివుసు. **హృదయం గల-వాఁడు** కందనవాను, కందని. **హృదయం గల స్త్రీ** కంద-నిత.

హృదయకంపం (palpitation) గుండె అదురు. సా.మా. నెగ్గురు. **హృదయగతం** ఎడందటి. **హృదయ దౌర్బల్యం** నీరుగుండె. **హృదయ దౌర్బల్యాన్ని పొందు** నీరు గుండెపడు. **హృదయపూర్వకం** (heart–felt) డెన్నిం-డు. సా.మా. నిఱుడెందం.

హృద్గతం చూ. హృదయగతం.

హృద్యం ఎడహత్తు(వు). సా.మా. డెన్-హత్తు(వు)

హె

హెడ్డింగ్ (శీర్షిక) మిడిపేరు.

హెలిక్స్ మెలుసు. (**డబుల్ హెలిక్స్** = జంట మెలుసు).

హే

హేండిల్ పట్టుకోల. సా.మా. పిడికోల, కైపిడి, కమికిటి.

హేతుబద్ధం (rational) సలిగాప. సా.మా. సలిగవైని.

హేతుబద్ధీకరణ (rationalization) సలిగాపన.

హేతుబద్ధీకరించు (to rationalize) సలిగాపించు.

హేతుబద్ధీకృతం (rationalized) సలిగాపిదం.

హేతువాదం (rationalism) సలిగవాటు. **హేతువాది** (rationalist) సలిగవాటి.

హేతువిరుద్ధం (irrational) సలిగమెదిరి. సా.మా. కతమెదిరి.

హేతువు (reason) సలిగం. సా.మా. కతం.

హేబిటాట్ పోలం.

హేమపుష్పకం చూ. చంపక వృక్షం.

హేమపుష్పిక పచ్చపూల జాజిమొక్క. చూ. మాగధి.

హేమంతం/ హేమంత ఋతువు వలికారు. సా.మా. మంచుకారు.

హేయం (abominable) చూ. నీచం.

హేళన చూ. అవహేళన.

హైనా దుమ్ములగొండి. సా.మా. కొర్నవగండు.

హైఫెన్ గీతిక.

హైమవతి[1] చూ. హరీతకి.

హైమవతి[2] చూ. శుక్ల

హైరాన/ హైరానా/ హైరాను చూ. శ్రమ.

హో

హోటల్ (కొద్దినాళ్ళ బస) రో-విడిది. సా.మా. పూట-కూళ్ళ ఇల్లు.

హోత (హోమం చేసేవాఁడు) వేల్వరి.

హోదా (status) సపాట. **హోదా దృష్టి** (status-minded-ness, snobbery) సపాటమారం. **హోదా దృష్టి గలవాఁడు** (snob) సపాటమారి.

హోమం వేలిమి, వేల్మి. **హోమకర్త** వేలిమికాను, వేల్మి-కాను. **హోమగుండం** వేల్మిదాలి. సా.మా. వేల్మి పడువ. **హోమగృహం** వేలిమిప్రాకం. **హోమద్రవ్యం** వేలిమి సరకు. **హోమధూమం** వేలిమి పొగ/ కుమ్ము.

హోమాగ్ని వేల్మిరౌలం.

హకార సంయుక్తాదులు

హ్రస్వం/ హ్రస్వాక్షరం కుఱం.

హ్రస్వకాలికం (short-term) అసికారి.

హ్రస్వదృష్టి (short sight, myopia) దరిచూపు. సా.మా. దరిచూడ్కి. **హ్రస్వదృష్టి గలవాఁడు** దరిచూపరి.

హ్రస్వీకరణ (shortening) కుఱింపు.

హ్రస్వీకరించు (to shorten) కుఱించు.

హ్రస్వీకృతం (shortened) కుఱిదం.

క్ష

క్షంతవ్యం, **క్షంతవ్యుఁడు**, **క్షంతవ్యురాలు** (pardon-able) మన్నింపుపాదు. సా.మా. మన్నించలవి.

క్షణం (a second) ఱెప్పాటు. **క్షణకాలం** ఱెప్పాటు సేఁపు. **క్షణభంగురం** తటాల్పొకాలువు.

క్షణికం (momentary, ephemeral) ఱెప్పాటి. **క్షణికత్వం** (momentaryness) ఱెప్పాటితనం. సా.మా. ఱెప్పాటికం.

క్షమ (forgiveness) మన్నింపు.

క్షమాగుణం మన్నింపుతనం. సా.మా. మన్నింత.

క్షమాపణ (apology) మన్నింపటి.

క్షమించు (to forgive) మన్నించు.

క్షయ/ క్షయరోగం (tuberculosis or TB) ఎండు త్యాలు. సా.మా. అఱుదెవలు, అఱుద్యాలు. **క్షయరోగి** ఎండుత్యాలరి.

క్షవర కర్మ/ క్షౌరకర్మ క్షవరం/ క్షౌరం (shaving, hair-cutting) నెఱిగీయకం. సా.మా. గొరుగుడు. **క్షవరం చేయు** (to shave) నెఱులు గీయు. సా.మా. గొరుగు, కోగు. **క్షవరశాల/ క్షౌరశాల** (hair-cutting saloon) కోగాణం.

క్షాంతి చూ. క్షమ.

క్షాంతుఁడు (forgiven man) మన్నిదుఁడు.

క్షాత్రం పోటరం.

క్షామం కాటకం. సా.మా. కఱవు, వఱపు.

క్షామకుఁడు (forgiver) మన్నింపరి.

క్షాళక పదార్థం (cleansing agent) వండఱం.

క్షాళన (cleansing, catharsis) వండఱింపు.

క్షాళితం వండఱిదం.

క్షిపణి (missile) ఎగవాలు.

క్షీణం (declined) డిందు. సా.మా. క్రుయ్య, బ్రల్లు, డిల్ల, **క్షీణదశ/ క్షీణావస్థ** (decline) డిందాపిక. **క్షీణత**

(decline) డిందు, డిందువాటు. సా. మా. క్రుయ్యం, క్రూయం, క్రుయ్యఁబాటు, డిల్లవాటు. **క్షీణయుగం** డిందెడాయి.

క్షీణించు (to decline) డిందు. సా.మా. అసివోవు, ఎడలు, క్రుయ్యు, డిల్లు, తఱుకు, దిగఁబాఱు, పరిసి-పోవు, పొలివోవు, బ్రల్లు, వంజువాఱు.

క్షీరం (milk) పాలు. సా.మా. పంకం.

క్షీరవిదారి చూ. ఋక్షగంధి.

క్షీరశుక్ల చూ. క్రోష్ట్రి.

క్షీర సముద్రం/ క్షీరాబ్ధి పాల వెల్లి.

క్షీరాభిషిక్తం/ క్షీరాభిషిక్తుఁడు/ క్షీరాభిషిక్తురాలు పాలోలటి. సా.మా. పాల జలకి.

క్షీరాభిషేకం పాలోల. సా.మా. పాల జలకం.

క్షీరావి చూ. దుగ్ధిక.

క్షీరికా వృక్షం (Wrightia arborea) పాల చెట్టు. సా. మా. అడవి అంకుడుచెట్టు, బరికి చెట్టు, మోకిరి చెట్టు, పూతజిల్లేడు, పుట్టజిల్లేడు.

క్షుణ్ణం కడముట్టు.

క్షుత్తు ఆఁకలి. సా.మా. ఆనుకలి, నకారం.

క్షుత్పీడితం (hungry/ famished) ఆఁకటివాను. ఆఁకటీను. సా.మా. ఆఁకటి మాడు.

క్షుద్ర చూ. బృహతి.

క్షుద్రం (black magic) చిల్ల. సా.మా. చిల్లం, చిల్లంగి. **క్షుద్రదేవత** చిల్లరి వేల్పు. (సీ) చిల్లరి జేజి. **క్షుద్రమంత్రం** చిల్ల వల్లరం. **క్షుద్రవిద్య** చిల్ల నేర్మి.

క్షుద్రోపాసకుఁడు, క్షుద్రోపాసకురాలు చిల్లరి కొల్పువు.

క్షుద్రోపాసన చిల్లరి కొల్పు.

గమనిక :- 'చిల్లం/ చిల్లంగి' అంటే అవైదిక మంత్ర తంత్రాలు (తక్కువ స్థాయి మతం – lesser religion) అని అర్థం. దాన్నుంచి వచ్చింది 'చిల్లరి'. ఇదే మాట 'తక్కువ డబ్బులు' (lesser monies) అనే అర్థంలో 'చిల్లర' అయింది. ఆ తరువాత ఆ మాట అదే అర్థంలో తెలుఁగు నుంచి అనేక భాషలలోకి వెళ్ళింది. ఈ మాటకీ 'చిఱు, చిలువాయసం' మొదలైన మాటలకీ సంబంధం ఉంది.

క్షుభితమగు (to be agitated) కలగుండువడు.

క్షుబ్ధం/ క్షుభితం కలగుండు.

క్షుబ్ధ హృదయం కలగుండెందం. **క్షుబ్ధహృదయం** కల-గుండెందం.

క్షురం చూ. కాండేక్షువు.

క్షురకుఁడు (hair-dresser) నెఱికాను.

క్షేత్రం[1] (shrine – పవిత్ర సందర్శన స్థలం అనే అర్థంలో) కోబైలు. (సమాసంలో పూర్వావయవంగా కోబైల-). **క్షేత్ర చరిత్ర/ క్షేత్రపురాణం క్షేత్ర ప్రశస్తి/ క్షేత్ర ప్రాశస్త్యం** కోబైల జరిమి. **క్షేత్ర పురాణం** కోబైల అడువం. **క్షేత్రమహిమ/ క్షేత్రమాహాత్మ్యం** కోబైల మిహిక. సా.మా. కోబైల వలందు. **క్షేత్రపాలకుఁడు/ క్షేత్రపాలుఁడు** కోబైల ఏలిక.

క్షేత్రం[2] (farm - వ్యవసాయ భూమి అనే అర్థంలో) పొలం. సా.మా. పంటపొలం పంటనేల, మడిచెలక, మడిచెక్క, గుడ్డం.

క్షేత్రం[3] (field - విశాలమైన బయటి ప్రదేశం అనే అర్థం లో) బయలు. (సమాసంలో పూర్వావయవంగా బైల-). సా.మా. బైలు. **క్షేత్ర అధికారి** (field officer) బైల మణియారి. **క్షేత్ర పర్యటన** (field tour) బైల మల-యిక. **క్షేత్రస్థాయి** (field-level) బైల మట్టం. **క్షేత్ర-**

స్థాయి పరిశోధన (field–level research) బైల-మట్టపు నెమకు. **క్షేత్రస్థాయి విచారణ** (field –level enquiry) బైలమట్టపు కన్వీనం.

క్షోభ కలగుండు. సా.మా. తిక్కట-మక్కట తొప్పఱ. **క్షోభకరం/ క్షోభావహం** కలగుండుకాను.

క్షోభించు కలగుండగు. సా.మా. కలగుండు వడు.

క్షేమం పైలం. **క్షేమ సమాచారం** బాగోగు(ల) తెలిమానం. సా.మా. బాగోగుల కోటి.

క్షేమ-స్థైర్య-ధైర్య-విజయ-వీర్య-అభయ-ఆయు-రారోగ్య-ఐశ్వర్యాభివృద్ధ్యర్థమ్ పైలము-నిలకడ-తేఁకువ- గెలుపు-వీఁక-హవణు-బ్రదిమి-ససిమి-కలుముల ప్రెంపు కోసరం.

కడమీలకం

అంగం[1] (part - భాగమనే అర్థంలో) వీటు, పాయి.

అంగం[2] (organ - అవయవమనే అర్థంలో) మైవీటు.

అంగం[3] (penis – పురుషాంగమనే అర్థంలో) చూ. పురుషాంగం.

అంగం[4] (vagina – యోని అనే అర్థంలో) ఈవ. సా. మా. ఈవా, ప్రత్త, పత్త, కన్వ, నడిగండి, మరునిల్లు, బూయి, దుబ్బ, సంది. (సమాసంలో పరావయవంగా దూ-)

అంగస్తంభన (penile erection - పురుషాంగ స్తంభన) లేపన, లేపనం. సా.మా. గ్రాటినిటారం, నిక్కడం, నిటారం, నివిడిక. **అంగచూషణ** చూ. పురుషాంగ చూషణ. చూ. ఉత్తర స్ఫుటితం. **అంగప్రవేశం** (యోని ప్రవేశం) ఈవ-సోరణ, ఈవా-సోరణ.

అండకోశం (scrotum – మగవారిది) సాటెం. సా.మా. సాటియం, పిచ్చ(లు), వట్టకాయలు, వట్ట(లు).

REAR BLURB

BANGAARU NAANEILU (Golden Coins) – A Dictionary of Pure Telugu

By

Vaachaspathy.

2020

Rs. 400